ఉద్భటారాధ్య చరిత్రము

తెనాలి రామలింగ (కృష్ణ) కవి విరచితము

విద్యారత్న, కళాప్రపూర్ణ
నిడదవోలు వెంకటరావు, యం. ఏ
రచించిన విపుల పీఠికా సహితము



ప్రకాశకులు
ది లోటస్ పబ్లిషర్సు, మెయిన్‌రోడ్, తెనాలి

వెల రు 20-00

పాఠక మహాశయులకు

విజ్ఞప్తి

ఉద్భటారాధ్యచరిత్ర మిప్పటికి నలుబది తొమ్మిది యేండ్ల క్రిందట క్రీ॥ శ॥ 1925లో ముద్రితమైనది. ఇది తెనాలి రామలింగ (కృష్ణ) కవి రచితమే యైనను, గ్రంథము లభ్యముగాని కారణముచే రామకృష్ణుని గూర్చిన సాహిత్య విమర్శలన్నిటియందును నీ కావ్యము విడిచిపెట్టబడియున్నది. పరిశోధకులకు తెలిసినను, పాఠకలోకమునకు పరిచితము కాక పోవుటచేతను ఈ గ్రంథము, రామలింగ (కృష్ణ) కవి రచనా విశిష్టత తెలియగ దలచిన వారికి, వాఙ్మయ చరిత్రకారులకు అత్యంతావశ్యక మగుటచేతను దీనిని పునర్ముద్రణము చేసి, విపుల పీఠికతో వెలయించినాము.

ప్రాచీనకావ్యాసక్తిగల పాఠకులు-సంస్కారులైన చదువరులు సహృదయులైన-విద్వాంసులు-మా శ్రమను గుర్తించి, ఈ గ్రంథము నాదరింప గోరుచున్నాము.

ఇట్లు

ప్రకాశకులు

ఉద్భటారాధ్య చరిత్ర

పీఠిక

ప్రథమ ఖండము

1. పరిచయము

1. మతిమీమాంస

తెనాలి రామలింగకవి ఉద్భటారాధ్య చరిత్రము అను నీ ప్రబంధ
ను మొదట సాహిత్య లోకమున కెఱుకపఱచిన కీర్తిశేషులు
టూరి ప్రభాకరశాస్త్రిగారని వారి గ్రంథ మాకాలమున అనగా
* 1925 లో ముక్త్యాలలో వెలువడుచుండిన సరస్వతి పత్రికలో
కతో గూడ ప్రకటించెను[1].

వేటూరి వారు దీనిని 1925 లో వెలువరించినను దీనిని గూర్చి
తకెడోర్లకు ముందే వారికి తెలియును. 1918 లో వారు ప్రకటిం
న–"ప్రబంధరత్నావళి" పీఠిక ప్రస్తుతిలో నిట్లు వ్రాసినారు

సాహిత్యసమితి ముద్రాక్షరశాల–ముక్త్యాల - 1946.
సరస్వతి-అను నీ పత్రికాధిపతులు శ్రీ రాజా వాసిరెడ్డి దుర్గా
సదాశివేశ్వర ప్రసాదు బహద్దరు–జగ్గంతిపురం రాజావారు. ఇది
1926 - 1928 మధ్యనడచినది. ఇందే నగ్గుపల్లి దుగ్గన నాసికేతూ
పాఖ్యానము అప్పన చారుచర్య మొదలగు ప్రాచీన కావ్యములు
ప్రథమముగా ప్రకటితమైనవి. శ్రీ వేటూరివారి, తెలుగు దేశపు
సంస్కృత కవులు అన్న వ్యాసములిందే ప్రకటితములైనవి. అవి
తరువాత పునర్ముద్రితము కాలేదు.

See diterary Journal·sm by N. Venkatarao, V. R. Narla Shashtyabda purti Comm emoration Volume History of Telugu Journalism (1968)

"రామలింగయ్య-తెనాలి-రామకృష్ణుడు వేఱు, రామలింగడు వేఱు గా మా. రా. కవిగారు వ్రాసినారు. (ఆంధ్ర పత్రిక సంవ ప్రాది సంచిక) నట్లుము కావచ్చును" అని తెలిపి ఉద్భటారాధ్య చరిత్రమునుండి-

1. ఉ. గ్రాంథిక సన్నుత ప్రతిభగాంచిన..

2. సీ. మహితమూల స్థాన మల్లికార్జున...

3. మ. వసగన్ వారిధి వేష్టితాఖిల అను పద్యములను ఆశ్వాసాంత గద్యము నుదాహరించినారు. ఆపై నిట్లు వ్రాసినారు సుప్రసిద్ధులు చల్లా సూర్యనారాయణరావు పంతులుగారు దీనిని బట్టి నారు. పాండురంగ మాహాత్మ్య కర్తయు, నేతత్కృతి కర్తయు వొక్క-రేయనిగాని వేఱనిగాని గ్రహింప వీలగుచున్నది. అతడు నీతడును రామయ పుత్రులే "శైవ వైష్ణవ పురాణావళీ నాచార్య చంచణా పటిమైక మ్ముగులిని" వావున నాతడు ఈ శైవకథ రచియించి యుండెడదగును. అక్కడ ఆ కృష్ణుడని యిక్కడ రామలింగడని యున్నది. ఇక్కడదే గాలి ప్రశంస కానరాలేదు. ఈ యుద్భటారాధ్య చరిత్రము గూడ బయల్పడినంగాని యథార్థము తేలదు ఇందూదాహరింపబడిన పద్యమందు, నాదిండ్ల గోప మంత్రి పేర్కొ-బడి నాడు. ఈ రామలింగనికిఁ గుమార భారతి యని బిరుదు".

ప్రభాకరశాస్త్రిగారిట్లు 1918 లో వ్రాసినను 19.5 నాటికి గ్రంథము సమగ్రముగా పరిశీలించి, ఉద్భటారాధ్య చరిత్ర కృతికర్త రామలింగడు, పాండురంగ మాహాత్మ్య కృతి కర్త రామకృష్ణుడును వొక్క-రేయని నిర్వివాదముగా నిరూపించిరి. వారి ప్రథమ ముద్రణ పీఠిక యనుబంధముగా తిరిగి ముద్రితమైనది. ద్వితీయ ముద్రణమున గ్రంథపూరణ వివరములు ననుబంధము లో చూపబడినవి

2. తెనాలి రామలింగ (కృష్ణ) కవి

2. వంశోత్కర్ష - వివరములు

ఈ గ్రంథమునకు రామలింగకవి కర్తయైనట్లుగా, ఆశ్వాసాంత గద్య వలన తెలియుచున్నది.

"ఇది శ్రీమదేకేశ్వర గురువరేణ్య చరణారవింద షట్చరణ వక్త్ర కళాభరణ, రామాచార్య సుపుత్ర-మదవిజయమిత్ర-కుమారభారతీ లింగాభిరామ మల్లికార్జున ప్రణీతంబైన శ్రీ మదుద్భటారాధ్య చరిత్రంబను మహాప్రబంధంబునందు ఆశ్వాసము."

గద్యయందు "తెనాలి" అని యింటి పేరు లేకపోయినను, తాను "రామేశ్వరస్వామి కరుణా విశేషలబ్ధ విలసిత సముగ్రుడను" అని (1-24) చెప్పుకొనుటచేత, రామేశ్వరస్వామి ఆలయము తెనాలి యందుండుటచేతను, నీ యుద్భటారాధ్య చరిత్ర రచయిత తెనాలి వాస్తవ్యుడుగా నూహింపవచ్చును.

ఈతని కృతన్యాసరమగు పాండురంగ మాహాత్మ్యము-గద్యలో "రామకృష్ణ కవి" యనియేగాదు, అందు "తెనాలి" పేరు లేదు. అయినను ఆ కృతియందే-

"శ్రీ తెనాలిపురాగ్రహార కర్తారః" అని యుండుట వలన, సంకలన గ్రంథకర్తలు లందఱు గ్రంథకర్తలు[1]-తెనాలి రామలింగ, రామకృష్ణ నామములతో పేర్కొనుటచేత, తెనాలియే యింటిపేరై తరువాత ఆ వంశము వారి పేరు కూడ నైనది.

రామలింగకవి తల్లిదండ్రులు-[illegible] పాండురంగ మాహాత్మ్యమున [illegible] ఉత్తమముగా పేర్కొనబడినది [illegible] (1-24) ఈతని గోత్రము కౌండిన్య గోత్రము.

౩. అగ్రబ్రాహ్మణ శాఖ

ఉద్భటారాధ్య చరిత్రమున రామలింగకవి శైవ సంప్రదాయమును వహించినట్లు తెలియుచున్నది. శైవులలో స్మార్తుల వలె శాఖాభేదము లుండవు. ఈ కృతియందు చెప్పకపోయినను పాండురంగ మాహాత్మ్యమున, నాతడు

అగ్రశాఖా కౌశికమను (1-38)

---

1 పెదపాటి జగ్గన- తెనాలి రామలింగయ్య" అప్పకవి తెనాలి రామలింగము.

అని కృతికర్తచే తన శాఖను చెప్పించినాడు 'అగ్రశాఖ' యనగా ప్రథమశాఖ. ఈ శాఖీయులనే యాజ్ఞవల్క్య శాఖవారని. అది శాఖవారని కాణ్వశాఖీయులనికూడా చెప్పుదురు. యాజ్ఞవల్క్య శాఖ వారందఱును శుక్లయజుర్వేదులు. తక్కిన బ్రాహ్మణశాఖల వారందఱును కృష్ణయజుర్వేదులు. యజుర్వేదమున-శుక్లయజుర్వేదము, కృష్ణయజుర్వేదము అను రెండు శాఖలు గలవు. వానిలో శుక్లయజుర్వేదము-ప్రథమము-అగ్రము అగుటచేత నీ శాఖవారికి అగ్రశాఖీయులు, కాణ్వశాఖీయులు, ప్రథమశాఖీయులు అని పేరు వచ్చినది.[1]

ఈ కావ్యమున శైవమత సంప్రదాయము ననుసరించి తన బ్రాహ్మణశాఖను తెలపక పోయినను పాండురంగ మాహాత్మ్యమున స్పష్టపఱచుటకు హేతువున్నది. రామలింగము జన్మతః ఆరాధ్యుడు కాడు. కట్టంగున రెండవ అతడు ... కృతిగ్రంథములో నీ రీతి వేఱుగా తన శాఖనుగూర్చి చెప్పవలసిన యావసరము లేదు. కాని మొదట స్మార్తుడైన అగ్రశాఖవాడనని యుండగా యాజ్ఞవల్క్య

1 నేడు రాష్ట్రపతిగా నున్న వి. వి. గిరి (వరాహగిరి వేంకట గిరి) గారి అగ్రశాఖీయులే. అగ్రపీఠము నధిష్ఠించుట విశేషము.

"యాజ్ఞవల్క్యుడు సూర్యుని వలన పొందిన శుక్లయజుర్వేదమును ప్రథముడైన తన శిష్యుడైన కణ్వునకు నుపదేశ మొసగెను. ప్రథమ శిష్యుడగు కణ్వుని శాఖకు జెందిన వారగుటచే నీ శాఖీయులకు కాణ్వశాఖీయులని పేరు వచ్చినది (అఖండం సీతారామశాస్త్రి - యాజ్ఞవల్క్యుడు-శుక్లయజుస్సు భారతి-నవంబరు 1948 పుటలు 405 408)

ఈ యాజ్ఞవల్క్య శాఖీయులైన కవులనుగూర్చి వివరముగా ఘట్టుపల్లి ప్రణీతమైన యాజ్ఞవల్క్య చరిత్రమునకు నేను వ్రాసిన పీఠిక చూడదగును (1955) ఆది లింగమగుంట

నవియు, నాపెవరశ్ శైవ సంప్రదాయమును స్వీకరించి ఆరాధ్యులైతి
రనియు తెలుపుటకే యానుగ్రహింపవలెను

ఈ ప్రథమ శాఖవారందఱు నియోగులే - గురుబదవాలీకని [illegible] గి బ్రాహ్మణుడా కేవ బ్రాహ్మి యయ్యెను, ఈ విషయము రామలింగ [illegible] తు పరిణామమునకు [illegible] ఖ్యమైనది

స్మార్తులైన [illegible] ధ బ్రాహ్మణశాఖలలో, [illegible] యోగులు మాత్రమే, శైవమతము [illegible], వైష్ణవ మతమునుగాని స్వీకరించుచుండిరి, ఇతరులైన, వెలనాటి వైదికులు- తెలగాణ్యులు. [illegible] టినాడు, ద్రావిడులు- మొదలగు [illegible] లవా రెన్నడును [illegible] మార్చుకొనరు, ఆరాధ్య సంప్రదాయము పండితారాధ్యుడు ప్రవర్తింపజేసిన [illegible] ఆరాధ్యులు గురువులుగా స్వీకరించి, లింగధారణ [illegible] నందినది నియోగిశాఖ యొక్కటే. అందువలననే నేటికిని ఆరాధ్యులకును నియోగులకును సంబంధ బాంధవ్యములు జరుగుచునే యున్నవి.[1]

పాండురంగ మాహాత్మ్య కృతిభర్తయైన విరూరి వేదాద్రి మంత్రి అప్పయామాత్యుని వైష్ణవుడు కాడు. ఆర్వేల నియోగి

'సగుణగుణరతిలా! షట్ప్రసాన్వయేశా'

అని సంబోధన-పంచము శ్వాసాంతమున నున్నది. షట్ప్రసాన్వయేశుడనగా ఆరువేల నియోగి-అన్నలు శైవుడుగాని రామలింగ [illegible] శైవకృతిని రచించి, [illegible] వైష్ణవుడుగాని వేదాద్రి మంత్రికి వైష్ణవ కృతి నిచ్చుట సాహిత్యమునందొక విచిత్ర సన్నివేశము,

---

1 నాపితామహుడు విశదవోలు వెంకటరామయ్య-ఆర్వేల నియోగి, కాని నా పితామహి- పార్వతమ్మ-మల్లంపల్లి శరభారాధ్యులవారి పుత్రిక కీ. శే. మల్లంపల్లి సోమశేఖరశర్మగారి తాతగారు సోమశేఖరారాధ్యుడును, శరభారాధ్యులవారు ఏకోదర సోదరులు

(మా. మల్లంపల్లి సంతతియుల చరిత్ర-త్రిలింగ పత్రిక-1951)

4 శైవమత స్వీకరణ

రామలింగకవి తొలుత స్మార్తుడై - ఆదిశాఖీయుడని తెలిసికొంటిమి. అతనికి బాల్యమునుండియు శివభక్తి ప్రవృత్తులు విశేషముగా నుండుటచేత, తాను స్మార్తుడైనను శైవుడయ్యెను. అతడు గ్రహించిన శైవమునకు ఆరాధ్య శైవము లేక వీరశైవము అని పేరు. ఇది రెండు విధములు.

1. బసవన ప్రతిపాదించిన జంగమ వీరశైవ సంప్రదాయము. కేవలము భక్తి ప్రధానమైన ఇది అవైదికము - అనగా వేదముతో సంబంధము లేనిది. ఇది కర్ణాటదేశమునందే అధికముగా ప్రచారము గాంచినది. తెలుగు దేశమున ప్రచారమతి స్వల్పముగ గలది

2. మల్లికార్జున పండితారాధ్యుడు ప్రవర్తిల్లజేసిన - ఆరాధ్య వీరశైవ సంప్రదాయము - ఇది స్మార్తులకు బసవన భక్తిమార్గమును, వైదిక సంప్రదాయమును రెంటిని సమ్మేళనము చేసి "భక్తివేద మార్గ ప్రాధాన్యముతో కూర్చి" గలసినది. ఇదియే తెలుగు దేశమున విశేషవ్యాప్తి గాంచినది.

రామలింగ మీ ఆరాధ్య శైవ సంప్రదాయమునే స్వీకరించెను. ఈ యారాధ్యశైవులందరును, యజుర్వేదము ననుసరించువారే, అయినను రామలింగము యజుర్వేద శాఖలలో నెయ్యందు చెప్పినట్లు - శుక్ల యజుర్వేది. ఆరాధ్యులందరును కృష్ణయజుర్వేదులు - కాబట్టి తాను లింగ మీ ఆరాధ్యశైవమును స్వీకరించునప్పుడు, ప్రత్యేకముగా, కృష్ణయజుర్వేదము నభ్యసించెను. ఈ విషయమునే అతడు

"యజుర్వేద వేది"

అని స్పష్టపఱచినాడు. తాను కృష్ణయజుర్వేదానుసారియైన "యజుర్వేది" అని చెప్పుకొన్న చాలును. అట్లుగాక యిచట "యజుర్వేద వేది" అని చెప్పుకొనుట మొదట తాను శుక్లయజుర్వేదము నభ్యసించెనని తెలుపుటకే యని తెలియవలెను.

"ఆరాధ్యశైవము-వీరశైవము-వీరమాహేశ్వరవు" అనునవి ఒకే దాని కొకటి పర్యాయపదములు. వీనిలో మొదటి రెంటను విశేష వ్యాప్తిగలవి

జంగమ, ఆరాధ్య సంప్రదాయములను ప్రచారము చేసిన పాల్కురికి సోమనాథుడే పండితారాధ్య చరిత్రమున "వీరమాహేశ్వరాచార దుర్గమున" అని "వీరశైవాచార విధి ప్రవర్తిల్లి" అని వ్యపదేశించినాడు. శ్రీనాథ మహాకవి తన కృతుల[1] శైవ, వీరమాహేశ్వర, వీరశైవ పదములను సమానార్థకములుగా వాడినాడు.

రామలింగకవి ఉద్భటారాధ్య చరిత్రమువందే యీ శైవమత పారిభాషిక పదములు పర్యాయపదములని యిట్లు స్పష్టపఱచినాడు,

శా మాయాదంతంబుగా సుస్పృశించి చతురామ్నాయాగ సూర్ధాంతర
స్థాయి ప్రస్ఫుట వీరశైవమధి సిద్ధాంతింబు లర్థిక్కులన్
న్యాయం బొప్ప చెఱంగనేని మానవ వ్యాధానంగ్రంబుగా శిష్యులు
ప్రాప్యుం బొందఁగ టాకదీ పలుకు సంరక్షించు భద్రాత్ముఁడా

(3-306)

శా నీ వంకంబుభి వృద్ధి నొందు జగతిన్నీతి సంతాన స
చ్ఛ్రావంబొప్ప ననేకు లార్యులు ప్రఖ్యాత కీర్తుల్మహా
శైవ స్థాపిత వేదశాస్త్ర విమలైకాసింపు లారాధ్యతన్
శివుఁ గొల్చుచుసుందు నాడు కృప రెట్టింపంగ నారంభమున్

(3-307)

1 ఇ ర్లవఱకు -హిత్య ప్రపంచమున, శ్రీనాథుడు, శివభక్తినే తన కృతులలో వర్ణించి చెనినీయు, నాతని రచనలు శైవ సంబంధములే యనియు ప్రకటించిన విమర్శకులు శ్రీనాథుని శైవ సంప్రదాయమేదో, ఇంతవఱకు వివరింపలేదు. శృంగార నైషధమునకు సర్వంకష వ్యాఖ్య యన్నను నందు శైవమత సంప్రదాయిక విశేషములు లేనేలేవు.

వీరశైవ మనఁగానే, కేవలము బసవఁడు ప్రతిపాదించిన వీర శైవమే తప్ప వేఱొకటి లేదను నభిప్రాయము వలన నట్టి యవ్యవస్థ యేర్పడినది. తెలుగు సాహిత్యమున వీరశైవము—అనఁగా, జంగమ, ఆరాధ్య శైవ సంప్రదాయములు రెంటిని సంగ్రహింపవలెను. ఉద్భటారాధ్య చరిత్ర కేవలము ఆరాధ్య వీర శైవ సంప్రదాయమును ప్రపంచించు కృతి.

4. లింగధారణ దీక్ష - గురువు

ఆరాధ్య శైవమునకు ప్రధానమైనది లింగధారణ దీక్ష - లింగ ధారణ మనఁగా, వేదోక్తముగా, గురుముఖమున, గురువునుండి లింగమును గ్రహించి ధరించుట—గురువు పేర్కొను దీక్ష నిచ్చుట కొఱకు అధికారులు వారు. ఈ దీక్ష కంతయు నేర్పరుగా గురువే ప్రధానుఁడు గావున నీ శైవమత సంప్రదాయమున గురువున కత్యంత ప్రాముఖ్యము గలదు. గురువు హస్తమస్తక సంయోగముచే నీ దీక్ష పొందిన వెంటనే శిష్యునకు పునర్జన్మ గలుగును. అందువలననే శైవులు గురుహస్త సంజాతులమని చెప్పుకొనుటయే గాక కొందరు గురునామముతో వ్యవహరింతురు[1]-ప్రస్తుతము రాయసింహాసని గురువు

పాలగుమ్మి విశ్వేశ్వరారాధ్యులు

"సీ. పాలగుమ్మిలోని పద పద్మ విశ్వేశ్వరా
ధ్యానధారణ సమాధి తపస్వి"

1 ములుగు పాపయారాధ్యుల గురువు పేరు సోమనారాధ్యుల సంగమేశ్వరారాధ్యుఁడు. ఆయన గురువు పేరుతోనే - అహల్యా సంక్రందనము రచించినాఁడు. వీరేశలింగకవి చరిత్రమున శివ భాగములో నీ పేరే (76) చరిత్రము గలదు, కాని పాపయారాధ్యుని దేవీ భాగవతము, శరభ హృదయానురంజనము వలన నై అహల్యా సంక్రందన కృతి పాపయారాధ్యునిదని తెలియగలదు.

అనుపాదమును గద్యయందు "ఇతి శ్రీమదుమేశ్వర గురువరేణ్య చర ణారవింద షట్చరణ" అను ప్రారంభము ని గురుతత్త్వము నిశ్చితము చేయుచున్నది. శైవుడగు పోతన రచిత వీరభద్ర విజయమున నిట్లే ఆశ్వాసాంత గద్య గురుస్తోత్రముతో ప్రారంభించుచుండు ఇది శ్రీ మన్మహా మహేశ్వర యువటూరి సోమనారాధ్య దివ్య శ్రీపాదపద్మారాధక- "పోతన నామధేయ ప్రణీతంబు"

పోతనకు పూర్వుడైన శ్రీనాథుడు తన కృతులలో తన గురువైన శ్రీ శంకరస్వామిని స్తుతించుటయేగాక, గద్యలో "శ్రీ శంకరస్వామి సంయమీశ్వర ధ్యానానందుడ" అని వ్రాసికొన్నాడు. ఎఱ్ఱనకు ముందు నన్నెచోడమహాకవి "శ్రీమజ్జంగమ మల్లికార్జున దేవదివ్య శ్రీపాద పంకజ భ్రమరాయమాణ",

అని గురు ప్రశంస చేయుటయేగాక గురుప్రవరునకే తన కుమార సంభవ కావ్యము కృతినిచ్చియున్నాడు. కావున నిది శైవసంప్రదాయకమే యని గ్రహింపవలెను

5. పాలగుమ్మి గురువులు

ఈ పాలగుమ్మి గురు పరంపరలో, సకలేశ్వరారాధ్యులకు ముందు పాలగుమ్మి శ్రీకంఠ గురుడుండెడు శ్రీనాథుని కాలమున నున్నట్లుగా పై శాసనము వలన తెలియుచున్నది

> "పాల్గుమి శ్రీకంఠగురో మహాశాసన శ్రీ పాదు తస్య"
> అనెడు క్రీ. శ. 1414-నాటి శాసనము,

రామలింగకవి గురువు-సకలేశ్వరుడు-క్రీ. శ. 1520 ప్రాంతము వాడు. సకలేశ్వరుని తరువాత, తెనాలి గారికి పాలగుమ్మివారే గురువు లైనట్లు తెలియుచున్నది. రామలింగకవి సోదరుడగు అన్నయ తన సుదక్షిణాపరిణయమున-


"పాలగుమి భీమగురుని సద్భక్తిఁ గొలుతు"
అని గురుప్రశంస చేసినాడు.

పాలగుమ్మి భీమగురువు క్రీ. శ. 1560 ప్రాంతము వాడు గావున, ఏలేశ్వరగురుని కుమారుడై యుండవచ్చును. కాని శ్రీకంఠ గురునిమండి ఏలేశ్వరునికి మూడు తరములైనను గడచి యుండ వచ్చును. (శృంగార శ్రీనాథము అనుబంధము, పెదకోమటి మాచా రెడ్డి శాసనము)

ఉద్భటారాధ్య చరిత్ర కృతిపతి

ఊరదేచమంత్రి చరిత్ర

నియోగివంశము; కౌండిన్య గోత్రము



మంత్రిత్వము

ఉద్భటారాధ్య చరిత్ర కృతినందు నాటికి దేచమంత్రి-కృష్ణదేవరాయని మహామంత్రి తిమ్మరుసు మేనల్లుడగు నాదిండ్ల గోపమంత్రికి మంత్రి-గోపమంత్రి యాకాలమున కొండవీటి దుర్గాధ్యక్షుడై యుండెడివాడు-ఈ గోపన్న ప్రాభవమును గూర్చి రామలింగకవి యీ కృత్యావతారికలో నైదు పద్యములతో (15-20) వర్ణించినాడు. అందుండి మూడు పద్యముల నుదాహరించుచున్నాను.

ఒక సీసపద్యమున-కొండవీటి వర్ణన చేసి-రామలింగ డిట్లు చెప్పి
నాడు.

మ. వరగన్ వారిధి వేష్టితాఖిల మహీభాగంబునన్ రెడ్డి భూ
వరసింహాసనమై శుభాయతనమై వర్ధిల్లు తత్పట్టణం
బురు శాహోబల సంపదన్ జెనుచు భద్రోద్యోగి నాదిండ్ల[1]గో
వరసాధీశుఁ డశేష బంధు కుముదప్రాలేయ ధామాకృతిన్. (1-15)

సీ. అరిపుర దహనలక్ష్మి హరునిఁబోలెను గాని
తగులఁడు విషధరత్వమ్ము నింత
సంపూర్ణతర కళాకృతిఁ జంద్రుఁబోలెను గాని
దోషాకరోన్నతి దొరలఁడెందు
నిజ భుజాబల రేఖ విజయుఁ బోలెనె గాని
భీమోన్నత స్ఫూర్తిఁ బెరుగనీఁడు
గాంభీర్యమునఁ బాలకడలిఁ బోలెనె గాని
భంగసాంగత్యంబు బట్టఁడర్థి

గీ. సకల దుర్మంత్ర వదనముద్రావతారఁ
డాత్మవంశజ వీధీ విహార హారి
కీర్తి గంగా పవిత్రిత క్షితితలుండు
గుణసముద్రమంత్రి నాదెండ్ల గోపమంత్రి. (1-19)

సీ. దరహాస చంద్రికాధాళధళ్యంబులు
సురగేంద్ర కాంతా కపోలములకు
శారహారచ్ఛటా ధాగధగ్యంబులు
చారణ కామినీ స్తనములకును
సంఫుల్ల మల్లికా చారుచకచక్యంబులు
గంధర్వ మదవతీ కబరికలకు
నవ చందనాలేప నైగనిగ్యంబులు
దివిషన్నితంబినీ దేహములకు

1 గోవరసాధీశుఁడు - అనుచో గోపన+అధీశుఁడు అను నర్థము చెప్పవలెను. తన మేనమామయగు 'తిమ్మరసు'వలె గోపన గోపరసు అను పేరు ధరించినాడు.

గీ. ధవళధాము సుధాకారకానటీర
ధర సుధావారినిధి సుధాంధః కరీంద్ర
సాంద్రతర కాంతి విభ్రమ సంగతములు
తిమ్మవిభు గోపమంత్రి సత్కీర్తి రుచులు, (17 ప)

మంత్రిత్వము

దేచమంత్రి, గోపమంత్రిని, "రాజ కార్య నిర్వాహకుడ" నియు గోపమంత్రి ప్రాధరణ బోధమునకు స్తంభమువంటి వాడనియు వర్ణించుటచేత నితడు రాజ తంత్ర ప్రవీణుడని విశదమగుచున్నది. ఈతడు మంత్రియే మహా పరాక్రమశాలి. 1) నిబిడ భుజా బలవిడంబిత కుమారుడు 2) దోర్దండగళితా నిష్పీడిత విమత నృపుడు. 3) ప్రతాపానలుడు అన్న విశేషణములు తీయంశమును ధ్రువపఱచుచున్నవి.

ఇట్టి సచివుడు తనకు కలుగుటచేతనే-గోపమంత్రి సర్వరాజ్య రక్షణ భారము దేచమంత్రికి కప్పజెప్పినాడు. గోపమంత్రి ఆ కాలమున తెలుగు దేశమున దుర్గాధిపతులలో గొప్పవాడే కాక సంస్కృత భాషలో గొప్ప విద్వత్తుగలవాడు కృష్ణ మిశ్ర విరచిత ప్రబోధ చంద్రోదయమునకు చంద్రిక వ్యాఖ్యానము వ్రాసిన మనీషి. తెలుగు భాషలో అతడు కవి, కృష్ణార్జున సంవాదము అను ద్విపద కావ్యమును రచించి, ప్రప్రథమముగా బహుజనాదరణ పాత్రమైన గయోపాఖ్యాన కథను సాహిత్యమున ప్రవేశపెట్టినాడు అట్టి గోపమంత్రికి రాజకీయ సాహిత్య వైదుష్యము గలిగిన దేచమంత్రివంటి మంత్రి దొరకుట యాతని యదృష్టము.

వైదుష్యము

దేచమంత్రి శివపూజాపరాయణు డగుటయేగాక, శివస్తోత్ర సాహిత్యమును కాళించుకొన్నవాడు. శివస్తోత్రముల నాతడు నిత్యము పఠించువాడని రామలింగకవి యిట్లు చెప్పినాడు.

భవానీశస్త్రవోచ్చారణ ప్రావీణ్య క్షమభావ (1-205)

శంభుస్తుతి పఠన ధురీణ (3-1)

అను సంబోధనలతో నీ విషయము సూచితము

శైవులకు శివపూజా సమయమున శివస్తోత్రములు పారాయణము చేయుట నియతము. మల్లికార్జున పండితారాధ్యుడు శివపూజాసమయమున ననేక శివస్తవములు పఠించినట్లు పండితారాధ్య చరిత్రము తెలుపుచున్నది వానిలో ప్రసిద్ధము లైనవి-

శివ పంచస్తవములు[1]

మహిమ్నము, మల్హణము, శిల్హాణము, అనామయము హాలాయుధము అను నీ యైదును శివపంచస్తవములని వాడుక. పాల్కురికి సోమనాథుడు శివపంచస్తవములని ప్రత్యేకముగా పేర్కొనలేదు-కాని-అందు శిల్హణములేదు.

"ద్వి॥ హారలీలఁ దేలుచు హారలీలఁ దవర,
హారలీల యను కృతిహారలీలఁ బొగడు
మహిఁ జెప్పఁబడు మహిమ్న స్తవంబునను
మహిమాకరుని మహామహిమఁ గీర్తించు
మలహరణంబగు మలహణంబునను
మలహణ ప్రియునిఁ ద్రిమలహరుఁ బొగడు

---

1 ఈ శివ పంచస్తవములను గూర్చి తొలుత నేను క్రీ. శ. 1943 లో అయ్యంకి వేంకటరమణయ్య సన్మాన సంచికలో "వాఙ్మయ విశేషములు" అను, నా వ్యాసమున తెలిపితిని తరువాత శ్రీ. శ్రీ. మల్లంపల్లి సోమశేఖరశర్మగారు-శివస్తవములనుగూర్చి ఆంగ్ల భాషలో నొక వ్యాసము వ్రాసినారు.

M. Somasekhara Sarma
Journal of Oriental Research
Madras Vol. No.

శ్రీమయంబైన యనామయంబునని
రామయుఁడగుఁ గరుణామయుఁడొగడు
నాశత్రపీఠి హాలాయుధంబున హా
లాయుధ ప్రియుఁ డ్రికూలాయుధుఁడొగడు."

పండితారాధ్య చరిత్ర దీక్షాప్రకరణము పుట 70

దీనిని బట్టి క్రీ. శ. 12వ శతాబ్దిలో శివపంచ స్తవము అనగా 1) హరలీల 2) మహిమ్నము 3) మల్హణము 4) అనామయము 5) హాలాయుధము-అని తెలియుచున్నది. కాని క్రీ. శ. 1520 ప్రాంతముల శివపంచ స్తవములనునవి భిన్నముగా నున్నట్లు దేచ మంత్రి వ్రాసిన శివపంచ స్తవి వ్యాఖ్య బట్టి తెలియుచున్నది అ విషయము వివరింతును.

దేచమంత్రి

శివపంచ స్త వి వ్యాఖ్య

దేచమంత్రి నిత్య శివ స్తవ పఠకుడేగాక, వానిలో ముఖ్యమైన శివ పంచ స్తవములకు వ్యాఖ్యకూడ వ్రాసియున్నాడు. ఆ వ్యాఖ్యా వివరము లింతవఱకు పరిచితములు కాకపోవుటచే వానిని తెలుపు చున్నాను.

దేచమంత్రి మహా విద్వాంసుడగు లొల్ల లక్ష్మీధరుని శిష్యుడై యీ వ్యాఖ్య రచించినాడు. శివ పంచస్తుతికి "శివ మహిమ స్తుతి పంచిక" అని పేరు పెట్టినాడు.

"లక్ష్మీధర కటాక్షేణ దేచయామాత్యశేఖరః
అకరోదాకరోవాచాం మహిమ్నస్తుతి పంచికామ్.

—మహిమ్నము

అకరోదా కరోవాచా మల్హణ స్తుతిపంచికామ్
లక్ష్మీధర కటాక్షేణ దేచయామాత్యశేఖరః —మల్హణము

నీలకంఠస్తుకేష్టిం యూరదేచయ మంత్రిరాట్
లక్ష్మీధరం కటాక్షేణ కురుతే గురుతేజసా —నీలకంఠ స్తవము

అనామయి కృతేష్టికామకరోదా వరోగిరాం
లక్ష్మీధర కటాక్షేణ యూరదేచంప మంత్రిరాట్
—అనామయము

హాలాయుధ కృతేష్టిం కాం యూరదేచయ మంత్రిరాట్
లక్ష్మీధర కటాక్షేణ కురుతే గురుతేజసా —హాలాయుధము

వీనినిబట్టి దేచమంత్రి కాలమున 1) మహిమ్నము 2) మల్హణము 3) నీలకంఠ స్తవము 4) అనామయము 5) హాలాయుధము అనునవి శివపంచ స్తవములు-పాఠకులకు విశదముగా నుండుట కై స్తవములు, వాని కర్తల పేర్లు ఉదాహరించుచున్నాను.

1) మహిమ్నము- పుష్పదంతకృతము-శివ స్తవము లన్నింటిలో మహామహిమగలది.
2) మల్హణము- మల్హణ కవి విరచితము.
3) నీలకంఠ స్తవము- సౌరాణికము-శివపురాణోక్తము.
4) అనామయము- దండికవి రచితము
5) హాలాయుధము- హాలాయుధోక్తము.

ఈ స్తవములకు వ్యాఖ్య వ్రాయుటయన్న సామాన్యముగాదు. దేచమంత్రి శ్రుతిస్మృతి పురాణేతిహాస కావ్యసాహిత్యమును మధించి యీ వ్యాఖ్య రచించి యున్నాడు.[1] యుండవలెనని యూతని యపార వైదుష్యము వ్యక్తమగుచున్నది.

---

1 దేచమంత్రి శివపంచ స్తవి వ్యాఖ్యల నైదింటిని సంపూర్ణముగా నాగరలిపిలో, మదరాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము వారు ముద్రించియున్నారు. Bulletin of the Government Oriental Manuscript Library-Madras-Vol. III (1952) కాని వారు ప్రత్యేక గ్రంథముగా ప్రకటింపలేదు. ఈ గ్రంథమును తెలుగు లిపిలో ముద్రించి ప్రచారము చేయుట యావశ్యకము.

శివ పంచస్తవి వ్యాఖ్య

ఈ సందర్భమున శ్రీశైలక్షేత్రమున-జంగమవాడి విశ్వారాధ్య మఠాధ్యక్షులు వీరశైవ మతీయ మహావిద్వాంసులు నగు శ్రీ. శ్రీ. చిదిరె మఠము వీరభద్రశర్మగారు ప్రకటించిన శివపంచస్తవి వ్యాఖ్యను గూర్చి యుట్టంకింపవలె నియున్నది ఇందు 1) మహిమ్నము 2) మల్హణము 3) మలయరాజీయము 4) అనామయము 5) హలాయుధము-తెలుగు పద్యములలో విశేషవిలసిత, సంపూర్ణ టీకా తాత్పర్యము లతో నున్నది. సంస్కృత శివస్తోత్రములను గూర్చి పరిశోధన చేయు వారికే గాక, తక్కిన సంస్కృతులును పరింపదగిన గ్రంథము పై వివరములను బట్టి శివపంచస్తవములను గూర్చి పరిశోధన జరుగవలెనని తెలియగలదు వీని ప్రభావము తెలుగు సాహిత్యముపై గలదు.

దేచమంత్రి శైవాచార సంపన్నత

దేచమంత్రి-ఉద్భటారాధ్య వంశీయుడగు చంద్రశేఖర గురు శిష్యుడు-అతని శివపూజాధురంధరత్వమును రామలింగకవి యిట్లు వర్ణించినాడు.

మ. ప్రణుత ప్రాభవుఁ దూరదేచ విభుఁ డభ్యర్చించు హస్తాగ్రకం
కణ ఝుంకారము లంకురింప విరులంగంధంబునన్ బత్త్రిరిన్
మణిహారంబునఁ గాంచనాక్షతల శుంభద్వర్ణ పంచాక్షరిన్
బ్రణవాత్మున్ బరమ ప్రకాశు గిరిజాప్రాణేశు నశ్రాంతమున్.

(1-48

అతని శివధ్యాన పరాణయణత్వము నిట్లు సూచితమైనది.

"త్రిపుర మథన పాదాధిష్ఠిత ధ్యాన" (1-207)

శ్రీనగజాధిప చరణ ధ్యాన సుధానుభవలోల (2-1)

శంభుపద సేవా సావధానాత్మకా (3-389)

ఉద్భటారాధ్య చరిత్ర

రచనా కాలము

అష్టదిగ్గజ కవీశ్వరుడుగా రామలింగము రాయల సభలో నున్నట్లందఱూ నేకగ్రీవముగా నంగీకరించిన విషయమే రామలింగని కారాయల యాస్థానమున ప్రవేశము గలుగుట - ఉద్భటారాధ్య చరిత్ర రచనము వలననేయని మనము నిర్ణయింపవచ్చును. ఇది యెట్లు సంఘటిల్లినదియు వివరింతును.

ఉద్భటారాధ్యచరిత్ర-కొండవీటి దుర్గాధ్యక్షుడైన నాదిండ్ల గోపమంత్రికి మంత్రియగు ఊరదేచ మంత్రికి కృతి-యని తెలిపితిని. రామలింగనిచా కృత్యవతరణికలో-కొండవీటి పట్టణము నిట్లు వర్ణించినాడు.

సీ. మహిత మూలసాన మల్లికార్జున శిరః
స్థల చంద్ర చంద్రికా ధవళిమంబు
చెదలు వాటీపుర (శ్రీ)రఘూద్వహ భుజా
స్తంభరక్షణ విధాసంభృతంబు
వేదండ ముఖ తటాగోదిత పద్మ సౌ
గంధిక గంధ పాటింధమంబు
రాజ బింబావనా రాజిత గాంధర్వ
మాధురీ సాధురీతీ ధరంబు

గీ. కరటి కట నిర్గళద్దాన నిరవధిక న
మగ్న నూతన వృష్టి జంబాలి శాఖ
లావనీ పాలమందిర ప్రాంగణంబు
గురు సమృద్ధుల నయిదోడు కొండవీడు. (1-14)

(శ్రీ)నాథుని తరువాత-అతని కొండవీటి వర్ణన సీసపద్యము ననుసరించుచు నా దుర్గవర్ణన చేసినది రామలింగకవియే.

కొండవీటిదుర్గము రెడ్డిరాజుల యనంతరము గజపతుల వశమైనది - ఇది తెలుగుదేశమున మిక్కిలి బలిష్ఠమైన దుర్గము - కృష్ణరాయలీ దుర్గమును, తిమ్మరుసు సైన్యాధిపత్యము వహింపగా, తే 23-6-1515 లో వశపఱచుకొనెను రాయలీ దుర్గమును పరిపాలించుటకు మంత్రి తిమ్మరసునకే యొసగెను. అతడు తన మేనల్లుడు అల్లుడునైన - నాదిండ్ల అప్పమంత్రిని కొండవీటి దుర్గాధ్యక్షుడుగా నియమించెను - మఱి ఆఱు నెలలైన తరువాత అనగా క్రీ. శ. 1516 ప్రారంభమున - నప్పటికి గుత్తిదుర్గ పాలకుడుగానున్న తన మేనల్లుని గోపమంత్రిని - కొండవీటికి నియమించి, అప్పమంత్రిని వినుకొండ దుర్గమునకు మార్చెను[1] - ఇందువలన గోపమంత్రి కొండవీటి దుర్గమును పాలింప మొదలుపెట్టినది క్రీ. శ. 1516 నుండియేనని మనము గ్రహింపవచ్చును

గోపమంత్రి దుర్గాధ్యక్షుడు కాగానే, ఊరదేచమంత్రిని తన మంత్రిగా నియమించెనని మనమూహించిన - అది క్రీ. శ. 1516 ప్రాంతమగును - ఆ వెనుక రామలింగకవి దేచమంత్రి కెప్పుడు కృతి యిచ్చెనో నిర్ధారణచేయుటకు తగిన యాధారములు లభింపవు ఉద్భటారాధ్యచరిత్ర రచన క్రీ. శ. 1516 తరువాతనని - మాత్రమే మనము చెప్పగలము.

ఈ సందర్భమున ఉద్భటారాధ్య చరిత్ర రచనాకాలమునుగూర్చి శ్రీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రిగారేమి వ్రాసిరో తెలుసుకొనుట యావశ్యకము.[2]

“రాయల మంత్రియగు తిమ్మరసు కొండవీటి పరిపాలనము తనల్లుడగు నాదిండ్ల గోపమంత్రి కప్పగించెను. నాదిండ్ల గోపమంత్రి సుప్రఖ్యాతుడు. గోపమంత్రి క్రీ. శ. 1517 వ దేచమంత్రి కొక యగ్రహారము నిచ్చెను.

... ...

... ...

---

1. T. T. Devastanam Epigraphical Report, Page 132.
2. ప్రథమ ముద్రణ పీఠిక పుట, 11.

దేచమంత్రి గోపమంత్రిచే నగ్రహారాది సన్మానముల బడసి ప్రఖ్యాతుడయిన పిదపనే యుద్భటచరిత్రము కృతినంది యుండును - ఆ కాల మించు మించుగా క్రీ. శ. 1525, అనితలపవచ్చును - "దీనిచే తెనాలి రామలింగకవి కృష్ణదేవరాయలి సభలోనున్నాడన్న ప్రతీతి నదాధారమై సంకటితమగుచున్నది."

ఇప్పటికి నలుబదెనిమిదేండ్ల క్రిందట వేటూరివారట్లు వ్రాసినను-నేడు చారిత్రక పరిశోధన జరిగిన వెనుక, వారి వాక్యములట్లనే గ్రహించుటకు వీలుకాదు

"గోపమంత్రి క్రీ శ. 1517 న దేచమంత్రి కొక యగ్రహారము నిచ్చెను" అన్న వాక్యము[1] న సమంగీకరింపఁలేము దేచమంత్రి కగ్రహారము నిచ్చినది - గోపమంత్రి సోదరుడు అప్పమంత్రిగాని-గోపమంత్రి కాదు ఆ శాసన శ్లోకమిది.

శ్లో॥ శాకాబ్దేనిధి రామవర్గధరణీ గణ్యేశ్వరే వత్సరే
కార్తిక్యాం వినుకొండసీమ్ని సుకృతీ నాదిండ్ల యప్పప్రభుః
ప్రాదాదీన్న వరాభిదంచ సకలం గ్రామం స్వనామాంకితమ్
కౌండిన్యాన్వయ యూరదేచ విదుషే ష్టైశ్వర్యభోగాన్వితం

(59 శ్లో.)

ఈ దానకాలము - క్రీ. శ. 1517, పై దానినిబట్టి నాదిండ్ల అప్పమంత్రి దేచమంత్రికి - అన్నవరము గ్రామము దానము చేసినాడు.

---

1. పై వేటూరివారి వాక్యము పురస్కరించుకొని పాండురంగ మాహాత్మ్య పీఠిక (అకాడమీ ముద్రణము) 19 వ పుటలో గోపమంత్రి దేచమంత్రి కి శ. 1517 లో నొక యగ్రహారము నిచ్చెను." అని కలదు. అంతే "తిమ్మరసు అల్లుడు మేనల్లుడునైన గోపమంత్రి" అని కలదు - ఇది యెంతమాత్రము సరికాదు - గోపమంత్రి తమ్ముడు అప్పమంత్రి తిమ్మరసు అల్లుడుగాని గోపమంత్రి కాదు. సాళ్వ తిమ్మాఖ్య జామాత" అని అప్పమంత్రి కంకితమైన రాజశేఖర చరిత్ర.

ఈ శాసనమున - ఊరదేచమంత్రి కౌండిన్యగోత్రుడు పేర్కొనబడుటచేత నీత డుద్భటారాధ్యచరిత్ర కృతిపతియే యగుట నిర్వివాదము[1].

ఇక ఉద్భటారాధ్యచరిత్ర రచనా కాలము క్రీ. శ. 1525 అనుట విచారింతము - రామలింగకవి కృష్ణరాయసభలో నున్నవాడని యంగీకరించినపుడు, అత డుద్భటారాధ్యచరిత్ర రచనము క్రీ. శ. 1525 లో చేసిన తరువాత రాయల ఆస్థానమున ప్రవేశించెనన్న అత డా యాస్థానమున నాల్గేండ్లుమాత్రమే యుండెనని చెప్పవలెను - ఏలనన రాయలు క్రీ. శ. 1529 అక్టోబరు మాసాంతమున మరణించెను.[2]

ఈ నాల్గేండ్లును రాయల చరమదశయని చరిత్రకారులు తెలిపినారు[3]. అతడు చరమదశలో, రాజకీయముగా, మానసికవ్యథల ననుభవించుచున్నపుడు - సాహిత్యగోష్ఠులు నెఱపెననుట విశ్వాసార్హము కాదు - రాయలసభలో రామలింగని గూర్చినకథ లాతడు నాల్గేండ్ల స్వల్పకాలముగాక, ఒక దశాబ్దిపాటైన నుండినట్లు కన్పట్టుచున్నది - కాబట్టి ఉద్భటారాధ్య కృతి రచనాకాలము క్రీ. శ. 1525 కి తప్పక ముందై యుండవలెను.

ఇప్పుడు మన మీ కృతిరచన - క్రీ. శ. 1516 - 1525 మధ్య యని యొక నిర్ణయమునకు వచ్చితిమి, రామలింగకవి రాయల యాస్థానములో నేడెనిమిదేండ్ల కాలమున్నట్లుగా నాతని కథలలో ప్రసక్తమైన తాతాచార్యుల కథ సాక్ష్యమిచ్చుచున్నది. కాబట్టి ఉద్భటారాధ్యచరిత్ర రచన క్రీ. శ. 1516 ప్రాంతము కాదగును.

---

1 ఈ శాసనము 60 శ్లోకముల పెద్ద శాసనము, ఇం దప్పమంత్రి చేసిన 50 అగ్రహారదానములు గలవు. దీనిని నేను మదరాసు విశ్వవిద్యాలయ పక్షమున ప్రకటించితిని. Selected Inscriptions (Telugu) Edited by N. Venkata Rao No. 23 Mangalagiri Inscription of Krishnadevaraya.

2 ఆముక్తమాల్యద - ద్వితీయ ముద్రణ - ప్రకాశక విజ్ఞప్తి పుట. 33

3 రాయల నిధనకాలము - లక్ష్మణరాయ వ్యాసావళి.

క్రీ. శ. 1516 ప్రాంతమనుట కింకొక యుపపత్తి చూపుచున్నాను. దీనిని పరిశీలించుకొనుటకే ఇందు తెలుపుచున్నాను.

(1) ఒకటి—

క్రీ. శ 1517 లో అప్పమంత్రి ఊరదేచమంత్రి కిచ్చిన అగ్రహార ప్రశంస, ఉద్భటారాధ్య చరిత్రలో లేదు - రామలింగకవి తన కృతిపతికి పతియైన గోపమంత్రి సోదరుడు అగ్రహారమిచ్చి సంభావించిన, నది దేచమంత్రి కుత్కర్షదాయకమగు విషయముగాన రామలింగకవి తప్పక దానిని సూచించియే యుండును. ప్రస్తుత కృతిలోని విషయము సూచితము కాలేదు గాన - నీకృతి క్రీ శ. 1517 కి పూర్వము క్రీ శ 1516 లో రచితమై యుండుననుట పొసగును

కృతిపతి వంశీయులలో నిట్టి అగ్రహారాది సమ్మానములు పొందిన నావిషయము కృతి వంశావళిలో వర్ణించుటకు నొక యుదాహరణము చూపుచున్నాను

శ్రీనాథమహాకవి భీమఖండమున - అన్నమంత్రి వంశమును వర్ణించుచు, అందు దన్నయమంత్రికూటస్థు డన్నయమంత్రి 'ఆరేడు' అను నగ్రహారమును గ్రహించెనని యిట్లు తెలిపినాడు.

చ. కొలను 'ప్రతాపరుద్ర నృపకుంజరుచేత' 'నరేడు' సారణీ
సలిలవివర్ధమాన బహుసస్య సమూహుల మగ్రహారమై
వెలయ విభాకరగ్రహణవేళ దగలగ బరిగ్రహించె బం
ధుల భరియించె నన్నవిభుకొసరి యెట్లు ప్రధానులెవ్వరున్.
(1-50)

ఇచట కొలను ప్రతాపరుద్రుడనగా కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుడుగాదు. అతడు కొలనిరుద్రమంత్రి ఇందులూరి అన్నయ పూర్వుడు

వాకు తోచిన ఉపపత్తిని తెలిపినాను. విమర్శకులు నిర్ణయింప వచ్చును.

(2) రెండవది—

రామలింగకవి ఉద్భటారాధ్య చరిత్రమును క్రీ. శ. 1518 లోనే రచించి దేచమంత్రికి కృతి నిచ్చియుండవలెను - అట్లుకాక, గోప మంత్రి దుర్గాధ్యక్షుడై చాలకాలము గడచిన వెనుక యీరదేచమంత్రి కి కృతినిచ్చిన - కొండవీడును గోపనమంత్రిని నింతగా స్తుతింపవలిసిన యావశ్యకతలేదు - కొండవీటి దుర్గాధ్యక్షుడైన గోపనమంత్రికి సచివుడూరదేచమంత్రియని ముక్తసరిగా చెప్పి ఊరదేచమంత్రినే హెచ్చుగా ప్రశంసించెడివాడు - ఈ ఉద్భటారాధ్య చరిత్రమూలమునసే - రామలింగకవికి రాయల ఆస్థానమున ప్రవేశము గలిగినది.

కవులు - రాజసభా ప్రవేశము

(3) మూడవది—

ఆకాలమున నెంతటి ప్రతిభావంతులైన కవులకు రాజదర్శనము లభించుట దుర్లభముగా నుండెడిది. మహోద్దండ కవియైన శ్రీనాథునికి ప్రౌఢ దేవరాయల ఆస్థానమున వెంటనే ప్రవేశము గలుగలేదు, ఆ రాజదర్శన మాలస్యమైన కారణమున, నాతడెట్టి కష్టాలనుభవము నకు లోనయ్యెనో "కుల్లాయుట్టితి కోకచుట్టితి" అన్న చాటువద్యము వలన తెలియనగును.

సంకుసాల నృసింహకవికి - అల్లసాని పెద్దన మూలమున - రాయల దర్శనము కలుగకుండ భంగమైన సంగతి - సాహిత్యలోకమునకు చిరపరిచితమే - ఎరపాటి ఎఱ్ఱన యను కవి, కృష్ణరాయలను సందర్శించి కృతి నీయదలచి, అట్టి అవకాశము లభింపలేమి, తన మల్హణ చరిత్రలో - "కృష్ణరాయ జనకాంతున కీయదలచిన కృతికన్య నీకిచ్చుచున్నా"నని కృతిపతితో విన్నవించినాడు.

ఆ కాలముననేమి – అద్యతన కాలముననను నిట్టి పరిస్థితులేగలవు- గద్వాల సంస్థానమున తిరుపతి వేంకటకవులు – నెలలతరబడి ఉండవలసి వచ్చినది. "మటనేర్పించె గద్వాలరాజు" అని వారే చెప్పుకొన్నారు. ఇంత యెందులకు ఆధునికయుగమున–ఆంధ్రభోజుడైన–శ్రీపిఠాపురము మహారాజావారి యాస్థానమున నీనాటి ప్రసిద్ధకవుల కెంతమందికి ప్రవేశము కలిగినది ? లేదనియే చెప్పవచ్చును[1].

నవీనకాలమున నొక సంస్థానాధిపతివద్దనే నిట్టివి ప్రవర్తిల్లినపుడు రాయల కాలమున, అందును, సామ్రాజ్య చక్రవర్తియైన – రాయల కాలమున నాతనిదృష్టి నాకర్షించి, ఆస్థానమున ప్రవేశించుట దుర్ఘటమనియే చెప్పవచ్చును, ఆస్థానకవు లెప్పుడును మత్సరగ్రస్తులు గాన వారిమూలమున కవులకు రాజదర్శనము గలుగదు – ఇక, ఇతర రాజకీయాధికారుల మూలముననగాని, రాజుగారి కత్యంతాప్తులైన అనుచరుల మూలముననగాని యిది జరుగవలసినదే – కందుకూరి రుద్రకవి రాయల రాచమంగలియగు మంగలి కొండోజీ మూలమున విజయనగరాస్థానిలో ప్రవేశించెనని తెలియుచున్నది[2]

రామలింగకవి విషయ మట్లుకాలేదు – అతని యదృష్టవశమున ఉద్భటాచార్యచరిత్ర కృతినందుకొనగానే – దేచమంత్రి, రామలింగని కవితా ప్రౌఢమకు, పాండిత్యమునకు – చాలా సంతోషించి, తన కధిపతియగు గోపమంత్రికి విన్నవింపగా, గోపమంత్రి రామలింగకవిని

---

1 ఇది నా యనుభవసిద్ధమైన విషయము – నేను శ్రీ పిఠాపురాధిపతులతో క్రీ. శ 1935 నుండి 1952 వఱకు నాంతరంగికముగా సంబంధించి యున్నవాడను

2 అష్టదిగ్గజములు – అను గ్రంథము. ఆ గ్రంథమున అష్టదిగ్గజములు అను వ్యాసము పుట 18. డాక్టరు నేలటూరి వేంకట రమణయ్య,

విల్పించి గ్రంథము విని అతడు[1]కూడ స్వయముగ తెలుగున కవియే గనుక, రామలింగకవి కవిత్వ వైదుష్యమునకు కడు సంతసించి, తన మేనమామయు, మహామంత్రి శిఖామణియగు తిమ్మరసునకు సిఫారసు చేసియుండవలెను – తిమ్మరసు మంత్రిముఖమున రామలింగకవి రాయల ఆస్థానమున – అష్టదిగ్గజకవులలో నొకడై తన కవితా మహత్త్వముచే యశేషకీర్తి నార్జించెను.

ఉద్భటారాధ్య చరిత్ర

కావ్యకథావస్తు విమర్శన

ఉద్భటారాధ్య చరిత్ర యనగా ఉద్భటారాధ్యు డనెడు ఒక శైవాచార్యుని మహిమలను దెలుపు కావ్యము. ఈ పేరు, పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్రము ననుసరించి పెట్టబడినది. పండితారాధ్య చరిత్ర వెనుక – చరిత్రపేరుతో నుద్భటారాధ్య చరిత్ర వలకు నీక్రింది పద్యకావ్యములు గలవు.

---

1 నాదిండ్ల గోపమంత్రి సంస్కృతమున. ప్రబోధ చంద్రోదయ నాటకమునకు చంద్రికావ్యాఖ్య వ్రాయుటయేగాక – తెలుగున కృష్ణార్జున సంవాదమును ద్విపదకృతి రచించెను. ఇందు గయోపాఖ్యాన కథ గలదు దీనిని తొలుత తెల్పినవాడు గోపమంత్రియే. ఇది క్రీ. శ. 1934 లో కీ. శే. సురవరము ప్రతాపరెడ్డిగారు రచ్చపేసిరి, అది అసమగ్రము, అందుచే-1953 లో సమగ్ర పరిష్కృత ప్రతి, విపుల పీఠికాదులతో వెలయించినాను. (1953)వావిళ్ళ ముద్రణము

1. కేతనదశకుమార చరిత్ర - 2. మంచెన కేయూరబాహు చరిత్ర - 3. జక్కన విక్రమార్క చరిత్ర - 4. అన్నయషోడశకుమార చరిత్ర - 5. శ్రీనాథుని పల్నాటి వీరచరిత్ర[1].

పండితారాధ్య చరిత్ర ఉద్భటారాధ్య చరిత్రలు - శైవమత సంబంధమైనవి : ఆధ్యాత్మికములు.

ఉద్భటారాధ్య చరిత్రమున కథానాయకుడు ఉద్భటారాధ్యుడే- అతడు - రామలింగకవి ప్రబంధరచనమునకు మూడు శతాబ్దులకు పూర్వము శివకవులచేత ప్రస్తుతుడైనవాడు, కాబట్టి ప్రథమమున నాతడు శైవవాఙ్మయమునం దెట్లు వర్ణితుడో తెలిసికొనుటయావశ్యకము.

ఉద్భటుడు = అతని చరిత్ర

తెలుగు సాహిత్యమున ప్రప్రథమముగా 'ఉద్భటుని' మనకు క్రీ. శ. 1908 లో నన్నెచోడని కుమారసంభవ పీఠికలో కీర్తిశేషులు కూనవల్లి రామకృష్ణకవిగారు పరిచయము చేసినారు. అం దుద్భటుడు కుమారసంభవము అను సంస్కృత కావ్యము రచించినట్లు తెలుపబడినది. (కు, సం, 1-21). ఆ వెనుక క్రీ. శ. 1922 లో మల్లికార్జున పండితుని శివతత్త్వసారమున - 'హరలీలాస్తవ రచయితయైన ఉద్భటుడు, దేహముతో కైలాసము చేరినట్లు చెప్పబడినది. (శివతత్వ. 410) ఆపైని క్రీ. శ. 1926 లో పాల్కురికి సోమనాథుని బసవపురాణమున - ఉద్భటుని కథయందు - అతడొక మర్త్యవృషభ

1 'చరిత్ర' అను పేరుగల కావ్యములన్నియు కథా వస్తుస్వభావమున గూడ నొకరీతిగా నున్నవని తలంపరాదు. పై 'చరిత్ర' పేరు గలిగిన కావ్యములలో - కేతన దశకుమార చరిత్ర, మంచెన కేయూరబాహు చరిత్ర - జక్కన విక్రమార్క చరిత్ర - అన్నయ షోడశకుమార చరిత్ర కేవలము కథాకావ్యములు - ఆధ్యాత్మిక దృష్టి లేనివి. పల్నాటి వీరచరిత్ర చారిత్రకము.

నాశ్రయించిన, ఏడుతండల భూతములకు పిశాచత్వము తప్పించి, తన శిష్యుడైన భోజరాజును, అతని పరివారమును, తనతో కైలాసమునకు తీసికొనిపోయెనని చెప్పబడియున్నది (బస. 130, 129 పుటలు) సోమనాథుని పండితారాధ్య చరిత్రమున నీ వృత్తాంతము సంగ్రహముగా రెండుపంక్తులలో చెప్పబడినది, హారలీల ప్రశంస అకథతోపాటు అందున్నది.

పై విషయములనుబట్టి - సంస్కృత వాఙ్మయమున నొక ఉద్భటుడును తెలుగు శైవ వాఙ్మయమున మఱియొక ఉద్భటుడును మనకు గానవచ్చుచున్నారు. వీరిరువురునుగాక, కన్నడ శైవ సాహిత్యమున ఉద్భటయ్య అను శైవకవి మఱియొకడు మనకు కన్పట్టుచున్నాడు - కాగా, ఉద్భటులు - ముగ్గురు మనకు తెలిరి.

1. సంస్కృత వాఙ్మయమున ఉద్భటుడు.
2. తెలుగు శైవ ,, ఉద్భటుడు
3. కన్నడ శైవ ,, ఉద్భటుడు.

వీరు మువ్వురు వేర్వేఱా ? లేక యొక్కరేనా అని మనము నిర్ణయింపవలెను - పై ముప్పురిలో, కన్నడశైవ సాహిత్యమున నుద్భటుడు కన్నడకవి చరిత్రమున ప్రశంసింపబడుటచేతను, అతడు 'హారలీల' అను కృతిని కన్నడమున రచించుటచేతను అతడు సంస్కృత కవి యగు నుద్భటుడు కాడని స్పష్టమైనది.

సంస్కృత వాఙ్మయము - ఉద్భటుడు

సంస్కృతమున నలంకార శాస్త్రములు రచించినవారిలో ఉద్భటుడు సుప్రసిద్ధుడు. ఈతడు కాశ్మీరదేశమును క్రీ శ. 778-813 ప్రాంతమున నా దేశము నేలిన జయాపీడుని ఆస్థానసభ నలంకరించిన మహావిద్వాంసుడు. ఈతనికి దినమునకు లక్ష దీనారములు వేతనము[1], ఈతడు రచించిన గ్రంథములలో ఒక్క 'కావ్యాలంకారసార సంగ్రహము' అను నలంకారశాస్త్రగ్రంథ మొక్కటియే లభ్యమగుచున్నది.

1 విద్వాన్ దీనారలక్షేణ ప్రత్యహంకృత వేతనః

నన్నెచోడకవి కుమారసంభవము, పాల్కురికి సోమనాథుని బసవపురాణ పండితారాధ్య చరిత్రలు – శివకవుల కృతులనియు, వారు ముగ్గురను "శివకవు"లనియు, నీ విమర్శనకాలమునాటికే (క్రీ.శ. 1937) వాఙ్మయ చరిత్రలో నిర్ణీతమైన విషయము. శివకవులు ముగ్గురును – వీరశైవ మతవ్యాప్తికొఱకు తెలుగున, ప్రత్యేక కవితా, సాహిత్య భాషాచ్ఛందోవిశేషములతో స్వతంత్రమైన శైవసాహిత్య శాఖను సృష్టిచేయుటచేతను, ఈ ముగ్గురికి, రచనలయందనుస్యూతముగా నవినాభావ సంబంధముండుటచేతను, సాంప్రదాయముగా వచ్చుచున్న నన్నయభట్ట భారత రచనాపద్ధతికి విరుద్ధముగా నుండుట చేతను, ఈ ముగ్గురు విలసిల్లిన కాలమునకు వాఙ్మయ చరిత్రమున "శివకవియుగము" అని వాఙ్మయ చరిత్రకారులు వ్యవహరించిరి - నేటికిని వాఙ్మయచరిత్రలో – శివకవియుగమనియే పేరు.

ఈ శివకవికృతగ్రంథముల నామూలాగ్రముగా పరిశీలించిన వారికి – ఈ ముగ్గురిలో నొకరు చెప్పిన విషయములు, మఱియొకరి గ్రంథములు అనూదితము లగుచుండునని తెలియగలరు – ఇంకొక విశేషమేమనగా, ఒకరు చెప్పిన విషయము, శైవమత సంబంధము గానిచో, రెండవవారు దాని నెంతమాత్రమూ పరిగ్రహింపనే పరిగ్రహింపరు – ముగ్గురి కృతులలోను శివభక్తితత్త్వము, శివభక్తి మాహాత్మ్యము – శైవమత ధర్మములే శరీరమున రక్తమువలె వ్యాపించి ప్రవహించుచున్నవి. ఇట్టి యాంతరంగిక దృష్టితో ప్రస్తుతము ఉద్భటుని గూర్చిన విషయములు పరిశీలించిన – నన్నెచోడకవి పేర్కొన్న కాశ్మీరదేశవాసియై, కావ్యాలంకారసార సంగ్రహము – కుమార సంభవము రచించిన ఉద్భటుడు, మల్లికార్జున పండితారాధ్య పాల్కురికి సోమనాథులు ప్రశంసించిన ఉద్భటుడు – కుమారసంభవ విమర్శనమున నిరూపితులైనట్లు వేర్వేఱుకాక ఒక్కరే యని నిర్ణయము కాగలదు

మొదట పాల్కురికి సోమనాథుడు చెప్పిన ఉద్భటుని కథతో ప్రారంభము – బసవన, బిజ్జలునకు, కొందఱు శివభక్తుల మహాత్మ్యము వినిపించు సందర్భమున నిది గలదు.

సోమన చెప్పిన ఉద్భటుని కథ

కల్లకీపురమునకు రాజైన భోజునకు శివదీక్ష[1]నిచ్చిన ఉద్భటుడు బ్రాహ్మణుడైనను, కులహీనులతో కలిసియుండుట సహింపజాలక యితర బ్రాహ్మణులు రాజుతో చెప్పగా అతడూరకుండెను - అంత శివుడే, ఉద్భటుని మహాత్మ్యమును లోకమునకు వెల్లడింపదలచి అతని తనలో చేర్చుకొనెను - ఉద్భటుని నైర్యాణస్థితిలోని దేహమునకు దహనక్రియలు జరుగుచుండగా, ఆ దహనధూమము, అక్కడనున్న యొక మఱ్ఱిచెట్టును తాకినది దానితో ఆ చెట్టుపై నున్న భూతములు ఒకటి తక్కువగా ఏడువందలు కైలాసమునకు పోయినవి- ఒక్క భూతము, తిండికొఱకు పోవుటచే మిగిలినది - అది యేడ్చుచుండగా భోజుడువచ్చి ఏడ్పునకు కారణమడిగెను. "పండ్రెండు వేలేండ్లనుండి, ఉద్భటుని చితి పొగకై వేచియున్న భూతములలో నేనొకడను - నా దురదృష్టవశమున సమయము తప్పినది. ఇప్పుడైనను కట్టెలు నాపై వేయించుము. నేను ఈ మఱ్ఱితోకూడ కైలాసము చేరెదను" - అని జవాబిచ్చెను. వెంటనే భోజుడు కట్టెలు తెప్పించి, అగ్నిదరికొల్పెను శివుడు, ఆ భూతముతో భోజరాజును అతని పరివారమును కైలాసమునకు గొనిపోయెను.

(బసవపురాణము - 7 వ ఆశ్వాసము - 88 ద్విపదలు)

సోమనాథుడు చెప్పిన పై యుద్భటుని కథకు పూర్వమే - మల్లికార్జున పండితుడు, తన శివతత్త్వసారమున నిట్లుచెప్పియున్నాడు.

"హారలీలా స్తవ రచనా
స్థిర నిరుపమకీర్తి తనదు దేహముతోడన్
సురచిర విమానమున నీ
పురమున కుద్భటుఁడు ప్రీతిఁ బోవడె రుద్రా!"

శివతత్త్వసారము - 410 వ

---

1 ఇతరులకు శివదీక్షను ప్రసాదించు నధికారము - ఒక ఆరాధ్యులకే తప్ప తక్కినవారికి లేదు.

శివతత్త్వసారము మూలమున - ఉద్భటుని శివభక్తియోగాని ఆతడు, 'హరలీల' యను శివస్తవము రచించినట్లు మనకు స్పష్టమగుచున్నది. బసవపురాణ కథలో, భోజునకు శివదీక్ష నిచ్చినది - ఉద్భటుడే యని మనకు తెలియుచుండుటచేత ఆతడు భోజునకు దీక్షాగురువనియు - నాతడే ఉద్భటారాధ్యుడనియు మనము నిర్ణయింపవచ్చును ఇంతే కాక బొందితో కైలాసమున కేగిన ఉద్భటుడే హరలీల అను కృతిని రచించినవాడని నిర్వివాదముగా నిశ్చితమగుచున్నది,

హ ర లీ ల

ఉద్భటుడు, 'హరలీల[1]' అను రచనము కావించెనని నన్నెచోడ మహాకవి, తన కుమారసంభవమున నిట్లు చెప్పియున్నాడు,

"క్రమమున నుద్భటుఁడు కవి
త్వము మెఱయఁ గుమారసంభవము సాలంకా
రము గూఢవస్తుమయ కా
వ్యముగా హరలీలఁ జెప్పి హరు మెచ్చించెన్ (1-21)

నన్నెచోడకవి పై పద్యమున సంస్కృతకవులను స్తుతించు సందర్భమున, వాల్మీకి, వ్యాస, కాళిదాస, భారవులను స్మరించి వెనుక ఉద్భటుని స్తుతించినాడు - ఆ పద్య తాత్పర్యమిది.

"ఉద్భటుడు తన కవిత్వము ప్రకాశించునట్లు కుమారసంభవము సాలంకారము, గూఢవస్తుమయ కావ్యముగా హరలీల (శివుని లీలలో నొక లీల) ను రచించెను - ఈ రచనవలన శివుని మెప్పించెను."

విమర్శకులు నన్నెచోడకవి పద్యమున తెలిపినవి ఉద్భటు కృతులు మూడని యిట్లు చెప్పిరి.

కుమారసంభవము — కావ్యము.

---

1 నన్నెచోడ కుమారసంభవ విమర్శనము - కి. శే. శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రి - మద్రాసు విశ్వవిద్యాలయ ప్రచురణము పుట 40, (1987)

సాలంకారము — కావ్యాలంకార సంగ్రహము-అలంకార శాస్త్రము.

హరలీల — హరలీల యను కృతి - ఇది గూఢమైన కథావస్తువు గలది.

వీరిట్లు మూడు కృతులని చెప్పినను, నన్నెచోడని కవితను వవగాహనము చేసికొన్నవారికి పై మూడును వేర్వేఱు కృతులుగ క, ఒక్కటే కృతి యని తెలియగలదు. ఈ ప్రతిపాదన వివరణ.

కుమార సంభవము

ఉద్భటుని కుమారసంభవ రచనకు ముందే కవికులగురుడగు కాళిదాసు మహాకవి కుమారసంభవ కావ్యమును రచించియున్నాడు - అది జగద్వ్యాప్తమైనది. అట్టియెడ ఉద్భటుడు - ఆ పేరుతోనే ఒక కావ్యమును రచించిన - అది కాళిదాస కావ్యము ముందు నిలువజాలదు - అలంకార శాస్త్రజ్ఞుడగు ఉద్భటుడు అట్టి రచనకు పూనుకొనడు - ఆ కారణముచేత నాతడు - కాళిదాస కుమారసంభవమైక దేశమగు - శివుని వటురూపధారణ కథను మాత్రమే గ్రహించి, దానిని ఒక ప్రత్యేక కావ్యశాఖండముగను, శైవమత సంప్రదాయికముగను దిద్ది తీర్చి తన కావ్యమునకు "కుమారసంభవము" అనియే పేరు పెట్టినాడు - కాళిదాస కథాక్రమమును ననుసరించినను శివుని వటురూపధారణము - కుమారస్వామిసంభవ హేతువైన, పార్వతీ పరమేశ్వర వివాహమునకు 'నాంది' కాబట్టియే - ఉద్భటుడీ కథాభాగము మాత్రమే గ్రహించియున్నాడు

ఒకవిధముగా నీ వటురూపధారణ ఘట్టము, కుమారసంభవ కథయంతటికి ముఖ్యఘట్టము - పార్వతి, పరమేశ్వర స్వరూపము మానసికముగా మాత్రమే తెలుగును - ఆమె, శివునికి పరిచర్య జేయునప్పటైన - ఆమెకు ప్రత్యక్షమైనది, శివుని యోగమూర్తి స్వరూపము మాత్రమే, ఈ ఘట్టముననే, శివుడు, పార్వతి నిశ్చలభక్తికి మెచ్చి, స్వస్వరూపముతో సాక్షాత్కరించినాడు - పార్వతీ పరమేశ్వర సమాగమమునకు మూలమైన - దృస్సంగమము - పర్యవసితమైనది - పార్వతీ పరమేశ్వర ప్రణయమున కంకురార్పణమైనది - ప్రత్యేకముగ

నీ కథాభాగమును మాత్రమే ఉద్భటుడు స్వీకరించుట కిది ప్రధాన కారణమైనది. ఈ క్రింది విషయము దీనిని సమర్థించును.

ఉద్భటుడు కుమారసంభవము పూర్తిగా రచింపలేదు -
అతడు రచించినది కుమారసంభవైక దేశమగు వటురూపధారణ
మాత్రమే అది కుమారసంభవమే

పార్వతీ పరమేశ్వరులు కుమారుని జననము నిమిత్తము - కలియుటయే కుమారసంభవమే అను పదమున కర్థము - సంభవము అనగా సంయోగము (సమావేశము) అని పూర్వసంప్రదాయసిద్ధార్థము- గర్భాధానాది సంస్కార ప్రణాళికను విధించు గృహ్యసూత్రములలో దంపతులు సంయోజనము చేయవలెననుదాని తెలుపుటలో సంయోగ శబ్దమునకు పర్యాయపదము సంభవము అను పదము గలదు -

ఖాదిరగృహ్య సూత్రము — 1-4-16. "సంభవేద్గథం దేహీతి" దానికి రుద్రస్కందవృత్తి "సమ్యగాలోచ్యము హూర్తాది మిథునీభవేత్" అని కలదు,

గోభిలీయగృహ్యసూత్రము '- 2-వ ప్రకరణము 5-50-9 "సమార్ప్రర్ప్రా సంభవేత్ .- సమావ్య సంభవత ఏవనేతరత్ కుర్యాత్- అని వ్యాఖ్య.

పై ఉదాహృతవలన-దంపతులు సమాగమమునకు-లేక సంయోగమునకు ముందుచేయు సమావేశమునకే సంభవము" అని వైదికార్థము - సంభవమనగా పుట్టుట అని లౌకికార్థము[1]

ఉద్భటు డీ వైదికార్థమును గ్రహించియే - కుమారసంభవమునకు - శివప(టు) - పార్వతీ సమావేశమునకు - కుమారసంభవము అని పేరుపెట్టినాడు.

(2) సాలంకారము

ఉద్భటుడు హరుని వటురూపధారణ లీలమాత్రమే గ్రహించి, తాను ప్రతిపాదింపదలచిన - అలంకారములకు యీ కథాభాగమును

---

1 నన్నెచోడ కుమారసంభవ విమర్శనము కీ శే, శ్రీపాద లక్ష్మీపతి శాస్త్రి-మద్రాసు విశ్వవిద్యాలయ ప్రచురణము-(1932) పుట 40,

మాత్రమే లక్ష్యముగా గైకొన్నాడు - అనగా, ఒక్కొక్క యలంకారమునకు లక్షణము నిచ్చి, లక్ష్యములలో పటురూపధారణ లీలవచ్చునట్లు క్రమముగా రచించినాడు - ఇందువలన, "ఏకక్రియాన్వయ్యర్థికరి" అనునట్లుగా, నిది యిటు - అలంకారశాస్త్రము నైనది, అటు శైవ సంబంధకృతియైనది - ఇట్టిది యితర సంస్కృతాలంకారశాస్త్ర గ్రంథములలో నలంకారము విషయమై గానవచ్చుటలేదు. పరిశోధింపదగిన విషయము-ఇందలంకారముల సమన్వయ ముండుటచేతనే-నన్నెచోడ కవి పాలకారము అని స్పష్టపఱచినాడు.

చూ. పూర్వోక్తము-కుమారసంభవ విమర్శనము.
(103-112 పుటలు)

(3) గూఢవస్తుమయము

ఉద్భటకావ్యమున-ఇతివృత్తము-శివునిపటురూపధారణకథయే యైనను, అది కథాక్రమము ననుసరించియుండక, ఒక్కొక్క యలంకారమునకు లక్ష్యమగుటచేత, కథావస్తువు గూఢమై యున్నదిగాని కాళిదాస కృతియందువలె, ప్రత్యక్షముగా, మనము వెంటనే గ్రహించుటకు వనువుపడదు-అలంకారిక గ్రంథములలో, లక్షణములకు సాధారణముగా లక్ష్యము లితర కావ్యములనుండి గ్రహింపబడును-అన్య డవి ము క్తకములవంటివి కావున-మనము లక్ష్యార్థములను గ్రహించుట సులభము-కాని ఉద్భటకావ్యమునం దట్లుకాదు-లక్ష్యములన్ని ఉద్భటుని రచనలే అవి యన్నియు ననుస్యూతముగా నొకే కథాభాగమునకు సంబంధించినవి-అలంకారిక సమన్వయము మూలముగా కథ వ్యక్త మగుచుండుటచేత-నన్నెచోడకవి దీనిని 'గూఢవస్తుమయ' మని చెప్పియున్నాడు

(4) హరలీల

ఇందు వర్ణితమైనది ఒక హరలీల. లీల యనగా, భక్తానుగ్రహాది నిమిత్తము పరమేశ్వరుడుచేయు మానుషచర్య-ఇచట పరమేశ్వరుడు, పార్వతి భక్తిని పరీక్షించి, ఆమె ననుగ్రహించుటకు ప్రచ్ఛన్నరూపము

కాల్చుటచే నది యొక లీలగా పరిణమించినది-అట్టి శివుని లీలలు ముప్పదియాఱు[1].

కాళిదాసు కుమారసంభవమును మనము శైవమత సంప్రదాయిక దృష్టితో పరిశీలించిన-నందు శివునిలీలలైదున్నవి.

(1) మన్మథ దహనము (2) వటురూపధారణము
(3) పార్వతీ వివాహము (4) కుమార జననము
(5) తారకాసుర సంహారము

కుమారసంభవమైకదేశకమగు నీ వటురూపధారణ కథాఘట్టమునే. ఉద్భటుడు గ్రహించి, ఆ కథాభాగమునకు 'హారలీల' అను నామకరణము గావించెను.

కావ్యాలంకార సంగ్రహము పై విషయములనుబట్టి ఉద్భటుడు కొందఱు విమర్శకులు-భావించినట్లు కుమారసంభవము, హారలీల అను మూడు కావ్యములు రచింపలేదనియు అవియన్నియు మూడు ఖండములుగల ఒకే కావ్యమనియు గ్రహింపవలెను.

పైని వివరించిన మల్లికార్జున పండితుని 'హారలీల' ప్రశంసకూడ యీ విషయమును నిర్ధారణ చేయుచున్నది. శివతత్త్వసారమున 'స్తుతి' గా హారలీల పరిగణితమైనది

శివతత్త్వసారమున నిట్లు చెప్పుటయేగాక-పండితు డీ హారలీల స్తుతితో, శివుని స్తుతించెనని పండితారాధ్య చరిత్రమున నిట్లు గలదు.

"హారలీలఁ దేలుచు హారలీలఁ దనర
హారలీల యను కృతి హారలీలఁ బొగడు"

దీక్షా పుట 181.

ఆకాలమున ప్రజాసామాన్యములో నీ స్తుతి ప్రచారములో నుండెను-శ్రీశైలమున, శివరాత్రి మహోత్సవములలో దీనిని పఠించెడివారు

---

1 ఈ ముప్పదియాఱు శివలీలలను, నిశ్శంక కొమ్మన తన శివలీలావిలాసమున వర్ణించి యున్నాడు. ఈ ముప్పదియాఱు లీలలును-శైవమతతత్త్వములు ముప్పదియాఱింటికి సంబంధించినవి. ఈ తత్త్వవివరణమునకు మల్లికార్జున పండితుని శివతత్త్వసారము (నూతన ముద్రణము) చూడవలెను.

"హరలీలఱు|గ సహస్రనామూడు
లర దొందఁ ఒనివుచు వంకించువారు"

పర్వ. పుట 488

ఇదియొక కావ్యమని చెప్పఁబడినదిగదా. స్తుతి కావ్యమెట్లయిన దని సందేహపడనక్కఱలేదు-ఇందు 41 అలంకారములకు-దెబ్బదియైదు లక్షణములును ఆ డెబ్బదియైదుకు పైన మఱి యిరువది లక్ష్య శ్లోకములతోను అనగా 93 లక్ష్యలక్షణ శ్లోకములతో హరలీల యున్నది. కావుననే స్తుతికావ్యమని పండితుఁడు దీనిని నిర్వచించి యున్నాడు

పండితునివంటి శైవమత ప్రవర్తకాచార్యునికి పారాయణ గ్రంథము కాదగిన మహత్తు కలుగుటచేతనే నన్నెచోడకవి. తన కుమారసంభవమున దీని ననుసరించియున్నాడు-ఈ విషయ మిప్పుడు ప్రస్తుతము కాదు

బసవపురాణమునగాని పండితారాధ్య చరిత్రమున నుద్భట మహిమ ప్రశంసగలదు.

'పటుముతో శేణ్ణూరు వరభూతములను
నిటలాక్షునకిచ్చి సుప్పటుఁడు గొంటోడె"

పుగా, పుట 411

పై వివరములవలన-సంస్కృతాలంకార శాస్త్రమున ప్రశంసితుడైన కావ్యాలంకార సంగ్రహము రచించిన యుద్భటుడే, ఆంధ్ర శైవ సాహిత్యమున, పండిత మల్లికార్జున, నన్నెచోడ, పాల్కురికి సోమనాధులచే ప్రపంచితుడైన యుద్భటుడని వారిరువురు వేఱు వేఱు వ్యక్తులుగాక, ఒక్కరే యని సిద్ధాంతిత మగుచున్నది.

ముందు నేను వివరించిన-కుమారసంభవ విమర్శనమునందే 118వ పుటలో లక్ష్మీపతిశాస్త్రిగారిట్లు, సందేహములేకుండ వ్రాసినారు.

"బసవపురాణోద్భట కథయే కొన్ని మార్పులతోఁ దెనాలి రామలింగకవిచేఁ బ్రబంధముగా రచింపఁబడినది."

కొత్తశేషులు ప్రభాకరశాస్త్రిగారు దీనిని బలపఱచిరి. "ఉద్భటుకు-ఉద్భటారాధ్య చరిత్రమని తెనాలి రామలింగకవి ఈతని చరిత్రమునే పద్య కావ్యముగా రచియించెను."

ఉద్భటారాధ్య చరిత్ర

మూలము

ఉద్భటునిగూర్చిన పై వివరణమువలన-పాల్కురికి సోమనాథుని బసవపురాణ కథయే-ఉద్భటారాధ్య చరిత్రకు మూలమని నిశ్చితమైనది కాని రామలింగకవి తన కృతిలో నీ విషయమేమియు తెలుపలేదు- మూలకథయేకాక, అందందు నా కృతిలో ప్రసక్తములైన శివభక్తుల భక్తిమహిమ, దానిని ప్రదర్శించిన భక్తుల-ఇవి యన్నియు బసవ పురాణమునుండి గ్రహించినవియే-అయినను సోమనాథుని ప్రశంస, యిందు లేదు తనకు ముందున్న శ్రీనాథమహాకవి యడుగుజాడలను బట్టి వచించినది-శ్రీనాథమహాకవి హరవిలాసమున, బసవపురాణమున సిరియాలునికథ గ్రహించినాడు సోమనాథు పండితారాధ్య చరిత్ర ద్విపదను పద్యకావ్యముగా చేసినాడు-ఈ విషయము కంఠోక్తిగా, తన కృతులలో చెప్పినాడు-అయినను కవిస్తుతిలోగాని, వేఱుగా గాని పాల్కురికి సోమనాథుని స్తుతింపలేదు.

ఇందుకు కారణము తెల్లము. శ్రీనాథుని కాలమువఱకు పాల్కురికి సోమనాథుని కృతులు కేవలము మతసంబంధములైనవి వానియందు సాహిత్య విశిష్టత యున్నను అవి సాహిత్యకావ్యములుగా పరిగణితములు కాలేదు శ్రీనాథుడే తొలుత, కవిత్రయ సాహిత్యమును, శివకవిత్రయ సాహిత్యమును సమ్మేళనముచేసిన మహాకవి[1]. అతడు కావ్యరచనాదృష్టితో నిట్లు చేసినను, అసల గ్రంథములు కేవలము మత ప్రాధాన్యము లగుటచే, పాల్కురికి సోమనాథుడు, మతప్రచార మహా కవి యగుటచే సోమనాథుని స్తుతించలేదు-అనగా, ఆకాలమున వానికి సాహిత్య ప్రాధాన్యము లేదనుట-నేడు మనకు మతముక్కుఱలేక,

1 చూడుడు సమగ్ర ఆంధ్రసాహిత్యం-4, 5, 6 సంపుటాలు విమర్శన-భారతి-1965 అక్టోబరు పుట 76 కీ. శే. బండారు తమ్మయ్యగారి శ్రీనాథమహాకవి పీఠిక-ఈ సమ్మేళనశక్తి మూలముననే హరవిలా సము కేవలము శైవమత సంబంధమైన కృతియైనను దానిని

సాహిత్యమే ప్రధానము గాన-సాహిత్యమున శివకవులను, ప్రధానముగా గ్రహించుచున్నాము. ఇంతే భేదము.

శ్రీనాథుని వెనుక రాయల యుగమున-సోమనాథుని కృతులు మతగ్రంథములే-కావుననే-శైవకథావస్తునే స్వీకరించి, పాల్కురికి సోమనాథుని కన్నప్ప కథను గ్రహించిన ధూర్జటి తన శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మ్యమున-పాల్కురికి సోమనాథుని పేరెత్తలేదు.

ధూర్జటికి, సమకాలికుడగు ఎడపాటి ఎఱ్ఱన-మల్హణ చరిత్ర యను తన ప్రబంధమున కథనంతయు, పాల్కురికి సోమనాథునినుండి గ్రహించినను, అతని పేరెచ్చుటను తడవలేదు ఇందువలన రాసులింగ కవియు. పాల్కురికి సోమనాథుని ప్రశంస యీ శైవకృతిలో చేయలేదు

ఇక ఉద్భటారాధ్యచరిత్ర పద్యకృతికి మూలమైన సోమనాథుని ద్విపదకథ నుదాహరించుచున్నాను.

ఉద్భటుని కథ

బసవపురాణమున పాల్కురికి సోమనాథుడు చెప్పిన ఉద్భటుని కథ మొదట నిచ్చుచున్నాను.

అదిగాక "బల్లకి" యను పురంబునను
నుదుటుడన నొప్పు నొక్క భక్తుండు-
వర 'భోజరాజు'ను నరనాయకునకు
గురువయి శివదీక్షఁ గరుణించి మఱియు
వేదశాస్త్రార్థ సంపాదితయుక్తి
నాదేశమున నన్యవాదంబులుడిచి
క్షోణీశునకుఁ బాదు కొమ్మన్వనాఁగఁ
ప్రాణేశు సద్భక్తిపరురాలు గాన
నతివయుఁ దాను సమంచిత భక్తి
గతి నిరంతర సుఖస్థితిఁ దేలుచుండ
మనుజు లత్యద్భుత మావమఁగుచుఁ
బనువుచు నిట్టి సద్బ్రాహ్మణోత్తముడు
కులహీనులు దాను గూడియున్నాడు
తలవంగఁ బెద్దలు తారయిబ్బువిని

ననుచు వణోర్ఫణిరాజున కెఱిగింప
వినియుఁ దొల్లిటియట్ల కొనియాడుచుండఁ
బరమేశ్వరుండు నుత్పటయ్యగారి
పరభక్తిమహిమ యువ్వ సుమతిలోన
నరుడుగా "ఛీఱయుంతునని యుస్నహోత్సుఁ
గరమూర్తితోఁ దన్నకాఁ గూడ్కొనాడు
దహన|క్రియలు చేయఁ తత్సఖాపమున
మహివెదు రేచూచు మట్టిభూతములు
ఎగిది యొక్కటసాల కేడ్డారు నచటి
పొగచాఁకి శైలానమున కష్టకోప
నందొక్కభూత మావార్తాక ఁగి
వందుచు మఱుపూటవచ్చి భూతకుఁ ఁ
గానక యేడ్చుచుఁ గటకటా యనుచు
మానక వాచర్య మహి యెల్ల వ్రదుక
కూయిడ నిదియే యొక్కోయంను జనని
కాయుంబు భోజుండు గకున వచ్చి
యెవ్వరేడ్చిన వారలేమిటారణము
నెవ్విధమునగాని యేడ్పుడుగ వన
"విననయ్య! పంపదెండు వేశేద్ర ఁండి
మనుజేశ! యుద్భటు పురణంబుగోరి
యేడునూటిమట్టి నెలమి భూతములు
నేడకుఁ నేగక నెదురునూచుమను
ఖుండా నేనేఁగితి నుదరాగ్నిఁ జేసి
యుఱదంగఁనాల కొక్కొండ చిక్కితిని
పెనుపొందగాఁ గూటిపేద దోడప్ప
నవి యూడుమాట నాయండ నంధిల్లె
నెలమి నొక్కటిసాల కేడ్నూరు భూత
ములు నుద్భటుని గాల్పు పొగదాకఁ దడవ
శైలానమునఁ జేఁగ గఱిబెడి తాన

భూలోకమున జిక్కి పొగిలెద తండ్రి

*   *   *   *

భూతంబులై పోగ వాలయంగఁ దడవ
ఖ్యాతిగా మఱ్ఱివృక్షముఁ గూడఁ బెఱికి
కొంచు నక్కైలాసమున కేఁగె భోజ
జననాథ జనయూథసహితంబుగాగ

బసవపురాణము-సప్తమాశ్వాసము
పుటలు 219-220

ఉద్భటారాధ్య చరిత్ర

కథాసంగ్రహము

రామలింగని ఉద్భటారాధ్యచరిత్రయందలి కథాసంగ్రహమిది

ప్రథమాశ్వాసము : సూతుడు శౌనకాది ఋషులకు చెప్పును. కైలాసపర్వతమున నుద్యానవనమున పార్వతీపరమేశ్వరులు విహారార్థము వచ్చిరి. ఆ సమయమున-గంధర్వులు కొందఱు దంపతీ యుక్తముగా, నంది వారించుచున్నను, ఆ యుద్యానమున దిగి, హాలగిరిజ విహారమునకు భంగము కావించిరి-శివుడు వారిని పిశాచరూపులు గండని శపించెను. వారు తక్షణమే పిశాచరూపములు దాల్చిరి. తమ యకృత్యము నెఱిగి వారు శివుని వేడగా, శంకరుడు భూలోకమున ఉద్భటుడను శైవగురు వుద్భవించును-అతడు వల్లకియందుండును, ఆతని శవధూమము మీకు తగిలినంతనే మీరు గంధర్వరూపులగుదురు. మీరిట్లు నూఱుద్దివ్యసమ మనుభవింపవలెను-అని శాపమోక్షము దెలిపెను. వారును వల్లకినిజేరి అచట నొక మఱ్ఱిచెట్టు నివాసముగా నుండిరి

వల్లకిపురమును ప్రమథేశ్వరుడను రాజు పాలించుచుండెను-అతడు గొప్ప శివభక్తుడు. తన రాజ్యమంతటా శైవమతము విస్తరింపచేసెను-ఆ సమయమున కైలాసమున నీశ్వరుడికి తన తలపులో-గంధర్వుల శాపము నిలిచెను. వెంటనే, ఆతని తలపునుండి ఉజ్జ్వలదేహముతో ఉద్భటుడు వచ్చెను. శివు డాతనిజూచి, నీవు మానుషరూపముతో

వల్లకికిబోయి అచట ప్రమథేశ్వరునికి గురువుగా నుండుము. నీ శవధూః
ముచే నచ్చుటమన్న పిశాచములకు శాపమోక్షము గలుగును. ఆ
యాజ్ఞాపించెను,

ద్వితీయాశ్వాసము : ప్రమథేశ్వరుడు తనకు సంతానము లే
బోగా తన భార్యయగు ప్రభావతితో కౌండిన్య మహాముని యాశ్ర
మునకు వెడలి, ఆ మునీశ్వరునితో తనకోరిక తెలిపెను కౌండిన్యుడ
"నీవు కాశికి వెడలి శ్రీనాథుని తపస్సుచే-నలరజేయుము. నీకోర్కె నె
నేఱును." అని యానతిచ్చెను.

కాశీక్షేత్రమహిమ చెప్పునపుడు కౌండిన్యుడు మహాలస దః
నొక విప్రుడు, పతితుడయ్యును-కాశీక్షేత్రమున మరణము చెందిన కతః
శివగణములలో చేరెనన్న కథను తెలిపెను.

తృతీయాశ్వాసము : కౌండిన్యుని యాదేశము ననుసరిం
ప్రమథేశ్వరుడు కాశికేగి, తపస్సుచేసి, శివుని మెప్పించి, పుత్రు
బడసెను-అతనికి ముంజభోజుడను పేరుపెట్టెను. ముంజభోజునికి
యౌవనము రాగానే-అతనికి పట్టాభిషేకము గట్టి ప్రమథేశ్వరు
తానును భార్యయు కాశీక్షేత్రమునకు వెడలిపోయిరి

ముంజభోజుడును తండ్రివలె, శివభక్తిపరాయణుడై గురు
కొలకు-వెదకుచుండగా, ఉద్భటు డతనికి మొదట కలలోగనబడి మఱు
నాడు ప్రత్యక్షమయ్యెను-ఉద్భటునివలన లింగధారణ విధానమ
నెఱింగి, ముంజభోజు డాతనిచే శివదీక్షపొందెను ఇంతటిలో పిశా
ముల శాపావధియగుటచే, నాతడు రోగముచే ప్రాణము త్యజించెన
వెంటనే రాజు చితిపేర్పించి అగ్ని నెలకొల్పి, ఆ వటవృక్షముపై
యాశవధూమము వ్యాపింపజేసెను. పిశాచము లన్నియు, గంధర్వులై
కాని ఒక్కడుమాత్ర మాహారార్థమై, వెడలి ఆ సమయమున నచ్చు
లేకుండుటచే నాతడు తిరిగివచ్చి-వారికి శాపమోక్షమైన సంగతి తెలి
కొని, ముంజభోజునివద్దకు వచ్చి, తన దీనస్థితి చెప్పగా అతడు, వీ
ప్రతిమబూని శంకరునే రప్పించి, ఆ పిశాచమునకు గంధర్వత్వమ
నిప్పించెను, కొంతకాలము రాజ్యము చేసెను కైలాసమున కాతడేగెన

ఉద్భటుని వంశమువారు, కాశియందు నివసించిరి, అక్కడనుండి వారివంశ మభివృద్ధి యయ్యెను. వారు కాశీనుండి తెలుగుదేశమున ముదిగొండకు వచ్చి-అచ్చట స్థిరపడిరి, ఆ వంశీయుడే-ఉద్భటారాధ్య చరిత్ర కృతిపతి దేచమంత్రి గురువు చంద్రశేఖరుడు అతని వంశ చరిత్రతో కావ్యము ముగియును.

ఉద్భటారాధ్యుల కథ

పాల్కురికి సోమన-రామలింగకవి-రచనాభేదములు.

పాల్కురికి సోమనాథుని బసవపురాణమునుండి కొన్ని ద్విపదలు ఉదహరించితిని. రామలింగకవి కృతికి బీజము-మూలకథలో అనగా, ఏడునూఱు భూతములు, ఉద్భటుని చితిపొగదాకి కైలాసమునకు వెడలుట-అను ముఖ్యవిషయములో భేదములేదు. తక్కినవానిలో కొన్ని భేదములున్నవి వానిని వివరించుచున్నాను.

బసవపురాణము	ఉద్భటారాధ్య చరిత్ర
బల్లకి	వల్లకి
భోజరాజు	ముంజభోజుడు
ఉద్భటుడు గురువై శివదీక్ష నొసగుట.	ఇందును గలదు.
ఉద్భటునికి బొమ్మవ్వ అను భార్య-ఆమె హీనకులజురాలు.	ఇది లేదు. 1-122
వంద్రెండు వేలేండ్లు ఉద్భటుని మరణముగోరి భూతములు నిరీక్షించుట	నూఱు దివ్యసములు అని కలదు. దివ్యసము లనగా దేవ సంవత్సరములు దేవమానము ననుసరించి - మానవులకు ఒక సంవత్సరము దేవతల కొకరోజు కాబట్టి నూఱు దివ్యసములు-అనగా 36500 మానవ సంవత్సరములు తృతీయాశ్వాసము 360 లో విడివడిచిన భూత

	ము"తో చితినుగ్రశాపభరము వ్రేశత దివ్యసమంబులు" అని చెప్పెను.
అన్ని భూతములు శాపమోక్షమంది ఒక్క భూతము మిగిలి రాజువద్దకువచ్చి వేడుకొనగా రాజు చితియందగ్ని వెలకొల్పెను.	ఇచట రాజు విడివడిన భూతమును బ్రోవుమని, కంఠమున కత్తి కీలించుచు ఈశ్వరుడు ప్రత్యక్షమై - ఆ భూతమునకు శాపమోక్ష మొసంగును.
ఇందు "ఉదుబటుడు" అను తద్భవరూపము వాడబడినది.	ఇందు లేదు.

ఇచట నొక విషయము మనము గ్రహింపవలెను. ఉద్భటారాధ్యుడు పాల్కురికి సోమనాథునకు, అయిదువందలయేండ్లు ముందున్న వాడు-ఇక బసవపురాణ రచనమునుగూర్చి సోమనాథుడే - "కథా సూత్రము వెలివెలిగింపు"డని శ్రీశైలమున భక్తులు వేడుకొన్న ట్లవతారికలో చెప్పినాడు-కావున-అతడు-భక్తులమూలమున విన్న ఉద్భటుని కథను-మాత్రమే గ్రంథస్థము చేసినాడు

రామలింగకవి-ఉద్భటారాధ్య చరిత్ర ప్రబంధముగా రచింపబోవుచున్నాడు గాన-యుద్భటుని గూర్చి యంశములను సేకరించినాడు-ముఖ్యముగా-ఉద్భటారాధ్య చరిత్ర కృతిపతి దేచమంత్రి గురువు చంద్రశేఖరుడు ఉద్భటారాధ్య వంశ్యుడే గావున-అతని మూలమున వంశపారంపర్యముగా వచ్చుచున్న యుద్భటుని చరిత్రమును తెలిసికొని రామలింగకవి యీ ప్రబంధము రచించెననుట నిర్వివాదము—

రామలింగకవి ఉద్భటునకు వివాహమైనట్లుగా నిట్లు వర్ణించినాడు.

గీ. తద్బుధులలో సుబుద్ధియన్ ధరణిసురుడు
సుగుణమణి సౌభాగ్యసుందరి యను
పేరుగలిగిన కూతురఁ బెండ్లిచేసె
నుద్భటారాధ్యునకు నీశ్వరుండు దెలుప. (3-318)

ఇది సోమన చెప్పినదానికి ప్రత్యక్షర విరుద్ధము-సోమన ఉద్భటుని భార్య తొమ్మన్న అనియు, ఆమె హీనకులజయని చెప్పినాడు-ఇవియును

వారు వారు విన్న కథలను మాత్రమే గ్రంథస్థము చేసిరని చెప్ప వచ్చును. ఈ రెండింటిలో రామలింగకవిదే ప్రామాణికమని చెప్ప వచ్చును.

ఏలనవగా, ఉద్భటారాధ్య వంశమున ననేకమంది యుద్భవిల్లిన వెనుక-చంద్రశేఖర గురుని మూలపురుషుడు జన్మించెను-గాన. ఉద్భటునికి సౌభాగ్యసుందరి భార్యయనుట మనము నిశ్చితముగా గ్రహింప దగినదే.

ఉద్భటుని - ఉత్తర కథ

రామలింగకవి ఉద్భటుని ఉత్తరకథ కొంత చెప్పినాడు. ముంజ భోజునికి ప్రత్యక్షమైన శివుడు తాను కాశీవిశ్వనాథ స్వరూపముతో కాశియందు నివసింతుననియు, ఉద్భటుడు నక్కడే గురుభావము దాల్చి యుండుననియు, ఉద్భటుని కాశీనివాసమును గూర్చి చెప్పెను.

(8-804-808)

శివుడిట్లు చెప్పిన తరువాత విశ్వనాథుని ఘర్మజలములు ఉద్భటు డుద్భవించెనని-యిందే గలదు.

గీ. అరిన వేగాక యని శిష్యునాజ్ఞ జేసి
నాకు సాహాయ్యుడవుకమ్ము నన్ని మెడల
ననిన నట్లని వరమీయనంత. విశ్వ
నాథు ఘర్మజలంబుల నవతరించె. (8-809)

రామలింగకవి యిట్లు వ్రాసినను నేడు ప్రచారములోనున్న కథ వేఱుగా నున్నది-"ఉద్భటుని ఉపనయనము" అను గ్రంథమున[1] విశ్వేశ్వరలింగమునుండి సువర్ణాంశువుగా నవతరించెనని చెప్పబడియున్నది.

శా. శ్రీవిశ్వేశ్వరలింగ గర్భగత రోచిశ్చక్రసంఘర్షణ
వ్యావృత్తిం బహిరుద్గతమ్మయిన సౌవర్ణాంశుకొండర్భకుం
డై వారాణసి నాడుకోనతని లోకాతీతసౌందర్య వి
ద్యావృద్ధుల్ పలికించె నాకమున గంధర్వావళీ గీతముల్.

(1-12)

1 ఇది శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తిగారిచే రచితము, సువర్ణధార అన్న గ్రంథమున తొలుత, తక్కిన కృతులతో ముద్రింపబడి, ఆ వెనుక వేఱుగ్రంథముగా ప్రకటితమైనది.

దీని కాలరముమో తెలియరాలేదు, గ్రంథకర్తలు, ఇష్టాగోష్ఠి అను పేర వ్రాసిన దానిలో—

"నే నుద్భటారాధ్య వంశమువాడను, మా వంశస్థు లందఱును శ్రీ కాశీసువర్ణలింగ గర్భసంజనితోద్భటారాధ్య వంశోద్భవు"లని ఋజు దము కలదు. అని తెలిపినారు వారు రామలింగకవి యుద్భటా రాధ్య చరిత్రను సూచించి కాని కథాభేదమును తెలుపలేదు

ఇప్పటికి ప దేండ్లక్రిందట నేను శైవాచార్య పరంపర నిట్లు తెల్పితిని[1]

ఆచార్యత్రయము— 1. హారదత్తాచార్య
2 భట్టభాస్కరాచార్య
3 నీలకంఠాచార్య - (త్రయము)
ఆరాధ్యత్రయము— 1. ఉద్భటారాధ్య
2. కోటిపల్లారాధ్య
3 వేమనారాధ్య (త్రయము)
సిద్ధత్రయము — 1. రేవణసిద్ధ
2. మరుళసిద్ధ
3. ఏకోరామసిద్ధ (త్రయము)
పండితత్రయము— 1. శ్రీపతిపండిత
2. శివలెంకమంచెన పండిత
3. మల్లికార్జున పండిత (త్రయము)

ఇది వీరశైవాచార ప్రదీపిక యను గ్రంథమునుండి గ్రహించి తిని, అంతకన్న విశేషములు లేవు

కీ శే, ఇవటూరి సానందారాధ్యులు, ద్వాదశారాధ్య చరిత్ర మని యొక గ్రంథమున్నదని తెల్పిరి కాని దానినిగూర్చి కొంతమంది ఆరాధ్యులకు వ్రాయగా, వారేమియు తెలుపలేదు-ఈ విషయము ప్రత్యేకముగా తెలిసినంతవరకు-రామలింగకవి ఉద్భటారాధ్య చరిత్రకు- మూలము రామలింగకవి కృతిపతి గురువు మూలమున తెలిసికొనిన విషయములే యని మనము గ్రహింపవలెను.

---

1. భారతి జూన్ 1968

పై ఆచార్యపరంపరలో-సిద్ధత్రయ ప్రశంస పాల్కురికి సోమనాథుని గ్రంథములలో లేదు

కథా సంవిధానము

1. చంద్రశేఖరగురు ప్రశంస

పై కథాసంగ్రహమునుబట్టి-రామలింగకవి-తన కృతిపతియైన దేచమంత్రి గురువు చంద్రశేఖరుని కీర్తించుటయే ప్రధానముగా, నాతని మూలపురుషుడైన యుద్భటుని చరిత్రము రచించెనని మనము నిశ్చయింపవచ్చును-శైవసంప్రదాయమున హరునకు గురువునకు నభేదముగాన రామలింగకవి, ఆదినుంచి, అంతమువఱకును వచ్చుటచ్చట శివునికి బదులుగా, చంద్రశేఖర శబ్దమునే వాడినాడు. మొదటి పద్యమునసే-"అధ్యాత్మ విద్యావిశ్రాంతుడు చంద్రశేఖరుడు"

కాలక"చంద్రశేఖర కళాదర్ప ప్ఫురద్గర్వమై" 3-269-3-41

పూనినాడవ సుభాకరమున్ గురు చంద్రశేఖరా!

ఇది ఉద్భటునికి సంబోధన.

గ్రంథాంతమున-చంద్రశేఖర గురురాజ చక్రవర్తి-అని ముగించినాడు.

2. కౌండిన్య మునీశ్వర ప్రశంస

ఇందు ప్రమథీశ్వరుడు కౌండన్యమహామునిని దర్శించినట్లు వ్రాసియున్నాడు. ఈ కథకు కౌండిన్యునకు నేమాత్రము సంబంధము లేదు-కాని, కౌండిన్యుడు, తన గోత్రకర్తయేగాక, ముఖ్యముగా కృతిపతి దేచమంత్రి గోత్రము-కౌండిన్యగోత్రమే కాబట్టి-కృతిపతి వంశోత్కర్షకై కౌండిన్యమహామునిని కథయందు ప్రవేశపెట్టెను[1].

1 ఈ కౌండిన్యుడు మలయాదేశమున - కంబోడియాలో హైందవ సంస్కృతి ప్రతిష్ఠాపించినవాడు (చూ. కౌతవరం చరిత్ర) సముద్రయానముచేసిన మొదటి ఋషి. కౌండిన్యుడవి భారతీయ చరిత్రకారులు తెలిపిరి.

3. మదాలసుని కథ

ఇదియు ప్రత్యేకముగా, కథను పెంపొందించుటయేగాక, శ్రీనాథ మహాకవి రచన ననుకరించి, తానుగూడ నట్టి రచన చేయగలడని సామర్థ్యము వ్యక్తపఱచుకొనుటకై - యీ మదాలసునికథ యిందు చేర్చినాడు. శ్రీనాథమహాకవి కాశీఖండమున నందుడు గుణనిధికథలు శివరాత్రిమహాత్మ్యమున సుకుమారునికథ దీనికి ప్రాతిపదికలు. హరి భట్టు ఉత్తరనారసింహ పురాణమున మందేహుని కథయు, రామలింగ కవి చూచి యుండవచ్చును. ఉద్భటారాధ్య చరిత్రయందలి మందేహుని కథ యందలి ప్రాథమిక రచనాశిల్పము-పాండురంగ మహాత్మ్యమున నిగమశర్మకథలో, ప్రౌఢకావ్యకళాశిల్పమున పరిణమించినది.

మూలకథతో సంబంధించని యీ మందేహుని కథ చేర్చుట కింకొక కారణము గలదు. శృంగార రసాత్మకమగు నిట్టి కథ యున్న గాని కావ్యవర్ణనల కనుకూలము గాదు-అందుచేత ప్రత్యేకముగా దీనిని సంతరించినాడు-రామలింగని యుద్భటకృతి తరువాతనే నీ మందేహుని కోవలోనివాడైన-నిరంకుశుని కథను, నిరంకుశోపాఖ్యానమను పేర కందుకూరి రుద్రకవి కమనీయ కవితతో చెప్పియున్నాడు.

4. కాశీక్షేత్రమహిమా వర్ణన

ఇందు కాశీక్షేత్ర వర్ణనము-మూడు పట్టుల-63 పద్యములలో గలదు. (1) కౌండిన్యుడు కాశీక్షేత్రమహిమ చెప్పుట (2) మదాలసుడు కాశీక్షేత్రమున మరణమునందు సందర్భమున (3) ప్రమథేశ్వరుడు విశ్వనాథుని సేవించుట. శ్రీనాథుని తరువాత యింత హెచ్చుగా కాశీవర్ణనచేసిన కవులు లేరు. రామలింగకవి కాశీఖండమున-కాశీ వర్ణన ననుసరించినవాడు గావున-అందలి గుణనిధి వృత్తాంతమును గ్రహించి, ఆరీతిగా మదాలసుని కథయు రచించెను.

ఇట్లు పాల్కురికి సోమనాథుని కథాబీజముగా తాను సేకరించిన విషయములతో ప్రోదిచేసి శ్రీనాథమహాకవి కవితాకథాంశములను-శాఖలతో నొక ప్రత్యేక ప్రబంధముగా, ననుపమాన వైదుష్యముతో రామలింగకవి, దీనిని నిర్మించినాడు. ఆ యా కథలను తనకుంతటకా మలచుకొన్నట్లు సమన్వయించి, ఏకకథాశరీరముగా నేర్పఱచుట

రాచతింగని కావ్యశ్ఛాని ర్మాణశ_క్తి వెల్లడించుచు. పై నాలుగు విషయములేగాక, ఈ కావ్యమునకు ప్రబంధ సాహిత్యమున ప్రత్యేకత నిచ్చినది. శైవసంప్రదాయ విశిష్టత

శైవసంప్రదాయ విశిష్టత

ఉద్భటారాధ్య చరిత-ఆంధ్ర వీరశైవవాఙ్మయమునకు సంబంధించిన కృతి-ఈవీరశైవవాఙ్మయము రెండు విధములు,

1 పండితసంప్రదాయక వాఙ్మయము-పండితారాధ్యుడు ప్రవర్తిల్ల జేసిన, ఆరాధ్యసంప్రదాయము, ఆ భక్తుల కథలకు సంబంధించినది—ఇది సవైదికము.

2 బసవ సంప్రదాయక వాఙ్మయము-బసవన ప్రవర్తిల్ల జేసిన జంగమ సంప్రదాయమునకు, ఆ భక్తులకు సంబంధించినది. ఇది అవైదికము[1]

శ్రీనాథమహాకవి ఈ రెండు సంప్రదాయముల నొక కావ్యమున హరవిలాసమున-నిట్లు నిబంధించినాడు.

హ ర వి లా స ము

1,2	ఆశ్వాసములు	సిరియాళునికథ	బసవసంప్రదాయము
3,4	,,	గౌరీకల్యాణము	పండితసంప్రదాయము
5	,,	దారుకా	
		వనవిహారము	,,
		లింగాకారముగా	
		శివు డావిర్భవించుట	,,
6	,,	హాలాహల భక్షణము	,,
7	,,	కిరాతార్జునీయము	,,

శ్రీనాథుడారాధ్య సంప్రదాయకుడు గావున పండిత సంప్రదాయమునకు హెచ్చు ప్రాముఖ్యము నిచ్చి బసవ సంప్రదాయమునకు సంబంధించినకథ నొక్కటి మాత్రమే గైకొన్నారు-శ్రీనాథుని కృతు

1 చూడుడు, శివతత్త్వసార పీఠిక-పుట. 31

లలో, 'హరవిలాసము' పూర్తిగా, శైవమతసంప్రదాయమునకు జెందిన గ్రంథము గావునని. నాతడు, తన కృతులలో దీనిని ప్రత్యేకముగా పేర్కొనలేదు, శ్రీనాథుని శివరాత్రిమాహాత్మ్యము, భీమఖండ, కాశీ ఖండములవలె[2] శైవులకు స్మార్తులకు నిరువురకు సంబంధించినది.

శైవసంప్రదాయ విశిష్టత

ఆంధ్ర వీరశైవవాఙ్మయము, బసవ సంప్రదాయము పండిత సంప్రదాయము అని రెండు విధములుగా నున్నది[3] వీనికే జంగమ సంప్రదాయము-ఆరాధ్య సంప్రదాయము అని నామములు

'రామలింగకవికి ముందు, శ్రీనాథుడీ రెండింటిని-హరవిలాసమునందు వర్ణించినాడు. హరవిలాసమున-మొదటి రెండాశ్వాసముల చిఱుతొండనంబి కథ బసవసంప్రదాయము-సప్తమాశ్వాసమున కిరాతార్జునీయకథ పండిత సంప్రదాయకము

రామలింగకవి, హరవిలాసమున శ్రీనాథుడు రెండు సంప్రదాయములు సంధానించిన పద్ధతి విడనాడి బసవసంప్రదాయిక కథలను పూర్తిగా పరిత్యజించి. ఉద్భటారాధ్య చరిత్రమునంతయు, పండిత సంప్రదాయికముగా రచించినాడు. భక్తులనుగూర్చి చెప్పినప్పుడు-బసవని పేరుమాత్రము స్మరించినాడు-తన కావ్యమంతయు నారాధ్య సంప్రదాయిక గ్రంథముగా తీర్చిదిద్దినాడు.

శ్రీకృష్ణరాయల కాలమున-శైవుడైన రామలింగకవి ఉద్భటారాధ్య చరిత్రమున-పండిత సంప్రదాయమునే నేకైకముగా వివరించుట చూచిరే. ధూర్జటి, తన శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మ్యమును నేకైకముగా బసవ జంగమ సంప్రదాయానుసారముగా రచించినాడను. నూహ పొడముచున్నది. ఇందు ప్రధానమైన కన్నప్పకథ బసవ

---

2 హరవిలాసము, శైవసంప్రదాయిక దృష్టితో విపుల వ్యాఖ్యానముతో ప్రకటింపదగినది-కేవలము బసవ సంప్రదాయికమగు శివభక్తుల కథలు-సిరియాళుని కథ తెలుగు సాహిత్యమున నవతరించుటకు హరవిలాసమే కారణము.

3 చూ. శ్రీ శివతత్త్వసార పీఠిక-

పురాణమునుండి గ్రహించినదే-తక్కిన కథలయందు-జనవ సంప్రదాయమే కలదు. కాళహస్తీమాహాత్మ్యము రచనాకాలము మనకు తెలియరాదు-అయినను, అది కృష్ణరాయల కాలములో-రామలింగకవి రాయల అష్టదిగ్గజములలో నున్నప్పుడు రచితమైనది. రాయలసభలో ధూర్జటి అతులితమాధురీ మహిమ ప్రశంస-రామలింగడు దానిని వివరించుట-అను విషయము తెలుపుచున్నది-'స్తుతమతియైన యాంధ్రకవి ధూర్జటి పల్కుల కేలగల్గె నీ యతులిత మాధురీమహిమ" అన్న ననుస్యూతు, ఆస్థానమున శైవులైన-సందితిమ్మన, మాదయ్యగారి మల్లన-కవులుండగా, రామలింగడే దీనిని పూరించుటవలన-వారిరువురకు సంబంధము కలదని-మనమూహింపవచ్చును

ఇట్టి దృష్టితో రాయుల సమకాలికముగా నవతరించిన ప్రబంధములను-విమర్శింపవలయునని చూపుటకే పై విషయము తెలుపబడినది.

ఆరాధ్యశైవ సంప్రదాయములు

లింగధారణ దీక్ష

శైవసంప్రదాయమునకు ప్రధానమైన లింగధారణదీక్షా విధానము శివకవుల గ్రంథములలో లేదు-"దీక్ష" అనగా లింగధారణ "దీక్ష" యని యర్థము-ఇప్పటికి శైవులలో మీరు "దీక్ష" పుచ్చుకున్నారా అని వ్యవహారమున్నది-ఈ దీక్ష పొందినగాని, శివపూజ కర్హత లేదు. శివపూజ యనగా లింగమును వరచేతిలో నుంచికొని అభిషేకించి పూజ చేయుట[1]-ఈ సంప్రదాయమునే సూచించుచు, పాల్కురికి సోమనాథుడు, పండితారాధ్య చరిత్ర తొలి ప్రకరణమునకు దీక్షాప్రకరణము అని పేరు పెట్టినాడు, అందు ప్రధానముగా పండితారాధ్యుని లింగార్చన లేక శివపూజయే వర్ణితము. సోమనాథుడు పండితారాధ్య చరిత్రకు కావ్యత్వము నాపాదించినవాడు కావున-దీక్షావిధానము నెంత

1 భాగవతమున పోతన, "చేతులారంగ శివుని పూజింపడేని". అన్న పద్యపాదమున కరము, శివుని పూవులతో పూజించుటకాదు-చేతిలో లింగము పెట్టుకొని అభిషేకించి పూజించుటయే యని యర్థము,

మాత్రము తెలుపలేదు-రామలింగకవి దానిని యీ కావ్యము వివర ముగా తెల్పినాడు-ఈ విధానము తృతీయాశ్వాసము 187-157-191-200 పద్యములతో గలదు[1].

విభూతి ధారణ

విభూతిమహిమ (165-169) వాల్గుపద్యములలో చెప్పబడినది.

(1) విభూతి (2) భస్మము (3) భసితము (4) రక్ష (5) క్షారము అని విభూతి అయిదు విధములు-విభూతి ఉత్పత్తియు నిందు చెప్పబడినది. ఈ విభూతిని శరీరమంతయు నలదుకొనిన, దానిని "భస్మోద్ధూళనము" అని యందురు. భసితోద్ధూళిత దేహకాంతులు 3-124. రామలింగకవి పాండురంగ మహాత్మ్యమునసి సంప్రదాయము నే తెలిపినాడు. "భస్మోద్ధూళిన పాండురాంగము రమాప్రాణేశు పాద ద్వయిన్" 2-54) "భసితోద్ధూళిత నిర్మలావయవుడున్ పంచాక్షరీ సంతతాభ్యసన వ్యాప్తిపరాయణుండు" (7-29)

రుద్రాక్ష ధారణ

రుద్రాక్షలు రుద్రుని అక్షులు-అనగా కన్నులనుండి జనించినవి-ఈ రుద్రాక్షలు శరీరమునందు వాళిపైగా, ఏ యే చోట్ల నెన్నెన్ని ధరింపవలెనో ఆ నియమము 3-170 పద్యమున చెప్పబడినది-రుద్రాక్ష మాల శైవులకు భూషణము- "పురహరు నేత్రోద్భవ రుద్రాక్షలు భూషణములు మాకు" అని యాగంటివారి వచనములు.

పంచాక్షరీ మంత్రము

"నమశ్శివాయ" అను పంచాక్షరీ మంత్రము, దీక్షాకాలమున నుపదేశింపబడును. శిరమున రుద్రాక్షలు-ముఖమున పంచాక్షరి-వక్షమున లింగధారణము, మూడును శైవులకు నిత్యలక్షణములు. ఈ పంచాక్షరీ మంత్రముచేతనే లింగార్చన జరుగును.

---

1 ఈ దీక్షావిధానము క్రిందటి తరమువఱకును తూచా తప్పకుండ జరిగెడిది. శ్రీ సీ దీక్షావిధానము ననేక పరియాయములు చూచి నాను.

"శుంభద్వర్ణ పంచాక్షరిన్" నారదేచవిభుడక్ష్యాంచు" (1.46) ఈ మంత్రభేదములు పంచాక్షరి ప్రణవము ఓంకారముతో గూడుకొన్న దానిని (ఓం నమశ్శివాయ)

1. "షడక్షరి" అని యందురు. దీనినే రామలింగళని ఆఱుదళంబుల మంత్రము సుషుమ్నయ-నవి రాజము శియౌంబిఁ గ్రీడించితి" (8-237) అని సూచించినారు శివుడీ ప్రణవమంత్రము (ఓంకార మంత్రమున) ఆ శీక్షేత్రమున-మరణించిన మనుజునికి-చెవిలో నుపదేశము చేయును-చూ, కాశీఖండము, ఓంకారాక్షరమంత్రరాజము చెవిన్ రోజించుఁ గా శిష్ఠలిన్ ఈ కృతియందు 2-99 లో నిది సూచితము,

2. ప్రాసాద పంచాక్షరి : ఇది బీజాక్షరముతో గూడుకొనినది. హారవిలాసము-నంచబ్రహ్మషడంగబీజముఖశ్రప్రాసాద పంచాక్షరీ చంచన్మంత్ర పరంపరాపరమ సప్తాత్పరత్వంబునన్ (7 88) ఈ కృతియందు "ప్రాసాదపంచాక్షరి" సూచితమైనది పార్వతీకు బ్రాసాద పంచాక్షరికుఁ బొగడి (8-196)

ఉద్భటారాధ్య చరిత్రయంతయు, నారాధ్య సంప్రదాయ ప్రవర్తకమే-ఆ సంప్రదాయమున కతి ముఖ్యమైన లింగధారణ విధి విధానమును-పూర్తిగా వర్ణించునది-తెలుగున నిది యొక్కటియే-ఈ దీక్షావిధానము, శైవాగమశిఖామణీ వీరశైవాచార సంగ్రహము మొదలగువానియందును, వర్ణితమైనది-కాని కేవలము మత నిబంధన గ్రంథములు-వానికి కావ్యప్రశస్తిలేదు-ఉద్భటారాధ్యచరిత్ర సాహిత్యమున-కావ్యస్థానము గడించినది,

లింగధారణ దీక్షావిధానమేకాక, ఇందు షట్కాలశివపూజ-శివుని అష్టమూర్తిత్వము-పంచాక్షరీమంత్ర పఠనము విభూతిమహిమ-రుద్రాక్షధారణ-ప్రాసాద పంచాక్షరి-షోడశోపచారపూజ-మొదలగు నారాధ్యమత సంప్రదాయములు-ప్రమాణముగా, వివరింపబడినవి ఇట్టి మత నిబంధనలనే-సంతరించిన, నీ కావ్యమీపాటికి మూలబడియే యుండును-ఇందట్లుగాక-కావ్యమంతయు,

శివభక్తిప్రబోధకముగా

భాసిల్లినది-అంతా "రామమయం ఈ జగమంతా రామమయం"
అన్నట్లుగా-

నీ కావ్యమున- "అంతా శైవమయం ఈ జగమంతా శైవమయం" అని శివభక్తి యుద్ఘోషించుచున్నది- "ఇందుల కుదాహరణముగా నిందలి ప్రతిపద్యము నుదాహరింపదగినదే-అయిన నొక్క యుదాహరణ.

వల్లికీపురవర్ణనలో శైవులవర్ణన-పురవర్ణనలో చాతుర్వర్ణ్యముల వర్ణన-యుండును - రామలింగకవి చాతుర్వర్ణ్యములను వర్ణించి "శైవులు" అని ప్రత్యేకముగా శైవులను వర్ణించుట-యాతని శివభక్తి తత్పరత వెల్లడించుచున్నది

షోడశోపచార పూజ

(1) ఆవాహనము ఆసనము (2) పాద్యము (3) అర్ఘ్యము (4) ఆచమనీయము (5) స్నానము (6) వస్త్రము (7) ఉపవీతము (8) గంధము (9) అక్షతలు (10) పుష్పములు (11) ధూపము (12) దీపము (13) నైవేద్యము (14) తాంబూలము (15) ప్రదక్షిణము (16) స్తుతి.

లింగమును నీ షోడశోపచారములచే ప్రతినిత్యము శైవులు పూజింతురు, ఈ పూజావిధానము 3-203 మొదలు 219 పద్యముల వఱకు- 16 కందపద్యములలో వర్ణితమైనది 219 పద్యమున-"అని షోడశోపచారముల" అని యీ విధానము పేర్కొనబడినది.

షట్కాల శివపూజ

శైవులకు షట్కాల శివపూజ-అనగా దినమునకు 6 పర్యాయములు శివపూజ చేయవలెనను నియమమున్నది. (1) అరుణోదయము (2) తపనోదయము (3) సంగవకాలము (4) మధ్యాహ్నము (5) సాయంకాలము (6) అర్ధరాత్రము-శ్రీనాథుడు హరవిలాసమున నీ షట్కాల శివపూజను 6 పద్యములలో వర్ణించినాడు. 7-30-36 పద్యములు.

ఈ కృతిలో షట్కాల శివపూజ వేర్వేరు పద్యములలో లేదు. కాని 1-201-202 పద్యములలో నీ ప్రశంసగలదు,

పూజాపుష్ప వివరణ

ప్రమథేశ్వరుని శివపూజా సందర్భమున నవి వర్ణితములైనవి.

సీ. తిలయుతాక్షతల దూర్వలఁ, దుమ్మిపువ్వులఁ
బిల్వదళంబుల, బిసరుహములఁ
గలువల దొండుమల్లెల నాగకేసరం
బుల దవనంబునఁ దులసి, మాచి
పత్త్రిఁ శేమంతి బంతి నారగ్వధం
బులఁ గాంచనంబులఁ బొన్నవిరుల
మరువంపునవల గన్నేరులఁ బలాశ ప్ర
సవముల జాజులఁ జంపకముల
గీ. సాంద్ర ఘనసారమయ గంధసార చర్చ
ధూపముల దీపముల ఫలాపూప పాయ
సాదులనుఁ దుష్టిగావించు నతఁడు మంత్ర
పూతజలధారమూర్తికి భూతపతికి. (1-176)

శివభక్తి ప్రబోధము

ఈ కావ్యమంతయు శివభక్త్యుద్దీపకము—ఆపద్యములన్నియు నిట నుదాహరింపక, వాని మొదళ్ళను మాత్ర మిచ్చుచున్నాను.

ప్రథమాశ్వాసము

1-54 సీ. అచలసుతాభర్త కర్పించి మఱికాని
మృగములు లేఁబూరి మేయవచట.

1-64 ఉ వాలుకలెన్నవచ్చు; 65 ఉ. అంగద యోగసిద్ధికి— 66 ఉ. ఆకులఁ గందమూలముల. 67 సీ. క్రొక్కు—నెవ్వాఁ డష్టమూర్తికి 68 వాసనలేని పూవు 69 గీ. చూడఁగ దే 70 గీ. శైవులగు వారు. 71 సీ, శివపదాంభోరుహ 72 క, శివలింగదర్శనంబు— 73 సీ, ఏవేల్పు పదములు.

తృతీయాశ్వాసము

3-28 దండకము 3-279 సీ. కారణంబులును నీ కార్యంబులును నీవ 3-280 మ. వదనాంభోజము 3-281 సీ. నీయందె పొడముచు నీయందె పొదలుచు...

శివపారమ్యము

ఈ కావ్యమున శివపారమ్యము ప్రతిష్ఠితమైనది. శివుడష్టమూర్తి (1-67) అష్టమూర్తిత్వము-భూమి, జలము, వాయువు, అగ్ని, ఆకాశము-సూర్యుడు చంద్రుడు సోమయాజి-అని (3-182) వివరింపబడినవి. అనుకారాష్టమూర్తులు ఇష్టమూర్తి కృతియంతట శివపారమ్యము వర్ణితము (3-141)

సీ. కారణంబులు నీవ కార్యజాలము నీవ
భావజ్ఞుడవు నీవ భావమీవ
జనకుండవును నీవ, జన్యవస్తువు నీవ
ప్రావకుండవు నీవ ప్రాపమీవ
ఆధారమును నీవ యాధేయమును నీవ
భోక్తవ్యమును నీవ భోక్తమీవ
రక్షకుండవు నీవ రక్షణీయము నీవ
హార్యంబు నీవ సంహర్తవీవ
గీ. పూజకుడవీవ పూజ్యంబువొడవు నీవ
వాచకుడవీవ తలపోయ వాచ్యమీవ
జ్ఞానమును నీవ చూడంగ జ్ఞానివీవ
నిటలలోచన! సకలంబు నీవ నీవ. 3-279

శివభక్తుల పరిచయము

రామలింగకవి పాల్కురికి సోమనాథుని బసవపురాణ పండితారాధ్య చరిత్రములను సంపూర్ణముగా సాకళించుకొన్నవాడు కాబట్టి అందలి భక్తులను-మనకు ఉద్భటారాధ్య చరిత్ర ద్వారమున పరిచయము చేసియున్నాడు-అవి యీనాటివారికి పరిచితములు కాని కారణమున కాని వివరముల నిచ్చుచున్నాను.

గంధర్వులు పిశాచరూపధారులై శివుని వేడుకొనుట.

సీ. తలఁపవైతివె కాలరాచి పైనుమిసిన
యెఱుకమాలినయట్టి యెఱుకువాని (1)
ధృతిఁ జిత్తమునమానితివె కాఁగొని యువ్వ
సాంఖ్యతొండఁడు సేయు సాహసంబు (2)
చింతింపవైతివె చేపవింటను కెట్టు
కొన్న కుంతీదేవికొడుకు గుట్టు
ఊహింపవైతివె యుగ్రఘాటీ చల
చ్చేరవు క్షితిపతి చేతగాని

గీ. అకట! నీబంటు బంటులమైన మమ్ము
నొక్కతప్పును సైరింప కుఱక ఘోర
శాపదావానలంబున నగవు చావు
చంపితివి చాలు నికఁ బ్రోవు చంద్రజూట! (1-116)

రామలింగకవి, ఎంతో సందర్భశుద్ధిగా పూర్వ శివభక్తులను ప్రవేశపెట్టినాడు. శివుడు పార్వతి వనవిహారము సలుపునపుడు గంధర్వులు వారున్న వనమున విడిసిన తప్పునకే శివుడు వారిని పిశాచులు కమ్మని శపించినాడు. కాని ఇంతకన్న హెచ్చుగా శివునిగూర్చి తప్పులు చేసిన వారిని-అతడు కరుణించినాడు. దీనిని నిరూపించుట కట్టి భక్తులను రామలింగకవి యెచ్చి-ప్రథమముగా చెప్పినాడు.

కన్నప్ప

మొదటి పాదమున-తన కాలిచెప్పుతో, లింగముపై నిర్మాల్యము ద్రోచి, తన పుక్కిటినీటితో లింగము నభిషేకించిన-కన్నప్పకథ సూచితము-తన భక్తి చూపుటకే కన్నప్పచేసినను, ఇవి లోకదృష్ట్యా తప్పు పనులేకాని శివు డాతనిభక్తికి మెచ్చినాడు. ఈ కథ శైవవాఙ్మయమున చాలా ప్రసిద్ధమైనది-ధూర్జటి శ్రీకాళహస్తి మహాత్మ్యమున ప్రధానకథ కన్నప్పకథయే-బసవపురాణమున తక్కిన భక్తుల కథలకన్న విరివిగా నిది చెప్పబడినది. (4-ఆ. 280 ద్విపదలు-560 పంక్తులు

సాంఖ్యతొండడు

రెండవ పాదమున సాంఖ్యతొండడు–మొదట బౌద్ధుడు తరువా
శైవుడైనాడు ఈతడు ప్రతినిత్యము పువ్వులతో శివుని పూజించెడ
వాడు. ఒకనాడు పువ్వులు దొరకలేదు–అందుచేత అక్కడ చిన్న
చిన్న రాళ్ళను, శివునిపై వానగా కురిపించి పూజించెను–అందుక
శివుడు మెచ్చి ప్రత్యక్షమయ్యెను.

"సాంఖ్యతొండని రాలజడికి నోర్చినవాని" అని త్రిపురాం
కోదాహరణము.

అర్జునుడు

మూడవ పాదమున–కుంతిమహాదేవి కొడుకు గుణ్ణి పాండ
మధ్యముడగు అర్జునుడు–కిరాతార్జునీయ ఘట్టమున–నతడు శివునితో
యుద్ధము చేయునప్పుడు, బాణములు క్షీణించిపోగా తన గాండీ
ముతో నాతని మోదనారంభించెను శివుడు అర్జునునకు ప్రత్య
మయ్యెను ఈ కిరాతార్జునీయకథ నన్నయ భారతమున నున్నద
వీరశైవసంప్రదాయాను సారముగా దానిని శ్రీనాథ మహాకవి హ
విలాసము సప్తమాశ్వాసమున మనోహరముగా రచించినాడు.

చేరమరాజు

నాల్గవ పాదమున చేరమరాజు శివభక్తుడు ఈతడు ద్రవి
దేశమున నొక మాండలికరాజు. ఈతనివద్ద సైన్యము లేదని యొకి
ఈతని భక్తి పరీక్షింపగోరి శివుడు ఒక సైన్యము నాతనిపై పంపెన
చేరమరాజు తన రాజ్యమున వక్కలు నన్నింటిని గుఱ్ఱములుగా
అసంఖ్యాక సైనికులుగా మార్చి–శివుని సైన్యముపైకి పంపెను. శివు
సైన్యమాధాటి కాగలేకపోయెను–శివుడు నాతనిమెచ్చెను. చేర
రాజు గొప్ప భక్తుడు. ఈతడు రాజు కాబట్టి–రామలింగకవి య
గ్రంథమునందే–మఱియొకచోట. (8–129)

ముంజభోజాది ప్రశంసలో—

"నీవుం జేరమభూవరాదుల గతిన్నే త్రత్రయోద్యానిలో
కావాసం......బసన్న చేసి"

అని చేరమరాజును ప్రవేశపెట్టినాడు.

ఈతనికే సేనమరాజని నామాంతరము
"తలఁకి సేనమరాజు దాడికోర్చినవాని"
అని త్రిపురాంతకోదాహరణము-

శ్వే తు డు

ఉ. "తొల్లియు శ్వేతుఁగాచితివి తుచ్ఛుఁడు పీడని చూడ కాత్మకోఁ
ఖిల్ల దయారసంబుగల ప్రేమదగంగని" (2-377)

ఇది బ్రహ్మఘాతకుడైన మదాలసుడు, కాశీక్షేత్రమున మరణించి నపుడు, యముడాతని గొనిపోవుటకు రాగా, కాశీక్షేత్రమున మరణించిన వారు శివసమానులే యని, శివుడు చెప్పినప్పుడు యముడన్న మాట.

శ్వేతుడను రాముడు ఒకడు దేవలోకమున రంభనే కోరెను, రంభ ప్రత్యక్షమై నీవద్దకు రానని చెప్పెను. అంత, శ్వేతుడు శివపూజ చేయుటకు బయలుదేరెను. మార్గమధ్యమున నుచ్ఛిష్టప్రదేశమున నొక పుష్పము పడియుండగా, దానిని తీసికొని శివుని పూజించెను. శివుడు దేవేంద్రపదవి నిచ్చెను, అతడు-రంభను రమ్మనెను. కాని-ఆమె శివ దేవాలయములో నీవు శివుని పూజించుచుండుము నేను వచ్చెదను. అని చెప్పి తప్పించుకొనెను, శ్వేతుడు శివునిగుడిలో పూజచేయుచుండెను. ఇంతలో ఉచ్ఛిష్టప్రదేశమున-బడిన పుష్ప పూజచేసిన పాతకమునకు యముడు-శ్వేతుని తన పాశముచే బంధించెను. శివుడు ప్రత్యక్షమై, యముని శూలముతో పొడిచి పంపివేసెను ఈ శ్వేతుని కథ పండితారాధ్య చరిత్రమున పురాతన ప్రకరణమున గలదు

ఒ డ య నం బి

ఈతడు సుందరమూర్తి నాయనారు అను మహాప్రసిద్ధ ద్రవిడ శైవభక్తుడు-ఈతని ప్రశంస యీ కృతిలో మూడుపట్టుల గలదు.

(1) గీ. తొడరి యింతంతయనరాని పొడవువయ్యుఁ
గుదురుకొంటివి నేరీతి గొమ్మచంట
నిట్టి నీసొంపువర్ణింప నెవ్వడోపు
హరిణలాంఛనజూట వళ్వల్లికాట. 1-8-14

(2) దండకము "రామా కుచాత్యంతరంబెట్లు నీకున్కిపట్టయ్యెనే
8-28

(8) రగడ "ఒడిసంబెన్నడుగాఁ దశాంత వ
యోధరమున నోపనోయనఁ బలికితి." 8-2(

ఇడయనంబికి నంబెన్న, నంబి అని నామాంతరములు-అతఁ
పరమనాచి యను వేశ్యను వలచెను. కాని యామె హెచ్చుధనమ
కోరెను-నంబివద్ద అంత ధనము లేకపోవుటచే శివుని నామెను కూర
ప్రార్థించెను. శివుఁడు కుంటెనకాడై దినమునకు వేయిమాడ లిచు
చుండెను-నంబియు పరమనాచియు సౌఖ్యముల దేలుచుండిరి.

"నంబి వనువఁగుంటెనలకు నడచిన జెడకానిచేత" అని శ్రీ
రాంతకో దాహరణము-

ఒకనాడు నంబి, పరమనాచి యింట నుండగా నర్థరా
మయ్యెను-షట్కాల శివపూజావిధానము ననుసరించి అర్థరాత్రము
శివపూజ చేయవలెను-కాని లింగము లేదు-ఆకాలమునాటి కింకన
లింగము శరీరమున ధరించు నాచారము లేదు-ఎచ్చటకైన వెళ్ళి
నప్పుడు లింగమును గొనిపోవలసినదే- నంబి, ఆ దినమున లింగమున
దెచ్చుట మఱచినాడు-అర్థరాత్రమైనది-కావున నాతడు పరమనాచిని
బిలిచి, "నీవక్షోధరమునే లింగముగా భావించిపూజించెదను"-అనెను
ఆమెనవ్వి-"స్తనమేమి? శివలింగమేమి?" అని హేళనచేసెను-అట్లు
కాదు. చూడుము-నీ స్తనమునందే శివుని పలికించెదను-అని చన్నుకక
మిన్నగా పూజచేసిన వెంటనే, శివుడందుండి 'ఓ' యని పలికెను-ఇది
శైవవాఙ్మయమున బహుళ ప్రసిద్ధమైన కథ. దీనిని పాల్కురికి సోమ
నాథుడు పండితారాధ్య చరిత్ర-మహిమా ప్రకరణమున విపులముగా
దెలిపినాడు.

(9) శ్రీనాథుని కాశీ ఖండమున (8-102) నీ ఘట్టము మనో
హరముగా వర్ణించినాడు.

చ. కుకుశముసక్ గురంగ మదకుంకుమ చర్చవహించినీలలో
హితరుచులై, స్వయంభుమెయి యీ హితసౌఖ్యవిధాయులైన య
య్యతివ పయోధరంబులకు నర్థనిశాసమయంబునందు నం
చితనఖకింశుకార్చనముచేసె మహీపతిభ క్తి యేర్పడన్.

తెలుగుదేశమున-ఆచంట రామేశ్వరక్షేత్రమహాత్మ్య కథ ఇదే-
ఈ స్థలమున చంటియందు శివుడు పలికెనో, ఆ చంటగల గ్రామమే-

ఆచంట అయినది. ఈ క్షే త్రమాహాత్మ్యము పేరు, బదయునంటి విలాసము అజ్జరపు పేరయలింగకవి రచించినది-చాలకాలము క్రిందట ముద్రితమైనది. ఒక్క వేటూరి వారు మాత్రమే దీనినిగూర్చి తెలిపిరి.[1]

రామలింగకవికి సంబెన్న కథ ప్రచారము తెలియును గావున మూడుమార్లు పేర్కొన్నాను.

రామలింగ డీ గ్రంథమున సూలబాహోటాణ లింగధారణ స్వీకరించు విధానము తెల్పు సందర్భమున శివభక్తుల నామములు సంతర్పాను సారముగా నొక్క పద్యములో వర్ణించినాడు. ఆపద్యమిది.

సీ. సింధుబల్లహురీతి, శ్రీపతి పండితు
మరియాద, ధూపద మాచిదేవు
నట్లు, మహాకాళు ననువున నల్ల
ల్కుత బ్రహ్మదేవ కక్కయ విధమున
కూలద బ్రహ్మయ్య చొప్పున బిబ్బబా
చనలీల వీరనాచాంక పోల్కి
కదిరె రెమ్మయగారి కైవడి తెలుగేశు
మసణయ్య చందాన మాచిరాజు
గీ. కరణి మోళిగమారయ్య గతి చెలుగు
బొమ్మనార్యునివడువున సురియ చౌడు
పగిది బసవేశ్వరునిమాడ్కి భక్తియుక్తి
శంభు బూజించి బ్రతుకు రాజన్యచంద్ర. (3-186)

ఈ పద్యమున శివభక్తుల పేళ్ళు మాత్రమే ఒక పట్టికగానున్నను ఇందు విశేషములున్నవి,

పై పద్యమున పేర్కొనబడినవారు.

(1) సింధుబల్లహుడు (2) శ్రీపతి పండితుడు (3) ధూపద మాచయ్య (4) మహాకాళయ్య (5) కల్కుటు బ్రహ్మయ్య (6) కక్కయ

1 కీర్తిశేషుడు అ రంగసామి సరస్వతి ఆంధ్రులు-ద్రవిడవాఙ్మయము అన్న భారతి (1925) వ్యాసమున దీనిని తెలిపియున్నాడు. దూ శృంగారనైషధము సుపరిష్కృత ముద్రణము భారతి అక్టోబరు 1968.

(7) కూలద బ్రహ్మయ్య (8) బిబ్బ బాచయ్య (9) వీర నాచయ్య (10) కదిరె కెమ్మయ్య (11) తెలుగేసు మసణయ్య (12) మాచిరాజు (13) మోళిగ మారయ్య (14) తెలుగు జొమ్మయ్య (15) సురియ చౌడయ్య (16) శ్రీ బసవేశ్వరుడు.

కాములింగకవి యింతకుముందు షోడశోపచారపూజను మంజ భోజుడు చేసినట్లు చెప్పియున్నాడు. గాన నిక్కడ షోడశభక్తులను (16) మాత్రమే తెలిపినాడు.

పై శివభక్తులకథ లీనాటివారికి పరిచితములు కావు-సంగ్రహముగా వాని వివరము-

(1) సింధుబల్లహుడు. ఇతడే భల్లాణరాజు కథ- అను తెలుగు దేశమున విశేష ప్రచారములోనున్న కథకు నాయకుడు. పాల్కురికి సోముని కృతులలో నీతనికథ లేదు-భల్లాణుని శివభక్తి పరీక్షించుటకు-శివుడు జంగముడై, ఒక వేశ్యను కోరగా, వేశ్య లేకపోవుటచే. తన భార్యయైన చల్లమాంబను పంపెను-చల్లమ్మ శివునిపై బడబోగా, అత డామె చేతిలో నెల్లాళ్ళ శిశువయ్యెను

"భల్లాణరాయుని పణతి రత్నమునకు
నెల్లాళ్ళ శిశువైన నిత్యరక్షింపు"

సోమనాథస్తవము "బల్లహుఁలరీతి ప్రాభవముఁ జాల్చె" అని రెండవ మాఱు నీతని ప్రస్తావన కలదు (క 224)

(2) శ్రీపతి పండితుడు-ఆంధ్రదేశమున నారాధ్య శైవమత ప్రవర్తకులైన పండితత్రయములో తొలివాడు-విజయవాడ వాస్తవ్యుడు. ఈతడొక శివభక్తుడైన గొడారివాని యింటికి బోవగా, విజయవాడలో బ్రాహ్మణులు వెలివేసిరి-అతడు శివమాహాత్మ్యము చూపింపదలచి, బ్రాహ్మణుల యిండ్లయందలి అగ్నిహోత్రముల తన ఉత్తరీయమున, సంగ్రహించి, ఇంద్రకీల పర్వతముపై నొక జమ్మిచెట్టు వద్ద నిక్షేపించెను-బ్రాహ్మణు లీతని మహత్త్వ మెఱిగి ప్రార్థింపగా దానిని విశదిపెట్టెను-"చిచ్చుపుడింగట్టిన యట్లు" అన్న జాతీయమీతని వద్దనుండి యేర్పడినదే-ఈయన నిప్పులు మూటగట్టి నిక్షేపించిన సంగతి నేటికిని విజయవాడ ఇంద్రకీల శిలాశాసనము సాక్ష్యమిచ్చుచున్నది

(3) ధూపదమాచిదేవుడు— ధూపమర్పించుటలో ప్రసిద్ధుడైన భక్తుడు బసవని కాలమువాడు.

(4) మహాకాళయ్య— ఇతనికే జంబూర్మహాకాళయ్య అని పేరు. ఈతడు బసవనకు పూర్వుడు ఇతడు తన తలతటిగి శివునకర్పించి, తిరిగి పడసెను.

(5) కలకద బ్రహ్మయ్య— బసవని కాలమున భక్తుడు-కరహాళ బ్రహ్మయ్య అని నామాంతరము.

(6) కక్కయ— ఇతడు గొప్ప శివభక్తుడు. ఇంద్రజాలము చేసెడివాడు.

(7) కూలద బ్రహ్మయ— ఇతడు కూలము నెపుడు ధరించెడి భక్తుడు.

(8) బిబ్బబాచన— ఇతడు భక్తుల చెప్పుటట్టలను-చెవులను చాల్చి, భక్తులయిండ్ల మిగిలిన పదార్థము తీసుకొని వానిని బండిమీద వేసుకొని జనులకు పంచిపెట్టెడివాడు-అది చూచి అచ్చట విప్రులు ఆ బండివాపుటకు ప్రయత్నించిరి గాని ఆపలేకపోయిరి

(9) వీరవాచయ - ఇది వీరనాగాంకు' అని యుండవలెను. శివభక్తుడు.

(10) కదిరె రెమ్మయ్య— ఈతడు, ఏడుదినముల క్రింద చచ్చిన మనిషిని బ్రదికించెను.

(11) తెలుగేసు మసణయ్య-ఈతడు మసనము-(శ్మశానమున) నివసించుభక్తుడు.

(12) మాదిరాజు— ఇతడు సకలేశు మాదిరాజయ్య అని ప్రసిద్ధికెక్కినవాడు. ఏడువందలయేండ్లు జీవించెను.

(13) మోళిగ మారయ్య— ఈతడు కట్టెలమ్ముకొను భక్తుడు బసవ డీతని భక్తికి మెచ్చి ఆతడింటలేనప్పుడు కొన్ని బంగరుమాడలు దిండుక్రిందపెట్టి వెళ్ళిపోయెను. మారయ్య ఇంటికివచ్చి చూచి ఆ మాడలన్నింటి నితర భక్తులకు పంచిపెట్టెను-

(14) తెలుగు జొమ్మయ్య—ఇతడు వేటకాడు ఒకనాడు వేటకు వెళ్ళగా, మృగములు తమంతతాము వచ్చి, జొమ్మయ్యను చంపుమన జొమ్మయ్య వానిని చంపగా, వారు గంధర్వులై రి.

(15) సురియ చౌడయ్య— ఈ భక్తుడు చేతితో కళ్లుచే లిరాయగా శివుడారగించెను.

(16) బసవేశ్వరుడు-దక్షిణదేశమున వీరశైవమును ప్రచారవ చేసి ప్రతిష్ఠించిన మతసంస్కర్త, జంగమ సంప్రదాయమనుపేర శైవము మూలమున, సాంఘిక చైతన్యము గలిగించిన మహావ్యక్తి. ఈతడు నందీశ్వరుని యవతారము. ఈతడు ప్రతిపాదించిన వీరశైవమ ప్రజలను భక్తివీరులుగా రూపొందించినది. ఈతడు కన్నడ దేశీయు. నేడచ్చటనున్న లింగాయతులందఱు బసవని నారాధింతురు. తెలుగుదేశమున జంగము లీ బసవ సంప్రదాయమువారు,

పాల్కురికి సోమనాథుడీ లోకోత్తర పురుషుని చరిత్ర మొదట తెలుగుభాషలో వ్రాయగా, భీమకవి దీనిని కన్నడమున ననువదించినాడు-శంకరారాధ్యుడను కవి దీనిని సంస్కృత పరివర్తనః చేసినాడు-తమిళభాషలో నాగిసెట్టియను నతడు. దీనిని వెలయించినాడు-అన్నింటికి పాల్కురికి సోమనాథుని తెలుగు బసవపురాణ మూలకారణము కాబట్టి - దక్షిణదేశమున, బసవ వాఙ్మయమునః తెలుగు బసవపురాణమే ప్రాతిపదిక,

ఉద్భటారాధ్యుడు-ముదిగొండవారు

నేడాంధ్రదేశమున నారాధ్యులలో ప్రఖ్యాతులైన ముదిగొండవంశీయులందఱకు ఉద్భటారాధ్యుడే మూలపురుషుడు. తెనాలి రామలింగకవి యీ గ్రంథమున నీశ్వరుడే, ఉద్భటారాధ్యుని నీలోకమున నవతరించునప్పుడు చెప్పెనని యిట్లు వర్ణించినాడు-

"ఉ. గోపతి నెక్కి మంచుమల కూతురితో నిటయున్కిమాని నే
నేపురిఁ గాపురంబు వసియింపుదు నా "ముదిగొండ పట్టణం"[1]
బో పురుషాగ్రగణ్య! భవదుత్తమవంశజులుం దపోధన
శ్రీకలితులైన ధీరులకుఁ బ్రేమతరంబుగ భాసురమ్మొడిన్.

1 ముదిగొండ చారిత్రక స్థలము-ఇచ్చట పాలించిన రాజులు చళుక్యులు. వీరికే ముదిగొండ చాళుక్యులు అనిపేరు.

సీ. నిఖిల శైవాచార్య నేతృత్వగరిమచేఁ
జరగుచు గురుసార్వభౌము లనఁగ
దుర్మతధ్వాంతబంధురులౌచుఁ బ్రతివాది
జనభయంకర యశస్సాంద్రు లనఁగ
షట్కాలశంభుపూజా పరాయణవృత్తి
జరుపుచు గురురాయశంభులనఁగఁ
గొలుచువారికి విష్టఫలదులై నిజశిష్య
బహుళ దారిద్ర్య విభాళులనఁగ
గీ. నన్ను సర్వంబునందుఁ గానంగఁజాలు
ఘనతచేవట్టి వేదమార్గప్రతిష్ఠఁ
బదిలులన నొండుదురు భవద్భావివంశ
జాతులాచార్య ముఖ్యులు చారుచరిత! (1-201-202)

ఈ ఉద్భటారాధ్య వంశ్యులు-

సీ. ప్రతివాది వేదండ పంచాననంబులు
నిజధర్మపాలన నిపుణమతులు
కలలోననైన నవ్వులకైన భవియగు
మూఢునీక్షింపని గాఢయశులు
షట్కాలమున నన్ను శాస్త్రోక్తమార్గంబు
చే సమారాధించు శిష్టమూర్తు
లిది సుఖంబిది దుఃఖమిది హాయదిది హాని
దని విభేదంబు సేయని మహాత్ము
గీ. లొరుల ధనదాతలకు నింతయును మనమున
నట్టుతలచని నిత్యపుణ్యాభిరాము
లర్థి ముదిగొండ పురవరాధ్యతులగుచు
వెలయగలరింక మీవారు విమలచరిత. (1-208)

సీ. పా ఉండెనె ధారారాధ్యమండలేశ్వరుఁడు భూ
మండనంబగు ముదిగొండయందు ([illegible]-128)


పై పద్యములనుబట్టి-పండితత్రయ సంప్రదాయమునకు ముందు గానే-ఉద్భటారాధ్యుడారాధ్య సంప్రదాయమును తెలుగు దేశమున ప్రవర్తిల్లజేసెనని తెలియుచున్నది.

రామలింగకవి ముదిగొండవారి ప్రాభవము వర్ణించుటకే యీ కృతి రచించినాడు కృతిపతి యూరదేచమంత్రి గురువు చంద్రశేఖరుడు-ఉద్భటారాధ్య వంశీయుడని యీవలనే తెలిపితిని. ఈ కావ్యము చివర, ఆ చంద్రశేఖర గురునివంశ ముద్భటునుండి ప్రారంభమైనది, ఆ వంశవృత్తములు— 8-822 నుండి 3-388 వఱకుగల గద్యపద్యము లలో తెలుపబడినవి. ఆ వంశవృక్షము నిట పొందుపఱచుచున్నాను.

ఉద్భటారాధ్యుడు - సౌభాగ్య సుందరి

(అనేక తరములు గతచిన వెనుక)

మల్లికార్జునుడు - విశాలాక్షి



చంద్రశేఖర గురుడు క్రీ. శ. 1520 ప్రాంతమువాడు-మూల పురుషుడగు ఉద్భటారాధ్యుడు క్రీ. శ 780 ప్రాంతమువాడు-రామ లింగకవి-చంద్రశేఖరునికి ముందు 8 తరములను వర్ణించియున్నాడు-తరమునకు 30 సంవత్సరములు లెక్కించినను ఉద్భటుని తరువాత ప్రథముడగు మల్లికార్జునుడు 30 × 8 = 240 సంవత్సరములు-

క్రీ. శ. 1520 లో పోగా నాతడు క్రీ. శ. 1280 ప్రాంతము వాడగును- అప్పటికింకను ఉద్భటుని కాలమునకు రెండు శతాబ్దములు లేదమున్నవి- ఇందువలన-చంద్రశేఖరుని పూర్వునికి, ఉద్భటునికి-15 తరములైన గడచియుండవచ్చును

ముదిగొండవారు వేదులు. తెలుగుదేశమున తామరతంపరగా వర్ధిల్లుచుండుటచేత-తెలుగుదేశమున వారాధ్యులతో, ప్రాచీనకాలము నుండి వారు [illegible] చేయుచు [illegible] పొందుచేతు.

నేడీ ఉద్భటారాధ్య చరిత్రమును ఉద్భటారాధ్యవంశీయులైన శ్రీ ముదిగొండ సుబ్రహ్మణ్యశర్మగారు ప్రకటించుటయు, నొక చిత్ర సంఘటనమే-అది శివానుగ్రహము.

అప్పటికింకను-5 శతాబ్దు లేదయుండుటచేత పదితోమ్మిది-తరములైన గడచియుండునని గుణము గ్రహించియుండవచ్చు.

ఉద్భటారాధ్య చరిత్ర - సాహిత్య విమర్శ II

పూర్వకవి అనుసరణలు

కృతిపతి యూరదేచమంత్రి తన్ను తిలిపించిన సందర్భమున రామలింగకవి యిట్లు తెలిపినాడు.

సీ. కౌండిన్యముని రాజమండలేశ్వర వంశ
పాథోధి నవసుధాభానుమూర్తి
బాలకమ్మేలేశ నదన కామాంబర్వ యీ
ధ్యానధారణ సముదాత్తవిత్తు
మానితాయూతయూ మా (నాదు) భావిత
విపుల మహాయజ్ఞాశ్వేద వేది
రామేశ్వరస్వామి కరుణీయ కరుణా వి
శేషపోషిత విలసితసమగ్ర
గీ. సహజ సాహిత్యకాధురి సంయుతాత్మ
అక్కమాంబకు ఘనయశోలక్ష్మి వెలయు
రామధీమణికిని బుత్రు రామలింగ
నాదు విఖ్యాతుఁ గాత్మనిర్ణయధురీణు, (1-24)

చ. విలసదయాతయామ బహు వేదవివేక పవిత్రభావ సం
కలితములైన వాక్యములఁ గావ్యముఁ జెప్పఁగనేర్తు వాదిశ
వ్యుల కవితానిగుంభన సమున్నతిఁ గాంచినవాఁడవౌదు వీ
వలఘు వచోవితాన సుగుణాకర రామయలింగ సత్కవీ! (1-26

పై పద్యములో చెప్పకపోయినను, ఆశ్వాసాంత గద్యలో తనకు 'కుమారభారతి' బిరుదమున్నట్లుగా తెలిపినాడు "ఇది శ్రీమకలేశ్వర గురువరేణ్య చరణారవింద షట్చరణసత్కశాభరణ రామనార్య పుత్ర సుకవిజనమిత్ర కుమారభారతి బిరుదాభిరామ రామలింగయ ప్రణీతంబైన శ్రీమదుద్భటారాధ్య చరిత్రంబను మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము."

ఉద్భటారాధ్య చరిత్ర రచనాకాలమునాటికి రామలింగకవి తనకుగల సాహిత్యవిద్యావిశేషములతో తక్కిన పెక్కుమంది కవుల వలెగాక, తనకు వేదవిద్యయందు పాండిత్యముగలదని వ్యక్తపఱచి నాడు. వేదవిద్యాపాండిత్య మొక విశిష్టగుణము-ఆయన కావ్యరచనకు వేదవిద్యకు సంబంధమేమియని విమర్శకులు ప్రశ్నింపవచ్చును. రామలింగకవికి శ్రీనాథమహాకవి యాదర్శము-అతడు "అధ్వర్యువేదశాఖాధిక నిష్ణాతు" అని చెప్పికొన్నాడు. ఇచట "అధ్వర్యువేదశాఖ" అనగా యజుర్వేదమని గ్రహింపవలెను. అట్లే రామలింగకవియు చెప్పినాడు 'యజుర్వేదవేది' అనుటలో విశేషమేమో ముందు తెలిపెదే యున్నాను-ఈ విషయము ఉద్భటారాధ్యచరిత్ర రచనా సందర్భమున తెలుపుట యత్యంతావశ్యకము-ఈ కావ్యమున-లింగధారణ దీక్షావిధానము వర్ణితమైనది-ఆ దీక్షావిధానమంతయు, యజుర్వేదమంత్రముల ననుసరించినది-యజుర్వేదము నధ్యయనము చేసిన కవితప్ప, తక్కినవారి కది వివరించు నధికారములేదు-కాబట్టియే గురుముఖమున యజుర్వేదము నభ్యసించిన-రామలింగకవి ప్రత్యేకముగా దీనిని పేర్కొన్నాడు. ఇందుదాహరింపబడిన వేదవాక్యములను వేఱొకచో చూపుచున్నాను.

వేదము, వేదవాక్యములు పవిత్రభావ సంపన్నములు-తాను రచింపబోవు కృతి వేదసమ్మితమైనది. అందువలన తనకావ్య మొక

సాహిత్య ప్రక్రియయేయైనను అది పవిత్ర భావ సంకలితమైనది-అని రామలింగకవి యభిప్రాయము.

ఇక సాహిత్యవిషయము చూచిన-అప్పటికే రామలింగకవి-కామేశ్వరస్వామి కరుణచే సహజ సాహిత్యవిద్య బడిసినాడు ఆ విద్య యందలి "మాధుర్యము" అనగా సారము గ్రహించినాడు-పోతన "సహజ పాండిత్య" బిరుదాంకితుడు-కాని 'సహజ సాహిత్య' బిరుదము ధరించిన కవులలో రామలింగము తొలివాఁ డనిపించుచున్నది. ఇది ఇంకను పరిశీలన చేయదగినది.

ఇంతేకాక ఆతడు-

(1) కావ్యనిర్ణయ ధురీణుడు

(2) ఆదికావ్యుల కవితా నిగుంభన గ్రహణశీలి

(3) అలఘువచోవిలాసుడు-అని తెల్పినాడు

నిర్ణయమనగా సిద్ధాంతము, పూర్వపక్ష ప్రతిపక్షములను విచారించి తీర్పుచెప్పట-అని యర్థములు గాఁవు రామలింగకవి, కావ్య సిద్ధాంతములను, విమర్శపూర్వకముగా విచారణచేసి, కావ్యరచనము నకు తగిన యధికారము గడించినాడని మనము గ్రహింపవలెను.

ఆదికావ్యుల కవితా నిగుంభన

తెలుగున కావ్యరచనచేయు కవికి, పూర్వకవి కావ్యములతో పరిచయముండుట యత్యవసరము-కవి, తాను స్వయముగా ప్రతిభావంతుడే కావచ్చును-కాని-ఆ ప్రతిభ పూర్వకవి కృతులయందు ప్రవేశముగలిగి, వానిని జీర్ణించుకొనిన, అది వికసి చుటయేగాక-పూర్వ కావ్యములతో సమాన ప్రతిపత్తి గడించును తొలుత పూర్వకవుల ననుసరించుచు, తాను ప్రత్యేక విశిష్టత ప్రదర్శించుటయే మహాకవి లక్షణము తిక్కన, ఎఱ్ఱన, పోతనకవులిట్టి ప్రతిభను ప్రదర్శించినవారే-శ్రీనాథమహాకవి, ధంకా మ్రోయించినట్లు, తాను, వేములవాడ భీమన, కవిత్రయము వారి పోకడలను గ్రహించినట్లు ప్రకటించినాడు-వారి యనుసరణము లాతని కవితలో మనకు నడుగడుగునకు ప్రత్యక్షమగుచునే యుండును. అయినను నే విమర్శకులైన-శ్రీనాథుని కృతులు చదువగానే ఇది శ్రీనాథకవి రచనయని నిర్ణయింతు మేగాని

ఇవి పూర్వకవి యనుసరణములని చెప్పగలమా? అట్లు చెప్పుట యసాధ్యము.

అల్లసాని పెద్దన కట్టి ప్రత్యేక రచనాపాటవము లేకపోవుటవలననే ఆతడు పూర్వకవుల ననుసరించెనే కాని స్వతంత్రత చూపలేదని విమర్శనకు గురియైనాడు.

తనకు పూర్వులైన, తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథుడు, పోతన పెద్దనాదిగా కవులకంటె, రామలింగకవియు, ఆ పూర్వకవుల రచనలన్నిం టిని సొంత సొత్తుగా స్వాయత్తము చేసి, వానిపోకడల నెట్లు గ్రహించెనో ముందు చూతము-రామలింగకవి శైవుడగుటవలన శ్రీనాథునివలె, కవిత్రయ కృతులనేగాక, శైవకవిత్రయ కృతులను చక్కగా సవలోకించి-ఆ రెండు సంప్రదాయములను సమ్మేళనము చేసినాడు. అదియు వీనియందు వ్యక్తమగును. ఇదియును రామలింగ కవి ప్రత్యేకతలలో నొకటి.

శ్రీనాథమహాకవి యనుసరణములు

రామలింగకవి తన ప్రథమ ప్రబంధమగు ఉద్భటారాధ్య చరిత్రను, శ్రీనాథుని నైషధము వరవడిగా పెట్టుకొని రచించినాడు. కవితా విషయముననే గాక, సాహిత్యమున ఆరాధ్యమత సంప్రదాయిక విషయమున, శ్రీనాథుడు రామలింగకవికి మార్గోపదేశికుడైన ఆరాధ్యుడు ఆ యనుసరణములను చూపుచున్నాను.
శ్రీనాథుడు.

1 సీ. దనదానమహిమ సంతాన చింతారత్న
జీమూత సురభుల సిగ్గుపఱుపఁ — నై. 1-9.
గీ. బరగు శ్రీవేమ మండలేశ్వరుని మంత్రి
యాహిత దుర్మంత్రివదన ముద్రావతార
శాసనుఁడు 'రాయ వేశ్యాభుజంగ' బిరుద
మంత్రి పెద్దన సింగనామాత్యవరుఁడు. — నైష 1-9
సీ. తనదాన విభవంబు ధనదానవద్యోవి
ప్రాణసత్ప్రక్రియఁ గాకపఱుపఁ — ఉ.చ. 1-21

2 సీ. వీరభద్రోదార ఘోరవీరావేశ
విహతిఁగందవినాఁటి తుహినకరుఁడు. నై 1-35
సీ. వితతభైరవ కరాహతిఁ దలంకని నాఁటి
పద్మగర్భుని ప్రతిభాభరంబు ఉ చ 1-38
3 సీ. అనవద్యహృద్య విద్యాబుద్ధి సంసిద్ధి
విసరుహ సను నుద్దిపెద్ది విభుఁడు
భద్ర కీర్తి ద్రసాఙ్ము దానమదత్వ్తిఁ
గద్రూతనుఁడు వీరభద్రమంత్రి నై. 1-26
ఛామవీరతిరాజు నాతురాజు
గీ. మామిడీశ్వరసాగరామర కుజంబు
లక్కమాంబికాశు క్తి రత్నాంకురములు
వంశపావనులర్థా ర్థి వాంఛితార్థ
దానధుర్యులు సౌభ్రాత్ర ధర్మపరులు నై వ.1-26
సీ సర్వసర్వంసహా దుర్వారతర భార
నిర్వాహక భుజుండు పర్వతయ్య
నీలకంధర హిమనాశీక రిపుహార
కైలాసనిభకీర్తి రామయ మంత్రి ఉ. చ 1.40
4 సీ పా సిఖల విద్యాకటీ నృత్యరంగస్థలా
యిత కాయమాన జిహ్వాంచలుండు నై ష. 1-40
"మ. తన జిహ్వాంచలరంగ మధ్యమున విద్యానర్తకి
రత్నమింపున నర్తింప" ఉ చ. (1-167)
5 "మ. ప్రణతానేక నృపాలమౌళివల భీపర్యంక రత్నావళీ
ఘృణికీర్మీరిత పాదపీఠ జయలక్ష్మీకేళి హర్మ్యాణిదర్పణ"
నై ష 7-199
"మ ప్రణమద్భూపకిరీటకోటి ఘటిత ప్రాంఫిస్థరత్నచ్ఛటా
ఘృణికిర్మీరిత పాదపద్ముఁడు ఉ. చ. (3-315)
6 "దయ్యమునెత్తికోట తుదిదాఁకగలు నై మ. 5-31
దయ్యమునెత్తికోట గనదక్కట ! ఉ. చ. 1 (3-23)
7 సీ పా గగన కల్లోలినీ కల్లోలమాలికా (2-47) ఉ చ.
హాళి సకములతో సవభుతించి నై ష. (1-83)

సీ.పా. వెలయునే నగరంబు విబుధకల్లోలినీ
కల్లోలహల్లీసకముల కలిమి (2-28) ఉ చ

8 సీ. పా. కానకకన్న సంతానంబు శిశువులు
జీవనస్థితికేన కావకంబ. (2-26) ఉ చ.

సీ పా. కానకకన్న సంతానంబు గావున
నాఁగాదనగనోడు నంబతనయుఁ (2-127) ఉ చ

నైషధమే కాక కాశీఖండమును రామలింగకవి యనుసరించి నాడు-ఇందు ద్వితీయాశ్వాసమున ముంజభోజుడు కాశీవిశ్వనాథుని సేవించు ఘట్టముగ-కాశీవర్ణనగలదు-అది చాలగా కాశీఖండము ననుసరించినదే,

9 "శంకుర్వాణపురందరాదిక మహాగీర్వాణకోటీ కిరీ
టాంకస్థాపిత మాత్నరత్న రుచిధారాశ్లేషకిమ్మీర ప
త్పంకేజుఁడు హాసుండు జంతువులకుం బ్రాణాంత కాలంబునం
దోంకారాక్షర మంత్రరాజము చెవిం దోడించుఁగాశీస్థలిన్.
కాశీఖండము

స్రగ్ధర. (దివిజాధీశమౌళి) స్థితమణికవికోదీర్ణ సంపూర్ణకిర్ణాం
కువిశేష శ్రీవిలాస స్ఫురితపదసరోజుండు ఖండేందు జూటుం
డవధానంబొప్ప గంగాంబువహ్యాత కలుషప్రాణికిం గాశిలోనన్
జెవిలోంకారా (క్షరంబున్ గుశుకరణిద) గంజేర్చుఁ
బ్రాణాంతవేళన్
ఉ.చ, (2-99)

ఉద్భటారాధ్య చరిత్రమున-కాశికి పర్యాయపదములుగా-నవయుక్తముక్తైన-అవిముక్తము (2-71) ఆనందకాననము (2-76) మహాశ్మశానభూమి (2 96, అనునవి కాశీఖండమునుండి గ్రహించినవే-"మహాశ్మ-యవిముక్తంబు మోక్షస్థానంబనియు, మణికర్ణి కాతీర్థంబు తీర్థరాజంబనియును, ఆ పుణ్యక్షేత్రం బవిముక్తం బానందకాననంబు మహాశ్మశానంబు రుద్రావాసంబు వారణాసి, కాశియను-నామధేయంబులు ధరియించుననియుం జెప్పదురు." (కాశీఖండము, 6-4)

పాండురంగమాహాత్మ్య ప్రారంభముననే కాశీపట్టణ వర్ణనగలదు. కాని యందు 'కాశి, వారణాసి' అను పదములు తక్క తక్కినవి ప్రయుక్తము కాలేదు.

కొన్ని పదబంధములు కాశీఖండమునుండి గ్రహింపబడినవి. ప్రాణము ప్రాణమవైన నిన్ను-(8-271) ఉద్భ.

ప్రాణము ప్రాణము తల్లియున్న దే- కాశీ 4-115

భీమఖండము

10 శా. ఆ మందాకిని యా త్రివేణివలనం బా బా హ్యాకక్ష్యాస్థలం
బామధ్యాంతరకక్ష్యలావిపుల దివ్యజ్యోతి రుజ్జృంభణ
శ్రీమద్విశ్వపతీశలింగము మదిం జింతింతుఁ గాశీమహా
గ్రామంబెవ్వడు దా కనుంగవను సాక్షాత్కారముం గైకొనున్.
(భీమ. 2-9)

శా. ఆ గంగాజలసేకమావటుక నానావాసనంబీకణా
దాగంధేభముఖప్రసాద విభవంబా యున్న పూర్ణార్చనం
బా గంగాధర పాదపంకజ యుగధ్యానానురాగంబునా
హా! గీర్వాణులకైన ముచ్చటలు సేయంజాలవే భూవరా.
2-74

సీ. పా. కేణోవిశేషంబు తెలిసి రాజనసేల భీమ 1-69
కేటసెన్నెలమించు తెలిచి రాజనిపించు శి.మా. ('-97)

11 రామ శా. ఆ వింధ్యాచలపార్శ్వపట్టణము లత్యంతంబు
హరవిలాసము (2-289) ఉ. చ.
ఆలుమగలును నొక కుత్తుకై నగాక (2-21)
కొండరాచూలితో నొక కుత్తుకైన (2-61) ఉ. చ.

12 శ్రీనా. శా. ఆ వింధ్యాచలదుర్గమేలు శబరాధ్యక్షుండు.
శివరాత్రి మాహాత్మ్యము (1-12)

పండితారాధ్యుల శివతత్త్వసారము

13 క. ఆయతిం ద్రిపురాంతక దే
వాయని, నతిచేఁట దేలు నంతన వేగ
న్నా యెడను నొడయ నంబికి
'నో' యని యేలుఁగీవె తొల్లి యురగాభరణా! పీఠిక. 1932

రగడ. "ఒడనంబెన్నఁ డుఁగాఁ దత్కాంత వరోాధమున
నోహో'యని పలికితి- (3-287) 27 వ పాదము

నన్నెచోడకవి కుమారసంభవము

14 సీ. పలఁకెడు శారాకులలితాస్థిచయముగా
నొలుకొమ్ములు పలు కేలుగాఁగ
శాలపల్లవములు వ్రేలు కెంజడలుగా
వెనఁగుడీగలు దొడ్డఫణులుగాఁగఁ
గఁకంఠనికరంబు గళమున కవ్వగాఁ
బుప్పొడి మేని విభూతిగాఁగ
ఫలము లు వరదావ ఫలముఁంగా నవి
మాలికల్ రుద్రాక్షమాలికలుగ
ఆ. కంథమూర్తిఁజాల్పి నహకార భూరుహ
చక్రవర్తి నవవసంత వేళ
వతికయిల్లుచుండె నక్కడఁగని మది
మదరిపడి మునోజుఁడోసరించె. (4-101)

సీ. చిగురు జొంపంబుల నిగిడిన కెంజాయ
రుచిర జటాచ్ఛటారోచిగాఁగఁ
గలయంగఁగప్పిన కమ్మ పుప్పొడిదుమ్ము
పొలుపొందు భసితంపుఁ బూఁతగాఁగ
నొలుచుఁ బూఁదేనెఁ గ్రోలు రోలంబ శా
లికలు రుద్రాక్షమాలికలుగ ఁగ
తలుదు కొమ్మలవెంటఁదగిలి ప్రాఁకిన నవ్వ
లతలహిభూషణ తతులుగాఁగ

గీ. ఇసుక చల్లిన రాలిక పసరుడాలు
నాకు దళసరిహస్తి చర్మాంబరముగ
వలరి సాక్షాత్కరించిన వారువింబోలి
పాదుకొనియుండు నక్కొండ పాదపములు. (1-80)

నన్నెచోడ డుపయోగించిన క్రియలను రామలింగకవి యుపయోగించుటచే, నా గ్రంథమూ నాతఁడు చక్కగా చదివినవాడని గ్రహింపవచ్చును. సోడుముట్టు - సొలయుసెత్తావులు సోడుముట్ట - (కు. స. ఉద్భట-సొలయుసెత్తావులు సోడుముట్టెను 1-90, 2-148. అరలు-అచ్చరువుపదములు

పాల్కురికి సోమనాథుడు-వేశ్యమాత వర్ణన

15 పండితారాధ్య చరిత్ర

ద్వి. నెట్టననేలకు నింగికి సూత్ర
పట్టు, యోఁకాళ్ళను బండతలయు
నిలమించుపుంచావఁ గొలువ, రేఖలు
సేయ వాకనముసఁ జిత్రరూపములు

సీ. పగలు రాతిరిసేయఁ బరగంగరాతిరి
పగలుసేయఁగ గాడ్పుఁదగిలిపట్ట
... ...
మున్నీరు దెగనీద మున్నుమిన్నుముఁగూర్ప
(మంచునుగొలువ ధూమంబు) దివియుఁ

ద్వి. గ్రచ్చుఅనీసంఁగాచి నక్కలకు
నిచ్చిన ౹ ట్లయ్యో నీడితకీర్తి ఏ స. 7-612-14 పంక్తులు
ఈమనంతకున్‌గాచి వృకాలికిచ్చిన ప్రకారముదోచె
(8-210) ఉ. చ.

16 యథావాక్కుల అన్నమయ్య సర్వేశ్వర శతకము

మ. జలజాత ప్రభవాండబుహృదము లబ్రాంతంబునుం బుట్టుచున్
గలయంబ్రగాఁగుచునుండు నీవృథుల లింగస్ఫారగర్భాబ్ధిలో
7-వ పద్యము

గీ. వారినిధిఁదోఁచు బుద్బుదప్రాయమట్లు
త్రిజగములు భర్గకోణోద్ధతిఁ దేలనెఱుఁగు. 8-6

17 రావిపాటి త్రిపురాంతకుడు

ప్రథమావిభక్తి-రగడ-
అలిచేతుల మంత్రకుసుమములందు వెలిగెడి చంచరీకము
అలికోశంబున మంత్రకుసుమమున
నవి రాజమంత్రియనవిఁ గ్రీడించితి- 8-28
కొంజలినదయ బాణాసురు మోసలఁగూరిమి గాచిన ఫణిహారికినై
కడఁ బ్రియమున బాణాసురు మోసలఁగాచు
టకును నిరవధి కృపసలిపితి- 8 287 ఉ. చ

దశకుమార చరిత్ర

అందనిమ్రానిపండ్లకును నట్టులుసాచెద వేమి సేయుదున్ (8-881
అందనిమ్రానిపండ్లకును నట్టులుసాచినయట్లు (2-61

ఇ త ర క వు లు

తి క్క న

18 నిర్వచనోత్తర రామాయణము

రవియుదయంబుకంటె మునిరాజశిఖామణి మేలుకాంచి 7-18
రాజునకంటె మున్న మునిరాజశిఖామణి మేలుకాంచి
(2-51) ఉ. చ.

19 భా ర త ము

ఉ ఆయతబాహులన్ వెడఁదయైన సమున్నత వక్షమున్ వి.రా 1-284
ఆయతబాహులున్ వెడఁదయైనసుచట్టు
భుజాంతరంబునున్ (1-245) ఉ. చ.

20 కే త న

ఉ. అందనిమ్రానిపండ్లకును-వట్లులుసాచెద నేమి సేయుదున్
దశ. (5-181)
ఉ. అందనిమ్రానిపండ్లకును నట్టులు సాచినయట్లు ఉ. చ

21 ఎఱ్ఱన-ఎత్తుగడ

సీ. పా. కమనీయ కమలినీ కల్లోలవీథుల- అరణ్య 7-218
సీ పా. కమనీయకల్లోల కలితఘనాంబోధి-2- 80 ఉ.హ.

తిక్కన నిర్వచనోత్తర రామాయణము

చ. రవి యుదయించుటకై మును నాలశిఖామణి మేలుకాంచె
నిర్వ. 7-199

ఉ. రాజనకంబె యున్న మని రాజశిఖామణి మేలుకాంచి (2-5)
రామ తిక్కన.

ఉ. ఆయుతబాహులున్ వెతఁదర్లైన సమున్నత వక్షమున్.
భార, వి రా. (1-284)

రామ. ఆయుతబాహులున్ వెతఁదర్లైన కమపట్టు భుజాంతరంబునున్
1-24

1 ఉదాహరణ వాఙ్మయ చరిత్ర-ద్వితీయ ముద్రణము
పుట 104, 107.

22 నాచన సోమనాథుడు

సీ. యమునాతరంగడోలాధి రోహణమున
దనరారెడు మరాళంబువోలె
హరినీలమణి మనోహరమందిర ప్రాంత
ముల వినోదించు శేల్పొమ్మవోలె
దళితనీలోత్పలదళ కాంతి సంగతిఁ
గొమరారు సంపఁగి గుత్తివోలెఁ
దరుణతమాల పాదపశిఖా శాఖలఁ
దెచ్చెలువాడు పంకాచచిలుకవోలెఁ
తే. పారిజాత గోవర్ధనోత్పాటనమున
బలిమితోడనైన మురవైరి బాహుయుగము
తెప్పగా మన్మథాంబుధి దేలుచుండె
రమ్యగుణమణి రుక్మిణీ రమణి బీబి. ఉ. హ. (3-78)

సీ. తరుణ శశాంకశేఖర మరాళమునకు
సారగంభీర కాసారమగుచుఁ
కైలాసగిరినాథ కలకంఠభర్తకుఁ
గోమరాకు లేమావికొమ్మయగుచు
సురలోకవాహినీధర షట్పదమునకుఁ
బ్రాతురుద్ధ కంజాతమగుచు
రాజరాజప్రియ రాజకీరమునకు
మానితపంజర స్థానమగుచు
గీ. నగవల్లభవిహార మయూరమునకుఁ
జెన్నుమీరిన భూధర శిఖరమగుచు
లలిత సౌభాగ్యలక్షణ శుభాంగి
రా ద్రినందన బొల్చె వివాహవేళ (1-94) ఉ. చ.

ఉత్తర హరివంశమున రుక్మిణీకృష్ణులు-ఇచ్చట పార్వతీ పరమేశ్వరులు-రెండింటియందు రుక్మిణీ పార్వతుల వర్ణనయే గలదు-అనువను రామలింగకవి, పై పద్యమున జగత్తున కాధారాధేయమగు శివశక్తి స్వరూపము నతి మనోహరముగా వర్ణనలో సంతరించియున్నాడు-

శక్తిస్వరూపము-ఆధేయము	శివస్వరూపము-ఆధారము
కాసారము-	మరాళము
మావికొమ్మ-	కలకంఠము
తామరపూవు-	షట్పదము-
పంజరము-	కీరము
భూధరశిఖరము	మయూరము-

శక్తిస్వరూపమాధేయము - శివస్వరూపమాధారము - నాచన సోమునిసా-నీ-యాధ్యాత్మికదృష్టి లేదు "మన్మథాంబుధి దేలుచుండె" అనునదియే యిచ్చట-కేవలము శృంగారపరమైనది.

ఇంకను నాచన సోము ననుసరించు రచనలు గలవు

23 "కూడనివని సేయఁజూతు శకటా వికటా చరణంబు హాడియే
ఉ హ 1-93

"నీ యనుపమ సత్ప్రభావ శకటా వికటా చరణంబు చూపదే
(8-282) ఉ, చ

24 "ప్రతివీరప్రమదాకపోల ఫలకప్రాంతాల కాంతమ్ములన్
(1-15) ఉ. హ
"ప్రతివీరప్రమదాకపోలతలమున్ ప్రాపించుఁగస్తూరి
(1-199) ఉ. చ.

జక్కన

25 సీ. భరతునిలాగున, పరశురాముని భాతి
రంతిదేవునిభంగి, రాముగరిమఁ
అంగునిరేఖ యయాతిభావంబునఁ
బృథువిధంబున భగీరథునిమాడ్కి
గయునిలీల మాంధాతకైవడి నంబరీ
షునిరీతి శశిబిందు సొయగమున
శిబిపోలిక మరుత్తుచెలువున దిలీపు
కరణి సుహోత్రుని గారవమున
గీ. సగరు వెరవునఁ బురుకుత్సుసరణి నలుని
రమణ, నర్జునుక్రియఁ బురూరవుని చంద
మున హరిశ్చంద్రు తెఱఁగున వినుతికెక్కి
సాహసాంకుండు వసుమతీ చక్రమేలె విక్ర. చరిత్ర-(2-69)

ఇందిరువదిరెండు ఇవార్థకములు గలవు. లాగు, భాతి, భంగి, గరిమ, రేఖ, భావము, విధము, మాడ్కి, లీల, కైవడి, రీతి, సొయగము, పోలిక, చెలువు, కరణి, గారవము, వెరవు, సరణి, రమణ, క్రియ, చందము-తెఱఁగు.

సీ. సింధుబల్లహురీతి శ్రీపతి పండితు
మరియాద భూపద మాచిదేవు
వట్టు సుహోతాళుననువున, నల్లక
ల్కద బ్రహ్మారేవఁ గక్కయవిధమున
శూలదబ్రహ్మయ్య చొప్పున బిబ్బబా
చనలీల వీరసాచాంకుపోల్కి
కదిరె రెమ్మయగారి కైవడి తెలుగేశు
మహాణయ్య చందాన మాచిరాజ

గీ. కరణి, పోలిక ననుకర్య గతిఁ దెలుంగు
సామ్యవార్యుని వడువున సరియుచాడు
పగిది బుద్ధవేశ్వరుని పోడిక్క- భక్తియుక్తి
శంభుఁబూజించి బ్రదుకు రాజన్యచంద్ర. (3-86)

ఇందు రీతి, మరియాద, అట్లు, అనువున, తేవ, విధమున, చొప్పున, లీల, పోలిక, తైవడి చందము, కరణి గతి, వడువు, పగిది మాడ్కి-అను 16 ఇవార్థకములు గలవు ఈ రెండింటిలో సమాన పదములు తీసివేయగా తెలుగున 10 ఇవార్థములు ఉన్నవి.

26 "వచ్చునె ప్రొద్దునకే యుపవాసము మాని కొసంగనేటికిన్"

1-150, విక్రమార్కచరిత్ర

"చావక ప్రేలుసాకె యుపవాసఫలం బెడలించునట్లు"

ఉ. చ (3-286)

27 స్నేహమును దాస నింక వెటులేశునుదాస మహోదరిద్రతన్"

విక్రమార్కచరిత్ర (3-8)

"ఏమనువాఁడ నిన్ను సఖ! యేమనువాఁడ నొ-"

2-197 ఉ. చ.

పిల్లలమఱ్ఱి పినవీరన ఎత్తుగడలు

28 "క. వాలికలై వెలిఁగన్నుల
తూలికలై భవభవుని మొల దూపులకుం
గోలికలై" శృంగా. 2-88

"క. వాలికలగు తెలిగన్నుల
కాలికలై" 2-194 ఉ. చ.

29 సీ. పా, అమృతాంశు మండలంబవాలముగాఁగ

జైమిని. భా. పీఠి. 22

సీ.పా. అమృతాంశుకులవయోయుత వసంతాగమంబు

(2-44) ఉ. చ.

ఉద్భటారాధ్య చరిత్ర ననుసరించిన కవులు

ప్రౌఢతరముగు తెనాలి రామకృష్ణకవి పాండురంగమాహాత్మ్యము కన్న-ప్రాథమికముగా రచితమైన ఉద్భటారాధ్య చరిత్రమునే-కవులు

హెచ్చుగా ననుసరించుటచేత, నిది చాలా వ్యాప్తి కెక్కినదని మనము నిర్ణయింపగలము-తన పెదతాత కృతియగుటచే, మనుమడగు రామభద్రకవి దీనిని అనుసరించినాడు-వాని వివరములు దోమూరి కోనేరు నాథకవి.

సరస్వతీ స్తుతి

సీ. సింహా[సనీకృత చిరయశఃకవిచిత్త
యుపవనీకృత రసాభ్యుదిత రచన
లీలాపదీకృత కిలితాచ్ఛాం] భోజ
సైంధవీకృత మదస్ఫారహంస
ప్రియసఖీకృత మనఃప్రియద పాండురకీరి
సరసీకృతాంభోజజాస వ[దన]
విహృతస్థలీకృత వేధఃపరిష్వంగ
విహ్వాతిస్థలీకృత వేదవీథి
గీ. అనవరత కరుణాఝురీకవదపాంగ
ధ్వణిత మణిమయ వీణావితాత ఝుం[కి
యారవమాకర్ణన ప్రహృష్టాంతరంగ
శారదాదేవి మతికృతీశ్వరున కొసగు. 1-9 ఉ. చ.

దోమూరి కోనేరునాథకవి పద్య బాలభాగవతము

సీ. సింహాసనీకృత శ్రీమదోంకారయా
స్థానీకృతోపనిష[ద్వాస్య
శుభమంటపీకృత [శుతిమాలికాగేహ
శేఖరీకృతబాణ శిశిరకిరణ
ముకురీకృతానేక సుకవి శుద్ధస్వాంత
సహచరీకృత వాక్యచతురకీర
హస్తభూషీకృత పుస్తకోజ్జ్వల వీణ
యాతపత్రీకృత శ్వేతపద్మ
గీ. హాసనీహాసఫణిరాజ హారహీర
హారశాసురభునసార చారువర్ణ

భారతీదేవి మన్మనఃపద్మ సద్మ
వసతిరయి సత్కృపిత్వంబు వొసఁగుగాత. (1-1)
కోనేరునాథ కవి క్రీ శ. 1560 ప్రాంతమువాఁడు—

వ్యాసస్తుతి—

శా. సంసార (రావ్యాయ సింధు, పోతము జగస్సంబోధ దీపాంకురున్
సంసారాతి పదాబ్జబంధురము సాక్షాత్ప్రద్మగర్భున్ బుధో
త్తంసంబున్ శ్రుతి సంకరోద్ధళనపాథఃక్షీరభేదక్రియా
హంసంబున్ పరిశీలితస్మృతిరసున్ వ్యాసున్ బ్రశంసించెదన్ (1-10)
కాకమ్రాని గంగాధరుఁడు— బాలభారతము (క్రీ.శ. 1560)

శా. సంసారార్ణవపారగున్ వరమహాంసవ్రాత చూడావత
త్తంసంబున్ శ్రుతిసంకరోద్ధళనపాథః క్షీరభేదక్రియా
హంసంబున్ జగదేకవంద్యు జలదశ్యామున్ మహాపాతక
ధ్వంసాభారతు భారతామృతనిధిన్ వ్యాసుం బ్రశంసించెదన్.
ఇది ప్రబంధరత్నావళిలో నుదాహృతము 182 పద్యము

శా. మత్తారాతినృపాలకంధరల ఖండనంబుట్టి కౌన్నెత్తురున్
హత్తన్ జిప్పిలుచెమ్మగ్రమ్మసిధారాత్మంబులే మెట్టియు
ద్వృత్తిన్ వచ్చును జిక్కవారక సమిత్క్షోభిత జయశ్రీ తదా
యత్తత్వంబువహించి చిత్రఘటనా వ్యాపారపారీణయై. ఆ ౩-67

బా ల భా ర త ము

శా. మత్తారాతిమహాంధకారపటలీ మార్తాండుఁ డుద్దాటికా
దత్తోద్వృత్తురగావళీఖురప్రటోత్పన్న ప్రచుర ధూళికా
యత్తాబ్ధి యయాతిఁ జెప్పఁదగు నుద్యద్వజ్రధారాప్రభా
చిత్తేజున్ సితకీర్తికై తకదళ శ్రీభూతనాబోధమున్
ప్రబంధరత్నావళి 128 ప.

తెనాలి అన్నయ్య

రామలింగని తమ్ముఁడని కవుల-అతని కృతి ననుసరించినను, కావచ్చును, రామలింగనికి సాక్షాత్తు సోదరుడైన-అన్నయకవి తన సుద క్షిణాపరిణయమున రామలింగని కృతుల ననుసరింపకపోవుట సరికాదు-అకని పేరైన-తన కృతిలో నెత్తలేదు.

రామకృష్ణుడై, పాండురంగమాహాత్మ్యాది కృతులు రచించిన ప్రసిద్ధుడైన కాలమున-అన్నయ పెద్దవాడై యుండుట-కాని, రామకృష్ణుడు, తొలుత శైవుడేయైనను, తరువాత వైష్ణవపరమగు కృతులు రచించుటచే, సహజ శైవాచార సంపన్నుడగు అన్నయ తన యన్నను స్తుతియింపక పోవచ్చును[1].

రామకృష్ణుని సోదరుని మనుమడు రామభద్రకవి మాత్రము, తన పెదతాత యందలి గౌరవమున నాతని కృతులను-చక్కగా, ననుకరించినాడు. తన ఇందుమతీ పరిణయమున నాతని సగౌరవముగా, పేర్కొన్నాడు-అతని యనుసరణ లిట చూపెదను.

క. వారణవాజి వధూవసు
వారాత్మకమైన రాజ్యవైభవమిది భా
నౌరసుండులేని కతమునం
జారుముఖీ! యెన్నలేని సస్యముగాదే. (2-21) ఉ. చ

క. ఇల నాల్గుచెఱంగులందుదు
గలరాజులు కరములియ్యంగా వెలసిన నా
కలిమియిది సుతులు గలుగమి
జలజాక్షీ! యెన్నలేని సస్యముగాదే. ఇందు (1-126)

శా. నీల స్తంభ విజృంభితోజ్జ్వల హిమానీశుభ్ర సౌధంబులో
నాలోలంబగు తొట్టిమంచమున నొయ్యంజేర్చి జోకొట్టి యు
య్యాలో జొంపలయంచు నావృషరు శుద్ధాంతాబ్జపత్రాతులా
బాలుం బాలశశాంకశేఖర కృపాపారీణు శ్రీరామునన్
(3-64) ఉ. చ

శా. లీలాకల్పిత చిత్రచిత్రతర కేళీధామ మధ్యంబునన్
డాలుంజొంపములీను మానికపుం దొట్లంబెట్టి జోకొట్టి "యు
య్యాలో జోలాలి" యటంచుంజేరి కలకంఠారావ కంఠధ్వనిన్
జోలల్పాడుదు రొయ్యనొయ్యన సఖి చూడామణుల్ రామునున్.
(ఇందు. 3-61)

1 ఉద్భటారాధ్యచరిత్ర ప్రథమ ముద్రణ పీఠిక-6

సీ. అళికపట్టికమీఁద నతుల ముక్తాఫల
శ్రీకరంబగు తావిరేక మెఱయఁ
చాలపుగ్గలకాంతి మేలంబులాడుచు
మద్దికాయల తళుకు ముద్దుగురియ
మణిబంధములయందు మట్టసంబగుచేతఁ
గనుపట్టు హస్తకంకణము లమర
సిగ్గెఱుంగని కటిసీమ నడ్డగలు గ్రు
చ్చిన గట్టియగు కాంచిజిగిదొలంక

గీ. తొక్కుపల్కుల నమృతంబు చిక్కటిల్ల
మురిపమంతయు లావణ్యగరిమగాఁగ
పద్దులకు మద్దులొత్తంగ నల్లనడుచుఁ
బడుచు నవకంబుమీఱిన పాయమునను. (8–58) ఉ

సీ. అలకాపకులనంటి తళుకు ముత్తెపురావి
రేక నెన్నుదిటపైఁ జౌకళింప
నిద్దంపుఁజెక్కుల నిగనిగల్ గొను కెంపు
మద్దికాయలచెల్వ ముద్దుగుల్క
రాణించు మనుమూల రాకట్టు నునుమింత
పులిగోరుగళమునఁ బొలుపుమిగుల
జిగిమించు నవరఁజి చిఱుత గంటలచాలు
కొలనూలు కటిసీమ మురువుసూప

గీ. లలిత కలహంస కలకవ్రకమును దోపఁ
చరణముల నందియల మ్రోఁత నందడింపఁ
"దల్లిదండ్రుల కనుపమోత్సాహ మొసఁగు
శీల నడయాడుచుండు నబ్బాలకుండు. (ఇందు. 2–59

స్వసంవాదములు

ఉద్భటారాధ్య చరిత్ర
పాండురంగ మాహాత్మ్యము

ఉద్భటారాధ్య చరిత్ర	పాండురంగ మాహాత్మ్యము
1. మదాలసుని కథ 180 గద్య పద్యములతో చెప్పబడినది. ఇచట మదాలసుని విరహ వర్ణన-15 పద్యములలో గలదు	1 నిగమశర్మోపాఖ్యానము 110 గద్యపద్యములున్నవి. మదాలసుని కథకన్న కవితాశిల్పము హెచ్చుగానిందు గలదు ఇందు నిగమశర్మ వాచాలు డని మాత్రమే చెప్పినాడు. విరహవేదనలేదు.
2. మదాలసుని పుట్టుక. "మింటి దయ్యాలుల వేలకుఁ దెచ్చి కుమారుఁగాంచెఁ దత్సతి" 2-115	2. నిగమశర్మ పుట్టుక. "వింగి వేల్పుల నేలకు నేలవేల్పు కలము వింగిలిఁ దెచ్చుచుఁ గొలువ"- పుట్టినాడు. (3-5)
3. బోటమరించిన వీటివిటుల యుల్కులుదీర్చు 2-129	3 విటవాదములు దీర్పు వేగిలేచి (3-12)
4. మదాలసుడు గుడి కొల్లగొట్టి "ఇరులు ఓగున వోయిమ వడికిరేయి" వెళ్ళిపోయెను. 2-137	4 నిగమశర్మ భార్య నగలన్ని యొలుచుకొని "గాఢతమో నీరమతనతగు తోడగ" వెడలిపోయెను,
5 మదాలసుఁడు ఎత్తుకొనివచ్చిన సొమ్ముతో క్రొత్తయూరిలో నిట్లున్నాడు: "మానితలీల సజ్జనునిమాడ్కి మహీసురుఁ డప్పురంబులో మానవపంక్తితోఁ గలసి మచ్చికనైయె తలలోని నాల్కయై దీనిధి యూరఁడే యనఁగఁ	5 కాపుపుత్రునియింట నిగమశర్మ ఇట్లున్నాడు క తలలోపల నాలుక, పూసలలో దారంబు, పాలజల్లిన నీరుం బలెవెలి యెఱుఁగక మనసులు గలిసి యభేదమున కాపుకడ వర్తించెన్. 3-59

దేవుఁడేఁజముగాంచె, (2-141)

మానసపద్మకేలితోద్ధ్వజభక్తి (1-7)   తులితోత్థధ్వజనూతుఁడై (1-96)

ద్యావాపృథ్వ్యనకాశపుఁఖత (1-38)   ద్యావాపృథ్వ్యవకాశకుఁడితఁడవ (1-88)

ఉద్భటారాధ్య చరిత్ర

కందర్పకేతువిలాసము

ఉద్భటారాధ్య చరిత్రలో దండకమున పార్వతీదేవి కాసారముగా నిరూపితమైనది.

"వక్షోజచక్రంబులన్ జారునేత్రాసితాబ్జంబులన్ 'వక్త్రపద్మంబునం గుంతలోత్తాల శైవాలజాలంబునన్, బాహువల్లీమృణాళంబులన్, బంధురోష్ఠచ్ఛబంధూకపుష్పచ్ఛటన్ మందహాసామృతస్యంద పిండీరసారంబునన్, నిమ్ననాభీసుభావర్తగర్తంబునన్, గోమలోచ్చైర్వళీచ్ఛేదవీచీసముల్లాస సౌభాగ్యతోరంగంబునన్, నిత్యలక్ష్మీనివాసోన్నతంబుప్లుకశ్రైనికాభ్యున్నతిన్ బాదకూర్మస్థితిన్, భేగ్నిమత్తిల్లు నీహారశైలాత్మజాకారసరోజాకరంబున్ మహాకేళిహంసంబవై (3-28) ఉ.చ.

కందర్పకేతు విలాసమున దండకములోని రూపకము మత్తేభమున సంగ్రహింపబడినది

మ. లలితాస్యాంబురుహాంబు నీలకచశైవాలంబు నేత్రాసితో
త్పలము శైవ్రస్తన కోకమోష్ఠ విలసద్బంధూక ముద్యత్కటీ
పులినంబుద్గత చిత్తజాతరసవాః పూరంబు ప్రాణేశ్వరీ
జలజావాతము నొద్ది యాదకమనోజాతానలం బార్చునే.

మానవల్లి రామకృష్ణకవిగారి కుమారసంభవము—
ప్రథమ భాగము లఘుటీక. (1908) పుట 107.

ఉద్భటారాధ్య చరిత్ర

ఘటికాచల మహాత్మ్యము

రామకృష్ణుని చివరికృతియందు, ఘటికాచల మహాత్మ్యమున ఉద్భటారాధ్య చరిత్రమునుండి సంవాదము లుండుటచేత–ఉద్భటా

రాధ్య చరిత్ర మాతని ప్రథమకృతియైనను నెత ప్రాధాన్యము వహించెనో తెలియుచున్నది.

సీ. అచలసుతాభర్త కర్పించి మటికాని
మృగములు లేఁబూరి మేయవచట
అసమశోచనునకు నర్పించి మటికాని
యతులు క్రొవ్విరి తేనెలానవచట
అంధకధ్వంసికి-నర్పించి మటికాని
కోయిల లిగురాకు కొఱుకవచట
అంగజారాతికి నర్పించి మటికాని
చిలుకలు పండ్లు భుజింపవచట
గీ. తక్కుగల జంతువులు-శంభు దలచి కాని
యుచితవర్తనముల గోరి యుండవచట
పదనములు వేయుగల యంత వానికైన
నా యరణ్యంబు గొనియాడ నలవియగునె. ఉ చ, 1-54
సీ. మొకరితేటులు మూఁతిముట్టవు తేలియల్
శ్రీమధు కాసికర్పించికాని
కోకిలమ్ములు చిగురాకులు గొఱుకవు
శ్రీ వనమాలి కర్పించికాని
లేఁబచ్చికలు గబళింపవు హరిణముల్
శ్రీ నీలమూర్తి కర్పించికాని
ఫలభుక్కిక్రేయులకుఁ జిలుకలు దలఁపవు
శ్రీ మాధవునకు నర్పించికాని
గీ. ఇతర జంతువులును హరి మదిదలంచి
కాని యే వర్తనమునకుఁ బూనవనిన
నా తపోవనమాహాత్మ్య మభినుతింప
నలవియే వేవేయుగంబుల చిలువకైన. ఘు.చ మ (1 18)
మ హరిణంబుల్ బురివెంచు సింగమొగి సత్పూట్యటంబులాడున్ గరిన్,
ఉత్క. చ. (1-55)
మ. పులు వేదున్ మృగశాబకంబుల హరుల్ పోషించు నశ్యాదృతిన్
ఘటికా, (1-11)

గీ. కలిసి మొత్తంబు రేపాడి కానమాడి
దిగ్గియల చేరువలను (బూదియలం దుం)
కాలమునఁ బల్కునుఁ "ప్రియంపకంఠము తాము
హా" యటంచును జలపతులెల్ల యెడల, ఉద్భ.చ.(1 56

క. ఒక చిత్రపుచటి బటీపట
లికమున్ సంజలను గ్రుంకిలేచి నభూధిక్
సకల కకుంతిఁ బులు కా
రక మంత్రోద్చారణాభి రతిమతిఁ బొదలున్ ఘటి. (1-8

ఉ. సాధుగుణంబుఁ గ్రోల్చుఁ బికశాబకపంక్తులు శైవధర్మముల్
ఉద్భ. చ. (1-57

మ .....పికముల్ సాంద్రాజశిప్రాణనా
యక నామావలినకుల్ పఠించు
వకతోద్యద్గిరికా చాతురిన్ ఘటికా, (1-8

సీ. అభ్రగంగా ప్రవాహంబు లెన్నియె కాని
తలధరియింతు రఁదటును నదులు
పదిసూలుపడగల పాదులెన్నియె కాని
నవడలును రగేంద్రహారయుతులు
డాలొందు చంద్రఖండంబు లెన్నియొకాని
యందటు ధరియింతు రమృతకరులు
విషరాశిబుట్టిన విషములెన్నియొకాని
యాతటు హాలాహలాంకగళులు

గీ. గంధగజదైత్యు లెందటో కాని యంద
అటుల కరిచర్మ నటధారులై శవారు
కర్మబంధంబు [స్వప్నభాగమునవైన]
గ్రాలుకొనకుండ నిద్రింపఁజాలు ఘనులు. ఉద్భ.చ. (2-87

సీ. సుసుగాలి దూదిపాదుపు లెన్నియొ కాని
యందటు కటుసీకృతాహివరులు
సురలోకవాహి నిర్ఝరము లెన్నియొ కాని
యందటు దివ్యతీర్థాంబువరులు

నీటజనించు మానికము లెన్నియొకాని
యందఱు కౌస్తుభధారయుతులు
చలి వేడి వెలుఁగుల పాములెందఱో కాని
యందఱు నిందు కంజా ప్తదృశులు
గీ. ఖగకులాధీశు లెందఱో కలరుకాని
యందఱును పుల్గురాలెక్కి యమ్ములవారు
నారుపోసినరీతి నున్నారు ధీరు
లన్నగరి యందు శౌవురంబున్నవారు. ఘటికా. 1-25

మ. వలభింద్రోపల ఖండధీధితుల రేపల్ కంఠహాలాహలం
బులు పున్నంబులు ఘూతి వెల్లవడగల్ మూర్ధస్థితస్వర్ధు నీ
జలపూరంబులులోన గ్రుమ్మరుసటుల్ పాఁకాలుమైఁగొన్న యా
యలరుంబోడుల యొప్పునై తగుఁబురిన్ హాశ్మ్యేశ్వర శ్రేణికిన్.
ఉద్భటారాధ్య చరిత్రలో (1-151)

అను నీ పద్యమే-ఘటికాచల మాహాత్మ్యమున - కాంచీపుర వర్ణనలో గలదు. 2-208.

సంస్కృతకవి అనుసరణము

తెలుగుకవుల యనుసరణలేగాక, సంస్కృతకవి అనుసరణలు-గలవు.

గీ. శైశవంబునఁ జదువును జవ్వనమున
భోగరక్తియు వార్ధకమున మునీంద్ర
వృత్తి నిలుచుటయును దీఁద విపులయోగ
కలనమై ద్రోచుటయు మన కులము సడళ. 8-66

శ్లో. శైశవేభ్య స్తవిద్యానాం యౌవనే విషయైషిణామ్
వార్ధకేమునివృత్తినాం యోగేంత్యేశ్చతనుత్యజామ్.
రఘువంశము,

"చ. హరిహరిదంబుజాక్షి నిటలాంచిత చందనబిందువోయనన్
గరముఁ దలిర్చెఁ జందురుఁడు" (2-168)

"దిక్సుందరీవదన చందన బిందురిందుః" బిల్హణీయము,

క. కోరకు నిరంతర పుణ్యము
పరోపకారమునఁ గరము పాపమువచ్చున్
పరపీడనంబు చే నని
పరువడి నయ శాస్త్రవిదులు పలికిరి పల్మాం.
"పరోపకార పుణ్యాయ పాపాయ పరపీడనమ్"

కవితా కళ

ఉద్భటారాధ్యచరిత్రయందలి కవిత-కుమారభారతి బిరుద మన్వర్థమగునట్లు, పాకమార్గముతో నలరారుచున్నది-ఇందు పాక మార్గమును కావ్యగుణము గలదు-పరుషత్వము లేని పదబంధము పాక మార్గము అర్థము ప్రసన్నముగానుండు గుణమును సౌకుమార్యమే ఇది రామలింగని ప్రథమకవిత-కౌమారమున రచియించినది కావున కోమలత్వమిందు ప్రాయికముగా నున్నదని చెప్పవచ్చును-

ఈ కృతియందలి "ముక్తికామినీ చంచల దృగ్విలాసములు-(3-199)-ముక్తికురంగలోచనాకోటుల దృగ్విలాసములు (3-185)-పాండురంగమహాత్మ్యమున-" ముక్తికామినీ కరినకచద్వయీ విచిత కాంచన మూలికలైనది. (1-83)

ఉద్భటారాధ్యకృతి కోమలత్వము, పాండురంగ కృతిలో ప్రౌఢత్వము సంతరించుకొన్నది.

రసము. ఈ కృతియందు ప్రధానమైనది భక్తిరసము[1]. ఇది శైవసంప్రదాయిక విశిష్టమైన కృతి యని శివపారమ్య శివభక్తి యుంచాధ్యాత్మికము ప్రతిపాదితమైనదని యీ పరికే వివరించి యున్నాను.

శృంగారము: శృంగార రసావిష్కరణకు మదాలసని కథ యిందు ప్రత్యేకముగా, కథాసందర్భమును పురస్కరించుకొని రచిత

1 భక్తిరసమును నొక కావ్యరసముగా, శృంగారాదులతో నాలంకారికులు పరిగణించినారు. (చూ. కావ్యాలంకార సంగ్రహము సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారిది. (రసప్రకరణము) తృతీయాశ్వాసము. 304-307 పుటలు.

మైనది-ఇందు సంభోగ, విప్రలంభ శృంగారములు రెండును వర్ణితము లైనవి-పురుషవిరహమిందు సరసముగా నున్నది-ఈ సందర్భమున భావములు మనోహరములు.

విప్రలంభము

సీ. మదిరాక్షి! నీ ముద్దుమాటలాడించిన
పారఁబట్టెనె పిక స్ఫారరమణి
ఎలనాఁగ! నీముఖంబింత చూచిన మాత్ర
వెలవెలచేయనే విధువిభూతి
వారిమధ్య! నీ వదనానిలంబులు గ్రోలి
కలచి తూలించనే కమ్మగాడ్పు
కొమ్మ! నీకమ్మని కెమ్మోవిఁ జుంబించి
చిదిమివైవనె మావి చిగురుటాకు
గీ. మత్తగజయాన నీమేను హత్తియుండి
సొలచవాకుల పలువనే యలరుఁదీవ
నీ యసుపేక్షణ తాకింత నిబిడితాన
మానవలసె, వివేకంబు మానవలసె" (2-191) ఉ. చ.

జలరుహగంధి! నీ వదనసన్నిధి, చెవ్విధి నీ మనోహరా
త్మ్యలస కటాక్షవీక్షణ విహారము, హాసము, నీ సుధామిళ
త్కల స్ఫుటవాక్యవైఖరులగర్వము, సర్వము, నీకపోల ని
స్తులకళ చెన్నకల్మియుతోఁచెనువాకిక నెన్ని రీతులన్ 2-190

మదాలసునికి కనకలత యను వేశ్యపై ననురాగము గలిగి, ఆమెనుగూర్చి చెప్పిన మాటలుగల పద్యముంచు పరిశీలింపగా రామలింగకవి బిల్హణకవి సంస్కృతమున రచించిన బిల్హణీయ కావ్యము ననుసరించినట్లున్నది. అందలి, 'అద్యాపి' యను ప్రారంభముగల శ్లోకముల భావములు కొన్ని యిందు గలవు-

సంభోగ శృంగారమెుక్క పద్యములో వ్యంగ్యముగా సూచితమగుట హృద్యము.

ఉడుగని కామతంత్రములనూని మనోబ్జము పల్లవింపఁగాఁ
గడఁగి వశావశేభపతి వైవడి మత్తమరాళికాతతిం

బుడికెడు రాజహంసపతిపోల్కి మదాలసం డమ్మ్రుగాకితో
నొదబడియుండె సంతతము నొందుతెలుంగుల నుజ్జగించెదన్.
2-229

ఆ. వె. కమలనయన నీవుగలచోటు సరసంబు
నీవు లేనిచోటు నీరసంబు
కంబుకంఠి నీవుకలవాడు కలవాడు
లేనివాడు నీవు లేనివాడు, కాశీ. (6-48)

క రు ణ

శివుడు గంధర్వులపై కోపించి, వారు పిశాచ రూపములు గండని శపించునపుడు గంధర్వులు శివుని వేడుకొను ఘట్టము కరుణ రసప్లుతము.

క. కలుషించి కేల శృణిక
బ్బులముగు మామీఁద కరుణపోవాడి! కటా!
బలుతెగఁగొని బ్రహ్మాస్త్రం
బిలబిచ్చుక మీఁదఁబూనియేయఁగఁ దగునే. (1-119 ఉ చ.

అయిదు పద్యములలో కవి యీ రసము వర్ణించి తానే యిట్లు చెప్పినాడు.

"అని యనేక ప్రకారంబుల సకరుణంబు గాఁ బ్రార్థింపుచు."

అ ద్భు త ర స ము

కాశీక్షేత్రమున మరణించినవా రీశ్వరునికన్న నధికులని, యద్భుతముగా నీ క్రింది పద్యమున వివరింపబడినది.

సీ. పౌరుషంబు కొలంతపడుట మేననెగాని
కలుకదు వాని కంగడమునందు
నెద్దుచందంబెల్ల నెక్కిరింతనెగాని
తగులదు వాని వర్తనమునందు
రెండునాలుకలాట రెండారమునగాని
హత్తదు వాని వాక్యములయందు
(కడిఁది బంధతనంబు) విడుపుటెంకినెగాని
వరగదు వాని ప్రాభవమునందు

గీ. భంగపోవుట తలపూవుపై నెకాని
నాటుకొన దింక వాని మానసమునందు
నెవ్వఁడే కాశికాపురి కేగుదెంచి
బొందు దిగఁద్రోయు భాగ్యంబుఁ బొందెనేని. (2-280) ఉ.చ.

భయానక రసము-పిశాచవర్ణన

సీ. తలలపైఁ బచ్చిపూసలఁ గ్రందదిండియు
భీషణ దగ్ధాస్థిభూషణములు
కూశ్మాగనర కంఠశోణితా స్వాదంబు
విలసంఘ శిశుశిరః పలలసేవ
నవ్యకంకాళ ఖండములు చేఁబట్టుట
యుఱక నల్గడఁ జిమ్ము లుమియుటయును
బలితంపుఁ ద్రేవుల మొలనూలి చేఁతయుఁ
గిలకిలయును బొబ్బలిడుతవణి
గీ. కొఱవి మసిబొట్టు పురియఁ గోలలందు
నింగిఁబడి రాజించు కెఱ్ఱగుడ్లు
మిఱుఁగురులు గ్రమ్మఁ ద్రిప్పుచు బుడపుటింట
బ్రమసి యాఱుటయునుఁ బిశాచముల కొదవె, (1-13)

శా ం త ర స ము

భక్తిరస ప్రధానమగుటచే నీ కావ్యమంతయు శాంతరస ప్రాధాన్యముగా వ్యాపించుచున్నది.

వ ర్ణ న లు

ఇఁదలి వర్ణనలన్నియు సందర్భానుసారములై యున్నవి.

1 పురవర్ణన - వల్లకీపుర వర్ణన — (1-142-162)

కాశీపురవర్ణన - 3-70-110	40	పద్యములు
- 259	1	,,
279 - 288	9	,,
విశ్వేశ్వరాలయ వర్ణన	12	
	62	

కాశీక్షేత్రవర్ణన యింత విపులముగా వేఱొక కావ్యమున గన్పట్టదు.

2. నాయకవర్ణన - ప్రమథేశ్వరుడు (1-162-167)
3 వనవర్ణన - నైమిశారణ్యము (1-52-59)
4. శైలవర్ణన - కైలాసపర్వతము (1-76-1-82)
5. ఋతువర్ణన - (1) వసంతవర్ణన - (1-82- 8)
(2) శరద్వర్ణన - (2-172-179)
6 సంధ్యావర్ణన - (2-177) 9. చంద్రవర్ణన (2-179 186)
7. నక్షత్రవర్ణన - (2-178 10 సూర్యోదయము (3-49)
8, సూర్యాస్తమయము (2-179) 11. దౌహృద వర్ణన - 3-37-44
12 స్త్రీసౌందర్య వర్ణన - 1-18, 3-159, 217,

వర్ణనలన్నియు శివపరములే-
పురవర్ణనయందు ప్రతిపద్యమున శైవసంప్రదాయములే గలవు.

1, పుర సౌధములు- "శ్రీకంధరాచలోద్గత సముజ్జ్వలకూట
సంకాశవిధు కాంత సౌధకులము-
2. హర్మ్యముల కేతనకింకిణులు- హరునహంకరించుచున్నవి
3. అచ్చట హర్మ్యములు శివుని బోలినవి.

ఉ వలభీంద్రనీల ఖండదీధితుల నేవల్ కంఠహాలాహలం
బులఁ సున్నంబుల విభూతి వెల్లపడగల్ మూర్ధస్థిత స్వర్ధునీ
జలపూరంబుల లోనగుచున్నరు నతుల్, సాంకాలు మైఁగొన్న యా
యమరుం బోడుల యొప్పునై తగు బురిన్ హర్మ్యేశ్వర శ్రేణికిన్.
(1-151)

హర్మ్యములు	శివుడు
వలభియందలి	శివుని కంఠమున
యింద్రనీలములు	కేశము
సున్నములు	విభూతి
వెల్లపడగలు	హర్మ్యములపైనుండు తెల్లని నీరుగల కేళాకూళులు-
లోనగల లోలాకులు	శివుని అర్ధశరీరమున నున్న మగువ.

4 వల్లకి కాశివిబోలినది

5 బ్రాహ్మణులు శివదత్త శాంతబుద్ధులు.

వ న వ ర్ణ న

1, జంతువులు శంభుఁదలచి కాని యుచితవర్తనలు నెఱపవు

2, జలపక్షులు-"త్రయంబకం యజామహే" యను శ్రుతి పఠించును.

3. పికములు- సామగానము సేయును,
చిలుకలు- శైవధర్మముల నుపన్యసించును
శారికలు- ఈశ్వర యోగశాస్త్రములు పాడును
తుమ్మెదలు- తుమ్మెద పదములు పాడును
పక్షియందలి యింద్రనీలములు - కంఠ

4. తపస్వులు- శైవధర్మగతిచే నొప్పుదురు,

వ సం త ఋ తు వు

1. శివపూజ కనుగుణముగా పువుగుత్తులు పూచినది,

2 శివుగొల్చువారల పాతకములు రాలిపోవునన్నట్లు కారాకులు రాలినవి
శివునిపై విబుధులకనురాగము గలిగినట్లు చెట్లు చిగిర్చినవి.
ఈశ్వరభక్తులింట్ల సంపదలు నసలెత్తినవన్నట్లు చెట్లు మొలకలెత్తినవి.
శంభుదాసుల సంకల్పములట్లు చెట్లు ఫలించినవి.

3 ధారుణీరుహములు, నీలరుచిచేత, మొగ్గలచేత, చంద్రఖండమును ధరించిన శివు ననుకరించుచున్నవి

4. గురువిందకమ్మతీగె లల్లుకొనిన సహకారములు (తియ్యమామిడి చెట్లు) గిరిజాలింగనము చేసికొన్న పరమేశ్వరునట్లుండెను.

రా జ వ ర్ణ న

1. మనఃపద్మమునకు-హరగాథ-పరిమళము.

2 కీర్తివల్లికి-సర్వవిభుడు-ధూర్జటి పేరు

3. గుణములకు-శివభక్తవర్ణములు-ఉనికిపట్టు.

అలంకారములు

1-67. సీ. మ్రొక్కు నెవ్వాఁడవ్వ పాత్రకి   క్రమ అలంకారము

70. గీ. వానపై వానకురిసిన నాను నొక్క-
సహజ కాఠిన్యమూఁడిగి పాషాణములను అర్థాంతరన్యాసము.
(2-109)

76. క. విలసుదాన నాగకుం విశ్రాంతము.   శ్లేష.

80. సీ. చిగురుఁ జొంపంబుల నిగుడిన కెంజాయ
రుచిర జటచ్ఛటారోచిగాఁగ   ఉత్ప్రేక్ష

2-29. శచీపురందరులు ధారుణిపై విహరించు కైవడిన్.   ఉపమ

6-336. అకూపారములు (వోలె) మూతులు
కైరవహితు రాక బొంగఁగా నేర్చునొకో.

అర్థాంతరన్యాసము.

భావధ్వని

ఉ. కేతువు నీటముంచి తమకించి ధనుర్లత మళ్ళఁబెట్టి వి
ఖ్యాతబలంబు చెట్టులకుగట్టి, గుణంబునగల్గు వతముల్
వేకలిలించి, యంపగమిపేడుక మూలకుఁద్రోచి యమ్మనో
జాతుఁడు తప్పుకింగలుగు శైవులపై జననోడు నెంతయున్.

మన్మథుడు శివునిపై దండెత్తినప్పుడు-మత్స్యధ్వజముతో చెఱకు వింటితో, కోయిల బలగముతో, తుమ్మెద నారితో పుష్పబాణములతో వెడలినాడు. కాని యవియన్నియు-వ్యర్థములైనవి శివుడు లోబడలేదు సరికదా, ఆతడు భస్మీభూతుడైనాడు-మన్మథధ్వంసకుడను కీర్తి శివునకే దక్కినది-నాటినుండి మన్మథుడు, శివునిపై నేగాదు శివాపరావ కారులగు శైవులపైని ఆతడు దండు వెడలుటకు భయపడునని రామలింగకవి పై పద్యమున ధ్వనిగా వర్ణించినాడు.

కేతువు నీటముంచి = ఆతని ధ్వజము చేపగాన దానిని నీటిలో ముంచినాడు-చేప యెప్పుడు నీటిలో నుండును.

ధనుర్లత మళ్ళఁబెట్టి = చెఱకు, మడిలో-అనగా, పొలములలో ప్రవేశపెట్టెను.

బలగము = కోయిల బలగము చెట్టులందుండఁజేసెను,

గుణంబులగల్గు పక్షముల్ తరలించి=కుమ్మెద రెక్కలను తరలించి, అంపగమి = పువ్వులను-ములకు అనగా కొప్పులందుచేర్చినాడు.

వ్యా క ర ణ వి శే ష ము లు

రామలింగకవి, కావ్యమును సలక్షణముగానే రచించినాడు- అయినను నచ్చటచ్చట కొన్ని లక్షణ విరుద్ధములకు ప్రయోగములు కానబడుచున్నవి అవి తత్పూర్వకవులనుబట్టి సమర్థనీయములే—అట్టి వానిని కొన్ని వివరించుచున్నాము.

(1) కొనికి, క, ప్రయోగము.

"కూడుకవత్తురే బుధులు." (1-41)
"కూడుక యుచ్చగలంబులై" (8-45)
ఇట్టివి వివరీరన-జైమిని భారతమున గలవు. కట్టుక (8-108)
వట్టుక - (4-128) ఎత్తుక - (8-24)

(2) స్త్రీవాచక సంధి

"పయోనిధి వావంటిన కరణి" వావ + అంటు = నావయంటు అని యుండవలెను. స్త్రీవాచక తత్సమ సంబోధనములకు సంధిలేదు,

(3) విసంధి-

భవ్యంకర దానముల్ ఒసగి- 8-315
ప్రావీణ్యంబగు దానముల్ ఒసగ 8-318

(4) మిశ్ర సమాసములు.

నవచన్ను దోయి-2-174. ఇది వైరి సమాసముక్రింద పరిగణితము-కాని యది సరికాదు. ఇది మిశ్ర సమాసము రామలింగకవి, పాండురంగ మాహాత్మ్యమున నిట్టి సమాసము లుపయోగించినాడు.
దినవెచ్చము-8-16 కనక క్రోవి- (4-8)

ఇట్టివి పూర్వకవుల కృతులలో గలవు[1]. పాండురంగ మాహాత్మ్యమున "వ్రాయసప్రవృత్తి" (1-20) అను సమాసము గలదు. దీనిని గూర్చి-అకాడమీ ముద్రణ-ఉపోద్ఘాతము 33 వ పుటలో నిట్లున్నది[2].

"అతనిమీద రామకృష్ణునికి విశిష్టముగా కానవచ్చిన శక్తి చక్కని పలుకుబడి! కనుకనే కాబోలు కొందరు పై 'రాయసము' ను వ్రాయసముగా పరిరించినారు కాని వ్రాయసము అనురూపము-వ్యుత్పన్నముగా గాని ప్రామాణికముగా గాని నాకు తోచదు. రాయసము రాయసముగా ప్రాకృత కన్నడ ద్రవిడ భాషలలో నున్నది. అర్థమందును భేదములేదు."

'వ్రాయసము', అనురూపము వ్యుత్పన్నము కాకపోవుట యేమి? ఇది 'వరై' అను ద్రవిడధాతువునుండి పుట్టినది. 'వరై' కన్నడమున, "బరె, బరి" తెనుగున "నీకై దుబర్లు వచ్చునా" అను నానుడిలో నీ 'బరి' శబ్దమున్నది. ఇక తెలుగున, "వరై" వ్రాగా మారినది. వరజ్-ప్రా-కురంగ్-క్రోగా మారుట-తెలుగున గలదు కావున నిది వ్యుత్పన్నమే.

వ్రాయసము ప్రామాణికముగా తోచనపుటయు నట్టిదే-ఇవిగో ప్రయోగములు.

వర్గంబు కవిలియ వ్రాయించి పండితారాధ్యచరిత్ర పురాతన ప్రకరణము-

వానవఱ్ఱులు నీటివ్రాతలు, ,,

[3] వ్రాయసప్రవృత్తి- (1-20) దినవెచ్చము. (8-16) కవికర్ణక్రోవి (4-8)

---

1. చూడుడు శబ్దరత్నాకరానుబంధము- సంస్కృతాంధ్ర మిశ్ర సమాసములు-

2. ఉపోద్ఘాతకర్తలు శ్రీరాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

3 ఇది "రాయసప్రవృత్తి"గా నుండవలెనని- అకాడమి పీఠిక (పుట) కాని ప్రయోగములలో 'రా'తో ప్రత్యేకముగా యతి చెల్లింపబడిన ప్రయోగ మింతవఱకు లక్ష్యము కాలేదు.

వ్రాసినవ్రాఁత యుజ్జయిని-రాజ్యము చేరఁగ. (విక్రమ 2-55)
పరుసతో నిలుగేల వ్రాయ నేర్చె (విక్రమ 1-50)
వనిత కుచద్వయంబునయి వ్రాసిన- (పారి 1-118)
చాటుపద్యములను జూచిన నెన్నో ప్రయోగములు కన్పట్టును.
"వ్రాయరె యెల్లలోకములు-వారలు-"
"వ్రాయుట చిత్రకళాలి కృతమై దికమా"
"క. ఏవ్రాతైనను వ్రాయఁడు
వా వ్రాయడు వ్రాసెనేని నవ్వుచునైనన్
సీ వ్రాసి తావతియ్యఁడు-
భావజ్ఞుడు రాయనార్య భాస్కరుఁ డెలమిన్"
చాటుపద్య మణిమంజరి- 77-80 పుటలు

ఇంకను గలవు-

పై ప్రయోగము లన్నింటియందును- 'వ్రా'లో 'వ'తోడను 'ర'తోడను యతి యున్న పదములే యున్నవి గాని, "రాయసము" అను రూపముతో నున్న ప్రయోగములే లేవు. ఒకవేళ 'రాయసము' రూపమున్నను- అది వ్రాయు ధాతువునకు సంబంధించినదై యుండదు వ్రాయసమునకు 'రాయసము' అనునది సరియైనరూపమైన- వ్రాయునకు- 'రాయు' అని లేఖనపరముగా క్రియ యేర్పడి యుండవలెను. ఏకవియైన 'రాయు' అని ప్రయోగించినాడా! అది వ్యావహారిక రూపము- అట్లే రాయసము వ్యావహారిక రూపముగాని కవిప్రయుక్త రూపముగాదు- ఒక్కొక శబ్దమునుగూర్చి- ఎంతగా మనము పరిశోధింపవలెనో చూపుట కింతగా వ్రాయవలసి వచ్చినది.

ఛందస్సు

ఈ కృతి చంపూకృతి-ఇందు ప్రథమాశ్వాసమున 207 ద్వితీయాశ్వాసమున 294 తృతీయాశ్వాసమున 341. మొత్తము 842 గద్య పద్యములు గలవు. వీనిలో 4 పద్యములు పరిపూరితములు గావున రాఁదగినవి గద్య పద్యములు 838, ఇందు వచనములు 44 గావున పద్యసంఖ్య 794. అని గ్రహింపవలెను- పద్యములలో- విశేషవృ

ములు- 1 మాలిని- 2 పంచచామరము 2 స్రగ్ధరలు 2 మత్తకోకిలలు, 1 అంబురుహావృత్తము 1 దండకము మాత్రముగలవు-

ర గ డ ఇందు 37 పాదముల రగడ గలదు. దానికి పేరు ముద్రణమున లేదు- (3-237)

శ్రీకంధర గంధేభ ముఖజనక శీతాంశు కళాశోభి జటాధర
శాతోదరవల్లభ పోరంతా కలిత మధిజనపద్మ దివాకర

ఇది హరిగతి రగడ, చతురస్రగతిని నడచునది- అనగా నాలుగు మాత్రలకు విలుగునది.

శ్రీకం, ధరగం, దేభము, ఖజనక, శీతాం, శుకళా, శోభిజ, టాధర.

(రగడలో గురువును రెండు మాత్రలుగా లెక్కింపవలెను)

ద ం డ క ము ఇందలి దండకము, (3-27) శ్రీమన్మహాదేవ! దేవప్రవంతీ వరోహాఘాతసుస్నిగ్ధరుగ్ధారి చంచజ్జటాఖ్యంద !

ఇది ఖండగతిని నడచుదండకము, ఖండగతి యనగా 5 మాత్రలకు విలుగునది,

శ్రీమన్మ-హాదేవ, దేవప్ర, వంతీవ, రోహాఘాత, సుస్నిగ్ధ,రుగ్ధారి, చంచజ్జటాఖ్యంద-

ఇందు రగడవలె, ఒక గురువు రెండు లఘువులుగా చేసికొనవలెను-

ఛందస్సు- రామలింగకవి యిందు ప్రసిద్ధవృత్తములనే తప్ప విశేషవృత్తములను వాడలేదు- ఆశ్వాసాంత పద్యములలో నొక క్రమము పాటింపలేదు.

ప్రథమాశ్వాసము- శార్దూలము- కందము- మాలిని- (3 పద్యములు)

ద్వితీయాశ్వాసము- శార్దూలము, కందము, పంచచామరము (3 పద్యములు)

తృతీయాశ్వాసము- మత్తేభము- కందము- అంబురుహవృత్తము. (3 పద్యములు)

ఇందు రెండు పట్టుల గీత పద్యములకు ప్రాస పాటింపబడినది-

గీ. చూచు శుద్ధాంతవీథిలో శోధకునిఁ
గాచు శరణన్న మాత్రలోఁ గడిఁదివగలఁ
ద్రోచుఁ గలిదోష మెచ్చట దొరలకుండఁ
బ్రోచు నాలాలు జయపెట్టు భూమిప్రజలు. (1-171)

గీ. దేవ సంసార భవతిమిరమునకు
నావ కలుషాంబునిధి తారణంబునకును
ద్రోవ దుర్లభతర ముక్తి దుర్గమునకు
శ్రీమదారాధ్యపాద రాజీవ సేవ. (3-303)

ఇందు మూడుపాదములలో ప్రాస పాటింపబడినది.

ఈ క్రింది కందమున ద్విప్రాస గలదు.

క. అలకాంత కవితముఖాయగు
కులకాంతయుఁ దానుగూడి గోపతిగమనం
బలకాంతక కలధౌతా
చలకాంత స్థలులఁ గ్రీడసలుపుచు నుండెన్. (1-94)

యతివిశేషములు

పాదియతులు-

"జంకాలికాఖ"

లావనీపాల మందిర ప్రాంగణంబు- (1-14). ఆ- ప్ర+అంగణ =ప్రాంగణ.

అచ్చంద్రకిరీటుఁ బలుకఁ బ్రాంజలి యగుచున్. (3-288)

ఉపసర్గయతి-

వైభవోపేతుఁడు ముంజభోజుఁడు మహేంద్రుఁడు. (4-297)

ఏవకారార్థయతి-

నీవ రచింపుము కావ్యమొకటి వర్ణనకెక్కన్ (1-29)

ఏవకారార్థమున అకారమునకు వ్యంజనయతితప్ప స్వరయతిలేదు,

శకంధ్వాదియతి-

కొండిన్య మహామునీంద్రుఁడు మునీషి రాగ్రణి- (1-32)

ఇచట వ్యంజనయతి

రలయతి

సా,రెకుఁ గస్తూళ జరింపుచున్ ఫలకము దూలిం పన్. (1-80)

అఖండయతి

నాభిసరస్సున నాడఁజొచ్చి- (3-159)

శో నా క

దామాటఁ జేయు దృఢప్రతిజ్ఞుఁడు. (8 277)

భోరున- (8 292)

భోరున- అను దానికి నిర్ధారకము

గొబ్బున- గొబ్బున......భోగేంద్ర. (8-288)

వీనికి ప్రాచీనమున భోరన, గొబ్బన- అని రూపము లుండెడివి.

వే ద సూ క్తు లు

అపుత్రస్య గతిర్నాస్తి (2-59)

అకరో స్సిద్ధిరస్తు (8-157)

ఓమానస్సత్వ (8-155)

గురోరాజ్ఞాం సతంఘయేత్ (8_241)

త్రయంబకం యజామహే

సకచాబద్విరోజయే. (8-157)

నయత్వో అప్తోగవాన్ (8-157)

ప్రారబ్ధకర్మాణాం దేహభోగక్షయం (1-110)

బ్రాహ్మణో నహంతవ్య (2-181)

లోకాస్సమస్తా స్సుఖినోభవంతు (8-887)

శతాయుః పురుషః (8-79)

శ్రు తి స్మృ తి వా క్య ము లు

"త్రయంబకం యజామహే"

ప్రారబ్ధకర్మాణాం భోగాదేవ క్షయమ్ (1-110)

అపుత్రస్య గతిర్నాస్తి (2-59)

బ్రాహ్మణో నహంతవ్య (2-181)

శతాయుః పురుషః (8-79)

అనెడి వేదవాక్యము (3-155)

ఓమానస్సర్వే

అపరోహా స్సిద్ధిరస్తు (3-157)

నయమ్మ్రే అప్రోకగవాన్ (3-15)

నకచాచి ద్విరయొజయే (3-157)

గురోరాజ్ఞాం నలంఘయేత్ (3-241)

లోకాస్సమస్తా స్సుఖినోభవంతు. (3-587)

సూక్తులు

ఎంత వారికిఁ దప్పునే యీశ్వరాజ్ఞ (1-100)

దైవగతి దీర్పన్ శక్యమే యెరికిన్ (1-184)

చెడదె యశము కామిఁ బగు మూఢునకున్ (1-80)

విత్తహీనుఁడగు వాఁడును, ప్రాణము లేనివాఁడు
ధాత్రినములు (2-286)

పతియట్లు కొలఁగవలదా, పతిదేవతలైన పుణ్యభామలకెల్లన్ (3-18)

హరకరుణా సంపన్నుల కరుదారఁగ పొందరాని యట్టిదిగలదే (3-31)

క. తమ తలఁచిన యత్నంబులు
సమకూరుచు నుండు నెపుడు సత్కర్ములకున్
తమదలఁచిన యత్నంబులు
సమకూరవు దుష్టకర్మ సంభవ్నులకున్. (3-261)

ధనకాంక్షాపరుడైన వానికి నిషేధంబేల చూపట్టెడిన్. (2-256)

సామెతలు

అందని మ్రానిపండ్ల కఱ్ఱులుసాచినట్లు (2-61)

ఈనువంతకుం గాచి నృకాలిక్చిన ప్రకారము (3-260)
(ఈనగాచి నక్కలపాలు చేసినట్లు)

ఎన్ను లేని సస్యము (2-21)

ఓ యన వో యను మాడ్కి (1-187)

కాపురము నాకుఁ గడుఁ బెద్ద కంచిఁచంత (2-258)
(కంచంత కాపురము)

కోటుకనకుంబోవబడి కల్లుఱక పయుంబడిన కరణి. (108)

తోఁబుట్టిన పుత్తెగుఁము తొలగునె (2-142)

పిచ్చుకమీఁద బ్రహ్మాస్త్రము (1-119)

పులివాకి విడిచినట్లు (1-109)

పొన్నాకుపై తేనియ (2-102)

బయలాడిన మాటలు (2-64)

బయలు పందిరి వెట్టుట (2-66)

మొలకైన తలిరిఁ బెట్టువంప
బడుగాక పెంచిన పంపనగునె? (1-182)

వెదకఁబోయిన తీగఁ గాలఁ జుట్టునట్లు (2-257)

వ్రేలువాకి యుపవాసఫలం బెడలించునట్లు (3-269)

జాతీయములు

అరచేతిలోని సురరత్నము	(3-120)	అనాయాసలభ్యము
ఆబాలగోపాలము	(2-38)	అందఱుజనులు
ఈనుబుచ్చుకొను	(2-225)	ఇచ్చిపుచ్చుకొను సమర్థత
ఉఱుమని పిడుగు	(1-108)	హఠాత్తుగావచ్చిన కష్టము
ఊపిరివట్టు	(1-114)	ప్రాణ తెచ్చుకొను
ఏనికకొమ్ము దాదిరొమ్ము	(3-61)	దంతపు టుయ్యాల దాదిరొమ్ము
ఐదు పది సేయు	(1-160)	నమస్కరించు
ఒడగట్టిన దూలము	(2-211)	అనుకూలమగు
కనుపుగొట్టు	(3-8)	ఖండించు

కన్నువైచు. (1.69) దీనికి "ఏలచుట" అని యర్థము. రామలింగకవి దీనిని శివభక్తిపరముగా నుపయోగించినాడు, విష్ణువు శివుని

శేషుకములనుంచేత ప్రతినిత్యము పూజించువాడు- ఒకనాడొ వేయింటికి ఒక కమలము తక్కువైనది- వెంటనే అతడు తన కన్ను సమర్పించినాడు శివుడు విష్ణుని భక్తికి సంతసించి ఆతనికి- చక్రము నిచ్చినాడు-

ఇచట విష్ణువు శివునియందలి భక్తి వలపు- గొన్నవాడు గావున కన్నువైచుపదము సరసముగా నున్నది.

కాలనుబొమ్మగట్టు	(2-108)	జయించినవారలను కాలిక్రిందనణచు-
కొంగ్రవేయు బండు	(8-79)	అధికముగా ఫలించు
గుబ్బను బంటి	(8-181)	
దా యనుమాట	(2-174)	తిరస్కరించుట
జిల్లుమని చీకడు	(1-171)	ఆరోగ్యముగా నుండుట-
తంగేటి జున్ను	(1-66)	అనాయాసముగా లభ్యమగునది
తలలోని నాల్క	(2-141)	
తిప్పకాయచందములు	(2-139)	దుష్టచేష్టలు
తీగతెంపు	(8-161)	ఎదతెగకుండ నుండుట

జాతీయములు

కొంగ్ర వేయుబండు	(8-79)	అధికముగా ఫలించు
అరచేతిలోనిసురరత్నము	(8-120)	చేతిలోచింతామణి- కొంగు పసిడి పంటిది
గుబ్బను బంటి	(8-181)	
తొండముక్కవడు	(8-177)	తండోప తండములుగా
ఈనుబుచ్చుకొను సామర్థ్యము	(2-225)	ఇచ్చిపుచ్చుకొను సమర్థత.
తెరచిరాజు	(1-87)	
తొండముక్క పడితెు	(8-177)	బాగుగా పండు
పల్లిండ్లు	(2-85)	అగ్రహారములు
నేలయీనినట్లు	(8-181)	తండోపతండములుగా
పట్టావంచ	(2-18)	పలుదిక్కులచెదరు
పుట్టగతి లేక	(1-148)	జన్మాంతరము లేక
పూచిన తంగెడు కరణి	(2-125)	శోభాయమానమైన విధము

మెుంగోంగుపసిడి (2-25) తంగేటి జున్ను
ముక్కాడువంట (1-170) సస్యసమృద్ధి
మూసినముత్తెము (2-126-129) గారాబముగా పెరుగుట
వట్టిమ్రాకు చిగురుపట్టుట (1-158) మోడుమ్రాకులు చిగుర్చుట
నగము చావు (1-116) అరచావు

సంస్కృతము తెలుగు పేతలు

ఆకాశవాణి బయలాడినమాట- (1-34)
ఆకాశహార్మ్యములు- బయలుపందిరి. (2-36)
వ్యాఘ్రాజినము- పసిదిండివలువ. (2-17)

కన్నువైచు- (1-69) దీనికి వలచుట యని యర్థము. రామలింగడీ జాతీయమును శ్లేషగా ప్రయోగించినాడు- విష్ణువు, శివుని వేయి కమలములచేత ప్రతిదినము పూజించుచుండెను- ఒకనాడా వేయింటిలో నొకటి తక్కువైనది- అప్పుడు విష్ణువు తనకన్నును (కన్ను) నర్పించి పూజించెను- అందుకు శివుడు మెచ్చి సుదర్శనచక్రము నిచ్చెను- ఇచ్చట కన్నువైచుట యనగా కన్నర్పించుట అనినే యర్థము. కన్నువైచుట యనగా వలపు గొనుటయని యర్థము- శివునియందు వలపుగొన్నవాడు అనునర్థము సరిపడును

చా యనుమాట (2-174) తిరస్కరించుట
ఓడగట్టిన దూలము (3-211) అనుకూలముగానుండు
ఆబాల గోపాలము (3-38) జనులందఱు
పనికొమ్ము దాదిబొమ్మ (3-61) దంతపు టుయ్యాలలోను గాదిరొమ్ముపైని పెరుగుట.

పద ప్రయోగములు

ఉద్భటారాధ్య చరిత్రమున కొన్ని పదములు నిఘంటువున కెక్కదగినవి కలవు.

కావ్యుడు. కావ్యకర్త కవి. నిఘంటువులలో కావ్యుడనగా శుక్రాచార్యుడను నర్థమున్నది. గాని- తెలుగున నిది కవి పరముగా వాడుక. సంస్కృతమున కవి యనగా శుక్రాచార్యుడు- కాని శుక్రాచార్యపదమే ప్రసిద్ధము.

ఇందు- "ఆదికావ్యాల కవితా నిగుంభనల" (1-26) అని ప్రయోగము. దీనికి బసవపురాణమున- "శ్రీపతిపండితుల్ శివుడని కావ్యుఁడు" అనియు, సుమతి శతకమున, "గాథలు చెప్పెడువాఁడె కావ్యుడు సుమతీ" అని ప్రయోగములు గలవు. రామలింగకవి తరువాత చెక్కు- ప్రయోగములు గలవు- కావ్యుఁడు పితపక్షమునను గావించిన "అప్ప కవీయము." (2-414)

కెల్లా- (అన్యదేశ్యం అరబీ) కోట- 'తన కెల్లా కెల్లగ' (1-140)

చిట్లు కన్ను- దే. అనలనేత్రము-

సీ. పా. నెలకొల్పెఁడేల కో నిటలభాగమునఁ గాశ్మీర
బిందువుగాఁగ చిట్లుకన్ను. (1-178)

ఈ పదమున కిదియొకటే ప్రయోగము.

చిట్లు పదమునకు నిఘంటువులలో అగ్ని అన్న అర్థములేదు. కాని చిట్లకొలవి పదములో చిట్లు చిట చిటలాడు అన్న అర్థములో నున్నది. అగ్ని చిట చిట లాడును.

చెదలువాడ- చెదలువాటీపుర శ్రీరఘుద్వహాభుజా
స్తంభ రక్షణ విధానసంభృతంబు (1-14)

ఇచట 'చదలవాడ' అకారాదిగా నుండుటకు బదులు-

ఎకారముతో 'చె'అని సిద్ధాంతకముగా యతిస్థానమున నున్నది. 'చదలువాడ' అనునది గ్రామనామము- [1]చతుర్వ్యాటికాశబ్దభవము- కాని గ్రంథములలో "చదలు" అనగా, ఆకాశమని యర్థము గావున- దీనికి- ఖవాటము-అని సంస్కృతీకరణము చేసిరి (చూ. చదలువాడ సుందరరామశాస్త్రిగారి ఆదిత్యశతకము. (శ్రీ) ఖవాటాన్వయేనఖ= చదలు వాట-వాడ)

చెన్నశబ్దమునకు చన్న అను రూపముగలదు- "చన్నమల్లేశ శివలింగ శరణు శరణు" అను మకుటముతో నొక శతకమేగలదు

చేయునప్పు- అనరాయిచ్చు- 'నిశాకరులకు చేయిచ్చుపిదప (1-18)
దీనికి పూర్వకవి ప్రయోగము గలదు.
ఇంటికారిని తేపి యీవల దొంగ

---

1. చూడుడు- శబ్దరత్నాకరము- సంశోధితముద్రణము.

జంటగ జేయుచు పాపాత్మురాలి-గౌరనహరిశ్చంద్ర-1 భా,పుట. 168

చేరఁబోడు = వెనుకకు జరుగుట. అవనిభరింపం జేరఁబోడు (1-151)

“జలధుల యీగి నకట చేరఁబోడకుండ-భార. శాంతి. (4-158)

చేర్వ = చేరువ. రుద్రభూమికిఁ జేర్వ, (1-122)

పుట్టగతి- (మి|శ్ర) మానవుడుగా జన్మించుగతి; మనుష్యజన్మ "ఇట్టి చెడ్డ చేసినవానికి పుట్టగతులుండవు" అని వాడుక-

పుట్టగతి లేక భూత |పేత పిశాచ రూపంబులు (1-148)

భంగపోవు= భంగపడు, భంగపోవుట తలపూవుపై నె కాని (2-280)

రసము ఈ శబ్దము భూమిపర్యాయపదముగా రామలింగకవి వాడినాడు- ఇతరకవులలో నంతగా కన్పట్టదు. రసాధీశుడు (1-15)

రసావలయము (1-179) జలధుచే చుట్టబడినది, భూమి

రసావల్లభా- (2-156) రసావరసీరుహాలోచన (3-38)

భూకాంత- రసాస్థలి భూమి (3-26)

రసశబ్దమునకు భూమియను వర్థము నిఘంటువులలో లేదు- అది నానార్థ రత్నమాలలో నున్నది.

ఆహ్లాదనధ్వని సుధాంబురసాఖ్యధాతు
ష్విష్టోరసోఽథ రసనా ధరణీ రసాస్యాత్- 472-శ్లో.

రసశబ్దము స్త్రీలింగమైనపుడు వాలుకకును భూమికిని పేరు.

హోలహలము = హోలాహల రూపాంతరము.

“కల్లలను హోలహల భోజనము గాఁగ. (1-18)

హిమానీ-మంచు హిమానీశుభ్రకీర్తి (3-80)

హిమానీ శుభ్రశౌధంబులో (3-54)

కావ్య విశేషములు

1. 1-12. కుకవినింద పద్యమందు సుకవి ప్రశంసయే హెచ్చు.

2. 1-14. సీ. మహితమూలస్థాన……

గీతము చివరిపాదము- గురుసమృద్ధుల నయిఁదోడు కొండవీడు.

ఇందు గూఢ చతుర్థిగలదు. గూఢచతుర్థి అనగా సీసపద్యమున గీతమున నాల్గవపాదములో చెప్పవలసిన యంశము నిముడ్చుట.

పై పద్యమున, నాల్గవపాదము లేనిచో నీ పద్యము దేనికి వర్తించునో తెలియదు

8. చాటుకవితాస్ఫురణ- రామలింగని చాటు కవితాస్ఫురణ కిక్రింది రెండుపద్యములుదాహృతములు.

ఉ. వాలుక లెన్నవచ్చు నుడువర్గము లెన్నఁగవచ్చు భూరజో
జాలము లెన్నవచ్చు నతిచంచలవార్ధిక కర్ణవీచికా
మాలిక లెన్నవచ్చు బుధమండల కర్ణపుటామృతంబుగా
బాలశశాంక శేఖరుని భవ్యచరిత్రము లెన్నవచ్చునే. (1-64)

ఉ. వాసనలేనిపూవు, రసవర్ణనలేని కవిత్వరేఖ య
భ్యాసములేని విద్య జలజాప్తుడులేని దినంబు చంద్రికో
ల్లాసము లేని రాత్రి కమలస్థితిలేని కొలంకు చూడ వై
లాస నివాసు నాత్మనుఁ దలంపని మూఢులజన్మ మారయన్.
(1-68)

41-142. ఉరిపెట్టుకొని మరణించిన వారు, నీటిలోబడి ప్రాణము పోగొట్టుకొనెడివారు- విషముత్రాగి చనిపోయినవారు- అగ్ని హోత్రమున కాహుతులై జీవము గోల్పోయినవారు- పిశాచ రూపములు ధరింతురు.

8-118) సీ. పా పెనుబాము రెడ్డిగంబునమించి వలయాచ
లావృతక్షితివోలె నలరువాని

ఇది ఈశ్వరుని వర్ణన-

పాము రెడ్డిగము వైచుకొని కూర్చున్న ఈశ్వరుడు చక్రవాళ పర్వతముచుట్టిన భూమివలె నున్నాడు- అని చెప్పబడినది.

“రెడ్డిగము” అనునది ఆసనములలో భేదము-

“ముడుచుకొన్న యెడమకాలి తొడమీది మోకాలు మీఁదుగా, ముడుచుకొన్న కుడికాలి పాదము మోపి, ఆ కాలిని వీపును వస్త్రముతో బిగించి కట్టుకొని కూర్చుండుట-” (శ ర)

ఈశ్వరుడు శేషుని- వస్త్రముపలె- ఈ ఆసనమున, కాలికి వీపునకు బంధించినాడు-

ద్వితీయ ఖండము.

1. రామకృష్ణుని రచనలు

నేడు మనకు, రామలింగ (కృష్ణుని) రచన క్రిందివి మనకు తెలియుచున్నవి.

1. లింగపురాణము 2 ఉద్భటారాధ్య చరిత్ర 3. కందర్పకేతు విలాసము 4. హరిలీలా విలాసము	రామలింగనామముతో వెలయుచున్నవి.
5. పాండురంగ విజయము, 6 పాండురంగ మాహాత్మ్యము. 7. ఘటికాచల మాహాత్మ్యము.	రామకృష్ణ నామముతో వెలయుచున్నవి.

పై వానిలో ఉద్భటారాధ్య చరిత్ర, పాండురంగ ఘటికాచల క్షేత్రమాహాత్మ్యములు సంపూర్ణముగ లభ్యమగుచున్నవి. కందర్పకేతు విలాస, హరిలీలావిలాస పాండురంగ విజయములలో కొన్ని పద్యములు మాత్రమే లభించుచున్నవి, లింగపురాణమునుండి పద్యములు లభించలేదు.

1. లింగ పురాణము

రామకృష్ణుని కృతులలో మొదటిది లింగపురాణము. ఈవిషాడు, లింగధారణ స్వీకరించిన వెంటనే రచించెను- లింగపురాణమున లింగధారణ దీక్షావిధానమంతయు నున్నది. లింగపురాణ రచనను మెచ్చుకొని కవులిట్లు ప్రశంసించినారు.

"ఉ లింగసిద్ధు కల్యాణలింగని, మేచక కంధరుంద్రిశూ
లింగని, సంగశాశిలకలింగని, కర్ధమధూమిత స్ఫురా
లింగని, కృష్ణచేలునిహలింగని నీలకచన్ విధాతృకా
లింగని, రామలింగకవి లింగనికీర్తి హసించు నిచ్చలున్.

ఇది చాలా వ్యాప్తిలోనున్న పద్యము,

ఈ పద్యమును క్రీ. శ. 1650 ప్రాంతము నందుండిన కోడూరి వేంకటాచలకవి తన శివరహస్య ఖండమున దీని నిట్లనుసరించినాడు.

ఉ. లింగనృపాల పుత్రుడగు లింగనృపాలుని శుభ్రకీర్తి శూ
లింగని, శారదాభ్రపటు లింగని, నాకధునీతరంగ సా
రింగని నీలచేలునుహాలింగని మానవ విస్ఫురన్మరా
రింగని పద్మగర్భునిచెలింగనిసారె హసించువెంతయున్

(శివరహస్య ఖండము- సంభవ కాండము అవతారిక)

ఇందువలననీగ్రంథము వ్యాప్తిలోనున్నట్లుమనము భావింపవలెను.

కందర్పకేతు విలాసము

ఈ ప్రబంధము రెంటూరి చిట్టమరసుకు కృతియని తెలియుచున్నది. ఈవిషయము మానవల్లి రామకృష్ణకవిగారు వ్రాసినారు.[1] ఈగ్రంథము లభ్యము కానిపోవుటచే నే విషయము నిర్ణయింప వీలులేదు ఇందుండి నాల్గు పద్యములు మాత్రము లభ్యమగుచున్నవి ఆ పద్యములను బట్టి చూడగా నిది శృంగారరస ప్రధాన ప్రబంధమని తెలియనగును.[2]

ఉ. అక్కమలాక్షిఁ గన్గొనిన యప్పటినుండియు నేనుచెప్పనా
లెక్కడఁజూచిన న్మదనుఁ డెక్కడఁజూచిన రోహిణీ విభుం
డెక్కడఁజూచినం జిలుక లెక్కడఁజూచిన కమ్మతావుల విం
కెక్కడ వెట్ట నోర్వఁగల నీవిరహానల తాపవేదనన్, 425-వ.

ఉ. కామిని చంద్రుఁజూచి మదిగందు సరోరుహగంధి మందిరా
రామముఁజూచి ప్రమానువడు రాజనిభాననసారెకున్ శుక
స్తోమముఁ జూచి రోయుఁ దరుణ బోయ్యాళి కోకిలఁజూచి కంటఁగెం
పామదలీలదాల్చు మదనానలతాప విషాదవేదనన్, 426 వ.

సీ. ఆ రాముసోఁరంత నారంభమే దొడ్డు
శిలలు ద్రవింపంగఁ జేయుననినఁ
జాకోరవార్ష రూ జనకేళి యెదొడ్డు
పేర్చి యంబోధు లుబ్బించుననినఁ

---

1. పూర్వోక్త మానవల్లి రామకృష్ణకవిగారి వ్యాసము- తెనాలికవులు ఆంధ్రపత్రిక సంవత్సరాదిసంచిక, 1914- పుట, 108

2. ప్రబంధ రత్నావళి: 424-428 పద్యములు.

గుణుదేషు కాపోవ కమకృత్య మేదొడ్డ
సృష్టియంతయుఁ జల్ల సేయుననినఁ
వరనిశాకామినీ వాల్లభ్య మేదొడ్డ
వర్ణింప నశక్యతాపూర్ణుఁ డనినఁ—
గీ. దనకు సర్వజ్ఞ శేఖరత్వంబు గనిన
హితసుధాహార వితరణంబేమి దొడ్డ
ననఁగ విలసిల్లె హరిదంత హాస్తిదంత
కాంతివిభ్రమ కాంతిఁ దెలువారి కలదు వైరి. 427-వ.

ఉ. వారిజ! మీన! కోక! యళివర్గ! సితచ్ఛద! సల్లతావనీ
మీరుచిరాస్య మీనయన మీకుచ, మీయలకాళి మీ గతిన్
మీ రమణాంగి మత్ప్రియను మేయగతిన్ విరహాతురాననన్
మీరును వారు మీరు మఱి మీరును మీరును మీరు
మీరునుక్. 428.

ప్రభాకరశాస్త్రిగారు పై నాల్గు పద్యములు మాత్రముదాహరించిరి కాని రామకృష్ణకవిగారు కుమారసంభవము ప్రథమభాగము లఘుటీకలో - కందర్పకేతు విలాసమునుండి యీ క్రింది పద్యము ముదాహరించినారు

మ. లలితాస్యాంబురుహంబు, నీలకచరోలంబంబు, నేత్రాసితో
త్పలములై ప్రవన కోక మోష్ఠవిలసద్బంధూక ముద్యత్కటీ
పులినంబుద్గత చిత్తజాత రసవాఃపూరంబు ప్రాణేశ్వరీ
జలజాతాతము నొచ్చి యాడక మనోజాతానలం బారునే
(చూ. కుమారసంభవము ప్రథమభాగము ముద్రణము. 1909)
ఇందువలన నిందులభించిన పద్యములై దని గ్రహింపవలెను.

హ రి లీ లా వి లా స ము[1]

కందర్పకేతు విలాసము తరువాతి కృతి హరిలీలావిలాసము- ఇదపాటి జగ్గన- దీనినుండి పద్యము లుదాహరించుచు, నిది తెనాలి రామలింగయ్యది అని చెప్పుటచేత నిందలి గద్యమందు రామలింగకృత మేయని యుండుననుట నిశ్చితము.

జగ్గన యిందుండి 21 పద్యముల నుదాహరించుటచేత నిది చాల పెద్ద ప్రబంధమని చెప్పనొప్పును. లభ్యములైన పద్యములనుబట్టి

చూడ నిందు సాకేతపుర వర్ణన ముండుటవలన, నివి రామావతార లీలను వర్ణించునవిగా నుండవోలును ఇట్లే దశావతార లీలలను వర్ణించు నీకృతికి, హరిలీలావిలాసము అనుపేరు రామలింగకవి పెట్టి యుండవచ్చును. ఈ పేరు నిశ్శంక కొమ్మన శివలీలావిలాసము నుండి గ్రహించెననుట నిర్వివాదము.

రామకృష్ణుని కీ రచనయందు మిక్కిలి మక్కువ. అందుచే రెండుపద్యముల నిందుండి తన పాండురంగ మాహాత్మ్యమున. దీసి కొన్నాడు. మొదట నిందుదాహరించిన పద్యములను వివరించి యాపై పాండురంగ మాహాత్మ్యమున నున్న పద్యములను గూర్చి తెలిపెదను.

హరిలీలా విలాసము[1]

తెనాలి రామలింగకవి

పు ర వ ర్ణ న[2]

క. పురనిధి రక్షకునై ఫణి
పురము వెడలి వెట్టికట్టి బొంగారు ఫణా
ధరపరివృఢు కరణి దనరుం
గరమగు ప్రాకారవలధి కడునచ్చెరువై. 1

ఉ. పున్నమచందమామఁ బొరపుచ్చి సుధారస మొయ్యఁ జిల్కుచున్
సన్నముగాగ నూఱి ఘనసారమునం బ్రతిపాక మిచ్చి మీఁ
దన్నెఱయంగ జల్కిన విధంబున వెన్నెలగాయ నవ్వరిన్
నున్నపుమేడ లభ్రపదచుంబి శిరోగృహరాజి రాజిలున్, 2

---

1. నిశ్శంక కొమ్మన క్రీ శ. 1485 ప్రాంతమున రచించిన శివలీలావిలాసము ననుసరించి. రామలింగకవి- హరిలీలావిలాసము అను పేరు పెట్టినాడు.

2. ప్రబంధరత్నావళిలో- పద్యములు వరుసగా నున్నవి. నేను వానిని వశ సాంకేతముల క్రింద వివరించితిని. (437-458 ,వ)

చ. సరసీ దళత్సరోరుహానసార పరాగ పరంపరా పరి
స్ఫురిత సువర్ణవర్ణమును బూనిన దిఙ్ముఖహంసనాదమే
దురమునై యగర్త కనుదోయికి పండుగ సేయఁ బ్రోయఁ ద
త్పురవరలక్ష్మి యొప్పుడును బూనెడు కాంచన కాంచి తోరా
యనన్. 3

బ్రాహ్మణులు

ఉ. వేదపురాణ శాస్త్రములు వేడుకవిద్యలు, సర్వయజ్ఞ సం
పాదనశక్తి నిత్యనిరపాయవిధి ప్రతిపాలనంబు దా
రాదిమతత్త్వముం గనుట, హస్తగతామలకంబుగంట ధా
త్రీ దివిజావతంసముల కిందము మప్పురిగల్గు వారికిన్, 4

క్షత్రియులు

ఉ. ఏటి మహానుభావుడిహ హా జమదగ్ని తనూజుఁ డేడు ము
మ్మాటులుగాని శత్రుమదమర్దన దక్షుడుగాడు గోత్రమే
మాటుగఁ జేత, తల్లిమెడ ద్రుంచెగదా యని యూసడింతురా
గాటపు వంతగాండ్రు కులగణ్యుల గణ్యులు పుణ్యులప్పురిన్. 5

వైశ్యులు

చ. యుగములు వేయువోవు నొక యుద్దరువుల్ గణుతించు నంతకే
యుగములు లెక్కచెల్లఁ బోరినున్నధనంబు మితింపనమ్మహా
యుగ శతకోటులేగు నితరోన్నత వస్తువులెన్నఁ గిన వె
ల్తిగ నలకాధినాథులు గదే పురిలోపల వైశ్యపుంగవుల్. 6

శూద్రులు

ఉ. ఆకరివేల్పుసామి చరణాబ్జములన్ జనియించినారు మం
దాకిని తోడునీడలయినారు నిజంబుగఁ గమ్మగట్టి దా
మై కమనీయ కీర్తిమహిమాతిశయంబున మించినారు శ
క్రాకృతులద్రి ధీరులు ప్రభావులు మాన్యులు శూద్రులప్పురిన్ 7

స్త్రీలు

సీ. ముదురుఁ జీఁకటి మన్నెమూఁకకుఁ గైజీత
మొనఁగు కుంతలముల యొప్పు వెలయఁ
బండువెన్నెల రాజు బంటుగా నేలు చ
క్కని మొగంబుల నిక్కుగని భజింపఁ
బసిఁడిగ్రేఁటిని చేపట్టు కుంచము చేయు
జిగిమించు చన్నుల బిగువు నిగుడ
గబ్బి తమ్మెనిక దొర గారాముగాఁగ మ
న్నించు వేనడవుల నేర్పు మెఱయ
గీ. యూరువుల గాడు రంభమై యొఱపుఁ దమ వ
శమ్ముఁ గావింపఁ బదనఖ చయముగాదు
విలసమాంబార పాటింప వీటఁ బద్మ
పత్రనేత్రలు చాల చూపట్టుచుండ్రు
సీ. వలమూల చంపకోత్పల మాలికాది సం
గ్రథన చాతురి చెలి కవులఁ బోలి
దళము గెలిచిన మాత్రమున మాలు కొల్పునే
ర్పున తాదపీరుల పొలుపు దెలిపి
ఖండితత్వమున రాగములగల వల్లకా
వలిగోయుటల వేశ్యావలపు నెఱపి
పలుకావులకని యెత్తులు వచరించు పెం
పున జూదరుల తేవ పౌఱమఁజేసి
గీ. తమనిజాంగ మరీచులు తత్తదన్య
పుష్పములసాటి నిక్కంపుఁ బువ్వు లమరు
చేరఁ జేర్కొను పౌరుల గేరిగేరి
నవ్వుదురు పుష్పలావికానలినముఖులు, 9

ఏనుఁగులు

సీ. మదభిన్నకట గళత్కాక్తి కరంబులు తొట
తొటరాల మస్తవిధూననముల
ఆనమత్కులంబులగు పదక్రమముల
ఘణ ఘణం కృతి నాభిఘంటలులియఁ

కీర్తిచంద్రికల యాకృతి దట్టమై ధళ
ధళఁ బర్వదంత కుంతముల రుచులు
పుష్కర ఫూత్కారముల సకాలపు వాన
కారుచెల్లఁ దమకార కురియఁ
గీ. దమకుఁ బరవాహినులలోను దలిరుఁ దొచ్చి
క్రీడలాడుట యుచితంపు జాడలఁగఁ
బెనగి సరయూ జలంబుల సరస లీలఁ
గ్రాలఁ జనుచుండు సవ్వారి గంధకరులు.

గు ఱ్ఱ ము లు

ఉ. చంగునదాఁటు ధే యనిన సప్తసముద్రములైన వేగమే
గెంగుదియింప నిల్చు నడుగెంటనె శస్త్రనిపాత ధీరతన్
సంగర రంగవీథిఁ దమస్వామికి గెల్పు ఘటించునట్టియా
తుంగతరంగ రత్నములు తొంటి హయాకృతి శాగ్గి
పుట్టువుల్

ప్రా భా త మా రు త ము

చ. తెలతెలవాఱ బొయ్యన నరుదెంచు నిశాంతర కాంతకాంతలం
చెలువల కింపుగా మెలఁగుఁ జెక్కులఁగూరిన ఘర్మకణంబు
వలిసనరసంబుగా జడియ వాడిన పెజ్జలమీఁద బ్రాఁకిరుల్
దొలఁగఁగఁజేయు మూడిగపుఁ దొయ్యలులంబలె వేగు
దెమ్మెరల్

రా జ న గ రు

సీ. వినుత మాణిక్యనందన మాలికాకాండ
కల్పిత కోహితాకార రేఖ
జాలకానన నిత్యధాలోల వాసనా
గరుధూప పోషిత కంధరాళి
చంద్ర శాలాభిగర్జన్మృదంగధ్వాన
విరచిత పరిఘోష విభవలహరి
సంభోగ సంరంభసమయ విచ్ఛిన్నము
క్తాహారమణి కృతకర కనికర

గీ. మదనమద భార మంథర మత్తకాశి
నీ దృగంచల సంచిత నిబిడ చంద
లాంధకారల్లజయునై యిలా వివక్త
వర్ష యగు నొప్పుఁగాకుత్థ్న వంశనగరి. 13

గృహదీపములు

గీ. భాను శశిమండలంబులలో నడంచి
యిరులు పెనువాన గురియుచు నేపుచూపు
రాత్రి వర్షర్తువునఁ బుట్టెఁ బ్రతిగృహాశ
రములఁ బటు దీప వైడూర్య రత్న సమితి. 14

సాంధ్యరాగము

ఉ. రాసి సహస్రభాను ఫణరత్నము సెల్లనుఁబోవఁ దన్నుచున్
పాసర భోగిరాజ ఫణివైరి శరున్వడి నొక్కినక్కుగాఁ
జేసినఁ గ్రమ్ము తద్రుచిర శీకరపూర విజృంభణం బనం
గా నముదగ్రతం బొలిచెఁ గ్రమ్మి జపోపమసాంధ్య
సూర్యాస్తమయము రాగముల్. 15

ఉ. ఎంతయురాజు తోడ పగ రేచెకొదవో మధు ప్రసక్తియ
భ్రాంతమగల్గు తమ్ముల ప్రచారముగాదని చూడనోడి దే
శాంతరమేగె నాఁగ వనరాశిఁ బతంగుఁడు దాఁగెనట్టి వృ
త్తాంత మెఱింగి సిగ్గొలపినట్టులఁగందె సరోరుహాంబులున్. 16

నక్షత్రములు

గీ. ఉడుపథం బనుమును దోసతోడిను యూడఁ
దామరస బంధుఁడను వండుతకకుఁ దావె
విశ్రుతి గనుపింప కనువట్టు విత్తులనఁగఁ
దనరె నెఱసంజఁ గెంపగు తారకములు. 17

ఉ. కాలధనంజయుండు తనుగాంచి దివాకరమత్స్యయంత్రమున్
గీటడలించి సంధ్యయను కృష్ణ నదంచిత రూపవిభ్రమ
శ్రీలలితాంగినిం దగవరించి తమోమయ ధార్తరాష్ట్రభూ
పాలక సేనచేయు సిత భల్లములోయనఁ జర్వెతారకల్. 18

చంద్రాస్తమయము - సూర్యోదయము

సీ. నీరింకఁ దొడఁగె వెన్నెల మానికంబుల
వేఁడి రాతూఁపుల విడిసెవహ్ని
కలఁగె జీవంజీవముల నిండుమనసులు
జక్కవ పులుఁగుల జాలివదలెఁ
గనుమూసె కుముదశాసన విభావిభవంబు
శ్రీలక్ష్మి నిలిచె రాజీవపీఠి
హాజువాఱఁగఁ జొచ్చె వరుణుని దిక్కువ
నేర్పడి దీపించెఁ దూర్పువలన
గీ. తారలుడివోయె వికసించెఁ దరులవిరులు
చంద్రికలు గందె కొలఁకులు చాలఁదేఱె
దీపరుచి డాఁగె తలసూపె దేవకెండ
చందురుఁడు వ్రాలె, పొడిచెఁ గంజాత హితుఁడు.

వంటకము

ఉ. ఆలఘృతంబు వేఁడియగు నన్నము నుల్పిన ముద్దపప్పు క్రొం
దాలిపుకూర లప్పడము ద్రబ్బెడచారులు పానకంబులున్
మేలిమి పిండివంటయును మీఁగడతోడి దధిప్రకాండమున్
నాలుగు మూడు తోయములు వంటలు గంజదళాక్షి
పెట్టఁగన్ 20

మ ధు పా న ము

చ. పరములపొందు గల్గనఁగఁ జాలి బహూన్నతచారు శాఖలం
బెరిగి మహోద్విజావవము పెర్మినిజాయతిగాఁ దనర్చి ని
ర్భర జనతావనంహరణ పాత్రములయ్యు మహీజవాటికల్
పురివెలినిల్చె మేటియు నపూఁజఁడగున్ మధుపానుకూలతన్. 21
హరిలీలా విలాసమునుండి రామకృష్ణుడు పాండురంగమాహాత్మ్య
మున గ్రహించినవి–

అశ్వ వర్ణము

ఉ. చంగునదాటు ధేఘనిన సప్తసముద్రము లైన వేగశా
గెం గుదియింప "నిల్చు నడుగెంటవె" శత్రుపు పాత ధీరతన్
సంగరరంగవీథిఁ దనస్వామికి గెల్పు ఘటించునట్టియు
త్తుంగ తురంగ రత్నములు తొంటి హయాకృతి శార్ఙ్గి
పుట్టువుల్. (486 ప)

పాండురంగ మాహాత్మ్యము నందలి యీ క్రింది యశ్వవర్ణనము చూడుడు.

ఉ. తెరలక క్రమ్మరించు "నడుగెంటవె నిల్చు" నొకింత నూఁకినన్
శరనిధులేడు దాఁటుమెయి చాచి చివుక్కున, నుక్కు మీఱి సం
గరమున గాయమైన వతిఁగాచుఁ జలింపక, తత్పురిహరుల్
హరిహయు మాపుమున్ దిగిన యంబుధి జేవున వచ్చె
నోజుమీ. (1–114)

రెండును అశ్వ వర్ణనములే. 'అడు గెంటవె నిల్చు' అను పది రెండింటికి సమానమే భావములు సమానమే– అయినను పద్యభావ విన్యాసమున మొదటి దానికంటె రెండవది యే ప్రౌఢత చూపుచున్నది

ప్రభాత మారుత వర్ణన

చ. తెలతెలవాఱ నొయ్య నరుదెంచు నిశాంత రతాంతకాంతలా
చెలువల కింపుగా మెలఁగుఁ జెక్కులఁగూరిన చూర్ణ కుంతలా
వళిసరసంబుగా జడియు, వాడిన సెజ్జలమీఁది ప్రావిరుల్
దొలఁగఁగఁ జేయు నూడిగపు తొయ్యలులంబలె వేగు
దెమ్మెరల్. (ప 487)

పాండురంగ మాహాత్మ్యము నందలి ప్రాభాత మారుత వర్ణనము.

చ. [1]తెలతెలవాఱ నొయ్య నరుదెంచి, నిశాంత రతాంత కాంతలా
చెలువల కింపుగా మెలఁగి, చిక్కులగూడిన చూర్ణ కుంతలా

---

1. అకాడమీ ముద్రణము– రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారి పరిష్కరణము.

చళి సరళంబుగా జడిసి, వాడిన నెజ్జలమీఁది ప్రావిరుల్
వ్రాలఁగఁ బ్రభాతవాయువులు దోఁచు (ద్రోఁచు?) బురిం
బరిచారికా కృతిన్, (1-119)

పుటయడుగున పాఠభేదములలో 10 చెక్కుల ముద్రి. అని కలదు.

ఈ పద్యమున రామకృష్ణుడు నాల్గవపాదము కొంచెము మార్చి నాడు. ఊడిగపు తొయ్యలి "పరిచారికాకృతిన్" అన్నాడు. కాని రెండు పద్యములలో కొంత భేదమున్నది. పాండురంగ మాహాత్మ్యము నందలి పద్యమున క్రియలు క్త్వార్థకములుగా నున్నవి. హరి లీలా విలాసమున పద్యమున కాలవివక్షలేకుండ, సర్వకాలములయందు ఆ క్రియ జరుగునని సూచితమైనది.

తెల తెలవారగానే పనిమనిషి వచ్చి, ఇంటివారి కింపుగా మెలఁగి ప్రక్కలను దులిపి, యిల్లు సమ్మార్జనము చేయుట నేడును మనము చూచు చుండినదే- రామకృష్ణు డీ పద్యమున ఆ ఊడిగపు తొయ్యలినే వర్ణించియున్నాడు-

పరిచారికకు "ఊడిగపు తొయ్యలి" అనుట రామకృష్ణుడు సంస్కృతమును తెనుగు చేయు నేర్పు సూచించును. ఇట్లే ప్రభాత వాయువులకు వేగుదెమ్మెరలు "చిక్కులగూడిన...సరళంబుగా జడిసి-" అనుట కన్న "చెక్కులఁ గూరిన ... సరసంబుగా జడిసి" అనుటయే సరసము.

ఈ పద్యమున నింకను వొక విశేషము- పురవర్ణనలో మారుత వర్ణనము, నన్నెచోడుని కుమారసంభవముతో ప్రారంభమైనది. కవు లందఱును, వాయువును, 'గంధవహుడు', 'మందానిలుడు', పవనుడు 'కోడెగాడ్రు' అని పుల్లింగ వివక్షచే వర్ణించిరి. కాని యిందు రామకృష్ణుడు వాయువునకు స్త్రీత్వము ఘటించుట చిత్రము-

సాధారణముగ కవులు తాము ప్రథమముగా రచించిన కృతుల నుండి తరువాతి తమరచనలలో పదబంధములను, పద్యములను నుపాహరించుకొందురు. వీనినే స్వసంవాదము లందురు. తిక్కన నిర్వచ నోత్తర రామాయణము నందలి పద్యములను భారతమున నుద్ధరించుట సారస్వతేయులకు పరిచితమే. అట్లే రామకృష్ణకవి హరిలీలావిలాసము

నుండి పద్యమును పాండురంగ మాహాత్మ్యమున మార్పుతో సంధానించెను.

దీనినిబట్టి 'హరిలీలా విలాసకర్త' పాండురంగ మాహాత్మ్యము కన్న ముందని గ్రహింపవలెను.

హరిలీలా విలాసమునందలి యీ క్రింది పద్యమును జూచి మంచి తిమ్మకవి తన సర్వలక్షణసార సంగ్రహమున 'బింబవడి' కి లక్ష్యముగా నుదాహరించి యున్నాడు-

ఉ. అక్కఱనేల్పుసామి చరణాబ్జములన్ బచరించినాడు కుం
దాకిని తోడునీడయి యున్నాడు నిలింపుగఁ గర్మకట్టి జా
హ్నవి కమనీయకీర్తి మహిమాతిశయంబున మించినాడు భ
ద్రాత్మకులద్రి ధీయుతులు బ్రహ్మాదులు మాన్యులు కూర్మి నవ్వరిన్.

(పుట 188)

ఈ పద్యము ప్రిం. క. లో 420 వ పద్యముగా నున్నది.

పై లక్ష్యమునుబట్టి తిమ్మకవి కాలమునాటికి అనగా క్రీ. శ. 1740 నాటికి ప్రచారములో నున్నదని తెలియుచున్నది.

పాండురంగ విజయము

హరిలీలా విలాసము తెనాలి రచితమైనప్పటి పాండురంగ విజయము-

1) ఈ గ్రంథమును తెనాలి రామకృష్ణకవి రచించినట్లు తొలుత తెలిపినవారు బ్రహ్మశ్రీ కవిచరిత్రకారులు గురజాడ శ్రీరామమూర్తిగారు[1] వారి వాక్యము క్రింద నుదాహరించబడుచున్నది "ఈతడు నియోగి బ్రాహ్మణుడు. శుక్లయజుశ్శాఖలోని వాడు. ఇతడు తన వంశమును గూర్చి పాండురంగక్షేత్ర మాహాత్మ్యములోఁ గొంత చెప్పియున్నాడు.

1. ఆంధ్ర పంచకావ్య కవుల చరిత్రము. 12 తెనాలి రామకృష్ణ కవి. (1893) (పుట 198) ఈ నాడు గురజాడ కవిజీవితములను పుక్కిటి పురాణముగా పరిగణించుట వాఙ్మయ చరిత్రకారులకు పరిపాటియైనది. తెనాలి రామకృష్ణ కవినిగూర్చి వారు వ్రాసిన విషయములే, తరువాతి చరిత్రకారులకు ఆధారములైనవి. (చూ. తెనాలి రామకృష్ణుడు; అతని సమకాలికులు భారతి-1941)

ఉండుట విశేషమగు వృత్తాంతమే యైనను "పాండురంగ విజయము"ను గ్రంథము నుండవచ్చును. కాని యీ గ్రంథ మాముూలాగ్రముగ దొరకుటలేదు. నాయిత్రు లా గ్రంథములోని కొన్ని యాశ్వాసములు మాత్రమే చెప్పుచున్నారు" అట్లు వ్రాయుటచేత గాదు. ఉదుండి కొన్ని పద్యములు చాటువులుగా నుదాహరించి, "ఇవి పాండురంగ విజయములోనివిగా కూడ తెలిపినున్నారు. కావున నీ కృతి కాను కృష్ణుండే.

దశావతార పద్యములు

2) శ్రీ రామకృష్ణశాస్త్రిగారే తొలుత నేతు వ్యాప్తిలో నున్న దశావతార పద్యములను రామకృష్ణకవి రచితములుగా నిర్ణయ ప్రకటించినారు.

"ఎప్పుడు దశావతారములు పద్యద్వయంబున వర్ణించె వాసం బాచిన నీతని సంస్కృతి సాహితీ పటిమయు, సమాసకల్పనలోని ప్రజ్ఞయు నిర్ణయింపను"గాన వాని నీక్రింద వివరింతము (పుట 240-241). పద్యములు చికటి-

ఈ పద్యములలో నేకసమాసము లుండుటయు అను ప్రాసు తెలుగు పదముండుటయుం జిత్రము. (పుట 241) యీ పద్యములు ఎల కూచి బాలసరస్వతి కృతమని కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రి గారు చాటుపద్య మణిమంజరి ప్రథమభాగము ( ) న తెలిపినారు.

గురజాడవారు దశావతార పద్యములను, పాండురంగ విజయము లోనివే యని చెప్పలేదని పై నియుదాహరించిన వాక్యములే తెలుప గలవు, అయినను- అవి పాండురంగ విజయములోనివే యని యీ క్రింది "దశావతార పద్యటీక" తెలుపుచున్నది.

దశావతారములు, సటీకము. పై పేరున, ఈ దశావతార పద్యములు- మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమున నొక తాళపత్ర గ్రంథమున గలవు (గ్రంథసంఖ్య R 5453) ఆ గ్రంథ గద్యాయం దిట్లున్నది,

"ఇది శ్రీవత్సగోత్ర పవిత్ర శ్రీమ దావస్తంబసూత్ర శ్రీమద్రఘు నాథభట్టరాచార్య కృపాపాత్ర, శ్రీమత్కోదండరామాచార్యవర్యపుత్ర,

దుర్వాదిగర్వలతాలవిత్ర, శ్రీమద్భాష్యాది గ్రంథప్రవర్తకాధ్యయనాధ్యాపన విరచిత కృష్ణమాచార్యగోత్ర విరచిత ప్రబంధ పండితమండలీదుర్విభేద్య తాత్పర్య పర్యాయ పిచండిల పాండురంగ ప్రబంధ మధ్యనిధేయ హృద్యతమ దశావతారికా పద్యమాలికా టీకా నిగూఢార్థ చంద్రికా కర గ్రాసా సమాప్తా"[1]

పై టీకయందు దశావతార పద్యములు పాండురంగ విజయమున నున్నవని తెలుపుటేగాని అవి రామకృష్ణ కవికృతములని తెలుపుటయు కవివని నిశ్చయపఱచుటయేగాక, అవి పాండురంగ విజయస్థ పద్యము లని నిర్ధారణ చేయుచున్నవి. కాని ఆ తాళపత్ర ప్రతి యేనాటిదో తెలియలేదు.

ఇది చాటువేయైనను నిది పాండురంగ విజయమున రామకృష్ణ కవిచే యున్న మాటకు బలమొసంగుచున్నది [2]

పై యుదాహరణము దశావతార పద్యములు, పాండురంగ విజయములోనివని స్పష్టము చేయుచున్నది గాని, పాండురంగ విజయము తెనాలి రామకృష్ణునిదే యని చెప్పుటకు నీ గద్యయందే యాధారము లేదు-

3) పాండురంగ విజయము లోనివని పద్యములుగా, పై దశావతార స్తుతి పద్యములు చెప్పఁబడుచున్నవి- ఇక, వీనికిని రామకృష్ణుని

---

1 ఈ దశావతార పద్యటీక - టీకా ప్రతి పూర్వోక్త ఘటికాచల మాహాత్మ్య పీఠిక 6వ పుటలో నుదాహృతమైనది. ఈ దశావతార టీక-కృష్ణమాచార్యుల నిగ్గులేమి యే "గూఢార్థ గాంభీర్య చమత్కారిక" యను గ్రంథమున క్రీ శ 1898 లో ముద్రిత మైనది. ఇంకే "పద్యరత్నాకరము ... " ఇది నా జనకులు సుందరము పంతులుగారి పుస్తక భాండాగారము లోనిది. నేడు శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయ పుస్తక భాండాగారమున నున్నది.

2 ఈ చాటువు రామకృష్ణ కవిదిగాఁ జెప్పఁబడును. అటులైనను పాండురంగ విజయము తెనాలి రామకృష్ణకవిదిగా తెలుపును-అంతే.

కృతులను, పోలికలున్నా, రేక భావానుసరణములున్న యద్భుత కృతి రామకృష్ణునిచేఁబడి ... చెప్పుట ... గలుగుచున్నది-దీని యీ దశావతారస్తుతి పద్యము లెట్లు ... కృష్ణుడుని చూతము-

బాలకాండలోని ... భవమున దశావతార పద్యములు నవ నొకండు గలవు. ఇందు బలరామునిని, కృష్ణుని వేఱు వేఱు పద్యములతో స్తుతింప బడినారు-

బలరాముడు

మ. కరిపూరుద్ధతదేశ లాంగలవి భగ్న ప్రాకారాదర్శ
ఖరిసాద ప్రసార మృతిమ్రుద ... గావ్యాకృత ... సూ
కర పీరికృత ప్రిష్ఠ తాడిత ఘనగాఢాధి గూఢ స్థిథి రా
ట్పరిణ్ణ స్త్రవశ హూంకృగామోక్షహుంభ్రుహ్మాన్ స్తు తస్త్స్యముసున్

కృష్ణావతారము

మ. అతిదోః పీడిత కర్కశీభవిత కంతాభత్ర్య దుద్ధత్వ ధూ
ర్తశృగాతర్త భృధాంగ సంకటికరగో గా భర్తృ ప్రోత్సాదిత
క్రతుభుగ్గ్రాహ్యా గ్రహాశ్మగ్ఘ క లాధర్మ స్తవమైయావత ని
వృతన త్రాంతిక సందర్శ ... బ్రహ్మన్ స్తు మస్త్యానుసున్-

ఇట్లు, బలరామ కృష్ణులకు రెండు పద్యములు వేఱు వేఱుగ నుండి పదికొండు పద్యములైనను, దివి దశావతార పద్యములే యని స్వవ హ్యాకమగు చున్నది ... అందుచే సాహిత్య విమర్శకులకు సందేహము గలిగించినది-

కాని రామకృష్ణుడి దశావతారస్తుతి శ్రీనాథుని బోలి వర్ణించి చేసినాడు- శ్రీనాథుడు కైవలపు శైలి-బలరామ కృష్ణులను వేఱు వేఱుగా వర్ణించినాడు. శ్రీకృష్ణ నైషధపద్యములలోను, (8-181-185) బలరాముని ఒక్క పద్యములోను (8-186) స్తుతించి, ఆ యవ తారైక్యమును గూర్చి యిట్లు చెప్పినాడు-

క. బలరామ కృష్ణ నామ్ములఁ
దెలుపు పటుప్పునై క దివ్య తేజంబులతో
నిలమీద నవతరించిన
జలజాక్షుని వెఱులు కర్మ సాకత మొదవఁగున్. (8-187)

ఇట్లుచెప్పి- కల్కి అవతారమును-

జ్ఞాన కర్మేంద్రియోపాధి సంప్రభూత
దశ మహాకల్మషీభూత దశ కళాంకు
దశమ దివ్యావతారు సత్యాంత నిజపతిఁ
కల్కిదేవుని నెమ్మిఁగొల్తు కైటభారి (8-141)

కల్కి. అవతారము స్పష్టముగా దశమావతారమని చెప్పుటచేత బల రామ కృష్ణులు వేఱువేఱుగా పట్టితమైనను ఒకటే యవతారముగా పరిగణింపవలెను- రామకృష్ణకవి త్రిశాఖ ననుసరించి బలరామ కృష్ణులను, పాండురంగ విజయమునను వేర్వేఱుగా స్తుతించి, పసువాని రచనలైన పాండురంగ మహాత్మ్యమున ఘటికాచల మహాత్మ్యమున- వారిరువురేకావతార మకుటకలశ- బలరామునకు శ్వేతమును గాసున బలరామునే స్తుతించి శ్రీకృష్ణుని విడిచి పెట్టినాడు- అదిరహస్యము.

ఇందువలన రామకృష్ణకవి కృతులు మనమెంత జాగరూకతతో సధ్యయనము చేయవలెనో తెలియగలదు- దీనిని కనిపెట్టలేక- ఘటికాచల మాహాత్మ్య పీఠికాకర్త లిట్లు వ్రాసిరి.

"శ్రీమహావిష్ణు సంపూర్ణావతారములు రెండింటిలో కృష్ణావతార మొకటి యైనప్పుడు, తాను కృష్ణభక్తుడై యుండి దశావతారములతో కృష్ణావతారమును రెండు వైష్ణవ గ్రంథములలోను రామకృష్ణుడు స్మరింపకుండుట యొక వింత"[1]

బలరాముని స్తుతించిన శ్రీకృష్ణుని స్తుతించినట్లే- అందువలన రామకృష్ణకవి కృష్ణస్తుతి ప్రత్యేకముగా రెండిటియందు చేయలేదు-

దశావతారస్తుతులు, పై రెండు గ్రంథములలో నొక్కొక్క వర్ణనయందు మాత్రమే యున్నట్లు పై పీఠిక తెలుపుచున్నది కాని యదిసరికాదు-పాండురంగ మాహాత్మ్యమున దశావతారస్తుతి-మూడు మాఱులు చేయబడినది. వీనిలో రెండు నొకచోట యున్నవి-[2] కావున

1. ఘటికాచలమాహాత్మ్య పీఠిక, 75 పుట అకాడమి ముద్రణము సంపాదకుడు డాక్టరు కేతవరపు రామకోటిశాస్త్రి.

2. ఈ దశావతారములను గూర్చి నేను వ్రాసిన వ్యాసము చూడుడు- పరిశోధన- బుద్ధజయంతి సంచిక- (1957)

నా స్తుతులు మూడు. మొదటిది ద్వితీయాశ్వాసమున- 58 నుండి 65 పద్యము వఱకును దశావతారస్తుతి, రెండవది దీని వెనుక నీ క్రింది సీసపద్యమున గలదు మూడవది తృతీయాశ్వాసము 102 పద్యము రెండవది-

సీ. నీటిలోఁ జిపుకక నిలిచి క్రమ్మరుపూని
కఠిన కర్పరపుఁ జొక్కాను నిగుడు-
దంష్ట్ర నెత్తిన మహీతలపు గాడుపుఁజీర
యూరు దారు కలవయం దుదయమగుట
పరుఁకు తన కట్ల బలిమిఁజూపు విధంబు
పులిమిన నెత్రు గుగ్గిలపుఁజూన
ద్వీపాంతరమునకుఁ దెగువరయ్యెఁ జను పెంపు
చేముట్టు నాగంటి జీని తగులు,

గీ. సాగ లా గతమూలిమి శాస్త్రకరణి
వల్గువల్గన చిత్రభావనము గలుగు
నిన్నుఁ దరిచేసి భవవార్ధి నిస్తరించి
దరిఁ దఱియుచున్నఁ గలదె మోహము మురారి. 66-వ

ఈ పద్యము బహుగంభీరమైనది. భావవిస్తరణకు చోటులేదు- అవతారములను మాత్రము తెలుపుదును-

మొదటి పాదము-

మొదటి దళము	నీటిలో నిలుచుట-	మత్స్యావతారము
రెండవ దళము	కఠిన కర్పరము	కూర్మావతారము

రెండవ పాదము-

మొదటి దళము	దంష్ట్ర నెత్తుట	వరాహావతారము
ద్వితీయ దళము	దారుకలనోద్భవము	నృసింహావతారము

మూడవ పాదము-

మొదటి దళము	తనకట్లబలిమిచూపుట	వామనావతారము
రెండవ దళము	పులిమిన నెత్రు	పరశురామావతారము

పొల్లికే ప్రాథము-

మొదటి దళము ద్వీపాంతరమునకుజనుట రామావతారము
రెండవ దళము వాగంటి జీని జలరామావతారము

గీ. మొదటి పాదము పోగతాగమము బుద్ధావతారము
రెండవ పాదము వల్గువల్గనచిత్రధావనము కలికిఅవతారము,

మూడవది- తృతీయా శ్వాసము- 103 పద్యము.
నిగమశర్మప్రపద్య కథతో సంసారము- అను ఘట్టము-

సీ. ఒక యింత తెప్పవేయక చూచుఁ జెలువారిఁ
దలగొట్టుకొని దుఃఖజలధి మునుగు
నిలము తెలుపుమందు పృథివిలోఁ బాఱఁదాఁటు
సమధిక స్తంభోద్భవము గమించుఁ
దిరియువాఁడును బోతె దెసలకుఁ జెయిజాచుఁ
దొరగు నప్రాంబుధిఁ దొప్పదోఁగు
"హా"పోయితేయని యఱచు భార్య గుఱించి
బహువిధారావ క్తి భ్రాంతిఁబొందుఁ

గీ. చేరఁగారాని దర్శన స్థితి వహించు
బాడబస్ఫూర్తిలో గొన్న పగిదిమండు
దానవారాతి కాఁబూని తదవతార
దళకమును మున్నె కాల్చెనా ధరణిసురుఁడు,

ఇందుస్పష్టముగా దానవారాతియవతారదళకమని చెప్పియున్నాడు.

మొదటి పాదము-

మొదటి దళము- తెప్పవేయక చూచుట- మత్స్యావతారము
చేప అనిమిషవ - తెప్పపాటులేనిది-

రెండవ దళము- తలగొట్టకొని జలధి కూర్మావతారము
మునుగుట

తాబేలు తలకొట్టుకొనుచు నీటమునుగును

రెండవ పాదము-

మొదటి దళము- పృథివిలో బొరబాఱుట- వరహావతారము
వరాహము-భూమిలో బొరియలు చేయును.

రెండవ దళము- స్తంభమున నావిర్భావము నరసింహావతారము

మూడవ పాదము-

మొదటి దళము- తిరియుట భిక్ష వేయుట వామనావతారము.

రెండవ దళము- అమ్మలంబులంబుధి దోగుట- పరశురామావ
తారము

నాల్గవ పాదము-

మొదటి దళము- భార్యనుగూర్చి యేడుచుట- రామావతారము

రెండవ దళము- బహువిధారాసక్తి- కృష్ణావతారము

గీ. ప్రథమ పాదము- చేయగారాని దర్శనస్థితి- బౌద్ధావతారము

ద్వితీయ పాదము- బాధకస్ఫూర్తి- కల్కి అవతారము

ఈ పద్యమునను రామకృష్ణుని రచనా ప్రౌఢిమ యెంతటిదో తెలుపును-

ఇందు నిగమశర్మ మానసికస్థితి మానవచేష్టా దశావతారములుగ వర్ణితము-

1. రెప్పవేయక- అదేపనిగా దేనిపైన చూచుచుండుట.
2. తల కొట్టుకొనుట.
3. బలమున్నసందు లోనికి పోవుచునుండుట.
4. స్తంభమువలె నిశ్చేష్టత వహించుట.
5. తనకు కావలసినది భిక్ష పెట్టుదనని దిక్కులకు చెయిచాచుట
6. ప్రళయస్వనము గూర్చి ఉచ్చరించుట
7. ఏ భూమిపైనను పొరలుచుకొనుట.
8. ఏమి చేయుటకు తోచక మౌనముగా నుండుట.
9. వ్యాకులతతో దుఃఖము బడబానలమువలె రగుల్కొనుట.

ఇచట రామకృష్ణుని నిశిత మనస్తత్త్వ పరిశీలనము- వ్యక్త మగుచున్నది. ఇది నిగమశర్మ చరమదశ- అహోబల నరసింహుని దర్శించినాడు- అట్టే, ఆ నృసింహవిగ్రహమును ధ్యానించి, తాదాత్మ్య స్థితి పొందినాడు-

ఇందలి రచనాశిల్ప మనల్పమైనది-

ఘటికాచల మాహాత్మ్య పీఠికా రత్న గ్రంథ పరిశీలనచేయకదే వ్రాసినందున నింతగా వ్రాయవలసి వచ్చెను.

పాండురంగ విజయమునందు ని కూర్మావతార వర్ణన ననుసరించి పాండురంగ మాహాత్మ్యమునందు కూర్మావతార వర్ణన లేదు- దానిని వివరించుచున్నాను.

కూర్మావతారము

శా. దుగ్ధాంభోధి కలిగ్రావతి యద్యోతకానీ నగమా
పత్తేందూదయ నిష్టితుష్ట్యై లక్ష్మీ ప్రాజ్ఞ పుత్రోత్సవా
దాత్తత్యాత్త గజాశ్వ కన్యకవ కన్యాగోపతీ దానసా
పత్తిప్రీణిత చేన ధుల్యధిపతి బ్రహ్మణ్ స్తుమ స్త్యాతునన్.

కూర్మావతారమున, శ్రీమహావిష్ణువు మందర పర్వతమెత్తి నప్పుడు, ఆకాశగంగా సలిలముచే ... పుత్రుడనుపుత్రుడు గనెను- తనకు జన్మయిన విష్ణుకైంకర్యముల పుత్రోత్సవము చేసి లక్ష్మి అనెడి కన్యాదానము కామధేనువను గోదానము, ఐరావతమనే గజదానము- ఉచ్చైశ్రవమనే అశ్వదానము - అమృతము అనే అన్న దానము ఇంద్రునకు చేసినాడు. ఇట్లు సమస్త దానములు చేయుట కవకాశము కల్పించిన పూర్ణరూపుడైన విష్ణువును స్తోత్రము చేయుచున్నాను- అని పద్య తాత్పర్యము-

పాండురంగ మాహాత్మ్యము తృతీయాశ్వాసమున సముద్రవర్ణన గలదు, అందీ క్రింది పద్యమునకు పాండురంగ విజయ పద్య భావము గలదు-

ఉ. ధేను గజాశ్వ రత్నసుదతి ప్రముఖాఖిల వస్తుకోటికై
మానికభర్తముగా గొనియు మచ్చరచుండ్రల రూపాధిలోకము గై
కోనిన గొల్పవో బలు మొగుల్ గనుపట్టి పుష్కరాకృతిండ రే
భానిధపృథ్వి నక్షత్రములు గాకట సీరవి ప్రాప నేడికిన్. 154-వ.

పాండురంగ విజయమున భావమునందు ప్రౌఢత దాల్చినది.

రామకృష్ణుని చాటు ధారా పద్యములు- గురజాడవారు పైశీర్షికలో నిట్లు వ్రాసినారు-

“ఈ రామకృష్ణుడు వికటకవి యనుటకు మిగుల ప్రసిద్ధుడ గావున నీతడు పాండురంగ విభుని పదగుంఫనము తొంటి పదం

వాక్రుచ్చెను. దానికి దార్ష్టాంతంబుగ నీ క్రింది కొన్ని పద్యంబుల విచా-
రింతము.

తే. అలివేణి వాలిజఖుర దేహానసములు
మీనదగసాలతా రాజసా విరాళ
రణమునంత మనాదిస్త్రీ గళభుజ వ
క్షోష్ఠకుచ వచోదంతములు భయగరిని.

ఈ చిన్ని పద్యంబున నొక స్త్రీ యొక్క అవయవంబులవర్ణన మంతయునిమిడ్చె-
మఱికొన్ని పద్యంబుల విచారింతము-

సీ. భుజగలోకాధిక భూరితల్ప శయాన
శౌరిరూపధర మహాపురుష యనుచు
నతులాబ్జమకుట వర్ణిత పాదరాజీవ
రామార్చనీయ శ్రీరంగ యనుచు
మారీచ మదభంగ మహిత వాయవ్యాస్త్ర
శరద నిద్రితనేత్ర జలజ యనుచు
సముదగ్ర వర్షావసర రోగ నిద్రాణ
కరిరాజవరద శ్రీకాంత యనుచుఁ

గీ. దంచుకుసులును పలుకు చెగ్గిలుచుఁ బలుకు
సఖుల నయనస్ఫుర శిరోజ చర్యకలన-
పవన కందర్ప ఘూంకారాంప జవన తురగ
ఘటనట ప్రియ సముదాయ పటిమదోప-

క. విధుకృత కదనము వదనము
మధుకర నికరములగేరు మగువ చికురముల్-
విధుమధుకర లీలాజయ
మధురోక్తులు పిక్కలౌర మధురాధరము న్

సీ. ద్విరదంబు వడతోడ సరిరాక ముఖభంగ
దశనొంది సవ్యాతో-దనరఁ జూచె
గగనంబు వడుముతోఁబగఁజెంది మధ్యమాం
తమునొంది వేణితో నమరఁబూన

సారసం బంధ్రుతో సరిరాక సావర్ణ
గతిమాని మోవితోఁ గదియఁజూచె
కనకారి కటితోడ నెనమాని నారి పే
షముఁ బూని మేనితో సరిగఁజూచె
గీ. తిరిగి నతి కంఠ కుచ బాహు నరన నాభి
కలకు భయమంది మొఱపెట్టి గతులుమాని
యొరగి ధరకూలవత్తులై యొకట రెంట
మూఁట నాల్గింటితో సరి మొనయవయ్యె
గీ. అధర ముఖవర్ణ కూస్యంబు లతికుచము
జాన కాకార రహిత మజ్జాతిమేను
అజ జఘన మండలము లంచయానకుకులు
చరన ఖాది తకరములు దాన తొడలు-
తే. గీ. వల్లెఁబూని సకియ మేవెల్లఁ జేసె
పద్మగర్భుండు లా దీని బాగుడిచ్చి
బూ విసర్జించి యవ్వ దప్పావులోడి
డెంద ముసరించె సందేహమందనేల
ఇంకను ననేక పద్యంబులున్నవి. ఇవి యన్నియు, పాండురంగ విజయము:లోనివని యందురు పాండురంగ విజయమునకు గథానాయకుడగు దన పేరిటి వానినే నిర్మింప దలంచి తన నామాంతరమైన పాండురంగడను పేరిడెనట! (పు 240)
ఇంకపై మరికొన్ని చాటువుల నుదాహరించినారు
చ. ధర భుజగేంద్ర సింహముఁ దగ్గత వేణ్యావళ్లో కనద్వరో
దరముల కోడి వారిధివదంబులఁ బుట్టఁ బూములన్ గుహాం
తరములఁబూన నిక్కఁదిన దాగ గ్రసింపఁగ నూర్పులార్ప న
త్వరముగ నేఁగి నీకగని తత్తరమందఁగ జేసితా చెలి
మ. పరబింబాధరముల్ పయోధరములున్ వక్త్రేందుబింబముల్ మనో
హరలోలాకుల జూప కవ్వలి మొగంబై నంతనేమాయె నీ
గురు శ్రోణీఘనంబు గ్రుమ్మడియు మాకుం జాలవే గంగక
ద్దరి మే లిద్దరి కీడునుంగలదె యుద్యద్రాజబింబాననా

క. హారకములఁ గోరకేశుల
హారకములకెల్ల నెల్ల హారకము విడున్
శ్రీరమణి హార మణీ
హారమణీయు శ్వరింపు పద నఖరంబుల్

తే. తామర విహారులొకన్న కెమ్మోములకును
సారచంద్ర తంద్రమూర్తి సాటియగునె
చాలి తలపున్న చెక్కుల పొ లెడుకును
సారచంద్ర చంద్రమూర్తి సాటియగునె

సీ. ఘనవేళయని నీవు చెవక రాకు సదీర
భుజగరోమాళి యీ పుష్పతోఁడి
మీనాక్షి యనినచో మీనాలము కోరంబు
చంద్రికాపోన యీ చంద్రుఁడవన
బింబోష్ఠి యనినచో బెదరింపకు శుకంబు
సాంకవానోద యీ సమ్ము తాంగి
కంజాస్య యనినచోఁ గలహించకు మృగాంక
స్వర్ణాంగవేణి యీ జలజపాణి

గీ. శ్యాన. వత్సోజ వచనాస్య శాంధవములు
బంధుత్వములుగాన మీకు జెప్పంగవలసె
నిట్లు వినకున్న విరహులనిడుట కొగిలి
పడుట పదరుట కందుట ఫలము మశ్శ్రీ

సీ. చక్రప్రతినియటంచు జగడించకు శశాంక
గురుతమూవేణి యీ కుంపరదన
మధురాధర యటంచు మట్టు మీరకు కేంటి
చంపకనాస యీ జలజవదన
చినబాహాయని మాలుమసలకు తాయంచ
జలధరచికుర యీ కలువకంటి
పల్లవకరయని భ్రుల్లకోయిల
శ్రీరామమూర్తి యీ కీరవాణి

తే. వదన కుంతలయాన సుస్వర నఖత్వ
మెనసియుండిన కతన మీ నిశవానరత్న
నమను నళిచంద్ర పరభృత హంసమువను
భయమును నయమును దెలింగుంగ బలిశెముబియు

చ. అలి భుజ చంద్రబింబ నిభమై గుణాంత మొగంబు దాపితోఁ
గలిగిన యర్థ భేదకులఁ గ్రాక్కని చెప్పఁగ నొప్పు కొప్పు తె
క్కుగ రదనాంకురంబు నవి గమ్యలకున్ సరిరాకపోయెఁ దే
తెంత నరియయ్యె గానిగతి జోఁచెరు దొంగవు టాను కానికన్

ఉ. అన విని నాతి వేసలికి నంబుధర బు నభుగియుగాయి చే
దానిగు ప్రయత్నులై చవినఁ దద్దఁజూచి దయార్ద్రులై బుధుల్
దాని పదాంతరంబునను తారుసహించినవారు గావునన్
బూనిగ్రదంశకమున్ నసురఁ బోల్చిరి తత్పతి ద్రుష్కృచాంబులన్

ఉ. అధర పక్షపాతమున సర్గము నూర్లనొటంగ నుబ్బుచున్
భీష్మజటాధరాధిపులు భిన్నసదృశతు లౌదురైన దు
ర్భితర జాతిశుచ్యుతులు పెక్కగు భక్తియచాలు గానసౌ
తతుభిశత్వమే యభుము దార్చుడు శంక తొలంగునీయెడన్

చ. సతి కచవాళ్ళపాత్వ మరిజాత సుధల్గొనఁ బూని వామలై
హాతు ... పారిజాత వసుధాగ్ర్యములాని యుద్వృత్తిలం బని
ర్జితకు నిగాంచియుం ధర నశిర ముకెంచిన చంద్రసేవధి
స్థిని ... నోడిరే

తే. పల్లవంబూని సకియ మేసల్లఁ జేసి
పద్మగర్భుండు లా దీసి వా గుడిచ్చి
పూవినర్జించి యవ్వ దప్పావుఁ బోఁడి
డెందమొసరించె సందేహ మందనేల.

క. అలిప రచవాధి జఘనదేహాననములు
మీన దరసాలతా రాజహా నిశాక
రణముసాత ముఖాది నేత్రగళ భుజ న
ఖోష్ఠ కుచ వచోదంతములు నయగలిని.

తే. ఆనఖాధర గళమూర్తు లతివ కఱుఁదు
చంద్ర కురువింద శంఖ ఛంచలలఁ జేసె
చెలఁగి తచ్ఛిన్న శాలిన్యసిత చలితలు
సొరిది కచకుచ హాసదృష్టులుగ జేసె.

సీ. వడచెనా గంధ గంధక బంధ ధుర్య జే
దంతకందళము నటుండుండు మనను
పలికెనా వల్లకీ కలకంఠ కలరవ
మండితధ్వని నటుండుండు మనను
నవ్వెనా మల్లికా నవహీర చంద్రికా
డిండీరము ● నటుండుండు మనను
చూచెనా పుష్ప నారాచ జాతస్ఫూర
ఖాండదద్యుతుల నటుండుండు మనను

గీ. ఏమి చెప్పుదు నా యింతి కెవ్వరీడు
అహహా! రతివలె నిది సీకు నచ్చెగాక
పరమ భాగ్యైకశాలి వౌ పాండురంగ
విఠలేశ! యనంత రవిప్రకాశ!

చ. అల ఘన చంద్రబింబ సమమై తనరారెడు వక్త్రమందులోఁ
గలిగిన నానుభేదములకై పడి నొప్పెడి గప్పు కొప్పు చి
ద్కృ-లు రదనాంశుకంబులవి గుబ్బలకున్ సరిరాక పోయెఁ జే
తులు సరులయ్యె దానివలె నన్నది పాంకపుటారు టోటికిన్.

ఈ పద్యముం నుదాహరించి, చివరకు వారిట్లు వ్రాసినారు :

పై పద్యములలో నన్నియుగాని కొన్నిగాని రామకృష్ణుని వని నిస్సంశయముగ జెప్పజాలము కానియు నిర్ధారణచేయ వలను పడదు– (పుట. 248)

శ్రీరామమూర్తిగారు వీనిని చాటు ధారా పద్యములక్రింద పరిగణించినను నివియొక ప్రబంధములోని పద్యములేయని మనకు నన కాశము కల్పించినది వీరేశలింగముగారు– ఈ పాండురంగ విజయముపై వారి యభిప్రాయమును వివరించుచున్నాను–

పాండురంగ విజయము

"దీనిని గూర్చి వీరేశలింగముగారి యభిప్రాయమిది. పాండురంగ మాహాత్మ్యమునకే పాండురంగ విజయమను నామాంతరము గలదు. ఇదిగాక పాండురంగ విజయమని రామకృష్ణకవి విరచితగ్రంథము వేఱొకటి యున్నదని కొందఱందురు గాని యా మాట పాటింప దగినది కాదు. ఈ కవికి తర్వాత నల్పకాలములోనే యున్న యప్పకవి లోనుగాఁగల లాక్షణికు లొక్కరును పాండురంగ విజయమున్నదని చెప్పి దానిలో నుండి యొక్క పద్యమునైన నుదాహరించి యుండలేదు. ఇప్పుడు పాండురంగ విజయములోనివని యందందు జదువబడు పద్యములలో ననేకము లితరగ్రంథములోనివి గాను యప్రౌఢకవి కల్పితము గాను గానబడుచున్నవి ఎట్లనఁగా :

సీ. భుజగలోకాధీశ భోగితల్పశయాన
హరిరూపధర మహాపురుష యనుచు
సకలాబ్జ మకుటవర్ణిత పాద రాజీవ
కామార్చనీయ శ్రీరంగ యనుచు
మారీచ మదభంగమహిత వాయవ్యాస్త్ర
శరద విద్రితనేత్ర శౌరియనుచు
సముదగ్ర వర్షావసర భోగనిద్రాణ
కరిరాజవరద శ్రీకాంత యనుచు
గీ. తలఁకు నులుకును నలుక బెగ్గిలుచుఁ బలుకు
సఖుల వయనప్పర శిరోజ చరణకలన
పవన కందర్ప ఘనహంస జవనతురగ
ఘటనటప్రియ సముదాయ పటిమదోప.

ఈ పద్యము పాండురంగ విజయములోనిదని సర్వసాధారణముగాఁ జదువుదురు- నిజము విచారింపఁగా నిది పైడిమఱ్ఱి వేంకటకవి కృత చంద్రాంగద చరిత్రములోని చతుర్థాశ్వాసమున నున్నది. ఇట్లే

గీ. అరుణ పల్లవరుచిఁబోలు నాపదంబు
నాపదంబుఁబోలు నయ్యలక జాత
మలక జాతముఁబోలు నిత్యముఖ లీల
నిత్యముఖ లీలఁబోలు నవ్వెలఁది నడుము.

అను నీ పద్యము పాండురంగ విజయము లోనిదని చెప్పుచున్నను, సింహాద్రి వేంకటాచార్య విరచితమైన చమత్కార మంజరిలోఁ గనచున్నది. ఈ ప్రకారముగానే పాండురంగ విజయము లోనివని చఱకడు మఱికొన్ని పద్యములు లితర ప్రబంధములలోనివిగా గనచున్నవి. కాను ప్రబంధరూపముగా పాండురంగ మాహాత్మ్యము క స్వీకరించి యాకవియే మరల పాండురంగ విజయము మఱియొ ప్రబంధము జేయవలసిన యావశ్యకత యుండదు గాన పాండురంగ విజయమను వేఱొక ప్రబంధము మున్నదన్న వార్త కిల్లఁ విశ్వసింప వలసియున్నది-

ఆంధ్రకవుల చరిత్ర, ద్వితీయ భాగము (176-177 పుట వీరేశలింగము పంతులుగారి యభిప్రాయము ననుసరించి రామకృష్ణకవి కృతముకాదు- అయినను నీ దులో కొన్ని చాటుధలని దశావతార పద్యములలో పాండురంగ మాహాత్మ్యములోని వానికి పోలిక యుండుటచేత పై పద్యము లన్నియు గాక పోయి కొన్నియైన పాండురంగ విజయము లోనివని మనము నిర్ణయింపవచ్చును-

క. ఇందుల కుపబలముగా నొక యుదాహరణము చూపుచున్నా

ఉ. అక్షర పక్షపాతమున నర్థము నూళ్ళనొసంగ నుబ్బుచున్
శిక్ష జటాధరాధిపులు భిన్న నిజవ్రతులౌదురైన దు
ర్భిక్ష రుణాశిరుచ్యుతులు చిక్కఁగు భక్తియచాలు బాన న
తక్షకతత్వమే యఘము దాస్పఁడు కంకదొలంగు మీఁదట

ఇది పై మధము నందలి నీ క్రింది పద్యము ననుసరించినది.

శా. అక్షరముల్ పఠించు సమయంబునఁ జాతము సేఁతఁ దయ్యో
శిక్షితవర్ణ మధ్యమునఁ జెందెనో విస్మృతి? యంచునరు లు
ప్రేక్షకయొక్కతె క్రియ నభీష్టఫల ప్రతిపాదనక్రియా
దక్షుని నిమ్నుఁ గూర్చిన యుధర్మ విచారము నన్న కాంతము.

(క-

రామకృష్ణ కితరకృతులలో శ్రీనాథుని హెచ్చుగా ననుసరించినాడు

రి. పాండురంగ విజయము నందలి యీ క్రింది పద్యము చాట్యాప్తి నెందినది.

ము పరబింబాధరముల్ పయోధరములన్ వక్షోజలంబుల్ మనో
హర లోలాక్షులు చూపి కవ్వలి మొగంబైనంత నేమాయె నీ
గురు భాస్వజ్జఘనంబు ప్రసన్నగతియున్ కొప్పు నీలాలవే గంగక
ద్దరి మేలిద్దరి కీడుమంగదె యుర్వ్యద్దాట బింబాధరా"

ఇది యిప్పటికి రెండు శతాబ్దుల క్రిందట సంకలనము గావింప బడిన "ప్రబంధ మణిభూషణము" అను గ్రంథమున 302వ పద్యముగా నున్నది. దీనిని తొలుత క్రీ.శ. 1910లో ప్రకటించినమానవల్లి రామకృష్ణ కవిగారు "ఈ చాటువు తెనాలి రామకృష్ణకవి చెప్పినట్లున్నది" అని వ్రాసినారు.[1] ఈ పద్యమును రామకృష్ణకవి పద్యముగా నిర్ణయించుచు గుడిపాటి వారు– దీనికి సంబంధించిన కథను గ్రంథస్థము చేసియున్నారు. ఇది స్వర్ణ యోగ చింతామణి లేక యోగి భోగినీ సంవాదములో, వ్యాఖ్యానించిన కయ్యారు సందర్భమున– చెప్పినది. రాయలవారి వేశ్య తెరాయలు గనచుందే ఎక్కువ మోహముగల వాడనియు, తాను పరపురుషుని కన్నెత్తి చూడననియు డంబములు పల్కుచుండెడిది. రాయలును ఆమెనుగూర్చి– కవిపండిత గోష్ఠిలో శ్లాఘించుచుండెడివాడు. రామకృష్ణుని కవియు నటికొంటె వేశ్యమాట నమ్మరాదని చెప్పినను, వేశ్యలలో పతివ్రత లుందురని వాదించెను. రామకృష్ణుడు, ఆ వేశ్య యెట్టిదో ప్రకటించుటకు పూనుకొని, ఒక కౌపీన వేషముదాల్చి, వేశ్య ఇంటి యెదుట పీఠముపెట్టెను. కొంత కాలమునకా వేశ్యమాత తన యింటికి విచ్చేయ రమ్మనెను హస్తసంజ్ఞల చేతచేత దక్షిణ నివసించుచు, తాకగాడు మూడువరహాల నిచ్చి తనకు కావలసిన వస్తువులను తెమ్మనెను. అదియే పదివేలుగా నెంతో మెచ్చి వ్యభిచారత యితనివద్ద స్వర్ణయోగవిద్య యున్నదని గ్రహించి, దానిని కనుగొనవలెనని తన కూతురైన రాయలవేశ్యను అతని పరిచర్య కప్పగించెను. ఆ వేశ్యయు చాల కాలము మాతనిసేవ చేసినను, అత

---

1. ప్రబంధ మణిభూషణము సంకలన గ్రంథము– ద్వితీయ ముద్రము 1971 పీఠికాకర్త– నిడుదవోలు వేంకటరావు– సంపాదకులు డాక్టరు పి. ఎస్. ఆర్. అప్పారావుగారు– ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురణము– పుట 60.

కించిదియు విగ్రహము చూచి అతని తెలియఁజాలక లేకపోయెను. ఒక నా డామె, తెనాలి విభూత్యాకృత వికారాననము చూచి, కన్నులు మూసికొని తెనాగి(ప్రక్కనే పడుండెను- ఇదే సమయమని రామకృష్ణ కవి తలంచి, స్వర్ణతోరాగవిద్య నుపదేశించెదనని పై పద్యము చదివెను- వెంటనే ఆమె తెనాగి రామకృష్ణుడని తన్ను భంగపఱచెనని తల్లితో చెప్పెను. తరువాత రాజాస్థానమునకు వచ్చి,

"గంగ కద్దరి నీ విద్దెం కిడుమం గలదె యుత్పలాక్షి వింటావనా" అను సమస్య నిచ్చి కవుల నందఱిని పూరింపుమనెను- కాని వారు దాని పూరింపలేమనియు, ఆతడే పూరింపవలయునని చెప్పిరి. ఆతడది స్వర్ణ తోరాగ చింతామణిలో తెనాగి భోగిని సంవాదము లోనిదని చెప్పి- రాయల వెలయాలు అని, చెప్పక ఒక దేశమున రాజు వేశ్యాలని, ఆమె తనను తెల్లు భంగమైనది- వివరముగా చెప్పెను. రాజు తన వృత్తాంతమే యని లోన తెలిసికొని సెబాష్ తెనాగిని మెచ్చవచ్చు ననెను- తెనాగియు వంతమాత్రమునే కోరియుండెను- అని రామకృష్ణు డుత్తర మిచ్చెను-

ఈ వేశ్యా కథా సందర్భము పాండురంగ విజయము లోనిదే యని కవి కావ్య ప్రశంసా చంద్రిక అను గ్రంథము తెలుపుచున్నది- ఉత్తరప్రాంతమున నీ కథ ప్రచారములో నున్నది.

దీనినిబట్టి పై వర్ణనల పద్యములను బట్టి యిది శృంగార రస ప్రధానమైన కావ్యముగా గన్పట్టుచున్నది. తొలుత రామకృష్ణుడు పాండురంగ విజయమున శృంగార రసమును ప్రదర్శించి ఆ వెనుక పాండురంగ మాహాత్మ్యమున భక్తిరసమును ప్రపంచించెనని గ్రహింప వలెను.

ఇంతకుముందు నేను వ్రాసినట్లు, పాండురంగ శబ్దము శివుని పర్యాయమైనను నది వైష్ణవపరమైనది. మఱియు నీ పాండురంగ విజయమునందే తొలుదొల్త పాండురంగ విఠల ప్రశంస గాన వచ్చు చున్నది-

సీ. నడచెనా గంధ గంధక బంధ కూర్మావే
  దండతండము నటుండుండు మనుమ
పలికెనా వల్లకీకలకంఠ కలరవ
  మండితధ్వని నటుండుండు మనుమ
నవ్వెనా మల్లికా నవహీరచంద్రికా
  డిండీరముల నటుండుండు మనుమ
చూచెనా పుష్ప నారాచ జాతస్ఫుర
  త్కాండ దుర్భ్రమల నటుండుండు మనుమ

గీ. ఏమి చెప్పుదు నాయింతి కెవ్వరీడు
అహహా! రతివలె నది నీకునర్హ గాక
పరమ భాగ్యైకశాలి వౌ పాండురంగ
విఠ్ఠలేశ! యువంత రవిప్రకాశ-

చాటుపద్య మణిమంజరి ప్రథమ భాగము పుట

పై పద్యమునుబట్టి- పాండురంగ మాహాత్మ్యమున పాండురంగ విజయము తరువాతి రచనయని మనము నిశ్చయింపవచ్చును-

ఆంధ్రకవితరంగిణిలోని కీ. శే. శ్రీ చాగంటి శేషయ్యగారు-వీరేశలింగముగారి ననుసరించి పాండురంగ విజయము రామకృష్ణ కవి కాదని వ్రాసినారు. 'ఆరుద్ర' సమగ్ర ఆంధ్ర సాహిత్యమున నీ పాండురంగ విజయ కర్తృత్వ విషయము తేలేలేదు- ఇట్లున్నను, పై రెండు పద్యముల వలన తెనాలి రామకృష్ణుని రచనకు పాండురంగ విజయమని- అన ప్రవాదము చాటువులు సరియైనవేయని- మనము నిశ్చయింపవచ్చును

పాండురంగ విజయమున పై పద్యమును రామకృష్ణుడు పాండురంగ మాహాత్మ్యములో నిట్లు సమకూర్చు కొన్నాడు-

సీ. కరుణించి చూచెనా కవిగాయకార్థార్థి
  నికరా గేహంబున నెనయు సిరులు
కోపించి చూచెనా కొండతో సరియౌ
  [illegible]

మెచ్చి మన్నించెరా మేదిని పాలముఁదైన
దొరతనంబు నిల్పి పరిధానిం పఁ
డొందఁగా నించెరా ఘనశెట్టి ఖ్యాతను
వాడుట గరునా ప్రసాదమెపుడు
క. సంతతమా శేష జిద్దుర్మంత్రి మథన కథన
దారుణరాజ్య చమత్కార చక్రవర్తి
యాదివిభుఁడు నిహారి గేదాద్రి, రామ
కృష్ణపాద సరోరుహ బంధురంబు. (1-04)

ఇందువలన- పాండురంగ విజయమునకు విష్ణులీలయనునామ ... నామము ... కృష్ణుని కృతియే-
పాండురంగ విజయము, శృంగార పరము ... పాండురంగ మాహాత్మ్యము భక్తిపరము-

కవికాలము - అష్టదిగ్గజకవి

రామకృష్ణ కవి కాలమునుగూర్చి తొలుత 1829 నిన కావలి వేంకటరామస్వామిగారు. అతడు శా శ 1884-అను క్రీ. శ. 1463 వ సంవత్సరమున నున్నట్లు వ్రాసినారు.[1]

గురుజాడవారు తొలుత- పాండురంగ మాహాత్మ్యము క్రీ. శ. 1543 నాటిదని- నిరూపించు శిలాశాసన ప్రమాణము జూపిరి.[2]

వీరేశలింగముగారు పై పాండురంగమాహాత్మ్య రచనాకాలము ను వేశించి యిట్లు వ్రాసినారు-

పాండురంగ మాహాత్మ్యము రచింపబడిన కాలము 1650 సంవత్సరమునకు పూర్వమై యుండవు. అప్పటికి రామకృష్ణుడు వృద్ధుడై యున్నను సరిడు కృష్ణదేవరాయల యాస్థానమున కవుల నాశ్రయించెనన్న కథ లన్నియు కల్పితకల్పనము లనుట స్పష్టము.[3]

---


1 Sketches of Dekhan Poet-English. (1829)

2. కవిజీవితము పుట. 286- (1898)

3. ఆంధ్రకవుల చరిత్ర- ద్వితీయ భాగము- పుట 178. (1897)



• తెనాలి రామేశ్వర(రామలింగేశ్వర)స్వామివారి ఆలయము లోని ఉత్సవవిగ్రహములు



"Tenali was the birth place of Garlapati Ramalingam one of the eight poets who adorned the Court of Krishna Deva Raya On one of the bronze images in the Rameswara Swamy Temple, there is a Sanskrit Sloka in four lines that in Vol. 23 (1509) AD this poet performed the marriage Ceremony of the God "

—Mackenzie The Krishna District Gazetee

ఫోటోలు : తెనాలి శ్రీ రామేశ్వరస్వామివారి దేవాలయము ట్రస్టీ • రాజనందముల్

రామలింగకవి, రాజులఆస్థానమున అష్టదిగ్గజములలోని వాడని పరంపరాయాతముగా నమ్ముచు, గురజాడ వారు ఉదాహరించిన కథలను గూడ వీరేశలింగముగారు సమర్థించిరి,

కాని క్రీ. శ. 1936లో ఉద్భటారాధ్య చరిత్ర ప్రకటితమైన పిదప- రామకృష్ణుని కాలము మారినది- అది యెట్లనిన కాలనిర్ణయమునకు క్రొత్త త్రోవ త్రొక్కినది విమర్శింతము.-

ఉద్భటారాధ్యచరిత్ర పీఠికలోని యంశములు-

తెనాలి కవుల పేర్లు- (3)

1) గార్లపాటి రామలింగము.
2) తెనాలి రామలింగము.
3) తెనాలి రామకృష్ణుడు.

1. గార్లపాటి రామపండితుడు

తెనాలి రామలింగ(కృష్ణ)ుని తండ్రి రామయపండితుడు తెనాలిలో నున్న రామలింగేశ్వరాలయమునకు- రామలింగేశ్వరుని ఉత్సవ విగ్రహాన్ని చేయించి సమర్పించినప్పుడు, ఆ ఆలయమునందు ఉత్సవ విగ్రహ పీఠము మీద యీ శ్లోకమున్నది

"(శ్రీ) తెనాలి నగరే స్వర్గారాజయ
గార్లపాటిపుర రామ పండితః
శుక్ల మాఘ సి. పంచమ్యాం గురౌ
రామలింగమ ఏ కోత్సవా కృతిమ్"[1]

కీర్తిశేషులు ప్రభాకరశాస్త్రిగారీ శ్లోకమును నుదాహరించుచు- నిది రామకృష్ణుని తండ్రి రామయపండితుడు ఉత్సవ విగ్రహాన్ని సమర్పించినప్పుడు వేయించిన శ్లోకమని వ్రాయుటయేగాక, స్వామికన్నుపిళ్ల గారి గ్రంథము ననుసరించి కాలనిర్ణయము చేయుటకు వీలుగానున్నది యని వ్రాసినారు [2]

1. ఉద్భటారాధ్య చరిత్ర పీఠిక. పుట-7 వే. ప్ర శా.

2. పై శ్లోకముక్రింద పుట అడుగున అథోజ్ఞాపికలో నీ విషయము గలదు, మాహిష్మతీ ముద్రాక్షరశాల ముద్రితము

కాలనిర్ణయము

పై శ్లోకమున- శకసంవత్సరము తెలుప బడక పోయినను "శుక్ల మాఘసిత పంచమీ గురౌ" అని వారముకూడ నీయబడుట చేత- కాలము నిర్ణయింపుటకు వీలగు చున్నది కాని శుక్ల సంవత్సర మాఘశుద్ధ పంచమి గురువారము- స్వామికన్నుపిళ్లగారి గ్రంథము ననుసరించి[1] 14-1-1510 అగు చున్నది. కాని- అది గురువారము కాదు. కావుననే ప్రభాకరశాస్త్రిగారు "కాలము కుదుర కున్నది" అని వ్రాయుట తటస్థించినది- కాని మాత్రుకగా పరిశీలించిన నీ శ్లోక కాలము సరిగా నిర్ణయింప నవకాశమున్నది- "మార్గసిత పంచమి" అనుటకు బదులు, తప్పి "మాఘసిత పంచమి" అని తప్పుగా చెప్పినారు మార్గ శబ్దము పూర్వ కవి సంప్రదాయము ననుసరించి "మాగశి"గా వ్రాసెడి వారు. 'మాగశి' క్రమముగా 'మాగ' "మాఘ"గా లేఖకులు వ్రాయుట తటస్థించినది- అందువలన కాలనిర్ణయము చేయ వీలులేక పోయినది.[2] శ్లోకము-

"శుక్ల మార్గశి పంచమీ గురౌ"

అనునది సరియైన పాఠము- అప్పుడు శుక్లసంవత్సర మార్గశిర శుక్ల పంచమి గురువారము క్రీ.శ. 14-1-1510 కి సరిపోవుచున్నది-

ఈ కాలము క్రీ.శ. 14-1-1510 రామకృష్ణుని గ్రంథరచనా క్రమమునకే గాక- ఇతని వైష్ణవమతావలంబనమునకు బాలా ముఖ్యమైనది- కాని యింతవరకు నీ శ్లోకము తెనాలిరామకృష్ణుని తండ్రియగు రామయపండితుండే యనియు రామకృష్ణుని కేమాత్రము సంబంధము లేదనియు పొరబడుటవలన- ఆతని కాలనిర్ణయమునకు గ్రంథరచనా క్రమమునకు, అవ్యవస్థ యేర్పడి వివాదముల కాస్పదమైనది.

---

1. Indian Ephemeris Vol-5
2. "మార్గ" "మాఘ" శబ్దముల లేఖన ప్రమాదముల వలన కాల నిర్ణయమున నెట్టి చిక్కులు కలుగునో, నా- "మనుచరిత్ర కాలనిర్ణయము"-అను వ్యాసమున తెలిపితిని. (భారతి జులై 1967).

ఈ శ్లోకము తొలుత ప్రకటించిన ప్రభాకరశాస్త్రిగారు గార్ల
పాటి రామపండితుడనగా తెనాలి రామకృష్ణుని తండ్రి రామపండితుడు
వ్రాసియుండుట నిజమైతే తెలియును[1] [illegible] ఆంధ్రకవి తరంగిణి
పలు మందలు కొని ఉద్రవలకు [illegible] యథాతథముగా తను
[illegible].[2] కాని

"ఉత్సవవిగ్రహములు ప్రతిష్ఠించిన వాడు
రామకృష్ణకవి తండ్రి గా [illegible] డు
అతడు రామలింగకవి గా నున్న
రామకృష్ణుడే"

ప్రమాణ పూర్వకముగా నిరూపించుచున్నాను.

గార్లపాటి రామపండితుని [illegible] రామలయ్య తెనాలి శ్రీరామ
లింగేశ్వరునిపై భక్తిప్రపత్తుల వలన–

గార్లపాటి రామలింగడను' అని వ్యవహరింప బడుచుండెను.[3]
తెనాలి రామలింగేశ్వరస్వామి, ఆలయమున ఉత్సవవిగ్రహములు
ప్రతిష్ఠించినది రామకృష్ణకవి తండ్రి రాముడు. కాక రామలింగకవియే
[illegible] ఈ క్రింది కృష్ణామండల వృత్తాంతము నిరూపించుచున్నది.[4]

"Tenalı was the birth P[illegible] ce of Garlapati Ramalim-
ı one of the eight poets who ado ned the Court of
shna Deva Raya. On one of the bronze images in
Ramalingaswara Temple.
re is a sanskrit sloka in two lims that in (23)(1509 Ad)
poet performed the marri ge Ceremony of the god"

పూర్వోక్తము, పుట–7
ఆంధ్రకవి తరంగిణి 9 వ సంపుటము– సమగ్ర ఆంధ్రసాహిత్యం
8 వ సంపుటం– సమాబులయుగం తెనాలిరామకృష్ణుడు.
దీని ననుసరించియే– గురజాడ శ్రీరామమూర్తిగారు తమ
కవి జీవితములలో– తెనాలిరామకృష్ణునిగూర్చి వ్రాయునపుడు
వీరింటిపేరు "గార్లపాటివారు" అని వ్రాసెను. (పుట–199)
Krishna district Mannual; gordan Mackenzie P-253
Lawrance Asylum Press Madras–1883. (Repalle
Taluq)

"కృష్ణదేవరాయని ఆస్థాన కవులలోని కలంపేరింబసు ఎనిమిదు
కవులలో (అష్టదిగ్గజములలో) ఒకడైన ... ర్ల పాటి ... లింగము
నలము, తెనాలి- లోనున్న రామలింగేశ్వరాలయము కోసమున్న శ
విగ్రహములలో నొకదాని క్రింద నొక సంస్కృత శ్లోకమున (రె
పాదములలో) క్రీ. శ. 1509వ సంవత్సరమున నీ కవి రామలింగే
కళ్యాణ మహోత్సవము జరిపించెను" అని పై ఆంగ్ల వాక్యముల
తెలుగు.

పై "కృష్ణామండల వృత్తాంతిని"లో చెప్పబడిన విషయము చ
ప్రామాణికమైనది- ఆ వృత్తాంతములను సంగ్రహించిన చారిత్ర
మున- శాసనములను చారిత్రక సత్యములే- అభూతమైన
అందున్న శైవులలోని విషయములు లాయా మండల వృత్తా
సంగ్రహములు తెలిపినవి కొన్నవి- అట్టి కర్తలచే గ్రహింపబడి,
పై విషయము మెకంజీ సంపుటములలో తెనాలి శైవులను
గ్రహింపబడినవి. ఇట్లే నెల్లూరు - కర్నూలు - కడప వృత్తా
సంగ్రహములలో మెకంజీ శైవులమందిరపు విషయము
గ్రహింపబడినవి- తరువాత- ఆంగ్ల ప్రభుత్వమువారు ప్రకటించి
మండల వృత్తాంతములు (District Gazetteer లో పై Manu
లోని విషయములు లేనే లేవు.[1]

తెనాలి శైవులు

ప్రస్తుత మీ శైవులనుండి ఉత్సవవిగ్రహములను (శ్రీ) ర
లింగేశ్వరాలయమునకు సమర్పించినవి. తెనాలి రామలింగ దే
నిరూపించు భాగము నుదాహరించుచున్నాను.

"తదనంతరం వీర శ్రీ పురుషోత్తమ దే... వీరభద్ర దేవు అధి
ములు జరిగిన తరువాతను శాలివాహన శకం ౧౪౩౦ మొదలు
నరపతి సింహాసనము రైన కృష్ణదేవ మహారాయలు ప్రభుత్వం

1. ప్రస్తుత మండలముల వృత్తాంతములు (Gezetteer) అన్ని
నవీనముగా వ్రాయబడినవి- వీనిలో పూర్వపు గెజటీరులలోని వి
షయములు లేకపోవుట విచారకరము నిజముంకను అచ్చులో
వ్రాతలోనున్నవి- నేను రెండు మూడింటిని పరిశీలించిన

టప్పుడు గార్లపాటి రామలింగం అనే లింగధారి యీ స్థలంలో ఉండి శ్రీరామలింగేశ్వరస్వామి వారిని గురించి బాల్యకాలమందే వుపాస్తి చేసినందున స్వామివారు ప్రత్యక్షమై అభీష్టవరములు యిచ్చినారు. అతడు ఈ స్థలమందు వుండుటవల్లను తెనాలి రామలింగమని పేరువచ్చినది. అతని దినములలో స్వామివారి ఆలయం మరమ్మత్తు చేయించినాడు. ఉత్సవములు విగ్రహములతోడు సమర్పించినాడు. తదనంతరం రాయలవారి సముఖమునందు ఆస్థానకవి అయినాడు.

కృష్ణదేవరాయలవారు ఈ స్థలానికి వచ్చి శ్రీగోవర్ధనస్వామి వారికి తెల్రపోలు అనే మజురూరిలో చేరిన శివారుపాలెం కుచ్చెళ్లు ౨౦ భూదిక యిచ్చినారు."[1]

ఈ భాగము తెనాలి రామకృష్ణకవి చరిత్రకేకాక, కృష్ణరాయల చరిత్రకు చాలాముఖ్యము. కృష్ణదేవరాయలు, తెనాలివచ్చి అచ్చటి గోవర్ధనస్వామి ఆలయమునకు తెల్రపోలుగ్రామము అర్పించినట్లింత వఱకు విజయనగర చరిత్రకారులెవ్వరును వ్రాయలేదు. అది యిట్లుండనిండు. రామలింగకవిని గూర్చి యింకను మఱికొన్ని విషయములు తెనాలిరామేశ్వరాలయ ధర్మకర్తనుండి, స్థానాచార్యులనుండి తెలియుచున్నవి.

తెనాలి శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయమున ప్రస్తుత స్థానాచార్యులు- అర్చకులు వ్రాసిన విషయములు. పై యంశములు సరియైనవని ఋజువుచేయుచున్నవి.[2]

---

1. Mackenzie docal Records Vol- 23 P. 59 ఈ docal records నే స్థానిక సంపుటము లందురు, ఇవి 69 సంపుటాలు. ఈ సంపుటాలన్నింటిని బ్రౌనుదొరగారు తమ స్వంతద్రవ్యము వెచ్చించి మెకంజీ కైఫీయతులనుండి వ్రాయించినారు. ఈ తెనాలి కైఫీయతు ప్రజోత్పత్తి నామసంవత్సర వైశాఖ శు ౧౩ లు సోమవారం మే ౨౦ అన ౧౮౧౧ న వ్రాయబడినది. ఇవి అముద్రితములు.
2. వీనిని సేకరించి నాకు శ్రీ కుదిగొండ సుబ్రహ్మణ్యశర్మగారు పంపినారు. వారికి కృతజ్ఞుడను.

19

1. వారును- ఉత్సవ విగ్రహములు- ఆదిమూల- పార్వతి, శివుడు, నంది- అష్టదిగ్గజకవీశ్వరులైన గార్లపాటి రామలింగ మర్పించి నట్లు తెలిపిరి-

2. ఉత్సవవిగ్రహ సమర్పణ శ్లోకము నేటికిని గలదు.

3. వారు తెలిపిన వానిలో నొక క్రొత్తవిషయము గలదు. అది రామలింగకవి- "అష్టభుజ దుర్గ"ను సేవించుట- ఆమె కటాక్షమువల్ల అతడు కవియయ్యెను[1]- ఈ అష్టభుజ దుర్గ విగ్రహ మిటీవల కనుగొన బడినది.

ఇందువలన తెలిన సారాంశము-

1. తెనాలి రామలింగేశ్వరాలయమున- ఉత్సవ విగ్రహములు సమర్పించినది- తెనాలి రామలింగకవియేగాని- అతని తండ్రి రామయ ఎంతమాత్రము కాదు-

2. అతడు క్రీ.శ. 1510నాటికి నిండు యౌవనదశలోనున్నాడు-

ఇది రామలింగని కాలనిర్ణయమున కత్యంత సహాయకారి- రామలింగకవి తండ్రికాలమును కొన్ని వాఙ్మయ చరిత్రకారులందఱును మొత్తము మీద క్రీ. శ. 1510 ప్రాంతమున రామలింగకవి యున్నట్లు నిర్ణయించినారు. తండ్రియనుకొనుట వలన పొరబాటు తప్పినది- అంతే- అప్పుడు రామలింగకవి జననము క్రీ.శ. 1480–85 ప్రాంత మగును.

వాఙ్మయ చరిత్రకారు లిట్లు వ్రాసినను- ఉత్సవవిగ్రహ శ్లోకము లోని- కాలపరిగణనము బట్టి, అతడు క్రీ శ. 1510 ప్రాంతమున నుండె నని- అర్షశాఖాధి కారులైన- శ్రీ యన్. లక్ష్మినారాయణ రావుగా రిట్లు ఆంగ్లమున తెలిపినారు-

"శాసనమున నిచ్చినకాలము- మాఘశుద్ధ 6 గురువారము, యీ క్రింది సంవత్సరములలో నిట్లు వచ్చినది-

1510 Ad మాఘ శు 6 సోమవారము

---

1. రామలింగడు వికటకవి యైనందుకు కాళికాదేవి సుహాసించిన విషయమునుగూర్చిన కథను గురజాడవారు గ్రంథస్థము చేసి నారు. (చూ 383–88 పుటలు).

1570 Ad మాఘ శుక్ల బుధవారము
1680 Ad ,, ,, గురువారము
1690 Ad ,, ,, ఆదివారము

పై వానిలో క్రీ. శ. 1630 సరియైన తేది 7-1-1680 నాడు రామకృష్ణుడీ విగ్రహములను స్థాపించెనని నిర్ణయింపవచ్చును.[1]

కాని క్రీ.శ. 1680 ప్రాంతము రామకృష్ణకవి కాలమని, ఒక్క వీరేశలింగముగారు తప్ప మఱి యెవ్వరును తెలుపలేదు. ఈ వ్యాఖ్యాన కర్తలు బహుశః వీరేశలింగముగారి కాలనిర్ణయము ననుసరించి దీనిని సరిపెట్టినట్లున్నది. ఉత్సవవిగ్రహ శ్లోకమున నేను ముందు సూచించిన మార్పుతోకూడ, ఆ తేది 1510 కి సరిపోవుచున్నది. కైఫీయతున సంవత్సరము లేకపోయినను, కృష్ణామండల వృత్తాంతమున నిది క్రీ. శ. 1509 గా నుండుట గమనింపదగినది. అందుచే నిది గ్రాహ్యముకాదు.

ఇందువలన రామలింగకవి క్రీ. శ. 1510 లోనే వాని వర్ణించెననుట నిశ్చితము. క్రీ. శ. 1510 లోనే రామలింగకవి శ్రీరామలింగేశ్వరునకు ఉత్సవవిగ్రహములు సమర్పించి ఆలయమును బాగు చేయించుటచే నాతని కప్పటి కిరువది యైదు సంవత్సరము లుండి యుండవలెను. అప్పు డాతని జననకాలము క్రీ శ. 1485 ప్రాంతమగును. నిండుజవ్వనము దాటి కౌమార దశలో నాతడు రాయల ఆస్థానమునకు క్రీ శ 1516లో చేరెను. ఆ వెనుక నాతని జీవితమును రచనలును నీ క్రింది విధముగా నేర్పఱచవచ్చును.

రామలింగని కాలము - కావ్యరచనాక్రమము

క్రీ శ. 1485- జననము-
1510- ఉత్సవవిగ్రహ సమర్పణము లింగపురాణ రచనము-
1516- ఉద్భటారాధ్యచరిత్ర రచన-

---

1. A definite date for Tenali Ramakrishna by N Lakshminarayana Rao Govt of India Epigraphist. Journal of oriental Research Madras Vol. XXI—1951-52 Part 1 to IV P. 102-104.

1516– 1530 రాయల ఆస్థానమున– అష్టదిగ్గజముగా నుండుట
చాటుకవితా విహారము–

1530– 1540 కందర్పకేతు విలాసము– హరిలీలావిలాసము–
పాండురంగ విజయము–

1547– పాండురంగ మాహాత్మ్యము–

1560– ఘటికాచల మాహాత్మ్యము– జీవిత సమాప్తి.

ఘటికాచల మాహాత్మ్యము రామకృష్ణుని చివరకృతి య
తొలుత తెలిపినవారు శ్రీ శే మానవల్లి రామకృష్ణకవి మహో
దయులు– వా రిప్పటి కించుమించుగ నరువదేండ్లకు పూర్వమే.[1] మన
రామకృష్ణకవిని గూర్చి నూతనాంశములు తెలిపినారు. తెనాలి రామ
భద్రకవి ఇందుమతీ పరిణయమును గూర్చి మొదట లోకమున
వెల్లడించినది వారే.[2] ఈ కృతిమూలమున తెలియదగిన తెనాలి కవు
వివరములు దెలుపుచు– కందుకూరివారు చేసిన తెనాలి రామకృష్ణక
కాలమును విమర్శించుచు– శాసనాది ప్రమాణములు చూపుచు నిట్ల
కని కాలము నిర్ణయించినారు.

"రామకృష్ణకవి కృష్ణరాయల సభలో నూత్న యౌవనము
చెలించి, తిరుమలరాయని రాజ్యకాలమున– వృద్ధుడై ఘటికాచ
మాహాత్మ్య కృతిలోఁ జేవదఁగు చుండును–"

ఆనాటికి ఉద్భటారాధ్యచరిత్ర వెలువడలేదు. శ్రీకవిగారి కా
నిర్ణయము ననుసరించి నేను పై వివరించినరీతి వ్రాసితిని–

---

1 ఆంధ్రపత్రిక 1914 సంవత్సరాది సంచిక ఈ వ్యాసము మానవల్లి
రచనలు అనుగ్రంథమున పునర్ముద్రితమైనది. పుట 315 ఆంధ్ర
ప్రదేశ సాహిత్య అకాడమీ ప్రచురణ పీఠికాకర్త నిడుదవోలు
వేంకటరావు.

2. ఇందుమతీ పరిణయము రామభద్రకవిది యన్నట్లు– కవిగారు
వ్యాసము ప్రకటించిన 21 యేండ్లకు– క్రీ. శ 1935 లో
తంజావూరి గ్రంథాలయ పుస్తక సూచినుండి తెలిసినది– అది
ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రకటితము.

పాండురంగ మాహాత్మ్య కృతిపతి- క్రీ శ. 1547 లో నున్నట్లు శాసనప్రమాణమున్నను, ఆకృతి ఆ సంవత్సరములోనే రచితమైనట్లు చెప్ప వలనుపడదు, ఆందలి ప్రౌఢత్వమును బట్టి చూడగా, రామకృష్ణ కవి, తన కరువదేండ్లకు పైబడిన వయస్సున దీనిని రచించి యుండ వచ్చును- అట్లయిన పాండురంగ మాహాత్మ్యము క్రీ శ 1545-50 ప్రాంతముల రచితమై యుండవచ్చును-

ఘటికాచల మాహాత్మ్య రచనము నాటికి నాతడు కడువృద్ధుడై అంతిమదశలో నుండవచ్చును. దానికి కృత్యాది లేకుండుటచే- అది పూర్తియైన వెనుక ఆతడు మరణించి యుండవచ్చును- ఎట్లు చూచి, నను క్రీ. శ 1485-1560 ఆతని జీవితకాలమని నిర్వివాదముగ చెప్ప నొప్పును,

అష్టదిగ్గజ కవీశ్వరుడు- రామలింగడు. రాయల అష్టదిగ్గజకవిగా రామలింగడు క్రీ శ. 1515 నుండి ఒకదశాబ్దార్థ అనగా క్రీ శ. 1580 అకు మండివట్లు మనమా కాలమందు జరిగిన విద్యాగోష్ఠులలో ప్రసక్తిలిన- విషయములనుబట్టి అందు పాల్గొన్న కవులను బట్టి గ్రహింప గలము - రాయల అస్థానమున తెనాలి రామలింగడు రామలింగడుగానే యున్నాడు- ఆ రామలింగని పేరు తో నే -- ఆతని గూర్చిన కథలన్నియు ప్రచారములో నున్నవి-[1] అంతే కాదు సాహిత్య ప్రపంచమున రామలింగని పేరే కవిస్తుతులలో వెలసినది- ముందు నే నుదాహరించిన పట్టమెట్ట సరస్వతీ సోమయాజి స్తుతికి సమకాలికములగు జగ్గన ప్రబంధ రత్నాకరమున నుదాహరణలు- రామలింగ నామముననే స్థిరపడుచున్నవి. జగ్గన- రామలింగని కృతులు, కందర్పకేతు విలాసము- హరిలీలావిలాసము అను రెండింటినుండి పద్యములుదాహరించుచు- స్పష్టముగా- తెనాలి రామలింగయ్య కందర్పకేతు విలాసము- తెనాలి రామలింగయ్య హరిలీలావిలాసము- అనియే

1 రామలింగని కథలు తమిళ భాషలోను-ఆంగ్లభాషలోను కూడ కలవు. దీనినిబట్టి దక్షిణదేశమున వాని వ్యాప్తి యూహింప వచ్చును.

పేర్కొన్నాడు.[1] "అల తాళ్లపాక చిన్నన్నను శ్రీ రామలింగకవీంద్రు" అని రామలింగకవి కూర్మపురాణమునను "రామభద్ర రామలింగన తిమ్మన ప్రముఖులగుచు" అని గన్నికల్లు వేంకటరమణకవి కవికరంజక శిఖామణిపరిణయమునను. "శ్రీసుకవి రామలింగని శ్రీమంతుండై వెలుంగు శ్రీనాథకవిన్- అని కూచిమంచి అగ్గకవియు రామలింగ నామమువే పేర్కొనిరి- ఇక తల్లూరి నరసింహకవి నాగ్నజితీపరిణయములోని యీ క్రింది స్తుతి చూడుడు-

ఉ. రంగుగఁ బాండురంగని తెలుంగులరంగ రచించి వేడ్కమీ
ఱంగ ఛలోక్తులన్ నృపుగరంగ నొనర్చు పొరంగు వీఁగి ము
ట్టంగ మెలంగు నేరుపు గడంగి చెలంగు సద్యశో
లింగని రామలింగ కవిలింగ కళానిధిఁ గణించెదన్[2]

ఇంకను కొన్ని గలవు. గ్రంథవిస్తర భీతిచే విరమించుచున్నాము. శైవమగు రామలింగని పేరే- శాశ్వతముగా సాహిత్య లోకమున నెలకొన్నది-

అర్వాచీన కాలమున- శతావధాని చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు రామలింగకవిగానే రామకృష్ణుని నుతించి యున్నారు.

ఉ. సంగత చాతురీమహిమసార ఘుమం ఘుమిత ప్రసిద్ధ స
ర్వాంగ మనోహరాయిత కవితారభటీ పరిపూర్ణ సర్వ ది
క్ప్రాంగణు హాస్యకృత్కవి ననర్గళచారు పద్యప్రయోగ శా
లిం గణుతించువాఁడఁ గవి లింగని లోఁగని భక్తిపెంపునన్-[3]

ఆంధ్రకవులు. 1914.

---

1. చూడుడు ప్రబంధరత్నావళి. వేటూరి ప్రభాకరశాస్త్రిగారి సంకలనము (1918) పుటలు 125 1.6.

2. ఈ ప్రబంధములన్నియు సముద్రితములే- ఒక్క కూచిమంచి అగ్గకవి చంద్రరేఖా విలాపము మాత్రము రహస్యముగా ఒకరితో ముద్రింపబడినది.

3. కలగూరగంప.

రామలింగకవి పేర కొన్ని ప్రబంధములు ఉన్నవి. అవి రాయల ఆస్థానమున నతని హాస్యచాటు కవితా రచనా ప్రతిభ వలన. అతను ప్రబంధకవిగా పరిగణితుడు కాలేదు. రాయల ఆస్థాన ప్రవేశము గలిగించినది ఉద్భటారాధ్య చరిత్రమే. తరువాతకూడ నాతడు కందర్పకేతు విలాస హరిలీలా విలాసాది కృతులు రామలింగని పేరితో రచియించినట్లు తెలియుచున్నది. అయినను పై కారణమున నాతడు ప్రబంధకవి ప్రశస్తి బడయలేదు.

అతని పాండురంగ మాహాత్మ్యము వ్యాప్తము కాగానే అనగా అప్పకవి యుదాహరించిన కారణమున నతడు కావ్యకవిగా పరిగణితు డయ్యెను. కావున రామకృష్ణనామము తోడనే ప్రసిద్ధి (కవుల) కెక్కెను. శబ్దరత్నాకర కారునినుండి కవుల చరిత్రలం దన్నిట నీ రామకృష్ణనామమే గలదు.

అధునిక కాలమున రామకృష్ణనామమునకు కూడ స్తుతిలేకపోలేదు.
గోత్రియావధాన కోవిదత్వంబున
బహుముఖముల వారి పద్దునావి
పాండురంగ మహిమ భాసిల్లుచుండుట
రామకృష్ణ ఘనత రహితలంతు.

అని తమ విశ్వేశ్వరీయమున కవిస్తుతిలో భారతవర్ష మహా మహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నము పంతులుగారు పేర్కొన్నారు.

శివపురాణాది మహాగ్రంథ కర్తలు శ్రీ నందిరాజు చలపతి రావుగారు తమ మంగళగిరి మాహాత్మ్యములో రామకృష్ణకవి నిట్లు స్తుతించినారు:

చ. సకల కళా విలాసయుతు సారసజ్ఞుని గణ్యపుణ్యు భా
స్కరకవి సమాజమంజువదగుంభను సన్నుత పాండురంగ నా
మక కృతికర్త హాస్యరసమాన్యుని ధన్యుని ధీరు రామకృ
ష్ణకవి సుధీవతంసమును సన్నుతి సేసెద మాననంబునన్. 1-51

ఇంకొక విశేషము, కవులచరిత్రలలో రామకృష్ణకవి పేరున్నను, రామకృష్ణకవి జీవితములో- అన్నియు రామలింగని కథలే యుండుట చేత, తొలినుండియు వారిరువురు వొకే వ్యక్తులని స్పష్టపడుచున్నది.

ఆధునిక ఖండ కావ్యములలో కృష్ణపక్షమునకు ప్రతిద్వంద్విగా వ్రాయబడిన శుక్లపక్షమున- తెనాలిరామకృష్ణు నద్భుతముగా ఉద్గ్రంథ కర్తలైన- అనంతపంతుల రామలింగస్వామిగారు చిత్రించినారు.

తెలుగుకవులలో వెండితెరపై యెక్కిన చరిత్ర తెనాలి రామకృష్ణునిదే.

తెనాలి వంశము

తెనాలి రామకృష్ణకవి మూడవ తమ్ముని మనుమడు, రామభద్రకవి తన "ఇందుమతీ పరిణయము" అన్న కృతిలో తన వంశము నిట్లు వర్ణించుకొన్నాడు.

సీ. ప్రాభవ మీరు పెదతాత పాండురంగాది మ
త్కృతు లొనర్చెను రామకృష్ణ సుకవి
యచ్యుతుం డన్నప్ప మా పినతాత రచియించెఁ
బాఁగ సుదక్షిణా పరిణయంబు
మా తాత శ్రీగిరి చాతురీ విఖ్యాతి
శ్రీశైలమాహాత్మ్య కృతి యొనర్చెఁ
గడిమి మా తండ్రి యిమ్మడి రామకృష్ణార్యుఁ
డనఁ గీర్తిగనెఁ సంస్కృతాంధ్రములను


గీ. వారలను మించె మా యన్న వీరరాఘ
వాఖ్యకవి సర్వకవితా మహత్త్వమునను
నిన్ను నా చాన సంతామ చెన్నఁ దరమె!
ప్రాజ్ఞహృదయాబ్జ రవి! రామభద్ర సుకవి.[1]   23 ప.

1. ఈ ప్రబంధమును వినదురునే- ఆంధ్రప్రదేశ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము వారు ముద్రించియున్నారు.

పై పద్యమును బట్టి రామకృష్ణకవి వంశము నిట్లు దెలుప వచ్చును-

కౌండిన్య గోత్రము-

రామయ - లక్ష్మమ-



అన్నయ సుదక్షిణా పరిణయము ముద్రితమైనది- కవిచరిత్రల కెక్కినదే- కాని దీనిని గూర్చి ప్రత్యేక విమర్శన తేనే లేదు-

శ్రీగిరి శ్రీశైల మాహాత్మ్యము లభ్యము కాలేదు-

ఈ భద్రకవి తన పెదతాతయని రామకృష్ణకవిని ప్రశంసించుటయేగాక, కవిస్తుతిలో ప్రత్యేకముగా నాతని నిట్లు వర్ణించినాడు.

ఉ. మామక నవ్యకావ్యము నకుంచిత మాధురి సాధురీతిగా
యామకృత ప్రబంధ రచనా యతపాక చతుర్విధైక వా
ర్తా మహిమోజ్జ్వలాఢ్య కవితా ఘనకామహు మత్పితా
మహున్
రామయ రామకృష్ణకవిరాజుఁ దలంచి నుతించి మ్రొక్కెదన్. 13. ప.

తన పినతాత నన్నయ నిట్లు స్తుతించినాడు-

గీ. తడను సంభవ మణివి సుదక్షిణా ప
రిణయముఖ కావ్యరచనా ధురీణు నంధ్ర
కవిగడంబులోనఁ బ్రఖ్యాతిఁగన్న
యన్నప కవీంద్రు ధీసాంద్రు నభి నుతింతు- 14-ప.

రామకృష్ణకవికి కొడుకులు లేరు. ఒక్క కొమార్తె మాత్రము గలదు- ఆమెను లింగముగుంట రామకవికిచ్చి పెండ్లిచేసినాడు-"రామ

కృష్ణాఖ్యజామాత ప్రకట విభవు" అని అతడు చెప్పుకొన్నాడు- "రామకృష్ణాఖ్య జామాత" అన్నందువలన రామకృష్ణుడుగా వ్యవహృతుడైన తరువాతనే యీ వివాహము చేసెనని తెలియుచున్నది

అల్లుడు లింగమగుంట రామకవి క్షేత్రమాహాత్మ్యములు వ్రాయుటలో, మామగారిని మించినవాడు- మామ రెండు క్షేత్ర మాహాత్మ్యములు వ్రాయగా, అల్లుడు మూడు వ్రాసినాడు-

అవి : 1. అనంతశాసన మాహాత్మ్యము- (వాశీ క్షేత్రము)
2. చతుర్వాటికా మాహాత్మ్యము- (చదలువాడ)
3. వేంకటగిరి మాహాత్మ్యము- (తిరుపతి)

ఇవికాక మత్స్యపురాణము, వామనపురాణము-అనుపురాణములనే గాక లక్షణతిలకము అను లక్షణ గ్రంథము రచించినాడు- పై వానిలో మొదటి రెండు మాత్రమే లభించుచున్నవి- అవి అముద్రితములు. ఈ విషయములు నేటి కవిచరిత్రల వాఙ్మయ చరిత్రల మూలమున తెలియుచున్నవి.

లింగమగుంట రామకవి - రామకృష్ణుని జామాత

లింగమగుంట రామకవి రామకృష్ణకవి యల్లుడని నిదివఱకే కవి చరిత్రకారులు, వాఙ్మయ చరిత్రకారులు లిఖించినట్లు వ్రాసిరి- కాని యీ విషయమై కొంత విచారించి చూడగా నిది సరియైనట్లు కన్పట్టుట లేదు-[1]

తెనాలిరామకృష్ణుని యల్లుడైన రామకవి- క్రీ. శ. 1560-70 ప్రాంతమువాడు- రామకృష్ణుడు క్రీ.శ. 1560 ప్రాంతమునకు డెబ్బదై యేండ్ల పైబడిన వృద్ధు- అతను తానేబది యరువది సంవత్సరముల

1. ఈ విషయము నా దృష్టికి తెచ్చినవారు, నా పెద్దకుమారుడు శివసుందరేశ్వరరావు- అతడీ పీఠికను చదువుచున్నప్పుడీ రామకవి జామాతృత్వమునుగూర్చి సందేహము వెలిపుచ్చి నన్ను మఱియొకసారి పరిశీలింపమని కోరినాడు. బాగుగా పరిశీలింపగా, అతని సందేహము సరియైనదే యని తోచి యీవిషయ ప్రకటించినాను.

లోపల నీ వివాహము చేసెనని యనకొన్న నది పొసగదు-ఆకాలమున వంతకుముందు రామకృష్ణుడు, రామలింగనామముతోనే యున్నాడు. రామకవి- రామకృష్ణనామము చెప్పుటచే- అతడు తన వయఃకాలమున నీ పెండ్లి చేసెనని చెప్పుట కుదురదు-

ఇంతకూ, రామకృష్ణునిగూర్చి, అతని సోదరులను గూర్చి- తెనాలికవి కుటుంబమును గూర్చి విశేషములను దెలిపిన-రామభద్రకవి- రామకృష్ణకవి మూడవ తమ్ముని కుమారుడు- రామకృష్ణుని కొక కూతురున ట్లు గాని- ఆమె లింగమగుంట వారి కోడలని కాని తన యింందుమతీ పరిణయమున చెప్పలేదు. (చూడుడు ఇంతకుముందు నే నిచ్చిన తెనాలి కవివంశవృక్షము) వాస్తవముగా లింగమగుంట రామకవి, రామకృష్ణుని అల్లుడే అయిన యెడల- వారి సమకాలికుడగు- రామభద్రకవి యీ విషయము తప్పక తన ఇందుమతీ పరిణయమున చెప్పెడివాడు- అతడు రామకృష్ణకవికి సంతానమున్నట్లు చెప్పలేదు- సరికదా తన చినతాత- అన్నప్పకు సంతానమున్నట్లు చెప్పలేదు- తన తాత శ్రీగిరినుండియే ప్రారంభించినాడు, రామకవికూడ కవిగా ప్రసిద్ధుడేగాన- రామభద్రకవి తనకృతిలో నాతని పేర్కొని యుండెడి వాడు.

అయితే, "రామకృష్ణాఖ్య జామాత" అను దానికెట్లు సమన్వయము- అన్న ప్రశ్న వచ్చును దానికి జవాబు నిట్లూహింపవచ్చును.

రామభద్రకవి యిచ్చిన వంశవృక్షమును బట్టి రామభద్రుని తాతయైన- శ్రీ గిరికవికి- రామకృష్ణుడను కొమారుడుగలడు- ఇతడే ఇన్నాడి రామకృష్ణకవి, రామభద్రకవి తండ్రి- రామభద్రకవికి, వీర రాఘవకవి యను అన్న యున్నట్లుగా నందుగలదు- ఈ యిన్నాడి రామకృష్ణకవి కుమార్తె- లింగమగుంట రామకవిభార్య కావచ్చును- రామకవి, "రామకృష్ణాఖ్య జామాత" అనగా ఈ రెండవ రామకృష్ణుని కుమార్తె యాతని భార్య కాదగును- కాని రామభద్రకవి తనకొక చెల్లెలున్నట్లు చెప్పలేదు-వంశ వర్ణనలలో సాధారణముగా కొడుకులనే గాని, కూతుండ్రను పేర్కొను నాచారమంతగా కానరాదు ఎటున్నను రామకవి తెనాలివారి యల్లుడే- అతని మామ కవీశ్వరుడైన రామ

(లింగ)కృష్ణుడుగాక, అతని సోదరుని కుమారుడైన రెండవ రామ కృష్ణుడని మనము గ్రహింపవలెను.

ఇంకను నిమ్మడి రామకృష్ణుడే రామకవి మ మయనియు రామ కృష్ణకవి కాదనియు ఈ క్రిరియొు విధముగా సమర్థింపవచ్చును–

నిజముగా, రామకృష్ణ కవీంద్రుడనంటే మహామహుడే తన మామగారైన అట్టి తన మామగారిని గూర్చి– ఏమియు చెప్ప కుండ రామకవి "రామకృష్ణాఖ్య" అని ముక్తసరిగా చెప్పుటయెంత మాత్రము తటస్థింపదు– కాబట్టి– రామకృష్ణాఖ్య శబ్దము రెండవ రామ కృష్ణునకే వర్తించును.

3. రామలింగకవి – వైష్ణవమతస్వీకారము – రామకృష్ణుడు

ఉద్భటారాధ్య చరిత్రము మూలమున తెనాలి రామలింగ కవియు, పాండురంగ మాహాత్మ్యకవి, తెనాలి రామకృష్ణుడును వొకరే యని నిర్ణయమైన వెనుక తెనాలి రామలింగకవి శైవమును వీడి వైష్ణవమతమును స్వీకరించెనని విమర్శకులు గలుగు వ్రాసియున్నారు– ఈ విషయమై నింతకు ముందెవ్వరు చర్చించిరేమో నాకు తెలియదు– అందువలన దీనినిగూర్చి కొంత పరిశీలన చేసి యీ క్రింది విషయము లను పాఠకలోకమునకు నివేదించుచున్నాను.

పాండురంగ మాహాత్మ్యము విరూరి వేదాద్రి మంత్రికి కృతి– వేదాద్రిమంత్రి పెదసంగయరాజునొద్ద వ్రాయసకాడ్గా గి. అతని కాలము క్రీ. శ. 1548– కావున వేదాద్రి మంత్రి కాలమదియే– ఇందువలన క్రీ. శ. 1548 నుండి రామకృష్ణ నామము వ్యాప్తిలోనికి వచ్చినదని మనము గ్రహింపవచ్చును.

ఈ కావ్యమున రామలింగకవి కృతిపతియైన వేదాద్రిమంత్రి తనను సంబోధించిన విషయమిట్లు తెలిపినాడు.

"ఘను రామకృష్ణకవి (1-22)

"రమ్యగుణ కృష్ణరామయ రామకృష్ణ (1-28)

"రామకృష్ణ కవిచంద్రా! సాంద్రకీర్తిశ్వరా (1-28)

వీని కనుగుణ్యముగా ఆశ్వాసాంత గద్య వ్రాసినాడు "ఇది శ్రీ పరమ పద సనాథ నిరవధిక కృపా పరిపాక పరచిత సరసకవిత్వా సనాథరామ

కృష్ణకవినాథ ప్రణీతమైన పాండురంగ మాహాత్మ్యంబను పరమ భాగవత చరిత్రంబునందుఁ బ్రథమాశ్వాసము".

వేదాద్రిమంత్రి రామకృష్ణుని "పరగ స్త్వన్నిధి" (1-35) అని సంబోధించి, శ్రోత్రగావ్యముచే, "పరమ వైష్ణవకోటి నలంకరింపు"మని కోరినాడు.- రామకృష్ణుడు "పరమ వైష్ణవ రత్నంబులకుం బ్రయత్న పూర్వకముగా నభివందనం బాచరించి

క. వాక్కాంతాశ్రయు భట్టరు
చిక్కాచార్యుల మహాత్ము శ్రీగురుమూర్తిన్
నిక్కపుభక్తి భజించెద
నిక్కాపట్యకళా కలాప మీడేఱుటకున్ (1-17)

అని వైష్ణవాచార్యుడగు చిక్కభట్టును, తన గురువుగా పేర్కొన్నాడు- ఈ వైష్ణవ గురు శిష్యత్వ సంబంధ …చేతను కృతియందలి కథావస్తువు వైష్ణవ క్షేత్రమగుట చేతను విమర్శకులు రామకృష్ణుని వైష్ణవత్వమును స్థిరపఱచినారు.

రామకృష్ణుడీ కృతియందు చేసిన స్తుతులం వాడిన వైష్ణవ పారిభాషిక పదములను బట్టి వైష్ణవమును స్వీకరించి నాడన్న భావము నకు మఱింత దోహదము చేసినవి-

I ఆ 1, వ. వైష్ణవ స్వీకారార్హు
7 వ గరుత్మంతుని స్తుతి.
8 వ శ్రీమదష్టాక్షరీ సేవైక నిపుణుండు-
పఠిత దివ్యప్రబంధ సంధానుండు-
దివ్యవైష్ణవ పురాణ చతుష్టయాభిజ్ఞుండు.
52 వ, సకల వైష్ణవశాస్త్ర సిద్ధాంతము.
70 వ యతిరాజ రచిత భాష్యగ్రంథ నిర్ణేత.
I ఆ 2-19 విష్ణు సహస్రనామ పాఠము-
24 తిరువారాధనము.
100 పరమపదసనాథు పరమపదనాథుడు. 112, 116

పాండురంగక్షేత్ర మాహాత్మ్యముకంటె రామకృష్ణుని చివర కృతియగు ఘటికాచల మాహాత్మ్యమునందు కొంచెమెక్కువగా వైష్ణవ పారిభాషికములు గలవు.

నాటకమునందు దివ్యతిరుపతి క్షేత్రములు 'తిరు'నామము పేర్కొనబడినవి.

గోవిందశర్మ 'తిరుపవిత్రంబును, తిరుమణి తిరుచూర్ణమును' మేనధరించి
తిరు తులసితో పూజచేసెను- (2-8-11)

ఆయన భోజనమున శ్రీ రంగని కావేరు కలవు (2-
తిరుపతిలో నవర్షులు స్నానమాడిరి ఆళ్వారు తీర్థము
విష్ణుపారమ్యము విశదీకరింపబడినది
"శర్వాది సువర్వ నయన సాధ్యరక్షక...- (8 4)

కౌండిన్యుడు గోవిందశర్మకు వైష్ణవాగమ కథానుక్రమము బోధించినాడు (2-49) బాలుడైన నందుని కౌండిన్యుడు సుదర్శన చక్ర చిహ్నితుని గావించి మంత్రోపదేశము చేసినాడు (2- ఇంకను, పంచసంస్కారము (3-37) ముకుందమాలజప శేషాన్న ప్రసాదము (-24) ఊర్ధ్వపుండ్ర ధారణ (3-28) వైఖానస ప్రస (3-28) ఇట్టి వైష్ణవమత సిద్ధాంత ప్రవర్తకములైన విషయము లిం ప్రస్తావింప బడినవి.

పై రీతిగా రామకృష్ణుని కృతులలో వైష్ణవ సంప్రదాయ రచనా విధాన ముండుటచేతను పేరుకూడ వైష్ణవ సంబంధియగుట చేతను రామలింగకవి శైవమునువీడి, శ్రీవైష్ణవము నవలంబించెనని విమర్శకులు వాఙ్మయ చరిత్రకారులు నిర్ణయించి యాతనికి నామములుంచినారు. ఈ సందర్భమున రామకృష్ణుని కృతులు సామూలాగ్రము చదువకుండ వారివారి యభిప్రాయము ప్రకటింపగా అంధపరంపరా న్యాయమున- నితరులు వానిని యనుసరించుటతో రామకృష్ణకవిని గూర్చి యింతటి యపప్రథ వ్యాప్తమైనది. రామకృష్ణుడు వైష్ణవుడని యనుటకు వారుచూపిన ఉపపత్తులివి.

1 రామలింగడు వైష్ణవమగు కృష్ణుని పేరు ధరించుట.
2 వైష్ణవ సాంప్రదాయిక పారిభాషికములు వాడుట
3. వైష్ణవ గురువు నాశ్రయించుట.
4. వైష్ణవుని కృతిపతిగా నొనర్చుట.

6. వైష్ణవక్షేత్ర మాహాత్మ్యములనే కావ్యవస్తువుగా స్వీకరించుట

ఈ యుపపత్తుల నన్నింటిని నపాటముగా ఖండించి

"రామకృష్ణ దాజన్నాంకితము
శైవుడే గాని వైష్ణవు డెంత
మాత్రము కాడు"

అని సిద్ధాంతము చేయుచున్నాను.

1. వైష్ణవనామ స్వీకరణము

రామకృష్ణాది నామములు వైష్ణవులలోనే గాని శైవులలో నుండవని యనుకొనుట ఎంతమాత్రము సరికాదు. ప్రాచీన శైవ వాఙ్మయమును పరిశీలించిన నందు వీరశైవు[1]లు, వైష్ణవనామములు ధరించినట్లుగా నెన్నియో యుదాహరణములున్నవి. వీరశైవమత ప్రవర్తకుడగు బసవనికంత్రి మాదిరాజు (మాధవరాజు) తల్లి మాదాంబ (మాధవాంబ). బసవపురాణమున - కేశిరాజు (కేశవరాజు) గోవింద భట్టారకుడు చెన్నరామయ్య, నరసింగ మొన్నయనారు, నారయ్య, (నారాయణుడు) మాదన్నగణదాన, మాదన్న గొబ్బూరి, మాదవ్వ భాగవాది, రామనాథుడు, ఏకాంతరామయ్య (ఇతడు చాలా ప్రసిద్ధుడు. బసవపురాణము 7 వ ఆశ్వాసమున నీతని కథ గలదు) ఉదరద రామయ్య, చిక్కలకామన్న, సింగయ్య-సింగబల్లహుడు, సిద్ధరాముడు మొదలగు శివభక్తులు గారు. పండితారాధ్యచరిత్రమున - కమలవ్వ కేశి (ఉత్తమాంగద) కేశి (ధూర్జటి) కేశి రాజయ్య కొండగుడి, కేసయ్య కేసరయ్య, కేసయ్య (దావ) మధుపయ్య, మాదన్న (చిక్క) రామ దేవడు, రామయ్య (మైమన) రామన్న, రామిసాహిణి, సింగన మంచి, సింగయ్య, సింగయ్య దనగణ, సింగవ్వ, సింగిదేవడు, మొదలగు శివభక్తులు గలరు. వీరందఱు 13వ శతాబ్దివారు, అంతకు పూర్వులును

---

1. తెలుగు దేశమున శైవము అనగా, వీరశైవము, తప్ప వేఱొకటి లేదని తోచుచున్నది. అది జంగమసంప్రదాయము. ఆరాధ్యసంప్రదాయము అని రెండు విధములు. ఆరాధ్యులనే వీరమాహేశ్వరులని యందురు. జంగమసంప్రదాయము తెలుగుదేశమున వ్యాప్తము కాలేదు.

ఇంతయెందుకు వీరశైవమునకు విజ్ఞానపీఠమై, ఆరాధ్యవీరశైవ సంప్రదాయములను ఆచంద్రార్కము సాహిత్యమున నిలువజేసిన పాల్కురికి సోమనాథుని తండ్రిపేరు విష్ణురామదేవుడు, తల్లి పేరు శ్రియాదేవి.

"శ్రీ జిష్ణుడగు విష్ణురామదేవుండు
తేజిష్ణువగు శ్రియాదవి యమ్మయుం జు
గారవింపఁగ నొప్పుగాదిలిసుతుఁడ"

బసవపురాణావతారిక

పండితారాధ్యుల శివతత్త్వసారమున - "గోవిందప్రియు," "విష్ణు వరేణ్యా" యన్న సంబోధనలు గలవు - 15,16వ శతాబ్దులలో ఇకటూరి వారిలో రామలింగ, రామనారాధ్య నామధేయులు పెక్కుమంది గలరు,

అద్యతన యుగమున - చాగంటి సీతయ్యశాస్త్రిగారు - (వీరు ఉర్లాము శ్రావణీ విద్వత్పరిషదధికారులు. గొప్ప విద్వాంసులు) ఆరాధ్యులు - విజ్ఞాన సర్వస్వము తొలుత వెలయింపజేసిన కొమర్రాజు వెంకటలక్ష్మణరావుగారు ఆరాధ్యులు - ఈ నడుమనే శివసాయుజ్యము నందిన శివలెంక శంభుప్రసాదుగారు (వీరు పండితత్రయములోని శివలెంక మల్లన పండితుని వంశము వారు) తమ కుమారునికి రాధాకృష్ణయని పేరుపెట్టినారు. రాధాకృష్ణగారే నేడు ఆంధ్రపత్రిక భారతి సంస్థల కర్తలు.

రామలింగమను పేరులోనే వైష్ణవమున్నది, అది శైవమే- అట్లే - [1]రామకృష్ణుడను పేరున్నను అది శైవమే.

శైవుడగు రామకృష్ణుడును శైవసంప్రదాయాను సారముగానే కృష్ణనామము దాల్చినాడుగాని వేరొండు భావముచేగాదు - అతనికి "శైవవైష్ణవ పురాణావళీ నానార్థములు కరతలామలకములు" (పాండు 1-28) అగడు ఉత్తర హరివంశమున శ్రీకృష్ణుడు సంతానార్థియై

---

1. క్రీ. శ. 1612 లో వీర వెంకటపతి రాయలకాలమున లింగనారాధ్యుని పౌత్రుడు మల్లికార్జునారాధ్యపుత్రుడు, రామకృష్ణారాధ్యజోస్యులన్నట్లు శాసనములవలన తెలియుచున్నది. శాసనావళి సి. ఆర్. కృష్ణమాచార్యులు - ఆంధ్రపత్రిక 1926 సంవత్సరాది సంచిక పుట 256

శివునిగూర్చి పంద్రెండేండ్లు తపస్సుచేసిన కథ తెలుగును - అందు వలన లింగశబ్దమునకు బదులు - కృష్ణశబ్దమును చేర్చుకొని రామకృష్ణుడని వ్యవహృతుడైనాడు - కృష్ణుడు శివభక్తుడే కదా, ఇంతేకాక ఆరాధ్యశైవమున రాముడు కృష్ణుడు పరమ పాశుపతులుగా నారాధితులు.

శ్లో॥ దుర్వాసకశ్యప విరించి మృకండుపుత్ర
దేవేంద్ర, బాణ, హరి, కృష్ణదధీచిరామ
(శ్రీ) వామదేవకవి కుంభజగౌతమాదీన్
పుణ్యానిమాన్ పరమ పాశుపతాన్ స్మరామి"

దుర్వాస, కశ్యపుడు, విరించి, మార్కండేయుడు, ఇంద్రుడు, బాణుడు, హరి, కృష్ణుడు, దధీచి రాముడు, వామదేవుడు, శుక్రాచార్యుడు, అగస్త్యుడు, గౌతముడు - వీరు పరమపాశుపతులు.

ఇది శైవులకు నియతమైన దీక్షావిధానములో ప్రతిపూజా సమయమున జపతాహ్వానములో నున్నదిగాన చాల ప్రాచీనము

శైవకవుల కృతులు

విష్ణు ప్రశంస

శివపూజా విధానమున విహితమైన విష్ణు రామకృష్ణ నామ స్మరణమువలన శివకవులు రచించిన శైవకృతులలో విష్ణు పారమ్యము వర్ణితము కాదుగాని, విష్ణుమాహాత్మ్యము ఉగ్గడింపబడును - ఈ హేతువుచేతనే, రామలింగకవి శైవకృతియగు ఉద్భటారాధ్యచరిత్రమున - విష్ణుమాహాత్మ్యమును ప్రతిపాదించియే యున్నాడు.

శైవకృతులలో విష్ణుప్రశంస

శివపూజా విధానమున-రామకృష్ణుల స్మరణయుండుటచేతను విష్ణువు శివభక్తుడని పురాణకథ యుండుటచేతను శైవకవి కృతులలో విష్ణుపారమ్యము వర్ణితము లేదుగాని-విష్ణుమాహాత్మ్య మొగ్గడింపబడును. శంభుదాసుడగు ఎఱ్ఱన యిట్టిదృష్టితోడనే, నృసింహపురాణమున శైవుడైనను విష్ణుమాహాత్మ్యమును నద్భుతముగా వర్ణించినాడు పోతన

భాగవతమునకు విష్ణుమాహాత్మ్యము నెట్లువర్ణించినది పెర్కొంటూ భాగవతము శాసనాదితమే
"శా, మూడాభూషణ రత్నమై వెలుఁగుచున్ శ్రుత్యుత్తమాంగంబులన్
జూడంగాఁదగు విష్ణుపాదమున" (1-157)
"దేవకియును వసుదేవుఁడును గన్న కేలి
మనుజ విగ్రహుఁడగు త్రైలోక్యవిభుఁడు" (3-59)
ఈ శైవరంగ్రాయము నెఱుంగక రాళ్ళపల్లి వారు—పై రెండింటిని ప్రస్తావించి యిట్లు వ్రాసినారు

"ఉద్భటారాధ్యచరిత్రమునకు (అ. 3 వ 145-157)

ఇష్టలింగధారణ విధిని కవి వర్ణించినను శ్రీవధోరణిని గమనించితి మేని ఆదీక్షను అతఁడును గ్రహించియుండెనేమో యనిపించును. కాని స్మార్తుల సాంప్రదాయకమైన అతని విష్ణుభక్తిని ఉద్భటారాధ్య చరిత్ర చూపఁగూడ,
"మూడాభూషణ రత్నమై వెలయుచున్ శ్రుత్యుత్తమాంగంబులన్
జూడంగాఁదగు విష్ణుపాదము" (1-157)
"దేవకియును వసుదేవుఁడును గన్న కేలి
మనుజ విగ్రహుఁడగు త్రైలోక్య విభుఁడు (3-59)
అనుమాటలు సందుచేసుకొని చూపుచున్నది" (పుట 16)

మతసాంప్రదాయ విధుల "తీవ్రధోరణి" "శాంతధోరణి" అను రెండు పద్ధతులున్నవని యున్నయెడల శ్రీ శర్మగారు వానిని వివరించి, రామలింగకవి శైవము "తీవ్రధోరణి" అని చెప్పవలెను. అంతేకాని, పద్ధతి వివరింపకుండ యిట్లు చెప్పుట ఎంతమాత్రము సరికాదు—ఇంతకు రాళ్ళపల్లి వారికి, అసలు రామలింగకవి లింగధారణ దీక్ష గ్రహించిన విషయముకూడ అనుమానాస్పదముగా నున్నదేయని "గ్రహించియుండెనేమో అనిపించు చున్నది" అను వాక్యము స్పష్టపఱచుచున్నది—రామలింగకవి కంఠోక్తిగా, తాను దీక్షను గ్రహించినాఁడని—ఉద్భటారాధ్యచరిత్ర ప్రారంభమునందే చెప్పగా, తరువాతి కవి చరిత్రకారులు విమర్శకులెల్లరును నాతడు తొలుత శైవుడనియే ఘోషించుచుండగా, వీరనుమానపడు చుండుట యెట్టిదో, ప్రాజ్ఞులే తెలుపుదురుగాక,

శైవకృతిలో "ఈ మాటలు సందుదేమున్నది" సందు చేసు కొనుట అనగా, ఎవశాళ్ళచేత పోయినను "చోటుచేసికొనుట" అని యర్థము-రామలింగకవి శైవసంప్రదాయము ననుసరించియే, విష్ణు మాహాత్మ్యముసు ప్రకటించెనని యీ పలుకే తెలిపితివి-రాళ్ళపల్లి వారు శైవుడే చూపినారు-కాని యింకొక విష్ణుసంబంధ ప్రశంస యుండదు గదా.

సీ గీ. "సత్యభామాధిపతిశౌరి చలనమొంగి
ఖలిమిగింవని వాటి కల్పద్రుమంబు" (1-88)

అని-కృష్ణుని పారిజాతాపహరణ వృత్తాంతము-సూచితమైనది

ఇక "స్మార్తుల సంప్రదాయము, విష్ణుభక్తి యొక్కటియేయని శర్మగారు తలచినట్లున్నది. ఇది యసంగద్ధమే. స్మార్తులలో, విష్ణుభక్తి గలవారే కాదు-శివభక్తి గలవారును ఉందురు. వారే-ముందు (పుట 15.) "అద్వైతిస్మార్త బ్రాహ్మణులలో శివభక్తి యెక్కువగా కలవారుకూడ లింగధారణము చేయరు" అని స్పష్టపఱచినారు. ఈవారి వాక్యము వలన, స్మార్తులలో శివభక్తిగలవారుకూడ నున్నట్లు నిశ్చితమే గదా. అప్పుడు-15వ పుటలో వారు వ్రాసినదానికి, 16 వ పుటలో వారు వ్రాసినదానికి, సంబంధము లేకపోవుటయేగాక అవి పరస్పర విరుద్ధములై యున్నవి[1].

2. వైష్ణవ పారిభాషిక పద ప్రయోగము

రామకృష్ణుడు వైష్ణవసంప్రదాయిక పారిభాషికపదప్రయోగము చేసినంతమాత్రమున-అతడు వైష్ణవుడు కానేరడు-రామకృష్ణునికి పూర్వుడగు నమస్త శివుడున్ను కవిత్రయములోని ఎఱ్ఱన వంశీయుడైన చదలువాడ మల్లన-వైష్ణవప్రబంధమగు విప్రనారాయణచరిత్రము (తొండరడిప్పొడి ఆళ్వారు) ప్రబంధముగా రచించియున్నాడు-కథ విశిష్టాద్వైత మతమునకు పట్టుగొమ్మలైన పన్నిద్దఱాళ్వారులలో నొకడగు విప్రనారాయణుని కథ-కాని మల్లనకవి ఎట్లు తన్నుగూర్చి చెప్పుకొని నాడో చూడుడు

---

1. చూ పూర్వోక్త సాహిత్య అకాడమీ పీఠిక—

"శ్రీ విశదయశోన్నతుఁ గాననుమీ
జననీ సందర్శ నరసపాహిత్యజనీ
జనకుని నార్వేలాన్వయు
ఘనుఁ గని శ్రీవత్సగోత్రు శైవాచారున్." 17 ప.

తాను శంభుదాసుఁడు ఎఱ్ఱన చిన్ని మనుమఁడనని చెప్పుకొన్నాఁడు గద్యమున డా ఎఱ్ఱన గద్యవలెనె ప్రారంభించినాఁడు. "శ్రీ శంకరస్వామి సదాశ్రమవిరాజిత చరణసరోరుహధ్యానానందసౌందర్యధుర్య" తండ్రి యైన సింగన-శివపూజా పరాయణత్వము నిట్లు తెల్పినాఁడు

శా. శాకల్యాన్వయశేఖరుండు మేలావళంబుగా నద్రిక
న్యాజానిని భజియించు నిత్యనియతిన్ దశాంగుల పూజాక్రియా
ప్రాభిష్ణుత్వమున్ జపించు దినమున్ బంచాక్షరీ మంత్రమున్
జేకొంచుండు సింగనార్యుఁడు గుణోత్కృష్టుండు
వి. నా. చరిత్రము 1. 30-ప

మల్లన శ్రీకాళహస్తీశ్వర భక్తుఁడు.

ఇట్టి శైవాచార సంపన్నుఁడగు మల్లన-[1]విప్రనారాయణచరిత్రము, వైష్ణవుఁడు రచించినట్లుగానే-అద్భుతముగ నుండునట్లు మనోజ్ఞముగా రచించినాఁడు-ఇందలి వైష్ణవపారిభాషికములు చూడుఁడు.

అంగరంగ వైభవములు, ఆచార్యపురుషుఁడు, కాని వేష్టువులు జీయ్యలు, తిన్నిరు దాసళ్ళు, తిరుకాపులు, తిరుచూర్ణము, తిరుణాపు తిత్తులు, తిరునామము, తిరునాళ్ళు, తిరుకుట్టవపు జిందెలు, తిరుమణి, తిరుపావడిగెలు తిరువాముడి, తిరువుళ్ళము, తిరుపీనము, తిరుచెరుమాళ్ళు, కంబులు, పట్టెసామములు, ముద్రకర్త రామానుజకోదర్శ భాష్యము, రామానుజకూటము సంకీర్తనపరులు, సాత్తని వైష్ణవులు నావడి మున్నగునవి ప్రయుక్తములైనవి పై వానిలో కొన్ని పద ములకీ ప్రబంధమే ప్రమాణముగా గ్రహింపబడినది.

---

1. ఈ ప్రబంధము, కాకినాడ ఆంధ్రసాహిత్య పరిషత్తువారిచే క్రీ. శ. 1989 లో ద్వితీయ ముద్రణ మందినది-దానికి పీఠికా కర్తను నేనే-ఈ ప్రబంధమును గూర్చి యింతవఱకు సాధికార విమర్శ ప్రకటితము కాలేదు.

సారంగు తమ్మయ వైజయంతీ విలాసకథ యిదే-అతడు వైష్ణవ ప్రపత్తి గలవాడే-అయినను-అతని కృతిలో వైష్ణవ పారిభాషికము లిందున్నన్ని లేవు. అది కేవల రసైక ప్రబంధముగా నుండును. దీనిని బట్టి, వైష్ణవ పారిభాషిక పదరచనను పురస్కరించుకొని రామకృష్ణుడు వైష్ణవుడనుట పొసగదు.

3. వైష్ణవ గుర్వాశ్రయము

రామకృష్ణుడు, భట్టరు చిక్కాచార్యుని తన గురువుగా కీర్తించిన పద్యమునావల ఉదాహరించితిమి-వైష్ణవ గురువును పేర్కొన్నంత మాత్రముచేత-రామకృష్ణుని వైష్ణవుడనుట పొసగదు-శైవుల కు-గురువు లింగధారణ దీక్షనిచ్చినట్లు, వైష్ణవుడగు గురువు తప్తముద్రాంకధారణముచేసి, విశిష్టాద్వైత మతానుయాయిగా నొనర్చును-రామకృష్ణుడు విశిష్టాద్వైత మతసంప్రదాయానుసారముగా చిక్కాచార్యుల శిష్యుడై, తప్తముద్రాంకధారి యయ్యెనని యెవ్వరైన ప్రమాణముగా నిరూపింపగలరా? అని యడుగుచున్నాను. వైష్ణవులు శైవులైనట్లు మనకు నిదర్శనములున్నవిగాని శైవులు వైష్ణవులైనట్టుగా నొక్క నిదర్శనమును లేదు-చక్రపాణి రంగనాథుడను వైష్ణవుడు శైవుడై శైవకృతులు రచించినట్లు కవి చరిత్రలు సాక్షమిచ్చుచున్నవి-రామకృష్ణుని విషయమున నట్టి యుదంత మెచ్చటను గానరాదు. రామకృష్ణుడు తప్తముద్రాంకధారియైన వైష్ణవుడైనచో, పాండురంగ మాహాత్మ్యమున నిష్టదేవతాస్తుతి పూర్వకావ్య సంప్రదాయానుసారముగా నుండక మఱియొక విధముగా నుండెడిది-గురుముఖమున మతదీక్షపొందిన శిష్యులు, శైవులుగానిండు, వైష్ణవులుగానిండు వారి వారి మత సంప్రదాయముల ననుసరించి, ఇష్టదేవతా స్తుతిని గావిం

చెదరు!, శైవులైన వారెట్లుగా, అష్ట దేవతా స్తుతి చేయుదురో, ఆ రీతిని తన ఉద్భటారాధ్య చరిత్రమున రామకృష్ణుడు చూపియేయున్నాడు ఇక పాండురంగ మాహాత్మ్యమున విష్ణుదేవతాస్తుతియు వైష్ణవకృతి యగుటచే నున్నదేగాని, వలుగా లేదు— ఇందు శివస్తుతి గూడ నున్నది.

వైష్ణవ కృతులు

ఈశ్వర స్తుతి

శైవులలో ముందు నేను చూపినట్లు, విష్ణుని నీతులతో నిగా శైవులిగా భావించుట వలన — విష్ణుస్తుతి యుండును — (చూ నన్నెచోడుని కుమార సంభవ.) శివతత్త్వసారము, శ్రీనాథ శివరాత్రి మాహాత్మ్యము, పాల్కురికి సోమనాథుని బసవపురాణాదులు కాని రచనలు ప్రథమముగా పేర్కొనబడినాయి—శివ భక్తుడైన తెనాలి రామకృష్ణకవి పోతన విష్ణుస్తుతి కూడ (చూ మూడవ పద్యము) చూపలేదు గడే ఉద్భటారాధ్య చరిత్రమున—విష్ణుస్తుతి గావించినాడు. (చూ 8 వ పద్యము) కాని వైష్ణవమగు పాండురంగ మాహాత్మ్యమున నీ క్రింది రీతిని శివస్తుతి యున్నది

ఉ. ఈ చిత్రకాను నీవైన దీపప్రవృద్ధి యైయు ఎప్పుడేవ్
జూచితి రేఖలటంచు దనచట్టు కుశాదులు గొల్లగాఁగన
ర్ధావిత చంద్రమాంగ జలమ్మైన శివాహ్వయుకల్ప శాఖ వే
దాచలసంతతి కిత్తికలకాటి వెన్నెలమ్మాడ్కి జూచుతన్.

రామకృష్ణుడు తనవైష్ణవకృతి వైనతట్టను భట్టాచార్యుని యొద్ద శిష్యుడైన తన సిద్ధాంత మనుసరించి వైష్ణవుడై నవో, తన కావ్య

[1] ఆంధ్ర సాహిత్యమున తెలుగు సాహిత్యంబు న—ఇష్టదేవ స్తుతి ఉత్పత్తి వికాసములు—క్రమపరిణామము—భిన్నభావ—మున్నగు విషయములని పరిశోధన ప్రారంభమే కాలేదు—అట్టి పరిశోధనకు కొంత దోహదము నిచ్చుటకే యీ విషయమును కొంచెము విస్తరించినాను—దీనినిగూర్చి పరిశోధన చేయువారికి, కొన్ని యాధారములుండవలెను—సత్కథ దుర్గా మాహాత్మ్య నిర్ణయ పద్ధతి ననుసరించుచు నిట చేసితిని—ప్రామాణ్య పండితులు మాత్రమే చేయగలరు,

ముగ శివస్తుతి చేయడు. ఇది విశిష్టాద్వైత మతమునకత్యంతవిరుద్ధము– వైష్ణవు లెంతమాత్రము శివనామోచ్చారణము చేయరు–శివ నామము వినబడిన చెవులలో గంటలు కట్టుకొను ఘంటాకర్ణులున్నారు– విశిష్టాద్వైత మతమునకు, శివునిపేరుకూడ అపవిత్రమని, తెలుపుటకు నొక యుదాహరణము చూపుచున్నాను.

శ్రీ మద్రామాయణము

రామాయణమున–(శ్రీ)రామ పట్టాభిషేకానంతరము అయోధ్యకు తిరిగి వచ్చునపుడు సీతకు రాముడు విశేషములను చూపించెను.

"సేతుబంధమితి ఖ్యాతం త్రైలోక్యేన చ పూజితమ్
ఏతత్పవిత్రం పరమం మహాపాతకనాశనమ్
అత్రపూర్వం మహాదేవః ప్రసాదమకరోత్ప్రభుః"

అని చెప్పినాడు–పురాణము లందేమి, వ్యాఖ్యానములందేమి, రాముడు సేతువువద్ద శివలింగప్రతిష్ఠచేసెనియు, నదియే నేడు రామలింగేశ్వర నామముతో వెలయుచున్నద యు స్పష్టముగా చెప్పుచున్నది.

కాని విశిష్టాద్వైతమత సంప్రదాయాను సారముగా రచితమైన గోవిందరాజీయ భూషణతిలక వ్యాఖ్యానమున– మహాదేవశబ్దము శివ పరము గనుక దానిని చెప్పుట శిష్టము లేక–అశబ్దమును–విభీషణ– సముద్రుడని యిట్లర్థము చెప్పినారు.

"మహాన్ దేవ సముద్రః"

ఇచ్చట ఇటువర్యాయముగా నిఘంటువులలో మహచ్ఛబ్దమున్నది గాని, మహాదేవశబ్దము లేనే లేదు–శివనామమును బహిష్కరించుటకు వైష్ణవులెంత పట్టుదలతో నుందురో తెలుపుటకు పై విషయము వివ రించినాను–(చూ॥ గోపినాథరామాయణము–పీఠిక–31–33 పుటలు–శ్రీ. శే. మేడేపల్లి వేంకటరమణాచార్యుల వారిది (1923)

ఇట్లు వైష్ణవమతమున, శివనామమునకే బహిష్కారము లేకపోగా కావ్యములయందు శివస్తుతి యుండుట గగనకుసుమము.

విశిష్టాద్వైత మతానుసారముగా, కావ్యావతారికకు (శ్రీ)కారము చుట్టిన రాజులు, అమూక్తమాల్యదలో, శివస్తుతి చేయలేదు సరికదా తనకృతిని (శ్రీ) తిరుపతి వేంకటేశ్వరునకు కృతినిచ్చియు, చెప్పుట

...ఎం. టీక. లేని "ఈశ్వర" శబ్దమును చేర్చి వాడనేలేదు-చూడుడు వేంకటేశ్వర (1-...) వేంకటపతి (1-16) వేంకటాచలపతి (1-49) వేంకటాచల ... (...) వేంకటరాయా (3-1) అంబుజోదరుగా ... శేషాద్రి రాజు ... 1-37) వృషగిరిపతిగా (4-1)[1] శేషనగవరద ... (5 1) ... శేషాద్రి ... (6-1)

ఈశ్వరశబ్దము శివునియందే, నితరదేవతలయందు ప్రవర్తింపదు.

'వేదాంతేషు యమాహు రేక పురుషం వ్యాప్య స్థితం రోదసీ
యస్మిన్నీశ్వర ఇత్యనన్యవిషయశ్శబ్దో యథార్థాక్షరః
అంతర్యశ్చ ముముక్షుభిర్నియమిత ప్రాణాదిభిర్మృగ్యతే
సస్థాణుః స్థిరభక్తియోగసులభో నిశ్శ్రేయసాయాస్తు వః'

కాళిదాసు విక్రమోర్వశీయనాంది

కావుననే రాయల యుగమున వైష్ణవకవులనీ నియమము ... విషయమును స్వీకరించిన అయ్యలరాజు రామభద్రుడు రామాభ్యుదయమున సిద్ధిరాజు తిమ్మరాజు తన పరమయోగి విలాసమున శివస్తుతి చేయనేలేదు-కేవలము వైష్ణవులేయైన శేషము తిరుమలాచార్యుని యండిదీపికావ్యాఖ్యానమున, శేషము రఘునాథాచార్యుని ... మహీపాల చరిత్రమున-కట్టావరదరాజు శ్రీరంగ మాహాత్మ్యమున ఈశ్వరస్తుతి లేదు-ఇందువలన-శివస్తుతి వైష్ణవ కవిరచిత కావ్యములలో నుండదని సిద్ధాంతము

అల్లసాని పెద్దన వైష్ణవుడుకాడు

ఈ సందర్భమునను, రామకృష్ణుని సమకాలికుడైన అల్లసాని పెద్దన ... శఠగోపయతి గురువని యు, అందుచే పెద్దన వైష్ణవుడయ్యెననియు

---

1 ఆముక్తమాల్యద (వే. వేంకటరాయశాస్త్రిగారివ్యాఖ్య)యందు 7 ఆశ్వాసములున్నవి-7వ ఆశ్వాసాదిని "వేంకటాచలవిహారా" అని సంబోధనగలదు-కాని ఈ పద్యము రాయలకృతము కాదు-ఆముక్తమాల్యద-ఆశ్వాససంఖ్య-అను నా వ్యాసము-భారతి-(1970. అక్టోబరు)
ఈ విషయము నింతకుముందెవ్వరు తెలుపలేదు.

విమర్శకులందఱును [illegible]యున్నారు. [illegible] పెద్దన వైష్ణవుడు కాడు. మను చరిత్రమునన్‌ "[illegible]" అన్న శివస్తుతి పద్యము అందఱికి పరిచితమే. [illegible] వైష్ణవుడే యైన [illegible] శివస్తుతి [illegible]యరాదు. కాని శివస్తుతి చేసినవాడు [illegible] పెద్దన వైష్ణవుడు [illegible]. భట్టు [illegible] దేశికేందుని శిష్యుడ[illegible]యు, కవి [illegible] [illegible]-శివస్తుతి చేసినాడు, [illegible] వైష్ణవుడు కాడు.

ఈ [illegible] పెద్దన [illegible] గురువు శిష్యులమని చెప్పికొన్నంత [illegible] శివాద్వైతులు కారనియు, వారు [illegible] [illegible] సిద్ధాంతములను గ్రహించుటకు [illegible] వైష్ణవ [illegible] కావలసినది కేవలము సాహిత్య విషయమే [illegible] కాదనియు గ్రహింప వలెను.

దీనికి హేతువు [illegible] వైష్ణవమతాను యాయులైన రాజులకు కృతినిచ్చు [illegible] సంప్రదాయము తెలుసుకొనుట యావశ్యకము

పెద్దనయు, [illegible] గొనుటకు తగిన సాధన సంపత్తి [illegible], [illegible] యాతనికి శిష్యుడై, ఆ మతసిద్ధాంతములను గ్రహించె[1]-రామకృష్ణుడు నట్లే వైష్ణవమత సిద్ధాంతములు గ్రహించుటకై చిక్కాచార్యుల శిష్యుడయ్యెను-మఱియు [illegible] సంప్రదాయిక గ్రంథములు, మతసంప్రదాయములు, గురు [illegible] తెలుసుకొనవలని దేగాని, వేఱు మార్గము లేదు-[illegible] వైష్ణవ గుర్వా

1. ఈ సందర్భమున-రాయలు [illegible] పుచ్చుకొన్న [illegible] మనుచరిత్ర [illegible] కృతిలేదని గ్రహింప వలెను.

శ్రేయమున్నంతమాత్రమున వైష్ణవులు కారని రామకృష్ణుడు వైష్ణవుడు కాడని నిర్ణయము.[1]

4. వైష్ణవకృతి పతిత్వము

పాండురంగ మాహాత్మ్య కృతిపతి విరూరి వేదాద్రి మంత్రి ఆర్వేల వైష్ణవుడు గాడు—ఆరువేలనియోగి— "సరసగుణరత్నాకరా! షట్సహస్రాన్వయాకరా!" అని పంచమాశ్వాసాంతమున కృతిపతి సంబోధన—'షట్సహస్రాన్వయాకరా' అనగా ఆరువేలకులమున కధికుడు ప్రముఖుడు—అని అర్థము—ఇదియొక్క ఆరువేలనియోగికుమాత్రమే చెల్లును విరూరి వేదాద్రిమంత్రి, నియోగియైనను విశిష్టాద్వైతమత సిద్ధాంత గ్రంథములన్నియు నధ్యయనముచేసి వైష్ణవము స్వీకరించుటకు తగిన యర్హత గడించెను. అందువలననే రామకృష్ణుడు కృతిపతిని గూర్చిన యీ విశేషణము గ్రంథాది పద్యమునందే "వైష్ణవస్వీకారార్హ విరూరి సత్కులపతిన్ వేదాద్రిమంత్రీశ్వరున్" అని చక్కగా తెలిపినాడు. ఇరువురు [illegible] సన్నివేశము—రామకృష్ణుడు మొదట ఆదిశాఖ—యగు ప్రథమశాఖ నియోగియై శైవమతము స్వీకరించిన కవి,

ఆర్వేల వేదాద్రిమంత్రి మొదట ఆర్వేలనియోగియై యావెనుక వైష్ణవము స్వీకరించినవాడు—కవి కృతిపతి యిరువురు నియోగులై శైవ వైష్ణవమతములు స్వీకరించుట సంఘమున—శైవవైష్ణవ మత విద్వేషములు లేవని నిరూపించుటకు హేతువగుచున్నది. ఇందులకిరువురు [illegible] సంఘటనలు కేవలము వైష్ణవకవుల కృతిపతులలో గానరాదు.

5. వైష్ణవక్షేత్ర మాహాత్మ్య రచన

రామకృష్ణుడు—వైష్ణవక్షేత్ర మాహాత్మ్యములు రచించెనుగాన నాతడు వైష్ణవుడగుటయు సమంజసముగాదు, రామకృష్ణుని కృతులు—

---

1. మన ప్రబంధములు కేవలము రసపోషణకే గాక—మతసంప్రదాయికములని తెలుపుటకే విషయమింతవఱకు విస్తరించవలసి వచ్చినది—సారాంశము, మన ప్రబంధములను కేవలము సాహిత్య దృష్టితోగాక మత సంప్రదాయిక దృష్టితో పరిశీలించివిమర్శింపవలయుననుట.

పాండురంగ మహాత్మ్యము-ఘటికాచల క్షేత్రమహాత్మ్యము-రెండును శాస్త్రములకు వైష్ణవములుగా తోచినను, అవి స్వతస్సిద్ధముగా వైష్ణవ క్షేత్రములు గావు-శైవక్షేత్రములు వైష్ణవక్షేత్రములుగా మారినవి

పాండురంగ మాహాత్మ్యము

పాండురంగ క్షేత్రము శివక్షేత్రమే-అందలి దైవము విఠలేశ్వరుడు-పాండురంగశబ్దమునకు శివుడనియే యర్థము-పాండురాంగు వత్సరుణ జటాచయాన్విత సితాహిఫణామణులొప్ప-అని నన్నెచోడని కుమార సంభవము 8-79 ఈ క్షేత్రము శివక్షేత్రమే-కాబట్టి యే-రామకృష్ణుడీ క్షేత్ర మాహాత్మ్యమును శైవవర్ణనతో ప్రారంభించి-నిరూపాధి-సాధనులను శైవక్షేత్ర ప్రశంసచేసె-అగస్త్యుడు. (పరమ శైవోత్తంసుడు) కుమారస్వామితో కైలాసమున కేగినట్లు వర్ణించినాడు. తరువాత గౌరీశంకరుల యుద్యానవన విహారము, కుమారస్వామి తలిదండ్రులను దర్శించుట-ముక్తామణి సమర్పణము, శివుడు తీర్థదైవతగా లోచనముండునని చెప్పుతిగ్గి కతో ప్రథమాశ్వాసము ముగిసినది-ఇందు ఏభాగమున వైష్ణవ ప్రశంసయే లేదు.

2. ద్వితీయాశ్వాసము - పుండరీకునికథ

ఇందు పుండరీకుడు ఉబ్బులింగమువద్ద నున్నాడని వర్ణన-"[1]ఉబ్బులింగము వోలెనుండుచెడ" (2-26) వైష్ణవులెవ్వరును, శివ [illegible]మువలె లింగనామమును నిరసింతురు. కథ వైష్ణవమైనను రామకృష్ణుడు శివుని యుపమానమే వైష్ణవ భక్తునికి వాడినాడు. దశావతారస్తుతిలో బుద్ధావతారము వర్ణితమైనది. ఇది వైష్ణవ సంప్రదాయము గాదు- ఇదే 166 వ పద్యమున "దనునిధి విఠలేశ్వరుడు దైవతరత్నము" అని వైష్ణవ క్షేత్రాధిపతి

---

1. ఆకాడమీ ముద్రితమున "ఉబ్బిలింగమువోలె" అనియుండుట తప్పు-అది "ఉబ్బులింగము"గా నుండవలెను. ఉబ్బులింగము-అనగా భూమినుండి పైకుబ్బిన లింగము-స్వయంభూలింగము.

రైన నికలునికి 'ఈశ్వర' శబ్దము చేర్చి నిక్షలేశ్వరుడని వర్ణించినాడు. ఈ యాఖ్యానమున నారదుడు శివుని కథలు వచ్చుట తెలుపబడినది. ఇందు కైలాస వర్ణన గలదు శివుడు [illegible] క్షేత్రమాహాత్మ్యము చెప్పుట కలదు.

3 తృతీయాశ్వాసమున [illegible] విష్ణు కడకేగుట – అన్న [illegible] "విరథ [illegible] [illegible] (3-50) అని [illegible] యువనాశనము చెప్పబడినది. ఇందు రాధ [illegible] రాధా ప్రసక్తి లేదు.

4 చతుర్థాశ్వాసమున రాధ తపస్సు. ఇందు రాధ విభూతి ధరించినట్లు చెప్పబడినది

సీ. పా. [illegible]

[illegible] (4-3)

తపోవనము [illegible] "పుష్పముల [illegible] – భూతిభూషితా పుంజము" (4-14) [illegible] చెప్పబడినది. విభూతి ధారణ శైవ లక్షణము.

5. సీ పా. [illegible]

యుగము వెల్మిడిపూత యొప్పుననగ (5-18)

ఇచట వెల్మిడిపూత–భస్మము–విభూతి పై వాని కన్నింటిని మించినది పాండురంగ నికలుని వర్ణన

[illegible]

[illegible]

[illegible]

[illegible] మువ్వల్

అంబు [illegible] గరంబమరు

[illegible]

[illegible] దళించెం ద్విజగంబు

[illegible] (5-58)

ఈ వర్ణనమున పిర్గలు [illegible] వయసుగల శ్రీకృష్ణునిగా రామకృష్ణకవి నిరూపించినాడు. అతనికి "అలికాంబకము" అనగా

నొసట కన్నుగలదు. శ్రీకృష్ణునకు ఫాలభాగమున నేత్రము లేదు. ఫాలభాగమున నేత్రము గలవాడు శివుడే కేవలుడైనను లేడు-అతడు త్రినేత్రుడు.

ఇంకను నిందే విశదముగ త్రినేత్రుండుగా వర్ణితుడు—

ఉత్సాహ. వచ్చివచ్చి కల్పకచ్చువంటి యొటినాసంగ
న్విచ్చవచ్చు గచ్చుకాయ తెంచి యాడుబాని లో
నిచ్చు వెచ్చగంటివాని నింటి వెన్న గ్రుచ్చు వ
న్వచ్చు విల్తుఁగన్నతండ్రిఁ బాండురంగనిత్తునన్ (6–197)

ఇచట స్పష్టముగా "వెచ్చకంటివాడు" అనగా అనల నేత్రుడు శివుడని గలదు.

ఈనాటి పాండురంగమాహాత్మ్య పరిష్కర్తలకు నీ విషయము మనగామనము కాకపోవుటచే, చతుర్థాశ్వాసమున నీశ్వరుడు త్ర్యక్షుడు మూడు నేత్రములు గలవాడని యుండగా నది యర్థముగాక ఆ పద్యము నెట్లు సందేహాస్పదముగా ముద్రించిరో చూడుడు.[1]

"క. తణము త్ర్యక్షార్థమైన (మయిన ?) దీ
క్షణలలితంబగు పయోధికన్యను వదన మీ
క్షణ మొసరించు కృతికి నా
క్షణముగఁ గల వళుల సుకృతజాత ఫలంబుల్" (4–181)

ఈ పద్యము పరిష్కర్తల కర్థమగా లేదు-పద్య మిట్లుండవలెను.

క్షణము క్షణార్థమునన్ ద్రీ
క్షణలలితంబగు పయోధికన్యక వదన మీ
క్షణ మొసరించు కృతికి నా
క్షణమునఁ గల వళుల సుకృత జాతఫలంబుల్

పై పద్యార్థ మిది.

1, ఆనాటి ముద్రణ-పుట 182 న్రట యడుగున పాఠములు కి. క్షైనద్రీక్ష-ర్థ క్షైనద్రీ-క్షైనద్రీక్ష-మైనదీ 8 ప్రతులలో 'ద్రీక' శ్రీక అని యుండగా దానిని గమనింపక-దీక్ష" అని నిరర్థక పాఠము మూలమున నుంచినారు.

ఒక్క క్షణమైన = క్షణకాలమైనను, అర్ధక్షణకాలమైనను (త్రిశ
లోచనుఁడు = మూడు కన్నులతో నొప్పు-పరమేశ్వరుఁడును = విష్ణు
యొక్క వదనమును = ముఖమును, ఈక్షణ మొనరించు = చూచున
కృతికి = మాటివవకు, ఆ క్షణమున = తక్షణమే, అఖిల సుకృతజా
ఫలమ్ముల్ = అన్ని పుణ్యకర్మముల ఫలములు, గలవు = లభి పగలవు.

ఇచ్చట క్షణ, శబ్దము, త్రిక్షణ-ఈక్షణ-అక్షణ-అను సాంకే
మహోహారముగా కూర్పబడి రామకృష్ణుని పదగుంభనకు తార్కాణ
మున్నది.

ఇందువలన విశ్వగుఁడు, శివుడేగాని విష్ణువు కాదు.

ఘటికాచల మాహాత్మ్యము

ఘటికాచల మాహాత్మ్యమున ప్రసిద్ధుడైన నృసింహదేవుడు శివుడే-ఘటికాచలేశ్వరుడు-నేటికిని ఘటికాచలమనునది చోళసింహ పురమని నామాంతరము-ఈ కృతిలో వైష్ణవ పారిభాషికము వైష్ణవ క్షేత్రవర్ణన యున్నను - నిచ్చట దైవము - నృసింహాకృతి త్రినేత్రుడే-

శ్లో॥ సత్యజ్ఞాన సుఖ స్వరూప మమలం క్షీరాబ్ధి మధ్యస్థితం
యోగారూఢమతి ప్రసన్నవదనం భూషా సహస్రోజ్జ్వలం
త్ర్యక్షం చక్రపినాక సాభయ వరాన్ బిభ్రాణ మర్కచ్ఛవిం
ఛత్రీభూత ఫణీంద్ర మిందుధవళం లక్ష్మీనృసింహం భజే.

అని ధ్యానశ్లోకము-ధ్యానశ్లోకము తెల్పుచున్న దైవస్వరూపమున కారాత్మక వర్ణించునది-ఈ ధ్యానశ్లోకము ననుసరించియే రామకృష్ణకవి యీ కృతిలో నృసింహుని త్రినేత్రునిగా నిట్లు వర్ణించి యున్నాడు.

గీ. చా: కనకవ చెలంగు నంగారక విధమునను
గానవచ్చెడి మిక్కిలి కంటికాని (శ్రీ 8)

అధునికయుగ ప్రవర్తకులగు కొక్కొండవారు ప్రత్యేకముగ ఘటికాచల మాహాత్మ్యము రచించుటయేగాక, తమ మహాగ్రంథము శివేశ్వరీయమును, ఘటికాచల నృసింహునికి సంకితము చేసి యున్నారు, వారు పై ధ్యానశ్లోకము నిట్లాంధ్రీకరించినారు,

శా. సత్యజ్ఞాన సుఖస్వరూపుఁగొలుతున్ సద్భక్త వార్ధిస్థితున్
శ్రీకళ్యాం చమ్ముఖు తొాగి పంక్త్యా సమేతున్ శ్రీమద్వి
ఘూషోజ్జ్వలున్
నిత్యానందకవిహార సాధుజనహారున్ నీరేజబంధుద్యుతిన్
ప్రత్యక్షీకృతపత్తుని గృత్యేశున్ శ్రీ నృసింహ ప్రభున్.
(విశ్వేశ్వరీయము ప్రథమబింబము 120 పద్యము)

కృతిపతి సంబోధనల యందును నృసింహుడు త్రినేత్రుడుగానే సంబోధింపబడినాడు.

డిండిమ వృత్తము

"జ్వాల జ్వలిత వీక్షణ ఘన సంఘగర్జనా"
పంచమ బింబము 620 ప.

తారక వృత్తము

తరుణేందు హుతవహాంబక తారక విలసింహా
శరణాగత భరణాశ్రిత శంకర సురసింహా
హరణాఖ్య లఘుకర్ణా ఘటికాచల నరసింహా
కరుణాకర కృతిరత్నము గైకొనుము నృసింహా.
(షష్ఠబింబము-శాబ్యాంతము 19 ప.)

రామకృష్ణుడు ఘటికాచల క్షేత్రమున శివుడు నున్నట్లుగా నిట్లు తెలిపినాడు.

క. వారంతఃదద్విమాన
ద్వారము నోరైంది నిలువ దక్షిణదిశగా
చేరి శౌనం బ్రసవాయుధ
వైరి నిరీక్షించి ప్రబంధ వైభవమెసగన్ (8–7)

దీనినిబట్టి ఆ క్షేత్రమున దక్షిణదిశ-శివుడున్నట్లు స్పష్టము.
దీని ననుసరించియే కొక్కొండవారును ఆ క్షేత్రమున శివు డున్నట్లుగా నిట్లు సంబోధించినారు.

వసంత తిలక వృత్తము

శర్వా మహేశ పరమేశ రమేశ సేవ్యా
శర్వా ఉమామ్య త్రిదివేశ త్రిదివ్యసేవ్యా

కాశీ ఖండము రామేశ సత్ప్రతేశా

కాళేశ కాంతి కేసరి ఘటికాచలేశా, చతుర్థ బిందువు 181

వై కాళిద్రి ఘటికాచల క్షేత్రములు-పాండురంగ క్షేత్రము వలె, కొల్లి శివక్షేత్ర రస కస్తు నిర్మిత ము

రామకృష్ణుడు వాస్తవముగా వైష్ణవుడే యైనచో, పై రెండు క్షేత్రములయందు శివ పర శి యీ తమాషా ప్రసంగము చేయుండగనే కేవలము వైష్ణవపరముగా నీ క్షేత్రములను వ్రాసియుండును. అట్లు లేకపోవుటచే ఇదియును వాని వాస్తవము శైవుడనియే నిరూపించుచున్నది.[1]

సాహిత్యమున శైవ వైష్ణవ మత విభేదములవలననే మన ప్రబంధము లుత్తమ స్థాయి కెక్కవని యీనాటి విమర్శకులొక మూహించుట కేవలము మళ్లాను. శైవ వైష్ణవములు సాహిత్య సమన్వయము వలననే మన ప్రాచీనాంధ్ర సాహిత్యము సుసంపన్నమై, మహోదాత్త మైనది. రామకృష్ణుని యీ సమన్వయముగా వచ్చుచున్న ఆరాధ్య శైవ సంప్రదాయము ననుసరించియే యీ రెండు వైష్ణవ క్షేత్ర మహాత్మ్యములు రచించినాడు.

రామకృష్ణుడు తనకు పూర్వులగు శైవాచార సంపన్నులగు ఎఱ్ఱన, పోతనల సాంప్రదాయమును గాగొని యిరువురు విష్ణుకథాసంబంధమైన క్షేత్రమాహాత్మ్యములను వర్ణించినాడు. ఎఱ్ఱన, శంభుదాసుడు లక్ష్మీనృసింహావతారము (అహోబిల క్షేత్రము) అను నృసింహ పురాణము రచించుటయేగాక రామకృష్ణావతారముల రెండింటిని, రామాయణమున హరివంశముల వర్ణించెను. పోతన వీరశైవుడైనను, భాగవత సంప్రదాయమునకు మూలగ్రంథాయమానమైన భాగవతము రచించెను. ఎఱ్ఱన, పోతన లిద్దఱు ఆరాధ్యశైవులే. అట్లే రామకృష్ణుడును ఆరాధ్యశైవ సంప్రదాయము ననుసరించి, ఆ సంప్రదాయ ప్రవర్తకులు యనుగుణముగా వైష్ణవ క్షేత్రమాహాత్మ్యములు రచించి ప్రసిద్ధి వహించి, ప్రాచీన కవితా సంప్రదాయమును నిలిపెను.

---

1. ఇందువలన రామకృష్ణుని రచనా వైఖరి అన్న శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారి గ్రంథమంతయు పూర్తిగా పరా మైనదని వారికి లోకము గ్రహింపవలెను.

మీతవిషయమై చర్చించునపుడా యా మత సంప్రదాయములు తెలియని యెడల, సాహిత్య విమర్శ అప్రస్తమగునని చూపుటకే యింతగా వ్రాయవలసివచ్చినది. రామకృష్ణుడు శైవుడే యని సిద్ధాంతము.

ఈ సందర్భమున ఘటికాచల మహాత్మ్యమున వర్ణింపబడిన నూటయెనిమిది దివ్యతిరుపతులను గూర్చి చర్చింపవలసియున్నది.[1] రామకృష్ణుడు నూటయెనిమిది తిరుపతులలో ఆంధ్రదేశమునకు సంబంధించినవి తిరుపతి, అహోబిలము అను రెండింటినే పేర్కొన్నాడు, గాని రామకృష్ణుని కొలఁదేండ్ల వెనుకనే యున్న అయ్యలరాజు నారాయణామాత్యుడు, హంసవింశతిలో నూటయెనిమిది తిరుపతులను పేర్కొను సందర్భమున (4-2.2) నొక సీసమాలిక 108 చరణములు గలది కలదు. అందు తెలుగుదేశమున శ్రీకూర్మము, సింహాచలము, ధర్మపురము, శ్రీకాకుళము, రామతీర్థము-అను వైష్ణవ క్షేత్రము, లుదాహృతములైనవి. ఇందు పాండురంగ విఠలుడు-ఘటికాచల నృసింహుడు గలరు. కాని తక్కిన వానిలో కూడ భేదములున్నవి-వాని నన్నిటిని చర్చించుట కిది యుదను కాదు-"తిరుపతులు" అన్న పదము చేతనే, నివి విష్ణుసంబంధమైనవని తెలియుచుండుటచే, వైష్ణవము వ్యాపించిన తరువాతనే వీని గీ ప్రసక్తి సాహిత్యమున గలిగినది. ఈ నూటయెనిమిది తిరుపతులను గూర్చి యింకను పరిశోధింపవలయునని తెలుపుచు నీ విషయము ముగించుచున్నాను.

విమర్శకాభిప్రాయములు - ఖండనము

రామకృష్ణుని గ్రంథములను కూలంకషముగా వ్యాసంగము చేసిన అతని చరిత్రను సమగ్రముగా వ్రాయుచున్న, నాకదెట్లు తన జీవితమున, శైవారాధ్య మత సాంప్రదాయములు పాటించినాడో తెలియగలదు-కాని నేటి విమర్శకులు, వాఙ్మయ చరిత్రకారులు. దీనిని సరిగా గ్రహింపకపోవుటవలన నింతవఱకు వ్రాయవలసి వచ్చినది.

1. చూ, ఘటికాచల మాహాత్మ్యము సాహిత్య అకాడమీ ప్రచురణ-డాక్టరు కేతవరపు రామకోటిశాస్త్రిగారి పీఠికా పరిష్కరణములతో మున్నది.

కవి జీవితమున గ్రంథముల మూలమున వ్యక్తమగుచున్న యంశములను గ్రహింపక నొకరి నొకరనుసరించుటవలననే యిట్టి పరిస్థితి యేర్పడినది.

ఈనాటి విమర్శకులలో ప్రముఖస్థానము వహించిన విశ్వనాథ వారు రామకృష్ణునిగూర్చి యెట్లు వ్రాసిరో చూడుడు.

"రామకృష్ణునిది జన్మతోడిది శైవము అతనియొద్ద వైష్ణవము శిథిలమైనది"[1].

రామకృష్ణునిది జన్మతోడిది శైవము గాదనియు, పుట్టుకచేత నాతడు స్మార్తుడనియు యీవఱకే నిరూపించితిని-ఇక విశ్వనాథ వారు రామకృష్ణుని వైష్ణవమునకు శిథిల వైష్ణమన్నారు-ఇది రామకృష్ణుని గ్రంథములలో ఒక్క పాండురంగ మాహాత్మ్యమును మాత్రమే పురస్కరించుకొని వ్రాసినది. రామకృష్ణుడు వైష్ణవము స్వీకరించెననియూ, అది వైష్ణవమతము క్షీణదశలో నున్నప్పుడు తను గ్రహించెనని యర్థము. కాని ఉద్భటారాధ్య చరిత్రము బట్టి పాండురంగ మాహాత్మ్య, ఘటికాచలమాహాత్మ్యము ననుసరించి యీ వాక్యము, పూర్తిగా సదియు, నది వైష్ణవము క్షీణదశయనియు వారి ప్రాయము. ఇది అవిమర్శన మూలకము ఒక మతమునుండి మఱియొక మతము మార్చుకొన్నప్పుడు-అందును, ఒక మతము నిష్ఠాతుడైన పండితుడైనప్పుడు, క్షీణదశలో, శిథిలమైన సంప్రదాయములు గల మఱియొక మతమును స్వీకరించునా? అదియుగాక రామకృష్ణుడు భట్టరు చిక్కాచార్యుడను వైష్ణవ గురువు నాశ్రయించి, ఆ మత సిద్ధాంతములను నామూలాగ్రముగా నెఱిగినవాడు. అట్టివాడు, శిథిలమైన వైష్ణవము నవలంబించుననుట పూర్తిగా అసంగతము-అసంబద్ధము.

విశ్వనాథవారి వాక్యములను ప్రమాణముగాగొని, వైష్ణవులే ఆయన రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారును రామకృష్ణుని వైష్ణవ గురుశిష్యత్వమును పరిశీలింపక-రామకృష్ణునిది శిథిల వైష్ణవమనియే

---

1. తెలుగు విజ్ఞాన సర్వస్వము. పుట 1002

వ్రాసినారు. వారు రామకృష్ణుని వైష్ణవమును గూర్చి చర్చించి వ్రాసినమాటలివి.

"అసలు బడమే భద్రముకాని రామకృష్ణుని యీ వైష్ణవములో అది వడగల సంప్రదాయమా, తెంగల సంప్రదాయమా అను ప్రశ్న వట్టి వినోదమాత్రమే.

అంగా సాహిత్య విమర్శనము-[1] వినోద మాత్రమని వారి యభిప్రాయమునకెట్టి విలువ 'యీయావలెనో పాఠక లోకమే నిర్ణయింపగలదు. ఇది యంతయు గ్రంథములు క్షుణ్ణముగా చదువక పోవుటచేతను. నితర మత సంప్రదాయము తెలియంగక పోవుటచేతను వచ్చిన యనర్థకము వీరి పీఠిక చదివినచో, వీరు-ఆముక్త మాల్యద యందు-ప్రతిపాదితమైన వైష్ణవ మత సిద్ధాంతములనుగాని-రాయ లందు ప్రతిపాదించిన విషయములుగాని గ్రహింపలేదని స్పష్టమగును.

వైష్ణవమును గురించి సాధికారముగా చెప్పగలవారు. అనంత కృష్ణ శర్మగారని, వారి యభిప్రాయములను-నాధారముచేసికొని, ఘటికాచల మాహాత్మ్య పీఠికాకర్త[2] వైష్ణవము, పుట్టు పూర్వోత్తర ములు-రామకృష్ణుని మతము వైష్ణవము-ఘటికాచల మాహాత్మ్యమున వైష్ణవ సంప్రదాయములు అన్న శీర్షికలలో 58 నుండి 81 వరకు 28 పుటలు వ్రాసియున్నారు. అసలు విశ్వనాథ అనంతకృష్ణ శర్మల యభిప్రాయములే-నిరాధారములని శైవ పోషకత్రికముగా నిరూపించి వాను-ఇది యంతయు—

"రామకృష్ణుడు మతము మార్చుకొన్నాడు"

అన్న అభిప్రాయము వారు ప్రతిపాదింపగా, విమర్శకులందరు దానిని పరిశీలించకుండ వ్రాసినందువలన యేర్పడినది.

"రామకృష్ణుడు పేరుమాత్రమే మార్చుకొనెను
గాని
మతము మార్చుకొనలేదు"

---

1. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ముద్రణము. పుట 18.
2. ఘటికాచల మహాత్మ్య పీఠిక పుట 60.

అని నిర్ణయించితిని గనుక దీనిని గురించి వ్రాసిన పుటలన్నియు వ్యర్థములైనవి.

రామకృష్ణుని గూర్చి మదరాసు విశ్వవిద్యాలయములోను ఆంధ్ర విశ్వవిద్యాలయములోను, పరిశోధనలు జరిగి. ఆ ఇరువురు రచయితలు పట్టము పొందినారట—వానిని నేను చూడలేదు. అందువలన వానిని గూర్చి నేనేమియు చెప్పజాలను.

మతము మార్పు విషయమై యింత వ్రాసిన విమర్శకులు—ఈ విషయమును గూర్చి "రామకృష్ణుడు మొదట శైవుడైనట్లు, తరువాత వైష్ణవుడైనట్లు కన్పట్టుచున్నది" అని యొక్క వ్యాఖ్యను వ్రాసి విడిచిరి. ఈ పుటలన్నియు నాతని కవితా వైదగ్ధ్యమును గూర్చి వ్రాసిన, రామకృష్ణునికి ప్రబంధ కవులలో గల యున్నత స్థానము ఎంతో విశదపరచి యుండిరి-కాని నేటి నవ విమర్శన పథకమట్టిదిగాదు. ఇట్లైన సుకవి ప్రశంసలు వెలిగించుచుండ, మతమును గూర్చి విమర్శకులు చర్చించినది సాహితీ విమర్శనా పథకమునకు భంగకరమని భావించి అట్టిది విరమింతురని యాశించుచున్నాను.

4. రామలింగ (కృష్ణ) కవితా తత్త్వము

రామలింగ కవి కవితా తత్త్వము-శైవ వైష్ణవ మత సమన్వయము చేయుటయేగాక, భక్తి శృంగారరసములను సమ్మేళనము చేసినది.

"శ్రీ మా శైవ వైష్ణవ పురాణావళీ నానార్థ
ములు నీకు కరతలామలకనిభము"

అను వాక్యమునే తత్త్వమును విశదీకరించును.[1]

ఈ శైవ వైష్ణవ మతసమన్వయము - రామలింగకవి, ఎఱ్ఱన, పోతనల నుండి గ్రహించినాడు-ఈ విషయ మిదివఱకు తెలిపినాడను.

రచనలు - భక్తి శృంగార రస సమన్వయము

రామలింగకవి రచనల క్రమపరిణామమును బట్టి చూడగా, మొదట, భక్తిరసముతో ప్రారంభమైన అతని కవిత - "శృంగార

---

1 శైవ వైష్ణవ పురాణావళీ నానార్థ రచనా పటిష్ఠైక రమ్య మదిని" అని పాఠాంతరము.


రసాలింగిరమై" అంతమున భక్తిరసము తో, పరమ పరాప్రాప్తినొంది కవి-భక్తిరసప్రధానములైన సను నందు శృంగార రసమొక యంగముగా నుండును.

ఉద్భటారాధ్యచరిత్ర – తొలికృతిలో-శివభక్తి ప్రధానరసము శృంగార రసమంగము.
కందర్పకేతువిలాసమున – శృంగారము ప్రధానరసము
హరిలీలావిలాసము – శృంగార రసప్రధానము భక్తిరసమంగము
పాండురంగ విజయము – శృంగార రసప్రధానము
పాండురంగమాహాత్మ్యము – భక్తిరసప్రధానము శృంగారమంగము
ఘటికాచలమాహాత్మ్యము – భక్తిరసప్రధానము.

ఏకవియైన ఒకేమతమును ననుసరించిన, భక్తిరసమును శృంగార రసమును-సమన్వయించి, కావ్యరచన చేయవచ్చును-కాని భిన్నములైన శైవ వైష్ణవ మతములను సమన్వయము చేయుచు, ఒక పట్టు శైవభక్తియు మఱొకపట్టున వైష్ణవభక్తియు ప్రపంచించుట యసాధ్యము-భక్తి, కవితాప్రతిభ. రెండు గుణములు మూర్తీభవించిన కవితప్ప యితరులట్టి కావ్యరచన చేయలేరు-రామలింగకవి, రామకృష్ణుడై అట్టి లోకోత్తర కవితా సమన్వయము చేసినాడు.

స్పష్టప్రతిపత్తికై-యిట తిరిగి వివరించుచున్నాను

శైవము – శివభక్తి, శృంగారరసము – వైష్ణవము – వైష్ణవభక్తి



రామలింగ (కృష్ణ)కవి కృతులను వారి యభ్యుదయ కవితాశక్తిని విశదము చేయవచ్చును అతని శివభక్తి పరకృతులు చదివినపుడు

నాయకనాయకుడు అచ్చముగా శైవుడనియే భావింపుముగాని వేఱొండు భావన చేయను గలుగదు. అట్లే-ఆతని వైష్ణవ కృతులు చదువు చున్నప్పుడాతడచ్చముగా వైష్ణవుడనియే గోచరించును. ఇదియే [illegible] కవితా శిల్పరహస్యము-తా [illegible] నమ్మిన్యాయ దృష్టితో పై ప్రాణ ములను కూలంకషముగా వ్యక్తము చేయగలెను.

అట్లు వ్యాసంగము చేసినగాని [illegible] నము రామలింగ (కృష్ణ) కవితా తత్త్వమును-సంపూర్ణముగా నాకళించుకొనలేము.

నవ్య కవిత్వము

ఆధునిక యుగమున-"నవ్య కవిత్వ"మనగా ప్రాచీన సంప్రదాయమునకు భిన్నమై, నూతన రీతులలో కవిత (భావ, భావములు చేయునది) వెలయించుట యను నర్థమున మిక్కిలి వాడుకలో నున్నది. కవి రామలింగ కవి తన పాండురంగ మాహాత్మ్యమున, "నవ్య కవిత్వము" అను పదమును, కృతిపతిచే నిట్లు ప్రయోగింపజేసినాడు.

"శా. స్కందపురాణ నీరనిధి కౌస్తుభమై ప్రథనించు దేవకీ
నందను సత్కథోదయము నవ్య కవిత్వ కళా కలాపవన్
కుందనమున్ ఘటించి-కడు గ్రొత్తగు సొమ్ముగ నిరించి విష్ణుసే
వాములకించు నప్పరతు వైష్ణవకోటి [illegible]" (1-88)

శ్రీకృష్ణుని కథ కౌస్తుభ రత్నము వంటిది-దానికి, నవ్య కవిత్వ కళాకలాపమను బంగారము ఘటించి నూతనమైన భూషణముగా చేయుము అని భావము.

రత్నమును రత్నముగా, భూషణమువలె మనము ధరింప లేము[1] అది బంగారముతో పొదగబడిన తరువాత నే మనకు-భూషణమై ధారణ యోగ్యమగును-అట్లే రీతిగానే-ప్రాచీన పౌరాణిక కథలను రత్నములను పూర్వకవులు గ్రహించి, తమ కవితా రచన యను

1 విష్ణుమూర్తి భగవంతుడు గన కౌస్తుభము-బంగారు [illegible] నగ [illegible] తో నే భూషణముగా ధరించినాడు. ఇతరులట్లు ధరింప నర్హులు కారు. రాజులైనను రత్నములు కిరీటమున పొదుగబడును.

వర్ణనముచే, దానిని మనోహరమగు కావ్యభూషణములుగా, సంత రించినారు-ఇందువలన మనము గ్రహింపవలసిన దేమనగా, ప్రాచీన కావస్తువులనే గ్రహించి, ప్రాచీన కవుల మార్గము ననుసరించుచు, "నవ్యత"ను ప్రదర్శించుటయే-పూర్వకవుల లక్ష్యమని మనకు స్పష్ట మగుచున్నది. ఈ ప్రాచీనానుసరణమైన "నవ్యత"యే కవి ప్రత్యేక ప్రతిభను వ్యక్తిత్వమును ప్రదర్శించును-ఇదియే మన కవితా సంప్రదాయము.

ఈ విధముగా ప్రాచీన కవుల ననుసరించుచు, కానొక "నవ్యత"ను తన కవిత సంపాదించినవాడు కావుననే-రామకృష్ణకవి-తన కవిత "నవ్యకవిత్వము" అని చెప్పినాడు.

క్రీ. శ. 1550 ప్రాంతమున-ఈ నవ్యకవిత్వము అనుపదము నూతనమగుటచే, నీ పదమును-తెలుగు సాహిత్యమున ప్రవేశ పెట్టినవాడు, రామకృష్ణుడేనని వ్యక్తముచే యుచున్నది.

రామకృష్ణుని "నవ్యకవిత్వ"మనగా, ప్రాచీన కవితానుసరణ మున నవ్యత-ఆధునిక యుగమున నవ్యకవిత యనగా, ప్రాచీనతను పూర్తిగా విస్మరించిన నవ్యత-అందులకే ప్రాచీనకావ్యములు నేడును-ఆస్వాదనీయములగుచు ప్రచారములో నుండగా, నవ్యకవిత్వ కావ్యములు-విస్మృతము లగుటకు తటస్థించినది.

దీనికి కారణము లేకపోలేదు-ప్రాచీన కవిత యెప్పుడును నొక కట్టుబాటుతో నుండును-ఆ కట్టుబాట్ల ననుసరించి "నవ్యత" చెప్పబడును-కాని నవ్యకవిత్వ మట్టిదిగాదు-దాని కొక నిబంధనలేదు. మరి యది-భావకవిత్వ వాస్తవిక, అతి వాస్తవిక, దిగంబర, వచన కవిత్వాది నానావిధ రూపాంతరములొంది దేనికి నిలుకడ లేకుండ యున్నది.

పదగుంఫనము — పద్యంబు హరువు

రామకృష్ణుడు "నవ్యకవిత్వము"ను, తనప్రత్యేకకవితా విధముచే నిరూపించినాడు-ఇది

"పాండురంగ విభుని పదగుంభనము
పాండురంగ మకవి పద్యంబు హరువు

అని రెండు రీతులుగా వాడుకలో నున్నది - పదగుంభనము పద్యంపు పోరువు-భిన్నార్థకములు-

గుంభన మనగా-కూటమి కూర్పు

హారువు-అనగా మనోజ్ఞత-ఈ రెండింటిలో "పద్యంబుహారువు" అనునదే ప్రాచీనమైనట్లు తోచుచున్నది. సీతారామాచార్యులవారు శబ్దరత్నాకరము, హారువు శబ్దము క్రింద నిట్లు వ్రాసినారు. "హారువు. దే. వి. మనోజ్ఞము-ఆ. పాండురంగముకవి పద్యంబు హారువును" పాంచా. 7 (పుట 811)

ఇట పాంచా అనగా పాంచాలీ పరిణయము అన్న కావ్యమునకు సాంకేతికము పాంచాలీ పరిణయము అన్నకృతి, కాకమాని మూర్తి యను కవి రచించెను. ఈతడు క్రీ. శ. 1670 ప్రాంతమువాడు ఇందువలన నిది గ్రంథస్థమైన పూర్వపాఠమని చెప్పవచ్చును. వీరేశలింగముగారీ "హారువు" పదమునే యుదాహరించినారు.

పాండురంగ విభుని పదగుంభనంబును అన్న దానిని గూర్చి విచారింతము-దీనిని తొలుత గురుజాడవారు తమ కవిజీవితములలో దెలిపినారు

"అల్లసాని వాని యల్లిక జిగిబిగి
ముక్కుతిమ్మనార్య ముద్దుపల్కు
పాండురంగ విభుని పదగుంభనంబును
కాకమాని రాయ! నీకె తగుర (పుట-221)

"పదగుంభనము" అను పాఠమెట్లు గురుజాడ వారికి లభ్యమైనదో మన మూహింపలేము. వారు చాటుపద్యముల క్రిందట భట్టాజులు చదివిన పద్యమునే యుదాహరించియుందురు-పదగుంభనము అనునది వ్యాప్తిలోనికి వచ్చుటకీ క్రిందివిషయము హేతువుకావచ్చును,

ఉద్భటారాధ్య చరిత్ర మున 'నిగుంభన' అను పదమున్నది. "అవికావ్యముల కవితా నిగుంభనమున్నది" (1-86) కాని "గుంభన" పదము లేదు. గుంభనపదము పాండురంగ మాహాత్మ్యమున గలదు.

పురాణ "గుంభన" కథల్ (1-21)
మధుకోక్తి "గుంభన" ధారమ్మురణా (1-49)
నవీన దానగుణ "గుంభన" సంభృతి (1-61)

అవతారికలోనే యున్న యీ 'గుంభన' పదమును మరాఠు మాటలు ప్రయోగించుటవలన్నే పాండురంగవిభుని పదగుంభనంబును అను పాఠము వ్యాప్తిలోనికి వచ్చి యుండవచ్చును.

'నిగుంభన' యన్నను "మాటల కూర్పు" అనియే యర్థము.

మ. ఒకచో మాధురిఁ గుల్కు, పల్కుగము లింపొందంగ వేఱొక్కచోఁ
బ్రకట ప్రౌఢవచోనిగుంభనల దీవ్యన్మూర్తి వర్తిల్లి"
కాళిందీ కన్యాపరిణయము ౯-౪ ఆశ్వాసము.

వాస్తవిక స్థితినట్టి చూడగా, పదగుంభన పాఠమే అర్థవంతముగా నున్నది "మారువు" అనగా మనోజ్ఞమని యర్థములేని యిది యొక ప్రత్యేక కవితా గుణముగా నాలంకారికులెవ్వరును పేర్కొనలేదు

ఇంకొక యుపపత్తిచేతగూడ 'గుంభన' పాఠమే సరియైనదని నిశ్చయింపవచ్చును.

"గుంభనము" అని తెలుగు కవులు వాడినను నీ పదము నీ రూపమున సంస్కృతమున లేదు-సంస్కృతమున "గుంఫన" అని మాత్రమే కలదు-దానికిని కూర్పు, మాటల కూర్పు అనియే యర్థము

ఉ. కంథుకటాటవీతట వికంకట విస్ఫుటదివ్యవాటికా
గుంభదనర్గళ ప్రభవశోభిత రంగ దభంగ భంగసం
రంభ విజృంభమాణ పటురంభ ఘుమంఘుమనిర్ఝరా
గ్గుంభము వెంచి. నిన్నుమది కోర్కెలు తీరగ దమ్మికాంతి!

అని గుంభశబ్దము ప్రాసలో-గాయపడంగకవి సముకాలికుడగు ఎడపాటి ఎఱ్ఱన తన మల్హణ చరిత్రలో "మాటలకూర్పు" గలవాఱు-అను నర్థమునందే ప్రయోగించియున్నాడు. ఇట్లు తెలుగుకవి ప్రయుక్తమగుటవలన "గుంభన" పాఠమును మనము గ్రహింపవచ్చును.

పదగుంభన

రామకృష్ణుని రచనయం దుండిన యీ పదగుంభన యెట్టిదో ఇంతవఱకు విమర్శకులు వివరించినట్లు కానరాదు. కవి యనగా మాటల కూర్పరి. అది అందఱి కవులకు వర్తించును. అప్పుడు పాండురంగకవి కవితలో ఏదో యొక విశిష్టత మాటల కూర్పునే

నుండవలెను. అదియే పదగుంఫనము. అది యీ క్రింది నున్నది. ఉదాహరణములు కొలదిగా చూపినాడను.

1. సంస్కృతము-తెలుగుచేయుట

1. ఆకాశవాణి-బయలాడుమాట-ఉద్య. 2-10
2. ఆకాశహర్మ్యము-బయలువందిరి ఉ"ఖ 2-౬౮
3. త్రినేత్రుడు-వెచ్చకంటివాటు పాండు 5-19]

ఇచ్చట త్రినేత్రుని-ముక్కంటి యన్న తెలుగు భాణము అది పదగుంఫన కాదు-వెచ్చకంటివాడనిన-తెనుగుచే

4. పరిచారిక-ఊడిగపుఁదొయ్యలి-హారిలీలావిలాసము
5. బ్రాహ్మణ బ్రువుఁడు-బ్రాటిగట్టుబోయ పాండు.
6. వ్యాఘ్రాజినము-పసిదింతివలువ ఉద్య. 3-77

2. తెలుగు సంస్కృతముగా జేయుట

1. పసగు-కుంజరాశనము.
2. గ్రచ్చకాయలాట-కుబేరాక్షకేళి.
3. నింగివేల్పులు-దేవతలు (3-5)
4. వేలవేల్పులు-బ్రాహ్మణులు (3-5)
5. నిండుకుండలు-రిక్తకుంభములు (3-11)

ఇచ్చట 'నిండు' శబ్దము పూర్ణతను దెలుపదు. జాతీయమున వస్తువులయిపోయి శూన్యముగనున్నప్పుడు నిండుకొన్నవి" అను రీతి వాడుకలో యర్థము.

మాలవాడు = వినిందితకులుడు (3-91)[1]

3. అపూర్వ పదబంధములు

1. అతికాక్షేయుఁడు = కన్ను ఆయుధముగా గలవా (పాండు

1. సీ. పా. తగ సంస్కృతము తెనుంగుగఁజేయఁ దెను, స్కృతముగఁజేయంగ జతురమతివి (పాండు

2 ఉత్పలము = భాలకము (పాండు 2-110)
3. కలశఫలము = ఇందుగపిక్క (పాండు-4-7)
4. కామూధరుఁడు = కుమారస్వామి (పాండు 2-180
5. చంద్రగోళి = వెన్నెల (పాండు 5-24)
6 మరుత్ఫలము = వారిబిల్లు (పాండు 1-161)
7. వార్ష్మణి = కౌస్తుభము 5-26)
8. ఘ్రాణమూకుడు = గంటిమూకుడు (4-178)[1]

4. పర్యాయపదవైచిత్రి

1. ఇంద్రనీలవేదిక = తోయదవాహనరత్న వేది (2-36)
2 త్రిమధుభ్రాష్ట్రము = త్రికూటము
3 వసుధారథుఁడు = భూమి రథముగాఁగలవాఁడు; శివుఁడు.

5. అర్థవైచిత్రి

1. కంఖము-ఇది కరికాలకమునకే పేరుకాని ఏకాలకమైన కావచ్చును.

"ధవల కలభకులా కృష్ట కుసుమవివర"
ఇచట తుమ్మెదపిల్లలు (పాండు (1-161)

2 కోలము-వేషము-కాని-"ఏకోలంబో జనియించు (3-78) అన్నచోట-వేషము వేసికొని ఎగతాళిచేయుట అను నర్థముగలది- "ఏకోలంబో జనియించు" అనగా ఏ యెగతాళియో లేక - వేళాకోళమో జరుగును అనుట-వేళాకోళము అను శబ్దగతమైన శబ్దమే (కోలము-కోళము)

3 పన్నాగము = పన్నగము-పాము
4 మాయి = మోసగాడు (పాండు. 4-145)
మాయి అనగా గారడీవాడు. ఇచట "బద్ధమత్సరుండన్య బుద్ధి మాయి" అనుచోట మోసగాడు.

---

1. ఇట్టివి కొన్ని పాండురంగ మహాత్మ్యమునుండి నాశబ్దగత్యా కరానుబంధమున నిచ్చితిని-ఇవి సూర్యరాయాంధ్ర నిఘంటువులో లేవు.

6. అర్థవిపరిణామము

1 ఛాందసుండు—"సారథిఛాందసుండు 1-116
ఛాందసుడు అనగా వైదికశబ్దములు తెలిసినవాడు. వాడు లౌకిక పనియు జడత్వముతో అలక్ష్యముగా చేయు వాడు అని అర్థము—వాడుకలో యర్థమే పైని గలదు.

2 పూజ్యము = పూజింపదగినది—అని యర్థము (2-155). కాని "వాకిట బూజ్యములోల్" అనుచో వానికి – శూన్యములు—అని యర్థము.

3, దక్కించిచ్చు = లంచము సమర్థమునకువచ్చునట్లుచేయు ... "దక్కంటిచ్చుట మున్నుగాగ" (1-199) అనచో, "శాంతి, నిర్పించి" అను నర్థము.

7. స్త్రీసంబోధన దీర్ఘ సమాసములు

1. అరవిందకోరక సహోదరచారుపయోధరాఢ్య 2-81
2. నవచ్ఛదచ్ఛత్రితవిద్రుమద్రుమా 2-98

8. యమక రచన

1. [1]కలికి కలికి నిబిరిపసిబిమల్ 2-188
2. ప్రమోదపదవీ మదవిప్ర 2-146

పై యమకము ననుసరించుటయేగాక-పాండురంగ మాహాత్మ్య కావ్యమందలి పదగుంభనకు కవితాశిల్పమునకు వ్యామోహితుడై భట్టుమూర్తి తన వసుచరిత్రమున ననుకరించెను—

పాండు సీ. మాంసాహారములులేవె ... పురందర హేతి
... టనంబునకుఁ జొల్పడవుగాక
మాతంగములు లేవె యాఖిల వింధ్యగ
ర్వస్తంభముకడను బావుగాక

1. ఈ రచనము భట్టుమూర్తి వసుచరిత్రము ననుసరించినాడు "లోన కలికి కలికి నిబిడీపకాంతి విన్నాణము (వసు, 2-88)

చలుకౌర్యతులు లేవె; జలరాశినిశ్శేష
భూషణక్రీడకుఁ దొరవుగాక
కాతరాగ్నులు లేవె, జటికాసి వాతాపి
తను బాహుమున నెదుర్కొనవుగాక
గీ. నిష్టనీమాడ్కి లోకప్రశస్తి గుణిచి
దుష్టనిగ్రహ శిష్ట సంతుష్టి హేతు
రోష భీషణ రేఖా నిరూఢ గాఢ
లీలఁగ్రీడించుఁ జోడలు లేరుగాక 5-176

కావ్యాలంకార సంగ్రహము (నరసభూపాలీయము)

సీ. శరవేగములు లేవె, చలయంత్రపాటవ
పాటవక్రియలకు వేర్పడవుగాక
చాతుర్యములు లేవె, నగరాభాండార
చోరహారశక్తిఁ దొరవుగాక
వితరణంబులు లేవె; వివిధ యాచకతృష్ణా
లత కంతదప్పు మేల్ గావుగాక
సాహసములు లేవె; సరిదస్థ్యపథయాత్ర
కాననప్రౌఢిఁ జనవుగాక
గీ. తొలుత గడిదుర్గమునమన్న దొరలు లేరె!
మహిమనీమాడ్కిఁ గదన దుర్మద నపాద
సార సప్తాంగ హరణులు లేరుగాక
నరసుతాటోప రేయాలర నరసభూప. 4-68

రామకృష్ణుని కవితా విశేషములను గూర్చి యింకను నెంతో పరిశీలనము చేయదగియున్నది. అది అనుకరణీయము-అసాధారణము-చూపవలసిన విషయము లెన్నో యున్నను గ్రంథవిస్తర భీతిచే విరమించితిని-

పాండురంగమాహాత్మ్యము - పాఠభేదములు

తెనాలి రామకృష్ణుని కృతులలో నేగాక, తెలుగుసాహిత్యమున నాచంద్రార్కము నిలువదగిన ప్రబంధము పాండురంగ మాహాత్మ్యము- ఇప్పటివఱకు వచ్చిన రామకృష్ణుని గూర్చిన విమర్శలన్నియు, నీగ్రంథ

మూలాధారముగా చేసికొని రచితములైనవే. పాండురంగమాహాత్మ్యమిా వఱకు ఏడు పర్యాయములు ముద్రితమైనను, దీనికి ప్రసిద్ధ విద్వాంసులు శ్రీ బులుసు వేంకటరమణయ్యగారు వ్యాఖ్యానము వ్రాసినను- ఈ కావ్యము, సాధుపాఠములతో పరిష్కృతము కాలేదు.

సాహిత్య అకాడమీ వారి ముద్రణమున, పాఠభేదములు తాళపత్ర ప్రతులనుండి యుదాహరింపబడినవి. అయినను, మూల పాఠములు ప్రశ్నార్థక చిహ్నములతో నట్లే నిలిచియున్నవి. ముద్రణలలోని యీ సందిగ్ధ పాఠముల మూలమున, మనము పాండురంగమాహాత్మ్యమును నందలి బహుళగంభీరార్థముల నేగాక. రామకృష్ణుని కవితాతత్త్వమును వశగాహనచేసికొనలేని స్థితిలోనున్నాము-ప్రాచీన కావ్యవిశిష్టతను గ్రహించుటకు పాఠనిర్ణయము ప్రథమసోపానము,

శబ్దరత్నాకర పాఠములు

ఇంతవఱకు పరిష్కృతములైన గ్రంథములలో వేనియందు, శబ్దరత్నాకర పాఠముల ప్రసక్తియే లేదు. శబ్దరత్నాకరము సూర్యరాయాంధ్ర నిఘంటువువలె ప్రామాణికముగా గ్రహింపబడినదని పరిష్కర్త తెలుగరు, శబ్దరత్నాకర పాఠముల మూలమున. ఈ కావ్యములోని వైశిష్ట్యము నెట్లు గ్రహింపగలమో కొన్నింటిని చూపుచున్నాను.

1. ఉన్నారు-ఉన్నారరు[1]

ము|ద్రి. పా. గీ బలియు రత్నాకరములు సంచులుగఁ జేసి
పొదివి నిధులెల్లఁ గొని సంది మొదలుచేసి
వేరమాడెడుపాటి యుదారలక్ష్మి
నిచ్చలప్పురి నున్నారు పెచ్చుపెరిగి

శ. ర. పా "నిచ్చలున్నారరప్పురిఁ బెచ్చుపెరిగి" (నిచ్చ శబ్దము)
ఉన్నారు అనుటకు "ఉన్నారరు" అనుట ప్రాచీనప్రయోగసరళి

1. ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ ముద్రణము

క. ధర యేలి వేగ మన్నా
రరు మీకుం దగునె సంగరములోఁగలఁగన్ (భార.ద్రో.౬-111

2. ఆదిభూతివి - ఆదిభూతుఁడు

ము.ద్రి. పా. గీ. పా. భువనమునకెల్ల నీవాదిభూతివగుచు''
శర పా. "భువనమునకెల్ల నీ వాది భూతుఁడగుచు" (నిట్టనిలుచు)
వెలయు గో నంజ్ఞ వెలిఁగి గోవిందుడయితి (ఉహరి 2 310)
మధ్యమపురుష క్రియ ఉత్వలోపము

3. నెత్తరు ధారలు నెత్తురు దారలు

ము. పా. నెత్తురుధారలు దార
శర. పా. నెత్తురు దారలు దార విపత్తి
ఇచ్చట యమకము గనుక శ. ర. పాఠము సరియైనది

4. నీ నామములు వక్కాణింతు మెపుడు (4-92) ము. పా.
నీ నామములు వక్కణింతు మెపుడు శ. ర. పా.
సూర్యరాయనిఘంటు-శ ర.పాఠమే గ్రహించినది
ఉదాహరణకు మాత్రమే చూపితిని-ఇతరములు

1. కపిలపనుఁడు

సీ. పా నాకపిలపనుచే వనుషతుంబై చొచ్చి
చనియొక్క ముత్యాల చవికిఁగాంచె 2-169

ఇచట కపిలపనుఁ డన్న పాటము శుద్ధము గాన సంబద్ధము-ఇది నారదుడు కైలాసముచేరి-శివుని కొలువుకూటమునకు వచ్చు సందర్భము. శివదర్శనము చేయువారు ముందు నందీశ్వరుని యనుమతి వడసి లోనికేగవలయును. నందీశ్వరుడు - కపివదనుఁడు గాని కపిల పనుడుగాదు-చూ ఉత్తరరామాయణము.

నందికేశ్వరుని ముఖము కపివదనము-అందువలన-రావణు డతని చూచి నవ్వెను-వెంటనే నందీశ్వరుడు-

"కపివదనుండనై సనసుఁగన్గొని నీ మాసదృష్టితో
నిపుడు హాసించినాఁడ విట నీదృశ ...)ను.ఘుల్ నఖాయుధుల్

కపులిఁక నీకుఁబడఁవగ్గుడు కంతట కండగర్వమున్
లవముసఁబట్టు పెట్టెదము దాఁటి యడంగెదు రామసాధుమా!
(3-78)

2. రెడ్డియింటికి 3-68

దీనికిడా జేష్టి-క.త.ప (దేష్టి = దేసటి?) అను పాఠములు గలవు. 'దేసటి' అనునది సరియైన పాఠము, ప్రశ్నార్థక చిహ్నమక్కరలేదు.

పంట దేసటి రెడ్లు, రెడ్డికులమున-రాజ్యాధిపత్యము వహించిన వారు. కాశీఖండ కృతిపతి వీరభద్రారెడ్డి యాతని అన్న వేమారెడ్డి యీ పంటదేసటి శాఖవారే

శ్రీ మద్దేసటి వంశశి
ఖామణి! మూర్ధాభిషిక్త కులరిరక్ష! స
త్కామనిభ వైభవోన్నత!
భూమీపాంచాల వీరభద్రనృపాలా. కాశీఖండము 9-1

"బంధులోకపారిజాత! పంటవంశపావనా!" అని యిందు సంబోధనగలదు. 2-167

ఇందువలన పాండురంగమాహాత్మ్యమున "నెవ్వడా దేసటింటి నెగ్గుదెచ్చె"-అనునదే సరియైన పాఠము-ఈ కృతియందే

విశాలికాపనిన్
బంటదిఁ గోరుఁజారు శుచపంజరకీరముగా రచింపఁగన్ (3-61)

అనుపాదమున పంటది-అనునది పంటదేసటి వంశము సూచించును-

3. కలిఁతేజాలు

వలనా! యేటికి నాశ్రయించి మనఁగా నానీరమున్ నీరమున్
దలపెట్టేవచరింప నేమిటికి సమిద్ధానంబుదానంబున
చ్ఛలమా యేటికి వెత్తిగట్టుకోనఁగా సన్యాసమున్ న్యాసమున్
గలిఁతే (గలదే?) జాలు మదీయ భక్తిరుచి భక్తశ్రేణి
కగ్రాంతమున్ 3-98

ఇందు చివరిపాదమున

"గలితేఁగలఁదే?) జాలు-మదీయభక్తిరుచి భక్తశ్రేణిక
గ్రాంతమున్"

అనువాదమునకు క్రింది అర్థోజ్జ్వాపికలో నిట్లు గలదు.

"గలిగిన-ఉండిన కలిగితే (నటుకు (కలితే-అని యున్నదు హాస్యల ప్రయోగములు గలవు - ప్రయోగ మితరులలో గా రాలేదు)".

ఈ పద్యార్థము పరిష్కర్తల భవగాహనలో లేదు - అయినచో గలిగితే కలిగితే-అనుటానికి యోగ్యం యని వారు ప్రాయసాహసిం యుండగా-అచ్చుటవడము గర్హించి రాదు-కలారాది-ఆవదము.

'కలి' అనునది కలి తరువాత అరసున్న యుండరాదు-ఇచట 'కలి' అనునది కలియుగము అనుటానికి సంగ్రహరూపము-

కలి = కలియుగమే, మదీయ భక్తి, రుచి = నాయొక్క భక్తిరుచికి భక్త శ్రేణికి = భక్తసమూహమునకు, తేజాలును = తెచ్చియీయగ సామర్థ్యముగలది-కలికాలమున-భక్తిమార్గమే-ముక్తిమార్గము.

మూడవపాదమున-సన్యాసము గర్హింపబడినది కలికాలమున సన్యాసము నిషిద్ధము.

"అశ్వాలంభం గవాలంభమ్
సన్యాసం పలపైతృకం
దేవరాత సుతోత్పత్తిం
కలౌపంచవివర్జయేత్"

ఈ రీతిగా నీ పద్యము మొదటి మూడుపాదములను సమన్వయించుకొన్న కలితేజాలు అన్నపాఠమే సరియైనదని గ్రహింపవచ్చును.

4. శ్రావమూకుడు

పవాదనం బొనగెంబూనితభాజ్ఞను శ్రావమూకటన్ (4-178)

శ్రావమూకుడు-అన్నపాఠము సరికాదు-

అది "శ్రాణమూకుడు" అని యుండవలెను-

శ్రాణమనగా గంజి-గంజిమూకుడు అని యర్థము

"యవాగూరుష్ణికా శ్రాణా" అని అమరకోశము.

౮. మును (నిః) చట్టు - (5-179)

"మునిచట్టు మొదలనఁబెను" అనియే యుండవలెను-ఇచట
మునిచట్టు అనగా మొదటి శిష్యుండు - అయితుడు.
ముని అనునది మొదటి-శబ్దమును బోధించును.
మునిమని విూసంబు మొలకలెత్తిననాడు.
గణపవరపు వెంకటకవి

మచ్చునకు మాత్రము కొన్ని చూపితిని. అర్థము ననుసరించి-అక్షరముల మార్పుచే-నర్థము భేదించు పాఠములు గలవు

"తరళ తరద్రుమమూర్తిన్-5-273"

"తరళతర ద్రుమమూర్తి" అనుచో నర్థము లేదు చలనము గలిగిన చెట్టు-అని యర్థముండునా? చెట్టునకు చలనముండదు అచ్చట-"తరళ దళ ద్రుమమూర్తి" అని యుండవలెను తరళదళ మనగా, చలదళము-అనగా అశ్వత్థవృక్షము.

బోధిద్రుమశ్చలదళః పిప్పలః కుంజరాశనః అశ్వత్థే అని అమరకోశము

సరియైన పాఠములలో నున్నగాని రామకృష్ణకవి కవితలోని లోతును మనము గ్రహింపజాలము.

ఉపసంహారము

ఇప్పటికే పీఠిక అతిదీర్ఘమైనది గావున ఉపసంహరింతును- రామకృష్ణుని కవితనుగూర్చి యింకను మనమెంతయో పరిశ్రమ చేయవలసి యున్నదని చూపుటకే యింతగా వ్రాసితిని- ఇంతవఱకు తేలిన సారాంశములు'

1. రామలింగకవి- మొదట గార్లపాటి రామలింగము. తెనాలి యందలి, రామేశ్వర భక్తుడైనాడు-

2 శ్రీ రామలింగేశ్వరస్వామి యాలయమున-ఉత్సవవిగ్రహములు సమర్పించినవాడు, రామలింగకవి తండ్రియైన రామయ పండితుడు గాక రామలింగకవియే.

3. రామలింగము తొలుత - ఆరాధ్యశాఖ అనగా ప్రథమశాఖా నియోగి బ్రాహ్మణుడు అతడు లింగధారణ దీక్ష గ్రహించి శైవ మతము స్వీకరించెను నాటినుండియు తెనాలి రామలింగమని ప్రఖ్యాతుడయ్యెను.

4 క్రీ శ. 1515 ప్రాంతమున ఉద్భటారాధ్య చరిత రచించి, యాదేశమంత్రి కంకితమిచ్చెను ఆప్పుడాతనికి "కుమార భారతి" అని బిరుదము

5 క్రీ శ. 1515 నాటికి రామలింగకవి కౌమారవయస్సు-25-30 సంవత్సరములుండిన ఆతని జననము క్రీ. శ 1485 ప్రాంతము.

6 ఉద్భటారాధ్య చరిత్ర రచనమూలమున నాతడు రాయల భువన విజయమున- అష్టదిగ్గజము లలో నొకడుగా ప్రఖ్యాతికెక్కెను;

7. రాయల ఆస్థానమున క్రీ శ 1516నుండి 1530వఱకు నుండి, తన చాతురవిశాలహాసిని నాంధ్రదేశమునకు ప్రవహింపజేసెను

8 రామలింగకవి యను పేరుతో- కందర్పకేతువిలాసము - హరి లీలా విలాసము అనుకృతులు రచించెను.

9 పాండురంగవిజయము- అను కృతితో కూడ, రామకృష్ణ నామముతో వ్యవహృతుడై తన వైష్ణవత్వమును తెలియబలిచెను.

10 క్రీ శ 1542 ప్రాంతమున పాండురంగమహాత్మ్యమును-రచించి తన వైష్ణవత్వమును బాహాటముగా ప్రకటించెను.

11. గార్లపాటి రామలింగము-

తెనాలి రామలింగము-

తెనాలి రామకృష్ణుడుగా

త్రివిక్రమావతార మెత్తి-ఆంధ్రసాహితీ ప్రపంచము నాక్రమించెను.

12. తనకుటుంబము శైవులైన, ఎట్టిన పోతనవలె, తానును శైవుడై వైష్ణవకృతులను రచించెను. గాని. అతడెంతమాత్రము వైష్ణవమతమును స్వీకరించి వైష్ణవుడుకాలేదు.

13 పాండురంగవిజయము మొదటి వైష్ణవకృతి శృంగార పరముగాను, పాండురంగమహాత్మ్యము భక్తిపరముగా రచించి, తన కృతులకు మకుటాయమానము గావించెను

14. ఘటికాచల మహాత్మ్యమను కృతి అవతారిక లేకయే ర చించే నాతని చివరకృతి.

15. క్రీ శ. 1485-1560. ప్రాంతమాతని జీవిత కాలము.

తెనాలి- తెనాలి రామలింగ (కృష్ణ) కవి.

రామలింగ (కృష్ణ) కవి మూలమున- తెనాలి- ఆంధ్రసాహి త్యమున చిరస్థాయి యైనది ఆంధ్ర సాహిత్యమునందే గాక, ఆంధ్రదేశమున తెనాలిని చిరస్థాయి చేసినది- రామకృష్ణుడే.

"శ్రీ తెనాల్యగ్రహారనిర్ణేగ."

అని చెప్పుకొనుటచేత, క్రీ. శ. 1542 ప్రాంతములో వే ప్రసిద్ధ పట్టణమైన తెనాలి- ఒక అగ్రహారముగా నుండెనని నిర్ణేతలు, అయ్యగ్రహారము నేరవబడినాడు, రామకృష్ణ కవియేయ యనట నిశ్చయమగుచున్నది.

తెనాలి పట్టణమునకు, మూలపురుషుడు రామలింగ (కృష్ణ) కవి యే గాన నీనాడు తెనాలి పౌరులు రామలింగ (కృష్ణ) కవిపేర నొ స్మారకమందిరము నిర్మించి, ఆతని చరిత్ర మఖిలవ్యాప్తము చేయు దురు గాక!

- కృతజ్ఞత -

తెనాలి రామలింగకవి రచితమై తెనాలియందే వెలసిన యీ యుద్భటారాధ్య చరిత్ర - వేదుతెనాలి వాస్తవ్యులై, స్తవ్యులైన శ్రీ ముదిగొండ సుబ్రహ్మణ్యశర్మ గారిచే (కృష్ణా పత్రికాధిపతులు.-) తెనాలియందే ముద్రితమై ప్రకటితమగుట మొదటి విశేషము.

ఈకృతి నాయకుడైన ఉద్భటారాధ్యుని వంశీయులైన శ్రీ ముదిగొండ సుబ్రహ్మణ్యశర్మగారే దీని ద్వితీయావృత్తిని అద్వితీయ ముగా సంతరింపజేయుట రెండవ విశేషము.

మూడవది. శ్రీ సుబ్రహ్మణ్యశర్మగారిదివలనే ఆంధ్ర వీర శైవ వాఙ్మయమున, ప్రాథమికమై, ఆరాధ్యశైవ సంప్రదాయమునకు ప్రామాణికమైన మల్లికార్జున పండితుల శివతత్త్వసారమును- రెండవ

సారి- వాపీకి కాపరిష్కరణములతో ప్రకటించిరి[1] ఆసందర్భమున నిట్లు వ్రాసితిని.

చ. సులలిత శైవ వాఙ్మయమున శాస్త్రము నై, శివధర్మసత్క్రియా
స్థిత వినిభాగ సంచిత విశేషితమై, శివభక్తిభావనా
ద్భుత నుత భక్త ఘాతకుయి, పూజ్యుడు పండిత మల్లికార్జున
కృతమయి గద్య పద్య గతి కీర్తి మా శివతత్త్వసార ను
త్కృష్ట మతి నద్వితీయు డను ద్వితీయుడు ముద్రణచేసె నెంతయున్,
మననుతియింపగాదగును మాన్యుని మామిడిగొండ శర్మనున్.

శివతత్త్వసారమువలెనే, శైవ వాఙ్మయమున మధ్యయుగమున వెలసిన శివకృతులలో సుశ్లాఘ్యమగు పండితారాధ్య చరిత్రమును పరిష్కరించి, విపులపీఠికాకులతో దానిని వెలయింపుటకు ప్రోత్స హించి నాచే నీకార్యమును సాటుకూర్చుచేయించిన- శ్రీ ముదిగొండ సుబ్రహ్మణ్యశర్మగారికి- నా మనఃపూర్వక కృతజ్ఞతాపూర్వక వందనములు.

శా. శ్రీ యత్పద్మభవాది సర్వసుమనస్సేవ్యుండు, లోకత్రయీ
భూమానందకరుండు శంకరుడు, సంపూర్ణాయురారోగ్య భా
గ్యామోదంబుల నిచ్చి ప్రోవుత. కృపాయత్తైక చిత్తంబు పెం
పారన్ శ్రీ ముదిగొండ వంశమణి సుబ్రహ్మణ్య
శర్మాహ్వాయున్.

సీ. శ్రీ కాళికాపుర సిద్ధసువర్ణలిం
గోద్భవుల్ శ్రీ ముదిగొండవారు
శివలింగైక దీక్షాదర్శకాధిపుల్
ఖండలుల్ శ్రీ ముదిగొండవారు
బహుళ శివస్తోత్ర శాస్త్రప్రాపకులు నేరడి
కూర్పర్ణులు శ్రీ ముదిగొండవారు
సకల శైవాగమార్థ్య నుటాయమానితో
ద్దండులు శ్రీ ముదిగొండవారు

1. ఇది నటువ్యాఖ్యలోనున్నది. ఆంధ్రవాఙ్మయ చరిత్రకారులు దీనిని గుర్తించినట్లు లేదు

గీ. అట్టి ముదిగొండ వంశ దుగ్ధాంబునిధి హి
మాంశుడైనట్టి శ్రీ సుబ్రహ్మణ్యశర్మ
ప్రథితమైనట్టి యుద్భటారాధ్య చరిత
మచ్చువేయించె బుధమనోహరముగాగ
నాంధ్రశైవవాఙ్మయము విఖ్యాతిఁ జెంద.

మ. సుకవిస్తుత్యమనైక సద్వరవిభా శ్లోకుండు నౌ రామలిం
గ కవీశుండు, కుమారభారతి, లసత్కావ్య క్రియారీతిమా
ర్తిక గాంగన్ రచియించినట్టి కృతియే శ్రీ యుద్భటారాధ్య దే
శిక చారిత్రము సాంద్రసాహితికి సంసేవ్యంబు గాకుండునే.

ఆంధ్రసాహిత్య చరిత్ర నవళోడించిన ముదిగొండ వంశీయులగు గురువులు మనకు చాలమంది ప్రస్తుతులగుదురు—ఆధునిక యుగమున శైలాసవాసులు శైవాగమ పారావారపారీణులు మహోపాధ్యాయ ముదిగొండ నాగలింగ శివయోగి, శైవవాఙ్మయవిశారదులు ముదిగొండ వీరేశలింగ శాస్త్రిగారు మొదలగువారు గలరు. నేడు, శివయోగ, శైవసర్వస్వ గ్రంథకర్తలు పండిత ముదిగొండ కోటయ్యశాస్త్రిగారు, విద్వత్కవులు ముదిగొండ జ్వాలాపతి లింగశాస్త్రిగారు, మధురకవి, ముదిగొండ వీరభద్రమూర్తిగారు—ఉద్భటారాధ్య సంప్రదాయ ప్రవర్తకులై విలసిల్లుచున్నారు. ఇంకను వైద్యరాజులగు శ్రీ ముదిగొండ మల్లికార్జునరావుగారు మున్నగువారు, ఈ వంశమునకు కీర్తి దెచ్చుచున్నారు.

ముదిగొండ వంశీయుల చరిత్ర అను గ్రంథమున, ఈ వంశీయుల సమగ్రవృత్తాంతము—ఆంధ్రదేశ రాజకీయ, సాహిత్య, సాంఘిక రంగములలో—వారు ప్రదర్శించిన విశేషములు - వివరముగాఁ దెలుపనెంచితిని—ఉద్భటారాధ్య వంశీయులైన మహనీయులందఱును నా యుద్యమమునకు సఫలీకృత మొనర్తురుగాక.

స్వాతంత్ర్యావతరణమైన వెనుక, విట్టి—శైవశాఖా చరిత్రము మరకున్నగాని, ఆంధ్రుల సంపూర్ణ సాంఘిక చరిత్ర పన కవగతము గాదు—ఈ దృష్టితో చూచినచో పై గ్రంథమావశ్యకము.

ఈ ఉద్భటారాధ్య చరిత్రమును మొదటినుండియు అచ్చు గ్రంథముగను సహాయకారిగ్గా గాను చేదోడు వాదోడుగా నున్న నా పెద్ద కుమారుడు చిరంజీవి శివసుందరేశ్వరరావునకు నా గాఢాశీస్సులు.

సీ. వీరశైవాచార విపుల ధర్మగరిమను
గ్రహించి వీరన్న మహాత్మ్యులకుడు
ప్రతిమమల్లమాంబిక రాజ పార్వతీ
తరుణీమణులల్లి నా తండ్రితల్లి
సాధ్వీ ప్రియం ట వర్గపాద సేవకుండౌ సుంద
దర నామధేయుండు నాదు తండ్రి
సహజైక లింగ నిష్ఠాపరతంత్రుండు
నాగరస్య ఘోరాగి దీక్షాగురుండు

గీ. తనను చేయూని విద్యాగి పంథమును గాని
బాల్యమున నుండి శివభక్తిపరత చేత
అమలతర శైవ సుప్రభాతము దక్క
వేఱెఱుంగను పండితులార నేను

23-8-73
శ్రీశైలంనిలయము
2-2-113/5
క్రొత్తనల్లగుంట
హైదరాబాదు-44

ఇట్లు
నిడదవోలు వేంకటరావు

హస్త ప్రతుల వివరము

ప్రభాకరశాస్త్రిగారు గ్రంథము ముద్రణ సమయములో హస్తప్ర-
తుల గూర్చి తెలుపలేదు-ప్రబంధరత్నావళిలో నైన పీఠికలోని చ-
సూర్యనారాయణ యతను వ్రాసిన ప్రతియని చెప్పిన దానినిగూ-
కూడా వారు తెలుపలేదు-అయినను ప్రథమముద్రణమున-విజ్ఞప్తి
పీఠిని గూర్చి యున్నది-ఆ విజ్ఞప్తి శ్రీ ముదిగొండ బసవయ్యశాస్త్రి
గారిది-వారిట్లు తెలిపినారు.

ప్రథమమున నీ చరిత్రము నైజాం మండల గోలకొండ సంపాదిం-
నా కొసగినవారు మన్మిత్రులును వెములపల్లి గ్రామవాస్తవ్యులు,
అగు పులుగుసుబ్రహ్మణ్యశాస్త్రిగారు. వీ రొసంగిన తాళప-
త్రగ్రంథము శిథిలావస్థనంది మరియొక ప్రతినుండిగాని వ్రాయుట
వలను పడని స్థితిలో ప్రత్యంతర మొసగినవారు అస్మద్వంశ మా
మాయ మామలును, విద్వద్వరేణ్యులును దాడికొండ వాస్తవ్యులు నగు
బ్రహ్మశ్రీ ముదిగొండ నాగలింగశాస్త్రిగారు. ఈ రెండవ ప్రతియందు
ఆశ్వాసములో నింత శిథిలమైయున్నవి. ద్వితీయాశ్వాస మసలే లేదు
ఈ 1, 2 ప్రతుల సంప్రతింపుతో గొలుసనడిన పద్యభాగములట్లే
యుంచి లభించినంతవఱకున్న దున్నట్టుల నా ప్రతి యెత్తి వ్రాసితిని
తదుపరి నే నిద్దానిని సంస్కరణ మెట్లు సమకూరెదు నని విచారించు
చున్నెడ నుభయశాస్త్రజ్ఞులును, భోగేశ్వర సత్యవత్యుపాఖ్యానా-
ది గ్రంథ రచయితలును పెదన వాస్తవ్యులు నగు శ్రీ మల్లంపల్లి మల్లి-
కార్జునశాస్త్రిగారు లేఖక ప్రమాదముల సవరించి లుప్తభాగము-
లాలవఱకుఁ బూరించి దయచేసిరి.

అనంతరము దీనిని ముద్రింపించు ప్రయత్నములో నేనున్న
సంగతి విని, సరస్వతీ పత్రికాధిపతులైన మహారాజరాజశ్రీ రాజా
వాసిరెడ్డి శ్రీ దుర్గాసదాశివేశ్వరప్రసాద్ బహదర్, జయంతిపురం
రాజాగారు తమవంశమునకు మూలకందమైన నీ యుద్భటారాధ్య
చరిత్రము నత్యంత గౌరవభావముతోఁ దమ పత్రికయందుఁ బ్రక-
టింప నుద్యుక్తులై యుండ, నింతలో భాగ్యవశమున మా మిత్రుల

సంస్థానమును దర్శింపవచ్చిన సుప్రసిద్ధ విద్వత్కవివరేణ్యులును మన్మిత్రులును నగు బ్ర॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఈ యుద్భట చంద్రికను జూచి తెనాలి రామలింగని కవిత్వమౌటఁ గదుంగడు సంతసించి, పురాతన గ్రంథములనిన సహజోత్సాహపరులగు శాస్త్రి గారు మా ప్రార్థనమున పై గ్రంథపరిష్కారమున కియ్యకొని చక్కగఁ బరిశోధించి కవి హృదయమెఱింగినంతమట్టు పూరణముల సంస్కరించి మఱింత మెఱుగు పెట్టుటయగాక పాండురఙ్గమాహాత్మ్యాదికృతులు రచించిన రామకృష్ణుడే రామలింగకవియని సిద్ధాంతీకరించు విపుల మైన పీఠిక వ్రాసి యొసంగిరి."

పై యంశమును బట్టి-దీనికి రెండు తాళపత్రప్రతులు గలవని తెలియుచున్నది.

1. ములుగు సుబ్రహ్మణ్యశాస్త్రిగారిప్రతి-పూర్తిప్రతి-శిథిలము.

2. ముదిగొండ నాగలింగశాస్త్రిగారి ప్రతి 1, 2 ఆశ్వాసములు.

3. చల్లా సూర్యనారాయణరావుగారు - ప్రభాకరశాస్త్రిగారికి పంపిన ప్రతి-ఈ ప్రతిని గూర్చిగాని పై యితర వ్రాతప్రతులనుగూర్చి గాని ప్రభాకరశాస్త్రిగారేమియు తమ పీఠికలో దెలుపలేదు. ఇది విజ్ఞప్తిలోనున్నదని మానియుందురు. వారు ప్రబంధరత్నావళిలో నుదాహరించిన చల్లా సూర్యనారాయణరావుగారు పంపిన ప్రతి, విజ్ఞప్తిలో నుదాహృతమైన తాళపత్రప్రతులకన్న భిన్నమైనదో కాదో మనకు తెలియరాలేదు-1918 లో దీనిసిగూర్చి వ్రాసిన ప్రభాకరశాస్త్రి గారు 1935 లో వా ప్రతిప్రశంస యెత్తుపోవుటచేత, చల్లావారు పంపిన ప్రతి- పై ప్రతులలో నొక దానికి పుత్రికయై యుండవచ్చునని యూహింపవచ్చును-ఇందువలన - ఉద్భటారాధ్యచరిత్రకు తాళపత్ర ప్రతులు పై రెండే యని నిర్ణయింపవచ్చును

ప్రథమ ముద్రణము

శిథిలపూరణములు - కుండలీకరణములు

పై రెండు తాళపత్రప్రతులు సంప్రతించి వ్రాసిన ప్రతియందు లుప్తభాగములుండుటచేత నవి మల్లంపల్లి మల్లికార్జునశాస్త్రిగారిచే, పూరింపబడినట్లు విజ్ఞప్తినుండి తెలియుచున్నది - వారి పూరణము

అన్నియు ప్రథమముద్రణమున[1] కుండలీకరణము చేయబడినవి వారు సత్యవత్యుపాఖ్యానాది ప్రబంధకర్తలుగావున నీ పూరణము లెంతో జాగరూకతతో, అర్థస్ఫురణ కల్గించునట్లు చేసినారు వాని నుదాహరించుచున్నాను.

ప్రథమాశ్వాసము

1-1 (నిత్యశ్రీయుతున్ జేయుతన్ 1-10 (రాహ్వాయసింధు 1-20 (డై చెలంగు) 1-24 (నామ) 1-50 ధైర్య 1-58 (తేజరిల్లు) 56 (బూదియలలందు) 1-104 (బులోనీశ్వరితో) 1-105 (త్మనెటేఁగి శివుఁడు కువిశుఁడై) 1-108 (కిఁగఅకంరు చేత) 109 (గలుఁగజే) 149 (గా ధాంధ)

ద్వితీయాశ్వాసము

25. (గ్రహాముతేకా) 36 (కొండిప్యు) ౪ (తెందిపరస్పరవైర) 48 (వనీకరుణయుండ నృపాలు) 45 (మహీశుక కుచితంబుగా (బి కుము) 48 (వేకువరాఁబోడ) 58 (నఫలకదమునమస్కై) 65 (పీంద్రుడంత విస్ఫుటము) 67 (భవ త్రి) 68 (దనుకొఱకై కాం) 72 (హా స్త్రములకు) 78 (రచ్చటమృతుండా) 79 (కాశికాపురిబ్రఃహిం) 82 (ఆకాశమండలి) 87 (తలధరియింతు) (విమరాశి) 88 (లవిగూర్చి) 89 (పూవధరించు కరుఁడు నిక్కము) 96 (చదివినట్లు) (ఇదె కాశికాపురి) 99 (కురంబున్

---

1. ప్రాచీనకావ్యములలో లుప్తభాగము లితరులచేత పూరింపబడినప్పు డిట్లు (   ) కుండలీకరణము చేయుట యత్యంతావశ్యకము. ఆ కుండలీకరణము లేనిచో, ఆ భాగము కవి స్వంత రచనగా మనము పరిగణింతుము—నాచన సోముని ఉత్తర హరివంశమున నేటి ముద్రణములో నట్టి కుండలీకరణము లేనందున నెట్టి యవ్యవస్థ కలిగినదో నే నిదివరకే వెల్లడించినాను.
చూ. సకలనీతి సమ్మతము పునర్ముద్రణము పీఠిక—పూరణములు కుండలీకరణము.
పుటలు—15-18, ఆంధ్రప్రదేశ సాహిత్యఅకాడమీ ప్రచురణ (1970)

గురుకరణేఁద) 106 (సకలతీర్థా) (త్రిసంవీక్షణము బంధ) 107 (మదా లముండు) 109 (నంబువిధ) 115 ,(వలతములుచేసి) 116 (కిరి) 126 (వంతకం) 139 (కుబ్జమున్) 144 (అనుపమమైనయు, 155 (యొకింత నేవు రమణీమణిఁగాంచి,156 (కామాంధుండయి'(లతారామాంబుజ్జలి) 164 (వికచసారసలో) 167 (ధనికులకు పాటవదేటికి వింటి) 168 (జలజలోచిన యీవాడు) 176 (లకుంజనె)181(నిపక్కనఁదాను) 199 (సూచకంబులన్) 202 (మత్కృతిమత్కృతిధూర్తచేటిగా) 217 (రతనాల జిగితేట, 217 వేడ్కమురి వేశ్య) 234 (తన కష్టసుఖము లఁగను) దుఃఖయగుచు) 250 (తటధర|శీదేవతాకుల నాపకుఁడు, 252 (నిజవృత్తమెఱిఁగింతు) 292 స్వర్గంగాలహరీపయో)

ద్వితీయముద్రణము

శిథిల పూరణములు కుండలీకరణములు

ఈ ద్వితీయముద్రణము ప్రారంభము కాకముందు శ్రీ మూధి గొండ సుబ్రహ్మణ్యశర్మగారు. ప్రస్తుతగ్రంథము పునర్ముద్రణము గావించునపుడిట్లు చుక్కలతో ముద్రించుట సరికాదనియు గ్రంథమున నొకటి రెండుచోట్ల గ్రంథపాతములుండుటచే, నచట పద్యములను, పూరింపజేసి ప్రకటింపవలయునని యు సంకల్పించిరి. వారి సకల్ప మెంతయు సమంజసమై సమర్థనీయమైయున్నది. ఏలననగా- గ్రంథ మందలి విషయములను పూర్తిగా గ్రహింపవలయునన్న- గ్రంథమున లుప్తభాగములుండరాదు- దీనిని గమనించియు శ్రీ శర్మగారు కావ్యము ద్వితీయముద్రణమున- శిథిలభాగ పూరణకై యిరువురు ప్రసిద్ధకవులను నియోగించిరి. వారు.

1) శ్రీ మూదిగొండ వీరభద్రమూర్తిగారు.

2) శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు. (కరుణశ్రీ)

ఇరువురును కవిలోకశేయందారితేరినవారే గాక- ప్రాచీన కావ్యకవి హృదయము నెఱిగినవారు గావున నెంతో సమీచీనముగా వర్ణస్ఫురణ భావస్ఫురణ గలుగునట్లు పూరించిరి- ఆ వివరములుకూడ

పాఠక లోకమెఱుగుట- యావశ్యకముగాన- వాని నీ క్రింద వివరించు చున్నాను. ఇవియు కుండలీకరణము చేయబడినవి.

I

శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తిగారి పూరణములివి :

1\. శా. [శ్రీవత్సః కమలాసనాది దివిజశ్రేణీ శిరోమణ్యభి
ఖ్యావ్యద్ధి పుదశాణవన్నఖర] పాదాంభోజుఁడధ్యాత్మవి
ద్యావిభ్రాంతుడు చంద్రశేఖరుఁడు నిత్యశ్రీయుతుం జేయుత
ద్దానాసుండగు నూరదేచవిభు [సత్యస్థాన జిహ్వాగ్రగునిన్]

2\. మ. [కమనీయంబగు వాధుమోము సనపాంగక్రీడఁగావించి] క
ర్ణమరుద్భూషణ రత్నదీప్తిలహరీ రక్తాంగ గండస్థరే
ఖమృగాత్యంతరదత్త నూతన నఖాంకంబందు శంకించునా
హిమశైలాత్మజ [యూరదేచవిభు నెంతే బ్రోచు నశ్రాంతమున్]

3\. ఉ. [స్వీకృత తల్పరూపుడగు శేషుఫ] ణామణి కాంతిపర్విని
శ్శ్యాకర రత్నగైరిక మహాద్యుతిఁ బొల్పగు నీలశైలముం
డీకొను వేను వేటికగతీధరధారి మరా [శ వాహనస్-
పాకిన బొడ్డుతమ్మిగల శౌరి యలర్చుత దేచ ధీనిధిన్]

4\. ఉ. అంచితపక్షపాతగతి నాశయఁగూరుటఁగల్గి శారదా
చంచలనేత్ర హంసిక్రియఁ జారు నిజానన పద్మషండుఁ గ్రీ
డంచ సుఖించుబ్రో [ద్రుపకటీకృత సృష్టికిఁ దోడు నీడయా
కాంచన గర్భుఁడేలునొడి]కంబుగ నన్నయమంత్రి దేచనన్

5\. సీ. సజల వలాహకశ్యామ మోహనమూర్తి
భద్రకాళికి నేత్రపర్వమొసఁగ
వీరరసా[ప్రగాఢ వీచీలసద్వీక్ష
ణములు భువనరక్షణము దెలుప]
[సదృశ మందహాసాంశుజా] లంబులు
వెలవొందు నమృతంపుఁగలిమిఁ బొల్పఁ
దరళదంష్ట్రాళి ధళధళంబులును భూష
ణ ప్రభాంకురములు నున్నతిఁ దలిర్ప

గీ. కొండవీటి ప్రకటపీఠిఁ గొలువుదీరు
భక్తమానస చాతక వారవర్ష
సమయవిస్ఫూర్తి శ్రీవీరభద్రమూర్తి
బ్రోచు నారన్న ధీమణి దేచమంత్రి

6. చ. అమృతకరావతంసు తలయందలి యేటి జలంబుఁ గ్రోలి తేఁ
డము గ్రొవ్వి త్రోడుతోఁ గుధరనాథతనూభవు ప్రోల స్తన్యపా
నమున ననంగి యిర్వురు పెనంగొని ముద్దిడుకొన్న యుగ్మవి
భ్రమము వహించు హస్తిముఖుఁ బార్థనచేసెద నిష్టసిద్ధికిన్.

7 ఉ. అధ్వరకర్మ కౌశలసమంచితు మానస పద్మకేళితో
ద్ధ్వజు భక్తిపౌంభు నఖండషడధ్వ రహస్యపారగున్
మధ్వతిశాయి వాణి ప్రతిభాసన గుప్తతమోనభోమణిన్
సాధ్వసభావు మద్గురుఁ బ్రసన్ను భజించెద శైలనాహ్వయున్

8. మ. కలశాంభోనిధి యాడుబిడ్డ కళికిం గారాబు తోఁబుట్టు ప్రి
ద్యల దేవేరికి సత్యయజ్ఞపురుషుండౌ విష్ణునిల్లాలు శ్రీ
జలజాతేక్షణ ప్రోచుఁగాత నిరతైశ్వర్యంబు వార్యంబుగా
నలఘు ప్రాభవు నారయన్నఘను దేచామాత్యు
నిత్యోన్నతున్.

9. సీ. సింహ ప్రసనీకృత చిరయశఃకవి చిత్త
యుపవనీకృత రసాభ్యుచిత రచన
లీలాపదీకృత కేలికాచార్య భోజ
సైంధవీకృత మదస్ఫారహంసి
ప్రియసఖీకృత మనఃప్రియదపాండుర కీరి
సరసీకృతాంభోజజాత సదన
విహృతిస్థలీకృత వేధఃపరిష్వంగ
విహృతిస్థలీకృత వేదవిధి
గీ. అనవరత కరుణార్ద్రశరీర కనదపాంగ
ధ్వజిత మణిమయ వీణావితతరుతప్ర
యా సమాకర్ణన ప్రహృష్టాంతరంగ
శారదాదేవి మతి కృతీశ్వరున కొసఁగు.

క. అనిమిషులకి వజ్రదంష్ట్రుఁడు
మనమున నెలకొన్న భీతి మలుగఁగ నోదా
ర్చను మట్టినిడ నాశా
జనక వచన రచన నా పిశాచగణములన్ 144 ప-

అని పూరణము ఇది (144 ఏ) అని ముద్రితమైనది

గీ. తనకు బలె స్వచ్ఛమైనట్టి తనువొసంగి
తనకు వేరొక పాయ మల్లె ప్రాదండఁ జేసి
వానికిగ నిడు దేహావసానవేళ
స్నాతమైఁ గాశి గంగ కెంత కనికరము ? 92

గీ. మూఢ దశనికి చావుచావునకె మూఢు
మూఁడు జన్మాంబులం దంత్య మూడిపోయి
కనులు రెండున్న వానికిఁ గనులు మూఁడు
వారణాసి గంగాస్నాన కారణమున. 93

గీ. కాశిలో బట్టకలవాఁడు గంగ మునిఁగి
జడముడి ధరించు జాసిపై నవదరించు
ఫణిఫణా రత్నరుచి డాఁకపై వహించు
మొలకజాబిలి జాబిపూ మొగ్గ వోలె 94

గీ. ఈ భవమ్మున ఫలము నేమిగాని
రాగల భవమ్ము మొదలంట రాచినాఁడు
గంగలో వారణాసి మునుంగువాఁడు
దొంటిభవమున బుణ్యంబు దొడికినాఁడు (95)

అ. 1 -65

అ 2, 4- 9- 10-12-14-15-16-24-41-66-70-72-79-80-81-87-95-96-97-98-105- 108-109- 114- 115-117-119-123 124-125-126-127 -128-134-135-137-139- 150-151-153-165. 179-180-292

ఆ. 3, 309-310-325-333-334-335-338-339-341

II

శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు- కరుణశ్రీ-పూరించిన.

లుప్తభాగములు :

ద్వితీయాశ్వాసము 28వ పద్యమునుండి అయాశ్వాసము చివర 290 పద్యమువఱకు ఆపై తృతీయాశ్వాసమున నాలుగు పట్టులగలవు. వాని వివరము. ద్వితీయాశ్వాసము 2-26, 2-35, 2-47, 2-99, 100, 106, 107, 118 వచనము (ఇందు 3 లుప్తభాగములు) 136, 140-(ఇందు రెండు లుప్తభాగములు) 141 144, 149, 150, 154, 157, 160, 177, 178, 180, 185-187, 195, 247, 248, 260, 279, 280, 281.

తృతీయాశ్వాసము

312, 327, 337, 2 లుప్తభాగములు- శ్రీ పాపయ్యశాస్త్రి గారి పూరణములును, సరసములై, కవిహృదయము నెఱిగించునవియై యున్నవి.

ప్రస్తుతముద్రణము- లుప్తభాగములు-

పై యిరువురి విద్వత్కవుల పూరణములవలన- ప్రస్తుత ముద్రణ మెంతయో సమగ్రాకృతిందాల్చినది- పాఠక లోకమునకు- తెనాలి రామలింగకవి కృతిని ప్రవ్యక్తము చేయుటయేగాక- అతని కవితా రసము నాస్వాదించుటకు- ననుకూలమైనరీతిలో నవతరించినది- అయి నను- గ్రంథముద్రణ సమయమున- నీక్రింది పట్టులమాత్రమే అచ్చ టచ్చట లుప్తభాగములున్నవచ్చే యుండిపోయినవి. అవియు శ్రీ పాపయ్యశాస్త్రిగారిచే పూరింపబడినవే- వాని వివరములు నీక్రింద నిచ్చుచున్నాను. ఇవి పుట 58 నుండి 167 వఱకు గలవు.

పుట	పద్యము	లుప్తభాగ పూరణము
58	2-26	వ. [అను నవ్వల్లభ ధర స్తల్లాపమ్ముల కవ్వసుమతి] వల్లభుండు.

పుట	పద్యము	లుప్త పూరణము
58	2-28	సంప్రాప్త[ప్రమోదులై వసుమతం బ్ర] సంతానేకాతెలంగి.
60	35	సీ. బింకము [జపాప్రభ]విద్రుమముల బ్రాబళ్ళు,
68	47	చ. క్రమ[మధులీల యంచు రతి] గాఢతరక్రమ,
75	99	స్రగ్ధర [దివిజేంద్రోపమాశ్రీ]స్థిర మణికలికో
,,	100	సీ. పా. స్తన్యపానాది [దోషంబు పాయు]
77	106	సీ. పా. అఖిలస్థుఁడని యెఱుఁగు సర[యుట జ్ఞానంబు]
78	107	మ. మదాం [సాహ్వయుఁడుధీ]శూన్యుండు
80	118	వ. వి[విధశాస్త్రవిజ్ఞాన ధనులగు విద్వజ్జనుల సన్నిధిం దజ్ఞనకుం
,,	,,	,, [గల్గించి ధర్మశర్మాభి]ముఁడగు ధరాధురు.
,,	,,	,, సంపత్స[రమ్ములానందంబున గడపి య] న్మహి,
86	141	ఉ. పూనఁగఁగొన్ని వాసరము [లుత్సుకతం దిగ[దావి యం]తటన్
88	150	మత్తకోకిల-అనింద్యమతి హృద్యమత్యమపయూతవాద్యంబునా
,,	152	శా. ...పరోజాస్యల్ వయస్యల్ [మనః]ప్రీతిన్,

పూరణములు

పుట	పద్యము	
100	2-203	క. ...తద్దయుఁ దద్గేహముఖమం]ఁచున కళిముఖుడై.
102	2-213	క. ధ[రామర]మిత్రుం
118	2-291	సీ. [చిరగతి]వరదంబుఁ జేర్చ
167	3-195	సీ. హస్తయు[గాంతయు]వగు తన ప్రియకాంత-

ఈ పదునెనిమిది పట్టులను లుప్తభాగ పూరణములు ముద్రితము కాలేదు-అయినను, నివి చాలా చిన్నవి యగుటచేత, కావ్యావబోధమునకు, అర్థమునకు నేమాత్ర మాటంకము గల్పింపవు.

సవరణలు

	ఆశ్వాస పద్య సంఖ్య	సవరణకు కృ. ముద్రితపాఠము	సవరణ పాఠము
1)	1-80	సీ పోలుచుండగా దేవం క్రొం టోలంబు వాలి క లుచి తాడ మాలికలు గాంగ	సీ పోలుచుండగా దేవేంద్రగో కోలంబు వాలికలు రుద్రాక్ష మాలికలు గాంగ - ఇది శివునికి కైలాస పర్వత మునకు పోలిక శివుని మెడలో రుద్రాక్షలున్నవి - కైలాస పర్వతమున తుమ్మెదలున్నవి రుద్రాక్షలను - తుమ్మెదలతో పోల్చుట కవి సమయము - రుద్రాక్ష మధువ్రత వివృతంబులు నగు నిమధరాళి పద్మంబులనుబోని హస్తంబు నైనవము - 8-6,
2)	1-86	క్రేమశరా	శాతశరా క. కుసుమాయుధు [క్రేమ ప్రాగ్ని సముత్థితధూమ వితతి. ఇచట - 'క్రేమశరా' అనుట కన్న 'శాతశరా' అనుటయే యొప్పు - కుసుమాయుధ - మన్మథుని - శాతశరా - వాడి యైన బాణములు కలవా - అనియర్థము వచ్చును - మన్మథ బాణములు మిగుల వాడిని గలవి గదా.

3)	1-149	సీ. శాతమన్యవ శిలాశ కలా శాతకుంభ ధాము కల్పిత శాతకుంభ శౌర భరము	సీ శాతమన్యవ శిలాశి శాతకుంభ ధాము కల్పిత గాఢాంధ భరము
			ఇంద్ర నీల మణి శిలలచే కాంతిపుంజముచే కటిక చీ కటిగ జేయుచున్న దని యర్థము.
4)	1-161	మ. నా దింద్రదోపల ఖండధఖచిత సౌధ శేవన్	మ. సంధీంద్రదోపల ఖండ తుల శేవన్
			'వలభి' అనగా కొణిగ చూ రాలు,
5)	1-205	శా ధీని మ్పూ ర్తి పరాణ, సంభవ భవానీశ స్తవో చ్చారణ	శా. ధీపనూ్పర్తి పరాణ సంభవ, భవాధీన స్తవో చ్చారణ
			భవాధీన స్తవములు – అన శివుని వధీనము చేసికొ స్తుతులు- శివపంచ స్తవము నిని కృతిపతి దేచమం త్యాను పఠించెడివాడు.
6)	2-129	కలికి బాగులు మీాఱ నిలువు	కలికి బాగులుమీాఱ నిలు చూపు.

ప్రశ్నార్థక చిహ్నములు

1)	2-22	గీ. పూర్ణ శెతలనిండ?	గీ. పూర్ణతల నిండు పూ ములు కాగా అని అర్థ
2)	3-22	సీ. దు స్తరంతైన సీతుం గండువను	సీ. దుస్తరంతైన సీత గండువను కంత దళ

		గింతదఘ్న సీరంలు గా దవిలి యరలు	సీరంబుల దవిలి యురలు ?
			అరలు-అనగా ప్రకాశించు ఇది అలరు ధాతువు రూపాంతరము 'నెమ్మనం బరలె' అని వ్రాసలో ప్రయోగము నన్నెచోడని కుమార సంభవము 1081.
3)	8-105	ఉ. ప్రాయము సత్త నాదగగు పంచమ? వాసర భోగ్య మింక నా కాయజ వైరిఁ జేయుటయొ కర్జము.	ప్రాయము సత్తుగాగదగు పంచమ వాసర భోగ్యమింక నా గాజవల వైరి జేయుటగొ కర్జము-
			పంచపది వాసరభోగ్యము అనగా అయిదు నాళ్ళ ముచ్చట - మూడు నాళ్ల ముచ్చటవలె- పెండ్లి అయిదు దినములలో శోభ - తరువాత నుండదు- ప్రాయ మనిత్య మని యర్థము.
4)	8-195	సీ. డాకేలు తామెడ? మైకొల్పి	సీ. డాకేలు తామెడ మైకొల్పి
			పార్వతీ పరమేశ్వరులు లేకాగ నస్థులై యున్నప్పుడు శివుడు పార్వతి కంఠమున తన యెడమ చేయుని త్రిపించి నప్పుడు ఆమె మెఱుగు పాలిండ్ల కాంతి

ఆ హాస్తమున మెడ ప్రతిఫలించినది. మెడనై అనగా మెడయందు గొలిచి—అని అర్థము.

యతి ప్రాసలు

		ముద్రిత పాఠము	సవరణ పాఠము
1)	1-198	సీ. అవని నార్యావర్త మున దేశమునవల కినాము విఖ్యాత మైన పురము	సీ. అవని నార్యావర్త దేశమున వల్ల కీనాము విఖ్యాత పురము
2)	1-200	గీ. సాధు సంగోత్కట లక్ష్మిఁ తెందంగ గలఁడు	గీ. సిద్ధ సాలోర్వ్యలక్ష్మి తెంగఁ గలఁడు.
3)	2-75	క. అవి ముక్తంబులు తక్కినయవి ముక్త శరీర జంతువుంబులు	క. అవి ముక్తంబులు భువి ముక్త శరీర పుంజంబులు.
4)	2-98	గీ. మూడదతనికి చావు చావునకె మూడు	మూడదతనికి చావది మ. చావె
5)	3-212	క. పంచప్రేతేశ పువ్వు లంచెద గొనుమా	ఉంచప్రేతేశ- పువ్వులం గొనుమా
6)	3-281	సీ. అగుటకు సకల భూతాళి ప్రభూత హార్షంబున నచ్చెరు వడుచుమండ	సీ. అగుటకు సకలభూ ప్రభూతహర్షం మిగుల నచ్చెరువు పడ అచ్చరువు—అచ్చెరువు రూపములు గలవు.

శ్రీ

ఉద్భటారాధ్య చరిత్రము

ప్రథమాశ్వాసము



శా. [శ్రీవక్షః కమలాసనాది దివిజశ్రేణీ శిరోమణ్యాభి
ఖ్యావృద్ధి ప్రదశాణవన్నఖర] పాదాంభోజుఁ డధ్యాత్మ వి
ద్యావిశ్రాంతుఁడు చంద్రశేఖరుఁడు నిత్యశ్రీయుతున్ జేయు భ
ద్రావాసుం డగు నూరదేచవిభు [సత్యస్థాన జిహ్వాగ్రునిన్.] 1

మ. [కమనీయంబగు నాథుమోమున నపాంగక్రీడ గావించి క]
ర్ణ మరుద్భుక్ఫణరత్న దీప్తిలహరీ రక్తాంగగండస్థరే
ఖ మృగత్ర్యంతర దత్త నూననఖాం కంబంచు శంకించు నా
హిమశైలాత్మజ [యూరదేచవిభు నెంతేఁ బ్రోచు నశ్రాంతమున్]. 2

ఉ. [స్వీకృత తల్పరూపుఁడగు శేషు ఫ] ణామణి కాంతి పర్వి ని
త్యాకరరత్న గైరికము హాద్యుతిఁ బొల్పగు నీలశైలమున్
డీకొను మేను మేటి జగతీధరధారి మరా [క వాహనున్
సాకిన బొడ్డుతమ్మిగల శౌరి యలర్చుత దేచ ధీనిధిన్]. 3

ఉ. అంచిత పక్షపాతగతి నారయఁ గూరుట గల్గి శారదా
చంచలనేత్ర హంసికియఁ జారు నిజానన పద్మమందుఁ గ్రీ
డించ సుఖంచుప్రో [డ ప్రకటీకృత సృష్టికిఁ దోడునీడ యౌ
కాంచన గర్భుఁడేలు నొడి] కంబుగ నన్నయమంత్రి దేచనిన్. 4

సీ. సజలవలాహక శ్యామ మోహనమూర్తి
    భద్రకాళికి నేత్ర పర్వ మొసఁగ
వీరరసా [వగా వీచీలసద్వీక్ష
    ణములు భువన రక్షణమును దెలుప]
[వసదృశ మందహాసాంశుజా] లంబులు
    నెలపూవు నమృతంపుఁ గలిమిఁ బోల్పఁ
దరళదంష్ట్రాధాళి ధళ్యంబులును భూమ
    ణ ప్రభాంకురము లున్నతిఁ దలిర్పఁ

గీ. గొండవీటి [కనకపీఠిఁ గొలువుదీరు
భక్తమానస చాతకవార వార్ష
సమయవిస్ఫూర్తి] శ్రీ వీర శరభమూర్తి
ప్రోచు నూరన్నధీమణి దేచమంత్రి

చ. అమృతకరావతంసు తల యంకలి యేటిజలంబుఁ గ్రోలి తుం
డము గొ[నితోడుతోఁగు ధరనాథ తనూభవ [మోల స్తన్య పా
నమున నెసంగి యిర్వురు పెనంగొని ముద్దిడుకొన్న] యుగ్మ వి
భ్రమము వహించు హస్తిముఖుఁ బ్రార్థన చేసెద నిష్టసిద్ధికిన్

ఉ. అధ్వరకర్మకౌశల సమంచిత మానస పద్మకేలితో
ద్ధ్వజ [భక్తి సౌరభు నఖండమదధ్వ రహస్యపారగున్
మధ్వతి శాయివాణి [శ్రిత మానస గుప్త తమోనభోమ] ణిన్
సాధ్వనుభావు మద్గురుఁ బ్రసన్న భజించెద నైలవాహ్వాయున్.

మ. కలశాంభోనిధియాఁడుబిడ్డ శశికిం గారాబుతోఁ బుట్టు వ్రి
ద్యల దేవేరికి సత్త్వయజ్ఞ పురుషుం డౌవిష్ణు నిల్లాలు శ్రీ
జలజాక్షేక్షణ ప్రోచుఁగాత నిరతైశ్వర్యం బవార్యంబుగా
కలఘుప్రాభవు నూరయన్న విభు దేచామాత్యు నిత్యోన్నతున్.

సీ. సింహాసనీకృత చిరయశః కవిచి త్త
యుపవసీకృతరసాభ్యు దితరచన
లీలాపదీకృత కీలితాచ్ఛాంభోజ
సైంధవీకృత మదస్ఫారహంసి
ప్రియసఖీకృత మానః ప్రియద పాండురకీరి
సరసీకృతాంభోజ జాతవ (దన)
విహృతిస్థలీకృత వేధఃపరిష్వంగ
విహృతిస్థలీకృత వేదవీథి

గీ. అనవరత కరుణార్ఘురీ కనదపాంగ
ధ్వనిత మణిమయ వీణావిలతఝంక్రి
యా సమాకర్ణన ప్రహృష్టాంతరంగ
శారదాదేవి మతి కృతీశ్వరున కొసఁగు. 9

శా. సంసా (రా గ్న్యాయసింధు, పోతము జగత్సంబోధదీపాంకురున్
కంసారాతి పదాబ్జబంభరము సాత్త్వోత్పదృగర్భున్ బుధో
త్తంసంబున్ శ్రుతిసంకరోద్ధళన పాథఃక్షీర భేదక్రియా
హంసంబున్ బరిశీలితస్మృతిరసున్ వ్యాసున్ బ్రశంసించెదన్ 10

క. శ్రీరామాయణదుగ్ధాం
భోరాశిసుధామయూఖు బుధవినుత 1 గుణో
దారు సఘమ త్తవారణ
వారణరిపుఁ బ్రస్తుతింతు వాల్మీకిమునిన్. 11

ఉ. గ్రాంథిక సన్నుతప్రతిభఁ గాంచి రసజ్ఞత మించి యాదిమ
గ్రంథము లుగ్గడించి ఫణి రాట్పరి కల్పిత శాస్త్రవీథికిన్
బంధువు లైన సత్కవులఁ బ్రార్థనచేసెద దుష్ప్రబంధ సం
బంధమహాంధకార ఖరభాను గభీరవచోమచర్చికన్. 12

1 గుణాధారు పా అం.

వ. అని యిష్టదేవతా ప్రార్థనంబును, విశిష్టసత్కవి కీర్తనంబు
బరిఢవించి యొక్క ప్రసిద్ధ ప్రబంధ రచనా కౌతూహల
మనంబునం జెనంగొనియుండు నవసరంబున.

సీ. మహిత మూలస్థాన మల్లికార్జునశిర
స్థ్సల చంద్ర చంద్రికా ధవళిమంబు
చెదలువాటీపుర శ్రీరఘునాథ్వాహాభుజా
స్తంభ రక్షణవిధా సంభృతంబు
వేదండముఖతటా గోదితపద్మసౌ
గంధిక గంధపా ణింధమంబు
రాజబింబాననా రాజిత గాంధర్వ
మాధురీ సాధురీతీధరంబు

గీ. కరటికట విగళద్దాన నిరవధిక
మగ్రనూతన వృష్టి జంబాలితాఖి
లావనీపాలమందిర ప్రాంగణంబు
గురుసమృద్ధుల నయిదోడు కొండవీడు

మ. వరఁగన్ వారిధి వేష్టితాఖిలమహీ భాగంబునన్ రెడ్డిభూ
వరసింహాసనమై శుభాయతనమై వర్ధిల్లుతత్పట్టణం
బురుబాహాబలసంపదం బెనుచు భద్రోద్యోగి నాదెండ్ల గో
పరసాధీశుఁ డశేషబంధుకుముద ప్రాలేయధామాకృతిన్.

సీ. భూధురంధరభావ మున భోగిపతి యయ్యు
విప్రవరాసక్తి వృద్ధిఁ బొంది
వరవిక్రమప్రౌఢి నరసింహుఁ డయ్యు నె
వుడు హిరణ్యకశిపు స్ఫురణ గాంచి
దివ్యభోగవ్యాప్తి దేవతావిభుఁ డయ్యు
బలపోషణఖ్యాతిఁ బరిఢవిల్లి

ప్రచురకారుణ్య సంపద రాఘవుం డయ్యె
శివధర్మ పాలనస్థితి వహించి
గీ. బాణబాణాసనస్ఫూర్తి ద్రోణుఁ డయ్యె
సవ్య పాంచాలలక్షణో న్నతి వహించి
జలధివలయిత వసుమతీ స్థలమునందుఁ
గొమరు దీపించు నాదెండ్ల గోపవిభుఁడు. 16

సీ. దరహాసచంద్రికా ధాళధళ్యంబులు
భుజగేంద్రకాంతా కపోలములకు
తారహారచ్ఛటా ధాగధగ్యంబులు
చారణకామినీ స్తనములకును
సంఫుల్లమల్లికా చాకచక్యంబులు
గంధర్వమదవతీ కబరికలకు
నవచందనాలేప నైగనిగ్యంబులు
దివిషన్నితంబినీ దేహములకు
గీ. ధవళధామ సుధా శారదా పటీర
దర సుధావారినిధి సుధాం ధఃకరీంద్ర
సాంద్రతర కాంతివిభ్రమ సంగతములు
తిమ్మవిభుగోపమంత్రి సత్కీర్తిరుచులు. 17

సీ. కరవాలకామారి కరివధూనయన క
జ్జలము హాలహాల భోజనము గాఁగ
ప్రచురదానాంబుధారా పద్మ కర్ణి హ
స్తంబులు వరనీరజములు గాఁగ
అకలంకమహిమ రాశికిఁ జతుశ్శ్రుతిపీఠ
సాంద్రచతుఃపూర్ణ సరసి గాఁగ
గుణకళా కీర్తనములకుఁ గోవిదశ్రుతిసీమ
లకుటిలగుప్తి పేటికలు గాఁగ

గీ. భూమ సప్తార్ణవీస ప్త కీమనోజ్ఞ
సర్వసర్వంసహా పూర్ణ చంద్రవదన
రాణివాసంబు గా ఖ్యాతి రాసి కెక్కె
గురుయశోహారి నాదెండ్ల గోపశౌరి. 18

సీ. అరిపురజయలక్ష్మి హరునిఁ బోలెను గాని
తగులండు విషధరత్వంబు నింత
సంపూర్ణతరకాంతిఁ జంద్రుఁ బోలెను గాని
దోషాకరోన్నతి దొరలఁ డెందు
నిజభుజాబలరేఖ విజయుఁ బోలెను గాని
భీమోన్నతస్ఫూర్తిఁ బెరుఁగనీఁడు
గాంభీర్యమునఁ బాలకడలిఁ బోలెను గాని
భంగసాంగత్యంబుఁ బట్టఁ డర్థి
గీ. సకలదుర్గంత్రినదన ము(ద్రావతారఁ
డాత్మవంశజవీథీ వి హారిశౌరి
కీర్తి గంగాపవిత్రిత క్షితితలుండు
గుణమురుస్మంత్రి నాదెండ్ల గోపమంత్రి 19

ఉ. ఆహవకౌశల(ప్రహసి తార్జునతిన్ సముదీర్ణ ధైర్య రే
ఖాహృత మేరుసారత మహాద్భుతుఁ డై గుణనిర్జిత శేఖర
క్ష్మోహరుఁ (డై చెలంగు సల) గోపనమంత్రికి రాజకార్య ని
ర్వాహకుఁ డూరదేవసచి వప్రవరుండు దలిర్చు నుర్వరన్. 20

సీ. తనదానవిభవంబు ధనదానవద్య వి
(శ్రాణన(ప్రక్రియఁ బొరి పఱప
తనవచశ్శుద్ధి శాంతనవ పౌత్త్రాదులం
తటివారలకు నద్భుతం బొనర్ప
తనమూర్తి చూచినంతన మూర్ఖములు పంచి
దర్పితారాతి బృందములు దలఁక

తనమనస్థితి పురాతన మహామునిమృగ్య
మగు తంభుత త్త్వంబుఁ దగిలి ప్రబల
గీ. ప్రబలుఁ డై యొప్పు నాదెండ్ల భవ్యవంశ
దీప తిమ్మ ప్రధానేంద్ర గోవసచివ
రాజ్యసంరక్షణక్రియా లబ్ధబుద్ధి
గోచరుం డారయున్న యదేచమంత్రి. 21

వ. ఇట్లు మహనీయమనీషి మనతకమల దివాకరుండును, వివిధవిరోధి హృదయ భీకరుండును, రసనాగ్రజాగ్రదశేష విద్యాసందర్భుండును, సభంగుర ప్రతిభావద్మగర్భుండును, విశ్రుతవిశ్రాణనవిజిత సముద్రుండును, వితుద్ధస్వాంతవిశ్రాంత వీరభద్రుండును, వనీపకవ నోల్లాస నవచైత్రుండును, గౌండిన్య గోత్రుండును, సన్నుత సమున్నత మహాభోగ సంక్రందనుండును, నిబిడభుజాబల విడంబిత కుమారుండును, గృష్ణమాంబికా కుమారుండును, శాశ్వతైశ్వర్య పురశాసనుండును నగు నా ప్రధాన వరమేశ్వరుం డొక్కనాఁడు.

మ. కవులున్ బాఠకులన్ బ్రధానులు సుధీ గణ్యుల్ పురాణజ్ఞులున్
వివిధార్థుల్ సఖులున్ బురోహితులు నుర్వీనాథులున్ జోస్యులున్
ధవళాత్ముల్ గొలువంగ నిండుకొలువై దైవారు హర్షంబుతో
నవధానంబున నుండి తంతరకథా వ్యాసక్తి భాసిల్లుచున్. 22

సీ. కౌండిన్యమునిరాజ మండలేశ్వరవంశ
పాథోధినవసుధా భానుమూర్తి
బాలగు మ్మ్లేశ వదపయోజద్వయా
ధ్యానధారణ సముదాత్తచిత్తు
మానితాయాతయా మా (నామ) భావిత
విపులమహా యజుర్వేదవేది
రామేశ్వరస్వామి రమణీయకరుణావి
శేషపోషిత విలసిత సమగ్ర

గీ. సహజసాహిత్యమాధురీ సంయుతాత్మ
లక్కమాంబకు ఘనయశోలక్ష్మి వెలయ
రామధీమణికిని బుత్త్రి రామలింగ
నామవిఖ్యాతుఁ గావ్యనిర్ణయ ధురీణు. 24

వ. వన్ను సబహుమానంబుగా రావించి సమున్నతాసనంబునఁ గూర్చుండ నియమించి కర్పూరతాంబూలంబు జాంబూనదపాత్రంబున నొసంగి తారహారాంగుళీయ కంకణకర్ణభూషణ పట్టమాంజిష్ఠాది విశిష్టవిస్తారవస్తు ప్రదానపురస్సరంబుగా నిట్లనియె.

చ. విలసదయాతయామబహు వేదవివేక పవిత్ర భాససం
కలితము లైనవాక్యములఁ గావ్యముఁ జెప్పఁగ నేర్తు వాదిశా
ర్వ్యాలకవితా నిగుంభన సమున్నతిఁ గాంచినవాఁడ వౌదు వీ
వలఘువచోవిలాస సుగుణాకర రామయలింగ సత్కవీ. 26

మ. భవపాశత్రుటన క్షమంబు లగు నా పాలాక్షుగాథావలుల్
చెవులారన్ వినుచుండు నెవ్వఁ డతఁ డీక్షింపన్ మహాభాగుఁ డ
ట్లవుటన్ మామకబుద్ధి యెల్లపుడు దివ్యద్వైభవ శాస్త్రార్థ సం
భవసాందామృతసేవఁ దృప్తిఁ గనుచున్ భాసిల్లు నిస్తంద్ర మై.

గీ. వారునికంటెను దద్భక్తు లధికు లనుచు
వేదవేదులు వివరింప విందు మెపుడుఁ
గాన తద్భక్త సత్కథాఖ్యాతమైన
భవ్యచరితంబు వినువారు ప్రాజ్ఞతములు. 28

క. వారభక్తులందు నుద్భట
గురుఁ డధికుఁడు ప్రసిద్ధ గుణమణిగణ వి
స్ఫురణాభిరామమును నీ
వ రచింపుము కావ్య మొకటి వర్ణన కెక్కన్. 29

మ. అని ప్రార్థించిన దేవధీమణికి నిష్టావాప్తియుం గీర్తిశై
లనయున్ భాగ్యసమృద్ధియున్ జయముఁ దుల్యస్ఫూర్తి వర్తిల్ల స
జ్జనతా వర్ణితరీతి నాంధ్ర మగు భాషాపద్ధతిన్ బల్కితిన్
వినుతశ్రీగిరి తో ద్భటస్ఫుటకథా విఖ్యాత సత్కావ్యమున్. 30

వ. ఇమ్మహాప్రారంభమునకు మంగళాచరణంబుగాఁ గృతీశ్వరు
వంశావతారం బభివర్ణించెద. 31

కృతిపతి వంశావతార వర్ణనము

ఉ. ధన్యవివేకశాలి ప్రముఖ ప్రభుపాదపయోజయుగ్మ మూ
ర్ధన్యమనోద్విరేఫపతి ప్రౌఢవచఃపరిభూతపండితం
మన్యుఁడు మాన్యకీర్తినిధి మన్యువిదూరుఁడు నైనయట్టి కొం
డిన్యమహామునీంద్రుఁడు మనీషికులాగ్రణి యొప్పు నెప్పుడున్. 32

శా. ఆవిర్భావము నొందెఁ దత్కులమునం దత్యుగ్రకీర్త్యావృత
ద్యావాపృథ్వ్యవకాశుఁ డీశపదపద్మధ్యాన సం(ధానవి
ద్యావిశ్రాం)తుఁడు సత్కృపాభరిత శాంతస్వాంతుఁ డూరాగ్రహా
రావాసుండు పెదన్నమంత్రిమణి కొమ్మాంబా మనోభర్తయై. 33

క. ఆజంపతులకుఁ గలిగిరి
భూజనకల్పద్రుమములు పురహరపూజా
భ్రాజిష్ణు శైలమంత్రియుఁ
దేజోనిధి తిప్పవిభుఁడు దేవప్రభుఁడున్. 34

క. వారలలోఁ గవిజనమం
దారుఁ డుదారుండు కీర్తి ధగధగిత దిశా
వారణదంతాచలుఁ డగ
ధీరుఁడు ధీరుచిరమూర్తి తిప్పన వెలయున్. 35

సీ. చెప్పఁ జిత్రంబు శ్రీయూర తిప్పమంత్రి
యర్థులకు భూరితోయుట కఖలనదులు

వెచ్చపెట్టంగ నీక్షించి వృషభకేతుఁ
డభ్రనది నాఁచికొనియుండు నాత్మమాళి. 3(

చ. బిసరుహపత్రనేత్ర యగు పేరమకున్ ప్రతివాసరార్చిత
ప్రసవశిలీముఖారి పదపద్మయుగుం డగుతిప్ప మంత్రికిన్
మసృణయశోవిభూషిత నమ స్తదిశావదనుండు నిర్జరేం
ద్రసముఁడు సంభవించె జిత తాముసుఁ డన్నవిభుండు సొంపునన్.

సీ. సింహికాసుతదంష్ట్రిఁ జిక్కి నొవ్వనినాఁటి
సంపూర్ణపూర్ణిమా చంద్రకాంతి
పెలుచఁ గవ్వపుఁగొండ గలఁచి యాడనినాఁటి
క్షీరవారాశి గంభీరగుణము
దారుణతిరవ్రజ ధార యంటనినాఁటి
దైవతాహార్యంబు ధైర్యమహిమ
విరతభైరవ శరాహతిఁ దలంకనినాఁటి
పద్మగర్భుని ప్రతిభాభరంబు

గీ. సత్యభామాధిపతిచేతఁ జలనమొంది
బలిమి దింపనినాఁటి కల్పద్రుమంబు
వితరణంబును దనయందు వెలయ, వెలయు
నూరయన్న ప్రధాన శంరీరపుండు. 38

చ. హిమగిరిధైర్యుఁ డన్నవిభుఁ డీశ్వర ప్రెగ్గడమల్లనార్యు గా
రమకుఁ గుమారియై రమకు సద్భుత సంపద సాటియై మనో
రమకులయుగ్మహారమయి ప్రౌఢి వహించిన కృష్ణమాంబ నె
య్యమున వరించి మించె శివుఁ డద్రిసుతన్ వరియించు కై వడిన్.

సీ. సర్వసర్వంసహా దుర్వారతర భార
నిర్వాహకభుజుండు పర్వతయ్య

నీలకంధర హిమ నాళీకరిపు హార
    కైలాస నిభకీర్తి శైలమంత్రి
శ్రీచంద్రశేఖర వాచంయమేంద్రసే
    వాచారుతరబుద్ధి దేచమంత్రి
కుండలిమండ లా ఖండదోర్దండాసి
    మండలాహృతవైరి కొండశౌరి
గీ. యనఁగఁ గలిగిరి సత్పుత్రు లన్ననార్య
భార్య కృష్ణాంబకును నిత్యభాగ్యనిధికిఁ
బ్రణతభూపాలకోటీర మణిమయూఖ
రాజినీరాజితాంఘ్రి నీరేజ లగుచు. 40

క. భూభాగజంభభేదను
నాభాగదిలీపతుల్య నరవరమాన్య
శ్రీభరితు నారపర్వతుఁ
బ్రాభవనిధిఁ బ్రస్తుతింతుఁ బటుతరఫణితిన్. 41

సీ. నిటలలోచనజటా పటలాంతరమునకు
    భాగీరథీపయో భారధార
జంభభంజనపురీ కుంభివల్లభకర్ణ
    సీమకు నభిరామ చామరంబు
జలజాతభవవధూ స్తనకుంభపాళికి
    ననవద్యతరహృద్య హారయష్టి
సంపూర్ణపూర్ణిమా చంద్రబింబమునకు
    విసృమరచంద్రికా విలసనంబు
గీ. నగుచు జగముల విహరించు నహరహంబు
నిర్నిరోధవిహార మానితవిభూతి
హత్తి యారయ్య మప్రధా నోత్తమ ప్ర
వృద్ధసుస్నిగ్ధనవయశో విశదకాంతి, 42

ఉ. యాచకకామరద్రుమ ముదగ్రతరాంత రరాతివిక్రియా
మోచనకారణం బ (ఖిల భూజనసంత) తసత్కృపాలస
ల్లోచనపద్మపత్రుఁ డతి లోకగుణాఢ్యుఁడు నై వసుంధరన్
దేచనమంత్రి యొప్పు జగతీధర కార్ముకదత్త చిత్తుఁడై.

క. ఖండపరశుపదసేవా
ఖండలనందనుఁడు కీర్తి గర్భీకృత ది
జ్మండలుఁ డూరన్నయవిభు
కొండన ధైర్యమునఁ బసిఁడి కొండన వెలయున్.

వ. వారిలోన.

మ. ప్రణుతప్రాభవుఁ డూరదేచవిభుఁ డభ్యర్చించు హస్తాగ్రకం
కణఝంకారము లంకురింప విరులన్ గంధంబునన్ బత్తిరిన్
మణిహారంబులఁ గాంచనాక్షతల శుంభద్వర్ణ పంచాక్షరిన్
బ్రణవాత్మున్ బరమప్రకాశు గిరిజా ప్రాణేశు నశ్రాంతమున్.

షష్ఠ్యంతములు

క. ఏకాదృశకులమణికిని
మాతాపితృభక్తియుక్త మహిమాఢ్యునకున్
కాతరజనసురశాఖికి
వాకాశన సార్వభౌమ వాగ్వైఖరికిన్.

క. శ్రీకరనిజగుణమాణి
క్యాకీర్ణ పయోజసంభ వాండకరండా
స్తోకాచ్ఛాదన సితప
శ్రీకృత సత్కీర్తినిధికి ధీసన్నిధికిన్.

క. గీష్పతి నిభమతికిని వా
స్తోష్పతివిభవునకు నాత్మ దోఃఖడ్గలతా

ర్చిమ్మతివిపులజ్వాలా
నిష్పీడిత నిఖలవిమత నృపనచివుం కన్. 49

క. అలఘుతరహారిద్దంతా
ఒళకర్ణోద్భూతగంధ వాహాభర ప్ర
జ్వలితచటుల ప్రతాపా
నలునకు ససమాన (ధైర్య) నయధుర్యునకన్. 50

క. శ్రీ చంద్రశేఖరాహ్వయ
వాచంయమచంద్రపాద వనరుహసేవా
శ్రీ చతురాత్మున కన్నయ
దేచామాత్యునకు సత్య ధీనిత్యునకన్. 51

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన యీ మహా
ప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన 52

కథా ప్రారంభము

ఉ. గణ్యము దండకప్రముఖ కాననకోటులయందు సర్వవై
గుణ్యనివారణక్షమ మకుంఠిత వైభవశోభితంబు స
త్పుణ్యఫలాదికారణము భూనుతిపాత్రము నైన నైమిశా
రణ్యము (తేజరిల్లు) మునిరాజ నికేతన భాసమానమై. 53

సీ. అచలసుతాభర్త కర్పించి మఱికాని
మృగములు లేఁబూరి మేయ వచట
అసమలోచనునకు నర్పించి మఱికాని
యళులు క్రొవ్విరితేనె లాన వచట
అంధకధ్వంసికి నర్పించి మఱికాని
కోయిల లిగురాకుఁ గొఱుక వచట
అంగజారాతికి నర్పించి మఱికాని
చిలుకలు పండ్లు భుజింప వచట

గీ. తక్కఁగల జంతువులు శంభుఁ దలఁచికాని
యుచితవర్తనములఁ గోరి యుండ వచట
వదనములు వేయుఁ గలయంత వానికైన
నా యరణ్యంబుఁ గొనియాడ నలవి యగునె. 54

మ. హరిణంబున్ బులి పెంచు సింగ మొగి సయ్యాటంబు లాడున్ గరిన్
బురినీడన్ ఫణిశింభజాలముల నిల్పుం గేకి చిట్టెల్కలం
గరుణన్ బిల్లులజాలముల్ పెనుచుఁ గాకంబుల్ నిశావేళ ఘో
కర ఘూకంబులపొంతఁ గన్ను మొగుచున్ గాఢాంచితద్భూములన్.

గీ. తలిసి మొత్తంబు రేపాడి తానమాడి
దిగ్గియలచేరువలను (బూదియఁలందు)
కాలమునఁ బల్కును "త్రియంబకం యజామ
హే" యటంచును జలపక్షు లెల్లయెడల. 56

ఉ. సామగుణంబుఁ గొల్చుఁ బికశాబకపంక్తులు శైవధర్మముల్
ప్రేమ నుపన్యసించు శుక బృందము లీశ్వరయోగశాస్త్రముల్
కోమలరీతి శారికలు గూడి పఠించు వినోదలీలలన్
గామవిరోధిఁ బాడు నధికంబుగ ముచ్చట భృంగపోతముల్. 57

ఉ. పూచినక్రొవ్వులుం దొరుఁగుపుప్పొడిఁ జెల్వగుమావులుం దగన్
గాచినమోవులున్ శుకనికాయసమప్రభ మించుజావులున్
వాచవియైనఁ బంచజనవాంఛలు తీర్చునవంట్లప్రోవులున్
జూచి ముదంబునన్ నిలుపఁజాలరు తద్వనవీథి దేవతల్. 53

ఉ. నాలుగువేదముల్ గడచనంగఁ బఠించి సమస్తశాస్త్రముల్
మూలము ముట్టఁగాఁ దెలిసి మోహముఖాహితులం జయించి సం
శీలితశైవధర్మగతిచేఁ దనరారుచు నద్భుతస్థితిన్
గాలముఁ ద్రోచియుండుదు రఖర్వతపోనిధు లవ్వనంబునన్. 59

క. ద్వాదశవార్షిక మగు క్రతు
వాదరమునఁ జేయుచున్న యమ్మౌనుల సం
పాదితపుణ్యఫలము దా
నై దైవికఘటన సూతుఁ డట కేతెంచెన్. 60

క. ఏతెంచినసూతుం గని
యాతాపసముఖ్యు లెల్ల నతనికి వినయో
పేతమతి నుక్తవిధిచే
నాతిథ్యముచేసి రప్పు డధికప్రీతిన్. 61

సీ. అంతట వర్ణాసనాసీనుఁ డై యున్న
సూతు సద్వినయసమేతుఁ జూచి
యవ్వాణ్యకుశలంబు నడిగి యాయన దమ్ము
నడిగినఁ దమసేమ మర్థిఁ జెప్పి
యుచితభాషణముల నొక్కింతవడి కాల
యాపనం బొనరించి యనఘచరిత!
యఖిల పురాణరహస్యంబు గరతలా
మలకమై యుండు నీమదికి నెపుడు

తే. శైవధర్మసదాచారసరణి మిగుల
వినఁ బ్రియం బగుఁ జెప్పవే విశదఫణితి
ననుచుఁ దన్నట్లు ప్రార్థించి యడుగు శౌన
కాదిమౌనుల కిట్లను నతఁడు ప్రీతి. 62

చ. అనఘవిచారులార! వినుఁ డాగమతత్త్వమునందు మీ యెఱుం
గనియది లేదు నన్నుఁ ద్రిజగద్వినుతోదయుఁ జేయఁగాఁ దలం
చినవని కాదె యే నొకటి చెప్పఁగ నిందు మటంచు నిట్లు మీ
యునికి భవత్కృపాగరిమ నొందితిఁ జెందితి భాగ్యసంపదన్. 63

ఉ. వాలుక లెన్నవచ్చు నుడువర్గము లెన్నఁగవచ్చు భూరజో
జాలము లెన్నవచ్చు నతిచంచలవార్ధి వికీర్ణవీచికా
మాలిక లెన్నవచ్చు బుధమండల కర్ణ పుటామృతంబు తా
బాలశశాంక శేఖరుని భవ్యచరిత్రము లెన్నవచ్చునే! 64

ఉ. అంగద రోగసిద్ధికిఁ బ్రయాసముఁ బొందఁగ నేల సంశయా
బ్ధిం గడు ముంపుచున్న బహుభిన్నపథంబులఁ బోవనేల భ
క్తిం గనఁజాల [శావృషభకేతను] బ్రస్తుతి సేయుచుండినన్
దంగెటిజున్ను గాదె హిమధామకిరీటుఁడు భక్తకోటికిన్. 65

ఉ. ఆకులఁ గందమూలముల నంబుఫలంబులఁ గూరగాయలం
జేకొని ప్రాణరక్షణముఁ జేసి మహాటవిలోనఁ దీవ్రని
ష్ఠాకలనన్ శరీరము గృశంబుగ నుండిన ముక్తి గల్గునే
ప్రాకట మైనభక్తిఁ బురభంజనుఁ బూజ యొనర్పకుండినన్. 66

సీ. మ్రొక్కు నెవ్వాఁ డష్టమూర్తికి నలవోక
బలె నాతఁ డమరులప్రణతి యందుఁ
జల్లు నెవ్వాఁడు ధూర్జటిమీఁదఁ బుడిసెఁడు
జలము లాతఁడు సుధాజలధిఁ దేలు
నుతియించు నెవ్వాఁడు శశిశేఖరు నేకవా
రం బాతఁ డలవచోరమణి నేలు
నిలుపు నెవ్వాఁ డీశు నిమిషమాత్రము మనం
బున నాతఁ డామీఁది పొడవుఁ దెలియుఁ

గీ. గాన మ్రొక్కంగ నభిషిక్తుఁగా నొనర్ప
వినుతి సేయంగఁ దవిలి భావింప నెందుఁ
దగిన జీవాది దేవుఁ డాతండు సూవె
భక్తియుక్తు లపేక్షించు భక్తులకును. 67

ఉ. వాసన లేనిపూవు రసవర్ణన లేనికవిత్వరేఖ య
భ్యాసము లేనివిద్య జలజాప్తుఁడు లేనిదినంబు చంద్రికో
ల్లాసము లేనిరాత్రి కమలస్థితి లేనికొలంకు చూపె కై
లాసనివాసు నాత్మఁ దలంపని మూఢులజన్మ మారయన్. 68

గీ. చూడఁడగదే వివేకించి సుజనులకును
జంద్రరేఖావతంసుని చరణయుగళి
యొంతచక్కనిదో రమాకాంతుఁ డంత
వాఁడు నందును దనకన్ను వైచె మున్ను. 69

గీ. శైవు లగువారు చెప్పినజాడయందు
నడువనేరదు మూఢుల గడుసుబుద్ధి
వానపై వానగురిసిన నాను నొక్క
సహజకాఠిన్య ముడిగి పాషాణకులము. 70

సీ. శివపదాంభోరుహ ప్రవిమలోదకపాన
సిద్ధి నాలుకచవిఁ జెలఁగ దేని
శంభుదాసాంఘ్రిక సంస్పర్శనంబున
నెమ్మేను పులకల నిలువ దేని
త్రిపురదానవ వైరిదివ్యలింగస్ఫూర్తి
కన్నులారఁగఁ జూడఁ గలుగ దేని
దర్పకధ్వంసి యౌదల నిడ్డపూవుల
తావిపై నాసిక దవుల దేని

గీ. కాలకంధరు సత్కథాకర్ణనంబు
కర్ణపుటవీథి నంకంద కదియ దేని
వానిజన్మంబు జన్మమే వానిబ్రతుకు
బ్రతుకె పొందదూరుఁ డగువాఁడు పశువు దెలియ. 71

క. శివలింగదర్శనంబును
శివపూజా వైభవంబు శివసద్గుణ సం
శ్రవణంబును మానవులకు
భవనీరదపటల చటుల పవమానంబుల్. 71

సీ. ఏ వేల్పుపదములు కిందిరావల్లభు
డలకన్ను పూజనావారిజాత
మే వేల్పుకటిసీమ కిభదైత్యనాయకు
బలితంపుఁ జర్మంబు పట్టుచేల
మే వేల్పుతనువున కిష్టుబాణాసను
గరువంపు నెమ్మేను కమ్మబూది
యే వేల్పు కెంజాయ నేపారుజడలకు
విధికపాలశ్రేణి విరులదండ

గీ. యట్టి భువనాధి నాథున కాదిదేవు
నకును మానసపుత్త్రుఁడై ప్రకటమహిమ
వెలయు నుద్భటగురుమూర్తి గలఁ డొకండు
సకలభవపాశలుంఠక చతురబుద్ధి. 72

గీ. అతులదుర్మతకరటి పంచాననుండు
నిఖిలశైవాగమ జ్ఞాన సఖ మనీషుఁ
డా శ్రితేప్సితదానదివ్యద్రుమంబు
నైన యుద్భటుచరిత నెయ్యమున వినుఁడు. 74

వ. మహాత్ములారా! ఇది మీరాయడిగిన ప్రశ్నంబునకు సదుత్తరంబై
యుండు నీచరిత్రంబు భవలతాలవిత్రంబు, నిశ్శ్రేయసక్షేత్రంబును
నై వెలయు నని యుక్కథకుండు కథాకథనోన్ముఖుండై మహర్షుల
కిట్లనియె. 75

చ. విలసదుదారనాగఫల విశ్రుత మాశ్రితసర్వమంగళం
బలఘుగణేశ్వరంబు హరిదంబరసంకలితంబునున్ మహో
జ్జ్వలము మృగాంకశేఖరము సాంద్రసితద్యుతి భాసురంబు నై
పొలుపు వహించు తారగిరి భూతపతిం దనభర్తఁ బోలుచున్. 76

ఉ. వాలికకన్నులున్ వలుదవట్రువచన్నులుఁ దీయమోవులున్
నీలపురంగులం దెగడ నేర్చినకొప్పులు నిండుచందురుం
బోలిన ముద్దుమోములును బుత్తడిబొమ్మల గెల్పుపూన్కికిం
జాలినమేనులున్ గలుగు సాధ్యసుమధ్యలు వొల్తు రగ్గిరిన్. 77

చ సమములు గానిపాదములజాడలు వామపదంబు చొవ్వనం
దమరినశ్రోత్రలత్తుకలయంకములుం గలతన్నగేంద్రకూ
టములు ప్రియంబునం గని కడంక నుతింతురు సిద్ధదంపతుల్
ప్రమథవిభుండు శాంకరియుఁ బాయక యొక్కట నున్నచందముల్.

ఉ. కిన్నరకామినుల్ పసిఁడికిన్నర లంది యభిన్నరీతులన్
దిన్నని పాటఁ గూర్చి జగతీధర కార్ముకపాణిఁ బాడఁగా
మిన్నక యాలకింపుచు నమేయగతిం బులకించియున్న రే
ఖ న్నగ మొప్పు వజ్రకలికాకలితాఖిల సానుభాగ మై. 79

సీ. చిగురుజొంపంబుల నిగుడినకెంజాయ
రుచిరజటాచ్ఛటారోచి గాఁగ
కలయంగఁ గప్పినకమ్మపుప్పొడిదుమ్ము
పొలుపొందు భసితంపుఁబూఁత గాఁగ
సోలుచుఁ బూఁదేనెఁ గ్రోలురోలంబబా
లిక లందితాక్షమాలికలు గాఁగ
తఱచుకొమ్మలవెంటఁ దగిలి ప్రాఁకిన నవ్య
లత లహిభూషణతతులు గాఁగ

గీ. ఇసుక చల్లిన రాలక పసరుడాలు
నాకు దళసరిహస్తి చర్మాంబరముగ
నలరి సాక్షాత్కరించినహరునిఁ బోలి
పాదుకొనియుండు నక్కొండఁ బాదపములు. 80

సీ. వరయోగశక్తి శంకరు మనఃపద్మంబు
పైఁ జేర్చి మోదించు పాశుపతులు
హరసమారాధనాయత్తులై సందడి
గా విహారము సల్పు దేవముఖ్యు
లఖిలదర్శనములయందు నిందుధరుండె
పరతత్త్వ మని చూచు పరమమునులు
నిటలలోచనుని తొల్లిటి విజయాంకంబు
లమరఁ బాడుచు నాడుప్రమథవరులు

గీ. పావడంబులు గెల్చి ప్రాభవము దాల్చి
భవుని సారూప్యమున నుండు భక్తజనులుఁ
గలిగి జగదేకకల్యాణకరవిభూతి
లక్షణంబుల మించుఁ గైలాసశిఖరి. 81

చ. గుహగణమాతృకావలులు కుంజరవక్త్రుఁడు భృంగియున్ మహా
మహిమయుతుండు నందియు సమంచితభక్తిసమృద్ధిఁ గొల్వ న
య్యుహివలయుండు శంభుఁడు హిమాద్రిసుతారమణుండు తద్గిరిన్
రహిం వహియించియుండు సురరాజముఖామరపూజితాంఘ్రియై.

క. చిగురులఁ గ్రొవ్విరిగుత్తుల
నగజాధిపుఁ బూజసేయ నరుదెంచె ననన్
దగి యొక్కకాలమున నా
జగతీధరవనములన్ వసంతము దోఁచెన్. 82

సీ. భవుఁ గొల్చువారలపాతకంబులరీతి
రమణఁ గాఱాకులు రాలెఁ దరులఁ
పార్వతీపతిమీఁదఁ బ్రాజ్ఞుల తమరాగ
మనుబోలె నిగురొత్తె భూరుహములు
నీశానభక్తులయిండ్ల సంపదలీలఁ
గలయుంగ ననుఁగట గలిగెఁ జెట్ల
శశిమౌళిదాసుల సంకల్పములభంగి
ఫలియించె నందంద పాదపములు

గీ. సకలపాదపవికసిత స్వచ్ఛగుచ్ఛ
సాంద్రమకరందరస సమాస్వాద ముదిత
మత్తమధుకరజేగీయమాన మగుచు
మించి మధుమాస మావిర్భవించె నపుడు. 84

క. కుసుమితరక్తాశోక
ప్రసక్తిచేఁ బొలుపుమిగులు బంధురగణము ల్
కుసుమాయుధ [ప్రేమసరా ?]
గ్నిసముత్థిత ధూమవితతికిని బోలికయై. 85

గీ. బాలచంద్రకళాకలాపమునఁ బొల్చి
గిరియఁ గరితోలు నెమ్మినఁ గప్పుకొన్న
హరుని నడకించె మొగ్గల నతిశయిల్లి
నీలరుచి మీఱు మునిధారుణీరుహములు. 86

క. కురువిందకమ్రఁదీఁగెలు
సరవిం దము వసఁగి పెంగ సహకారంబుల్
గిరివరతనయాలింగిత
హరమూర్తిం దలఁపఁ జేసె నమ్మునివేళన్. 87

వ. ఇవ్విధంబునఁ జిగురులకుం జిగియును, గ్రొన్ననలకుం జెన్నును, విరులకు మురిపెమ్మును, బిందెలకు నందమ్మును, గాయలకు సోఁగంబును, దోరలకు గౌరవంబును, బండులకు మెండును గలిగింప పలాయితహేమంతంబుగ వసంతం బయ్యె నయ్యెడ. 8

ఉ. చల్లనిగాడ్పులన్ సొబగు చల్లెడు వెన్నెలఁ బువ్వుఁదావులన్
బల్లవవిభ్రమస్ఫురణఁ బ్రౌఢపికాళిశుకాలివల్కులన్
బల్లిదుఁడైనయట్టిగణభర్త భవానియుఁ దాను వేడ్క వ
ర్ధిల్లఁగ నెల్లచోట విహరింపఁగ నొప్పె సఖీసమేతుఁడై. 89

సీ. కలకంఠకులకుహూకారాంతరములైన
మావిమోకలజాడ మరలి మరలి
సొలయు నెత్తావులు చోఁడుముట్టెడు పువ్వుఁ
బొదరిండ్ల నెఱపులఁ బొదలి పొదలి
అలిబాలికామనోహారఝంకృతులఁ బొల్చు
దీర్ఘికాతటములఁ దిరిగి తిరిగి
మకరందపంకిలమంజుమార్గంబుల
నీడల నీడల నేఁగి యేఁగి

గీ. చంద్రికాధౌతనిర్మల చంద్రకాంత
నిచితనవపుష్పశయ్యల నిలిచి నిలిచి
కలికిబాగునఁ బొదలలోఁ గలసి తిరిగి
రటుల దంపతు లావనాభ్యంతరమున. 90

క. విరులం బుప్పొడి రేఁపుచుఁ
దరఁగలు గదలించి కొలఁకు తండంబులలోఁ
దిరుగుచు మందసమీరణ
మరయుచు మురిపెమునఁ దిరిగె నభవునిమీఁదన్. 91

సీ. కమల కర్ణికలు బంగారంపుదుద్దుల
మురువు నూవఁగఁ గర్ణముల ఘటించి
పొగడఁ జోటగుకమ్మ పొగడపూవులచేరఁ
గమనీయముగఁ గూర్చి కటి నమర్చి
సింధువారశ్రేణి సీమంతవీథికి
సౌభాగ్యము త్యాలచేర్పుగ్రాఁ జేసి
పొలుపొందుపూఁదేనెఁ బోసి కుదించిన
పొన్నక్రొవ్విరుల పుప్పొడి యలంది
గీ. కలయ నవకంపు మొఱుఁగులు దొలుకరించు
చంపకావలి వలకంబుసరణిఁ జూపి
శంకరుఁడు పార్వతికి నిట్లు సలిపి వేడ్క
శంబరారాతిమదిలోసిళంక యూడిపె. 92

ఉ. అల్లన మానికొమ్మచిగురాకు నిజాంచితచంచుధారచేఁ
జిల్లులు వుచ్చి తద్రసవిశేషము నాలుక సోఁకఁ జొక్కుచున్
ద్రుళ్లుపికంబుఁ జూడు మని ధూర్జటి చూపినఁ జూచి పార్వతీ
హల్లకగంధి వంచె వదనాబ్జము కన్నుల నవ్వు దేరఁగాన్. 93

సీ. తరుణశశాంక శేఖరమరాళమునకు
సారగంభీరకాసార మగుచు
కైలాసగిరినాథకలకంఠభర్తకుఁ
గొమరారు లేమావికొమ్మ యగుచు
సురలోకవాహినీధరషట్పదమునకుఁ
బ్రాతరుద్బుద్ధకంజాత మగుచు
రాజరాజప్రియరాజకీరమునకు
మానితపంజరస్థాన మగుచు
గీ. సురగవల్లభహారమయూరమునకుఁ
జెన్నుమీరుచున ఘూధరశిఖర' నాగరాయ

లలితసౌభాగ్యలక్షణాలంకృతాంగి
యద్రినందన వోల్చె విహారవేళ

క. అలకాంతకలితముఖ యగు
కులకాంతయుఁ దానుఁ గూడి గోపతిగమనుం
డలకాంతక కలధౌతా
చలకాంతస్థలులఁ గ్రీడ సలుపుచు నుండెన్

వ. ఇట్లు సాక్షాత్కరించిన పంచశరు సామ్రాజ్యలక్ష్మియుం బో
ల్ప్రేక్షణీయ యగు దాక్షాయణిం గూడి క్రీడాపరాయణుం,
నారాయణసఖుం డఖండితానంద కందళిత హృదయారవిందుం
యుండు నవసరంబున.

సీ. తేటవెన్నెలమించుఁ దెలుచిరా జనిపించు
నకలంకహారవల్లికలతోడ
తేవఁ గాంతుల పెల్లుగా వసంతము చల్లు
కటకాంగద కిరీటకములతోడ
తివుట సత్తావుల దిక్కులఁ గుతావుల
నలమి వాసించుమాల్యములతోడ
ప్రకటితంబుగఁ జూపులకు విస్మయముఁ జూపు
రమణీయ చిత్రవస్త్రములతోడ

గీ. ప్రమదసల్లాప కోలాహలములతోడఁ
గాంతు లొలుకంగఁ దొడసిరాఁ జెలితరాలు
పుష్పాదులతోడ గంధర్వముఖ్యు లటకు
నురువిమానంబు లెక్కి వచ్చిరి ప్రియమున. 9

ఉ. పొచ్చెము గానిసేమమునఁ బోఁడిమికిం దమ మెచ్చి ధాత మ
న్నిచ్చినతద్వరస్ఫురణ నచ్చటఁ గొంత కాల యింత లేక క
న్నిచ్చకు వచ్చినట్టుల వరించెడి పాగలు గాన వారు వా
రచ్చటఁ గేలికై నిలిచి రాత్మవిమానము లోలి చిగ్గుచున్. 9

క. ఇది రజతాచల మిందున్
మదనారి వసించు విబుధమాన్యత మని ని
మ్మ్రడిఁ దలఁపక గంధర్వులు
తదద్రిపై విడిసి రథికదర్పం బెసఁగన్. 99

క. గంధర్వులు మోహనమ్మృదు
గాంధర్వము గలుగు పుష్పగంధులతో గ
ర్వాంధత నీప్సితమతి కలి
బంధురులై తన్నగేంద్రపాదస్థలులన్. 100

సీ. కాంచీకలాపంబు కటిమండలముమీఁద
నొక్కింత సడలినఁ జక్క నిలిపి
వలుదపాలిండ్లఁ గేవల జాతి వెలిగొన్న
యాణిముత్తెములపై రనువుపఱచి
కలికిచెక్కులమీఁదఁ దొలకరించిన ఘర్మ
జలకణంబులఁ గొంతు లొలుకఁ దుడిచి
రాలువుప్పొడి ధూసరము లైన చూర్ణాల
కంబులు కొనగోళ్ళఁ గలయ దువ్వి

గీ. అతులపుష్పాపచయఘనాయాస ముడుగ
సంకపీరిక శాంకరి నావరించు
త్రిపురమర్దను పుష్పవంటపసమీప
వసుధ నిలిచిరి గంధర్వవధ్వు లంత. 101

చ. చిలుకలకొల్కు లైన సరసీరుహనేత్రలఁ గూడి వేడుకన్
గొలకొలమంచుఁ దత్ఖచరకోటులు వ్రాలుడు నందికేశ్వరుం
డలికవిలోచనానుచరుఁ డద్భుతమై దివి నిండఁ బర్వత
త్కలకల మోర్వఁజాలక యఖండితరోషకషాయితాక్షుఁడై. 102

ఉ. భీకరరేఖతోఁ బసిఁడిబెత్తముఁ ద్రిప్పుచు ఘర్మబిందుజా
లాకరమౌ మొగంబు తరుణారుణ తేజము లీనఁ గన్ను లు
ల్కాకళలన్ జ్వలింపఁ దమకంబున శంకరుపువ్వుటెంటి యు
న్వాకిట నిల్చి యిట్లనియె వారలతోఁ ద్వరమాణవాణియై 103

క. చీకులరె మీర ? లీశుఁడు
లోకేశ్వరుఁ డీవనం (బులో నీశ్వరితో)
నేకాంతంబున నుండఁగ
నీకాంతలు మీరు వచ్చుటిది తగ వగునే. 104

క. అని తము నిరసించిన సం
దినిఁ జేరికిఁ గొనక వారు దగ్గన మౌర్ఖ్యం
బునఁ బుచ్చఁజప్పరము డా
సిన నవ్విధ మాత్మ నెఱిఁగి శివుఁడు కుపితుఁడై 105

గీ. పులుఁ గరంబునఁ బూని మీరలు పిశాచ
రూపమున నుండుఁ డని వైవ రూపరేఖ
దప్పి వికటాంగు లైరి గంధర్వనాథు
లెంతవారికిఁ దప్పునే యీశ్వరాజ్ఞ ! 106

క. ఆయందము లాచందము
లాయద్భుతరూపరేఖ లామంజు సుధా
ప్రాయోక్తులు మిడివోయెను
గాయజహరు కినుకకతన గంధర్వులకున్. 107

క కొలకును బోవం బడిక
ల్లులిక వయిం బడినకరణి నొకపనికై రా
నుభుఘనివిడుగై వారి(కిఁ
గటకంతుని చేత) నీచగతి వాటిల్లెన్ 108

గీ. చంప నలిగియు నొక్కింత చలము మాని
విషమనయనుండు వులి నాకి విడిచినట్లు
చావుతోడుత జోడైన చటులఘోర
కష్టరూపంబు వారికిఁ గలుగఁజేయు. 109

సీ. ఎఱసంజ కెంజాయ నెక్కసక్కెంబాడు
చికిచికిపల్ల వెండ్రుకలవారు
గమకంబులగు గ్రచ్చకాయలఁ దలఁపించు
క్రూరంబు లగుమిట్టగ్రుడ్లవారు
ముడిబొమ్మలును బెద్దమిడిగ్రుడ్లు వెడఁగోర
డాడలు గల్గువక్త్రములవారు
పెనుబీరనరములు పెనఁగి పైఁ బ్రాకటఁ
గనుపట్టుపొట్ట పొంకములవారు
గీ. కుఱుచలగు హస్తపాదముల్ గుదియఁ బొడిచి
నట్లు బలసిన మెడలతో నరయ సూచ
లైనయూరులతో వికటాంగు లైన
వారు నై రిట్లు గంధర్వవరులు పెలుచ. 110

చ. పెదవుల నెత్తు రుండియును బేడులువారు బరళ్ళమేనులన్
గదిశి పిశంగరోమములు గ్రమ్ముకొనన్ నిశితోగ్రదంష్ట్రలన్
జెదరినవిస్ఫులింగములు చిందఱవందఱ గాఁగరూపముల్
మదనవిరోధిశాపమున మార్పడియెన్ ఖచరేంద్రపంక్తిన్ 111

మ. చటులోదగ్రతరాట్టహాసములఁ గేశచ్ఛన్నఘోరాస్యముల్
కుటిలక్రూరవిలోచనంబులు మెఱుంగుల్ గ్రాయుఫూత్కారముల్
పటుభీమోద్భట దంతపీడనము లస్పష్టాంగసంధుల్ మహా
ఘటపీనోన్నత కుక్షి భస్త్రికలు వేగం గాల్చి రాఖచరుల్. 112

వ. మఱియు భల్లూకవల్లభుల నుల్లసంబాడెడు నల్లజుంజులు వే
లును, దన్తారకూట చ్ఛాయాదాయాదంబు లగుపిశంగాంగ
లును, మంకెన క్రొవ్విరుల బింకంబు హుంకరించు కెంపు సం
దించు పొడవుగల యొడళ్ళును గలిగి కిలకిలభాషణంబుల
గహాకహాట్టహాసంబులును, ధళధళద్దంష్ట్రాంకురంబులును, ధగ
త్రేక్షణంబులుం గనుపట్ట నెక్కడ యస్పృశ్యాసం బెక్క
మాంసభక్షణం బెక్కడ మేదోలేపనం బెక్కడ కపాలధార
బనుచుఁ గోరిక లీరికలెత్తఁ జిత్తంబులు మత్తిల్లి సందడింపు
గ్రందుకొను పిశాచబృందంబులఁ జూచి డెందంబునం గొండ
బండి తదధినాథుం డగు చిత్రరథుండు.

సీ. కలికినీలపురంగుఁ దులకించుకచములు
వల్ల వెండ్రుక లైన బ్రచుసి బ్రమసి
నిండుజవ్వనముచే గండుమీఱినమేను
విరలభావం బైన వెఱచి వెఱచి
కమనీయ మణిహారకటకకంకణ మెల్ల
నాంత్రబంధము లైన నలికి యలికి
యెల్లదిక్కులఁ దావి చల్లుగందపుఁబూఁత
మెదడుచందం బైన బెదరి బెదరి

గీ. కటిపటము వచ్చితో లైనఁ గలఁగి కలఁగి
యవ్విధం బెల్ల హరుచేఁత యగుట దెలిసి
యభవునకు మ్రొక్కి లేచి యిట్లనియె భక్తి
భయము లోనగూడ నూపిరి పట్టి యవుడు.

ఉ. ఓపరమప్రభావ! పురుహూతముఖామరవంద్య! మేము నీ
పావలవంటివారము, కృపాపరతంత్రత దక్కి యక్కటా
మావయి ని ట్లనుగ్రహము మానుటయే మఱి యింతమాత్రల
గోపము మానుమయ్య! యిఁక గోపతికేతన! దైత్యశాసనా

సీ. తలఁప వైతివె కాలఁ దాఁచి పై నుమిసిన
యెఱుకమాలినయట్టి యెఱుకవాని
ధృతిఁ జిత్తమున మానితివె తాలుగొని యుర్వ
సాంఖ్యతోఁ గొండఁడు సేయుసాహసంబు
చింతింపవైతివి చేవ వింటను బెట్టి
గొన్న కంటిచేపి కొడుకుఁగుజ్జ
ఊహింపవైతివె యుగ్రధాటీచుం
చ్చేరమూర్తితి తి చేతిగాసి

గీ. అకట నీబంటుబంటుల హైనముమ్మ్రు
నొక్కటతప్పుకు సైరింప కఱక ఘోర
శాపదావానలంబున సగముచావు
చంపితివి చాలు నిఁకఁ బ్రోవు చంద్రజూట 116

చ. తెలియఁగ లోకపూజ్యుఁ డగు నీచలికానిఁ గుబేరుఁ గొల్చి మే
ముఱక వికారభావమును నొందుట నీకుఁ గొఱంత గాన యి
ల్లెఱుఁగక మందెమేలమున నే మొనరించినతప్పు గాచి యం
దఱఁ గరుణారసాబ్ధిఁ బరితాపము మానఁగఁ దేల్చు శంకరా. 117

గీ. మృత్యుదేవత యూర్ధ్వదు మిహిరతనయుఁ
డోర్వఁ డిభదైత్యనాయకుఁ డోర్వఁ డెందుఁ
ద్రిపురదానవు లోర్వరు తీవ్ర మయిన
నీదుకినుకకు నే నెంత నీలకంఠ! 118

క. కలుపించి తేల త్రిణ క
ల్పుల మగుమామీఁదఁ గరుణ వోనాడి! కటా!
బలుదెగఁ గొని బ్రహ్మాస్త్రం
బిలఁ బిచ్చుకమీఁదఁ బూని యేయఁగఁ దగునే! 119

వ. అని యనేక ప్రకారంబుల సకరుణంబుగాఁ బ్రార్థింపుచుఁ బ్రి
యైన గంధర్వాధ్యక్షునిఁ గృపాకటాక్ష వీక్షణామృ
తోలయ దాక్షాయణీవల్లభుం డట్లనియె

క. ఓహో వగ యుడుగుఁడు మీ
సాహసమున నింతవుట్టె శాపావధి కే
మూహించి తెరువుఁ జెప్పెద
మీ హైన్యముఁ గొంత దూర్వుఁడీ ధైర్యమునన్.

సీ. అనిన నార్యావర్త మను దేశమున లోక
మానిత వైభవస్థాన మగుచు
సమధు కండవ కాశియై వల్లకీనామ
మునఁ గల్గి యొకమహాపురము దాని
రుద్రభూమిఁ జేర్వ రుద్ధార్కశశిమండ
లం బగు నొక్క వటంబు వొల్చు
నావృక్షమున నీవు సానుచరుండవై
ధృతి నుండు మొకనూఱు దివ్యసమలు

గీ. అంత హాయనములు గొన్ని యరుగుపిదప
రాజకులరత్నమై ముంజభోజుఁ డనఁగ
రాజు జనియించు నుద్భటారాధ్యశిష్యుఁ
డై మదంశంబు గొని యందు నతులమహిమ.

క. నాయంశంబునఁ గలిగెడి
యాయవనీపతిఁ గూర్మి నాచార్యకమున్
జేయు న్మన్మానసనుతుఁ
డై యుద్భట గురువరేణ్యుఁ డధికప్రీతిన్.

ఉ. ఆగురుమూర్తి కాలగతి నందుడుఁ దత్తనుధూమయుక్తిచే
వేగ భవన్మహావికృతవేషము లన్నియు మాని పూర్వరే

భోగరిపుంబుఁ దాల్చుటయుఁ గాదు మదీయగణాధినాథతా
యోగము గల్గి నాకడ సుఖుండెద రేఁగుఁడు భూతధాత్రికిన్. 124

సీ. శివలింగధారణాంచితమూర్తు లగువార
లష్టాంగయోగజ్ఞు లైనవార
లరసి సన్నఖిలంబునందుఁ గన్గొనువార
లాప్త పంచాక్షరు లైనవార
లెడసిన మద్ధర్మ మీడేర్చి యనువార
లంతర్విరోధుల నడంచువార
లసమతాపత్రయం బార్పఁ జాలినవార
లేన దైవం బని యెఱుఁగువార

గీ. లర్హ వర్తనములఁ గూడి యలరువార
లెవ్వ రిల నుండుదురు వార లెల్ల మీకు
దుర్లభులు గాన వారల త్రోవఁ బోక
దన్యజనములఁ గారింపుఁ డరుగుఁ డీరు. 125

క. శవశోణితపానాదిక
మవు కుత్సిత భోగమెల్ల నతులసుధా పా
నవిశేషమునకు నవతుగ
భువి మత్కృపచేతఁ గల్గుఁ బొం డిఁక వేగన్. 126

వ. "ప్రారబ్ధకర్మాణాం భోగాదేవక్షయః" యనువాక్యం బనుభ
వింపక తెగదు కావున నిందునకుం గొందలం బంద వలవదు. కాల
క్షేపంబు సేయుక మదుపదిష్టంబగు మార్గంబున శాపావధిం గాంచి
మదీయ సాలోక్యంబున నుండెదరు, పొం డని కుండలి మండ
లేశ్వర కుండలుండు కొండరాచూలితో నంతర్ధానంబు నొందెఁ
బిశాచబృందంబులు నమ్మహాదేవు నాదరంబునం గొంత సంతా
షంబు వాసెఁ దదనంతరంబ 127

మ. భవనోపోద్ధత శావఘోరదహనభ్రాంతంబులై ఖేచర
ప్రవరాంభోధర బృందముల్ కహకహాప్రస్ఫీతగర్జామహా
రవముల్ దిక్కులఁ బిక్కటిల్ల నటఁ జేరన్వచ్చెఁ గాత్యాయు!
ధవనిర్దిష్టవటావనీరుహ నగోత్తాలాగ్రవాసార్థమై.

మత్త. ఆవనస్పతియాతుఁ దంటమునందు నూడలు మొత్తమై
జీవురంచు నభోగ్రవీథులఁ జిమ్మచీఁకటిఁ గప్పుడున్
ద్రోవగానక తత్తఱింపుచుఁ దోయజాప్తతురంగముల్
పోవు నవ్వలఁ ద్రోచి యుంకియుఁ బూని నూతుఁ దదల్చినన్,

క. ఆతుగము బహుళతర శా
ఖాయత చాలనము కలిమి నపని భరించన్
జేయోడు దిశాకరులకుఁ
జే యిచ్చువిధంబుఁ దోఁపఁ జెలువు వహించున్.

గీ. ఇట్లు దిశలెల్లఁ దానయై యొసఁక మెసఁగు
నమ్మహీరుహవరము డాయంగ వచ్చెఁ
దీఁగె తెంపుగ రజతాద్రి దిక్కునందు
నుండి ఖేచరమిథునంబు లొక్క మొగిని.

క. తొల్లిటి పుణ్యానుభవము
చెల్లిన దివినుండి మహికి జిరజిరమనుచున్
ద్రెళ్ళెడి పురుషుల కై వడి
నుల్లాసం బేది శాఖ కొరగిరి ఖచరుల్

సీ. రా రక్తలోచన ! రమ్ము ఘంటాకర్ణ !
రా వ్యాఘ్రనఖ ! యిందు రమ్ము వికట
రా నరీసృపరోమ ! రా స్థూలనాసిక
రమ్ము కుంభశిరస్క ! రా వృకాస్య !

రమ్ము విద్యుజ్జిహ్వ రమ్మాంత్రమేఖల
రా మహోదర ! వేగ రా మృతాసి
రా వజ్రదంష్ట్ర ! రా రా విస్ఫులింగాక్ష
రా కాలఘాతుక ! రా విరూప !
గీ. రమ్ము కుంభాండ ! రమ్ము నిర్ఘాతఘోష
రమ్ము సుప్తఘ్న ! రమ్ము కర్కశ శిరోజ
యనుచు బహువిధనామంబు లమర నిలిచి
రావటంబున ఖేచరు లావటముగ. 183

మ. అలకాచైత్రరథాంతికస్థిత మణివ్యాకీర్ణ కేలీనగం
బులపైఁ బూవుల చప్పరంబులకడన్ బుష్పాళ్యతో నైనవే
దులఁ గూర్చుండి మిటారికత్తెలగునింతు ల్వాడ మోదించువా
రలకా యీదురవస్థ ! దైవగతిఁ దీర్పన్ శక్యమే యేరికిన్ ! 184

సీ. వాసవద్రుమమున వడసినసురఁ గ్రోలు
కడఁక నెత్తురు లానుకతన మఱచి
పరఁగుసాంబ్రాణి ధూపంబు వాసన మెచ్చు
టలు శవధూమంబు వొలయు మఱచి
హరిచందనముఁ జాల నలఁది శేవఁ జరించు
పోడిమి మెదడు పైఁ బూసి మఱచి
వీణానినాదంబు వీనుల నాలించు
పని భూత కహకహధ్వనుల మఱచి
గీ. హారసఖోపవనాశోక తరులమురువుఁ
జూడఁ గోరుట చితివహ్నిఁ జూచి మఱచి
వాలువర్గము గాఁగ నవ్వటముఁ జేరి
ఖచరు లొక్కొన్ని సమములు గడపి రందు. 185

మ. వడఁతుల్ జాఱ నదృశ్యులై నడికిరే ల్వా[1]రాడి గంధర్వులై
క్రీడ రుద్రాక్షయు భూతియుం దొలఁగనమ్మార్థ ప్రాతముల్ గల్గ
క్రీడికిం బోయి తదీయ బాలకుల జోక న్వారు నే పోయి పె
న్పడుముల్ గై కొని తృప్తిఁ జెందుచును దారాభ్యర్థ్యంబె
యోగ్యంబుగన్. 11

సీ. తలలపైఁ బచ్చపూసలు కండతిండియు
భీషణదగ్ధాస్థిభూషణములు
శూలాగ్రనరకంఠశోణితాస్వాదంబు
బిలసంస్థశిశుశిరఃకవలలసేవ
సవ్యకంకాళదండములు చేసట్టెట
యురతి ఎల్లడఁ బచ్చు లుమియుటయును
బలితంపుఁ బ్రేవుల మొలనూలి చేఁతయుఁ
గిలకిలయును బొబ్బనులిపుతవణి

గీ. కొరవిమసిబొట్టు వుఱి యుంకోలలంటు
నింగలం బిడి రాజించు బెట్టిగిడ్డు
మిడుఁగుఱులు గ్రమ్మఁ బ్రిస్సుచుఁ బుడమి మింట
భ్రమరి వాఱుటయును బిశాచముల కొదవె. 12

గీ. చిత్రసౌభాగ్యశాలియై చిత్రరథ న
మాఖ్య నలకాపురమునఁ న సౌఖ్యలబ్ధిఁ
దనరు గంధర్వపతి వజ్రదంష్ట్రుఁ డనఁగ
పటముపై నుండె భూతభావము భజించి. 13

క. ఆ మత్తియ యలకాపురి
గా మది నూహించి ఖచరగణము లొగి నిజ
స్వామి యగు వజ్రదంష్ట్రుఁడు
దాముసు వర్తించు సిస్వేభ కన శిలాజ్యస్ 13[illegible]

1. పా. డి. కొ. అం.

క. చెల్లుబడి వజ్రదంష్ట్రుఁడు
ప్రల్లదమున సకలభూమిబలములఁ గెల్చెన్
వల్లభుఁడై తన కిల్లా
కెల్లఁ గఁ జెల్లింపుచుండె హేలాగతులన్. 140

క. ఓలి సనిమిదిదిశల లోకాశ్చర్యదిశకు
వ లులువురును నల్వురును గాఁగ నలఘు బలుఁ
దలపరుల మువ్వదిరువుర నెలవుకొలిపి
ధరఁ బిశాచాధిపత్య మాతఁడు వహించె. 141

శా. ప్రోటోట స్నీట విమంబునన్ శిఖ నిజప్రాణంబులన్ బాసి వ
మర్కాటన్ ఘోరపిశాచరూపమున హైన్యంబొందు త న్మర్త్యసం
ఘాటం[1]బందుచుఁ గొల్వువట్టుటకునై కైకొల్పు నానాదిశా
[2]పాటివ్యాప్తనిజాజ్ఞుఁడై చనని రేవన్ వజ్రదంష్ట్రిం డొగిన్.

వ. మఱియు నరం బాతపతాపంబున జీవితంబు వోవిడిచియు, నిర్ఘాత
ఘరాతంబున మృతి వడసియు, సింహశార్దూల కుంభీనస వృశ్చి
కాదులచేత నీలిగియు, జిహ్వోత్పాటనంబున జీవితోత్పాటనంబు
సేసియు, సానువులం దేనియుఁ బ్రాణంబు లుజ్జగించియుఁ
గాంతా నిమిత్తంబున నంతంబుఁ గనియును, నిరశనత్వ బున
బంచత్వంబు నొందియు, శూలంబునం గూలి కాలవశతఁ
బొందియు, వెండియు నానావిధగుర్వ్రగణంబులను దుష్కర్మంబు
లను బట్టువడియు, పుట్టగతి లేక భూత ప్రేత పిశాచ రూపంబులం
జావలంబునం గ్రుమ్మరు నమ్మనుజులం గలపికొని వ ర్తించి
వ ర్తించె. 143

క. కొలిచిన యప్పిశాచములఁ గూరిమి నిట్లను వజ్రదంష్ట్రిఁ డీ
రలు భయ మింక మానుఁడు ధరాస్థలిఁ బుట్ట గలండు భూరిని

1. ఖండ, 2 పాట పా ఠం.

ర్మలయశుఁ డుద్భటుండు గురుమండల కుండల కుండలుండుఁ ద
న్మలహారమూర్తి కారణమునన్ గతి మీకును మాకుఁ గల్గెడిన్

క. [అనిపలికె వజ్రదంష్ట్రుఁడు
మనమున నెలకొన్న భీతి మలుఁగఁగ నోదా
ర్చెను మజ్జీవిత నాశా
జనక వచనరచన నా పిశాచగణములన్.] (144-5

సీ. వెలివనివారల వెలిపించి పనిగొని
కొలిచినవారిపైఁ గూర్మి చూపి
శివచిహ్నదూరుల చిత్తంబు లగలించి
కలహించువారిసీమలు హరించి
యధినాథునాజ్ఞ దిగంతరంబుల నించి
తగులునంతర్విరోధంబు లుడిపి
తరతమభావంబు లరసి జీవిత మిచ్చి
నిజమండలము పెంచు నేర్పుఁ గాంచి

ఆ. దానభేదసామదండంబు లనఁ గల్గు
చతురుపాయవిధులజాడఁ దెలిసి
సరిపిశాచలోక సామ్రాజ్య మొదవించి
వజ్రదంష్ట్రు మంత్రి వజ్రముఖుఁడు. 145

సీ. కొలువుండు నొకవేళఁ గుణవశీర్షోపల
కీలితోన్నత కేలి శైలశిఖల
విహరించు నొకవేళఁ గహళహాధ్వనులతో
దడవు లొక్కటఁ గొల్వ నడికికేల
వినుఁ బ్రేమ నొకవేళ వీనుల కింపైన
కూశ్మాండగాయక కులముపాట

దండెత్తు నాకవేళ దర్పితబేతాళ
మండలంబులమీఁదఁ జండదాడిఁ

గీ. బనుచు నాకవేళఁ బహువులు తనకుఁ దిరుగఁ
బడినవారలసంపద నాడిచికొనఁగ
భూనభోంతరసంచరద్భూతలోక
దండనోదగ్రుఁడగు వజ్రదంష్ట్రుఁ డెలమి 146

గీ. సకలభూతాధినాథుఁడై జగతిమించు
విజయమునఁ గ్రాలు తద్భూతవిభునిఁ జేరి
బ్రహ్మరాక్షసు లత్యంత భయముతోడ
రమణ దీపింతు రార్ద్రాక్షతంబులు చల్లి 147

క. ఈ చందంబున ఖచరపి
శాచనిశాచరము లిష్టసంచారములన్
నీచగతిఁ జైకొను వను
ధాచక్రమునందుఁ గలయఁ దత్కాలమునన్. 148

సీ. శ్రీకంధరాచలోద్గత సముజ్జ్వలకూట
సంకాశవిధుకాంత సౌధకులము
శాతమన్యవశిలా శకలదామజధామ
కల్పిత [1]కారండ కారభరము
చంద్రశాలా శరచ్చంద్ర బింబాననా
తారహారీ భవత్తారకంబు
వితతగవాక్ష నిర్గత నవాగరుధూప
సౌరభవాసితాకాశముఖంబు

గీ. విమలపరిఘాజలాంతర వికచకుముద
కమలకల్హార కింజల్క కలితలలిత

1. గాఢాంధ, పా. అం,

గంధవహాధూత రతిఖేద కాముకంబు
గోపురోపమ మగువల్లకీపురంబు.

సీ. శ్రీసముల్లాసంబు చెలఁగు నాయందును
దనయందె కల దనఁ దగదు సుమ్ము
సంతతారోగ్యసక్తి సాగు నాయందును
దనయందె కల దనఁ దగదు సుమ్ము
వృషలాలనఖ్యాతి వెలయు నాయందును
దనయందె కల దనఁ దగదు సుమ్ము
రాజ[1]భూషణకేళి ప్రబలు నాయందును
దనయందె కల దనఁ దగదు సుమ్ము

గీ. తాను సేనానిగలవాఁడు గాని యేను
గా ననఁగఁబోల దమితసేనాని యేను
ననుచు నవ్వారి హరువై నహంకరించు
హర్మ్య కేతనకింకిణీ కారవముల. 1

మ. వలదింద్రోపల ఖండదీధితులరేవల్ కంఠహాలాహలం
బులు మున్నంబులు భూతిపెల్లపడగల్ మూర్ధస్థిత స్వర్ధునీ
జలపూరంబులు లోఁ గ్రుమ్మసురగల్ సాఁబాలు మైఁగొన్న రు
యలఁబోఁడులరయింప్వానై తగుఁ బురిన్ హర్మ్యోర్వీశ్వరశ్రేణికిన్

ఉ. కేతువు నీట ముంచి తముకించి ధనురత మశ్శిఁబెట్టి వి
ఖ్యాతబలంబుఁ జెట్టులను గట్టి గుణంబునఁ గల్గుపత్త్రముల్
వే[2] తెరలించి యంపగమి వేఁకమూలకుఁ ద్రోచి యమ్మనో
జాతుఁడు తత్పురిం గలుగు శైవులపైఁ జన లోఁగు నెంతయున్

గీ. అతిమనోహర గుణవిశాలాత్మ యగుచు
నిత్య శివసంవిధానసంస్తుత్య యగుచు

---

1 ఘోషణ 2 తరలించి పా. అం.

సమరవాహినిఁగలదియు నై తలంప
నమ్మహాపురి శ్రీకాశి యనఁగ వెలయు. 153

సీ. కడఁగి దీవించి యక్షతలు పైఁ జల్లి వ
ట్టిన ప్రమోదము లిగురుపట్టింతు రనఁగఁ
ప్రతిఘటించిన బ్రహ్మపట్టంబుఁ దిగఁద్రోచి
యొంటిపూరిపై సృష్టియొనుతురనఁగఁ
ప్రౌఢవాదక్రీడ ఫణిలోకపతినైనఁ
బో[1] త్తిఁ గన్నులు గప్పివుత్తు రనఁగఁ
ద్రినయనుఁడే దైవ మని రహస్యస్థితి
నిగమంబులకుఁ దెల్ప నేర్తు రనఁగ

గీ. సభల వాక్సిద్ధి బ్రహ్మవర్చససమృద్ధి
శబ్దపరిశుద్ధి శివదత్త శాంతబుద్ధి
తార తముఁ బోలఁదగుఁ గాక తత్పురంబు
బ్రాహ్మణులఁ బోల వ్యాససంభవునివశమె. 154

ఉ. ఆడినమాట బొంకని మహాయువలు లర్థికి సంగరార్థికిన్
మాడలు వేల్పువీటఁ గలమాడుగులుం గనిపించు నేర్పరుల్
క్రోడపకచ్ఛపేంద్రకులగోత్రవిభుల్ జయపెట్ట ధారుణిన్
గ్రీడలసోలెఁ జాల్పు కృతకృత్యులు రాజకుమారు లవ్వరిన్. 155

గీ. ధనసమృద్ధుల ధననాథు తాత లనఁగ
వర్తకంబునఁ గీర్తిప్రవర్తు లనఁగ
నన్యతలాభంబు లోభంబు నవనయించి
వీటఁ బొగడొందఁగలరు కిరాటపతులు. 156

శా. చూడాభూషణరత్నమై వెలయుచున్ శ్రుత్యుత్తమాంగంబులన్
జూడంగాఁ దగువిష్ణుపాదము నకున్ నూనుల్బలోద్భాసితుల్

1 బత్తి పా. అం.

తోడంబుట్టువు లభ్రగంగకు మఱందుల్ పాలమున్నీటికిన్
బ్రోడల్ కీర్తి ధనార్జనంబునఁ బరిన్ బొల్పారుశూద్రోత్తమ.

మ. వళిలీలన్ బహుధారలన్ మురియుచున్ బద్మాత్మఛందంబునన్
భువనస్తుత్యసుదర్శనోదయముచేఁ బొల్పొందుచున్ వార్ధి రే
ఖవలద్వాహినిచొచ్చి నేర్పుఁ గొనుచున్ గర్వంబుఁ గాంచు
బు
బన నాఖ్యేయజవంబులైన హయముల్ భవ్యప్రచారంబులై

ఉ. రాజగృహంబులట్ల బహురాజితకక్ష్యల మించి వాహినీ
రాజియుఁ బోలెఁ బద్మనికరంబులఁ బెంపు వహించి విశ్వధా
త్రీజనవంద్య విప్రులగతిన్ మహనీయపదక్రమంబులన్
దేజముఁ గాంచు నప్పురి సుదీర్ఘబలాఢ్య కరిప్రకాండముల్. 1

గీ. చక్రసంపత్తి వాహినీసమితిఁ బోలి
ప్రథిత యగుయుక్తిఁ గా విభ్రమముఁ దాల్చి
యకమాలాకదాన కృతి యతుల మిాఱి
నగరమునఁ జూడ నొప్పు నున్నత రథములు, 1

ఉ. మింతురు సత్త్వసంపద సమీరకుమారకుమారషణ్ముఖులన్
నింతురు కీర్తి నల్గడల నిల్కడఁ బొంది రణాగ్రవీథులన్
గాంతురు వీరధర్మ మతిగర్వితపర్వతవజ్రపాణులై
సంతత మానుషోదయ విచారులు శూరులు తత్పురంబునన్, 1(

సీ. ఇవిశావు సీలంబు లివికావు తుమ్మెద
లవియుఁగా వివి కుటిలాలకంబు
లిందుని బింబంబు లివి గావు నెత్తమ్మి
లవియుఁ గా వివి మోహనాననంబు
లిభకుంభపాళిక లివికావు జక్కవ
లవియుఁగా వివి కొంబుఁగోరు ఁకన్ను

లించువి లునిచోన లివికావు కాహళ
లవియుఁగ వివి జంఘ లరసిచూడ

గీ. ననుచు జనములు సంశయం బధిగమింప
ముదముకతమున విడిపడ్డ మదనురాణి
ముద్దురాచిల్క బోదిల మురువు చూపి
భామినులు మింతు రమ్మహాపట్టణమున. 162

చ. సిరులకుఁ బుట్టినిల్లు పరసీమ నిరంతర భోగసిద్ధికిన్
శరణము ధర్మనిర్వృతికి జాడ మహార్థ విహారలీలకున్
బరిసర మాగమంబులకుఁ బంకితపంక్తికి నిల్వనీడ త
త్పురము తదీశ్వరుం డమరుఁ బుణ్యుఁడు శ్రీప్రమథేశ్వరుం డిలన్.

ఉ. ఆయతబాహువుల్ వెడఁదయై కనుపట్టు భుజాంతరంబునున్
గాయజుఁ గేరినేయు నవకంబగు చక్కఁదనంబు గల్గు ల
క్ష్మీ న్యయుతమూర్తియం జనులచిత్తములం గరఁగింప నొప్పు నా
గాయుతసత్త్వశాలి తుహినాంశుకులోద్భవుఁ డాతఁ డన్నతిన్.164

చ. కువలయరక్షకుండు బుధకోటికిఁ బ్రాణవనంబు పార్వతీ
ధవునకుఁ బుష్పదండ యమృతంబుఁ బెన్నిధి దుగ్ధవార్ధి సం
భవుఁ డిటువంటిరాజు కులభర్తగఁ దేజముగన్న యన్నృప
ప్రవరునిఁ బ్రస్తుతింప నహిరాజునకైనఁ దరంబె యిమ్మహిన్.165

సీ. చపలతరేంద్రి యాశ్వములఁ శంకరపాద
కమలంబు లను సాహిణములఁ గట్టి
తాపత్రయాభీల దావానలస్ఫూర్తి
విలసిత విజ్ఞానదృష్టి నడఁచి
యకలంకకీర్తి చంద్రికల లోకాలోక
గుహలకుఁ దెలివి నూల్కొనఁగఁ జేసి

చటుల ప్రతాపాంకుశము శత్రురాజన్య
కరిశిరస్థ్సలులపై నిరవుకొలిపి

గీ. పలికి బొంకక గుణముల వెలితిగాక
నడక సడలక యడిగిన గడుసుపడక
యన్వయాచార మెడలక యాదిశైవ
లక్షణంబుల నా ధరాధ్యక్షుఁ డమరు. 166

మ. తన జిహ్వాంచలరంగమధ్యమున విద్యానర్తకీరత్న మిం
పున నర్తింపఁగ రాంబుజంబున మరుద్భూజంబు చూపట్టఁ జూ
పునఁ జింతామణి విశ్రమింప వినయంబున్ విక్రమంబున్ జగ
ద్వినుతౌదార్యము బాహువీర్యమును జెందెన్ రాజు రాజత్ప్రభన్.

చ. భరత భగీరథాంగ గయ భార్గవరామ యయాతిముఖ్య భూ
వరచరితానుపాలన మవశ్యము తెల్లమిగాఁగ భూప్రజం
గురుభుజశక్తికల్మి ననుకూలముగా జనరుండువోలె ను
స్థిరముగ నేలు నైదుపదిసేయుఁ దతంపు రణాగ్రవీథులన్. 168

ఉ. కానుక రాజధర్మ మని కైకొను లోభమువూని కాదు శి
ష్టానియమంబునన్ రిపులఁ గాంచు విరోధముఁ దాల్చి కాదు రా
జ్యానసమానముద్రకు బలావలి నేలు భయంబుఁ బొంది కా
దానరనాథ చంద్రుఁడు మహాద్భుత మాతని వర్తనం బిలన్. 169

సీ. కులిశాయుధుఁడు స్వాతిఁ గురియించు వానలు
పైరులు ముక్కారుపంటఁ బండు
పురుషాయువమ్మను బూర్ణమై గరివోదు
నడవడి చక్కనై నడచుఁ బ్రజకు
ధర్మంబు నాల్గుపాదంబుల వర్తించుఁ
గలుషంబునకు నెడ గలుగ దింత

ధరమీఁద గనులు రత్నంబు[1]లుద్ధరియించు
రవళి ధేనువులు చన్నవిసి పితుకు

గీ. నామయవ్యాప్తి యొక్కింతయైన లేమి
జిఱ్ఱుమని చీఁద రెవ్వారు చిత్రకలన
సోమ వంశాబ్ధి పరిపూర్ణ సోముఁ డయిన
యా నృపాగ్రణి సేయు రాజ్యంబునందు. 170

గీ. చూచు శుద్ధాత్మవీథిలో సోమధరునిఁ
గాంచు శరణన్న మాత్రలోఁ గడిఁదిపగఱఁ
ద్రోచుఁ గలిదోష మెచ్చట దొరలకుండఁ
గాచు నారాజు జయపెట్ట భూమిప్రజల. 171

మ. అలకైలాసమునందు హేమమయ కూటాగ్రంబులన్ రత్ని
ర్మలపీఠంబుల నిల్చి పార్శ్వములఁ బ్రేమన్ వల్లభుల్ తోడుగాఁ
గలరాగంబుగ మేళవించి కడువేడ్కన్ సిద్ధకాంతామణుల్
శిల తెల్లన్ గరఁగంగఁ బాడుదురు సంకీర్తించి తత్కీర్తులన్. 172

సీ. కట్టింపఁ డేలకో కటి నిరింగులువాఱ
మెఱుఁగుటొల్లియ గాఁగ మొకముతోలు
సవరింపఁ డేలకో శంఖతుల్యగ్రీవ
వదనంబు నాలుగాఁ బాఁవతేని
నెలకొల్పఁ డేలకో నిటలభాగమునఁ గా
శ్మీరబిందువు గాఁగఁ జిట్టుఁగన్ను
ఘటియింపఁ డేలకో కలికిచుక్కల రాజుఁ
దలమీఁద మల్లికాకళిక గాఁగ

గీ. నలుఁదుఁ డేలకో నెమ్మేన నంగరాగ
విలసనము చూవ వలవుల వెల్లపూఁత

1. లఫలియించు పా ఠ

యఖిల లక్షణ రేఖల నరసిచూడ
నాదిరుద్రుండు గాఁడె యీ యవనివిభుఁడు. 17

క. రుద్రాక్షఖచిత భూషా
ముద్రాంగుఁడు శివగుణోక్తి ముఖరిత ముఖుఁ డు
న్నిద్రభసితాంగ రాగుఁడు
కద్రూసుతకటకనిభుఁడు ఘనుఁ డతఁ డలరున్. 17

ఉ. పూర్వభవంబునన్ హరుసిపూజకుఁ బత్తిరి దే హుటాహుటిన్
బర్వతకోటులం దిరుగఁ బ్రస్తరఘాతము చేత నెత్తురుల్
పర్వఁగఁ జేసి యున్నృపతి పాదపయోజము లప్డు సర్వదృ
క్పర్వము లయ్యె నమ్ర నరపాల కిరీటమణీ మరీచులన్. 17

సీ. తిలయుతాక్షతల దూర్వలఁ దుమ్మిపువ్వులఁ
బిల్వదళంబుల బిసరుహములఁ
గలువల బొండుమల్లెల నాగకేసరం
బుల దవనంబునఁ దులసి మాచి
పత్తిరిఁ జేమంతి బంతి నారగ్వధం
బులఁ గాంచనంబులఁ బొన్నవిరుల
మరువంపుననలఁ గన్నెరులఁ బలాశ ప్ర
సవముల జాజులఁ జంపకముల

గీ. సాంద్ర ఘనసారమయ గంధసారచర్చ
ధూపముల దీపముల ఫలాపూపపాయ
సాదులను దుష్టి గావించు నతఁడు మంత్ర
పూత జలధౌత మూర్తికి భూతపతికి. 176

సీ. అంత్యజుండును విరూపాక్షుఁ గాఁడనువానిఁ
జూచును బొడపుర్వుఁ జూచినట్లు

పసిబాలకుఁడు వేడ్క భాషణమ్ములఁ గూడఁ
బెట్టు నీశ్వరుగుడి గట్ట ననుచు
పతిదరిద్రుండు శైవారాధనము నటు
బాదపెట్టు ప్రాణంబుఁ గుదువ పెట్టి
అఖిలదూషకుఁడైన నాహార వెల్లఁడు
భసితంబు నొసలిపైఁ బ్రామి కాని
గీ. గొల్లవాఁడును శివకథాగోష్ఠిఁ గొంత
ప్రొద్దుపుచ్చును గడుభక్తిఁ బొలములోన
సకలశివభక్త మకుటాగ్ర జాతిరత్న
మతఁడు పాలించుధారుణీభుఁడౌ నెల్ల. 177

సీ. ముగ్ధచంద్ర కిరీటుమూర్తి వీక్షింపని
ఖలుని వీక్షింపఁడు కన్ను విచ్చి
వృషభేంద్ర వాహను విపులచారిత్రంబు
పలుకనిజడుతోడఁ బలుకఁ డర్థి
హరునర్చనావేళ నంటఁగాననినీచు
నంటఁడు కల గాంచునవసరమునఁ
బురవైరి మానసాంభోజకర్ణికఁ గూర్పఁ
దలఁపని కష్టాత్ముఁ దలఁచఁ గోరఁ
గీ. డంబికానాథు నగరికి నరుగవట్టి
భాగ్యహీనుల భవనంబు వజ్జ నరుగఁ
డఖిలశైవరహస్య సిద్ధాంతవేది
పరమనిర్మల గుణవార్ధి పార్థివుండు. 178

చ. జడధులు మేరగాఁ గల రసావలయంబు నిజాంసపీఠిపై
నిడి ప్రమథేశ్వరుండు ప్రమథేశ్వరతుల్యుఁడు వృద్ధిఁబొందుచోఁ
బుడిసెఁడునీళ్ళఁ బూవ నొకపువ్వు నెఱుంగని పాడుగుళ్ళలో
మృడులకుఁ గల్గెఁ గుంకుమవిమిశ్రితనీరము రత్నహారమున్. 179

సీ. క్రోధాదిరిపుల మార్కొన లోనఁ దలపోయుఁ
దలపోయుఁ బ్రభుశక్తి బలము వెలని
అష్టాంగ యోగవిద్యల లోనఁ దలపోయుఁ
దలపోయు సత్కీర్తి చెలువు వెలిని
మనసు శంకరుఁ గూర్చి మన లోనఁ దలపోయుఁ
దలపోయుధరఁ జేయనిలువ వెలిని
చపలేంద్రియములఁ శిక్షకులోనఁ దలపోయుఁ
దలపోయు ఖలులఁ జోఁదఱుమ వెలిని
గీ. లోనఁ దలపోయు భవములు మాను పూన్కి
వెలిని దలపోయు లోభంబు వీడనాడ
నౌర! సాక్షాత్కరించిన యాదిరుద్రుఁ
డఖిలరాజర్షి మార్తాండుఁ డవ్విభుండు.
ఉ. కుండలి సార్వభౌమ కృతకుండలకృత్యు నుమాశశక్రుఁ బ్ర
హ్మాండము లోన గల్గిన చరాచర రాసులయందుఁ బూర్ణుఁడై
యుండ నెటింగి యాన్నృపతి యోము త్రినేత్రుల దుశ్చరిత్రులన్
గండడగించుచున్ గరుణ గైకొని దూఱును రాజధర్మమున్
సీ. చివికిన విధి శిరశ్శ్రేణిఁ దాల్చుట మాని
బెనఁగైన విరిదండ ముడువఁ గోరి
తూలిపోయిన పులితోలుఁ గట్టుట మాని
గట్టి కెంబట్టును గట్టఁగోరి
వేమాఱుఁ బితృవనభూమి నుండుట మాని
నురుసౌధములలోన నుండఁ గోరి
జవముమాలిన జరద్గవము నెక్కుట మాని
హాయసమూహము నెక్కి యాడఁ గోరి
గీ. నగమునగ రూపు మాని లక్షణసమగ
పుంవపుస్ఫూర్తి నిరతంబుఁ బూనఁ గోరి

రాజమూర్తి వహించిన రాజమౌళిఁ
బోలి పోలఁ పొందె నమ్మహీపాలవరుఁడు. 182

మ. జగదేక స్తవనీయుఁ డానృపతి యీ చందంబునన్ ధాత్రి నె
చ్చ్యగఁ బాలించుచు నున్న కాలమున నత్యుగ్రానుకంపాన్వితం
బగు చిత్తంబునఁ జిత్తజారి నిజశాపాయత్తు లౌ ఖేచరేం
ద్రగణాధ్యక్షులఁ బ్రోవఁగాఁ దలఁచె నంతం దత్ప్రసాదంబునన్.

ఉ. కోమలచంద్రరేఖ గలకొప్పును ఫాలవిలోచనంబుఁ బెన్
బాముసరంబుచే నమరు బంధురకంధరముం దలంపులన్
గామవికారముల్ నిలుపు గంధము గల్గి యొకండు పుట్టె జ్యో
త్స్నామహిమాస్పదంబు లగు సాంప్రతసప్రభ లుల్లసిల్లఁగాన్. 184

క. అద్భుతముగ నీక్రైవడి
నుద్భవముం బొందె యున్న యురుపుణ్యుని నో
యుద్భట! యిటు రా రమ్మని
సద్భణితుఁ జేరఁ బిలిచె శంభుఁడు గరుణన్. 185

చ. పిలిచిన నద్భుటుండు పురభేదను పాదసరోజ యుగ్మముం
దిలకిపి భూతిచె మిగులఁ దీండ వహింపఁగ మ్రొక్కి వల్కి నం
జలియుతుఁడై తదంతిక రసాస్థలి నిల్చి ప నేమి దేవ! యొ
వ్వలనికిఁ బోనఁగావలయు నారక నన్ననిపంపు నావుడున్. 186

గీ. జలధరధ్వానసిభ మైన యెలుఁగురవళి
తారగిరిసానువునఁ బ్రాధ్వనులు నూపఁ
బుణ్యచారిత్రు మానసవృత్తిఁ జూచి
యర్ధచంద్రకిరీటుఁ డి ట్లనియెఁ బ్రేమ. 187

చ. వినుమ మనఘాత్మ! మున్ ఖచరవీరులు కొందఱు కుందినాకపై
వనిత్రియుఁ గ్రుల్లినర గిరిని వల్కిలి పోరిఁ బిశాచులార! పొం

డని యిటులన్న మాత్రనె మహాశనిపాతమువోలె వారలం
గొనమునిఁగించె నాఁలుప సుత్సితరూపులుగాఁగఁ జేయుచున్

క. తలఁచని తలఁపై యీ క్రియ
నలమినమచ్ఛాపవాక్యహతిఁ బీఁటువై
యులికిపడి ఖచరవీరులు
వల నొండొక టిండుఁ గనసి వగచెతనన్. 190

ఉ. కన్నుల బాష్పముల్ దొరఁగఁగా గుమిగూడుకవచ్చి మ్రొక్కి రా
పన్నగరాజభూషణ కృపావరతంత్ర కటాక్ష! మమ్ము నా
పన్నుల ఖిన్నులన్ దెలివిహీనవారఁ గావు శాంతిసం
పన్నుఁడ వింత కిన్క మదిఁ బర్వితి వంచును నన్ను దూఱుడున్.

క. ఏనును గరుణారసమున
నూనిన డెందంబుతోడ నోడకుఁ డని యీ
దీనుల ధైర్యాధీనులఁ
గా నూఱడఁ బల్కి శాపగతి యంతలిరన్. 191

వ. ఒక్క యుపాయాంతరంబుఁ దలపోసి యిట్లంటి. 192

సీ. గంధర్వులార! యాకర్ణింపుఁడీ మత్కృ
తంబుఁ దప్పింపఁ దరంబె యేరి
కది యట్లు నుండె మీయపరాధవినయస్ఫూర్తి
కాత్మ మెచ్చితి దైన్య మపనయింపుఁ
డవని నార్యావర్త మను దేశమున వల్ల
కీసోమవిఖ్యాత మైనపురము
పొలుచుఁ దత్పురరుద్రభూమిచేరువ నొక్క
వట మున్న దందు సంవత్సరములు

గీ. దేవపరిమాణమున నూఱు దీఱఁ ద్రోయఁ
దంత నామూర్తియగు నుద్భటాహ్వయుండు

గురువరేణ్యుండు గలుగుఁ దద్గుణప్రబోధి
కతన మీరయిట్టి చరవస్థ గడచుఁ బొందు. 193

ఉ. నా విని నన్ను వీడ్కొ-ని పునఃపునరానతు లాచరింపుచున్
దేవగణంబు లేఁగ నతిదీనముఖుఁడై నటశాఖ నుండఁగాఁ,
జో వెన నీవు భూస్థలికిఁ బోయి మదీరిత వాక్యపద్ధతిన్
శ్రీవిభవాభిరాములుగఁ జేయుము తత్ఖచరాధినాథులన్. 194

సీ. కెంజాయ జడలపైఁ గీలుకొల్పిన చిన్న
నెలవంక లేఁతవెన్నెలలు గాయఁ
గుండలీకృత మహాకుండలీశ్వరు ఫణా
మణికాంతి మోముఁదామర నెలర్ప
పిపులవక్షఃస్థలి విధిశిరోస్థి విశ్లిష్ట మైన
వనమాలికావల్లి గునిసియాడఁ
గటిసీమఁ గట్టిన కఱకు బెబ్బులితోలు
మెఱుఁగు లాకాశవీథి గిఱికొనంగ

గీ. వలుదశూలంబు డమరువు నలికనేత్ర
మాదియగు చిహ్నములు దాల్చి యలరు నన్నుఁ
జోలి యాలోకమున నుండి పొలుపు గానఁ
గలరు సిద్ధకతంబున ఖచరులనఘ!. 195

మ. సకలాశాముఖముల్ సమగ్రరుచులన్ సంఛన్నముల్ చేసి మి
న్నుక లీలానను మైన యిట్టిబలుమేనన్ ధాత్రి నీ వుండఁగా
దకలంకోదయ యుండి లేని జను లత్యంతంబు భీతిల్ల సా
రెకు నిల్పోవరు గాన మానుషవపుశ్శ్రీఁ జెంది పొమ్ముమ్ములన్.196

క. సంసారరోగిపై వర
హింసకు లోనీక వసుధ కేఁగియు జీవా

త్తంనుండ వగుచు దిక్కుల
మాంసల సత్కీర్తిఁ దెలుపుమా గురుముఖ్యా.

క. నావచన మార్గమునఁ జని
పావనమతి పూని భూతపరివృఢు లగు త
ద్దేవకుల మాననీయులఁ
బ్రోవుము ప్రమథేశుఁ డేలుపురి వల్లకిలోన్. 1

మ. చతురాశావధికుంభి కుంభ విలురచ్చాత ప్రతాపాంశుశుం
డతఁ డంభోనిధివేష్టితాఖిల మహీయక్షోణిఁ బాలింపఁ ద
త్ప్రతివీరప్రమదాకపోలతలముల్ ప్రాపించుఁ గస్తూరి తా
యతనానావిధ పత్రభంగముల మార్రై ప్రస్తకేళచ్ఛటల్. 1

గీ. అట్టి ప్రమథేశ్వరుని కూర్మిపట్టి యైన
మంజ భోజాహ్వయుఁడు రాజకుంజరుండు
నీకుఁ బ్రియశిష్యుఁడై కీర్తి నివ్వటిల్ల
సాధుసాలోక్యలక్ష్మిఁ జెందంగఁ గలఁడు. 2

ఉ. గోపతి నక్కమంచుమల కూఁతురితో నిట యున్కి మాని నే
సేవుగాఁ గాఁపురంబు వసియింపుదు నా ముదిగొండపట్టణం
బోపురుషాగ్రగణ్య భవదుత్తమ వంశజులుం దపోధన
శ్రీవులు నైనధీరులకుఁ బ్రేమపదం బగు ధామ మయ్యెడిన్. 2

సీ. నిఖిల శైవారాధ్య నేతృత్వమహిమచేఁ
బరఁగుచు గురుసార్వభౌము లనఁగ
దుర్మతధ్వంసబంధురు లౌచుఁ బ్రతివాది
జనభయంకర యశస్సాంద్రు లనఁగ
షట్కాల శంభుపూజా పరాయణవృత్తి
జరుపుచు గురురోయశరభు లనఁగఁ

గొలుచువారికి నిష్టఫలదులై నిజశిష్య
జనులకు దారిద్ర్యవిఘాళు లనఁగ
గీ. నన్ను సర్వంబునందుఁ గానంగఁజాలు
ఘనత చేపట్టి వేదమార్గప్రతిష్ఠ
బడిలు లనకుండుడు రు భవద్భావివంశ
జాతు లాచార్య ముఖ్యులు చారుచరిత. 202

సీ. ప్రతివాది వేదండ పంచాననంబులు
నిజధర్మపాలన నిపుణమతులు
కలలోననైన నవ్వులకైన భువి చుగు
మూఢు సీక్షింపని గాఢయశులు
షట్కాలముల నన్ను శాస్త్రోక్తమార్గంబు
చే సమారాధించు శిష్టమూర్తు
లిది సుఖ మిది దుఃఖ మిది నాయ దిది వాని
దని విభేదంబు సేయనిమహాత్ము
గీ. లారుల ధనదాతలకు నింతయును మనమున
నఱుతలఁ చని నిత్య పుణ్యాభిరాము
లర్థి మురిగొండ పురవరాధ్యక్షు లగుచు
వెలయఁగల రింక మీవారు విమలచరిత!, 203

గీ. ఖచరవరులను రక్షింపఁ గలుగుఁ గీర్తి!
వలదు తడ వింకఁ జేయ నోయలఘుమూర్తి!
పావనము సేయు పాదసంస్పర్శనమునఁ
గలుషయుత మైన వసుమతీతలము నెల్ల. 204

ఆశ్వాసాంతము

శా. ధీవిన్ఫూర్తి పయోజ సంభవ భవానీ [1]సం స్తవోచ్చారణ
ప్రావీణ్య క్షమ భావ! భావభవదూరస్వాంత రాజీవ రా

1. ధీవ. పా. అం.

శివాంభోరుహ కుంభ చామర సుఖస్నిగ్ధస్ఫురద్భాగ్య రే
ఖావళ్యంకితపాద ! పాదనఖశోభాస్ఫోటి తోడుప్రభా !

క. విద్వజ్జన చింతామణి !
విద్విట్కుల హృదయ భయద విజయాంక ! ప్రతీ
పద్వివభూవద త్త జ
గద్వినుత సమ స్త వస్తు గర్భిత ధామా !

మాలిని. త్రిపురమథన పాదాధిష్ఠితధ్యాన ! వేదా
ర్థపరిచయ పవిత్రోదగ్ర జిహ్వాగ్ర ! మిత్రో
డుపతినయన శౌర్యాటోప సర్వేంద్ర ధైర్యా
ప్తిపరిచితనిజాంగా ! ధీవరీణాంతరంగా !

గద్యము

ఇది శ్రీమ దేకేశ్వర గురువరేణ్య చరణారవింద షట్చరణసకలకళాధ
రామనార్యసుపుత్త్రి సుకవిజనమిత్ర కుమారభారతి
బిరుదాభిరామ రామలింగయ ప్రణీతం బైన
శ్రీమ దుద్భటారాధ్య చరిత్రం బను
మహాప్రబంధంబునందు
ప్రథమాశ్వాసము
శ్రీ



శ్రీ

ఉద్భటారాధ్య చరిత్రము

ద్వితీయాశ్వాసము



క. శ్రీనగజాధిపచరణ
ధ్యానసుధానుభవలోల! దర్పవిదూరా!
భానుసమదీప్తి! భాసుర
ధీనిత్యా! అన్నమంత్రి జేచామాత్యా! 1

వ. ఆకర్ణింపుము. 2

చ. అని పలుకంగఁ దా వినతుఁడై తగ మాఱు వచించి వేడ్కఁ జెం
దినమది వాఁడు వేగఁ జనుదెంచె ధరిత్రి కదృశ్యమూర్తియై
మనమున శంకరుండు తను మన్ననఁ జేరఁగఁబిల్చి యవ్వ డా
డిన ఘనవాక్య వైఖరికి డింపనిహర్షము నూలుకొల్పుచున్. 3

సీ. సునుపార [దుర్విన ఘనకేశ పాశం]బు
గముకమై యవటుభాగమున వ్రేల
రుద్రాక్షమయ హేమరూఢి కుండలకాంతి
నిద్దంపుఁ జెక్కుల ముద్దుగురియ
జమిలించి తాల్చిన జన్నిదంబుల[రేఖ
యుత్తరీ]యస్ఫూర్తిఁ బొత్తుదొడఁకఁ
గటి ఘటించిన నీరు [కావి దోవతి] పింజ
కడకొన్న మోఁకాళ్లు కప్పిదూల

గీ. నొసలి భసితంబు ముఖలక్ష్మిఁ బసలుసేయ
రసన తుదయందుఁ బంచాక్షరంబు గ్రాల
[రాజసత]యును బ్రహ్మవర్చసము గలిగి
యుద్భటుం డీశ్వరాకృతి నుర్వి నిల్చె. 4

క. హరునాజ్ఞఁ జేసి ప్రమథులు
వరవిప్రాకృతులు దాల్చి వర్ణక్రమముల్
పరితశ్రుతిముఖులై వ
చ్చిరి ధర కగ్గురునివజ్జ శిష్యత్వమునన్. 5

సీ. పరమతంబులు వేరుపట్టినఁ దెరలించి
శైవాగమంబులు జాడపఱిచి
ఇందుశేఖరుతత్త్వ మెఱుఁగక దైవతాం
తరలగ్ను లగువారి తెరువు లుడిపి
యెందు శంకరుతీర్థ మెరఁగు నచ్చటి కేఁగి
మతిమంతులకు మహామహిమ దెలిపి
శాంతుఁడై లోన విశ్వాసంబు గల్గిన
సచ్ఛిష్యునకు మంత్రసరణి చూపి

గీ. స్నానదానావిధులఁ బ్రసూనబాణ
దమనునకుఁ దుష్టిగావించు ధన్యమతులఁ
గలసి వర్తించి మఱిపెక్కు గతుల నవనిఁ
బ్రబలి విహరించు నుద్భటారాధ్యవరుఁడు. 6

క. పరుసము సోఁకిన లోహము
వెరవారఁగ హేమ మైనవిధమున నా స
ద్గురువరుని మహిమకతమున
వరశుభ సంపన్ను లైరి వసుధాజనముల్. 7

గీ. భాస్కరుఁడు చీఁకటుల్ పటాపంచు గాఁగాఁ
గిరణమాలికచేఁ దోలుకరణి మోవ
సమ్మహాభాగుఁ డద్రిజా ప్రాణనాథ
కథల దురితంబు లన్నియుఁ గనువుగొట్టె. 8

మ. స్ఫురితజ్ఞానవిధాన మాఁగురుకులాంభోరాశి చంద్రుండు శం
కరుఁడై తాఁ దనుఁ గొల్చువారికి నమోఘశ్రీ విశేషంబులం
దొరకంజేయుచు ధాత్రినుండు[నెడ] దోడ్తోఁ గించిదూనంబుగా
హరశాపాబ్దచయంబుఁ ద్రోచిరి కుబేరాప్తుల్ పిశాచాకృతిన్. 9

గీ. ఎన్నఁ డుద్భటుఁ డిలఁ బుట్టు నెన్నఁ డిట్టి
కలుషదుర్దశ దిగఁద్రోయుఁ గరుణ [గలిగి
యని యెపుడు దురి]దురెచూచు నప్పిశాచ
పతులపాటులు గడతేర్ప నతఁడు గలిగె. 10

ఉ. తత్సమయంబునన్ ధవళధామకిరీట పదాబ్జభక్తి సం
పత్సుఖవేది రాజకులమండనుఁ డావ్రమధేశ్వరుండు భూ
భృత్సుతవోలె భద్రములఁ బేర్చి ప్రభావతి నామధేయయా
వత్స నృపాలపుత్త్రి తగువల్లభ గా విలసిల్లె వల్లకిన్. 11

గీ. పద్మినీవల్లభునకును బ్రభయుఁబోలెఁ
గువలయాధీశునకు [నుగల్వావలె నాకు
శుష్ణికి నర్చిభంగి నాక్షోణిపతికి]
నగుచుఁ బొల్చుఁ బ్రభావతీహారిణనేత్ర. 12

మ. అలిపోతంబులు చంద్రరేఖ మరువిండ్లందంబు ముత్తెంపుఁజి
ప్పలు నూఁబువ్వును శ్రీలు శంఖము లతల్ భద్రేభరాట్కుంభముల్
జలదాద్యంబు తరంగముల్ సుడి తమస్సారంబు చక్రంబు రం
భలు తూణీరము లబ్జముల్ మదిఁ దలంపం గాంతకాంతాంగముల్.

గీ. అఖిలజగదేకమోహిని యగుచు [నావి
శాల మీనా ప్రతీకాశ] లోలనేత్రి
తనకు నర్ధాంగలక్ష్మిగా ధర్మమార్గ
మునఁ బ్రవర్తించు నమ్మహీభుజుఁడు ప్రీతి. 1

క. ప్రాలేయకిరణముఖి యగు
బాలామణిఁ గూడి ప్రమథపాలాభుఁడు భూ
పాలా[గ్రగణ్యుఁ డాతఁ డ
నాలో]లమనస్కుఁ డయ్యె యౌవనవేళన్ 1|

క. కలిమి సురూపముఁ బ్రాయముఁ
గలిగియుఁ గలకంఠిపొందు గలిగియు లోనన్
గలఁగంగనీఁడు దుర్మద
మల వాయ [శతశక్తి] నృపకులాగ్రణి యెందున్. 16

చ. పరమపవిత్రమై తగు ప్రభావతి తోడుత నిష్టభోగముల్
బొరయుచు నేలనల్గడలు పూని నిజాజ్ఞకు లోనుచేయుచున్
హరుఁ దరుణేందుమౌళి భువనాధిపుఁ భక్తి భజించు నన్నరే
శ్వరునకుఁ గల్గదయ్యె సుతసంపద సంపదలెల్లఁ బ్రోదియై. 17

క. సుతలాభమ్మునకుం దగ
వ్రతివతి చింతించి తనదు సీమంతినితో
జతురత నిట్లను నొకనాఁ
డతుల రహస్యైకగోష్ఠి ననుకూలుండై. 18

ఉ. ఏలితి నేలనల్గడ లహీనబలంబున వైరివీరులన్
దోలితి భూమిభృద్గుహలు దూఱ మనోంబుజకర్ణికాస్థలిన్
గీలనచేసితిన్ వృషభకేతనుపాదము లింతి! యాశుభ
శ్రీలకుఁ దోడు నందనులఁ గన్ను గనుంగొను టెంతభాగ్యమో. 19

శా. గలుగ ల్లంచును గాళ్ళయందియలు పల్కం జెక్కులన్ ముద్దిలా
యలతళ్కుల్ గరువంపుచూపు నిటలవ్యాకీర్ణ లంబాలకం
బులతో ముద్దులు చిల్కుచుం గలవచఃపూర్ణాస్యుఁడై తప్పట
డ్గులు వెట్టంగలపుత్త్రుఁ డబ్బునొకో నాకు న్నిఁక లోలేక్షణా 20

క. వారణవాజివధూవసు
వారాత్మక మైనరాజ్య వైభవ మిది దా
నారసుఁడు లేనికతమునఁ
జారుముఖీ ! యెన్న లేని సస్యము కాదే. 21

గీ. పుత్రముఖ వీక్షణంబునఁ బొదలుసుఖము
పూర్ణ(!)తలనిండ నర్ఘంబు పోసినపుడు
కలుగ దిట్టి విశేషంబుఁ గాంచువార
లెంత భాగ్యంబు చేసినా రిందువదన !. 22

చ. అని చింతింపుచు నున్న ప్రాణవిభు నయ్యబ్జాక్షి వీక్షించి యి
ట్లను రాజన్యకులావతంస ! నగధైర్యా ! యార్యసంస్తుత్యా ! నీ
కును జింతాభర మేల యింతపనికై గోరాజకేతుండు దా
మనపాలన్ సురశాఖయై సకలసంపత్ప్రాప్తి నూల్కొల్పఁగన్. 23

సీ. మిన్నేటితలనీటి మించుకెంజడలపై
నెలవంక బొదివి వెన్నెలలు గొలువ
విపుల హాలాహల విషమషీకృతముద్ర
మృగనాభిరేఖయై మెడఁ దలిర్ప
పవనాశనాధీశ [పదకముద్రుచి] గల్గి
బాహుమధ్యంబునఁ బరిఢవిల్ల
నలుకొంగంబుల పారువలుద పుక్కలపేరు
చుట్టిన చేబోటు పుట్టువెలుఁగ

గీ. గంటఁ దిగిచిన గండంవుఁ గమ్మఁదావి
పొలుపు పర్యంత భూముల బుగులుకొనఁగఁ
గొండరాచూలితో నొక్కకుత్తుకయిన
వేల్పుఁ గొల్చినఁగల్గు సంకల్పసిద్ధి. 2

సీ. ఎలదోఁటలోపల మొలచుఁ గల్పకములు
నిచ్చలుఁ గనుసన్న నిలుచు సురభి
సిద్ధరసంబు సంసిద్ధమౌ నింటిలో
నణిమాదిసిద్ధులు నాజ్ఞ సేయు
నింటివెచ్చము పెట్టు నిందిరాదేవత
తోడ మాటాడు వాక్తోయజాక్షి
దండఁ జింతామణి యుండు ముంగొంగునఁ
బసిఁడి చూవట్టి సంపదలు పెంచు
గీ (గ్రహము లేకా) దశస్థానగతిఫలంబు
నిచ్చుఁ బ్రాపించుఁ గోరిక యెట్టిదైనఁ
జంద్రికాధాము దేవతా సార్వభౌముఁ
గొలుచు శుద్ధాత్ములకు మహీతల మహేంద్ర! 25

వ. ... ... వల్లభుఁడు వర్షాపవనస్పర్శనంబునఁ గోరకించిన నీప భూరుహంబునుంబోలె హర్షోత్కవచనంబునం బులకితతను ఫలకుం డయ్యెఁ బ్రభావతియుం బ్రభాతలక్ష్మియుం బోలె వికసిత ముఖారవిందయయ్యె నిట్లు దంపతులు సంప్రాప్త ... ... సంతానులుగాఁ జెలంగి యన్యోన్య వాక్యామృతంబుల నితరేతర హృదయంబులు పొదలింపుచుఁ గాశికావిభుం గాద్రవేయ ముద్రికా ముద్రిత కరాంగుళికిసలయుం గిసలయవిభాసితశంగ జటాధరు ధరశరాసన విజిత విరోధిపురుం బురుషత్రయరూపు నారాధించు తలంపున జగదేక రమ్యంబగు నవిముక్త క్షేత్రంబునకుం బోవ సమకట్టి రంత నొక్కనాఁడు. 26

మ. పరభూపాలుర దైన్యముం నిజబలప్రాచుర్యమున్ నిశ్చయిం
చి రసామండలి ధాన్యముం ధనము లక్షీణంబులై యున్కికిన్
బరితోషంబు వహించి మూలనగరిన్ భవ్యాత్ములం రక్షణ
స్థిరులం జేసి మహీమహేంద్రుఁడు దలంచెం గాశికిం బోవఁగన్.

ఆ. అమ్మహీధరుండు ప్రాణేశ్వరియుఁ దాను
హారిశిల్పమైన యరద మెక్కి
విశ్వనాథుపురికి విజయంబు చేసిరి
వుత్త్రికాంక్ష హృదయ మాత్రపడఁగ. 28

చ శ్రవణపుటాభిరామ మృదురావములన్ విలసిల్లి లోచనో
త్సవకరమైన తేరు జలజాతవిలోచనతోడ నెక్కి భూ
భువనవిభుండు వొల్చె మణిపుష్పక మెక్కి వినోదలీలలన్
దవిలి శచీపురందరులు ధారుణిపై విహరించు కైవడిన్. 29

సీ. కమనీయ కల్లోల కలిత ఘనాంభోధి
కడఁగి వేలాకాంతఁ గౌఁగిలించెఁ
బరిమళంబును శీతభావంబుఁ దలచూప
మందగంధవహంబు మలసె దిశల
అతినిర్మలాకారుఁడై వలిమలఱేఁడు
చలువమించు దొలంకుచాయ లీనె
గంధర్వభామినీ గాంధర్వములఁ గూడి
సురపుష్పవృష్టియుఁ గురిసె మింట
గీ. వినుతవిలసన శిఖలచేఁ దనరె వహ్ని
యవని సంపూర్ణసౌభాగ్య మావహించెఁ
గాశికాభర్త గౌరీశుఁ గాలకంఠు
నమ్మహీపతి సేవింప నరుగువేళ 30

గీ. ఇట్లు మందానిలాది సమిద్ధ భద్ర
సూచకంబుల వీక్షించుచుం బ్రభావ
తికి నతిప్రీతిఁ దెలుపుచు ధీరవృత్తి
నా ధరాధీశుఁ డల్లన నరిగెఁ బ్రోల. 81

గీ. భూరి కైవల్య లక్ష్మికిఁ బుట్టినిల్లు
పరమ విజ్ఞానసిద్ధికిఁ బట్టుఁగొమ్మ
యైన కౌండిన్యు నాశ్రమం బధికభక్తి
నరసె నప్పుడు రవి నిల్చెఁ జరమశిఖరి. 82

చ. మొదలఁ బురందరాశఁ దగ ముట్టితి రాగముతోడఁ బద్మినిన్
బిదపఁ జమత్కరించితివి వేడ్కఁగరంబులు సాఁచి యింక నన్
బాదువకు మంచు దూఱుచు నపూర్వదిశాంగన కాలఁదాఁచినన్
దదమితయావకద్రవముఁ దాల్చెను నా నినుఁ డొప్పె రక్తిమన్.

చ. ఉదయమునొందె సానులకు నొద్దికఁ బద్మినిఁ జేర్చి తద్గృహాం
బదవదసేసెఁ దత్కువలయప్రభఁ దూలిచె నట్టి వారుణిం
దుదిఁ గని నంచుఁ దన్ జనులు దూలఁగనాడిన నిందయోర్వక
గొదగొని పశ్చిమాంబునిధిఁ గ్రుంకె సరోరుహమిత్రుఁ డత్తఱిన్.

సీ. పాటలంబులవన్నె తేట ఖంకెనలబిం
కము . ..విద్రుమములసొబగు
పద్మరాగంబులపస ప్రియంగుచ్ఛాయ
కుసుమ మొప్పిదము కుంకుమము చెలువు
లత్తుక చెన్ను పల్లవ సముల్లాసంబు
కాశ్మీరజాంగరాగంబు పూఁత
చక్కఁదనంబు హంసముల చంచుస్ఫూర్తి
పటుపలాశ ద్రుమప్రసవకాంతి

గీ. బింబఫల విభవము చందిరంబురీవి
యాదిగాఁగల ర క్త (పదా)ర్థసమితి
నలువ కేలికి నొకచోట నలమికూ(ర్చి)
వనఁగఁ జెలువొందె నెఱసంజ యవరదిశను. 85

సీ. అంతటఁ జరమ సంధ్యావేళ జనపతి
యరదంబు డిగ్గి సంధ్యార్హకృత్య
ములు మనం బలరంగఁ గొలనులోపలఁ దీర్చి
పుణ్యంబులకు జన్మ(భూమి యైన
కౌండిన్యు) నా్రశమక్షమఁ గల్గి కనుపట్టు
బహువిశేషములకుఁ బరమహర్ష
మాత్మఁ బెంపెసలార నా నిజాన్వయగురు
నుటజంబు డాయంగ నుచితవృత్తి

గీ. నిందుబింబాస్యతోఁ గూడ నేఁగి తనదు
రాకఁ దగువారిచే మౌనిలోకమౌళి
రత్నమున కెఱిఁగింప (నా రాజునకును
నమ్ముఖం బిచ్చె నాతండు సంభ్రమమున 86

చ. కులపతి పాదపద్మములకున్ సతియున్ బతియున్ బ్రణామముల్
దిలకితభక్తిఁ జేయఁడు సుధీమణి యమ్ముని యున్ మనోంబుజం
బలఘుతర ప్రమోదమయమై విలసిల్లగ వారిఁ బెక్కు రీ
తులఁ దగ గారవించి 'రిఁ దోఁచిన దీవన లిచ్చె మెచ్చుగన్. 87

వ. ఇట్లు కమనీయ ప్రభావతియగు ప్రభావతియును సదారాధిత
ప్రమథేశ్వరుండగు ప్రమథేశ్వరుండును వసూనిమండల మాన్యుం
డగు కౌండిన్యు నుచితోపచారంబులం బ్రసన్నుం గావించి, రమ్మ
హర్షియు రాజర్షికి నాతిథ్యంబొసంగి యున్నాసనంబునం గూర్చుండ

నియమించి దర్భపాటిత తలంబగు కరకమలంబున వినమైకసాం
బగు తచ్ఛరీరంబు నివురుచు నిట్లనియె.

సీ. హెచ్చువచ్చునె పురోహిత ముఖంబున నీకు
        శాస్త్రోక్త నిర్మలాచార సరణి ।
ఆరగింతురె వచ్చి యజ్ఞ వేళలఁ గోరి
        హవిరన్న కబళంబు లమరవరులు ।
శిరసావహింతురె విగలదండయపోలెఁ
        బరమండలంబు భూపాలు రాజ్ఞ ।
పురుషాయుషంబు సంపూర్ణమై వర్తింప
        నుండునే సెమ్మది నుర్విజనము ।
గీ. స్వాతితోడుతఁ దగిన వర్షంబు గలదె
వంట పండునె ముక్కారు । పాపకోటి
భయము దూరంబె । రసవర్గభరిత మగుచు
దుగ్ధ సముదాయ మమరునే దురితదూర । 39

ఉ. మానము గల్గి శౌర్యమహిమస్థితి రూఢికినెక్కి తాల్మి లోఁ
బూని గుణానుకూల్యమునఁబొంది నయమ్మునఁ బెంపు దాల్చి నీ
చే ననయంబుఁ బూజ్యగతిఁ (జెంది పరస్పృగ వైర) మొతయున్
మానినశూరు లిత్తురె సమగ్రజయోన్నతి నీకు భూవరా. 40

ఉ. కూడుక వత్తురే బుధులు । కోరిన నర్థుల కిచ్చి పంపుదే ।
వేడుక మంత్రలక్షణవివేక ముపాయ చతుష్టయంబుతోఁ
గూడఁగనిత్తువే । మనసు కల్పితమార్గులఁ బ్రోవ నాత్మలోఁ
జూడక కీర్తియుందుదువె నూరిజనంబులచే మహాబలా ।. 41

క. అని పెక్కుభంగు లమ్ముని
జనపతి సేమంబు నడక చందంబును నె

మ్మనమూర నడుగ వినయం
బు నయంబును గదురఁ బల్కు భూపతి యతనిన్. 43

ఉ. యోగ్యము లయ్యె నెవ్వనికి నోలిఁ జతుశ్శ్రుతు లట్టివేలుపున్
భోగ్యధినాథకంకణునిఁ బొందుగఁ గొల్చి ప్రభావసిద్ధికిన్
యోగ్యుఁడవై ప్రసన్నుఁడ యుండ నృపాలుఁరలోన మిక్కిలిన్
భాగ్యము సేసినాఁడ మతి బ్రాఁతియె సేమము నాకు నెయ్యెడన్.

చ. సకలము భద్రమయ్యె గుణసాగర! నాకుఁ గొఱంత లేదు ని
న్నొకపని వేఁడుకోర్కినిట కొయ్యన వచ్చితిఁ బ్రొద్దుపోయె నేఁ
టికి నిది యెంతయేనియుఁ గడందిప్రయత్నము విన్నవింతు నీ
కకుటిలబుద్ధి కేవకడ నంతయు విస్తర వాక్యపద్ధతిన్. 44

చ. అనవుడు నట్ల యౌ ననుచు నమ్మునిభర్త సభార్యుఁడై ప్రమహీ
శున కుచితంబుగాఁ బ్రియము) నూపుడు భూపతియున్
మహార్షి చూ
పిన యుటజంబులోన ధృతిఁ బొవు వహింపుచుఁ బల్లవాంకశ
య్యను సుఖనిద్రసేసె విమలైందవరోచులు చెల్వుచూపఁగన్. 45

చ వలవలనై నచీఁకటి ప్రభావరిహీణత దోఁచు తారలున్
గలఁగువిటీ విటోత్కరముఁ గందినచంద్రుఁడు మూతివిచ్చు త
కులవిలసిల్లు తామరలు గూళ్ళను మేల్కనువక్షులున్ రుచుల్
వెలిసిన చెందొవల్ గలిగి (వేకువ దాఁ బొడ) సూపె నంతటన్.

చ. తముఁ గన వాయఁ జేయుటకు దాపురమై చనుదెంచు వేఁడిద
య్యములుదిని నెత్తికోలు గన రక్కట భీతిలి రంగజాహవ
క్రమము ..యం(చు.....హతి) గాఢతరశ్రమ సుప్తకామినీ
రమణుల నవ్వె దీవనికరంబులు పొందువిభామిషంబునన్. 47

క. వరుష కఠినక్షతిం దిన
కరరథ గంధర్వ వదన గళితం బగు న

త్తురువోలె సాంధ్యరాగము
సురవరదిశ యందుఁ గళుకు సూపెన్ గలయన్. 4

స్రగ్ధర. అంతన్ గాన్పించె నింద్రాయతసదిశ రథాంగార్తిసంహర్త లీ
ధ్వాంత స్తంబేరమశ్రీదళనబలవిధాదక్షహర్యక్ష మాశా
కాంతాగ్రైవేయ కాంచీకటకమణి విభాగర్వ నిర్వాహకాంశుం
డంతర్గ్లానావిపత్త్రా హతజరర సరోజాళికై హేళి లీలన్. 4

వ. ఆసమయంబున 5

చ. అమలసరోవరంబున నహార్పతి సన్నిభుఁ డాప్రభావతీ
రమణుఁడు నిత్యకృత్యములు రాగముతోడ నొనర్చి శంకరున్
గమలదళంబులన్ దొవలఁ గల్వల నర్చనచేసెఁ జంద్రికా
విమలమరీచి మత్ప్పలిన వేదికపై శివధర్మ వేదియై. 5

ఉ. రాజనకంటె మున్ను మునిరాజ శిఖామణి మేలుకాంచి గం
గాజల పూరమట్లు లఘుకర్షణమా నొకపుణ్యవాహినీ
రాజిత నీర వేణికఁ దిరంబుగఁ గ్రుంకి కృతాహ్నికృత్యుఁడై
రాజకళాధరుం గుధరరాజసుతావిభుఁ గొల్చె వేడుకన్. 52

సీ. పురహర నిర్మాల్య పుష్పాళి తనమ్రోల
శుభ తపఃఫలసిద్ధిసూచకముగఁ
జేరి యధ్యయనంబు చేయు శిష్యులఘోష
మలఘు గాంభీరాబ్ధియులివుఁ బోల
జలబిందువుల్ దాల్చుజడలు ముక్తాయుక్త
విద్రుమద్రుమ లతాముద్రఁ దెలుప
మానిత స్ఫటికాక్షమాలిక చేఁబడ్డ
హారకథాసారార్థ గరిమ గాఁగ

గీ. బ్రహ్మవర్చస మానసఫలకమునను
శైవకళతోడఁ జెలువంబు సవదరింప

శ్రీతరుచ్ఛాయఁ గూర్చున్న వీతరాగుఁ
బుణ్యుఁ గౌండిన్యు దర్శించె భూమివిభుఁడు. 53

గీ. అంతఁ బ్రమథేశ్వరుండు సంయమిశిరోవ
తంసమునకును మ్రొక్కి తద్దర్శితాస
నమునఁ గూర్చుండి వినయావనతశరీరుఁ
డగుచు భయభక్తు లాత్మయం దతిశయిల్ల. 54

చ. ఇటులు పవిత్రుఁడైన ధరణీశ్వరుఁ బల్కె మునీంద్రుఁ డంత వి
స్ఫుటమధురాక్షరంబుగ యశోధన! నిన్నటిరాత్రి నన్ను నే
మిటికిఁ దలంపుసేసితివి! మిమ్ముకకోరిక కోరి నాదువ
చ్చుట యని చెప్ప మెట్టె దది శోభనబుద్ధి ఫలింపఁ జేసెదన్. 55

క. అనుకూల కార్యసిద్ధికి
మనసిజహరుఁ డున్నవాఁడు మనుజేశ్వర! నీ
మనమునఁ గోరిక వచ్చిన
పని చెప్పుము నీ కొనర్తు ఫలసంసిద్ధిన్. 56

నావిని యిట్లు పల్కె మునినాథునితోడఁ బ్రహృష్టచిత్తుఁడై
భూవ చంద్రముండు మునిపుంగవ! రెండవ విశ్వభర్తవై
యీవు మదీయవాంఛితము లెల్ల ఫలింపఁగఁ జేయుపూనికం
బ్రావగఁబట్టి పల్కితివి భాగ్యముచేసితిఁ గంటి సౌఖ్యముల్. 57

కలవు సమీరుమీఱు వడి గల్గుహయంబులు భద్రదంతులున్
గలవు రథంబులున్ గలవు కాంచనపూర్ణములైన దుర్గముల్
గలవు విలాసినుల్ గలరు గల్గిన వన్నియు రాజచిహ్నముల్
గలుగదు పుత్త్రలాభ మను కోరిక ండది) నాకుఁ బిత్ర్యాణ
మింగఁగన్. 58

నిర్ణీత 'మపుత్త్రస్య గ
తి' ర్నాస్తి యటంచు శ్రుతులు దెలిపినవలు కా

కర్ణింపు నాదుముఖము వి
వర్ణంబై యుండు నెపుడు పరతత్త్వనిధీ ! 59

క. మానుషయత్నము గా దిది
పూనిక యేరీతినైనఁ బోనీ యనినన్
మానివర ! దైవకృత మిఁక
దీనిన్ సాధింపవచ్చు తెఱఁ గెట్టిదయా ! 60

ఉ. అందని మ్రానిపండ్లకును నఱ్ఱులు సాఁచినయట్టు లిట్లు నే
సందన లబ్ధికై ప్రతిదినంబును మువ్విళులూరుచున్ హృదా
నందము లేకయుండ నొకనాఁడు విచిత్రముగాఁగ నాకుఁ దోఁ
చెం దివినుండి వల్కు (కటి) సిద్ధమునీశ్వర ! శ్రోత్రపేయమై. 61

క. "ఏటికిఁ బుత్త్రులు లేమికి
మాటికిఁ జింతింప నీకు మనుజేశ్వర ! నీ
వేటిసగ మిందుశేఖరు
వాటంబుగఁ గొల్వ బోయి వారాణసిలోన్. 62

ఉ. పొచ్చెముగాదు నాపలుకు పొమ్మిఁకఁ గాశికిఁ బుణ్యరాశి కీ
వచ్చట విశ్వనాథు నగజాధిపు నీక్రియఁ గొల్వ, కొల్చినన్
ముచ్చటదీర నీకు వరముల్ దయసేయు నతండు, శోభనం
బచ్చికమే వృషధ్వజుని నర్చనచేసిన భాగ్యశాలికిన్ ! 63

క. అని బయలాడిన మాటలు
విని మీ కెఱిఁగించి పిదప విశ్వపతిన్ శం
భుని గొల్తు ననుచు వచ్చితి
ననఘా ! నా కిద్ది బుద్ధి ! యానతియీవే. 64

ఉ. అన్వయదేశికుండవు మహాత్ముఁడ వాగమవేద భూమిభృ
ద్ధన్యుఁడ వాత్మవేది శమదాంతిపరుండవు నీవు నాతలం

వు న్నివరంబుగాఁ దెలిసి పొ మ్మను తాళికినైన నీవయై
న న్వర మిమ్ము విశ్వవిభు నాతరమే నిను మీఱి తానఁగన్. 65

సీ. వు త్రిలాభంబుపైఁ గాంక్ష పోదలుకతన
నదియు నొగాక యనివింటి నభవాణి
పడుచుఁబని గాదు సులువైన కడక గాదు
బయలువందిరి వెట్టంగఁ బరగునయ్య! 66

క. గారికుపలనఁ గానీ
సారయుత(భవత్స్రి)సాదచాతురిఁ గానీ
యేరీతినైన నా కీ
కోరిక సిద్ధింపఁజేయు గుణరత్ననిధీ! 67

క. అని యాచందంబున నం
(దనుకొఱకై కాం)క్ష చేయు ధరణీపతి కో
రినకోర్కి ఫలితమగుతలఁ
పున నిట్లని పలుకు మానిపుంగవుఁ డలమిన్. 68

క. సంతాన లాభముకై
చింతానంతాప మేల క్షితివర! గారీ
కాం(తామనోహరుఁడు వర
చిం)తారత్నంబు నీకుఁ జేకుఱియుండన్. 69

శా. అద్వైతాయ నభాపతీ విభవ మార్యగ్రాహ్య మర్త్యంబుగా
దా విశ్వాసముచేయు మిందున విరూపాక్షుం డుమాభర్త తా
కీ వానుండు ప్రసన్ను డీ నఖలముల్ చెల్వొ ప్ప నిష్టార్థముల్
ప్రావీణ్యంబున దీన సంశయము దాల్పంబోల దుర్వీశ్వరా! 70

క. భవమునకు సత్ఫలంబుగ
భవు నగజా ప్రాణనాథు భజియింపుటకై

యవిముక్త భక్తిసంపద
భువి నవిముక్తంబునకును బోవఁగవలదే ? 71

ఉ. గుబ్బల జేనికూఁతు చనుగుబ్బల కమ్మజవాది గంధముల్
బొబ్బిలఁ బూయఁజూఁడ[నిల]చూపులు మూఁడగు వేల్పుఁ బెద్దకుం
గిబ్బల రాచతేజి నటికింపుచు [లోకము లేలు సామికి
చ్చ]బ్బిన భక్తి (మొక్కిలిడఁ జబ్బనచూరఁగఁ గల్గు
సౌఖ్యముల్ 72

గగనగంగోత్తుంగ కల్లోల రేఖయు
మల్లికా దామంబు మాళి నమర
నునుపారు వెలిచాయ పెనుబాము ముత్యాల
పేరువక్షఃపీఠి బిత్తరింప
(కాలకూట కఠోర కా)ంతి రింఛోళియు
మృగనాభిముద్రయు మెడఁ దలిర్ప
మెఱుఁగొక్క మువ్వన్నె మెకము దువ్వటియును
మాంజిష్ఠమును గటి మలసియుండ
వలుదశూలంబు నుత్ఫుల్ల వనరుహంబు
(హస్తములకు) విలాసంబు నాచరింప
నర్ధనారీశ్వ రాకారుఁడైన విశ్వ
భర్త కాశీశకాపురి ప్రాణపదము. 73

ఆ గంగాజలసేక మావటుకనాథావాస సంవీక్షణం
భాగంధేభముఖ ప్రసాద (విభవం బా)యన్న పూర్ణార్చనం
బాగంగాధర పాదపంకజ యుగధ్యానానురాగంబు నా
హా! గీర్వాణులకైన నుచ్చటలు నేనుంజాలవే భూవరా! 74

క. అవిముక్తంబులు దక్కిన
యవి ముక్తశరీర జంతుపుంజంబులు దా

రవిముక్తంబులు నీల్గిన
యవి ముక్తము లరసి చూడ నవనీనాథా! 75

సీ. ఒకర నానందకాననము దండనె యుండు
ప్రోడదండనె బన్ను భూతబలము
నమరాపగాజలం బాడఁజూచినధన్యుఁ
డాడఁజూచును లలాటాంబకమున
గజరాజముఖు డంరిఁ గన నెవ్వనిం గూడఁ
గూడు వానికిఁ బాఁఱకోరచేఁదు
చేరి విశ్వేశుఁ బూజించి మించినపేరు
పేరురంబునఁ బుక్క పేరుఁ దాల్చు
గీ. మేన మణికర్ణికామృత్స్న మెత్తు ఘనుఁడు
మేన సాయకమున నేయుమింటియూళ్ళు
కాన శ్రీకాశికాపురిఁ గాద్రవేయ
సార్వభౌముండు నుతియింపఁ జాలఁ డధిప! 76

సీ. పేర్చుకెంజడముడి బింజించి నలుదెస
జాహ్నవీ సలిలంబు జాలువార
అద్రిజాదత్త నఖాంకంబు నాఁజాలి
గండమండలిఁ జంద్రకళ నటింప
భుజగేంద్ర హారంబుఁ బునుకపేరును వీఁక
బృథులవక్షః పీఠిఁ బెనఁగొనంగ
తోరంపుఁగటిసీమ దుసికిలి పసిఁడి
వలువ మాటికిఁ బెళపెళమనంగ
గీ. అన్నపూర్ణా మహాదేవి యంతనంత
వెంటఁ జనుదేరఁ బ్రమథులు వెఱఁగుపడఁగ
విశ్వనాథుండు భవనంబు వెడలివచ్చి
కాశి నీల్గిననరుఁ జేరి కాచుఁ బ్రేమ. 77

మ. అదె గంగాజలరేఖ యల్లదె శశాంకార్ధంబు ఫాలాక్ష మ
ల్లదె కాకోదరహారవల్లి యదె పద్మావత్య భస్మచ్ఛటా
సదలంకార విశేష మల్లదె మహాశాతత్రిశూలాయుధం
బదె యంచున్ సురలందు ,రచ్చట మ్రొతుండౌ, దేహి
దేహంబునన్. 78

సీ. దర్వీకరంబైన దర్వీకరముఁ జుట్టు
మృగమైనఁ గెంగేల మృగముఁ బట్టు
శార్దూలపతియైన శార్దూలపతిఁ జీఱుఁ
గరియైనఁ గరితోలుఁ గట్టి మీఱు
[జడల మొకంబైన యెడ జడల]ని మోచు
నెద్దైన వెలిచాయ యెద్దుఁ బూన్చు
బోయవాఁడైనను బోయవానీరాడు
నవిరైన గావించు నవినవీడు

గీ. పునుకయైనను విధిఁ గొట్టుఁ బుచుకదుల్ల
నెముకయైనను మెడఁదాల్పు నెముక పేరు
(గాశికాపురిఁ బ్రవహిం)చు గగనగంగ
నీటఁ దోఁగిన మాత్రన నృపవరేణ్య! 79

మ. శకుబాతంబులవెంట గ్రాసమునకై కాలీచవో సారెసా
రెకుఁ గష్టాశఁ జరింపుచున్ ఫలముఁ దూలింపన్ వృథాయాసులై
[వికలత్వస్థితి దాసులై] పరిగళద్విజ్ఞానులై తూలి కా
శికిఁ బోఁగానని వారిజన్మములు వీక్షింపన్ మృతిప్రాయముల్.80

మ. సుతు లంచున్ సతులంచు గాంచనము లంచున్ దేరులంచున్ బురో
హితు లంచున్ బా[దసూపి బుద్బుదములక్లే పోవుక్షర్యమ్ములన్]
సతముల్గా మది నమ్మి మూఢుఁడు దురాశాపాశబద్ధాత్ముఁడై
శితికంఠున్ భజియింప లేఁడహహా! కాశీపుణ్యదేశంబునన్. 81

సీ. పవడంపుఁ బొదరింట బాలహంసముపోలె
జడముడి శశిరేఖ గదలుకొనఁగ
(నాకాశమండలి) నంగారకుఁడువోలె
నిటలపట్టిక నగ్ని నేత్ర మమర
వలుదశంఖములోనఁ బొలుచునీలమువోలెఁ
గంధరమున మచ్చ గానుపింప
అమృతాంబురాశి నీరానుమేఘమువోలె
నెమ్మేనఁ గరిచర్మ మిమ్మె మీఱ
గీ. వలను మిగిలిన భాగ్యదేవతయుపోలె
శ్రీవిశాలాక్షి చెంగటఁ జెలువుమిగులఁ
గాశికాపురిఁ బట్టంబు గట్టుకొన్న
విశ్వపతిఁ గొల్వ సౌఖ్యంబు శాశ్వతంబు. 82

క. ప్రాయము మేఘచ్ఛాయా
ప్రాయము, విద్యున్నికాయభంగుర మరయన్
గాయము, కాశికిఁ బోవుట
నాయము దేహులకు ధరణినాయక ! వింటే !. 83

సీ. పంచేంద్రియస్ఫూర్తి పారుబట్టినఁ గాని
చిత్తంబు నిల్కడ హత్తుకొనదు
చిత్తంబు నిలుకడ హత్తియుండినఁగాని
బుధసంగమమునకు బుద్ధి చొరదు
బుధసంగమంబునఁ బ్రొద్దుఁ ద్రోచినఁగాని
విధ్యుక్త మార్గంబు వినఁగఁబడదు
విధ్యుక్తమార్గ ప్రవేశ నైపుణిఁ గాని
సత్త్వగుణంబు నిశ్చలము గాదు
గీ. సత్త్వ గుణమునఁ గాని ధూర్జటియె దైవ
మను విబోధంబు సమకూడ దండ్రుఁగాని

యొండుదెస ము_క్తి గనుపట్ట దు(గ్రుఁ జేలు
నగరికడ నీల్గుమాత్రనె తగులు ము_క్తి. 84

సీ. కన్నులారఁగఁ గాశిఁ గనని వానిభవంబు
సలిలంబులేని కాసారమట్లు
కాశి కేఁగఁ బ్రియంబు గలుగకుండినవాని
భావంబు దలపోయఁ బాడుకొంప
కలదు తీర్థము కాశికకుఁ దుల్యమనువాని
కెందుఁ బ్రాయశ్చి_త్త మింతలేదు
కాశికాపురమున్కి. గడచి యొండొక చోటి
కేఁగు నెవ్వఁడు భాగ్యహీనుఁ డతఁడు

గీ. యాగములు వేయు చేయంగ నైనఫలము
కోటి గోదానముల నొనగూడుఫలము
పెక్కునల్లిండ్లు నిలుపుటఁ బేర్చుఫలము
కాశి నొకపూఁట వసియింపఁ గలుగు నధిప. 85

క. గోవతి గమనునిపురి గం
గావగలోఁ గ్రుంకు పెట్టు నతిపుణ్యులకున్
దావత్రయం బుడిగి యొక
తావను బాలమున నెపుడుఁ దరలకయుండున్. 86

సీ. అభ్రగంగా ప్రవాహంబు లెన్నియొకాని
(తల ధరియింతు) రందఱును నదులు
పదినూఱు పడగలపాము లెన్నియొకాని
యందఱు నురగేంద్ర హారయుతులు
జాలొందు చంద్రఖండంబు లెన్నియొకాని
యుందఱు ధరియింతు (రమృతకరుని
విషరాశిఁ) బుట్టిన విషము లెన్నియొకాని
యుందఱు గళాభాగాలంకృత గళులు

గీ. గంధగజదైత్యు తెండ్రలోకాని యుంద
అతుల కరిచర్మపటధారు లైనవారు
కర్మబంధంబు [స్వప్న భాగముగనైన]
క్రాలు కొనకుండ నిద్రింపఁ జాలుఘనులు. 87

సీ. ప్రతిదినంబును మదభ్రాంతులై సింధువు
పానంబు సేయనీ శైసిమాలి
ఘోరంతప్రొద్దు నో రుకుపక కొండెంబు
పలుకనీ లేనివి గల్పి గూర్చి)
[యెపుడు దుర్భ] రహింసయే నిత్యకృత్యంబు
గానుండనీ క్రూరకర్మపరత
కాయికంబుగ సదా కాలంబు హేమంబు
లాగించనీ దొంగభాగుతోడ

గీ. కవయనీ యెఱింగియుఁ [గాంత] గానివాని
తోడుకనీ [దుష్ట దానముల్ దొంతరలుగ]
గగనగంగాతరంగ శీకరము సోఁకఁ
బావనుండగుఁ గాశిలోఁ బంచజనుఁడు. 88

క. ఇలఁగలతీర్థము లాడినఁ
గలుగదు హారరూపలబ్ధి గాశికలోనన్
నెల గంగ నాడ నౌదల
నెల (పూఁపధరించు నరుఁడు నిక్కము) వింటే. 89

ఉ. పుట్టువు సర్వదుఃఖముల పుట్టినయిల్లని పుట్టకుండ రా
దెట్టి వివేకికైన నది యెట్లనినన్ దమపూర్వకర్మముల్
కిట్టలు జన్మహేతువులు తీరదు వానిజయింపఁ గర్మవుం
[దెట్టువ నిర్వికేషముగఁ] ద్రెంపఁగ వచ్చును గాశి కేఁగినన్. 90
10]

ఉ. కోకకఁ గూటికై యొకనిఁ గొల్చి తదీరిత వాక్యపద్ధతిన్
జేకొని యూడిగంబుఁ బని సేయుచుఁ బ్రాయము సత్తుగా మది
గై [కొన కీశ్వరున్ దిరిగినన్] కుసుమీకృత శీ[తభాఃకళా
[ప్రాకట జూటితో నరుఁడు భాసిలుగంగ మునింగి కాశిలో.] 9

గీ. [తనకుఁబలె స్వచ్ఛమై యొవ్వ తనువొసంగి
తనదు నోక పాయ మల్లెవూదండఁజేసి
వానిసిగ నిడుదేహావసానవేళ
స్నాతపైఁ గాశి గంగ కెంత కనికరమొ.]

గీ [మూడ దతనికి చావు చావునకె మూడు
మూఁడు జన్మములం దంత్య మూడిపోయి
కనులు రెండున్న వానికిఁ గనులు మూఁడు
వారణాసి గంగాస్నాన కారణమున.]

గీ. [కాశిలోఁ బట్టతలవాఁడు గంగమునిఁగి
జడముడి ధరించు దానిపై నవదరించు
ఫణిఫణారత్నరుచి దానిపై వహించు
మొలక జాబిలి జాజిపూ మొగ్గవోలె].

గీ. [ఈభవమ్మున ఫలమున కేమిగాని
రాఁగలభవమ్ము మొదలంట రాచినాఁడు
గంగలో వారణాసి మునుంగువాఁడు]
దాఁటె భవమునఁ బుణ్యంబుఁ దొడికినాఁడు

సీ. ఆనందవనమున కరిగెద నని తలం
చినఁ దీర్థములకెల్లఁ జనినయట్ల
వారాణసికిఁ బోయివచ్చెద నని వల్క-
సకలాగమంబులు (చదివినట్ల)

(ఇదె కాశిపురికిఁ జేరదనంచు నొకపదం
బిడ భూమి వలగొనఁ దొడఁగి నట్ల
అవిముక్త మిదె యదె యని డాయఁ జనెనేని
చిరపాపములకడ చేరినట్ల

ఆ. ఆ మహా శ్మశానభూమి[నిఁ గలయంగ
తేటిచూడ్కి]నేని తేటతెల్ల
గాఁగ ముక్తికాంతఁ గలయుంగఁ జూచుట
యనుచుఁ జాటిచెప్పు మునికులంబు. 96

ఉ. చాఁచెడఁచే పదాంబుజము చక్కఁగఁ గాశికి నేఁగుత్రోవకున్
దోఁచెడఁచే నిలింప [నదిఁ దోఁగఁగఁ జెన్మసనాన] పాపముల్
గ్రాఁచెడఁచే వివేకశిఖకాఁక[ల వాలి]చె మూసవుండు తం
పీఁచము లెత్తకుండుదురె పేర్చినకిన్కఁ గృతాంత కింకరుల్. 97

ఉ. ఆడుదు రొండు తీర్థముల నాడినఁ బాపము [నెల్ల నవ్విరా
పాడునొకో!] జను ల్వదము లాడినకాలమునందె బుద్ధిబో
నాడక కాశి కేఁగి యమరాపగలోపలఁ జల్లఁగా జలం
బాడుట పుట్టువుల్ విరుగనాడుట ముక్తినిఁ జెండ్లియాడుటల్. 98

స్రగ్ధర. ... ... స్థిత) మణికళికో దీర్ణ సంపూర్ణ కీర్ణాం
శువిశేష శ్రీవిలాస స్ఫురిత వదసరోజుండు ఖండేందుజూటుం
డవధానం బొప్ప గంగాంబ్వ పహృత కలుషప్రాణికిం గాశిలోనన్
జెవి నోంకారా(క్షరంబున్ గురుకరణిఁ ద)గం జేర్చుఁ
బ్రాణాంతవేళన్. 99

సీ. తడవు కాలము వోలెఁ దల్లి గర్భంబున
నణఁగియుండిన విగ్రహంబు వాయ
జననంబుఁ గాంచి యజ్ఞానంబు చేసైన
స్తన్యపానాది

ఒదిగి గ్రాసార్థమై యొకని సేవింపఁ బ్రా
ప్తంబైన మది సంకటంబు వాయ
ఘన వయోమదమునఁ గన్నుగానక త్రిమ్మ
రఁగ సంభవిల్లిన రట్టు వాయ
గీ. ఆమయఁబులచేనైన యలఁత వాయ
కర్మపాశంబు చుట్టిన కట్లు వాయ
చేరి కన్నుల కతిథిగాఁ జేయవలయు
నసమలోచను తలపూవు నభ్రగంగ. 100

చ. జ్వరము పయోవగాహమున వర్ధిలు మానఁగ నేర దందు రి
ద్ధరపయి వైద్యులెల్ల వసుధాతలనాయక! కాశిలోన నం
బరతటినీజలస్ఫురణఁ బాపమహాజ్వర మాఱుఁ గ్రొత్త శ్రీ
కర హర వైద్యపుంగవ నిశాము దయోదయ జృంభణంబునన్.101

సీ. మెట్టనీ ధరచుట్టు మెట్టకుండినవాఁడ
మృడుని పట్టణవీథి మెట్టఁడేని
ఆడనీ తీర్థంబు లాడకుండినవాఁడ
యభ్రవాహినిఁ దీర్థమాడఁడేని
చూడనీ యఖిలంబుఁ జూడకుండినవాఁడఁ
గాశీస్థితులఁ జూడఁగలుగఁడేని
కొలువనీ వేల్పులఁ గొలువకుండినవాఁడ
గోరాజవాహనుఁ గొలువఁడేని
గీ. చదువనీ వేదముల్ నాల్గు చదువకున్న
వాఁడ శివకథ చదువనివాఁడ యేని
వేయు చెప్పంగ నేల పృథ్వీతలేంద్ర!
కాశి కేఁగినఁగాని మోక్షంబు లేదు. 102

ఉ. తేలుచుఁ జొన్నయాకుపయిఁ దేనియవోలిన యాజవంజవ
శ్రీలఘుభోగసిద్ధిఁ బడి చిక్కినఁ జిక్కు మహాఘవధంబుధిం

కూలి నరుండు గాక యొనగూడిన భక్తిని గాశి జేఁగినన్
గాలముఁ ద్రోచి కాలు(నికిఁగాదని) కాలను బొమ్మఁగట్టఁడే. 103

క. ధాత్రీశ ! వినుము కాశీ
క్షేత్రంబునఁ జక్రమైన జీవం బతి త
న్మాత్రేందు చక్రరథము న
చిత్రంబుగ నెక్కియుండుఁ జెన్నసలారన్. 104

సీ. తక్కినచోటఁ దత్త్వ[దర్శ]నోజ్జ్వలు[డైన
బోద్ధయిందలి] మందబుద్ధిఁ బోలఁ
దొకచోట యోగియై యుండినవాఁ డిందు
భోగియై చరియించు పురుషుఁ బోలఁ
దన్యస్థలమున సధ్యయన తత్పరుఁడైన
వాఁ డిందుఁ జదువనివానిఁ బోలఁ
[డెందేని వేదనకెల్ల నిచ్చు]ను దారుఁ
డిందు లోభముఁ బూనుహీనుఁ బోలఁ

గీ. దఖిల తీర్థంబు లాడిన యట్టిమేటి
బోలఁ డిందులయు స్నానశీలు నైన
ననుచు సంశయదూరులై యరసి చూచి
నడ[చెదరు పండితుల్ వారణాసి పురి]కి. 105

సీ. అమిత ప్రదక్షిణ క్రమణంబు గమనంబు
మంత్రంబు లాపనమాట లరయ
నాహుతివిధులు నిత్యాన్నపానాదులు
యోగప్రకారంబు భోగమహిమ
అఖిలస్థుఁ డనియీశు నం .
[illegible]

వస్తు పరాఙ్ముఖత్వము చాలియొల్లమి
సచ్ఛాస్త్రముల విన్కి జూడ వినుట

గీ. జీవ పరమాత్మ సంపర్క సిద్ధినైన
చొక్క నిద్రావిహారంబు సోమధరుని
మూర్తిసంవీక్షణము బంధమోక్షణంబు
కాశిఁ గాఁపురమున్న ప్రాగ్జనుశక్తైన. 106

మ. ధరణీవల్లభ ! భక్తితోడ నవిముక్త క్షేత్రముం జేయు సు
స్థిర పుణ్యాత్ములు ముక్తిఁ గైకొనుట యే చిత్రంబు మున్నొక్క భూ
సురపుత్త్రుఁడు (మదాలసుండు...) శూన్యుండు దుర్మార్గ సం
చరణోదగ్రుఁడు గాంచె నందు మృతుఁడై శంభుస్వరూపోన్నతిన్.

మ. అనిశన్ నేత్రసరోజ పత్రములలో నానంద బాష్పంబులన్
దనుసీమన్ బులకాంకురచ్ఛటలు [సంధానించి తాత్పర్యము]
ప్ప నరేంద్రుండు మునీంద్రుఁ బల్కె విను మోభవ్యాత్మ !
నీ విట్లు చె
ప్పిన యానంద వనప్రశంసకతనన్ భేదించితిన్ బాపమున్. 108

గీ. పుత్త్రి సంపత్తిపైఁ గాంక్ష పొరలు నాకుఁ
గలిగెఁ [గాశీ నివాస భాగ్యంబు స్వామి !]
గాఁజుఁ బూస నిరీక్షింపఁ గడఁగువాని
కరయ నవపద్మరాగంబు దొరకు నాఁగ. 109

క. వినఁబడియెఁ గాశిమహిమయు
ననిమిష గంగాప్రవాహ వాధిక్యము శం
భుని కీర్తనంబువిధములుఁ
గనుఁగొంటిన్ బ్రదుకఁగంటిఁ గౌండిన్యమునీ ! 110

వ మీరలిప్పుడు చెప్పిన మదాలసుండనువాఁ డెవ్వం డెద్దేశంబు
వాఁ డేపురంబునం గాఁపురంబుండుఁ దద్దుశ్చరిత్రుం బుత్త్రుండుఁ

గాఁ గాంచిన తండ్రియుఁ దల్లియు నెవ్వ, రేమి నెప బున వాఁడు కులాచారదూరుం డయ్యెఁ గడపట నెట్లు కాశిలోన మేను దొఱంగి గంగాధరు కారుణ్యంబునఁ గృతార్థు డయ్యె నీ యర్థం బుఁ దేటతెల్లంబు సేసి నన్నుఁ జరితార్థుఁ జేయుమే యనుడుఁ దపోధనాగ్రణి యశోధనాగ్రణిం గూర్చి కూర్చిన నెయ్యంబున నిట్లనియె. 111

మ. ఇలకుం గుంతల వృష్పదామ మన శ్రీ వింపారి సొంపొందు కుం
తల దేశంబున రత్నగర్భపురికిన్ నాథుండు గంభీర ని
శ్చల తేజోనిధి చంద్రకేతుఁ డరివీరా ధూమకేతుండు త
మ్ముల చుట్టంబగు వేల్పు వంగడమునన్ బుట్టెన్ మహీవల్లభా!

ఉ. ఆదిమభిల్లు మంచుమల యల్లుఁ బయోరుహనాభ భల్లుఁ గా
కోదర రాజకుండల సముజ్జ్వలగల్లు భజించి మించునా
భూదయితావతంస మణిపోల మహీసురుఁ డొక్కఁ డొప్ప వి
ద్యాది విషద్గుణుండు మహిమాఢ్యుఁడు ధీనిధినాము దేయుఁడై 113

సీ. చతురాగమంబులు సకల శాస్త్రంబులు
నామూలచూడ మూనట్లు తెలిసి
భక్తి సంపదయు నాస క్తియుఁ గల్గిన
శిష్యుల కవియెల్లఁ జెప్ప నేర్చి
యరయ జ్యోతిష్టోమ మాదిగాఁగల స ప్త
తంతువు లన్నియుఁ దగ నొనర్చి
వేదాంతవిద్యా వివేకంబు గూర్చుచు
కల] ములసోమయాజులుగఁ జేసి

గీ. తగినవారికి దానంబు దా నొనర్చి
మతిపతి గ్రహాశ క్తిపై వెఱవు గలిగి

బ్రాహ్మణాకృతిఁ జూనట్టు బ్రహ్మవోలె
నవని ధీనిధి ధీనిధియై తలిర్చి. 114

చ. (వ్రతములు చేసి) పెక్కు ఉపవాస ములున్ మఱిపెక్కు లుప్పిఁడుల్
ధృతి నొనరించి కూర్మిఁ బర దేసులఁ దల్లియుఁపోలెఁ బ్రోచి మా
పతిగతి మింటిదయ్యముల నేలకుఁ దెచ్చి కుమారుఁ గాంచెఁ ద
త్సతి[శుభకీర్తి నాబఁ]రగుఁజాను పతివ్రత సంతసంబునన్. 115

ఆ. అవనినాథ ! భూసురాగ్రణి తనపుత్త్రి
కని మదాలసాఖ్యఁ గూర్చెఁ బ్రీతి
నతిమదాలసాత్మఁ డగు నీతఁ డని మీఁదఁ
దలఁపు జనులకెల్లఁ దెలుపు (రీతి.) 116

క. [ద్విరమునకు వ]చ్చు బాలకు
నొకవూఁటనె పెంచుచుండె నుర్వీసురభీ
తకురంగనేత్ర శుభకీ
ర్తికిఁ దగుశుభకీర్తి మోహదీపిత యగుచున్. 117

వ. ఇట్లు దినదిన ప్రవర్ధమానుం డగు సూనునకు వి ...
దజ్జనకుం డన్నప్రాశన చౌలోపనయనాది కృత్యంబులు యథా
శాస్త్రంబును యథా కాలంబును నగునట్లుగఁ బరికల్పితంబులు
సేయించి వేదాదికంబులగు విద్యావిశేషంబులఁ బాండిత్యంబు
... ధుఁడగు ధరామరకుమారి సుకుమారాంగిఁ
జంద్రవదనం జంద్రకళ యనుదానిం బెండ్లియార్చి సంతసిల్లుచుఁ
దానురతంపరలగు సంపద్విలాసంబు వం బెంపువహించి కతిపయ
సంవత్స ... .. మ్మహీబృందారక నందనుండు. 118

సీ. కన్పుకన్పన మహా ర్తికంబు లుద్దాలింపఁ
జెటుకు సింగిణి చేతఁ జెప్పకున్నఁ

క్రొక్కని చోటులు త్రొక్కుచు మిన్నందు
చెక్కులు గలతేజి నెక్కుకున్నఁ
[తెలగి యిర్నాల్గు] దిక్కులు వువ్వుఁ గట్టించు
నలుఁగులు పొదిలోన నిలుపకున్న
మిసమిస మనుగండు మీను టెక్కెముతోడఁ
జిగురెల్లి సీడలఁ దగులకున్న

గీ. [మూన యను] మానినీజన మానహరణ
[చాతురీ సార] సౌభాగ్య శంబరారి
యనఁగఁ జూపట్టె భూమిదేవాత్మజుండు
నాలుగంచుల నవమావసంబునందు. 119

చ. చతురామ్నాయ విహారవుల్ మఱచి శాస్త్రక్రీడ చాలించె మా
నితపౌరాణిక వాక్యసంశ్రవణమున్ నిర్ఘాతముం జేసె శ్రీ
సుతవాత్స్యాయనకూచిమారమతముల్ చూచెన్ గులాచార సం
గతికిన్ దూరముచేసె నెమ్మనము దుష్కర్ముండు పాఱుండొగిన్.

సీ. నెరవెండ్రుకలు దువ్వి నిలువుకొప్పు ఘటించి
కుసుమదామము మీఁదఁ గుస్తరించి
నుదుట గంధవుఁజుక్క నూల్కొల్పి సీలాల
పోగంట్లు చెవిఁజోయిఁ బొందుపఱిచి
తరలమై బంగారు తాయెత్తుగల ముత్తె
ములపేరు పేరురంబున ధరించి
కటిఁ దాళిగోఁగాము కడచుంగుదరఁజీర
పట్టుదట్టీ ద్రిండుగట్టి నడుమ

గీ. కేల దాఁపలి చిటికెన వ్రేలియందు
నలఁతి పగడాల యుంగర మనువుకొలిపి
గారవంబీని కలికి సింగార మొదవ
నారజంబుగఁ జరియించు నతఁడు మఱియు. 121

ఉ. గౌరీశ మహోగ్రుపైఁ గరము పొందగఁజేసి కరంబు ప్రేమయు నం
బాళిగ లోలి మెట్టి కరపద్మము ద్రొక్కి రిచెందు మాటికిన్
చేరక గౌరవిూటుదు నవీనవఖాంత విలాస లక్ష్మితోఁ
గూగిన మేను వమ్ముకొనఁ గ్రుమ్మరుచుండు నతండు వీథులన్. 122

శా. క్రాలుం గన్నులనిగ్గు క్రొమ్ముఱుఁగు బింకంబుల్ దువాళింప నీ
లాలోలాలక కాంతి తుమ్మెదలచాయం జాయనం బూర్ణినూ
త్రాశేయాంశువిఁబోలుముద్దుమొగ మొప్పన్ మాగునట్ దారుణం
గేలింబెట్టు మదేభ గామినులతోఁ గ్రీడించువాఁ డిమ్ములన్. 123

సీ. వాద మన్నను మదియందుఁ బాదుకొల్పఁ
బరధనం బన్న నవహరింపంగఁ గోరు
సజ్జముల [యన్న నా ధనంబ]ందకేయు
బ్రహ్మవిద్యా విదూరుఁడై బ్రాహ్మణుండు. 124

ఆ. గమియుఁ జూచిన తంగేటికరణి సకల
భూషణాంచిత గాత్రియై పొలుపు మిగులు
చంద్రకళఁ గూడి సంసార చ[తుర సుఖము
పొందగాంక్షింప] దతఁడు దుర్బుద్ధి యగుట. 125

సీ. మానాసిన మూత్రంబు లరోజాతుఁ
గలికి కటారి కత్తెలుగఁ జేసి
కంజాకసఁ బరపూరషులపొం దెఱుంగని
సతుల పాతివ్రత్య సరణిఁ జెఱచి
గడన [illegible]
[illegible]
[illegible]
[illegible]

గీ. అర్యు లెఱిఁగినఁ గాదండు రనఁగ విధి ని
షేధముల యందుఁ గలిగినబోధ మొదలి
లజ్జచ[రితంబు గావీథులందుఁ దిరుగు]
పరమ కాముక ముఖ్యుఁడు ధరణిసురుఁడు. 126

సీ. కానఁ గన్నరంతానంబు గావున
నేఁ గా దనఁగ నోడు నంబ తనయు
వలదని వారింపఁ బల మొక్క సనుకంపఁ
దా నెఱుంగనియట్లు తండ్రి యుండు
[బరమ పాతివ్రత్య పరిచితాత్మ]యుఁగాన
నిల్లాలు పతిచేత కెదుర పెటద.
గుక్కిడి మే[పెంగడ] మితని దిద్దుద మంచుఁ
గోరి మిత్రులు బుద్ధిఁ గూర్ప రతన

గీ. బంధువు ల్వాని నిర్బంధపఱుప మనకు
నేమికారణ మని చెప్ప రింత యొత్తి
అన్ని తావుల [సము పేక్ష కగ్గమగుచు]
(నంతకం)తకుఁ బరచయ్యె నవనిసురుఁడు. 127

ఉ. అల్లది మేలదయ్యె మఱి యల్లది కానుక యంపె నాడు చే
నొల్లను దాని విత్తమును నొక్కటి మాపటి నిన్న పీటిలో
మెల్లన పోవఁ గంటి స[ది మిట్టనుచున్]బజనవ్యుఁ కో]న్నఁ బోఁ
బ్రల్లదుఁడై చరించుఁ జెఱుపాఱుఁడు మన్మథ గోచరాత్ముఁడై

సీ. పొటమరించిన పీటివిటుల యుల్కలు దీర్పఁ
బోరించుఁ దమతోన వారసతుల
పలుమాఱుఁ గోడిపుంజుల(ను బోరాడించుఁ)
గామశాస్త్ర ప్రసంగములు చేయు

నడిగించు మగనాంధ్ర సర్థంబు వెదచల్లి
కలవారి గృహములు గన్న పెట్టు
సాము సేయును బోటు చందంబు గనుఁగోర్క
కలికి బాగులు మీఱి నిలువు

గీ. సంధ్య వార్వఁడు వేల్వఁడు చర్చ సేయఁ
డాగమంబులఁ దీర్థంబులాడఁ డుచిత
తిథుల నుపవాస ముండఁడు శిష్యకాయ
చందములు దక్క భూసుర నందనుండు. 129

క. ఈ చందంబునఁ బరగై
నీచగతిం దిరుగునతని నిఖిల జనంబుల్
ఛీ ఛీ! యనఁ బోఁడఁగిరి యహహా
హా! చెడదే యశము కాఱియగు మూర్ఖునకున్. 130

ఉ. భవ్యుఁడు తద్గురుండు వరపాల గృహంబున మాన్యుఁడై సుధీ
సేవ్యగతిం దలిర్చుటఁ బ్రసిద్ధుఁడు కావున "బ్రాహ్మణో నహం
తవ్య" యటన్న నీతియు సతంబయి చెల్లుట నద్గురాత్ముఁ బా
పవ్యవసాయుఁ జంపుటకుఁ బౌరులు లోఁగుదు రేమిసేసినన్. 131

సీ. తగవు గాదని చెప్పెఁ దల్లి సద్బుద్ధులు
హేతు దృష్టాంతంబు తేర్పరించి
ధర్మ శాస్త్రముల యంతర్మర్మములు దెల్పి
వలదని వారించెఁ బెలుచఁ దండ్రి
కులమును వాసియుఁ గలవాఁడ వేలన్న
యని చేరి బోధించి రనుఁగు సఖులు
"సరివారు నవ్వఁ ద్రిమ్మరి వేటి కయ్యెదు
చాలింపు" మనిరి సజ్జనులు పెద్ద

గీ. లిట్లు తగువారు సన్మార్గ మెద్దియైన
వివరముగఁ దేటపఱిచిన వినఁ డతండు
హెచ్చి మూఁడవ పురుషార్థమే యిహంబుఁ
బరము నీఁజాలునది గాఁగఁ బదిలపఱిచి. 182

గీ. పిన్నవయసునఁ గడుఁ బెంచి పెరుఁగనిచ్చి
వంపలేరైరి సుతు వాలు వగ్గమైన
దల్లిదండ్రులు మొలకైన తఱిని జెట్టు
వంపఁబడుఁగాక హెచ్చిన వంపనగునె. 183

ఉ. ఆరయఁ బాలవంటికుల మాఱడిఁ బోవఁగనిచ్చి వీటిలో
నారజమై చరించు వసుధామరనందనుఁ దిట్టివారు నె
వ్వారును జేరికిం గొనక [వాడిన పూవులు బోలెఁ] జల్కఁగా
నీరసవృత్తిఁ జూచి రతినిందు్యఁడు వీఁడని యేవగింపుచున్. 184

క. కొడుకు దెసఁ గలుగు మచ్చిక
విడిచిరి దలిదండ్రు లాత్మ విసుగుచు నేలా
* విడువక యట్టు దినంగా
దొ[డగుడు శే విసము తొలఁగ దొసఁ]గు నరేంద్రా! 185

వ. ఇవ్విధంబున మదాలసుం డగు మదాలసుండు దన్నుం గాసున
కైనం గొననినారలగుటఁ జుట్టంబులఁ బుట్టినవారలఁ బరిత్యజించి
దేశాంతరంబు వోవం జిం[తించి యొక్కకన్నాఁడు] 186

ఉ. ఒక్కటఁ బిక్కటిల్లి యిరులో యన నో యనుసడ్డి రేయిఁ జెం
పెక్కిన తెంపువం బురి మహేశ్వరధామముఁ జొచ్చి విస్ఫుర
ద్రుక్క మనీయ రత్నపటులతోటి యనర్ఘ విభూషణావలుల్
పె[క్కస మూఁచు నిండి తరలింపఁగఁ] బోలనిబెట్టె నెట్టనన్. 187

పాఠాంతరము

విడువక [క]ట్టు దినంగాఁ
దొ[డఁగుదు రే వానిఁజూడ దొ]సఁగు నరేంద్రా.

క. కాఁగాదు దేవధన ముని
లోఁగక లాగించి యడవిలోఁ జెరువునఁ గా
రేఁగులుఁ దంగేళ్ళుఁగ నతఁ
డేఁగెం దనచొప్పు పౌరు లెఱుఁగకయుండన్. 133

చ. మునుగొని జన్మభూమి విడిపోయిన పోక నరణ్యసీమలోఁ
గనియెను బ్రాహ్మణబ్రువుఁడు కాంచన నిర్మిత కేలిశైలము న్
దినకర చుంబి కేతు మణిదీప్తి విశాలముఁ బూర్ణచంద్రమో
వినిమయము సౌభాగ్యయావత నవీన ముఖాబ్జముఁ గన్య(కుబ్జమున్.)

ఉ. [భూరి విచిత్ర]వస్తువుల పుట్టిన యిల్లగు నమ్మహాపురం
బారయ గూఢమార్గమున నల్లన చొచ్చి ధనద్రవ్య నొక్క-చో
హారు వశంబుసేసికొని యాతని చేతికి సొమ్ము దాఁపఁగాఁ
జేరికయిచ్చి సాత్త్వికుల చిహ్నములతో [నతఁడుండె నిమ్ముగన్.]

ఉ. మానితశీల సజ్జనుని మాడ్కి మహీసురుఁ డవ్వురంబులో
మానవపంక్తితోఁ గలసి మచ్చికయై తలలోని నాల్కయై
ధీనిధి యాతఁడే యనఁగఁ దేఁకువఁ దేజము గాంచియుండెఁ బెం
పూనఁగఁ గొన్ని వాసరము .. ... తటన్. 141

క. ప్రాఁబడిన పిదప మటువక
తోఁబడియుం గిందు వారతోలాత్మలకుం
దాఁ బసిఁడిఁ బంపు విప్రుఁడు
తోఁ బుట్టిన వృత్తిగుణాము తోలఁగున యధిపా! 142

వ. అక్కాలంబున. 143

చ. (అనుపమమైనయు)త్సవమునం దొకసానికి బిడ్డయై విమో
హనరుచిరాంగి రెండు బదియైన సమంబుల ..ద్దులాసి శ్రో
వ్వన ఏలుకాని రాజ్యసుఖ సర్వసమృద్ధికిఁ బట్టుఁ గొమ్మునై
కనకల తా[భిధాన యొక కన్నియ] చెన్ను వహించె భూవరా,

మ. చరితం బామక శాకహాస్యములు శిక్షం గాంచె నీశాటుకున్
బదిలంబయ్యె సమస్త నాట్యకలనా పాండిత్య హేలన్ మదిన్
గదియించెన్ గరువంబు జాణతనమున్ గాంభీర్యమున్ సిగ్గునన్
బాదుకొనెన్ బాలిక కేళిరాజిత మరుత్పూర్ణేందు బింబాస్యయై. 145

ఉ. సానికులంబులోఁ గలసానుల కెల్ల నవావతంసమై
మానిని మాననీయ గుణమండన గొండికప్రాయ మొప్పఁగా
సానలఁ దేరినట్టి మరుశస్త్రము పోలె నిటాలి నారికిం
దేనెతిఁగెన్ విలాసరస దేవతయై తగ నాఁడునాఁటికిన్. 146

శా. ఆ కాంతామణి యిట్లు కాముక కటాక్షానంద నిర్వాహక
శ్రీకిం గూర్చిన విం(దు) నాఁబరఁగి రాజీవాక్షులుం దాను లిం
గాకారంబున నొప్పు తన్నగర రథ్యావాసు నాగేశ్వరా
ఖ్యాకున్ శంభు భజింప నేఁగె నొకనాఁ డత్యంత లీలాగతిన్ 147

సీ. కుసుమ గర్భంబైన కొప్పు నెత్తావుల
సొబగు దిక్కులఁ బర్వి చోడుముట్టఁ
చవల కటాక్షవీక్షణ విభ్రమంబులు
క్రొమ్మెఱుంగుల తళ్కుఁ గొనస్తరింప
మొలక చన్నులమీఁద మొలకలెత్తినకాంతి
వలిపపయ్యెదఁ బైఁడి వలువ సేయ
అడుగుఁ దమ్ముల తేటబెడఁగు మార్గమునకుఁ
గ్రొత్తలత్తుక చాయ హత్తుకొలుప

గీ. కలికిపలుకులఁ దేనియ లొలుక సలప
గతులు రాయంచ నడపులఁ బ్రతిఘటింప
ప్రాణసంయుక్త దర్పక బాణ మనఁగ
నాతి వేంచేసె శితికంఠునగరి కపుడు. 148

మ. పరఁగాంభోరుహ హంసకధ్వని వినాళస్వాంతులం జొక్కఁజే
యు రతిం బోలినమూర్తి విశ్వజనతాహ్లాదంబు వర్తింప న
ర్తకీరత్నము [వచ్చెఁ బండెమి]డి యంతం దిక్కులం గెల్చి
పరపద్వేషి సమంత్రశక్తి కొన యొప్పున్ గ్రమ్మరం జేరనాన్

పృథ్వి. ఘనత్కనక కుంభసంగతము చారుముక్తావళీ
పినద్ధమణితోరణ [వృత మనల్ప శిల్పాశ్రయం]బ
బసింద్ర ! మర్త్య నుపమాన వాద్యంబు నా
మనోజహరుధామ మమ్మహిళ చేరె హేలాగతిన్ 150

క. పొంకపు మెఱుఁగులు చూపులఁ
గలుపలు వలుకులను వజ్రకళికలు [మీసన్
బులకల వనలు]లు నెలకొన
నలికుంతల యంతఁ గాంచె నలితతలాక్షున్. 151

శా. జ్యోతీరూపము దివ్యలింగము త్రయీచూడామణిన్ లోకవి
ఖ్యాతున్ బాలిక నీలకుంతల సరోజాక్షుస్వల్ నయనస్వల్
(ప్రీతిన్ గన్నుల)లు మోడ్చుచున్ విలసన్నశ్రీ యొప్ప నాదేవుపై
గీతంబుల్ సొబగొందఁ బాడె రసము ల్గీల్కొల్పి తానంబులన్.

చ. కల మృదులస్వరంబుగల కంజదళాక్షులఁ గూడి పాడు న
ర్తకలికి యొ[య్యారి పాటలకుఁ గామునిరో]గియు మెచ్చ నాత్మలో
శిలలు గరంగఁ దర్వులను జేకుఱఁ బల్లవలక్ష్మి భక్తి పం
క్తులఁ గలజొమ్మలం గరము దూఁకొనె జీవిత మద్భుతంబుగన్.

ఉ. ఆసహాయంబునం [మధుమదాలసుఁడైన]మదాలసుండు లీ
లాసఖులైనవారు కడలన్ బరిహాసకథా ప్రసంగ వి
న్యాసము చూప వచ్చి బలజానసపాట [illegible] గంజిలన్
జేసినఁ బోక నిల్చె గుడిచేరువఁ గేలికురంగశాబమై. 154

చ. నిలిచి (యొకింతసేపు రమణీమణిఁ గాంచి) ముదంబు విస్మయం
బలమి మనంబులోఁ బెనఁగ సంగమునం బులకాంకురచ్ఛటల్
నెలకొనఁ దోన ఘర్మమును నిండఁగ సన్యములైన చేష్టితం
బుల నడలించి చిత్రకృతమూర్తియి నాఁ గనుపట్టె నెట్టనన్.

శా. (కామాంధుండయి) విప్రసూనుఁడు మహోత్కంఠాతిరేకంబులో
రామారత్నము పాటపెంబడిన సంరంభంబులోఁ జంద్రభృ
ద్ధామున్ బవ్వడు చొచ్చి కాంచె నచటన్ దారుణ్యలక్ష్మీ (లతా
రామంబున్ సరి) నాక్షి ప్రేక్షణసుధారాశిన్ రసావల్లభా! 156

ఉ. తారలలోని చంద్రకళ తమ్ములలోని మరాళి మల్లికా
వారములోని గంధఫలి వట్రువము త్రెవుఁ బేరఁగాని వి
స్ఫారమణీక (లాకయున వారల) లోపల నున్న కన్నియన్
గోరి నుతించె భానుతుఁడు గొబ్బునఁ జిత్తమున తత్తఱింపఁగన్.

క. సానిකుమారిక యగు న
మ్మానినిఁ బ్రియమాని నిశితమన్మథశరముల్
పైనాట నాటఁ జూచె మ
హానందరసాబ్ధి నోలలాడుచు నతఁడున్. 158

సీ. చీఁకటిగొనఁబోలు చికురవల్లరులలోఁ
గనుపట్టుచిమ్మచీఁకటులు వొదవ
జడనుగాఁబోలు నుజ్జ్వలచారువదనేందు
మండలామృతపూరమగ్న మగుచు
ఇఱుకునఁ బడఁబోలు మెఱుగారు పాలిండ్ల
దోయినందు కరంబు దూరఁబాఱి
ఆడుగుఁ జేరఁగఁబోలు నత్యంతగంభీర
నాభీరసస్సీమ నాడఁజొచ్చి

గీ. ఊరునితంబంబు వలగొన నరుగఁబోలు
త్రొక్కి జారంగఁబోలు నూరువుల వెంటఁ
దిరుగఁగా నేరదయ్యె భూసురకుమారు
చూడ్కి యెలనాఁగ చెలువంబు చూచినపుడు.

మ॥ అంతనింతయు నింపుసొంపున నంత కాహితుఁ గొల్పి మేల్
సంతసంబునఁ గూడి తోడివిశాలనేత్రలు దాను ది
గ్దంతి యానము మించుయానము గల్గి యింటికి నేఁగ వి
భ్రాంతి నెంతయుఁ బట్టి ధీనిధి వట్టి యిట్లను భూవరా.

ఉ. ఎవ్వతెయొక్కొ యీజలరుహేక్షణ దీనికి నామ మెద్దియో
యెవ్వని పుణ్య (వైభవమొ) యివ్వనితామణిఁ గూడఁగల్గుట
బువ్విలుకాని బారిఁ బడి పోవఁడె వాఁడు గర్భుఁడైనఁ బై
నివ్విధుబింబవక్త్ర హసితేందురుచుల్ గరువంబు చూపినన్.

చ. స్మరశరవిభ్రమంబు నవచంద్రకళావిభవంబుఁ బుష్ప వ
ల్లరిఁ గల తేట బంగరుసలాకవిశేషము క్రొమ్మెఱుంగు వి
స్ఫురణము నీ మృగాక్షి యయి పొల్పెసలారెడుఁ గాకయుండ
కరణి మదేభగామినులఁ గంటిమె యెచ్చటనైన వింటిమే.

క. అనుచున్ మోహావశాంబుధి
మునుఁగుచు మరుఁ డేయుబాణములఁ దూలుచు నొ
చ్చిన విప్రుఁ జూచి తత్సఖుఁ
డనియెన్ బరభావవేది యనువాఁ డంతన్.

ఉ. సానిదిగాన యీ (వికచసారసలో)చన పొంద దుర్లభం
బైనదిగా దిదెంతపని యన్నియుఁ జక్కనసేయువాఁడ లోఁ
బూనుము ధైర్య మిట్టియెడఁ బ్రొద్దిక నేఁటికిఁ బోయె నింట
బో నయమేది వట్టివెతఁ బొం(దఁగ నేటికి విప్ర) నందనా!

చ. అని పరభావవేది వసుధామరనందను నొక్కరీతిచే
మనము మగిడ్చి చంద్రధరుమందిరమున్ వెడలించి యింటికిన్
జను మని యాజడం బలికి చయ్యనఁ దాను యథేచ్ఛ నేఁగ నం
త నవనిదేవుఁ డు(జ్జ్వలమౌ దాని హొరంగుమ్రొ)దిందలంచుచున్.

గీ. ఉచితకృత్యంబులన్నియు నుజ్జగించి
మృదులశీతలశయ్యపై మేను వైచి
ప్రబలమన్మథశిఖిశిఖాగ్ని భర్త్స్యమాన
మానసుండయి పలుకు నిమ్మాడ్కి నధిప! 166

ఉ. పాటలగంధి నీకులుకుపాట నదేటికి వింటి విన్న స
ప్పాట మదీయధైర్యగుణపాటన మేల ఘటించె నింక ని
ప్పాటఁ బ్రసూనబాణశిఖఁ బ్రాణము నిల్వగ నెట్లు నేర్తు వ్యా
త్పాటవ మేది తూలుటయ పాటిలుఁగాక యనేకభంగులన్. 167

గీ. (జలజలోచన యీనాఁడు) చంద్ర(నిశిత)
బహుశరాఘాతములచేత బ్రదుకు గలిగె
నేని యర్థంబు లేరాని విచ్చియైనఁ,
బొందు గొనుకొందు నెట్లరవిందనయన. 168

సీ. గుడివెళ్ళకుండఁగఁ గుదియించి కొనకొంగు
పట్టి క్రిమ్మఱ (ముద్దు వెట్టనైతి)
(ఎదిరి నిలువ)రించి యుచ్చ్వకం బొనరించి
యించుక మాట లాడించ నైతి
చెలికత్తియలనైనఁ బిలిచి మీ యెలనాఁగ
తెఱఁ గెట్టిదో యని తెలియనైతి
మందయానముతోడ మఱలి యింటికిఁ బోవ
దిగ(దిగ వెంబడిఁ ద)గులనైతి

గీ. అకట యవ్వనము వాతప్పి హస్తగతని
ధాన మూరక పోనాడి మానసమున
వగచుచుండినఁ గార్యంబు వచ్చునేల
యసమశరుతూపులకు నగ్గమైతిఁ గాక !

చ. మఱిఁ బరభావవేది కడుమచ్చికవాఁడని నమ్మి మోసపో
యితి నతఁ డాప్తుఁడేని నను నేటికి నేఁటికి నింటి కేఁగు మిా
వెతవెత మానుమంచు నను పీడ్కొని తాఁ దనయింత నేఁగె
ల్లితరులబుద్ధిలోనఁ జరియించు విమూఢున కేటిసౌఖ్యముల్.

క. తెచ్చినవిత్తము వృథగాఁ
బుచ్చక యమ్మచ్చకంటిపొం దిఁకఁ గందున్
వెచ్చపడ వారవనితలు
వచ్చుటరయే యరుదె యెట్టివానికి నైనన్.

ఉ. అంచితలీల నొయ్యఁ గళ లంటి మనం బలరించి నేర్పుతోఁ
బంచశరాహవంబునకుఁ బైకొనఁజేయుడుఁ జొక్కి కించి దా
కుంచితనేత్రకోణ యయి గుబ్బచనుంగవ నాయురంబుఁ బొం
కించి సుఖించు నొక్క సుదతీతిలకం బొకనాఁడు వేడుకన్.

ఉ. ఏనొకవేళ గాఢరతి నేత్రలు లోపల దస్సి దూలినన్
మానితచూతపల్లవ సమానగుణాధరసంభవామృతం
బానఁగ నిచ్చుచుం గలయ నప్పదియుఁగా మది సూలుకొల్పు స
మ్మానవతీలలామఁ దగుమచ్చిక నెన్నఁడు గారవించెదన్. 1

సీ. క్రొత్తనీలపురంగు గాదనఁ జేసి చెలంగు
కమనీయకుటిలాలకములతోడ
సంపూర్ణశశితేటచాయఁ జా యనుమాట
మొలపించునిద్దంపుమోముతోడ

హేమకుంభవిభూతిమెఱ్ఱించినరీతి
తోడికొనవచన్నుదోయితోడ
చిగురుటాకులమేలు చిన్నవుచ్చఁగఁజాలు
మోహనంబగు చిన్నిమోవితోడ

గీ. పులినతలవిభ్రమము పూన్కిఁ గెలుచునిక్క
జాలు దళుకొత్తుజఘనమండలముతోడ
వలనుమిగిలిన భాగ్యదేవతయుఁ బోలె
మెఱఁగు కలకంఠి నెన్నఁడు గలుతు నొక్కొ! 174

సీ. వకుళపున్నాగచంపకపాటలావనీ
కుహావాటికలఁ గలవిహరణంబు
కలహంసకులపక్షచలితవీచీఘటా
కులసరోవరముల జలకమాట
అమృతనిష్యందమోహనచంద్రికాధౌత
మానితహర్మ్యంబులోని యునికి
కమలరాగోపలఘటితనూతన కేలి
శైలకూటములపై వ్రాలుకడఁక

గీ. విరులు సొమ్ములు పూఁత ఒంబరము లమిత
భక్ష్యభోజ్యాదు లొనరినవనుల నెల్ల
నింపు సమకొల్పు తనవల్పునిందువదనఁ
గలసి వర్తింపలేకున్న నిలువు సున్న. 175

ఉ. అను సమయంబునందుఁ గమలాప్తుఁడు లోచనగోచరాత్ముఁడై
వననిధినాథుదిక్కునకు వ్రాలె సమస్త దిశాంతరంబులన్
గనకము పూసినట్టిక్రియఁ గాఁగఁగవచ్చెఁ దదంశురక్తిమన్
వనరుహలక్ష్మి కైరవవనంబులకుం జనెఁ దోడుతోడుతన్. 176

సీ. ఈషద్వికుంచితాశేషపత్త్రసరోజ
జఠరనిర్యత్పుష్పంధయంబు
నీడజప్రమోన్ముఖనిర్భరజవఖగ
స్పష్టకోలాహలాశ్లిష్టదిశము
భావికారాగణప్రతిమల్లమల్లికా
మోద మోదితమాన వాదికంబు
చక్రవాకస్వాంతసాంద్రశోకానల
సంవర్ధనక్రియాసాధుధేని

గీ. కాంతివిస్మేరముఖసరఃకైరవంబు
నీలిమావృతసకలావనీతలంబు
ప్రకటసంధ్యాసమాధిముద్రాహ్మణంబుఁ
జాలఁజూపట్టె పశ్చిమసంధ్య యపుడు. 1

సీ. కాలకాముకుఁడు దిక్కాంతలపైఁ జల్లు
వలుదకప్పురపుఁబల్కులో యనంగఁ
జరమసంధ్యానాట్యచలదీశవటుజటా
గళితగంగాఫేనకణము లనఁగ
నాకాశమండలం బనుమధూకంబునఁ
బుట్టిన నవకంపుఁబూవు లనఁగ
రాజు రాకను నిశారమణి కెఱిగింప
వచ్చు పెంచినవారువంబు లనఁగ

గీ. భావినక్షత్రవల్లభప్రకట బహుళ
భరితసత్కీర్తి చంద్రికాంకురము లనఁగఁ
బరగి జగ దేకకళ్యాణ పదవిలాస
కరములై యొప్పెఁ దారకోత్కరము లపుడు. 17

సీ. [కైరవు కాముక కాముకీ చిత్తముల]యందుఁ
జిగురుఁగై దువుజోదు (చే)రఁబడియె
మూఁకలుగట్టి యిమ్ముల మృగంబులు లేఁత
పచ్చికపట్టులఁ బవ్వళించె
వసుధమీఁదికి మిన్ను వ్రాలెనో యనఁ జెన్ను
దరుకొత్తఁ జీఁకటి దట్టమయ్యె
దశదిశాంత[ముల మొత్తము దైన్యభావంబు]
వారి పేతిహూతులయందు విడిసె

గీ. జారులకు మోదసంవర్తి చాలకొదవె
చోరసంచారమున కెల్లఁ జోటుగలిగెఁ
జరమపాథోనిధానవిశ్చలతరంగ
సంగమంబున కినమూర్తి జాఱుటయును. 179

చ. కలువలుపొందు తామరలగాము నిశాసతికేవగజ్జ తా
రలగమికాఁడు వెన్నెలకరాటము చీఁకటివిచ్చుమొగ్గ చ
ల్వలగని చక్రవాకులతలంకు వియోగులపాలిజాలి వే
ల్పులకఱ వెల్లఁదీర్చుటకు(బువ్వము)చంద్రుఁడు దోఁచెఁ బూర్ణుఁడన్

చ. ప్రమదముతోడ నస్తమితభానునివేషముఁ దాల్చి రాగ వి
భ్రమ మొనగూడఁ జంద్రుఁడు కరంబుల నంటినఁ జల్వఁ దాఁకి రో
కమలిని మోముపంచె నది గన్గొ[ని పక్కునఁదాను] నవ్వెలోఁ
గుముదిని దాన సిగ్గుపడి గొబ్బున వెల్వెలనయ్యె నాతఁడున్. 181

గీ. ఉదయరాగవిభూతి పయోజనూతిఁ
బిదప నొదవినవెన్నెల మదనదహను
మేనఁ దలుకొత్తుకప్పున దానవారిఁ
బోలి చూపట్టె నంత సంభోజవైరి. 182

చ. హరిహరిదంబుజాక్షి నిటలాంచితచందనబిందువో యనన్
గరము దలిర్చెఁ జందురుఁడు కవ్వాను జూడఁగనొప్పెఁ దత్సర
త్పరిమళలాభలోభవరిపారవళంపదచి త్రవృత్తియై
తిరముగ (వ్రాలి)యున్న యెలదేఁటియుపోలె జగంబు మెచ్చఁగ

చ. వలపులరాచవారికిని వత్స్యుఁడు చల్లనిమేనివాఁడు క
ల్వలచెలికాఁడు నైన యుడువల్లభజారుఁడు ప్రేమ యామినీ
కులట ముసుంగుగాఁగ నొనగూర్చిన నల్లనిచీర మేఁకిన్
దొలఁగఁగఁ దీసినాఁ బరగి తూలెఁ దమంబు దిగంతరంబులన్

మ. ప్రచురధ్వాంతమదేభపాకలము చక్రస్వాంతశోకాగ్నిధా
య్య చకోరీకులజీవనౌషధము శౌరానందకందంబు వ
ద్మచరశ్రీభరపక్ష్యతోహరము కందర్ప త్రిలోకీజిగీ
షచరప్రక్రియ వర్వె వెన్నెల నిశాచంద్రాననాహాసమై

సీ. సకలదిక్కాంత లొమ్మిక వసంతము చల్లు
కొవఁ గ్రమ్ము చందనక్షోద మనగ
నాకాశసిద్ధదేహంబునఁ బూసిన
నూతనస్నిగ్ధభూతి యనఁగ
రాజు నిశారాజ్యరతి మంగళాభిషే
కంబునఁ దొరగు గంగాంబు వనఁగ
కాలధీవరుఁ డంధకారమీనంబుల
సంగ్రహింపఁగ వైచుజాల మనఁగ

గీ. కడఁక రేచాప మైనిండఁ గప్పుకొన్న
జిలుఁగుబాళంపు వలినంపుఁ జేలయనఁగఁ
దగి చకోరంబులకు నామెతలు ఘటించి
వెలఁది వెన్నెల గలయంగఁ దొలుకరించె. 186

వ. ఇట్లు సకలలోచనానందకరుండగు నిశాకరుండు మృగమదమకర, పత్త్రాభిరామం బగు సుత్రామదిశాకుశేశయగంధికపోలఫలకంబు నం(బోలెనీలరేఖాకలితాంత రాలుండై నభోమండలంబు నలంక రించి కలువలకుంజలువయుఁ, గైరవంబులకు విహారంబును, జకోరంబు లకు విశారంబును, నిందుకాంతంబులకు నిష్యందంబును, చక్క లకుఁ జక్కఁదనంబును, దిక్కులకుఁ జల్లదనంబును బంకజంబులకుఁ గొంక యుఁ బాంథులకు నంధకారంబును, దమంబునకు భ్రమంబును, జాట చ్చరులకు వెచ్చయుఁ, జక్రవాకంబులకు విక్రియయు నెలకొల్పి యనన్యదుర్లభంబగు విభా (విభవంబున వెలసి)యుండె నవ్వ డవ్విప్రుండు విప్రయోగవ్యథాదూయమానమానసుండై వేఁడి వెన్నెలం బొక్కి యుక్కడలి యొక్కరమణీయస్థలంబునఁ గనక లతం దలంచి యంతర్గతంబున నింతింపం దొడం(గె.) 187

ఉ. (ఓమొలనాఁగ!) నాకు నిలుపోవనితావము నూలుకొల్పి నీ
వేమొడ నున్న దానవు! మదేతదవస్థ హరించి చక్కఁగాఁ
జేయుట నీదుపాలన వసించుట యించు కెఱుంగవైతి వ
యొయ్యో! యిగురాకుఁబోఁడులు దయాదయ (యింతయు లేనివారలే!

ఉ. ఈపికరాజి యీశుకయు లీకళికాంతులు నీసుధావృథు
శ్రీపరిపక్వచంద్రికలచల్వయు లీపులిపోతరుఝంకృతుల్
కోపపదంగజాతశరఘోరనిపాతముఁ గూడి నాకు హృ
త్తాపముఁ జేయుచుండె నిఁకఁ దాళఁగఁజాలను గావు మీ మొదన్.

చ. జలగుహాగంధి! నీవదనసన్నిధి వెన్నిధి, నీమనోహరా
త్యలసకటాక్షవీక్షణవిహారము హారము, నీసుధామిళ
త్కలమృదువాక్యవైఖరులగర్వము పర్వము, నీకపోల ని
స్తులకళచాల్మి కల్మి, యయితోఁ జెడు నా కిఁక నెన్నిరీతులన్ 190

సీ. మదిరాక్షి! నీముద్దుమాట లాలించిన
పారఁబట్టెను పికస్ఫారరమణి
మెలనాఁగ! నీముఖం బింత చూచినమాత్ర
వెలవెలచేయనే విధువిభూతి
హరిమధ్య! నీవదనానిలంబులు గ్రోలి
కలఁచి తూలించనే కమ్మగాడ్పు
కొమ్మ! నీకమ్మని కెమ్మోవిఁ జుంబించి
చిదిమివైవనె మావిచిగురుటాకు

గీ. మత్తగజయాన! నీ మేను హత్తియుంచి
పెలుచ నాకులవఱుపనే యులరుఁదీవ
నీయుపేక్షణ నా కింత నిబిడితాప
మానవలసె వివేకంబు మానవలసె. 19

గీ. అనుచు నసమాశుగాశుగాహతుఁ జేసి
చిత్త మెరియంగ వెన్నెలచిచ్చు సెగలఁ
గ్రాఁగునిత్రున కళకల్పకల్ప మగుచుఁ
గడచె నా రేయి యంతటఁ బొడిచె నినుఁడు. 192

గీ. దినముఖోచిత కృత్యముల్ దీర్చి యంత
వచ్చి వరభావవేది భావజశరాగ్ని
నవశుఁడై యున్నసఖుఁ జూచి యాత్మ నులికి
యతని మెల్లనఁ దెలిపి యూరార్చి పలికె 193

క. బాలికలగు తెలిగన్నుల
బాలికకై యింత వంత బడఁగ నేలా?
తూలి కడువైభవంబుల
కేలిక వీఁకఁ గమ్మ నిన్ను నింతిని గూర్తున్. 194

మ. పలుకం బాఱకుమీ సుధాంశురుచికిన్ భ్రాంతంబు గానీకు మీ
తలఁపు న్మందసమీరణంబునకు వంత న్మాలకుం బోకు మీ
యలరుందావికి నింక నోధరణిదేవావత్య! నాసత్య మా
కలకంఠిన్ నినుఁ గూర్తు నేర్తు మరలం గాలింతుఁ గామోద్ధతిన్.

చ. అన విని బాష్పధారలు నిజాననచంద్రునియందు మంచు రూ
పునఁ బొడగట్ట భూమిసురపుత్త్రికుఁ డున్నరుమంచు వెచ్చ నూ
ర్చి నిజసఖున్ మనోభిమతసిద్ధికరున్ ఘనసారశీతలున్
గని కడు దీనుఁడై పలికె గద్గదికావిలకంఠనాళుఁడై 196

ఉ. కాముని బారిఁ ద్రోచి నను గామినిఁ గూర్పక పోయి తక్కటా!
యేమనువాఁడ విన్ను సఖ! యేమనువాఁడను! విప్రయోగదుః
ఖామితతీవ్రవేదనల నందు మచేతదవస్థ యొక్కరుం
జేమియెఱుంగు! విశ్వపతి యీశ్వరుఁ డాత్మవిదుండు దక్కఁగన్.

సీ. కర్ణనూచిక యయ్యెఁ గలకంఠవరకుహూ
కారమహోదారకలకలంబు
సంతాపకర మయ్యెఁ జంద్రాననాకరా
బ్జాలోలతాలవృంతానిలంబు
గ్రీష్మోద్గమం బయ్యెఁ గృతగర్వయామినీ
రమణసుధాపూర్ణవిమలకాంతి
విభ్రాంతిపద మయ్యె వికసితప్రసవాస
వామోదవారివిహారకలన

గీ. ఏమి సేయుదు! నాకింక నిందువదన
వదనపద్మావలోకనవ్యాప్తి లేమి
వామలోచనఁ గూర్చి నావంకఁ జేర్చి
యుట్టిపెత మాన్పి ప్రీతిఁ జేపట్టు సఖుడ! 198

చ. అనవుడు నట్లకాక మన కన్నిటికిన్ శివుఁ డున్నవాఁడు నీ
వని ఫలియించు నింత వెతఁబట్టకు భూసుర యంచు మిత్రు వీ
డ్కొని పరభావవేది యనుకూలము లౌ శుభ(సూచకంబులన్)
గని మది నుబ్బుచుం జనియె గ్రక్కునఁ దత్పురి వేశ్యవాటికిన్ 199

వ ఇట్లు ముందట. 200

మ. శతమన్యుప్రదరాననోపమరాజత్తోరణం బంగనా
కృతగాంధర్వవిశేషగుంభితము లక్ష్మీపుండరీకాక్షవ
(ర్వతజాళంధరవాజ్మ)రాళరథరూపవ్యాప్త చిత్రింబు పో
షితపారావతముఖ్యకేళిఖగమున్ జేటీసమాకీర్ణమున్. 201

చ. విలసనవద్వితీవిటము విస్ఫుటమంగళసంగతంబు ని
ర్మలశశికాంతకుడ్యము చ(మత్కృతిమత్కృతి ధూర్తచేటికా)
తిలకము నైనవారసుదతీగృహ మొక్కెడ గాంచె నాత్మలో
వలఁ గడు విస్మయంబు గనుపట్ట మదాలసుచుట్ట మయ్యెడన్. 202

క. ఆ మందిరంబు కనకల
తామందిర మగుట నిలిచి తద్దయు...
.....దువ కభిముఖుఁ
డై మెల్లన నడవఁ దొడఁగె నతఁ డిం పలరన్. 203

గీ. ఏమి సేయుచున్నవా రింటివారు
వచ్చితిమి మేము చుట్టాల మిచ్చటికిని
ననుచుఁ దరహాసితాననుం డగుచుఁ జొచ్చె
నంత నాతండు తద్గృహాభ్యంతరంబు 204

సీ. పగలు రాతిరి సేయఁ బరగంగ రాతిరి
పగలుసేయఁగ గాడ్పుఁ దగిలి పట్ట

నివ్వాళ లాడిఁగట్ట నెఱసందుగలిగిన
సావడి కోట్టంబు చంకఁ బెట్ట
మున్నీరు దెగనీఁద మన్ను మిన్నును గూర్ప
(మంచును గొలువ ధూమంబు) దివియఁ
గన్నుండఁగా లోనిగనుపావ వెడలింప
బిట్టు శేషాహి వాకట్టు గట్ట

గీ. ఊతఁ దైలంబు పుట్టింపఁ జేతిలోన
సకలజగములు నొక్కట సవదరింపఁ
జాలి యేపారిద్దు విటులకు జాలి యొసఁగు
కనకలతమాత మాయాప్రకారభూత. 205

చ. పరగఁగ నెల్లవారు విటభల్లిక యంచుఁ దలంప వీటిలోఁ
జిరముగ నెన్నికం గనినచేడియ లంజియతల్లి యిట్లు మం
దిరమునుగూర్చి వచ్చిన సుధీమణినందనమిత్రు గారవం
బరుదుగ నాసనాదుల ముదన్వితుఁగా నొనరించె వెండియున్. 206

క. పాటలగంధులుఁ దగఁ బరి
పాటిం బాటీరచర్చ పై నెఱి నలఁదన్
జేటిక (తనచే నొసఁగిన
పీటిక) గొని యిచ్చె యతని వినుమని పల్కెన్. 207

ఉ. మన్నన నామయందలగు మంజులవాణికిఁ జుట్టమైన చి
ట్టన్నమభట్టునందనుఁడ వల్లుఁడ వారయ నావి నాకు నీ
వెన్నఁడు మాగృహంబునకు నేటికి రావిదె నీకు వింతయే
పిన్నవు గాన కూరుములపెంపుఁ దలంపవుగాక ధీమురా! 208

క. వానకునో వఱపునకో
పూనిక నీరాక వింతపొడమెన్ నాపై

సూనెనె యున్నాళకు నీ
మానసమునఁ గొంతకూర్మి మంచిద యయ్యెన్.

చ. తరతర మెన్నిమైన మరదండ్లకు సొమ్ములు పెట్టనోడి లో
భరతినొ యిందు రావు హృదయంబున గ్రాసము గల్గియుండు
వ్వారిమది వేసరింపము భవజ్జనయిత్రికి నేల భీతి లోఁ
బారయుఁగ బెద్దవారిక్రియఁ బొం దొనరింపుము నీవు మావం

గీ. ఓడగట్టినదూలమై యుండవలయు
మీకు మాకును నెనరైన మిత్రభావ
మింటికిన్ వచ్చుచుం బోవు చుంట మేలు
నీకు మే మెంతవారము నీతి దెలుప.

క. చేయుం జేయుఁగఁ బొం దగు
పాయం బాయంగ నడలు బాంధవ మెందున్
మీయన్నగారికై వడి
మాయుండులఁబొందు నిలువుమా విప్రవరా!

క. నా విని మానసమున మో
దావేశము నివ్వటిల్ల ధ... ...మిత్రుం
డావెలఁదితోడ నిట్లను
ప్రావీణ్యవిలాససరసభణితులు చెలఁగన్.

క. ఇంటికి వచ్చిన జట్టము
లింటికి రాకున్నఁ బరులె! మొనసిన మొదలో
నంటిన యచ్చిక గల్గినఁ
గంటం గనుగొంట కేమి! (కమలద)ళాక్షీ! 2

చ. అది యటులుండనిమ్ము కమలాననః నీప్రియవృత్తి జవ్వనం
బాదవి విలాసరంపదల నుజ్జ్వలమై విలసిల్లు రేఖ చూ
చెద నని వచ్చితిన్ బిదపఁ జెప్పెద నొక్కరహస్య మన్నియున్
(కొదువ కొఱంత) లేక నరుకూరెడు నీమదిఁ బర్వియుండినన్. 215

క. శాతోదరి నీకూఁతుం
జాతము రప్పింపు మనుఁడు సుదతియుఁ బుత్త్రిన్
దో తెచ్చి యంకపీఠిఁ
జేతోమోదమున నిల్పి చెన్న (లరారన్) 216

సీ. (కలికి బంగరుబొమ్మ కందర్పబాణంబు
మొలక మెఱుంగు వెన్నెలలనిగ్గు
వగడంపుఁదీఁగె సంపంగిక్రొన్ననచిన్ని
హరిణాంకు రేఖ కప్పురమునిరము
జాతిరత్నకలాక సాకారమధులక్ష్మి
(రతనాలజిగితేట) అతనురాణి
పెంచినచిల్క జీవాంచితాలేఖ్యంబు
కస్తూరినిగరంబు కళలకరువు

గీ. నగఁగ గమనీయమహిత మోహనవిలాస
భాసమానాంగి యగుకూఁతుఁ బట్టిచూపి
వలుకు బలుతియ్య మింపులు గులుకునట్లు
(వేశ్యముదివేశ్య)వర భావవేదితోడ.

గీ. నీకు నాతోడును మ్మవనీసురేంద్ర !
మెచ్చు మిరింగఁదలంచిన మృదునిధాన
నిజము చెప్పుము మత్పుత్త్రి నీలవేణి
నవతు పూఁబోఁడి గలదె యుజ్జగమునందు.

ఉ. (చక్క)నివానిఁగా వయసుచాలినవానినిగా బ్రదాతగా
తక్కనివానిఁగా విటులధర్మ మెఱింగినవానిఁగా సిరిం
బెక్కవవానిఁగా సొబగుఁ బేరును బెంపును గల్గువానిఁగా
నొక్కనిఁ జూడుమీ యరసి యుగ్మలి కన్నెతనంబు విడ్వఁగన్.

ఆ. ఎడ్రగి వసితనంబు (బ్రిదిలిన నా)మైన
తగవు గాదు నిల్పఁ దలిరుఁబోండ్ల
నట్లుగాన దీని కనుకూలుఁడగు నొక్క
విటశిఖావతంసు వెదకు మీవు. 220

శా. నేపాళేంద్రుఁడు మాళవేశ్వరుఁ డవంతిస్వామియున్ మున్నుగా
భూపాలోత్తము (లెందరేని ధన మింపుం బెం)పు దీపింపఁ దా
రీవద్మానన కిచ్చి పొందు గొనుకో నేమేమొ యంచున్నవా
రావృథ్వీపతు లిచ్చునీవి బెగ నా కాకాంక్ష లే దింతయున్, 221

క. మనసును మర్మంబు నెఱిం
గినవానికిఁ దగినవానికిని బొందుగ నీ
వనజాననఁ జేసెద నే
నని నాయున్నతి తలంతు నవనీదేవా! 222

వ. అనవుడు నిది యతని చిలికానిమనోరథంబునకు ఫలకాలం
బని యమ్మహీదేవుం డా వేశ్యమాతకు నిట్లనియె 223

గీ. మంచిపని సేసితివి నీవు మహీవసుతుల
తోడిజడ్డుకుఁ జొఱరమో తోయజాక్షి!
మనము సంసారులము గాన మనకుఁ దగిన
వారితోడను బొందు భావ్యంబు చేయు. 224

మ. ఒకఁ డున్నాఁడు మదీయబాంధవుఁడు సూర్యుం డెల్లచోఁ బల్లవుల్
సకలానంగకళారహస్యవిదుఁ డీజాండంబు యంచున్ జనుల్
ప్రకటింపన్ భవదాత్మజాతుఁ డగుచున్ భామా యితం డీను బు
చ్చుకొ సామర్థ్యము గల్గుఁ జేయ సుఖకార్యున్ నీకు నైశ్వర్యముల్

చ. అనవుడు నింతి యట్లనియె నట్టిదయేని ధరానిలింప! నీ
వనినరసజ్ఞతో సరసిజాననఁ గూర్చుము మాకు వచ్చె వ
ర్తనములనెల్ల నిచ్చి యుచితజ్ఞత నప్పుడు నియ్యకోలు మైఁ
జనియె నతండు విస్మయము సంతసముం దద యున్న పాలికిన్. 226

క. చని తనపోయినయంతయు
వినిపింపఁ బ్రమోదవార్ధివీచులలోనన్
మునిఁగి మదాలసుఁ డాలిం
గనమున సఖు గారవించి కడు సగ్గించెన్. 227

సీ. పోఁగ నీగతి మదాలసుచేతఁ గూర్మి సం
భావితుం డయి పరభావవేది
తదనుమతంబునఁ దపనీయరత్నప
త్త్రము లాదిగాఁ బదార్థము లసంఖ్య
ములు సానిజననికిఁ దలఁపుకోరికకుంటు
నినుమడిగా నిచ్చి కనకరత్న
సంబంధమునుబోలె సరసులు గొనియాడ
ఘటియించెఁ జెలికానిఁ గనకలతను

గీ. కుసుమనల్లరి నలదేఁటఁ గూర్పుమలఁతు
వసుకైవడి నంత నాగ్రహమ్మగుగు
మన్మథాద్వైతసుఖవార్ధిమజ్జనమునఁ
దోఁగి పరితాపమంటకుండఁ దొలఁగఁ జేసె. 228

చ. ఉడుగని కామతంత్రముల నూని మనోజ్ఞము వల్లవింపఁగాఁ
గడఁగి విశాలశోభవతికై వసి మత్తమరాళి కాతతిం
బుడికెడు రాజహంసవతిపోల్కి పదాలసుఁ దమ్ర్మగాత్రితో
నొడఁబడియుండె సంతతము నొందు తెఱంగుల నుజ్జగింపుచున్. 19

గీ. మాడ లన్నను మాడలు మణివిభూష
ణంబు లన్నను మణిభూషణంబు లెలమి
వలయువస్తువు లెల్లఁ గై వసము సేయు
సానితల్లికి నవ్విప్రసూనుఁ డిట్లు. 20

క. భజనచెడి దానిపొత్తున
భుజియించెను మధువుఁ ద్రావెఁ బొల యుంటె వెసన్
త్యజియించెఁ దగిననడవడి
కుజనుండై ధరణిసురుఁడు కుత్సితబుద్ధిన్. 21

ఉ. పాటలభంగశోభిమధుపానవశుం డయి చొక్కి మిక్కిలిం
బాటవ మేది భూసురుఁడు పాటలగంధికిఁ జిక్కి కాటికల్
హాటకముల్ మణుల్ గలపదార్థము లన్నియు నప్పగించె వే
(యేటికి మోహవార్ధి వశమే) తరియింపఁగ నెట్టివారికిన్ ? 22

సీ. పతితునిఁ బొందు పాపము చుట్టు నని రోసి
ప్రాణబంధువు లెల్లఁ బాసి చనిరి
మెట్టినిద్యలయందుఁ బట్టిచూడఁగ లేమి
యడుగునే దొరయును బుడుకఁ దర్థ
మింతి(బందుగు లెల్ల నితఁ డపాత్రుం డంచుఁ)
గైకొనరై రొక్కగవ్వకైన
నత్యంబు చాలనిచపలుండు వీఁడంచు
వెచ్చంబు వెట్టంగ వెఱచె బచ్చు

గీ. వలపు గలిగియు జనయిత్రివలన వెఱచి
కనకలత దక్క మాఱు మగంబు వెట్టి
నీ తెఱంగునఁ జెడఁగాని (యింతపుణ్య
కర్మసం)స్కార మతనికిఁ గలుగదయ్యె, 233

సీ. మఱియు ముచ్చిలించి తెచ్చినయర్థ మంతయు
వస్త్రములు వెచ్చమైనకతన
మనము నిల్వక పోయి మగువపొత్తునఁ దిన్నఁ
గని తన్ను జనులు గైకొననికతన
(తనకష్టసుఖములఁ గను)చుట్ట మెవ్వఁడు
మాఱుగ నెచ్చోట లేనికతన
మున్నతభోగంబు లన్నాళ్లఁ గల్గి బి
ట్టొకసారి నవియెల్ల నుడుగుకతన

గీ. ప్రాణపదమైన మొలనాఁగఁ బాయుకతన
తొంటితేజంబు నుఱవేది (దుఃఖ మగుచుఁ)
బురములోపల వసియింప వెరవుమాలి
యరిగె నెందైన నాబ్రాహ్మణాధముండు. 234

క. ఈచందంబునఁ జని యా
నీచాత్ముఁడు నొక్కచోట నిలిచి మనములోఁ
జూచును విత్తార్జన మె
ట్లుచేయుటొ యేమిభంగి నగునో యనుచున్, 235

చ. వసమరి విత్తహీనుఁడగువాఁడును బ్రాణము లేనివాఁడు ధా
త్రి సమలుగాఁగ నన్నుదురు ధీనిధు లట్లగు గాన నాకు వె
క్కసముగ విత్తమేకరణిఁ గల్గెడిఁ బ్రాణముపోలె దాన నా
వశమునఁ జేయునొక్క ప్రియభామిని యావమనోజ్ఞకామినిన్,

గీ. కనక మార్జింతు సెన్ని మార్గముల నైనఁ
కనక మార్జించుకొన కొందుఁ / కలతను
కనకలక్ష్మి గూడ నీకు బు కపగకుని
వేయ సేటికి విభగతీవిభుండఁ గాన.

శా. ఆవింధ్యాచలపార్శ్వపట్టణము లత్యంతంబు నానాధన
శ్రీవాసంబుల నాఁగ విందుము జనశ్రేణుల్ ప్రశంసింప చే
చే వేగం జని తద్ధరాస్థలము పృథ్వీపాలకాగారము లో
ప్రావీణ్యంబునఁ గన్నపెట్టి సకలార్థవ్రాతముల్ దెచ్చెదన్.

క. కఠియును గత్తియు నాచే
పడ నుండిన సోని పద్మభవునిట్లైనన్
పడిఁ జొచ్చి కిన్నమును వెస
వెడలింపన మినుకదుండ వేదండంబున్.

క. అని కృతనిశ్చయుఁ డగుచుఁ
జనియెఁ గహనంబు ద్రోవ సాహసవృత్తిఁ
మనమునఁ గొంకక దక్షిణ
మునకై ధనకాంక్ష దన్న మునుకొని శివియఁ

చం. నెనరగు నింతితోఁ బెనసి నీడ నుండుగున నున్నవాఁడు గా
వున నడనంగ లేక తనువుం గలవెయ్యాలు దూలఁ జిక్కి విం
ధ్యనగ సమీపకానన మొనంటుఁ బథిశ్రమ మోర్పు డింపఁ ద
ట్కనకల తావిటుండు పడగాడ్పు రవిప్రభఁ గూడి వీవఁగన్. ౨

క. వడదాఁకి దప్పిగొని యా
నేడుపాటుఁకు పెదవు లెండఁ జెపరి పదంబుల్
ఎడపడ వఁ కఁగ వింధ్యవు
నడు తెరువుఁ బోయె నొక్క నగపతిసీడన్. 2:

శా. ఆవేళం ధరణీసురుం డొకఁడు విద్యాపాటవుం డన్వాఁడు వి
ద్యాసాణీవిభుఁ డొక్కభూమిపతిచేఁ గొన్ నిష్కముల్ రత్నముల్
కోఁగాఁ బ్రహ్యాత్యుఁడై స్త్ర ... పిన్ దానరూపంబుగా
రేవం గై కొని వచ్చెఁ జెల్లఁ దనపట్టెం గూర్చి యాత్రోన్మనన్.

గీ. దైవయత్నంబుచే ధరాదేవుఁ డతఁడు
దానిఁ దనయొద్ద వదలాక దాఁగ నుంచి
యమ్మహాలను వలయించు చెట్టు చెట్టు
నీడ కేతెంచె నొక్కింత నిలువఁగోరు. 244

క. ఆచెట్టునీడ నవ్వాడు
చూచె మహీదేవవరుఁడు క్షోణీశయానున్
వాచావిహీనముఖు గళ
గోద(రజీవున్ విభో)ధకుం రిత్తు సతరినిన్. 245

వ. చూచి వీఁ డెవ్వఁడొకో ? అగమ్యంబగు నీ మార్గంబున కేమి
నెపంబున వచ్చిన వాఁడో వీని కేమియైన వాక్కో ? తెలియు
దము గాక యని చేరంజని యరసి . ... వడ(దాఁకినవాని)గాఁ
వివేకంబున నిశ్చయించి కృపాళుండై విద్యాపాలుఁడు. 246

చ. తనకరదీప్తిలోని హిమధారసుధావిమలంబులైన తి
య్యనిసలిలంబు లొయ్యనఁ బ్రియంబునఁ ... శిరోరుహంబునన్
[గొని చిలికించి యంగ..]ల గోటి ... మమ్మంగ నా
తనికి నతండు గొంత వరతాభరం బెత్తలించె నందునన్, 247

ఆ. ఇట్లు సేద దేఱి హీనస్వరంబున
నతని కనియె నమ్మహానుభావుఁ
డనఘ! కొంత మాను నాకొఱకు [గ్రు]ండి
దప్పిఁ దీర్చి గొంతు]దగులు నవ్వు. 248

చ. అన విని సంభ్రమంబున దయాకరమూర్తి మహీసురుండు మ
దనమది హెచ్చరింప మునుపు దత్తినపుం బడంబుగఁ గొన్ని
ల్చినసలిలంబులన్ రసఁ జిల్కుచుఁ గుత్తుక దొక్క (సంత
తన సరిచేసికొంచును యథాస్థితి నూనఁగఁ జేసెఁ బ్రాణమ

ఆ. అప్లు సేదదేటి యల్లన చే గాలు
గదలనిచ్చి వదనకమల మొత్తి
కనులు విచ్చి చూచి గ్రక్కున లేచి కూ
ర్చుండి మాటలాడుచుండ నంత

సీ. తెలిసి యంత్రటు ధరిత్రీ జీవగులనాం
కుందు, విద్యాపాలు దండ వితతి
చేతఁ బ్రీతునిఁ జేసి చేదోయి మొగిడించి
వినయావనమ్రుఁడై యనియె నతని
ననఘాత్మ! నీకతంబున నిప్పటికి బ్రాణ
మున నుండ గంటి నీమూర్తి చూచి
సకలాంగకంబులు చల్లనయ్యెను నాకు
(వజవృత్త మెఱిఁగింతు) నీవు వినుము

గీ. జాతివిప్రుండ వాదంబుచేత నోడి
సిగ్గుపడి శాస్త్రపారంబు సేయఁ గోరి
పోవుచున్నాఁడ నెటకైనఁ బోయి పోయి
అగ్గిదాఁకితి నిచ్చోట నైతి నిట్లు.

ఉ. నామదిఁ దోఁచుచున్నయది నాయన! నీవు దలంప సర్వ వి
ద్యామయమూర్తి వంచు ధృతి దప్పక నీపదపద్మయుగ్మముకి
బ్రేమ భజించి శాస్త్రములు పెక్కువతోఁ బరియించి ప్రోడ
ధీమిటనైక వంద్యగతిఁ బొల్చెద నిల్చెదఁ గీర్తిసంపదన్.

గీ. కాంచుపురము నాకుఁ గనుఁబెద్ద కంచియంత
యిల్లు శ్రీఘ్నయ్యకటకపై హెచ్చు మిత్రు
లగయుఁ దలపెండ్రుకలయంద అచ్చికంబు
లేదు గ్రాసంబునందు నో వేదమూర్తి. 353

వ. అనిన విని యట్లకాక నీవు మాకుం గుమారుని శూలు నీ కెవ్వి ధంబున నుండవలయు నవ్విధంబున మాతోడం గలసి పరిగింపు మని ప్రహర్షలోలుండై విద్యాపాలుండు నాలికబాంధవుం డస్త శైలశిఖరం బరుగుడుఁ దడయక సంధ్యాదికృత్యంబు లవంధ్యంబుగా గంబున నొనరించి యథోచితంబుగఁ దృణాస్తరణంబగు ప్రగణి కయనంబునం బవ్వడించి నిద్రించునంతయంబున. 354

గీ. ఆ కృతఘ్నుండు బ్రాహ్మణునందుఁ జాల ధనము గలుగుట వీక్షించి తత్తఱించి అది సమస్తంబు మ్రుచ్చిల నాత్మఁ దలఁచి ప్రబలనంతమ సార్ధరాత్రంబునందు. 355

మ. తనుఁ జాకుండఁగఁ బ్రోచినాఁ డనక వృద్ధ బ్రాహ్మణుం బిన్నవాఁ డని కొం కింతయు లేక తత్తనయునిన్ బ్రాణంబులం బిట్టు నా పి నయం బింతయు లేక చేరి పెరజెం బేలై నతద్విత్తమున్ ధనకాంక్షాపరుఁడై న వానికి నిషేధం బేల చూడ్కొనిన్. 356

గీ. పెరకబోయినతీఁగ వేవేగఁ గాలఁ జుట్టికొనినట్లు కోరినయట్టియర్థ మిట్లు దొరకెన సంతుష్టహృదయుఁ డగుచు గనకలత కిత్తునని నిరాఘాటగతిని. 357

క. ఆవేళఁ గదలి చనఁగా
దైవగతిం జెరువు దప్పెఁ దనపుత్రోవన్
బోఁగిడిచి కాశినగరికి
నైనచ్చె నతండు గొన్ని యహములు వోవన్ 258

సీ. ఏపేదు విలసిల్లు శ్రీవిశ్వనాథ జూ
టపినద్ధఘనగంగ కవులకాంతి
దేనిఁ జెందు నెపుడు బన్నగ స్వర్గాఘు
స్తనభాగ కాశ్మీర సౌరభముల
వెలయు నేనగరంబు విబుధకల్లోలినీ
కల్లోలహాల్లీసకముల కలిమి
నేపట్టణం బొప్పు హేలామయుంబు సుందరి
వీథ్యోశ దానాంబువిభవలబ్ధిఁ

గీ. బెరిమ జూపట్టు నేపుట భేదనంబు
హృద్యకైవల్యలక్ష్మికి నిక్కయగుచు
నట్టి యవిముక్తమునకు దినాపసాక
సమయమునఁ జేరె వాఁ డదృష్టంబుకతన. 259

ఉ. ఆ దురితాత్ముఁ డెల్ల మడనాంతకు పట్టణ మెల్లఁ జొచ్చి పె
ల్లీదయు వానయుం దమము నేత్రతఁ గూడి జనాపరోధముం
బ్రోదిగఁ జేయఁగాఁ గడచి పోవ వసంబతి ప్రాలుమాలి స
ర్వోదరమైనరొక్క [పాద నొక్కఁడు] వొచ్చి శ్రమాకులాత్ముఁడై

క. నిద్దురకుఁ గన్ను మోడ్చుచు
నుద్దవిశిం జెక్కియున్న యుగ్రోరగ ము
ఖోద్గతహాలజ్వాలావళి
నద్దినకోటిలకు నశని సంప్లుసిఁ జేసెన్, 261

మ. పవనాహారవిషాగ్నిదగ్ధుఁ డయి తాపం బందుచున్నట్టి భూ
దివిజుం జేరి హరుండు విశ్వవిభుఁ డద్రిస్వామికన్యాధవుం
డవధానంబున దక్షిణశ్రవణ మొయ్యన్ దారకబ్రహ్మ వి
ద్యవిశేషప్రతిభోపదిష్టముగఁ జేయం బూనుకాలంబునన్. 262

మ. అరుణాక్షుల్ గురుకుక్షులు న్వికటదంష్ట్రాభీలవక్త్రాంతరుల్
శరదాభుల్ శరవాలహస్తులు ఖరచ్ఛాయోర్ధ్వకేశచ్ఛటుల్
భరితాహంకృతు లంతకానుచరు లాపాపాత్ముఁ బాఱు న్మహో
ద్ధురవేగంబునఁ బట్టి తేరఁ జని రెంతో వంతను ల్పల్కుచున్.

గీ. ఒకనిఁ బట్టఁగఁ బదుగు రిట్లొత్తిపోయి
యమ్మదాలసు కడ నున్నయంతకారి
చేరఁగొని చూచి వచ్చిన తెరువు పట్టి
రంతకునికింకరులు భయంభ్రాంతు లగుచు. 264

చ. తమవని కాకపోవుటకతంబున నవ్విడు విశ్వబాస్యులై
యముఁ గని తద్భటుల్ వడిఁ బ్రయత్నవిఘాతముఁ దెల్పి చెన్నుడున్
శమమతి కాలుఁడుం గినిసి సైరిభరాజము నెక్కి బ్రాహ్మణా
ధముఁ గొని తేరఁగా నరిగె దట్టపుఁగింకరసేన గొల్వఁగన్. 265

మ. అలికాక్షుండు మహానుభావుఁడు త్రిలోకారాధ్యుఁ డిక్కీల తా
నలదుష్టాత్ము ననుగ్రహించు నిది చా నాశ్చర్య మూహింప విం
తలు పుట్టెన్ మఱి తత్ప్రవర్తనలకున్ బాఁ గూర్చునే యుగ్గుఁ డ
ట్టుల దీనం జెడు నెల్లధర్మములు చోటుం దప్పి త్యక్తంబులై. 266

క. అని సందేహింపుచుఁ దాఁ
జని కాశికలోనఁ గంగ తమనుం డనసూం
ఘ్రుని నదిగద్దియఁ గూర్చుం
డిన భూసురపుత్రు నిర్మలగాత్రున్ 267

114)

గీ. చూచి (మ్రానుగ వీనులఁ)జాచుతోడవు
వేల్పునకు మ్రొక్కి యొకవంక వినయసంభ్రమ
దేహుఁడై నిల్చె నమ్మహాదేవు నాజ్ఞ
శిరముపైఁ జేర్చి తలవంచి తరణిసుతుఁడు.

గీ. ఒదిగి యత్యంతదీనుఁడై యడఁగి మడఁగి
సిగ్గువడియున్న జము నిరీక్షించి మున్న
యతనిరాకకుఁ గారణం బాత్మఁ గాంచి
యమ్మహాదేవుఁ డీక్రియ ననియె నగుచు.

ఉ. వచ్చితివేల? దండధర! వచ్చియు మూసిపటు త్రెయుట్లు మో
మిచ్చి యొకింతయుం బలుకవేమి? మనంబున శంకఁ దక్కి వా
క్రుచ్చుము నావుడున్ హరునకున్ వెస నంజలి యాచరించుచ
వెచ్చన యూర్చి యిట్లనియె వెల్లదనంబున నాకృతాంతుఁడున్

ఉ. ఏమని విన్నవింతుఁ బరమేశ్వర! విశ్వజనాంతరాత్మవై
భ్రామికవృత్తి జంతువులఁ బట్టి వినోదముపోలెఁ ద్రిప్పుచున్
భూమగుణప్రభావమునఁ బొల్చినమేటివి నీవు మన్మన
స్తామరసంబు వందురువిధంబును గాన విశేష చిత్రమో, 2

మ. విధురేఖావిలసత్కపర్ద! విను మీ విప్రుండు దుష్టాత్ముఁడై
విధికిం బాసి నిషేధముం దవిలి వేవే లుగ్రపాపంబులన్
బుధులెల్లన్ హాసియింపఁ జేసి పిదపన్ బొందెన్ భవద్రూప మీ
యధికారం బిఁక నాకు నేమిటికి ధర్మాధర్మముల్ లేనిచోన్, 27

సీ. మొదల బ్రాహ్మణకర్మములపట్టు వదలించి
జారుఁడై కులటలఁ జంకఁ బెట్టి
తల్లిదండ్రులమాట తలమీఱి వర్తించి
కైదువ ధరియించి జూదమాడి

చోరుఁడై శంకరుసొమ్ములు దొంగిలి
హత్తి వారాంగనపొత్తు దొడఁగి
గంజాయి భక్షించి కలు ద్రావి సంజాఁడు
నములి కృతఘ్నుఁడై నట్టడవిని

గీ. శాంతు వేదాంతవిద్యావిచారనిపుణు
ఐరవరాధు మహీసురవరుని నతని
పుత్త్రికునిఁ జంపి తుది నిన్నుఁ బోలినాఁడు
వీఁడు నేనేమి యనువాఁడ విశ్వనాథ! 273

ఉ. కూరలు గూర్లుఁగాఁ గుడిచి కోరిక లీరిక లెత్తనీక కాం
తారములోఁ దపంబు లతిదారుణభంగి నొనర్చువారికిన్
జేర వశంబుగాని నిసుఁ జేరి శుభాకృతిఁ దాల్చియున్న వాఁ
డేరికి నంటరానిఖలుఁ డీతఁడు చోద్యము ప్రోవు శంకరా! 274

క. ఇఁక నేల ధర్మసంగతి
యిఁక నేల! పరోపకారహేలావిభవం
బిఁక నేల విధినిషేధము
లిఁక నేల వివేకమాత్మ నెఱుఁగు తలంపుల్. 275

క. వలసినలాగులు గుఱిమ్మరి
బలహీనుల వెఱపులేక పరిమార్చి తుదిన్
జలనంబు లేనినిన్నున్
గలయుట పనిగాదె తలఁపఁగా దేహులకున్. 276

ఉ. తొల్లియు శ్వేతుఁ గాచితివి తుచ్ఛుఁడు వీఁడని చూడ కాత్మ కో
భిల్లుదయాపరుంబు గల ప్రేమ దగం గని బ్రహ్మఘాతుకున్
గల్లరి నిన్నుఁ బొల్చుకొని కల్మషదూరుఁగఁ జేసి తద్రిజా
వల్లభ! యొల్ల నీవిమమున రక్తమైన నిజాధికారమున్. 277

ఉ. నావిని మోఁచుపైఁ జెలుతనవ్వడలిర్పఁ గృతాంతుఁ బల
ద్దేవుఁ డభంగురామృతవిధేయములౌ పలుకుల్ దెలంగఁ
నీ వింక భానుపుత్త్రి! మది నిల్పకు మీఁతచుకంబు నీ మహీ
దేవుఁడు నేన తా నగుట తెల్లముగా వివరించి చెప్పెదన్

శా. లోకు ల్గాదనుచుండఁగా నవనిలో లోలాత్ములను విప్రులన్
బాకానాథగవాదులన్ గెడపనీ పట్టంపు[పావఁబు నా
శ్రీకాస్త్రప్రియ]పుత్త్రి! మానవుఁడు మల్లీలానివాసార్హమౌ
నీకాళీనగరంబునం దెగిఁచో హెచ్చున్ ననుం బోలుచున్

సీ. పౌరుషంబు కొంతపడుట మేన నె కాని
కలుగదు వానిపంగడమునందు
నెద్దుచందం బెల్ల నెక్కిరింత నె కాని
తగులదు వానివర్తనమునందు
రెండునాలుకలౌట పెండారమునఁ గాని
హత్తదు వానివాక్యములయందు
[కడిఁది బండతనంబు]నిడువుడెంకెనె కాని
పరగదు వాని[ప్రాభవంబునందు.

గీ. భంగపోవుట తలపూవుపైనె కాని
నాటుకొన దింత వానిమానసమునందు
నెవ్వఁడేఁ గాశికాపురి కేఁగుదెంచి
బొంది దిగఁద్రోయు భాగ్యంబు బొందెనేని.

గీ. [ఉర్వి కాం]శీస్థితుఁడు పుణ్యుం డటన్న
పాపకర్ముండు సుకృతంబుపాలఁ బోవు
కాశి కేఁగినఁ బాపంబు గడవ దన్న
పుణ్యమూర్తియు దురితంబుపొంతఁ బోవు.

గీ. తేఁటిమి క్కంటఁ బువ్వొతదీయరూప
పొందుగతి సిద్ధరసమున నూని యినుము
కాంచనం బైనకై వడిఁ గాశి నీల్గి
పాపకర్ముండు దనుఁ బోలు భానుతనయ.

క. ఈపుణ్యక్షేత్రంబున
నేపుణ్యుఁడు జపత వాయునిడి మల్లింగ
స్థాపనము చేయు నాతఁడు
ప్రాపించును గొందివారఁ బట్టక ముక్తిన్.

మ. కడు నగ్రాహ్యములైన రొండుమతముల్ ఖండించి యీకాశి
ర్భుడరన్ నన్నుఁ బ్రతిష్ఠసేయు ఖలుఁడున్ బ్రాణంబులం బాయకే
జడలంగట్టు శశాంకపోతము శిరస్సర్వాహినీపోతమున్
మెడలం జుట్టు భుజంగహారముఁ బ్రభానిర్ధూతనీహారమున్. 28

గీ. ఇనజ! శైవల్యలక్ష్మికి మనికి యగుచు
వెలయు నిందుల మన్మూర్తి నిలిపి సుమ్మ
వృత్రవధసంభవంబైన విషమకలుష
భరము దిగఁద్రోచె దేవతాభర్త మున్ను. 285

క. వరపుణ్యజలజనివసే
శ్వరమగు నిట నన్ను నిలిపి చంద్రుఁడు మును త
ద్గురుకాంతా సంగమభవ
దురితం బెడలించి కీర్తిఁ దాడికెఁ గృతాంతా!. 286

గీ. ఒనర లింగప్రతిష్ఠ చేనొండె మేను
విడిచిపెట్టుట చేనొండెఁ దొడఁగవచ్చు
నిమ్మహాక్షేత్రమున ముక్తి యెట్టిపాప
కర్మునకునైన నిక్కంబు కడము లేదు. 287

ఉ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

ఉ. [illegible]
[illegible]
[illegible]
(శ్రీ) [illegible] 2

సీ. [illegible] (శ్రీ) [illegible]
[illegible]
[illegible]
[illegible]
సేవింపు [illegible]
[illegible]
[illegible]
[illegible]

గీ. [illegible]
[illegible]
[illegible]
[illegible] 2!

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

గీ [illegible]
[illegible]
[illegible]
[illegible]

గీ [illegible]
[illegible]
చిత్త [illegible]
[illegible] 291

శా. [illegible]
[illegible]
[illegible]
[illegible] 292

క. [illegible]
[illegible]
[illegible]
[illegible] 293

పంచచామరం [illegible]
[illegible]
[illegible]
[illegible] 294

గద్యము

ఇది శ్రీమ దేలేశ్వర గురువరేణ్య చరణారవింద షట్చరణసకలకళాభి
రామనామాత్యపుత్త్రి సుకవిజనమిత్ర కుమార భారతి
బిరుదాభిరామ రామలింగయ నామధేయ ప్రణీతం
బైన శ్రీమ దుద్భటారాధ్య చరిత్రం బను
మహాప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము
(శ్రీ)



శ్రీ

ఉద్భటారాధ్య చరిత్రము

తృతీయాశ్వాసము



క. శ్రీస్తనపాలీశరధిన
దాస్త్రోకపరిదరదళితహారిహయరిపు శం
భుస్తుతివతనధురీణ సు
ధీస్తుత్యా! యన్నమంత్రిదేచామాత్యా! 1

వ. విన్నవింపుము. 2

గీ. ఇట్లు కృతకృత్యుఁడై యమ్మహీశ్వరుండు
వృషభకేతనరుద్ధదృగ్వీధి యగుచుఁ
బ్రబలువిశ్వేశ్వరునిమందిరంబు డాసి
యతులవులకాభిరాముఁడై యతివతోఁడ, 3

శా. స్నిగ్ధాష్టాపదకుంభదీప్తి రవి నాశ్లేషింప శుభ్రాంగద
స్నిగ్ధావళ్యముఁ గేలిఁబెట్టుశిఖరప్రాంశుచ్ఛటాశోభఁ జ
దుగ్ధాంభోనిధి దీటుకొల్పఁగ సుధాంధోనాథకోదండను
మ్యగ్ధామాళియతోరణద్యుతులు నేత్రానందముం జూపఁగన్. 4

సీ. ఉత్తాలతరపతాకోజ్జృంభణంబుల
బలజాప్రహారుల మేనుఁ గాఁ జేయ
రత్నగవాక్షనిర్యత్న నిర్ణ స్నా
గరుధూపము(లును) సత్కగము (బెనుచ

నిర్దయాస్ఫాలితోన్నిద్రభేరీభూరి
భాంకారముల మిన్ను బధిరితముగ
సేవాసమాగత సిద్ధసీమంతినీ
తనురోచి మెఱుఁగులు తళుకు లొదవ

గీ. సకలశాస్త్రక్రియంబులు చర్చసేయు
నాగమజ్ఞులకలకలం బనువు మిగుల
యోగవిద్యావిలాసప్రయోగపరతఁ
దగువరివ్రాట్టు లుచితవర్తవలు నూవ.

శా. ఆకుంబచ్చల మ్రిచ్చిలించుమణికుడ్యస్ఫూర్తి దూర్వాదళ
శ్రీకిం జాలి కురంగశాబకమనఃప్రీతిం బ్రసాదింపఁగాఁ
బ్రాకట్యాంచితసంచరత్కరిముఖప్రత్యగ్రదానాంబుధా
రాకల్లోలితగంధముల్ దశదిశావ్రాతంబు వాసింపఁగాన్.

మ. అతఁ డజ్ఞాత్ముఁ డతండు దా మఱి సురాధ్యక్షుం డతం డంతకుఁ
డతఁ డంభోనిధిభర్త యాతఁ డతఁ డాయక్షేశ్వరుం డంబికా
శ్రితవామాంగ! మహేశ! విశ్వపతి! వీరిం జూడు మీ విష్ణుఁ
దతిచిత్రేశ హసాద టంచు పనివెంటన్ నంది భాషింపఁగాన్.

ఉ. ఎక్కడఁ జూచినం బ్రమథు లెక్కడఁ జూచిన యోగిమండలం
బెక్కడఁ జూచినన్ ఖచరు లెక్కడఁ జూచిన సిద్ధయావతం
బెక్కడఁ జూచినన్ సుకృతు లెక్కడఁ జూచిన మూర్తితోడఁ బె
క్కినవేదము ల్గలిగి యెల్లసమృద్ధులఁ దేజరిల్లుచున్.

క. దీపించు విశ్వపతిగుడి
భూపాలుఁడు చేరి చొచ్చి పొలఁతియుఁ దానుం
జావులు విలసిల్లఁగఁ ద
ద్గోపతిగమనునకు మ్రొక్కి గురుతరభక్తిన్.

వ. లేచి పులకితతనుఫలకుండై యలికతలంబున నంజలిపుటంబు ఘటి
యించి యిట్లనియె. 10

గీ. జయ మహాకాళ! విశ్వేశ! జయ మఘారి!
జయ పురాంతకసాయక! జయ మహేశ!
జయ విరూపాక్ష! ధూర్జటీ! జయ గణేశ!
జయ చతుర్వ్యూహ! జయ చంద్రశకలజూట! 11

క. అలికాక్షుఁ బార్వతీధవుఁ
గలికాలవికారదూరు గణవరు మల్లి
కలికావర్ణు ధనేశ్వరు
ఫలికానని నిన్నుఁ గొల్తు శివ! ఫణివలయా! 12

గీ. నీకు మ్రొక్కు లొనర్చెద నీలకంఠ!
కంఠభాగకరీశ్వరదుంతిజనక!
జనకముఖయోగిజనగేయ! సరళభావ!
భావజాంతక! హర! యీశ! పంచవదన! 13

సీ. కామాహితుఁడ వయ్యుఁ గరుణతో నెట్లు భ
క్తులపాలిటికిఁ గామదుండ వైతి
వుగ్రలక్షణరేఖ నొందఁజాలియు సర్వ
మంగళాన్వితమూర్తి మనితి వెట్లు
భవరోగవైద్యవిభ్రమముఁ దాల్చియు నెట్లు
మానసితలరోయుఁ బూనినాఁడ
పరసిచూడఁగ దిగంబరుఁడ వయ్యును నిరం
తరవిభూతిస్ఫూర్తిఁ దనరి తెట్లు

గీ. తొడరి యింతంత యనరాని పొడవు నయ్యుఁ
గుదురుకొంటివి యేరీతిఁ గొమ్మ చంట
నిట్టి నీసొంపు వర్ణింప నెవ్వఁ డోపు!
హరిణలాంఛనజూట! పక్ష్మలలాట! 14

చ. అని శివుఁ బ్రస్తుతించి వసుధాధిపచంద్రుఁడు సద్గురూపది
ష్టనియమపద్ధతిం దవిలి చామయుఁ దా నుచితస్థలంబు గై
కొని బుధపూజనాదుల నకుత్సితభక్తి నొనర్చి చేసె నం
దనఫలసిద్ధికై తపము తత్పరతన్ జగదద్భుతస్థితిన్. 15

మ. బహిరుద్భాసితశంభుమూర్తిని మనఃపద్మస్థితుం జేసి భూ
మహిళాభర్త జితేంద్రియత్వమును సౌమ్యస్ఫూర్తియుం బూని లో
నహితవ్రాతముదర్పమున్ సడలఁ జేయన్ జాలి చేయుం దపం
బు హరిశ్వాలురు మౌనులుం జనులునుద్భ్రాంతాద్భుతుల్గా మదిన్.

గీ. కొన్నినాళ్లు హవిష్యంబు గుడుచుఁ గొన్ని
నాళ్లు ఫలములు దినుఁ గొన్నినాళ్లు త్రావు
నారములు గాడ్పు లొకకొన్నినాళ్లు గ్రోలు
నొల్లఁ డెవ్వియు మఱి యంతనుండి నృపుడు. 17

క. పతి యేక్రియ వర్తించును
సతియును వర్తించు నట్ల సన్మార్గమునన్,
బతియట్ల వెలుఁగవలదా
పతిదేవతలైన పుణ్యభామల కెల్లన్. 18

సీ. నిర్మేఘ మగుమింట నిర్గమించిననీరు
ధరణిపరాగంబుఁ బరిహరించుఁ
బరిమళంబును మందభావంబు గలిగిన
గంధవాహము శైత్యగతుల వీచుఁ

బుష్పాపచయవేళఁ బాడవులయ్యును గ్రాం
బురుహాంబునకు నందుఁ దరులు వేగ
నన్యోన్యవైరంబు లడఁచి సత్త్వంబులు
వాత్సల్య మమరఁ బార్శ్వములఁ దిరుగు

గీ. నార్తవం బగు గుణ మెల్ల నవనయించి
మేని కింపైనగతిఁ బత్త్వ భానురశ్మి
యతిమునీశ్వరుఁడగు నృపాలాగ్రగణ్యుఁ
డతులనిష్ఠఁ దపోలక్ష్మి నందుకొనుఁడు. 19

ఉ. వాడదు మేను నిట్టు లుపవాసము లుండిన ధైర్య మింతయున్
వీడదు పారకున్ బాడమువిఘ్నములం గని యింద్రియంబులన్
గూడదు నెమ్మనంబు సమకూరిననిష్ఠఁ గురంగపాణిపై
నూడనిభక్తి గల్గి తన మొప్పఁగఁ జేయునృపాల హేళికిన్. 20

క. పరిమితదినములలోపలఁ
జిరకాలతపఃఫలంబు క్షితిపతి గాంచెన్
హరకరుణాసంపన్నుల
కరుదారఁగ నందరానియట్టిది గలదే! 21

సీ. మండువేసవినాఁడు మార్తాండుఁ గనుఁగొంచు
నుండునగ్నులు చుట్టు మెండుకొనఁగ
బలువానకాలంబు చలన మింతయు లేక
పద్మాసనస్థుఁడై బయట నిలుచుఁ
దుస్తరంబైన శీతుం గందువను గంత
దఘ్న నీరంబులఁ దవిలి యురలు(!)
హరుఁడు శీఘ్రమునఁ బ్రత్యక్షంబు గామిని
శంకింపఁ, డాత్మ నిస్తంద్రుఁడగుట

గీ. పూర్వభోగంబుఁ దలపోసి పొరయఁ డెంత
చావలము మానిశరద్వృష్టసరణియంద
నడుచుఁ, దక్కినతుచ్ఛంపునడకె యందఁ
డీశ్వరాసక్తుఁడగు ప్రమథేశ్వరుండు.

క. శివరతుకలిమి ధరణి
ధవుఁ డుగ్రతపంబు సేయఁ దత్తేజముచే
రవిదీప్తి గుంటువడియెన్
భవనంబులవీఁక నడలెఁ బ్రభచెడె నగ్నుల్.

ఉ. చెంగనిభక్తిచేఁ గొడుకసేయక ఘోరతపంబు సల్పురా
జుం గరుణింపఁగాఁ దలఁచె సోముఁడు విశ్వవిభుండు కాశికా
రంగమహానటుండు గుణరాజితుఁ డట్టిద కాదె చూడఁగా
జంగమకల్పభూజము భుజంగమహారుఁడు తొల్లివారికిన్.

సీ. చిఱుతవెన్నెలగాయు చిన్నిచుక్కలరాజు
తలవాఁకకును నావపొలుపు నిలుప
మొదకవ్వమించు గ్రమ్మిన చేతిపై జింక
దూర్వాదళభ్రాంతిఁ దొంగలింపఁ
బొడవైన తెలిమేనిపూఁతదావులఁ దావుఁ
దరలి ఫాలాక్షంబు దమకపడఁగఁ
గటిసీమ ద్రిండుగా గట్టినచేలకుఁ
గాక మొక్కిన గిబ్బ కడలుద్రొక్కఁ

గీ. బాఁవసొమ్ములు నలుమోము పాఱుకాడ
మూఁడుమోముల పెనుపోటుమొట్టుఁ దాల్చి
పూనికయుఁ గల్గి కనుపట్టు భూతభర్త
పరమకారుణ్యమున మహీపాలుఁబ్రోల,

క. సురగరుడయక్షవిద్యా
ధరకిన్నరవరులు బలసి తహతహతోడన్
హరుఁ గొలిచి వచ్చి రంభో
ధరరవములఁ బొగడు నుతివిధాధ్వను లమరన్. 26

ఉ. లోపలఁ దోఁచుచున్నయతిలోకుఁడు విశ్వవిభుండు ముందటన్
రూపముఁ దాల్చి నిల్చిన సరోరుహవైరికులాబ్ధిచంద్రుఁ డ
బ్భూపతి దండరూపమున భోరున మ్రొక్కి సముద్ధితాంగుఁడై
యాపురుషత్రయాత్ము మదనాంతకుఁ బ్రస్తుతిసేయు నీక్రియన్. 27

దండకము. శ్రీమన్మహాదేవ! దేవస్రవంతీపయోధౌతసుస్నిగ్ధరుగ్ధారి
చంచజ్జటాబృంద! బృందారకేంద్రాది సాంద్రోరుకోటీరకోటీ
తటీరత్ననిర్యత్న నిర్యన్మరీచిచ్ఛటాటోపకిమ్మీరితాంఘ్రిద్వయా!
అద్వయుండైన నీరూపు హృత్పద్మపీఠిన్ వితర్కించి దుస్తర్క
బంధంబులం ద్రుంచి ప్రజ్ఞానముల్లాసముల్గ్రోల విజ్ఞానసిద్ధిం బ్రసి
ద్ధాత్ములై యుండఁగా లేక యేకాలమున్ జీవులై త్రవ్వుచున్
దుర్వివేకుల్ ఖలాచారసంచారులై చేర లే రెన్నఁడున్ నిన్ను
నున్నిద్రచిద్రూపరూపాతిగా! నాగకేయూర! మాయూరపింఛచ్ఛ
విస్ఫూర్తిపాటచ్చరోచ్ఛ్రాయ నానాదిగంతౌఘఘటంఘాల నీరంధ్ర
ధూమంబులన్ గీలికీలాకరాళోజ్జ్వలల్లోలసారా లఘుజ్వాలలం
జేర్చి కోలాహలోదగ్రమై క్రాలుహాలాహలంబున్ జగద్భీతితోఁ
గూడఁ గొంకూడి పే క్రీడయుం బోలెఁ గేల న్వడిం బట్టి
బిట్టెత్తి చిత్తంబు మత్తిల్ల నుత్తుంగహర్షంబునన్ గ్రమ్మ
భక్షించి లోకంబు రక్షించి యక్షీణతేజంబునం బొల్చు
సద్రక్షకున్ నిన్ను నెన్నన్ దరంబా ధరం బావరేణాంత యత్యం
తధీశాలికిన్ శూలపాణీ! గణాధ్యక్ష! దక్షుండు మాత్సర్య
దీక్షాత్ముఁడై క్రొవ్వి వీక్షాపరిహాసైకమాత్రావధూతాంతకు

న్నిన్నుఁ గన్నాని రప్పింప నుప్పాంగి దర్పించి క్రించు
బొందుచున్ మందభాగ్యోదయత్వంబునన్ జన్ని జన
సేయుంగ సంగీకృతోద్యోగిమై యున్న యిన్నంది క
దుర్వారజోర్గర్వ సర్వాస్త్రసంహారవిద్యాసముద్యుక్త నేత్రంబ
జిత్రచిత్రోన్నతిం బొల్చి పెల్చన్ జగత్కంపవిశ్రేణిమై ఁ
నుద్యజ్జటాశ్రేణితో నేణభృత్ఖండమల్లీప్రసూనోల్లసద్గండ క
బుతో భోగపట్టాంచలలోదంచదుద్దండ మాణిక్యరేఖామ
భావళీకీర్ణ నిర్నిద్రచక్షుశ్శ్రవోహారవృందంబుతోఁ గంజగర
గర్భప్రభేదక్రియాభీమభూమాది దిక్సామజోద్దామశుండాభచ
జ్వలన్మండలాగ్రాది దీప్తాయుధస్తోమ సమ్మోహితారాతిదృగ
హాబాహాసహస్రంబుతో దుస్సహంబై మహోత్సాహమై
సాధిష్ఠితంబైన శ్రీవీరభద్రాకృతిం దాల్చి సన్మానముం గ
న్నంతవాఁడైన నింతంతనంజాలునే కాలకంఠా! నృకంఠీ
ద్రేకవిద్రావణామర్త్యవిద్విట్పురఃపద్మపూజావిరాజత్పదాంభో
యుంభోజసంభూతమూర్ధంబు భిక్షాటనప్రక్రియాపాత్రిగా గ
భృత్తూత్కరకంకాళముం దాళ్తెమై రొయ్యవ్వ చేముట్టుగా
యాశీవిషాధీశుఁ దంష్ట్రిస్థలిన్ గండపెండేరరాజంబుగాఁ
ముల్ గ్రమ్మ శార్దూలబృందోలు పైఁ జాలఁగాఁ గ్రాల ఘో
వారంబు తోరంపుగ్రీవన్ మహాహారముఖ్యంబుగా విశ్వ
ర్భయూపాదియూనాత్మశాసంబు ధామంబుగాఁ జేసి యెవ్వా
రేరిచూడంగరానట్టి దట్టంపు రూపంబుఁ బ్రాపించియున్ ము
దుస్సంగుఁడై భక్తియుక్తాంగుఁడై కొల్చుభీశాలికిన్ సొ
విస్ఫూర్తివర్తింతు వార్తార్తిహారీ! పురారీ! వియాప్త
నక్షత్రజచక్రంబులన్ జారునేత్రాసితాబ్జంబులన్ వక్త్రపద్మంబు
గుంతలోత్తాలశైవాలజాలంబుగన్ బాహువల్లీమృణాళంబుఁ
బంధురోష్ఠాగ్ర బంధూకపుష్పచ్ఛటన్ మందహాసామృతస్వ

డిండీరసారంబునన్ నిమ్ననాభీసుభావర్తగర్తంబునన్ గోమలో
చ్చైవ్రాల్యాళిత్రైవళీవీచికోల్లాస సౌభాగ్యయోగంబునన్ నిత్యలక్ష్మీ
నివాసోన్నతం బస్ఫురత్సైకతాభ్యున్నతిం బాదకూర్మస్థితిన్ బేర్మి
మత్తిల్లు నీహార శైలాత్మజాతాసరోజాకరంబున్ మహాకేళి
హంసంబవై లోరిరంసాగతుల్ గ్రాలఁ గ్రీడించుపోఁడిం బ్రసూ
నేషుకోట్యర్బుదామంద సౌందర్యధుర్యన్నినుం గొల్చుపుణ్యుల్
విపశ్చిద్వరేణ్యుల్ గదా చూడఁ జూడాంచలన్యూత నీహారధామా!
సుధాధామ! రామాకుచాభ్యంతరంబెట్లు నీ కున్కిపట్టయ్యెనే
నీకుఁగట్టన్నదే భేంద్రచర్మంబె? శర్మప్రదా! నిర్మలాత్మా! భవా!
నీమహత్త్వంబు నిర్ణీతముం జేయ గీర్నాథుఁడుం జాలునే! నేత్ర
కర్ణేశతల్పాశుగా! భక్తకల్పా! సుధావిస్ఫురజ్జల్ప! అద్యం
బచింత్యం బభేద్యం బసాధ్యం బబాధ్యం బనూనం బహీనం
బనంతంబునై యొప్పు మత్పుణ్యపాకంబునం జేసి యాలోక
సాధ్యంబుగాఁ దోఁచె వాచంయమిధ్యేయమూర్తీ! కృపాధార
కీర్తీ! నమస్తే నమస్తే నమస్తే 28

చ. అని తనుఁ బ్రస్తుతించు మనుజాధిపు మెచ్చి యుమామహేశుఁ డి
ట్లనియె ధరాధినాథ విను మాయసమానము మాని నీవు కో
రినవర మిద్ధమైన వివరించి రయంబున నిత్తు సత్తుగా
నను నలరించుభక్తులు గనం దగరే తమచింతితార్థముల్. 29

మ. అనినం బ్రాంజలియై నృపాలుఁడు దయాయత్తున్ మహాదేవుఁ బ
ల్కు నుమానాథ! గిరీశ! చంద్రధర! నాకున్ సద్వరం బిచ్చితే
ని నిరాఘాటతరప్రతాపుని హిమానీశుభ్రకీర్తిప్రియుం
జనతారక్షణదక్షు నిమ్ము తనయున్ సత్యాకరున్ శ్రీకరున్. 30

క. అనియనుడు శివుఁడు నీమన
ముసఁ గలకోరిక ఫలించు భూవర! కో నీ
వనితకు నిమ్మని కల్పక
జనితంబగుఫల మొకండు జనపతి కొసఁగెన్.

చ. ఒసఁగినఁ దత్ఫలంబు మనుజోద్వహుఁ డాదరమొప్ప నంది పె
క్కసమగుభక్తి మ్రొక్కిఁ గజకంఠునకున్ సతితోడ నంత న
య్యసమవిలోచనుండును సురాసురయక్షసమన్వితంబుగా
విసవిస నభ్రపద్ధతికి విందగుచందము మూసె నయ్యెడన్.

మ. హరదత్తంబగు కల్పవృక్షఫల మార్యస్తుత్య! విశ్వంభరే
శ్వరు కాంతామణి పాణిపల్లవము నిజజ్ఞానంగతిన్ నేమ మొ
ప్ప రుచిన్ లోఁగొనియెన్ సదాశివు మనఃపద్మంబునం జేర్చి శ్రీ
కరమై యొప్పుదినంబునన్ దనయకాంతాలయుక్తి మత్తిల్లుచున్.

వ. ఇట్లు సఫలమనోరథుండై యమ్మహారథుఁడు నిజనగరోన్ముఖుండై
యొక్కనాఁడు. 6

సీ. భక్తవత్సల! విశ్వభర్త! శంకర! నాదు
కోర్కె యీడేర్పుమీ కొంకు లేక
అన్నపూర్ణాదేవి! యంబ! సైకతనిలిం
బిని! నన్ను రక్షించుమీ ప్రియమున
డుంఠివిఘ్నేశ! యుత్కంఠ నున్ముఖవృత్తి
నొందుమీ ననుఁ బ్రోచునోరిమి గలిగి
యఖిలలోకనమస్య! యాకాశగంగ! ని
ర్మలమూర్తి! యొసఁగుమీ మహిమ నాకు

గీ. రమ్యమతులార! యోగి వరివ్రాట్టులార!
యొరిమ సంకల్పసిద్ధి చేయుండు మిమ్ముఁ
గొలిచి యున్నాళ్లు చల్లగా నిలిచినాఁడ
నరుగుచున్నాఁడ మీయాజ్ఞ నాత్మపురికి 35

గీ. అనుచు నాబాలగోపాల మవనిభర్త
యరుగు కాశికలో నున్న యందఱికిని
బెద్దపిన్నతరంబునఁ జేరుగ్రుచ్చి
చెప్పి గమనించె దానేలు సీమఁగుఱిచి. 36

సీ. నలినాక్షితోఁ గాంచనస్యందనం బెక్కి
పెంపెక్కి భూజంఘ భేదనుండు
వారణరథహయవర భటాత్మకమైన
బలము పార్శ్వంబుల బలసి కొలువఁ
గాండిన్యమునిలోకమండలాధిపునకుఁ
దనదువృత్తాంతంబుఁ దగినయట్లు
తేటతెల్లఁగ జెప్పి దీవించి యమ్మహా
మహుఁడు ప్రేమ్మన సంభ్రమమునఁ గదలి

గీ. చని మనోహరరత్న కాంచనవిచిత్ర
బహుపతాకాభిరామంబుఁ బటువినోద
పూరితము నైన తనపురంబునకు వచ్చి
మరల వహియించె గహ్వరి గురుభుజమున. 37

ఉ. సాగరన ప్రతీకృతరసాగరనీరుహాలోచనం గృపా
సాగరుఁ డానుధాంశుకులచంద్రుఁడు క్రమ్మఱ నేలుచుండె నా
శాగజదంతకాంతముల సారెకు నాత్మవిశుద్ధకీర్తి నా
నాగతులన్ విలాసవళనాట్యము చూపుచునుండ నంతటన్. 38

క. గిరిజావల్లభకరుణా
పరిణామసమగ్ర యగుచుఁ బతిదేవత భూ
సురురాణి గర్భవైభవ
పరిశీలిత యయ్యె సకలబంధులు వలరన్. 39

మ. వలుకంబారెఁ గపోలపాళికలు పైపైఁ దోఁచె జాడ్యంబు చ
న్నులఁ బోంకంబు ఘటిల్లె సోఁగలకన్నుల్ వెల్ల గాఁ జొచ్చె ను
గ్గులు విచ్చెన్ వళిభంగముల్ సరులపైఁ గోర్కుల్ తిమింబాసె వి
గ్గలమై చిట్టుటు లుట్టగాఁ చొడఁగ రాకాచంద్రబింబాస్యకున్ 40

మ. గలగాంచుం దమకుత్రిశూలధరుఁ డైకవ్వట్టు బాలుండు పో
త్తుల నున్నాఁడని యాలకించు బయలం దోతెంచు గంధర్వ గీ
తులు కైలాసవసుంధరాస్థలమునందున్ గోల్వ గూర్చుండఁగాఁ
దలఁచుం బాలిక చంద్రశేఖర కళాదర్శస్ఫుగద్గర్భయై. 41

మ. సరి సంభోనిధివేష్టి తాఖిలధరాచక్రాభిరక్షావిధా
చరణుం బుత్త్రుకుఁ గానఁగాఁగల కరోజాతాస్యకుం దోఁచు ని
ర్భరతన్ జిత్తమునందు శత్రువనితాఫాలస్థలీ కుంకుమో
త్కరముద్రాహరణ ప్రవీణఖరఖడ్గప్రాప్తిపైఁ గోరికల్. 42

చ. వలుచనిసొమ్ములున్ వెలుకఁబారుముఖాబ్జముఁ గ్రమ్మునూర్పులున్
బొలకుల నిండుపుత్త్రియును దుమ్మెదబోదలతోడి తమ్మి మొ
గ్గల నగునీలచూచుకయుగంబునఁ బొల్చుపయోధరంబు ల
త్యలసకటాక్షము ల్గలిగి యంగన చూపలరించు భర్తకున్. 43

సీ. అమృతాంశుకులవనాయత వసంతాగమం
బరివీరజయగర్వహరణముద్ర
నిఖిలబాంధుసరోజనీరజాప్తమరీచి
శాంభవ తేజః ప్రచారవీధి

అహిరాజభారనిగ్రహశక్తికారణం
శాఖాధిపతి నిజాశావృతంబు
ప్రియసఖీవీక్షణోచ్చయనసంపల్లక్ష్మి
వల్లభేప్సితలతాపల్లవంబు

గీ. వనఁగఁ జూపట్టి పొదలె నొయ్యన దినంబు
దినమునకు వృద్ధిఁ బొందుచు గోనబు మిగిలి
సాధుసంస్కారసంపత్తి సంస్కృతంబు,
వనితగర్భంబు సౌభాగ్యవర్ధకంబు. 44

ఉ. ఐదు శుభగ్రహంబు లరుణాంశుని గూడుక యుచ్చగంబులై
ప్రోది వహింప సొంపుగల పుణ్యదినంబున రాజురాణి శా
తోదరి గాంచెఁ బుత్త్రి నతులోర్జితదీధితిమిత్రు విశ్వర
క్షాదితిజారిమూర్తి ప్రభుశక్తిసమాశ్రితభానుకైవడిన్. 45

వ. అంత, 46

సీ. వినుతపావనజలంబున మజ్జనము చేసి
కమనీయశుద్ధవస్త్రములు గట్టి
మౌహూర్తికులచేత మార్తాండముఖశుభ
గ్రహముల యనవద్యగతులు దెలిసి
తారతమ్యభావంబుఁ బరికించి పుడమివే
ల్పులకు సువర్ణంబు ధారవెట్టి
పంజరంబుల నున్నపక్షుల బందీల
హస్తుల విడిపించి యర్వాభంగి

గీ. వినుతదానంబు లొనరించి యనుఁగుఁజెలుల
యట్ల నట్టింటఁ బగవారి నాదరించి
నగరదైవతముల నర్చనాసమృద్ధిఁ
దనిపె సుతజన్మదినమున ధరణివిభుఁడు. 47

ఉ. సంచితపుణ్యశాలి నృపచంద్రకళాభరణుండు దా విశే
షించియు శైవహోరుసభఁ జిత్రమణీకృతతోరణంబులున్
గాంచనదీపపాళికలు గ్రామములున్ బహువస్త్రపేటికల్
చంచలనేత్రలన్ దనయుజన్మదినంబున నిచ్చె వేడుకన్.

సీ. ఘుమఘుమనురుమ సంకురితమహా నూతన
మణి వహించువిదూరమహీవిధమునఁ
చిఱుఁతప్రాయముతోడి శీతాంశువుని సొంపు
దళుకొత్తున ప్రదరదిక్తటి తెఱఁగునఁ
గోదనురాయంచ సమ్ముదమున విహరించు
చెలువంబుఁ దలపోచుకోలనికరణి
నవకన్ను తళుకొత్తు ననకుట్మలంబుచే
వఱలుమోహనకల్పవల్లిపగిది

గీ. భాసురోంకారమును గూడి ప్రజ్వరిల్లు
విపులపంచాక్షరీమంత్రవిద్యరీతి
భర్గకళ పూని దీపించుబాలుఁ బొదివి
కూర్మి దనరారె నృపురాణి కువలయాక్షి 4

చ జగతి నరిష్టముల్ దలగఁ జాలి భుజాభుజగాధినాథుపై
నిగుడుచుఁ గల్గుపుణ్యగుణ నిర్మలమూర్తి కరిష్ట మింతయుఁ గా
దగులునె పాయఁగా ననువిధంబున వీడె నరిష్టసంగమం
బగణితభాగ్యలక్షణ విహారికి భూపతిముద్దుపట్టికిన్. 5

మ. పురుషుం బుణ్యముఁ దీర్చి శంకరపదాంభోజాతభృంగంబు భూ
వరచూడామణి పల్లకీపతి నభోవాణీవశస్వాంతుఁడై
సురధాత్రీసురులం భజించి పిదపన్ సూనున్ బ్రభాభాను వే
దరవం బొప్పఁగ ముంజభోజుఁ డని యత్యంతం బొప్పఁ బే రున్నతిన్

శా. గీర్వాణాహతమర్దలధ్వనులు గల్గెన్ సర్వదిగ్వీథి గం
ధర్వీగానము తావకీనములతోఁ దారస్థితిం దోఁచె న
ప్తార్వద్యోతము నిర్మలంబగుచుఁ గాయం జొచ్చెఁ బాథోధియుం
తర్క్యాశ్వాసరతాపముల్ వదలెఁ దన్నామోక్తి కాలంబునన్. 52

సీ. ఆపాదమస్తకం బంగసంధుల వెంట
దుసికిల నూనియ దోఁగ నంటి
ప్రత్యగ్రబింబికావక్త్రచుంబితముగాఁ
బలుచగా నెమ్మేన నలుఁగు వెట్టి
గాజుఁగొప్పెరలలోఁ గమ్మనీకున నూఱు
తలములపైఁ జేర్చి జలక మార్చి
శివరక్ష యంచు మచ్చిక జలంబులు గొన్ని
చులుకమాత్ర మొగంబు చుట్టుఁ ద్రిప్పి

గీ. యొయ్యనొయ్యనఁ దడియొత్తి యుగ్గుచూపి
తిరుగఁ దలయంటి చనుబాల దెలివిగొలిపి
నేత్రముల నంజనము నించి నిద్రవోవఁ,
బాడుఁ బొత్తుల నవరించి బాలు ధాత్రి. 53

శా. నీలస్తంభవిజృంభితోజ్జ్వలహిమానీశుభ్రసౌధంబులో
నాలోలంబగు తొట్టిమంచమున నొయ్యం జేర్చి జోకొట్టి యు
య్యాలో జొంపల యంచు నూఁపుదురు శుద్ధాంతాబ్జవక్త్రాళు లా
బాలుం బాలశశాంకశేఖరకృపాసారైణు గారామునన్. 54

చ. తగినవిభుండు గల్గె నని ధారుణి హర్షము నొందెఁ గల్వపూ
మొగడలవిందుపంగడము మ్రుందటికిన్ మొనసాఁగె తేనికిన్
బెగడుపితృత్రాణభావమునఁ బేర్చుట మానెఁ గృపావిలాసవ
న్నిగమమహాప్రభావగుణనిశ్చితుఁడై నృపసూతి యొప్పుటన్. 55

ఉ. ఉగ్గవనిట్లుపల్కు విమలోష్ఠపుటంబులు విచ్చి సారెకుం
బుగ్గనవవ్వు రెప్పకవ పొందఁగఁ జేయక చూచు దిక్కులన్
దగ్గఱి బోలవాడెడువడంతులపాటలు నాలకించు న
మ్యగ్గుణశాలి యైనమనుజాగ్రణిపుత్త్రుఁడు బాల్యసంపదన్. 56

మ. జగాలై తూలెడు వుట్టు వెండ్రుకల్ రత్నావాలికాబంధముల్
మెడ శార్దూలనఖంబు క్షుద్రికలచే మేలొన్న హస్తాంగుళుల్
గడుఁ జూపట్టిన మద్దికాయలును గల్ గల్లంచుఁ బాదంబులన్
నడువం బల్కెడుగజ్జెలుం గలిగి కన్పట్టున్ గుమారుం డిలన్. 57

సీ. అలికపట్టికమీఁద నతులముక్తాఫల
శ్రీకరంబగు రావిరేక మెఱయఁ
బాలబుగ్గలకాంతి మేలంబులాడుచు
మద్దికాయలతళ్కు ముద్దుగురియ
మణిబంధములయందు మట్టసంబగుచేతఁ
గనుపట్టుహస్తకంకణము లమర
సిగ్గొలుఁగని కటిసీమ నడ్డిగలు గ్రు
చ్చిన గట్టియగు కాంచి జిగిదొలంక

గీ. తొక్కుఁబల్కుల నమృతంబు పిక్కటిల్ల
మురిపమంతయు లావణ్యగరిమ గాఁగ
నడ్గులకు నడ్గులొత్తంగ నల్లనడుచుఁ
బడుచునవకంబు మీఱినపాయమునను. 58

సీ. ఇంతవైభవ మొద్ది హిమశైలనందనా
ప్రమథనాథులు గన్నకొమరుసామి
కిమ్మహాసౌభాగ్య మొద్ది పులోమజా
హరిహయు లగ్నజయంతమూర్తి

కీపాటిసిరి యొద్ది యిందిరామధుకైట
భారులు గన్నపుష్పాయుధునకు
నీలాగుగారవం బెద్ది కౌసల్యాద
శరథేశ్వరులు గన్నఖరవిరోధి

గీ. కిట్టిగోమున నున్కివట్టెట్టు దేవ
కియును వసుదేవుఁడును గన్న కేలిమనుజ
విగ్రహుండగు త్రైలోక్యవిభున కనఁగఁ
బెరుఁగుఁబుత్త్రిండు జనమనఃప్రియ మొలర్ప. 59

గీ. అరఁటిపండన నడుగత్తు ననఘమూర్తి
చెఱకుఁగోలకుఁ జేసాఁచుఁ జిన్నితండ్రి
యనుచు శుద్ధాంతకామినీజనులు చెలఁగి
నడవు దిద్దంగ నడుచు భూనాథసుతుఁడు. 60

గీ. నడుచుధర్మంబు పుడమిపై నడుపవేని
తొలుకుఁబలుకు విరోధులబలము లొలుకఁ
బ్రోది సేనికొమ్మున దాడికొమ్మ
నన్నవివర్ధిల్లెఁ బ్రమథేశ్వరునిసుతుండు. 61

గీ. జలధరమునకు సురధనుర్విలసనంబు
కుంభిరాజంబునకు మదోజ్జృంభణంబు
చంద్రునకు శారదారంభసౌష్ఠవంబుఁ
బోలె జవ్వన మారాజపుత్త్రిఁ బొదివె. 62

సీ. మాంసలాంసద్వయీమహిమ ముక్కంటినం
దనమూఁపురమునకు ననుఁ గనంగ
దిగిభశుండాదండదీర్ఘహస్తంబులు,
భూమిజయస్తంభములో యనంగ

శాస్త్రదృష్టికృతార్థచారులోచనములు
సిరికిఁ బద్మంపుటోవరులో యనఁగ
సాలమానమున నుత్తాలోజ్జ్వలంబైన
రూపు పౌరుషములక్రోవనంగ

గీ. క్షత్రధర్మంబు దాన సాక్షాత్కరించి
యుజ్జ్వలాకారసంపద నొందె ననఁగ
సర్వజనతావిలోచనపర్వ మయ్యె
రాకుమారుండు యౌవనారంభవేళ.

సీ. లబ్ధవర్ణశ్రీవోలంకారరేఖమై
భాసిల్లు నాడినభాషణంబు
హరిణలాంఛనజటాచరణాంబుజములకు
రోలంబపాళమై వ్రాలు మనసు
హరిదంతకరిదంతపరిఘాంతరములకు
బలువెడితోడవులై వెలయుఁ గీర్తి
దర్పితాహితరాజదావానలమునకు
ఘనవర్షధారయౌ ఖడ్గధార

గీ. ప్రచురయాచకలోచనోత్పలములకును
విమలచంద్రాతపంబగు వితరణంబు
గండుమీఱుచు నారాజగంధకరటి
భాగ్యసౌభాగ్యవైభవోద్భాసి యగుట.

చ. చదువక వేదశాస్త్రములు సమ్మద మొప్పఁగఁ జేసె సామునఁ
గదియఁగ వెచ్చి వచ్చె నసికార్ముకచర్మముఖాస్త్రకౌశలం
బాదవె నొకవృద్ధున్ దడవకుండినఁ గానకళావిలాసముం
గాదువ యొకింత లేక ఫణికుండలువంపున రాజసూతికిన్.

సీ. ఎట్టి వల్కులనైన నింతకింతకకథా
సౌరభం బుండిన సమ్మతించు
నేచందమునసైనఁ గాచి చక్కనజేయు
శిథిలరుధర్మంబు శిథిలపడినఁ
బనుబిడ్డనికైన నఁబట్టి త త్త్వముఁ దెల్పి
మారుఁడె దైవంబని తెరవు ద్రోక్క
నీశుభ క్తుఁడు కోరి యీరాని దడిగినఁ
ద్రోయ కిచ్చును దృణప్రాయముగను

గీ. వారినిధిఁ దోఁచు బుద్ధ్యదప్రాయమట్లు
త్రిజగములు భర్గ తేజోబ్ధిఁ దేల సెఱుఁగు !
గర్భశైత్యుండు కలిదోషగర్వహరణ
భూరిసత్కీర్తి శ్రీముంజభోజమూర్తి. 66

శా. మత్తారాతినృపాలకంధరలు దుర్త్రింపం బుట్టి క్రొన్నెత్తురున్
హ త్తన్ జిప్పిలు చెమ్మఁగ్రిమ్ము నసిధారాధ్వంబులే పెట్టి యు
ద్వృత్తిన్ వచ్చును జిక్కువారక సమిద్వీథిం జయశ్రీతదా
యత్తత్వంబు వహించి చిత్రఘటనావ్యాపారపారీణ యై. 67

సీ. తడకిండ్లవగ మాని తడవిండ్లవగ వూని
మందోదయముండయ్యె మగధభర్త
పదమంచు నడవంగఁ బదమంచు లవియంగ
గునను కథ్యసించు నాకురువిభుండు
అలము లెత్తుటడించి యలము లొప్పఁగఁబొంచి
వనవాటుకటు నేఁగె వత్సరాజు
కలను సేయుచలంబు కలను లేక బలంబు
నెఱఁదప్పి దిటదప్పె నిషధనాథుఁ

గీ. డహహా! ఫాలాక్షశూలధారాగ్రశాత
ముఖమహోఖడ్గవల్లరీసఖభుజాహి
సార్వభౌముండు ధైర్యనువర్యశౌరి
రాజశంకరీరవుఁడు మంచభోజు కలిమి.

శా. మెట్టం డెన్నఁడు నుగ్రధాటి రణకుంభివ్యగ్రభాగంబులన్
బట్టం డెన్నఁడుఁ గేలఁ జాపలతటిత్ప్రకూరరబాణంబుతో
ముట్టం డెన్నఁడు మండలాగ్రము జయాంభోరాశి భూభర్త
వాజ్ఞిం గొట్టము చేయుచుండుదురు నిర్వీర్యాత్ములై శాత్రవుల్

గీ. స్ఫటికశిలయందుఁ గలయుంగఁ బ్రతిఫలించు
డాసనపుఁబూవుకెంజాయతళుకువోలెఁ
దండ్రిగుణసారవిస్ఫూర్తి తనయునందు
నాఁడునాఁటికిఁ బర్విశోభంగవచ్చు.

చ. భసితముఁ బాముబేరములుఁ బచ్చికరీశ్వరవృత్తి వేఁడి బ
ల్విసముఁ గరోటిపాత్రికయు వృద్ధతరంబగు నుక్షరాజమున్
నొసలివిలోచనంబు విడనూకి శుభోజ్జ్వలలక్షణంబులన్
బర నటియించుశంకరునిభాతి మనోహరనూతి పొల్పగున్.

సీ. పరమపావనమనఃపంకేరుహమునకు
హారగాథ పరిమళవ్యాప్తి గాఁగఁ
గమనీయసత్కీర్తికల్పవల్లికి సర్వ
విభుఁడు పెన్గాఁకటి పేరు గాఁగ
మానితనిజభుజామందారశాఖకు
దానోదకము పూవుఁదేనె గాఁగఁ
బ్రణుతనానానూత్నగుణరత్నముల కీశ
భక్తవర్ణములునిక్కపట్లుగాఁగ

గీ. మండలాగ్రివలమునకు మత్తవైరి
గేహినీబాష్పధారలాజ్యాహుతులుగ
వసుమతీశ్వరకోటీరవజ్రకలిక
రాజనందనుఁ డొప్పు హేరాళముగను. 72

శా. ఆరాజన్యకులావతంసము భుజాయత్తాసికాలాహిచేఁ
గ్రూరారాతులప్రాణవాయు భరముల్ గ్రోలించుచో నెక్కొ త
న్నారీలోచనపద్మపత్త్రిషులలోనం బల్విషం బిట్టిచి
త్రారంభం బతఁడం దెకాక మఱి యొందైనం (గనం) బోఁబనే 73

గీ. జలజవదనలు మీనలోచనలు చక్ర
వాకవక్షోరుహలు నైన వసుమతీశ
కన్యకాసింధువులు పేర్మి గడలుకొనఁగఁ
జెట్టవట్టిరి లక్ష్మణశ్రేష్ఠు నతని. 74

చ. వినయమునన్ వివేకమున విక్రమసంపద సాధులక్షణం
బునఁ గొదయింతలేక ఫణిభూషణు సత్కృప గల్గి విశ్వభూ
జనసుతిపాత్రు నింపలర సాగరకాంచికి నాథుఁ జేసెఁ ద
జ్జనకుఁడు శైలదంతికిటి సర్పవిభుల్ ప్రమదంబు నొందఁగాన్, 75

క. ప్రాయమునఁ గొంచెమయినన్
న్యాయము భుజశక్తి నరవరార్కుఁడు మిగులన్
గాయు దవానలకీలా
ప్రాయప్రబలప్రతాపబహుళాతపముల్, 76

గీ. ముదియువటభూజమందున మూలబలము
వదలముగ నూడ లొయ్యన గదియురీతి
జరఠనృపుఁ బాసి తత్పుత్త్రుఁ దరుణుఁ బొదవె
మూలప్రాభవము లొండొండ ప్రట్టి కొల్లఁ. 77

క. తల్లిగల ప్రజలకై పడి
బల్లిదుఁడగు నతని బాహుబలమున ధరలో
నెల్లజనులు పోషించిరి
చల్లనమై రామరాజ్యసౌఖ్యముఁ గనుచున్.

క. నరవరుఁ డేల "శతాయుః
పురుష" యనెడు వేదవాక్యముగఁ బ్రజ బ్రదుకున్
ధరఁ గొంద్రవేయఁ బండున్
దొరఁగున్ వర్షంబు సావితో నెయ్యెడలన్.

క. హృత్పృథమేచక యయ్యును
దత్పార్థివుఖడ్గయష్టి ధవళయశశ్శ్రీ
నుత్పాదించున్ బ్రథిత రి
పూత్పలగంధిస్మితంబు నొగిలె ననుక్రియన్. 8

క. హరుఁడు జగంబుల నుండఁగ
హరునందు జగంబు లుండ నాత్మ నెఱిఁగి భా
సురవిజ్ఞానాంబుధి భూ
పురందరుఁడో యనఁగ ముంజభోజుఁడు వెలయున్, 8

క. సుతసుగుణశాలి యగుతన
సుతునందు ధరిత్రి నిలిపి సొబగొందుట హృ
ద్గతిఁ గనుఁగొని ప్రమథేశ్వరుఁ
డతివయుఁ దాఁ గాశికకును నరిగెడు నెడలన్. 81

క. భవసంభవసౌఖ్యంబుల
చవు లొల్లక శుభుర మూద్బునర్పతు పోలెన్
దవు లూడిచి ప్రమథేశుఁడు
సవినయసుతుఁ బల్కె నిట్టిచందము తోడన్. 83

చ. చదివితి నాల్గువేదములు శాస్త్రము లాఱుఁ దదన్యవిద్యలున్
సదభిమతోక్తదక్షిణల యజ్ఞము లన్నియు నాచరించితిన్
దుది నిను గూర్మి బంధుజన తోయజసూర్యునిఁగంటిఁబుత్త్రుఁగాఁ
గొదువ యొకింత లేక కనుఁగొంటి నిహంబునఁ గల్గుసౌఖ్యముల్.

గీ. చాలఁ దనిసితి నిందుల సౌఖ్యలబ్ధి
గరిమతోఁ గాలు కే లాడుకాలమునన
విశ్వపతి నీశుఁ గాశికావిభు భజించి
యుల్లమున నున్న యుడు కాఱి యుండవలయు. 85

గీ. శైశవంబునఁ జదువును జవ్వనమున
భోగసక్తియు వార్ధకమున మునీంద్ర
వృత్తి నిలుచుటయును మీఁద విపులయోగ
కలన మై ద్రోఁచుటయు మనకులమునడక. 86

ఉ. కావున నేను గాశిఁ గఱకంఠు భజించి సమస్తపావి
ద్రావణజాహ్నవీసలిలధారలఁ దోఁగెదఁ బుట్టువుం దిగం
ద్రావుటకై మదుద్యమము దప్పదు నిక్కము మామకాజ్ఞ నీ
భూవలయంబు తొంటినృపపుంగవులట్టులఁ బ్రోవు నందనా!. 87

క. దొరకు నిరంతరపుణ్యము
పరోపకారమునఁ, గరము పాపము వచ్చున్
బరపీడనంబుచే నని
పలుపడి పయుశాస్త్రవిదులు పలికిరి వత్సా!. 88

క. కావున పరోపకారము
వేవిధములఁ జేయుబుద్ధి విడువకు పాపై
కావాసము పరపీడన
మా వీడుము తప్పిసక్తి యార్యస్తుత్యా! 89

మ. నయశాల్యున్ మతిగీష్పతిన్ బ్రబలసేనాపోషసేనాని న
వ్యయగాంభీర్యపయోనిధాను శుచితావ్యాసక్తి గాంగేయు స
త్యయమప్రోద్భవు ధైర్యహేమగిరి సంధాజామదగ్న్యుం దశ
రథరామున్ సచివాగ్రణిన్ బెనుపు తత్కార్యసంసిద్ధికిన్.

గీ. గోపకుం డావునల్లనఁ గుస్తరించి
యొయ్య నొయ్యన దుగ్ధంబు లొడుచుకరణిఁ
బ్రజలచిత్తంబు గందనివగిది నడచి
ధర్మవర్తనమునఁ గాంచు ధనము లనఘ!

గీ. ఎంతయుపరాధ మంతయు నెగ్గు సేయు
నిధివిధం బెట్టులట్లనె వేల్పు లగ్ని
ఫలము చేకొను నందాఁక బట్టిపట్టి
వని విసర్జింపఁ గార్యసంభావ్యబుద్ధి

వ. అని ప్రమథేశ్వరుం డనేక ప్రకారంబులఁ దనకుమారునికి విద్యాప్రకారం బెఱింగించి తనయుద్యోగంబునకుఁ బరితః నతని సుచితవచనంబుల నూఱడం బలికి ధర్మపత్నితో ముక్తంబునకు నవిముక్త ప్రయత్నంబునం జనియె నంత.

ఉ. తండ్రి విరక్తుఁడై మునిమఠంబునఁ గాశికిఁ జన్నపిమ్మటన్
దండ్రియుఁ దల్లియుం గురుఁడు దాతయు దైవము నై మహీం
దీంద్రవహింపఁ బ్రోచు నరదేవశిఖామణి వైరిమండలం
బాండ్రిను బిడ్డలన్ విడిచి యద్రిగుహాగృహముల్ భజింపగా

ఉ. ఆ ప్రమథైకలక్షణ సమాచరణాత్ముఁడు ముంజభోజభూ
ప్రియుతుండు వారిధులు మేరగ నుద్యమలోక మేలుచున్
సాదులఁ బేదలన్ విభవసాంద్రులఁ జేయుచు నుండి యొక్క
నా దివిషన్నదీనుకటు వాత్మఁ దలంచుచుఁ బల్కు నీక్రియన్

క. ఈకాంతలు నీతనయులు
నీకాంచనరాసు లెల్ల నెన్నఁడు ధ్రువముల్
గాకుండు టెఱిఁగి బుధులకుఁ
గాకోదరరాజశాయిఁ గని మనవలదే ? 96

క. చదివియు వివేక మెఱుఁగక
మదమున హరికథలు చదువ మఱచినమూఢున్
గుదియింపవె యమకింకర
పదభిదురకఠోరఘోరపాతములు తుదిన్. 97

క. శ్రీకంధర పదజలజా
లోకనవిముఖాత్ములైన లోకుల నెటుగ మా
లోకించిన ప్రాజ్ఞుల కా
లోకింపఁగవలదె లోకలోచనమూర్తిన్. 98

క. అని తోఁచుచున్నయది నా
మనమున నట్లయ్యు మమత మానదు సుతదా
రనికాయంబులమీఁదట
మానుకొని మున్నట్టికర్మములు సేసితినో. 99

క. ఈ విషయసంభవంబులు
పోవిడు మని తెలిపి చెప్పి పురహరుఁ గొలువన్
ద్రోవ కనుపించుపుణ్యుని
దేవుం గాఁ జూతు నొక్క ధీమార్గమునన్ 100

క. సద్గురునాథ కటాక్షసు
ముద్గతకారుణ్యలాభమునఁ గాక తగన్
హృద్గోచర మెట్లగు దివి
షద్గంగాధరుపదాంబుజద్వయి నాకున్. 101

క. అహికంకణుపాదాంభో
రుహములు గనువాఁడ సద్గురుసత్కృపకతనన్
సహియింపఁగ నోపని దు
స్సహసంసృతి యిదియు నొక్క సౌఖ్యము కాదే! 102

గీ. అరసి యెంతటి వారికి నందరాని
నీలలోహిత పదమహానిధిఁ గనంగఁ
దత్త్వవిదుఁడైన దేశికోత్తంసుసదయ
మగు కటాక్షాంచలంబు దివ్యాంజనంబు. 103

గీ. చేవ సంసారభవసుఖక్షితిజమునకు,
నావ కలుషాంబునిధి తారణంబునకును,
త్రోవ దుర్లభతరము ముక్తిదుర్గమునకు
శ్రీమదారాధ్యపాదరాజీవసేవ. 104

ఉ. కాయము శారదాంబుదనికాయమువోలెఁ దలంప నధ్రువం
బాయువు భిన్నకుంభగతమైనజల గతిన్ వసించు నీ
ప్రాయము నత్తె నా దగగు పంచమ (?) వాసరభోగ్య మింక నా
కాయజవైరిఁ జేరుటయె కర్జము నాకు గురూక్తిపద్ధతిన్ 105

క. ముక్కంటిమూర్తి యిదియని
నిక్కంబుగఁ దెలిపి చూపనేర్పుగురుఁడు నా
కెక్కడఁ గలిగెడి దైవమ!
అక్కట నాప్రార్థనంబు నాలింపఁగదే! 106

గీ. అనువిచారంబుతోడ నన్యములు నెవ్వి
యును సహింపనొల్లక మనసులోనఁ
దగినదేశికు నరయు సద్గణినాథుఁ
డొక్కరే యిట్లు కలగాంచె నక్కజముగ. 107

గీ. అక్షమాలావిభూషితుం డరుణజటుఁడు
పాండ్రుభసితాంగరాగుఁ డై వచ్చెఁ దొఁడు
తెరువుఁ జూపంగ నరిగి భూవరుఁడు నడిచి
ఖండపరశునినగరంబు గాంచి కొండ. 108

వ. ఇట్లఖిలజగన్మండనంబగు నక్కొండయందు నధిరోహణంబు చేసి తదీయంబులగు బహువిశేషంబులకుఁ బ్రతోషంబుఁ బోషింపుచుఁ దోడ్తెచ్చిన యథోచితపరిచారంబున నందికేశ్వరానుగ్రహంబు వడసి జ్యోతిర్మయంబగు చేతోజదమను దివ్యభవనంబునఁ జొచ్చి సప్తకక్ష్యాంతరంబులు గడచి యగ్రభాగంబున. 109

క. ఖరకరహిమకరవైశ్వా
నరదీప్తుల ధిక్కరించి నానాదిశలన్
బోరిఁబోరిఁ బొదివెడి రుచిక భీ
కర తేజము గాంచి ధరణికాంతుం డంతన్. 110

గీ. అధికతర సంభ్రమంబున నంగకములఁ
బులకజాలంబు చెమటయు నెలకొనంగఁ
బొగడ దగ్గఱిలోఁగి యబ్బూభువరుఁడు
చిత్రరూపంబులోఁ దని శిక్షితుఁడ న్న్య.

గీ. ఇట్లు నిర్వ్యాజగందియు నెట్టికేల
కు నరనాథుఁ డచల భక్తిధనుఁడు గాఁగ
నమ్మహోదార తేజంబు నక్షిమార్గ
మునకుఁ గోచరముగఁ జేసి యనుపదంబు. 112

సీ. చందనోజ్జ్వలశివా స్తనమండలము బోలు
 వెలిగుబ్బమూపురం బలము వాని
వెండిగుబ్బలిచక్కి నుండియు శశిలంబు
 దానయై యున్న చందంబు వాని
ఘనుబాము రెడ్డిగంబున మించి వలపూచ
 లావృతక్షితిపోలె నమరు వాని
భసితచర్చాసముల్లసితుఁడై చంద్రికా
 న్వితహిమాచలమూర్తి హెచ్చు వాని

గీ. జడలఁ దుటిమినరే జేనిరొండల వడియు
నమృతసేకంబుచేతఁ బ్రాణములు వడయు
విధుశిరోమాలికలు చేయు వేదవాక
మునకు మోదించు వేల్పుఁ గన్గొనె నృపుఁడు.

ఉ. ఆ మునిమానసాంబుజ విహారమరాళు నగేంద్రకన్యకా
స్వామిఁ ద్రయీమయాత్ముఁ బురువత్రయ మూర్తి జగన్నివాసు
శ్రీముఖసంచరద్భవతిలకసాంద్రశరీరమహాస్నమూహము ఫా
లామృతభానుమాళిఁ గొసయాడె మహీరమణుండు మ్రొక్కుచు

క. తనుఁ బ్రస్తుతించు భూవిభుఁ
గని కరుణారసము దొలుక గౌరీవిభుఁ డ
ల్లనఁ జేరఁ బిలిచి యిట్లని
యె నిఖిలదశనాంశుచ్ఛటలు పొలుచుఁ బొడువన్. 1

క. ఇటు రమ్మర్భక! నీ మది
ఘటియిల్లిన చింత విడువు, కలిగెడి నీకున్
గుటిలభవబంధపాశ
త్రోటనసమర్థుండు సద్గురుండు వెలివడు ఖనీ.

క. నాచేతఁ బఱపుపడి శై
వాచార్యవతంసుఁ డుద్భటారాధ్యుఁ డిపు డీ
భూచక్రంబున నున్నాఁ
డాచతురాత్మకుఁడు నీకు నగు గురుఁ డధిపా. 117

క. అనువృత్తాంతంబుం గలి
గిన కలఁ గని మేలుకాంచి క్షితిపతి చిత్తం
బున నానందాద్భుతములు
కచుపట్టఁగ నుండె నంతఁ గడచెను నిశియున్. 118

వ. ప్రాతర్వేళ సమగ్రకృత్యములు నిర్వర్తించి ధాత్రీభుం
జాతారాధిపమౌళి రాత్రి కలయుదాయూయుచందంబులం
బ్రీతిం బల్కిన వల్కు లాప్తులకుఁ జేపక చెప్పినన్ వారలున్
జేతోవీథుల విస్మయిల్లి నృపునాశీర్వాదముల్ మున్నుఁగాన్ 119

చ. వలుకుదు రిట్లు వింటివె నృపాలశిఖామణి! నిశ్చలంబుగాఁ
దెలిసినవాఁడ వీవు భవదీయమనోరథముల్ ఫలించుటల్
తలఁప విచిత్రమే గిరిసుతాహృదయేశుఁడు భక్తులైనవా
రల కర చేతిలోని సురరత్నము కొంగుపసిఁడి యారయన్. 120

క. కలలోనఁ గంటిఁ జంద్రిక
కలభూషణు ననుట యొక్కకడిఁదియె నీకుం
గలకంఠుభక్తి యేరికిఁ
గల దిప్పటి నలుసున జగన్నుతచరితా! 121

వ. ఈవు కృతపుణ్యుండ వీవు తలంచిన సంకల్పంబు నిర్వికల్పంబుగా
ఫలియించు సంశయంబు లేవదని ధరాబృందారకులు భూపురం
దరుచేత సంభావితులై యథేచ్ఛంబుగాఁ జని రంత ముండభోజుండు
దాఁ గన్నసుస్వప్నంబునకు నచ్చెరువందుచు నిది నిక్కంబగు

నోహో యనుచు శంకరుఁడు నాపాలం గృపాలుం డగునో యనుచు నానేకప్రకారంబుల మనోరథపరంపరాపరతంత్రు యుండె, నక్కాలంబున నొక్కనాఁడు ముక్కంటి యా దివ్యవాచి

సీ. పుట్టె నే గుణభర్త భువనాద్భుతముగాఁగ
నాగేంద్రహారుమానసముచే వలన
నుండె నే యాచార్యమండలేశ్వరుఁడు భూ
మండనంబగు ఖ్యాతిఁగొండయుండుఁ
గట్టె నే దేవతాగ్రణిచేతఁ గంకణం
బలఘుచకులదైన్య మవనయింపఁ
గాంచె నే యారాధ్యపంచాననుం డన్య
మతవిభేదకప్రదాచతురబుద్ధి

గీ. గరిమ నెలకొల్పె నేమయ్యగారి తోఁడు
తరలకండంగ ధర శైవధర్మవృత్తి
యట్టి శ్రీయుద్భటస్వామి యరుగుదెంచె
రాజకుంజరుఁడగు ముంజభోజుఁ గూర్చి.

మ. భసితోద్ధూళితదేహకాంతులు శరత్ప్రాలేయభానుప్రభం
బరచేయన్ బహుశైవలక్షణములన్ భాసిల్లు నమ్మూర్తి శాం
తిసముల్లాసము పొఁ దలిర్ప నట ధాత్రీనాథునాస్థానరం
గసమీపంబున నిల్చె నుద్భటుఁడు శ్రీకంఠాపరాకారుఁడై.

క. చట్టలుఁ గాఁ నురగ భువిం
బుట్టినక్రియఁ దేజరిల్లుపుణ్యుని గురుతా
ట్పట్టాభిషిక్తుఁ గన్నుల
పుట్టువునకు ఫలముగాఁగ భూపతి గాంచెన్,

గీ. పాయకుండినవాఁడో ప్రాగ్భవమునందు
నలపురారాతి తెలిపినఁదెలిసినాఁడో
అట్లు వచ్చిన గురుమూర్తి నతఁడ యుద్భ
టాహ్వాయుఁడు గాఁగఁ దలఁచె నయ్యవనివిభుఁడు. 126

మ. మన మానందరసాప్లుతైకకలనన్ ను_త్తిల్లఁ గంఠీరవా
సనముం బూర్వనగంబుడిగ్గు రవితేజంబు డిగ్గి పాపౌఘమ
ర్దనమంగా దద్గురుసార్వభౌముని పదద్వంద్వంబుఁ గోటీరం
త్ననికాతోల్ల బదంశుమంజరులచేతన్ గప్పె రాజన్యులన్. 127

గీ. ఎత్తితుఁడై యిట్లు మాంపాహి పాహి పాహి
యనుచుఁ బులకాంచితాంగుఁడై వలుకునృపతి
లేవ నియమించి యా గురులింగమూర్తి
పెట్టె శిరమున హస్తమంచు సంప్రీతి భూతి. 128

క. అహితాంతకుఁడగు ధరణీ
మహిళారమణుఁడు శంభుమానసవుత్త్రిన్
విహితనవర్యారచనా
ప్రహ్వాష్టుఁ గావించె వినయభాసురుఁ డగుచున్ 129

సీ. శరదిందుచంద్రికాచారుప్రభాలబ్ధి
యఖలదిక్కులు నిండి యునికిగాని
నిత్యనిస్సాదమానితదేహసంవ త్తి
మించి చూపరుల బొంకింపు గాని
అతిశాంతనిజకటాక్షాంచలసామగ్రి
తలఁపులోపలి శుద్ధిఁ దెలుపుగాని
అమృతధారార్ద్రివాక్య శ్రేణిఁ బశువుల
నైనఁ దజ్ఞులఁ జేయఁ బూనుగాని

సీ. పాపపుంజంబు విరియింప నోపువానిఁ
బుణ్యఫలపుట్టినిల్లనఁ బొల్చువాని
సకలశైవాగమార్థలక్షణధురీణు
సకలవిజ్ఞాను నుద్భటుఁ బలికె నృపుఁడు. 1!

క. వింటి నటమున్న యోగము
కంటిఁ గృప నిన్ను నేఁడు కౌతుక మొదవన్
గంటి భవాంబుధి గుల్ఫము
బంటి సుమీ నాకు నింకఁ బరతత్త్వనిధీ! 1!

శా. ఆదిబ్రహ్మకపాలభూషణుఁ ద్రిమూర్త్యాత్మున్ శివున్ వహ్నిచం
ద్రాదిత్యానిలభూమరుత్పథిపయోయజ్వస్వరూపున్ జిదా
మోదున్ శంభు భజించి యోగిజనతాముఖ్యుండవై యున్న నీ
పాదాబ్జంబులఁ గంటిఁ బాశములచేఁ బట్టాడి శైవాగ్రణీ! 1{

క. అజతుల్యాహారమహత్త్వము
నిజముగఁ దెలియంగ నోపు నేర్పును గనఁగన్
గుజగుజయగు నా చిత్తం
బు జనస్తుత! బుద్ధి చెప్పి పోవవె యన్నన్. 18

క. అఖిలాత్మవేది విం(దియ
సుఖదూరుఁడ వాదిశైవచూడామణి వు
న్ముఖమంత్రఫలుఁడ వాగమ
సఖబుద్ధివి దేవ! నీవు సామాన్యుఁడవే! 13

ఉ. ఏమి తపంబు చేసి పరమేశ్వరు నేక్రియఁ గొల్చినాఁడనో
యేమి మునుపంటిపుట్టువున నిట్టిగురూత్తము నిన్నుఁ గంటి మ
త్కామిత మబ్బెఁ బాపములు గ్రాఁగె విముక్తికురంగలోచనా
కోమలదృగ్విలాసములు గొల్లలు పట్టుదు నింక మీఁదటన్. 13

క. శివలింగము ధరియింపని
యవివేకికి సహాయుఁ బరము సంద దనుచు వే
దవిదులు చెప్పఁగ విని విని
తవులుదుఁ జింతాభరంబు తత్త్వార్థనిధీ! 136

వ. కావున లింగధారణప్రకారంబును గురుశిష్యవర్తనంబును శివా
ర్చనావిధానంబును సవిశేషంబుగాఁ జెప్పి నన్నుఁ గృతార్థుఁ
జేయవే యనుచుఁ బునఃపునః ప్రణామంబులు గావించు నృప
సార్వభౌమునకు గురుసార్వభౌముం డిట్లనియె. 137

క. క్షితివర! నీయుత్సవము మె
చ్చితి మల్ల తలంపు వలయు శ్రీకంఠుపైఁ
గృతపుణ్యుఁడ వీవు మహా
మతిగణ్యుఁడ వీశుభక్తి మరగినకతనన్. 138

క. ఈ యంగన లీయాత్మజు
లీ యర్థము లీ దళంబు లిన్నియును దృణ
ప్రాయములు సేసి మదిలో
నాయిందూత్తంసు నిలిపి తద్భుత మధిపా! 139

ఉ. భూరిసువర్ణపుష్పములఁ బూజ యొనర్చినవాఁడ వీవు కా
మారి కురారిబాణుఁ ద్రిపురారి మఖారి గజారిఁ బాపసం
హారి ననేకజన్మముల నట్టివిధం బొనగూడకుండినన్
వారిజనాభికైనఁ గనవచ్చునె శంకరుభక్తి భూవరా! 140

సీ. హరున కర్పింపనియన్నంబుఁ గుడుచుట
పచ్చితోచ్ఛిష్టంబుఁ గుడిచినట్లు
భవున కర్పింపనినీరు ద్రావుట
మానక యాసవం బానినట్లు

శివున కర్పింపనిపువ్వుదావి గోరిలట
కుణపఘ్రాణం బోలిఁ గ్రోలినట్లు
శంభుభక్తుఁడు గానిజడబుద్ధి నఁటుకు
గెంటక చండాలు నంటినట్లు

గీ. పశుపతికిఁ గానిపుణ్యంబు పట్టుటయును
భావములు సేయుయత్నంబు పట్టినట్లు
లనుచుఁ ప్రాజ్ఞులు విజ్ఞాన మతికయిల్ల
నన్ని తెలుఁగులఁ బూజింతు రష్టమూర్తి.

క. ఉత్తమకులజుండై గురు
వుత్తముఁడై వేదశాస్త్రపరశబ్దార్థా
యుత్తమశివనిజమునుగల లో
కోత్తముఁ గురుఁ జేరవలయు సర్వేనాథా!

క. శ్రద్ధాభక్తిసమృద్ధిఁ బ్రి
సిద్ధుండై చెప్పినట్ల చేయుచు నెందుఁ
గ్రుద్ధుండుగాక శాంతియు
సిద్ధాంతము సేయువాఁడు శిష్యోత్తముఁ డగుఁగా.

క. శివదీక్షలేక మోక్షముఁ
దపులఁడు గనుఁ డెంతవాఁడుఁ దనయంతనె యు
ట్లవుఁగాన భక్తిగలిగిన
భవదూరుఁడు లింగదీక్ష భజియింపఁ దగున్.

సీ. భరతేశ! విను లింగధారణంబునకును
వివరింతుఁ గాలంబు విశదఫణితిఁ
గడుభాగ్యములు శరత్కాలము వైశాఖముల్
జ్యేష్ఠఫాల్గునమార్గశీర్ష సంజ్ఞ

తంబులు నెలలు మధ్యమములు మాఘంబు
నాషాఢమాసంబు నగుఁ గనిష
ఠంబు చైత్రమును బుష్యకమును భాద్రపదమును
శ్రావణంబును నవరంబు లయ్యె

గీ. నుత్తమంబగు సూర్యచంద్రోపరాగ
కాలముల నిందిరంబగుకాలమైన
ధవళపక్షంబు బహుళపక్షవశమైనఁ
బంచమియు గ్రాహ్యములు సుమ్ము భవునిఁ బూజ. 145

గీ. చవితి నవమిని షష్ఠి నష్టమిని బున్న
మను జతుర్దశి దీక్షకు ననువు గాదు
కడమతిథు లుత్తమములు శంకరు భజింప
నింక నక్షత్రయోగ్యత నేర్పరింతు. 146

సీ. మంచిది రోహిణి మఖ లెస్సయది యుత్త
మము పునర్వసువు పుష్య మగుహితంబు
మృగశీర్షమును గ్రాహ్య మగు హస్త ప్రస్తుత
ప్రథితంబును మనూరాధ యుత్త
రోత్తరాఫల్గును లుత్తరాషాఢయు
శాస్త్రోక్తములు సాధుసమ్మతములు
రేవతి ముఖ్యంబు భావింప మూలయు
సర్వంబు హరదీక్ష కవనినాథ !

గీ. రాసులందుఁ జరమైనరాశి విడిచి
మానితంబగు నచలితంబైనయదియు
గురుబుధోదయకాలంబు లురగహార
ధారణమునకుఁ దగఁ బాపదూరగతుల 147

చ. ధరణిప! ఇట్లు దోషరహితంబగు కాలమునందు గంబికే
శ్వరుఁ డుతియించుచున్నవాఁడు రసాస్థలిఁ జేరెఁడుబంటి డొల్పి పెం
పరయఁగఁ బూర్వపాంసువున నానుషి కాస్యముఁ బూన్చియుంచు
నిరువుగ నొక్క వేది రచియింపఁదగున్ వలుమూల లేర్పడన్.

క. ఆయరుఁగుమీఁద వాఁకి
ళ్లాయతముగ నాలు గమర నతికమ్మముగాఁ
జేయందగు శృంగారా
ధేయంబగు మంటపంబు ధీరవిచారా! 14

క. విలసితగోమయజలముల
నలికిన తన్మంటపమున నైదగువర్ణం
బుల బియ్యము చేస్థండిల
మలవడఁగ వలయు సుజ్వలాంగ్రియతోన్. 150

గీ. మహితవుష్పోపచారసామగ్రిచేత
నిగ్గుదేరెడి మృత్పాలమునిగ్గుచేత
ధూపదీపాక్షతాదిబహూపచార
రచనచే నొప్పసందు సంరంభ మెసఁగ. 151

ఆ. కనకకృతములొండెఁ గాక వెండివియొండెఁ
గాక రాగివొండెఁ గాక మృణ్మ
యంబులొండెఁ గల్గినవి పంచకలశంబు
లమరమూర్తి నిలుపనగు నరేంద్ర! 152

చ. అలఘునవాంశుకావృతములై తగుతక్కలశంబు లన్నిటిం
గొలఁకునఁ జెర్వ్వనం గలయుమత్సితతోయములందు పేశకుం
గలయవి మంత్రపూర్వకముగాఁ గొని నిండఁగఁ బోసి వాటిలో
పల మణు లెన్నియైన నిడిపై నవతంతుగవాక్షముద్రికల్. 153

క. సవరించి చూతపల్లవ
నవదూర్వాంకురకనత్కుశ నాగదళా
ది విశేషభద్రవస్తువు
లవిరళముగ నిలుపవలయు నందులలోనన్. 154

వ. ఇట్లు తీర్థాంబుపూరితంబుగాఁ దత్సమంచితకలశపంచకంబున "ఓం మాపస్సర్వా" యను వేదమంత్రం బావహించి సకలమంత్రసారంబును మునిజనమనఃకమలకర్ణికాప్రపంచకంబు నగు పంచాక్షరంబున్ముఖంబు గావించి యీశానతత్పురుషాఘోర వామదేవసద్యోజాతంబు లనంబరఁగు వామదేవవదనంబులకు నలంకరణంబులై యైదును నాలుగు నెనిమిదియుఁ బదమూఁడు నెనిమిదియు ననఁ గలుగుసంఖ్యం బ్రఖ్యాతంబులై విశిష్టంబులగునయ్యష్టాత్రింశత్కళాసంస్మరణంబు సేయుచుఁ బూర్వోక్తంబగు తండులస్థండిలంబున నుత్తరాభిముఖుండై గురూత్తముండు కృతహోముండును, స్వస్తికాసనస్థుండును, విభూతిపట్టభాసురుండును నగుశిష్యునకు నంగన్యాసకరన్యాసంబు లాచరించి త్రివారంబు తత్కలశవారి నతనియుత్తమాంగంబు ప్రోక్షించి నిరీక్షణంబు, 155

సీ. ఆపంచకలశంబులందు నొక్కటి శివ
కుంభంబుగాఁ బూని కోలి తీర్థ
సలిలధారలు చల్లి తోఁచి గంధాక్షతం
బులచేతఁ బూజించి నలుదెఱఁగుల
నాల్గుకుండలు నించి నడిమికుంభంబున
క్షీరంబు పోసి ప్రాచీస్థితంబు
దక్షిణస్థితము నుత్తరసంస్థితంబును
బశ్చిమస్థితమునై వరగువాని

గీ. తోసు బెరుఁగును నెయ్యిని జేనిఁటుయును
బంచదారయుఁ గ్రమముగఁ బోదుకొల్పి
పెంచ్చి యష్టాంగధూపంబు లిచ్చి శంఖ
కాహళాదికములు మ్రోఁతగడలుకొనఁగ.

వ. స్వస్తికవిస్తృతంబగు కూర్మాసనంబు నిర్మించి ప్రాణప్రతిష్ఠాగబులగు మంత్రంబులు తంత్రపురస్సరముగా నుపన్యసించి శంఖచక్రాదిముద్రికాకారంబులుగల దైవత్ప్రముఖ్యు నుద్దేశించి "ఆవస్సిద్ధిర" స్త్వనుచుఁ దన్మస్తంబు హస్తంబునం గుస్తరించి "నమస్తే హస్తే భగవన్" అను వేదమంత్రంబుతోడ నీః తేజోవిరాజితంబును అశేషపాపత్రుటనాకర్త్రృణిమూర్తియు విజ్ఞానప్రజ్ఞాప్రదర్శనదీపాంకురంబును, గంధపుష్పాద్యుపచారతంబును హృద్యనైవేద్య ప్రహృష్టంబునగు జ్యోతిర్లింగః "సకదాచిద్వియోజయేత్" త్తనుమఁ బుష్పాంజలిపూర్వకంబ వినమ్రైకధురీణుండగు నతనికి సద్గురుండు ప్రాణలింగంబు చేవలయు నిది లింగధారణప్రకారంబు.

క. అన విని హర్షాశ్రులు రసఁ
గొనలం దఱుగొత్త రాజు గురురాజునకున్
బునరభివాదనములు ధృతి
నొనరిచి యిట్లనియె వినయయుతమానసుఁడై. 1

చ. తెలిపితి లింగధారణవిధిన్ గురువల్లభ! సర్వశక్తున్
దొలఁగక శిష్యుఁ డెల్లపుడు ధూర్జటిలింగము నెట్టికాపులన్
నెలకొనఁ జేయఁగావలయు నీమది నద్గుణించు యాదరం
బొలయఁగఁ జెప్పవేయనుడు నుద్భటుఁడున్ నృపుఁబల్కె నిక్కయుసి

గీ. పాశ్కలందునైన భుజమధ్యమునైనఁ
గేలుదమ్మినైన మౌళినైనఁ
గంఠసీమనైనఁ గఱకంఠు ధరియింపఁ
దగు నృపాల! నాభిదిగువఁ దక్క. 160

క. నావుడుఁ దద్గురుమణితో
భూవిభుఁ డిట్లనియె భోగిభూషణ యమృత
ప్లావిత యగునీవచన
శ్రీ వీనులఁబారఁగఁ గంటిఁ జిరసౌఖ్యంబుల్. 161

గీ. భక్తులగువారియెడఁ గల్పపాదపంబు
పొడవుగనియున్న నిన్నొత్తియడుగ నెఱవ
భసితరుద్రాక్షధారణప్రాప్తమైన
పుణ్య మెయ్యది వివరించి ప్రోవు మనుడు. 162

క. సర్వావస్థయందును
సర్వేశుని లింగమూర్తి సౌభాగ్యకళా
నిర్వాహకు ధరియించిన
సర్వజ్ఞుల కెందు నందు సౌఖ్యము దొరకున్. 163

సీ. హరకంఠముఖులు సంధ్యలను మనువులు
నెలకొల్పి రీశాను గళమునందు
బ్రహ్మవిష్ణుసురేశపావకాదులు దాల్చి
రుత్తమాంగంబున నూర్ధ్వరేతు
వృషపాద-శిలాద-హారదత్తముఖ్యులు
బాహువులను దాల్చి రమలదేవు
భక్తులు నందికేశప్రభృత్యాత్మవే
దులు ఫాలదృగక్షుల సరకనయును

ఆ. కొమరుసామి భృంగి కుంజరాస్యుండు మొద
లైన భక్తవరులు హాళి ధరించి
రధికభక్తియుక్తి నాత్మీయకరపద్మ
పుటములందు భూమి భువననాథ!

ఉ. అన్నృపుతోడ నిట్లనియె నాగమతత్త్వవిదుండు దేశికుం
డెన్నఁడు నేర్చినాఁడవు మహీవర! శైవరహస్యముల్ గనన్
మున్నటివారలెంతయు నిమూఢుల కీసమయంబు దుర్లభ
మన్న మహావివేకనిధి వీవు కృతార్థుఁడ వెన్నిరీతులన్.

గీ. కపిలయును గృష్ణవర్ణయుఁ గంబునిభయు
ధూమ్రయును జాతపల్లవతామ్రరుచియు
నైన గోవులు గడివెట్ట సంది తెచ్చి
భూతి చేయంగవలయుఁ బ్రభూతవహ్ని.

సీ. సంతతైశ్వర్యముల్ సమకూర్చుటకుఁ దాని
హేతువై యునికి విభూతి యనఁగఁ
గలిసి పాతకంబులఁ గడిగి మెఱఁగఁ జాలి
విఖ్యాతి గలుగుట భస్మ మనఁగ
శరదిందుచంద్రికాసారకాంతులు మీఱి
భాసనం బొందుట భసిత మనఁగ
శాకినీఢాకినీ సర్పాదిభయము చే
రఁగనీక రక్షించు రక్ష యనఁగ

గీ. నాపదనెల్ల క్షరణంబు సందఁ జేయుఁ
జాలుమహిమఁ బ్రకాశించి క్షార మనఁగ
బూది యాహ్వయపంచకంబునఁ దలర్చు
ఫాలలోచనఫాలసేవ్యకలన

వ. వెండియుఁ గపిలకృష్ణధవళరక్తధూమ్రవర్ణంబులఁ దగు పూర్వోక్త ధేనువులు నందయు సుభద్రయు సురభియు సుమనయు సుశీలయు ననంబరగు వీనిగర్భంబుల నావిర్భవించి ప్రఖ్యాతయగుట విభూతి భూతనాథుండు సద్యోజాతంబున వహియింపుట విభూతి యని యును, వామదేవంబున ధరియింపుట భసితం బనియును, నఘో రంబున భరియింపుట భస్మంబనియును, దత్పురుషంబున నవధరిం పుట క్షారంబనియును నీశానంబున వెలకొలుపుట రక్షయనియును జేత్రణీయమై వర్తిల్లును మోక్షలక్ష్మీదరహాసితసుధానిష్యందంబు నానందం బగు వినుము. 168

సీ. కై కొనఁదగు సర్వకాలంబుల విభూతి
నైమిత్తికములఁ బూనంగవలయు
భసితంబు రక్ష దాల్పఁగ యోగ్య మారయాయి
చుర్వాకృత్యంబులయందు భస్మ
మనువగుఁ బూయఁ బ్రాయశ్చిత్తముల మోక్ష
విధుల సంభావ్యమై వెలయుక్షార
మిది భూతిగ్రన్యయం బిటుల విను రుద్రాక్ష
మహిమ వర్ణింతు నిర్మలగుణాఢ్య

గీ. అలికనయనుండు మున్ను సురారిపురము
లోరదృష్టిఁ జూచుచుండ నతని
నయనముల రాలుబాష్పసంతతులు ధరణి
వ్రాలి రుద్రాక్షములుగాఁగఁ బ్రబలె నధిప! 169

సీ. శిఖ నొక్కటి గళమున మూఁడు శిరమున నిరువది
[illegible]
వీరి నిలువ్వ రెండుఁ [illegible]
నేఁబది పదునాండు నేను బాహు

[illegible] శ్రీలు నగ్నోదయసంఖ్యలఁ జేతుఁ
[illegible]ండోంగు నా [illegible] [illegible]ంజుటఫ్రీ
[illegible] బదిలయునువాల్గు రెండులు సున
[illegible]తమాల[illegible]ంబున విధినము[illegible]

సీ. మార్గమాన గుద్రమణులు ధీమంతులైన
వాకలకుఁ దాల్పవలయు భూనలయునాథ
యొస్సి దాల్చినఁ గత్ఫలం బెన్నఁ దగమె ?
[illegible]ంతకైన చతుర్[illegible]నేతకైన. 171

ఉ. [illegible]చిసఁ గన్న విన్నఁ గరతా[illegible] నుః[illegible]ంబు[illegible] [illegible]
ఫలకమునందఁ దాల్చిన [illegible]ంగురి [illegible] [illegible]రంగ[illegible]
చిలదలన ప్రసాదిత లసద్వలమాన [illegible]
[illegible] బరితుష్టఁ జేయు దుదిఁ బు[illegible]రుషు రుద్రమఁ[illegible] నృపా[illegible]

క. అనవిని చగితార్థుండై జననాథుండు
[illegible] నుద్భట[illegible] న
[illegible] ధనిదు[illegible] దీక్ష[illegible] న[illegible]
[illegible]సునం[illegible] స[illegible]లమానసు. 172

చ. [illegible]ంబుధరగోపనదూరి[illegible] సా
ల్లసితమరాళి సస్యఫలలాభ విజృంభిత పామరాళి శ్రీ
విస్ఫురసాగసంబు [illegible]తవి[illegible]మ సింధుర సా[illegible]బునై
యసదృశలీలఁ బొ[illegible] శరదాగమ[illegible]గమనా[illegible] [illegible]. 173

క. [illegible]లువపూఁగోల యల[illegible] [illegible]
[illegible] [illegible] నెఱ్ఱ [illegible]
[illegible]
[illegible] 174

గీ. తొల్లి కలఁగిన కొలఁకులల్లఁ జేర్చి
తనరు కుంభజుమన్నతి ధార్తరాష్ట్రి
పురుగర్వు రయిప్పఁ గుంభజవిలసనము॥
ధార్తరాష్ట్రులచేఁ బ్రస్తుతంబుగాఁగె. 175

చ. కలువలకమ్మదావి నొడిసంబుగఁ గైకొని యద్భుతానన
బులకడ గుంపుగట్టి కనుమోడ్చిన యుంచులకొక్క [illegible]
జలితములయ్యెఁ గావునఁ బ్రచారముఁ జూపి పరిభ్రమించి తం
త్రుల శరదాగమంబున మరుచ్ఛికువుల్ విధురత్మదిగ్గజుని.

క. కురిసెన్ గరిమద మంచులు
కురిసెస్ రాజుల దొండుసాకు పడిరి నే
తిరిసెం జలసంబులు దివి సెరసెన్
యామినులఁ జంద్రనిర్మల రోచుల్. 177

సీ. హెచ్చి పగరలమీఁద దండెత్తు నృపుల
సైన్యహయముల ఖురరజశ్చయము దవుఁ
బ్రాణవిభుఁడైన వారాశి నడుఁగఁ జేయఁ
గాంది చిక్కనగతి నదుల్ కార్శ్యమొందె. 178

చ. మెఱుఁగులు దీటుకొల్పు చనుమిట్టలఁ గమ్మజవాది తావులన్
బిఱ్ఱదిక్కఁ ద్రోయువాసనల జేకిసమీఁల హసింపుకన్నులన్
వఱలు కృషీవలాత్మజలవారగఁ బాకుడు గిందువంశజుల్
చెఱకును రాజనంబుఁగల చేలకడన్ శరదాగమంబునన్. 179

గీ. సకలజనులకు లోచనోత్సవము సేయఁ
బాలుతకాలమున రాజచంద్రమూర్తి
ముంజభోజుండు శివలింగమును ధరింప
[illegible]

శా. పాటింపందగు నాదువిన్నపము హృత్పద్మంబులం బాహ్యవీ
థూటుం దాల్చెద శుద్ధపంచమ మహీశు ల్వేగ మీ రర్థిచ్చి
చోటన్ సత్కృప సేయఁగావలయు నంచున్ విశ్వవిశ్వంభరా
జాటంబంతె సరెండు గాలరుల చే శైవోత్తమ శ్రేణికిన్.

ఉ. ఆ నృపువిన్నపంబు హృదయంబుల మిక్కిలిఁ బూని ప్రాప్తప
చ్చాననసన్నిభుల్ శమదమాఢ్యులు దేశికపుంగవుల్ దృఢ
జ్ఞానులు నేఁడయానిరవిచారములన్ జనుదెంచి రాత్మతే
జోనిహతంబులై నొఁగి సూర్యమరీచులు విన్నవోవఁగాన్.

ఉ. మిక్కిలికన్ను చేత నొకమేటిత్రిశూలము పాఁవసొమ్ములన్
జక్కరవింటిజోదుమయి సానురాచిన చందనంబు మే
నిక్కువగాఁగ నుండ నొకయింతి యొఁ గల్గినవేల్పు దానసై
యొక్కమనీయమూర్తులు ప్రియంబున వల్లకి కేఁగి రయ్యెడన్.

క. ఈయందమ్ముల వచ్చిన
యాయయ్యలపదసరోరుహములు గడిగి భూ
నాయకుఁడు పూజచేసె ము
దాయత్తస్వాంతుఁ డగుచు నంచితభక్తిన్.

గీ. ఇట్లు భయభక్తు లమర నిధీరిశార్చ
నములఁ దమ సంతసిలఁ జేయునలిన వైరి
కులశిఖావ్రియ ఘేశునికొడుకు సకల
దేశికులు దీవనలఁ బ్రస్తుతింతు రిట్లు 1

సీ. సింధుబల్లహురీతి శ్రీపతిపండితు
మరియాద భూపదమాచి దేవు
నట్లు మహాకాళునవుపున వల్లక
ల్కదబ్రహ్మ తేవఁ గక్కయువిధమున

శూలదళబ్రహ్మయ్య చొప్పున బిబ్బబా
చనలీల వీరనాచాంకుపోల్కి
కదిరె రెమ్మయగారికై వడిఁ దెలుఁగేశు
మహాణయ్యచందాన మాచిరాజు

గీ. కరణి మాళిగమారయ్యగతిఁ దెలుంగు
బొమ్మనార్యునివడువున సురియచోడు
పగిది బసవేశ్వరునిమాడ్కి భక్తియుక్తిఁ
శంభుఁ బూజించి బ్రిగుకు రాజన్యచంద్ర! 186

గీ. అనుచు దీవించి మాపాలు నాదరించి
మహిమ నిల కేఁగి రగ్గుసమండలేశు
లమ్మహీభర్త తమ కిచ్చు నమితవస్తు
సముదయములకు మదిఁ బ్రహర్షంబు నిండ. 187

క. అంతట సాగరకాంచీ
కాంతుఁడు శ్రీకంఠుఁ బూనఁ గల్యాణవిధా
క్రాంతమగుదినము చనుదే
నెంతియు హర్షించి పురి సమిద్ధవిభూతిన్. 188

వ. అలంకరించుటకు ఫణిహారులచేతిం జ టంబంచిన. 189

క. కట్టిరి మణితోరణములు
పెట్టిరి ముత్యాలముగ్గు పృథులధ్వజముల్
చుట్టిరి సౌధంబులఁ ద

క. ఆ వేళ బహుళశృంగా
రావాసములై చెలంగె నద్భుతభూతిం
దేవాలయంబులు సద్గుణ
దేవాలయములును భక్తదేవాలయముల్.

సీ. ఆపుణ్యదివసంబునందుఁ బ్రభావతీ
సంభవుం డవితథాచారంభుఁ డగుచుఁ
గమనీయతీర్థోదకములఁ దాఁగంబాడి
వెన్నెలనురుఁగుల విన్నఁబుచ్చు
రమణీయశుభ్రవస్త్రములు మెచ్చుగఁ గట్టి
భసితాక్షమాలికోద్భాసి యగుచు
నసమాక్షప్రతిచ్ఛన్నతనులమూర్తుల శైవ
లాంఛనధరుల నల్లన భజించి

గీ. శంభులింగంబులకుఁ బ్రపూజలు ఘటించి
తనగురూత్తంసుచేఁ బ్రసాదంబు వడసి
యరిగె బహుతూర్యరవము లంబరము పొదువ
భగ్గదీక్షకుఁ దగుమంటపంబు గాంచి. 1

వ. అట్లు చనిచని యాఖండలకోదండదండంబునం దొరఁగుచ్ఛి
మండలంబు గండడంచునగణితతోరణంబులవలనను శాతమన
శిలాఫలకకీలితంబులై యుశాలతనూజాలంబు విశాలంబుగాఁ గ
గించు నలఘువలభులవలనను, మధ్యందినమార్తాండ మండలంబ
గోడగించివిజృంభించు శాతకుంభకుంభంబులవలనను, నాశావకాశ
బులు వాసించు కాలాగరుధూపమాలికలవలనను, వలనుమి
విశుద్ధకామధ్వజాంచల గండూషితసుధాంధస్సింధువ లో

సమస్తప్రశస్తతీర్థోదక పరిపూరితకలశపంచకంబును, గాంతాకరా
ర్పిత కర్పూరనీరాజనాదివిరాజితంబును, గమ్రోపల్లవప్రముఖ
నిఖిలభద్రపదార్థసార్థప్రేక్షణీయంబును నగు దీక్షామంటపంబుఁ
బ్రవేశించి యథాకాలంబును యథాశాస్త్రంబును నగునట్లు విభూతి
పట్టహోమాదికృత్యంబులు గుర్వనుజ్ఞ నఖర్వభక్తి నొనరించి
వినిద్రాస్వాంతుండై ధరణీకాంతుండు మహితమంత్రధారా
సారంబుఁ గర్ణపుటికుటుంబిగా నాకాంక్షించు నవసరంబున. 193

క. సాక్షాదలికాక్షుం డగు
నక్షయపుణ్యాత్ముండైన యగ్గురునాథుం
డక్షుద్రమంత్రవిద్యా
రక్షితుఁ జేయం దలంచి రాజోత్తమునన్. 194

సీ. వామాంకవిన్యస్త వామేతరకరాంబు
జయు నవరక్తోత్పలయుతవామ
హస్తయు...నగు తనప్రియకాంత
మెఱుఁగారు పాలిండ్లమీఁదిచాయ
దాకేలు తామెఱ (?) మైనొల్పి చొక్కుచుఁ
బంతుపు మృగమును వరము నితర
కయముల ధరియించి సాంద్రసర్వాకల్ప
భాసమానాంగుఁడై పరిఢవిల్లి

గీ. లలితసాక్షాత్కారణాంశులు తొలుకరించు
మేఁక బుస్త్రావిలసనోన్మేష మమర
హరిణశావాసనాసీనుఁడై స సార్వ
తీసుఁ బ్రసాదసంచాతురీసుఁ బొగడి. 195

చ పరశువు ఖడ్గమున్ నిశితబాణము శూలము దక్షిణస్ఫుర
త్కరములపైఁ దనర్చ హితఖండన ఖేటధనుష్కపాలమున్
బరువడి వామహస్తములపైఁ జెలఁగన్ నలువారు మేను భీ
కరవదనంబుఁ ద్ర్యక్షములుఁ గాంచనవర్ణజటల్ దలిర్పఁగాన్

చ. శరయుగళంబునన్ భుజయుగంబునఁ గర్ణయుగంబునం బదాం
బురుహయుగంబునం గటిని బాహ్యగళంబునఁ బార్శ్వసీమలం
శిరమునఁ గుక్షి నాల్గునది జిహ్వఁ గరాబ్జములన్ వహించు
భరితపు నఘోరమూర్తి మహిభర్త నఘాంతకుఁ బ్రస్తుతింపు.

వ. పెండియుఁ దక్కిన శివమంత్రంబులం గల సారంబుఁ బరిగ్రహి
గురుండు శిష్యునకు నుపదేశించిన.

చ. ఒపర నిశావసానసమయోదిత భాస్కరునందు నుండి చ
య్యన దిగి దీప్తిఫుల్లజలజాంతరమునం దగఁ జొచ్చునట్లు పు
ణ్యనిధి యవంగ నొప్పు గురునాథుముఖంబున నుండి మంత్ర
ద్య నృపు ముఖంబుఁ జొచ్చి విమలాకృతి నగ్నికణావదాతమై.

క. గురుమంత్రవిద్యచే నృపు
శిరస్థలాధీనకాలకంధరలింగో
దరముఁ బ్రవేశించె మనో
హరమగు నొకదివ్యతేజ మద్భుతభంగిన్.

వ. ఇట్లు కృతలింగధారణుండై ధరణీరమణుల డజగవబాణాసనపూ
వరాయణుండై.

క. త్రిణయనా! భక్తసులభ! న
త్వనిలింపాత్మక! దయాభివర్ధన! నాపై
ననురాగం బొదవఁగఁ జ
య్యన నీలింగంబునందు హత్తుము వేడ్కన్.

క. అలధరణీ ధరశరవర
నిలయ! మహైశ్వర్యధుర్య! నిటలాక్ష! విని
ర్మల దేహా! పార్వతీప్రియ!
నెలకొను మీ యాసనమున నెయ్యము తోడన్. 203

క. గానప్రియ విష్ణుకళ
త్రా! నిరుపమ! నిత్య! రాజరాజసఖ! హరా!
సూనాశుగహర! గైకొను
భానుశశాంకాగ్ని నేత్ర! పాద్యము దీనిన్. 204

క. మధుమథన దృగర్పితపద
విధిశీర్ష సరోజభేదవిధిచణహస్తా!
విధుకాంతివర్ణ! శివ! జగ
దధినాథ! పరిగ్రహింపు మర్ఘ్యము దీనిన్. 205

క. అణిమాదిగుణాన్విత! భవ!
ఫణివల్లభహార! దివిజభర్తృనమస్యా!
గణనాథ! నీలలోహిత!
ప్రణుతాచమనీయకంబుఁ బాటింపు దయన్. 206

క. తుహినగిరి దుహితృపాణి
గ్రహణప్రీతాత్మ! భూతగణవృతరాజీ
వహితశతకోటి తేజో
మహిత! మదిం బొవలు విహితమజ్జనలబ్ధిన్. 207

క. అజ్ఞానతిమిర భాస్కర!
విజ్ఞానవిలాసజనక! విశ్వేశ్వర! స
ర్వజ్ఞ! నిజభక్తవత్సల!
ప్రజ్ఞాధిక! కొమ్ము వస్త్రరాజము దీనిన్. 208

క. విపరీత విశృత ఫణిసర!
భువనిమదర్శస్వరూప! యోగిజనధ్యే
యపద! సువర్ణకృతం బగు
నుపవీతముఁ దాల్పు మిదె సముజ్జ్వలమూర్తీ!. 209

క జన్మజరామృత్యురహిత!
చిన్మయ! లోకేశ! యీశ! శీతాంశుకళా
భృన్మకుట! గంధ మిదె ప్రే
మ న్మము మన్నించి కొనుము మఘురిధ్వంసీ!. 210

క. పవనశిఖితరణి శశిజల
సవనకృదాకాశ భూమిసంభృతమూర్తీ
భవభూధరభిదుర! సదా
శివ! యీయక్షతలమీఁదఁ జిత్తం బిడవే. 211

క. పంచానన! రుచిధిక్కృత
పంచానన! విజిత! దేవపతి సంస్తుత్యా!
పంచాననావతర! హర!
పంచప్రేతేశ! పువ్వు లుంచెదఁ గొనుమీ! 212

క. శ్రీకంఠ! దివ్యవైభవ!
ప్రాకట.. మనూత్తరనివేశరక్షా!
లోకాధీశ్వర! సురసిం
ధ్వాకల్ప! ప్రధూప మిది ప్రియంబునఁ గొనవే!. 213

క. పాపహర! దేవదేవ! వి
రూపాక్ష! కృపాకటాక్ష! రుద్ర! మహేశా!
తాపత్రయ సంహారక!
దీపము లర్పింతు దయ మదిం గనుఁగొనుమీ! 214

క. దండధరమథన! కుండలి
కుండల! దివిషన్మహీధ్రకోదండ! సుధీ
మండల నీరజవనమా
ర్తాండా! నైవేద్య మిది ముదంబునఁ గొనవే. 215

క. లంబోదరజనక! బుధా
లంబ! విరూపాక్ష! మోక్షలక్ష్మీప్రద! చ
ర్మాంబర! యంబరకుంతల!
తాంబూలము మీకు నర్పితంబగు మాచేన్. 216

క. అక్షీణపుణ్య! సవనా
ధ్యక్ష! మహోక్షేంద్రవాహ! ధరణీరథ! వ
ద్మాక్షాశుగ! నేఁ జేయుప్ర
దక్షిణములు చిత్తగింపు దయ నిగమహయా! 217

క. శ్రీకంధర! మునివల్లభ!
మాకాంతవనీవసంత! మలహర! రమణీ
యాకార! నమోవాక్యము
చేకొను నే నీకొనర్తుఁ జిరతరభక్తిన్ 218

క. అని షోడశోపచారము
ల నిటులనేత్రుని భజించి లాలితపుణ్యాం
బునిధి యగుకుంజభోజుఁడు
గనుఁగొనియెన్ దత్క్షణంబు కల్యాణంబుల్ 219

క. జితపాశదేశికోత్తమ
కృతదీక్షుం డగుట నిట్లు కృతకృత్యుండై
క్షితివల్లభుండు కెండవ
శితికంఠుఁడు పోలె నఖిలసేవితుఁ డయ్యెన్ 220

గీ. ఉక్తదక్షిణ నారాధ్యు భక్తిఁ దలఁచి
సకలజంగమగురురాజశైవసముద
యముల సర్వాసపర్యల నలరఁజేసి
నిత్యసౌభాగ్యమయమూర్తి నెగడె నృపుఁడు 221

ఉ. మానితమూర్తి భూపతి యుమాపతి నీగతిఁ బ్రాణలింగముం
గా నొనరించి పుణ్యములకందువఁ గాంచి దయార్ద్రచిత్తుఁడై
మానుషలోకముం బెనుచు మంజులకీర్తులు మిన్నుముట్ట వి
ద్యానిధి నుద్భటుం గురుకులాగ్రణి రాజ్యధురీణుఁ జేయుచున్.

క. పులు దుది విధాత యాదిగఁ
గలవిశ్వమునందుఁ గాలకంఠుఁడు గౌరీ
లలనామనోహరుని మదిఁ
దెలిసి యతం డేలు వసుమతీవలయంబున్. 223

సీ. భూరివివేకంబు పుట్టినప్పుడె పుట్టెఁ
గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
బుధపోషకేలియుఁ బుట్టినప్పుడె పుట్టెఁ
గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
పుణ్యంబుఁ దెలివియుఁ బుట్టినప్పుడె పుట్టెఁ
గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
భూతదయాప్తియుఁ బుట్టినప్పుడె పుట్టెఁ
గాకున్న నొరులకుఁ గలదె యిట్లు

గీ. బుద్ధియును బుట్టినప్పుడే పుట్టె ననరుఁ
గలసి కాకున్న నొరులకుఁ గలదె యిట్టు
లనుచు సకలంబుఁ దనుఁ గొనియాడుచుండ
బల్లహాదులరీతిఁ బ్రాభవముఁ దాల్చె. 224

శా. కామక్రోధములం ద్యజించి మమతన్ ఖండించి శైవాగమ
ప్రామాణ్యంబు పరిగ్రహించి ధరణీ భక్తాళిసంరక్షణన్
సామర్థ్యంబున యోగివర్తనమునన్ సంపూర్ణవిజ్ఞానసం
ధామాన్యస్థితి మించె భూపతి సమస్తంబున్ మదిన్ మెచ్చఁగాన్

మ. అరిసంహారము శైవనిర్ణయకథావ్యాసక్తియున్ సద్గుణ
స్ఫురదత్యద్భుతధర్మసంగతియు నేప్రొద్దున్ వెలిసెన్ లోకని
ర్భరతన్ చెంపువహింప రాజసముఖన్ భాసిల్లు నావల్లకీ
ఫుర మింపొందఁగ ముంజభోజుఁడు బుధాంభోజాతహంసాకృతిన్.

క. నలినీపత్రము నంటని
సలిలకణంబట్ల తగులుఁ జాలించి ధరా
స్థలి నిట్లు వోచుహిమకర
కులసంభవుఁ డైన రాజగురుఁ డీకరణిన్. 227

క. సుక్షేత్రంబునఁ బదనున
నిక్షిప్తంబైనవిత్తు నెఱి నీయెడ నా
యక్షీణమంత్రవిద్య మ
హాక్షణకరలీలఁ బొదలె నవనీశ్వరుఁడున్. 228

వ. ఇట్టి శిష్యునిం జూచి గురుం డిట్లనియె 229

చ. సమసుఖమోదియై వినియసంగతుఁడై శుచిశాశిరాముఁడై
యమరిన నీ తెఱంగు సుగుణాధ్యువశం బగు మాదృశేరితా
ర్థామనువు వీఁదనుం బ్రబలినట్టి తెఱంగును గూర్చు నారికే
ళమునకుఁ బోసినట్టి సలిలంబు విధంబున భూపురందరా. 230

సీ. సమపక్షపాతనిశ్చలభక్తియుక్తి ధ
ర్మార్థకామంబుల నాదరించి

దుష్టనిగ్రహమును శిష్టరక్షణమును
నిత్యకృత్యములుగా నిర్వహించి
సచ్ఛందనాదిసారవిదూరభోగంబు
లొలసి యిల్లమి గాఁగ నొందఁ జాలి
అపరిమ త్తత్వంబు నంది భావాత్మభవ్యంత
రముల శాతిపులగర్వం బడంచి

గీ. జలధివలయితవసుమతీసలము నొక్క-
పురముఁ బ్రోచు తెఱంగునఁ బ్రోవ నేచ్ఛ
యెవ్వ నినుఁ బోల నేర్చు నే యొక్కరుండు
భూరిరుచిరాజ! శ్రీముంజభోజరాజ! 231

క. నీవంటిశిష్యశతమున
నావంటిగురుండు నిత్యనవ్యయశశ్రీ
శ్రీవంటియఘన యోనిధి
నావంటినకరణిఁ గడుచు నరనాథమణీ! 232

క. శిష్యుఁడు పాపము చేసిన
దూష్యస్థితి గురునిఁ జెందుఁ దోరపుఫీఁకన్
శిష్యుఁడు పుణ్యము సేయ న
దూష్యస్థితి గురునిఁజెందుఁ దోరపుఫీఁకన్ 233

వ. కావున శిష్యుని పుణ్యపాపంబులు గురునితలయవియ కాన
యు త్తమశిష్యుఁడు గలుగుట గురునిభాగ్యంబ శిష్యుం డను త్తముం
డగుట గురునిదౌర్భాగ్యంబ యని వేదవిదులు చెప్పుదు రీవు
సచ్ఛిష్యుండ వగుటంజేసి మా కదృష్టంబయ్యె నదియునుంగాక,

ఉ. ఏలరె! మున్ను భూవరుల లనేకులు రామయయాతిముఖ్యు లీ
నేలయ నీవు వోఁచునది నేలయ యిట్టియశంబు నిట్టియై
శ్వాలతరప్రభావము నుదన్నృపు లొందిరె నీక్రియన్ మహీ
పాలలలామ! నీకయినభాగ్యము వర్ణనసేయ శక్యమే! 285

శా. నీవున్ జేరమభూనరాదులగతిన్ నేత్రక్రియోద్భాసిలో
కావాసుం గరిచర్మవాసు భుజగాకారాఢ్యు నిమ్మైనితో
సేవావృత్తిఁ బ్రసన్నుఁ జేసి దిశలన్ శ్రీపూర్ణసత్కీర్తి వు
ణ్యావేశంబుల నిల్పగాఁ గలవు తథ్యం బిందువంశాగ్రణీ. 286

చ. అనుడుఁ గృతప్రణాముఁ డయి యగ్గురు నిట్లని వల్కు మంజభో
జనృపతి యిట్లనం దగునె శైవగురూత్తమ! నీకృపారసం
బునఁ దగఁ జెట్టుగట్టు ననువొందుట చిత్రమె మంగళంబు లె
ల్లను సుకృతాధిపుం గొలుచులాభము గల్గినఁ గీర్తిగల్గదే! 287

ఆ. వెలఁగి వృత్తినిర్విశేషంబుగా నన్ను
బ్రోచు నీ ప్రభావమునన కాదె
ఇట్టి వైభవంబు నిట్టిసౌభాగ్యంబు
దొరకె నాకు నిఖలగురువరేణ్య. 288

ఉ. వారక వేలు నాకి యువవాసఫలం బెదలించునట్లు ని
స్సారములైన యిజ్జగతిసౌఖ్యములన్ మది దూరచేయుడు మొంది ని
స్తారియఘంబు దూరమని శంకవహించియు నీయనుజ్ఞతం
దారక పూనినాఁడ వసుధాభరమున్ గురుచంద్రశేఖరా! 289

ఉ. సేకలోక ముం బొదలజేయుటకై చరకల్పభూరుహ
శ్రీవహించుచు నీపదముఁ జేరినవాఁడఁ గృతార్థుఁ జేసి సం
భావనఁ బ్రోవు నన్ను భవబంధముపైఁ దగు లూడ్చి నావుడున్
భూవరుఁ గ్రమ్మఱంబలుకు భూనుతుఁ డున్నుటమూర్తి యీక్రియన్,

గీ. అన్న! విశ్వాస మొనరింపు మస్మదీయ
వాక్యమున సంశయము మాని వసుధఁ బెద్ద
కాల మభిరక్షణము చేసి కడు భజింపఁ
గలవు కైలాసనాథు శ్రీకంఠు సభవు

వ. అని యుద్భటారాధ్యుండు ప్రియశిష్యుండగు ప్రభావతీ తనఁ వైరాగ్యంబునకుఁ బరిహారంబు గఱపి రాజయోగిలక్షణంబుఁ బ్రేక్షణీయుండ వగు మని నియమింపుడు నప్పుడమితేఁడును “గురో రాజ్ఞాం నలంఘయేత్” త్తను న్యాయంబున నజేయ భుజాభుజగా నాథుపై ధరావరారోహ విశ్రమింపం జేసి ప్రజావనసమర్థు డయ్యె. నిట్లు,

సీ. ఇందుశేఖరముచే నేమూర్తి దీపించు
నామూర్తి దానయై యతిశయిల్లి
ఇభచర్మపటమున నేమూర్తి గొమరారు
నామూర్తి దానయై హరువు చూపి
యిల రథంబుగఁ బన్ని యేమూర్తి జయమొందు
నామూర్తి దాసయై యనువు మిగిలి
యిక్షుధనుర్మూర్తి నేమూర్తి పైఁబాయు
నామూర్తి దానయై యుదయము గల్గి

గీ. యున్నయుద్భటగురునాథునుగ్రకలుష
కరటికంఠీరవస్వామిచరణ యుగళి
తనకు నిహావరఫలసిద్ధిజనని గాఁగ
భూమిఁ బాలించు శ్రీముంజభోజమూర్తి. 243

క. వరహృదయకమల కర్ణిక
గురుచరణద్వయము నిలిపి కువలయరక్షా

చరణమునఁ బొదలుఁ బ్రమథే
శ్వరతతిసయుఁడు ముంజభోజజనవిభుఁ డెలమిన్. 244

క. చరలింగమూర్తియగు నా
గురుదేవుని సింహపీఠిఁ గోరిక నిడి త
చ్చరణాంభోరుహములకును
బరిచర్య యొనర్చు నవనిపతి యనుదినమున్. 245

ఉ. అంత మనంబులోనఁ బ్రియమారఁ దలంచు మహాత్ముఁ డుద్భటుం
డంతకవైరి తన్నిలిచి యాత్మఁ గఠోరతరోక్తి శక్రులై
చింతఁ గలంగుఖేచరులఁ జేర్పు మదాకృతి నంచుఁ దొల్లి య
త్యంతదయార్ద్రచిత్తుఁడయి యాగతి నాడినమాట లీక్రియన్. 246

మ. నిలిచెం ధారుణి శైవధర్మము సముచ్ఛ్రమంబుతో దుర్మతం
బులు బౌద్ధాగమముఖ్యముల్ సడలె శ్రీపూర్ణాత్ముఁడై శంభువ
జ్జలజాతద్వయభృంగ మీతఁ డన నోజన్ ముంజభోజక్షమా
లలనాధీశుఁడు నామశిష్యుఁ డయి యుల్లాసంబు నొందెం ధృతిన్.

క. మఱియుం దక్కిన పనులరమర
కొఱకింతయును లేక మాలహరు నాజ్ఞన్
నెఱిఫలియించె ధరాస్థలి
నుఱక వసింపంగ నాకు నుచితం బగునే! 248

మ. వలదా యింక లలాటనేత్రపటుతీవ్రక్రూరకోపానలా
ర్చులచేఁ బ్రేలుచు నానిమిత్తమున దూరోపంబులం బాయఁగాఁ
గల మంచుం గడుఁ గాంక్షలన్ బొదలు తద్గంధర్వులన్ బ్రోవ వా
రలు నోలిన్ సమయాబ్దముల్ గడపి రోర్వంజాలి నీచత్వమున్.

చ. అని కృతకృత్యయుం డగుచు గ్రుడు జరుఁ డొకనాఁడు పా
సినసలిలంబులం దు వచ్చి సిద్ధగరస్థలంబునం
దు పసమభక్తి సుగంధపుణాలాది గల్గిన శైవచిహ్నముల్
మన మలరఁగఁ వురమర్ధ లింగము ప్రాణలింగమున్

శా. హస్తాబ్జంబున సంగ్రహించి పరపద్మాసీనుఁడై జాతవే
దస్తారాధిపభానుపుంజాన్ దానైక్యుఁడై యొప్ప త
న్నిస్తంద్రోజ్జ్వలమూర్తిపై విషయ ల్పి యోగంబుచే
మస్తోద్భేదము చేసి జీవిత సంబంధంబుఁ ద్రోచెన్ వెసన్. 251

గీ. మహాయోగి బ్రహ్మరంధ్రము
వెడలి దీప్తి
గలుగు తేజంబు తత్కరణ
లింగమును గూడి హాయుఁ బొందె లీల నెగసి. 252

క. జలభవబంధనాలనొ అ
త్యనతు లధిపులు శాస్త్రసరణితోఁ దత్తనువున్
చతురతశైవజ్ఞానా
గా భావించి రంత 253

ఉ. అమ్మహనీయమూర్తితనుమండలిధూ సర్వదిక్కులన్
గ్రమ్మెను మీఁద నమర దుమనిర్గతపుష్పవృష్టి గం
ధమ్ములతావి గెల్చి విహారుల నప్పికాచబృం
దమ్ములఁ గప్పె నీలజలద ప్రతిపక్షమహాస్సహాయమై. 254

సీ. సిద్ధరసము వేధించు లోహ
దశము వర్ణత్వకలన
నట్లు ఖేచరు లుద్భటుసంగ ధూము
సంగమునఁ జేసి శంభువేషములు గనిరి. 255

సీ. బాలాగ్రివాళరుగ్వ్యాపచ్చరంబులో
జడల సైంధవకళల్ బెరగుగొనగ
బంధురపరిణద్ధకంధ రాంతర ములఁ
బసిమి జేరగి దేఁడువిసమూ లనర
ఘనరవాటాభవతుఃవీతికలమిూఁద
నెరకొన్న మెకుపాఁచ గరులు దిరయ
శరద|భవి|భ మాశరవి|గహంబులఁ
గంతుభస్మాఁగ రాగములు గ్రిమ్మ

గీ. వఱలుడాకాళ్ళయందు నైపస్వత వ్ర
తావసంక్షోభకరబిడద|గకీర్ణ
ముద్ర లింపొంద దద్దుద్దముూర్తిఁ జాల్చి
నిలిచె గంధర్వతతి పెండిరుఁగుఁలు చెలఁగి. 256

గీ. ఆ గుఱం డిట్లు దేనరయందు నైన
రాత్రి గంధర్వపతి చిత్రరథుఁడు వచ్చి
తెలివితోడుత సెంద్రైన దిరుగ నట క్రి
తంబు చని వేమఱలి వచ్చెంద్రింబు దాయ. 257

క. కాయలు రాల్చిన కూవిక్రి
సోయగమైన గిట్లు మిలగ్రిరూన్వం బాగుచున్
దూయవితద్భూజముఁ గని
పోయనుచున్ గుంటె వగిలి ప్రతిహ్వాలుఁడై 258

మ. పిలుచుం జ్వాల బంటుః క్ష నుభటులన్ బేర్గ్రిచ్చి యందంద లో
గలుఁగుం దూరు బి ంత న గ్రఁ / దుణం గాపంగ రావే సురా
చలకోనండ! పటంచు [కుటు న కొరలున్ సర్వంసహాస్ గన్నుఁగొ
నల నశ్రుల్ జగిచూవ బిట్టొరలు గంధర్వేశ్వరుఁ డెంగిఁగున్,

ఉ. మోచితి నుగ్రశాపభరమున్ సకిల్బిషమంబు లన్నియున్
జూచితి నష్టభోగములు చూచినవారలు నవ్వ నుద్భట
శ్రీచరణాంగధూమములు సెందుట గానమి యీనునంతకున్
గాచి వృకాలి కిచ్చిన ప్రకారము దోఁచె మదీయసిద్ధికిన్ 260

క. తమతలఁచిన యత్నంబులు
సమకూరుచు నుండు నెపుడు సత్కర్ములకున్
దమతలఁచిన యత్నంబులు
సమకూరవు దుష్టకర్మసంఘమ్ములకున్. 261

క. నమ్మితి శంకరు వాక్యము
నెమ్మనమునఁ బడ్డపాటు నిష్ఫలమయి నా
కుమ్మలికంబు ఘటించెఁ బ్రి
యమ్మగునే నన్ను నేఁప నబ్జజ ! నీకుఁ 262

వ. అని యనేక ప్రకారంబుల వితథమనోరథుండై చిత్రరథుం డాక్రంద
నంబు సేయ నయ్యర్ధరాత్రంబునందు గురువియోగవ్యథాదోదూయ
మానమానసుండై యుమ్మలింపుచుఁ గ్రమ్మువేదనల నవగత
నిద్రుండగు మునిజభోజనరేంద్రుం డత్యుగ్రఘోషం బాకర్ణించి
సంచలించి యిది యేమివరి చేవసంబొక్కో ! యిప్పితృవనభూమి
నుండి యుడుగక విడువనివేలంబై యతివేలంబగుచు సముద్ర
ఘోషంబునుం బోలె భీషణంబగుచు వీతెంచుచున్నయది దీని
నరయుదముగాక యని కాలభైరవంబగు కరాళకరవాలంబు కేలం
గీలించి శైలశృంగంబు డిగ్గుసింగంపుఁగొదమయుం బోలె
హర్మ్యంబు డిగ్గనుఱికి పితృకివనంబు వోఁదఱిసి తత్కృపాణ
ప్రభాపటలంబులం దమస్సముదయంబు విరియింపుచు నొక్క
రుండ యక్కడకుఁ గొత్త నిన్నిద్రవేగంబున రుద్రభూమి డాయం
జని తద్రోదనంబునకు నాదికారణంబగు నిశాచరు నుదారప్రభా

వాతిశయంబునం జేసి కనుంగొనంజాలి యతని నుద్దేశించి
యిట్లనియె. 263

ఉ. ఎవ్వఁడ వీవు ధైర్యమతి యేడ్చెద విచ్చట నగ్గి కాగనిం
జెవ్వఁడు నిన్ను నిష్కృపత నింత్రటచుచేసెను నేఁటిదాఁక నే
నెవ్వని నిట్లు దుర్దశల కిక్కగఁ గన్గొనఁ జెప్పుమన్న వాఁ
డవ్విభుతోడ నిట్లనియె నల్లన గద్గదకంఠనాళుఁడై. 264

క. ఏమని చెప్పుదుఁ జెప్పిన
నేమి యొనర్పంగఁజాలు దీనిధి భువన
స్వామి యగుకట్టి యీశ్వరు
చే మును నియమింపఁబడియెఁ జిరపుణ్యాఽధీ. 265

క. ఏ పుణ్యసాధ్వి కడుపున
నో పురుషవతంస పుట్టి వొందితి నాహృ
త్తాపంబు వాపె నీపలు
కాపాదిత నవసుధారసావిష్కృతియై. 266

చ. అనఘవిచార! నాదుతెఱఁగంతయుఁ జెప్పెద నీదు పేరు పెం
పును వివరింపు నాకనుడు భూవరుఁ డిట్లను మంజభోజుఁ డన్
జనపతి నేను విశ్వబుధసంఘనుతంబగు నివ్విరంబు నా
యునికి దగన్ మదీయగురుఁ డుద్భటుఁ డారయ భూతపుంగవా.

వ. ఏను గురువియోగంబునం జేసి గాసిల్లి వినుగుడు నిర్నిద్రదుఃఖంబున
నిద్రలేక యేకతంబ యొక్క హర్మ్యస్థలంబున మేను వైచియుండు
నవసరంబున నీ యాక్రందనం బమందం బగుచు వినంబడిన దీని
నరయుదముగాక యని నరయంబుగా వచ్చితిఁ బోఁద్చెంబుగాదు
నీ తెఱంగెఱింగింపు మనుడు నయ్యంబరచరుండు హర్షాడంబ

రంబులు మానంబునఁ బెనగొనఁ గసంభ్రమంబుగాఁ బజతెఁ
గృతపదసంఙ్ఞ భూపుపాదరుని ట్లను, 2

క. జనవర! యీను హారువలనఁ
వినియుండుదు నీప్రశ స్తి విసుటఘ ఫలమై
కనుఁగొంకుం దోఁచిటి కలఁ
గనుఁగొంటిని శ్రీపతిపాదకల్యాణంబుల్ ।

సీ. వినవయ్య! యూవ నా వృత్తాంత మెల్ల గా
ధర్వ నాథుండఁ జిత్రరథుం డనఁగఁ
బరగిన యాఁడ నూ గ్బ మేళ్వటుక గౌర్య
నగ స ద్రోహియై కుపితుఁడై న
యద్దేవుకినుకఁ జయ్యఁ బితాఖాకృతి
జేరితి నాతోడి వారు నేను
జేరి తత్కృపకల్మి శ్రీమదృటారాధ్య
గురు లసుధూ ంబు నొరయనాఁడె

గీ. శాపమోక్షంబు గలుగఁ గశ్వరు పడసి
యూవటంబున నుండితి నిన్ని నాళ్లు
కర్మములఁ జేసి యిపుడు ఎర్గంటి వారు
ఘ కష్ట లయిచన నా ల్లు మోసమయ్యె 1

ఉ. ఆ గురుసార్వభౌమునను ద్రోణ బుద్ర్పాణుయ వైన నిన్ను హ్రా
ద్రాగమతోడఁ గంటి వసుధారర! నెవ్వగ తెల్ల బాసె నీ
వేగతినైన నాళయిన యీమహగవసఁ దోలంగఁజేయు మూ
ర్త్యాగమదిప్రితంజయిలు యూ త్తినావన వైభవంబునన్. 21

మ. మదనధ్వంసి మనంబునం బొడమి సామర్థ్యంబుచే సాధు స
మ్మదగీతిం బొడలిఁ గ విశ్వజనశామాన్యస్థితిన్ మించి దు

ర్మదవాదిద్విపసింహమైన భవదారాధ్యుండు నాకైన తు
చ్ఛదళం బీర్ప నుపేక్షఁ జేసె నగటా! సర్వజ్ఞుఁ డై యుండియున్.

గీ. ఆది నుద్భటమూర్తి కామారిచేత
నేను మొదలైన ఖచరులనెల్ల కావ
ముక్తులుగఁ జేయుదని తల నూఁచి చెప్పె
నన్ను రక్షించె నేఁడిట్టు నరపశ్రేష్ఠ. 273

చ. ఎఱుఁగనివాఁడు గాఁడు నిఖిలేంగితవేది భవద్గురుండు తా
మఱచెనొ కాక యేచు వఱుమందిరసీమఁ దొలంగి దిక్కులన్
గుఱిచి బుభుక్షకై చనుట కొంత దలంపక వేగిరించి యే
ర్తైఱ శివునందు నమ్మె జగతీవర! యేమనవచ్చు నాయెడన్.

చ. కలుషవిదూర! యేనొకటిఁ గంటి మనంబున మత్ప్రచారమున్
దెలియనివాఁడు గాఁడు భవదీయగురుండు మదీయదుర్దశా
కలనఁ దొలంగఁజేయగలకార్యము నీతల మోవ నుండి కీ
ర్తులఁ బొదలించుపొంటె నన్ఁ బ్రోవఁగ మాని విముక్తిలబ్ధిచేన్.

సీ. శరణాగతత్రాణసంరక్షణంబుచే
వచ్చు పుణ్యంబుకై వనము సేయు
దుఃఖాతురత్వంబు దొలఁకిన నీనాడఁ
డామాటఁ జేయు దృఢప్రతిజ్ఞఁ
దగుటకు సకలభూతాళి ప్రభూత హ
ర్షంబున సచ్చరువడుచునుండఁ
బ్రబ్బిన పేరబ్బురంబున మజ్జారి!
బళిబళి యనుగడు పార వేగఁ

గీ. కిన్నరులు పన్నగులు సిద్ధఖేచరులును
బోల విద్యాధరులు గూడి పొగడుచుండ
నురుతరంబయ్యె దిక్కులు నొరసి మించి
చూచుజనులకు నానందశోభ నొంద.

వ. ఇట్లు మంథానమహీధర మథ్యమానసుధాపయోధి విడంబింప నమ్మహీమహేంద్రుండు గంధర్వరక్షణార్థం బంధంబుతోడ నవంధ్యసంధాధురంధరత్వంబు సంబం గురుచరణస్మరణపారీణుండై కరాళకరవాలంబుఁ గేలఁ శశాంక శేఖరుం గుఱించి.

శా. ఓకందర్పవిరోధి! యోపురహరా! యోహస్తిచర్మాం
యోకాంతాశ్రితదేహ! యోశశిధరా! యోపద్మగర
యోకద్రూసుతహార! యోహరిహరా! యోమేరుచా
ఆకర్ణింపుము నాదువిన్నపము దేవా! వామదేవా! శి

సీ. కారణంబులు నీవ కార్యజాలము నీవ
భావజ్ఞుఁడవు నీవ భావ మీవ
జనకుండవును నీవ జన్యవస్తువు నీవ
ప్రాపకుండవు నీవ ప్రాప్య మీవ
ఆధారమును నీవ యాధేయమును నీవ
భోక్తవ్యమును నీవ భోక్త వీవ
రక్షకుండవు నీవ రక్షణీయము నీవ
హార్యంబు నీవ సంహర్త వీవ.

గీ. పూజకుఁడ వీవ పూజ్యుండవుఁబోడవు నీవ
వాచకుఁడ వీవ తలపోయ వాచ్య మీవ
జ్ఞానమును నీవ చూడంగ జ్ఞాని వీవ
నిటలలోచన! సకలంబు నీవ నీవ.

మ. వదనాంభోజము లోచనత్రితయభాస్వల్లీలతోఁ గూడఁ బ
ద్మదళాక్షీమణి యూర్ధ్వ మేనఁ దిరమై మత్తిల్లఁగాఁ బూవ నం
పద సొంపొందియు రూపదూరగరిమన్ భాసిల్లుచున్నట్టి ని
న్నిదమిత్థంబని ప్రస్తుతింప వశమే ? యీశాన ! యెవ్వారికిన్ 280

సీ. నీయంద పొడమును నీయంద పొదలుచు
నీయంద విలయించు నిఖిలజగము
సకలచరాచరాన్తస్థుండ వగు దీవు
రత్నంబులోని సూత్రమునుబోలె
రజ్జువునందు సర్పభ్రాంతి పొడకట్టు
కైవడిఁ బ్రకృతి నీపై వసించు
ననవద్య మచ్యుత మాద్య మాద్యంతవి
రహితమై వెలుఁగొందు మహిమ నీవ

గీ. విష్ణుఁ డన రుద్రుఁ డనఁగ వాగ్విభుఁ డనంగఁ
దగిన నామాంతరంబులు దాల్చి నీవు
భ్రమము సమకూర్తు వెఱుఁగనిప్రాకృతులకు
నీ మహత్త్వంబు చిత్రంబు నీలకంఠ ! 281

చ. వనిపడి యున్న ఖేచరులపాటులు నాన్వఁ గుఱించి శేషతోఁ
గనుఁగొనినాఁడ వుద్భటు జగన్నుతమూర్తి ఁ తండు పూనుని
వ్వని గొద యయ్యెనేని పురభంజన యేమియు ంగవచ్చు నీ
యనుపమసత్ప్రభావ మకటా ! సిరటాచరణంబు చూప టే ? 282

మ. అను చున్ ఖేచరరక్షణార్థ మతిథై ర్యస్ఫూర్తి చేఁబట్టి ప
ట్టిన తెంపున్ విడకున్న రాజునకుఁ గంతేశాలుఁ డిష్టంబు నీ
ననుకూలస్థితితోడ గాఁ దొడఁగెఁ దారాగంబుపై నుండి గొ
బ్బున నుమాధిపవల్లనై కవిచలదోర్భోగీంద్రహారాళియై. 283

మ. ననరత్నద్యుతిపుంజపింజరితనానాదిగ్వితానంబు సి
ద్ధవధూగానవిశేషగుంభితకుహూఃప్రోద్యత్కింకిణీకారవం
బు విచిత్రాంశుకకేతనంబు నగుచున్ బొల్పొందుసుస్నిగ్ధహే
మవిమానంబున వచ్చె నుద్భటుఁడు కామద్వేషిపార్శ్వంబునన్.

మ. హరువెంటం జనుదెంచి రత్తతి విమానారూఢులై సిద్ధకి
న్నరగంధర్వసువర్వచారణమహానాగాధినాథుల్ మనో
హరచామీకరభూషణప్రతతితో నాలోలహారాళితో
నురుకాశ్మీరరసాంగహారములతో సుద్దామహర్షంబుతోన్. 285

వ. వెండియు నక్కాండంబునం దక్కినయక్షరక్షఃకులవరేణ్యులు ననూనతపస్సారశరణ్యులగు కుంభనికుంభకుంభోదరనందికేశ్వర భృంగిరిటిప్రభృతిప్రమథపుంగవులును నిందాణ్యాదిమాతృకలును నింద్రాది దిక్పాలకులును వామదేవాది తత్త్వజ్ఞులును గరుడాద్యండజమండలేశ్వరులును బ్రహ్మాది ప్రధానదైవతంబులును సద్దేవతాసార్వభౌముపిఱుంద నమందానందకందళితహృదయారవిందులై చనుదేర సరభసకరాస్ఫాలితభూరిభేరీగభీరభాంకారంబులును రంభాదిత్రిదశపురంధ్రీమంథరకల్యాణగానకళాకోలాహలంబును నమరతరువరిగళితసుమనస్సముదయసంఘాతసాంద్రమధురసాస్వాదమదాంధపుష్పంధయఝుంకారంబులును దుంబురునారద ప్రముఖముఖనిర్గతనిరర్గళ జయ జయ శబ్దసౌష్ఠవంబులును దిక్కూలం బిక్కటిల్ల మహోత్సాహంబునం బ్రత్యక్షంబైన యుష వాహునకుం బ్రదక్షిణ ప్రణామంబు లక్షీణభక్తి నొనర్చి ధరాధ్యక్షుండు కరకమల పుటఘటనాపాటవంబు నిటలంబు నలంకరింప బులకితపులకాంకురుండై యుదారస్వరంబున నిట్లనియె 286

రగడ. శ్రీకంధర ! గంధేభముఖజనక
శీతాంశుకళాశోభిజటాభర
శాకోదరవల్లభహారలతా
కలిత ! సుధీజనపద్మదివాకర !

నిటలచటులశిఖినేత్ర మహోల్కా-
నిర్ధూతాంతక ! పమదాఖండల
పటుకరుణారసభరితకటాక్షని
పాతకృతార్తికృతబుధమండల !

శ్రీమత్కైలాస మహీధరవర
శిఖరస్థలవిహారణ నారాయణ !
చామీకరభూమీధర బాణా
సన ! శిలీముఖనారాయణ !

త్రిపురపురంధ్రిజన ఫాలాంచల
తిలకమృగమదహరణకరచ్ఛట !
కపటద్వీపరాడ్ద్వీపికులాధిప
కర్కశచర్మపటీవృతకటితట !
హృతభవపాశ మహాముని సేవా
హేవాకసమంచితపదనీరజ
కృత ! దురహంకృతిదక్షాధ్వరదళ
గీర్వాణశ్రీఘటపాటవపటు
భుజగీకృతయువతి మహాసీ,మంతసరః వె
సురుచిరసీమాధ్వన్యలసద్గుణ !
చటులహిమాచలజామాతృత్వప
కంపదబుద్ధిసమార్జితసుక్షణ

మిసమిసమను బలువిసముల సెకలకును
మొనవఁ గైకొనఁ గుత్తుక ధరియించితి
నొసల నెసఁగుశిఖియుగమున మనసిజు
నోభవు మొత్తని మేను విరియించితి
బలువగు పరశువు పరుషముఖంబునఁ
బరశుమహాసురవరు విదళించితి
జలధరపటలము తెలువగు గిరిగొను
సామజపతిదర్పం బెడలించితి
పార మెఱుంగక కవిసిన మృత్యువు
పాల నలుగుచుఁ గపాలము సించితి
వారిముగంటిమి నెదురుజలంధరు
వాలుఁగొని కడిమి యుమునుగఁ దుంచితి
వారినిధులు సరి నేకార్ణవమై
వోడియ చూపిన వటమైతివి భళి
దారువిపినమునిచపలాక్షుల చి
త్తములు గలంచుట కాపట మైతివి
హరివాణీరమణులు నిన్నరయ న
హంకారము చూపిన మిన్నందితి
అరుణజటామండల మధ్యమున సు
రాపగ నెలకొనఁ గడుఁ జెన్నొందితి
బహుకాలమును తప మొనరించిన ధన
పతి చెలికారము నుపకృతి చేసితి
మిహిరపటమగు సాటిగను గినిసిన క్రతు
మృగమును బలుడెగకొని పడనేసితి
ఘోరాఖుమొగంబులఁ గనుపట్టిన విజ

యాధిపునిఁ గుమారకుఁగాఁ గాంచితి
వాలుదళంబుల మంత్రకుసుమమున
నలిరాజము క్రియ లలిఁ గ్రీడించితి
వాడనం బెన్నకుఁగఁ దత్కాంతవ
యోధరమున నోహో యని పలికితి
నడుఁబ్రియమున బాణాసురమోసలఁ
గాచుటకును నిరపధిశ్వప చిలికితి
బలువిలు గొని నిబ్బరముగ మోఁదిన
బలమర్దననందనుఁ జేపట్టితి
దళదళమను ముమ్త్రులుకుల మెఱుఁగులు
దట్టపటుచుశూలము చేపట్టితి
నవముక్తా ఫలవర్ణంబున గగ
నము పోచిన నందెన బల్లించితి
అవితథమై సర్వాధూరావంబగు
సయ్యాశ్వరశబ్దముఁ జెల్లించితి
సకలచరాచర సృష్టి స్థితిలయ
సంధానము నీపాలిదమై తను
సకలంక మమేయ మనుత్తమమగు
నావరతత్త్వ విభూతియు నీదగు
నిను నింతంతని గుఱుతింపఁగ నా
నీరజభవముఖ్యులు నేర రనఁగ
ఘనభవపాశ నిబద్ధులు మూఢు
గ్జను లర్వాంతురె నీమహిమఁ గనఁగ
భక్తజనావన పరతంత్రత చే
పట్టుము నన్ను గుణత్రయ భాస్వర !
భక్తిముక్తి ఫలదాయక శంకర !
భూతేశ్వర ! మైశ్వర్య వికస్వర ! 287

క. ఈ చందంబునఁ బొగడు మ
హీచక్రాధీశుమీఁద నీశ్వరుఁడు కృపా
గోచరకటాక్షపాత
ప్రాచుర్యం బొదవఁ బలుకు బలుమృదుఫణితిన్. 28

క. మెచ్చితి నిను ముమ్మాటికి
నిచ్చెద వర మెద్దియైన నీ వడుగుము శ్రీ
యచ్చరిత యనుఁడు భూవరుఁ
డచ్చంద్రకిరీటుఁ బలుకుఁ బ్రాంజలి యగుచున్. 28

చ. కరుణ యొకింత చిత్తమునఁ గల్గి నుతించితి నీవు పార్వతీ
శ్వర! తరుణేందుశేఖర! దివస్పతిముఖ్యనిలింపమౌళి ని
ర్జరతరుపుష్పనిర్గత పరాగవిరాజిత పాదపద్మ! ఖే
చరవిభు నీతనిన్ మనుపు శాశ్వతువాఁడు ననుగ్రహింపవే. 29

క నీయందు నుద్భవించిన
యాయుద్భటగురుని పూన్కి యీఁడేర్పటకై
శ్రీయుతుఁ జేయు మితని హా
లాయుష్మ్యుగఁ దరుణహరిణలాంఛన మకుటా! 291

మ. అనుచున్ వేదశిఖావతంసమును నయ్యద్రీంద్రజాజానిప
ద్మనట తద్వితయంబుపై నృపుఁడు గంధర్వేశ్వరుం బెట్టి భో
రున దండాకృతి ద్రోవ కంపుఁడును గారుణ్యంబుతో లెమ్ము లె
మ్మని తత్ఖేచరమౌళిఁ జేర్చి వరదానాస్త్రమున్ హస్తమున్.

ఉ. ఆ నిఖిలాధినాథుశుభహస్తము మస్తము మోఁచినంతఁ దే
జోనిధియై మణీమయ విశుద్ధసువర్ణకిరీటహారుఁడై
మానితహార గుచ్ఛరుచిమండల మండితుఁడై వియచ్చరుం
డానినవేడ్కతోడఁ బ్రమథాకృతిఁ దాల్చె విచిత్రసంపదన్ 293

గీ. రాజగురుభక్తికిని భక్తరాజిపాల
శంకరుఁడు గోరికంది వశంవదాత్ముఁ
డగుటను సర్వభూతంబు లొగిఁ జనుచు
నద్భుతావేశ మొదవంగ నభినుతించె. 294

సీ. అంతట నిఖిలజ్ఞుఁ డగువిరూపాక్షుఁ డ
త్యనుపమభక్తి సమగ్రుఁ డైన
క్షితిపతి గురుభక్తికిని జిత్తశుద్ధికి
సూనృతపాలన స్ఫురణ కార్త
రక్షణశక్తికిఁ బ్రమదితస్వాంతుఁడై
పలుకు నివ్విభు మహీపాలచంద్ర
వినుము నీయనవద్యవృత్తంబునకు మోద
మందితిఁ బటుశక్తి నుర్వి నింకఁ

గీ. గొన్ని సమములు పాలించి కూర్మి నెంచి
దిశల నిర్మలసత్కీర్తిఁ జెలివి నించి
నాదుసాలోక్యలక్ష్మిఁ బొందంగఁగలవు
పొమ్ము మది సంశయము మాని పురమునకును. 295

వ. అనునవసరంబున హర్షోత్కర్షంబునవద్భుతప్రాభవుండగున ద్భటుం
డనుకంపాసంపదభిరామస్వాంతుండై కృతవందనుండగు నమ్మహీ
కాంతు నహీనాశీర్వాదంబుల నాదరించె తక్కిన సురకిన్నరగరు
డోరగాదులునాదరంబునవనిం బ్రశంసించిరి చిత్రరథుండును వసుం
ధరాశక్రుని వగ్గింపుయు గుంభనికుంభప్రభృతులగు ప్రమథులం
గూడి నర్తించె. నంతశాంతకుండు నంతర్ధానంబు సేసె నిట్లు చరి
తార్థుఁడగు ముంజభోజుండు నిజనగరంబుఁ బ్రవేశించె నంత

ఉ. నీతియుఁ బెంపు సొంపు నతినిర్మలకీర్తియుఁ దేజమున్ మహా
ఖ్యాతియు వృద్ధిఁబొంద జతురంబుధివేష్టిత భూస్థలంబు నే
కాతపవారణంబుగఁ బ్రియంబున నేలుచు నుండె వైభవో
పేతుఁడు ముంజభోజుఁడు మహేంద్రుఁడు నాకము బ్రోచుకై వడిన్

వ. అనవుడు నమ్మహర్షులు హర్షంబున నారోమహర్షణి కిట్లనిరి. 298

ఉ. అంచితపుణ్య! లక్ష్మికిరవై తగు నుద్భటమూర్తి నిత్యని
ర్యంచితభద్రకీర్తి నఘవారణ! వింటిమి ముక్తికామినీ
చంచలదృగ్విలాసముల సౌఖ్యము గంటిమి పూర్ణశేముషీ
కాంచనగర్భ! నీవలన గాథలరాఘతమంబుఁ దోలుచున్. 299

వ. మున్నుద్భటారాధ్యులకు సంతానంబు గలదని తన్నిర్యాణ
కాలంబునం గొంత వివరించితి. నమ్మహావంశంబు పద్ధిల్లు తెఱం
గెఱింగించి మమ్ముఁ గృతార్థులం జేయవే యనుడు నతం
డమ్మహర్షుల కిట్లనియె. 300

మ. వినుఁడీ సూతక దేశికోత్తముఁడు సద్విద్యావిమర్శాత్మకుం
డనఘుం డాఢ్యుఁడు సర్వశాస్త్రవిదుఁ డౌ హ్యానుండు నానందముం
దనరన్ నన్నుఁ గృతార్థుఁ జేయఁగను [illegible] బీశ్వరధ్యానపూ
జనముం దత్సుతభక్తబాంధవకథాసద్గోష్ఠి నొందించినన్. 301

మ. పరమానందరసాబ్ధిఁ దేలి కరుణాపారీణ నాకిష్టమా
హరుభక్తావనసత్కథాశ్రవణ మాజ్ఞాపించి జన్మాంబుధిన్
దరణంబొందఁగఁ జేయవే యనిన నాధన్యుండు నేతత్కథన్
వరదుండై వినఁ బల్కె మున్నట్టుల నే వర్ణింతు మీకిప్పుడున్

శా. ఆ గంధర్వులశాపకారణముచే నార్యాళికిం దిందు త
త్త్యాగంబున్ వరమిచ్చి వారికిని నాత్మోజ్జోద్భవుం గూర్చి తా
రాగంబందునఁ బల్కె నుద్భట శ్రీలోకారాధ్య! నీ విప్పుడు
ద్వేగం బొవఁగ మరందేశికగుణావిముంత సౌ గొనుముక్

ఉ. ధీమసు క్రమించ ం శి యసపు స్వామి ం నగంబునందున్
నేను వి నిశ్వన ఘం చిం నిల్పిన పుష్పవరూజకర్లిన్
మానుమ హంపిపై నిబుధమానవకోటులు వి స్మితాత్ములై
నీనిజదివ్యదీప్తిం గని నివ్వెరగందుచు పండు దతున్ 804

వ. అట్లు గావున. 805

శా. మాయంశంబున నుద్భవించి చతురామ్నాయమార్గ స్థాంతర
స్థాయిప్రస్ఫుట వీరశైవవిధిసిద్ధాంతంబు వర్ధిల్లఁ గన్
న్యాయం బొప్పఁగఁ జేసి సూనవ ప్రదానంబుగా శిష్యులు
ప్రాప్తం బొందఁ గటాక్షదీక్షలను సంరక్షించు ధరాస్థలిన్

శా. నీవంశం బభివృద్ధిఁబొందు జగతి స్నిగ్ధ రేఖసంతానస
ద్భావం బొప్ప ననేకు లార్యు లతుల్య ఖ్యాతకీర్తు ల్మహా
శైవస్థాపిత వేదశాస్త్రవిదులై శాసింతు రాజాళులన్
జీవన్ లోకములందు నాదుకృప రక్షింపం బారందులన్ 807

క. కావున మదాజ్ఞఁ గైకొని
భావింప నశైవనిజజనపద్ధతి జెం న్
గావంగ ధర్మరక్షకు
ప్రోవఁగ శైవాగ్నిధూమనుమ సైకత్యమనన్. 808

గీ. అని సోమనాథుని శిష్యు జ్ఞ జేసి
నాకు సాహాయ్యుఁ డవు నీ ప్ర సన్నయుల
నని సన్నుతి వర మీయ నంత విశ్వ
నాథు ఘనభుజబలంబున నవరించె 809

ఉ. అంతట వేద నీట ంగ్ల ంప్రశస్తి
ధ్యంత హే మున ఘటిక ప్ర లబి గ సి
కంతుకు తాంగ సౌష్ఠవ ప్రగల్భ స్థ
వింతగఁ జూచి చూచి మది విస్మయము నొందుచుఁ జిత్రరూపులై.

క. శైవ మహిమ యెట్టిదో మన
స్వామితలంగ సూర్ప్వఁ దలంచి కాశీపతి దాఁ
జేసెను బ్రత్యక్షంబై
పామరులను బ్రోవఁ గుఱుని భావముఁ దాల్చెన్. 8

మ. అను మన్ మానసపంతోడ విశ్వపతి నా తామ్రబ్జంబునం జేర్చి సం
గసఁ గనొన్మెప్పు ఘటిల్ల [వారలకు నా ధ్యానంబులై]తోఁచ ని
ట్లసి యొసఁ గ సమకహంశు నుద్భటు సమాఖ్యారాధ్యశబ్దంబు చూ
చిన తద్గ్రహ్మముఖోద్భవోత్తముచే విఖ్యాతిఁ జెందెన్ భువిన్

ఉ. శంప రియుకింరి లేక ద్విజసంఘము తెల్లెడఁ గూడి పావమల్
నిండ మడత్సరీమనువు నీమముతో మనజేశ మొంది ప
త్పింటజప్రూజలన్ దనపి పావనమై తగుశస్యకాది భ
వ్యంకరబాసముల్ ఒసఁగి వర్ధిలుఁ డీగురుమూర్తి దీవనన్. 81

క. అని కాశీవిశ్వేశ్వరుఁ
డనుపమమృదుమధురఫణితి నాడిన మోదం
బున నీలకంఠి యుద్భటుఁ
గని తత్స్వరణాల వారిలి కాంతు నుతించిరా. 81

శా. అవార్థల పిగరాయంత్రిత దివ్యాపారమాఖ్యల్ ప్రభుల్
శైవోద్ధారుసఁ గోటిమన్మధసమశ్రీపాంగుసన్ ఉద్భటున్
సేవించీశ్వరమంత్రగీత్తుల శుభశ్రీ లొందిగ్రామాలయ
ప్రాప్తిఁ యంబగు దానముల్ ఒసఁగ నారాధ్యప్రభున్ వర్ధిలన్.

ఉ. ఉత్తరగ్రాశివదీక్షల గుఱగాత్తముఁ నుద్భటుఁ డీడిద్విజాళియుం
దుత్తమ లిష్టలింగు లసి నూత్నులు చెప్పినయు లింగధారణల్
కుత్తుకలందుఁ గొందఱకుఁ గూర్పఁగ రాజులు మంత్రిపర్గముల్
చిత్తములుం జగూర్పగను శిష్యులనై గురుపూజ చేయఁగాన్,

చ. గురుచరలింగపూజ లొనగూర్పఁగ నుద్భటు కంతఁ గంటు సం
హారుఁడు ప్రసన్నరూపమున సన్నిధిఁ జూపఁడు నిత్యనిర్జరుల్
జరుపఁగ వచ్చి తత్క్రియను సాంగముగా నొనరింపఁ జేసి యీ
జగతి నభ్రమశ్యుఁడై మెలఁగఁగా మహిమాన్వితుఁడయ్యె నుర్వరన్

గీ. తద్బుధులలో సుబుద్ధి యన్ ధరణిసురుఁడు
సుగుణమణిగణ సౌభాగ్య సుందరి యను
పేరుగలిగిన కూఁతురుఁ బెండ్లి చేసె
నుద్భటారాధ్యునకు నీశ్వరుండు దెలువ. 318

వ. అట్లు గావున. 319

శా. శ్రీకంఠాపరమూర్తి దుర్మతలతాశ్రేణీలవిత్రంబు సు
శ్లోకున్ సంతత తత్త్వదర్శనపరున్ శుద్ధాత్ము నాచార్య చూ
డాకల్పంబు వినమ్రకల్పకము వేదాంతార్థ సత్పుత్త్వల
త్కృత్కంజాసను సాంద్రభక్తిఁ గొలుతున్ శ్రీయుద్భటారాధ్యులన్.

మ. జనియించెన్ హరుమానసంబునఁ బిశాచత్వంబు మాన్పించి ది
వ్యనికాయంబుల శంభుమూర్తిఁ గనఁ జేయం జాలెఁ గైలాసశై
లనివాసంబునఁ గట్టెఁ బట్టము బుధశ్లాఘార్హత స్మ్రిఁదటన్
జనసప్రాభవపుణ్యమూర్తి కతని శ్లాఘ్యంబె వర్ణింపఁగాన్. 321

సీ. వరశమాకరలబ్ధవర్ణ పుంగవులచేఁ
బోలె విజ్ఞానవిస్ఫూర్తిఁ గాంచి
దృఢసత్ప్రభావవ త్తీర్థోదకములచేఁ
బోలెఁ బావనవృత్తిఁ బొందఁజాలి
శారదారంభవిస్మేరేందురుచులచేఁ
బోలె నాహ్లాదంబు చాలఁ జాల్చి
చారుప్రభాసాంద్రజాతిరత్నములచేఁ
బోలె నలంక్రియాశ్రీల మెఱసి

గీ. నగరి నిఖిలజనులు సౌఖ్యనిధులు
భద్రగుణములచే నట్టి భాగ్యశాలి
నిఖిలసేవ సంకల్పదివిజసుఖి
యుద్భటస్వామి యుద్భటయోగి వెలయు. 30

సీ. అర్థనీతి చతుర్దశాహ్నయవీథికి
    కొండలి లు వగరించ గుఱ్ఱచి
భాగవతాలు వృద్ధపరిహాసకులంచే
    దూ ణనవ్యలు తత్త్వసారదృష్టి
కర్మయం లక్షణసత్కర్మకల్పన గూర్చి
    దానశౌండులు పెట్టఁ దగిన యెడల
జాగరూ లు కంభు సంపూజనాకేలి
    నైష్ఠికు లనవద్యనిష్ఠకలిమి

గీ. సకలదేశిక రాజస్వామకటనూత్న
రత్నకోరకమై బుధారాధ్యుఁడైన
యుద్భటారాధ్యపంచితవరూధిఁ బుట్టి
నట్టి గురుచంద్రు లఖిలధర్మార్గవిదులు 31

వ. ఇట్లఖిలజగజ్జేగీయమానంబగు నమ్మహాభాగుసంతతి బరిశోభ సౌభాగ్యభాగ్యభాసురంబై క్రమక్రమంబునఁ బక్షమాసర్త్వయ సంవత్సరంబు లతిక్రమించి వివేకంబునకు నాకరంబును, విభవంబునకుఁ బ్రభవంబును, ధర్మంబునకుఁ గూర్మి యునికి భద్రంబులకు ముద్రయు, బుణ్యంబులకు శరణ్యంబు నైన పినాకశరాసనశాసనంబున నాంగీరసబార్హస్పత్యభారద్వాజగోత్రంబునను బవిత్రంబయ్యె నందు కల్లోలినీవల్లభునందు హల్లకోల్లాసకరుండగు వేల్పు పోలువున విశాలాక్షీవల్లభుండు మల్లికార్జునగురుం డుదయించె నతండు 32

మ. ప్రణమద్భూపకిరీటకోటిఘటితగ్రావ్ణాగ్రఘృష్టాగ్రచ్ఛటా
ఘృణికిమ్మీరితపాదపద్ముఁడు బుధశ్రేయస్కరుం డింద్ర పా
రణదంతాంచలరంగరంగదు, సారస్ఫారసత్కీర్తి సి
[ద్ధశితేశాగ]మతత్త్వపారగుఁడు శ్రీరమ్యుండు సౌమ్యుం డిలన్.

క. ఆ మల్లికార్జునగురు
స్వామికిఁ బోలియగురుండు జనియించె దిశా
సామజకర్ణపుటీతట
చామరలతికాయమానసాంద్రయశుం డై. 826

సీ. శాంకరీదేవికి షణ్ముఖుండును బోలె
నాపోలనార్యునకర్థాంగలక్ష్మి
యైన శాంకరికి స్వయంభువుగారు జ
నించు భద్రాంగవిశానేత యగుచు
[నార్తలోక భయాపహార్తమై]శ్రీభవా
నీభర్తయై మహాప్రాభవమున
గల్గువారలకు శంకరదేశికస్వామి
యావిర్భవించు నాయంఘ్రిమునికి

గీ. గౌరమాంబ ప్రాణనాథుండు శంభుపుత్రుఁడు
సోమనాథయ్య యనయసూనుఁ డొప్పు
లింగనారాధ్యుఁ డారాధ్యశేఖరవిభుఁడు
మల్లికావల్లభుఁడు కీర్తివల్లభుండు 827

శా. మానాథప్రవణాత్ముఁ డాత్మనిధిఁ డామ్నాయార్థసారైకపా
వనజిహ్వుఁ జలుఁ డంచితస్మృతికథావ్యాసుండు చార్వాకజై
ననదీవల్లభకుంభసంభవుఁడు భస్మంబొంటు మన్నయ్యలిం
గనకున్ మల్లమకుం గుమారుఁడయి గంగాంబామనోభర్తయై.

చ. ప్రస్తుతరాజధైర్యుఁ డఘవర్గతపర్వతవైరి సత్ప్రభా
ప్రావణశర్వరీశ్వరుఁ డసంశయకృపాపరతంత్రబుద్ధి సౌ
పర్వణధేనురత్న తరుభంగదదానగుణాఢ్యుఁ డుర్వరా
పార్వతియైన పార్వతికి భర్త యగు శ్రీమల్లికార్జునుం డిలన్.

క. ఆగమవిద్యాత్మక యగు,
నాగమకు న్నాథుఁ డగుచు నానావిధ స
ద్భోగమహేంద్రుఁడు పుట్టును,
నాగమహాధైర్యుఁ డార్యుఁడై పతి దానున్.

క. ఆజంపతులకుఁ గలిగెడు,
భూజనమందారశాఖి పుష్పహారపూజా
భ్రాజిష్ణుఁడు పుణ్యఫల
శ్రీజన్మస్థలము చంద్రశేఖరుఁ డెలమిన్

మ. గంగామౌళి పదాబ్జభృంగము మరుత్కంజేక్షణావర్తులో
త్తుంగస్నిగ్ధపయోధరద్వయకటీ దోర్యుగ్మవాటీమ చ
చ్చాంగీకార సుసుగ్వాక్కీర్తినిధి శైవారాధ్యముఖ్యుండు వే
దాంగార్థాత్ముఁడు చంద్రశేఖరునకు భవ్యప్రాభవుం డుర్వరన్.

సీ. కువలయోల్లాసంబుఁ గూర్పుట శశియయ్యు
దోషాకరత్వంబు దొడకఁ డెచట
విపుల వాగ్వృత్తి దర్వీకరేశ్వరుఁ డయ్యు
జిహ్మసంచారంబు చేయఁ డెచట
కమలావివర్ధనోత్కంఠ సూర్యుం డయ్యు
రాజదూరస్థితిఁ గ్రాలఁ డెచట
దివ్యభోగస్ఫూర్తి దేవతావిభుఁ డయ్యు
గోత్రవిభేదనంబు గూర్పఁ డెచట)

సీ. [సర్వసాధకతన్]సురశాఖ యయ్యు
గొయ్యదనమున వర్తింపఁగోరఁ డెపుడు
సకలమంత్రరహస్య సిద్ధాంతవేది
చంద్రశేఖర గురురాజచక్రవర్తి 383

శా. సాధ్యశ్రీజనగీతకీర్తి వగమైశ్వర్యాఢ్య విద్వన్నితా
యత్యైతెయాన్నతి చంద్రశేఖర[గురుం డాయన్నయ పారీణులన్
సు ధ్యాస్ఫోటిత జాహ్నవీసు(తు)ల గాంచున్ బుత్రులన్ యన్నసా
రాధ్యారాధ్య సమాఖ్యులన్ దినమణి ప్రాలేయరుఙ్మిత్రులన్ 384

క. ఇది యద్భుట దేశికమణి
సదభినుతాచార భాసిసంతతిచందం
బాదవించు నీ [కథాగ్ర్యము
మదన విరోధి దయని]ఖిల మంగళసిద్ధుల్. 385

క. సారమతులట్ల కుజనులు
వారిశివస్తోత్రమునకు వార్ధి ంప రకూ
పారములు (వో లె)నూతులు
కైరవహితురాకఁ బొంగఁగా నేర్చునొకో! 386

వ కావున మహా[శ్రద్ధాధురీణులు] సుహేశ్వరాచారపారీణులు గావుం
నవా త్రివు రారియును సుద్భటారాధ్యులచరితంబు వినుటకుఁ కౌతుక
చేసితిరి, ఏను నానేర్చుచందంబున నుపన్యసించితి, నిందునను
గుణంబు బరిగ్రహించి[యానందించితిరి, "మీకు శుభంబగుగాక!
లోకాస్సమస్తాస్సుఖనోభవం"] తని సూతుండు శౌనకాదులకు
మేదురామోదంబు సంపాదితంబుచేసి వారిచేత సంభావితుండై
యథేచ్ఛంబుగం జనియె. ని. 387

క. కుశధఁ జదివిన వ్రాసిన
లోకులు భవబంధములకు లో[నక క్రమమున్

[జీర్ణోన నీళా]సము।
లోకంబున నుండగల జ్ఞానము లుచ్చున్.

మ. అనమాళ్లారి నినంకుశ ప్రతిభదివ్యస్త్రీల సద్వృత్తుల
స్తనకుంభద్వయగంధసారసన ముద్రాకల్పనా కల్పకో
భనకీర్తిప్రియ విప్రపూజనపరా భాస్వద్గిరా యాశ్రితా
వనభా]వా పితృవంశ శంభుపదసేవాసావధానాత్మకా।

క. సటదసమనేత్రజూటీ
తటతటినీచటులస న్దధస్ఫుటా
ద్భుతభేరీభాంకార
స్ఫుటఘటనా యాచకౌఘశోకత్రుటనా। 83

మ. [సాని]శాల సుధీమణిజాల కచస్తుతసాంద్రస్ఫురా
హారప్రకాశజితా బుధకౌశల, హారహీరతుషారసుధా[శనీ
హారమరాళమహాసుణీయమ హాస్ఫుటకీర్తిగ్రహా! కులని
స్తార[వివత్పరిత్యక్త జనావళిశా]రక సత్యసుభాసిధీ. 84

గద్యము

ఇది శ్రీమదేలేశ్వర గురువరేణ్య చరణారవింద చంచరీకాయమాన కళాధర
రామనాథ్యసుపుత్త్రి సుకవిజనమిత్రి కుమారభారతి
బిరుదాభిరామ రామలింగ నామధేయ ప్రణీతంబైన శ్రీమదుద్భటారాధ్య చరిత్రంబను
మహాప్రబంధంబునందు సర్వంబును
తృతీయాశ్వాసము
సంపూర్ణము
(శ్రీ)



తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
1	7	మూన	మూకన
,,	11	ఢీగా	ఢీగొ
7	20	మరూ_త్రి	మూ త్రి
23	18	గుచు	గుచ్చు
,,	19	[illegible]	[illegible]
43	8	గాంచు	గాచు
51	3	విఘా	విఘ్నం
57	3	పుమా	[illegible]
,,	18	అంర	అంశ
68	19	గట	గజ
72	18	[illegible]ాల	భాల
76	25	[illegible]	[illegible]
82	8	[illegible]	[illegible]
,,	19	పూర	పూరు
90	5	[illegible]	[illegible]
92	19	పఠి	పథి
113	13	[illegible]	[illegible]
118	9	[illegible]	[illegible]
,,	,,	[illegible]	[illegible]
135	14	[illegible]	[illegible]

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
135	15	వోవం	వోవఁ
138	14	పెడి	పెండి
141	5	లాహీ	లాహి
143	13	పావి	పావవి
144	11	తరము	తర
″	14	లగ	లంబుగ
151	23	రాద్ధ్రి	రాధ్రి
157	10	తిదిం	నిమి
176	5	శ్రీయాం	త్రయాం
182	8	వంగ	వఁగ
192	5	మ్మత్ష్ప	మ్మహాత్ష్ప
″	15	డోక్షి	గ్గోక్షి
″	25	విష్ణు	విష్టు
″	″	డొప్ప	టొప్ప
194	8	పిన	విన
195	18	కల్బి	కల్పి
197	21	శా. మూ	మం. మానసు